ఆంధ్రపత్రిక

పండ్రెండవ సంవత్సరాదిసంచిక

దుర్మతిసంవత్సరము

ఇందు

రాజకీయ సాంఘిక చారిత్రక సారస్వత

విషయకవ్యాసములు విశేషాంశములు

ఆంధ్రసహోదరులచే వ్రాయఁబడిన యమూల్యవ్యాసములును వివిధచిత్రపటములును గలవు.

ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రితము : ఆంధ్రపత్రికాధిపతిచే ప్రకటితము

6-7, తంబుసెట్టివీథి, జార్జిటవును, మదరాసు

1921-వ సంవత్సరము ఏప్రిల్ నెల 9-వ తేది

PRINTED AND PUBLISHED BY
K. NAGESWARA RAO, PROPRIETOR, ANDHRA PATRIKA PRESS
6 & 7, THAMBU CHETTY Street,, GEORGE TOWN, MADRAS.

విషయానుక్రమణిక

ముఖపత్రము: విషయసూచిక, పంచాంగము	25
ప్రస్తావన, నూతనసంవత్సర ప్రశంస	25-48
అర్థసూత్రములు: దంటు శ్రీనివాస శర్మగారు బి. ఏ.	49-56
సోవియట్టులు: భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు	57-64
కొండవీడు: దువ్వూరు రామిరెడ్డిగారు (పద్యములు)	64
మనసా కౌముదీ—చలామణిపద్ధతి: కళా వేంకటరావుగారు	65-68
భారతీయ ప్రబోధము: పిసుపాటి చిదంబరశాస్త్రిగారు (పద్యములు)	68
ముక్తిసంపాదనము: ఏ. పేరనార్యకవిగారు	69-70
ఆదిమాంధ్రులు: చెర్ల నారాయణశాస్త్రిగారు	71
కీర్తిశేషులైన రసవిహారీ ఘోషుగారు: కో. శఠకోపాచార్యులుగారు, ఎమ్. ఏ. బి. ఎల్	72
బొబ్బిలి మహారాజు—ఆరుంబాక తామ్రశాసనము: కోమర్రాజు వేంకటలక్ష్మణ రావుగారు ఎమ్. ఏ.	73-80
శ్రీమహాత్మ గాంధి స్తవము: కలశపూడి శ్రీశైలముగారు, బి. ఏ (పద్యములు)	80
ఆంధ్రవాఙ్మయమున పాల్కురికి సోమనాథుని కీయదగిన స్థానము: రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మగారు	81-87
కలువకాలము: బాలకవి దోమా వేంకటస్వామి గుప్తగారు (పద్యములు)	87
భావగీతములు: సుధాకరుడు	88-90
నిమ్మరాజు వేంకటాద్రికవి: కొణిదెన బాలకృష్ణయ్యగారు	91-92
ఎట్టిది కవిత్వము: హనుమంతగర్భుల జగన్నాథశర్మగారు	92
మార్పు: విద్వాన్, గ. సోమన్నగారు, ఎమ్. ఏ., ఎల్. టి.	93-94
ఉపాధ్యాయత్వ గౌరవపరిరక్షణము: రాయసము వేంకటశివుడుగారు, ఎమ్. ఏ., ఎల్. టి.	95-97
కోకిల: నిడుమోలు కనకసుందరముగారు	97
గ్రంథాలయ సమాలోచనము: సాహిత్యసరస్వతి నారాయణ శర్మగారు	98-100
ఉదయ గానము: పూసపాటి వేంకటరమణయ్యగారు (పద్యములు)	100
విద్యావిధానము: వేంకటసుబ్బారావుగారు	101-102
తరణోపాయము: ముదిగొండ నాగలింగశాస్త్రిగారు (పద్యములు)	103
ఆంధ్రవ్యాకరణములలోగల కొన్ని సంస్కృతసిద్ధాంతములు: వజ్ఝల చినసీతారామశాస్త్రిగారు	104-111
గుణత్రయము: శిరిపి ఆంజనేయులుగారు	111
ఆంధ్రసారస్వతము: జంధ్యాల వేంకటశివకవులు	112-114
ఛందోరహస్యదర్పణము—పద్యరచనావ్యవస్థ: గిడుగు వెంకటసీతాపతిగారు బి. ఏ., ఎల్. టి.	115-120
ఓటుపాట: రా. చెన్నరాయ శ్రేష్ఠిగారు (పద్యములు)	120
యక్షగానములు—లేక జక్కులపాటలు: పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు	121-126
ఆంధ్రవాఙ్మయరసాలము: డిటో (పద్యము)	127-128
నాస్తికదర్శనములు: శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు	129-137
శంకరమతమున జగత్తు అసత్యమా?: కావ్యతీర్థులు: బంకుపల్లి మల్లయ్యశాస్త్రులుగారు	138-139
ఎండమావులు: పళ్లెపూర్ణ ప్రజ్ఞాచార్యులుగారు	139
పశ్చాత్తాపము: వెన్నెలకంటి అప్పారావుగారు	140-141
వీరశిఖామణి: అనంతపంతుల రామలింగస్వామిగారు (పద్యములు)	142-143
ఆంధ్రులు ఆర్యులుగారా?: శేషమళ్ల రాజగోపాలరావుగారు, బి. ఏ. యం. ఆర్. ఏ. ఎస్.	144-146
వివేకానందస్వామి ప్రశంస: కూచి నరసింహము పంతులుగారు బి. ఏ.	147-151
భగవద్గీతల పరమార్థము: వేములపల్లి పార్వతీశముగారు	152-153
మహామహోపాధ్యాయ పరవస్తు రంగాచార్యులుగారు: నిడదవోలు వేంకటరమణగారు (పద్యములు)	153
చదరంగము: సమ్మెట రంగయ్యనాయుడుగారు	154-155
గౌతమీపుష్కరము: శ్రీమతి బుర్రా సూరమాంబగారు (పద్యములు)	155
స్వయంవరవివాహములు: కృ. వేం. లక్ష్మమ్మగారు	156-157

విజయనగర సామ్రాజ్యము—విద్యారణ్యులు: సింగపల్లి వేంకటాద్రి గారు 152-159

సచ్చిదానందమూర్తి: దే. సన్న్యాసిరాజు పంతులుగారు (పద్యములు) 159

మలుఁగు పాపయారాధ్యులు—ముదిగొండ బసవయ్యశాస్త్రిగారు 160-162

పంచముల విజ్ఞప్తి: గొల్లపల్లి సామ్యూల్ గారు (పద్యములు) 162

కాకతీయసామ్రాజ్యము: శ్రీ శేషాద్రిరమణకవులు 163-168

అక్బరునాటి విద్యాభివృద్ధి: గోవిందరాజు వేంకటకృష్ణారావుగారు 169-171

జ్ఞానసూర్యోదయము: చింతపల్లి రామకృష్ణశాస్త్రిగారు (పద్యములు) 171

గోపాలుని రామకవి: కర్లపాలెపు వేంకటనారాయణప్పగారు 172-174

స్వరాజ్యసందేశము: బాలకవి వడ్డాది సీతారామాంజనేయులుగారు (పద్యములు) 174

రైల్వే పరిపాలనము: కొండపర్తి వీరభద్రాచార్యులుగారు 175-180

తన్మయము: కందా భీమశంకరముగారు (పద్యములు) 180

భరతవర్షము—గోజాతి: పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు 181 184

నిదాఘదినాంత గౌతమీతీర విహారము: వడ్డాది సుబ్బారాయకవిగారు (పద్యములు) 184

కానుఁగుచెట్టు: పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు 185-189

మనపౌరుషము (పద్యములు) 189

ప్రవాళగతి: కోడాలి ఆంజనేయులుగారు (పద్యములు) 190

ఆంధ్రాయుర్వేద గ్రంథములు: ఆయుర్వేద విశారద చా. రామమూర్తిశాస్త్రిగారు 191-193

లోకయాత్ర: మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రిగారు (పద్యములు) 194

ఆయుర్వేదము—ఆంగ్లుల కర్తవ్యము: ఆచంట లక్ష్మీపతిగారు, బి. ఏ., ఎం. బి. సి. ఎమ్. 195-196

ఆయుర్వేద రసాయన శాస్త్రముల పరస్పర సంబంధము: వేమూరి విశ్వనాథ శర్మగారు యం. ఏ; ఎల్. టీ ... 197-198

వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు: తుమ్మల సీతారామమూర్తిగారు (పద్యములు) 198

కీ. శే. వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులు: డి. శేషాచార్యులుగారు 199-200

లోకమాన్య బాలగంగాధరతిలక మహారాజు (పద్యములు)... 201-204

చిన్నబాలుఁడు: కంచనపల్లి కనకమ్మగారు 204

శరన్నవరాత్రప్రాశస్త్యము:—దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు 205-208

కీ. శే. తంజనగరము తేవప్పెరుమాళ్ళయ్య—బుక్కపట్టణము రామానుజయ్యగారు (పద్యములు) 208

కీ. శే. తిరుపతికవి స్మృతిపద్యములు 209-210

చిత్రపటముల వివరములు ... ... 21 .214

చిత్రపటముల విషయసూచిక

1 కీ. శే. లోకమాన్య బాలగంగాధరతిలకు, కీ. శే. పండిత డి. గోపాలాచార్యులు, కీ. శే. తంజనగరము తేవప్పెరుమాళ్ళయ్య, 2 మిస్. డిలాహె, మిస్. మెకొనల్, శ్రీమతి శ్రీనివాసం, శ్రీమతి సీతమ్మ, అనంతపురము శ్రీ శారదాసమాజపు ద్వితీయ వార్షికోత్సవము, మీనాక్షి దేవాలయ గోపురము, 3 పంజాబు వధలు, 4 చెన్నపురి ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గము, మంత్రివర్గము, 5 రీడింగుప్రభువు, రీడింగు ప్రభ్వి, వి. రామేశం పంతులు, టి. రాఘవయ్య, డాక్టరు అన్సారి, పచ్చయప్పకాలేజి ప్రిన్సిపాలు, నారాయణదాసు గిరిధరదాసు, ఓ. తనికాచలంశెట్టి, వి. జి. వాసుదేవపిళ్ల, చిలుకూరి నరసింహారావు. 6 మాచిరాజు దుర్గాశంకరము, గొట్టిపాటి రామస్వామి, మాచిరాజు భవానీ శంకరు మోటారు అంకినీడు, కానూరి వేంకటాచలపతయ్య, జంపా వీరాస్వామినాయుడు, కీ. శే పాతాళం వేంకటస్వామిశ్రేష్ఠి, బొమ్మకంటి రత్నంశ్రేష్ఠి, దోమా వేంకటస్వామిగుప్త, ఊ. వేంకటసుబ్బారాయశ్రేష్ఠి, ఊ. కోటిలింగంశ్రేష్ఠి, కీ. శే. ఊ. వేంకటస్వామిశ్రేష్ఠి, 7 ప్రథమ అఖండభారతీయ సమావేశము, ఆంధ్రపరిశోధక మహామండలి తృతీయ వార్షికోత్సవము, స్కౌటు మాస్టర్ల ట్రెయినింగు కాంపు, పుష్కర బాలభటసేవకులు, బందరు యువజనసంఘము 8 ఆంధ్ర వాణిజ్య విద్యార్థులు, మద్రాసు ఇంజినీరింగు కాలేజి, ప్రొఫెసరు ఎం. వి. కృష్ణారావు, ప్రొఫెసరు లక్ష్మాజిరావు, విద్వాన్ జి. నలిగోదావరిశర్మ, రాజద్రోహి యని అనుమానింపబడిన 11 సంవత్సరముల మహమ్మదీయబాలుడు, 8. రాయిబహద్దరు ఎ. పాపారావునాయుడు, అనంతసూరి వేరనార్యకవి, కె. వి. రమణయ్య, ఆయుర్వేదపండిత సి. టి. అరుమగంపిళ్లె, రావుసాహెబు ఎం. హంపయ్య, కీ. శే. పెద్దాడ సాంబశివరావు, జ్యోతిష రత్నాకర శివశంకర సిద్ధాన్తి, ఓం. శ్రీ, గోమేధికము శంకరస్వాములవారు కీ. శే. పులవర్తి వేంకటకృష్ణయ్య, పిడపర్తి పెదపూర్ణయ్య సిద్ధాన్తి, కీ. శే. ప్రొఫెసరు రామానుజంగారు.

శ్రీ శివాభ్యాం నమః

దుర్మతి సంవత్సర సిద్ధాన్త పంచాంగం

శ్లో॥ శ్రీకల్యాణగుణావహం రిపుహరం దుస్స్వప్నదోషాపహం। గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదానతుల్యం నృణాం॥
ఆయుర్వృద్ధిద ముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం। నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతాం

ఆంధ్రపత్రిక

దినపత్రిక

చందా సం॥కు		రు.	24-0-0
,,	6 నెలలకు	,,	12-0-0
,,	3 ,,	,,	6-4-0
,,	1 ,,	,,	2-2-0

వారపత్రిక

చందా సం॥కు	రు	4-0-0
సంచిక సహా	,,	5-0-0
ప్రత్యేక సంచిక	,,	2-0-0

అమృతాంజనము

లోకప్రసిద్ధి బొందిన
దివ్యామృతము.
సకలవిధములైన
తలనొప్పుల మాన్పును.
శరీరమున కలుగు ఇన్ని
నొప్పులకు సంజీవివంటిది
అన్ని మందులషాపులలోను దొరకగలదు.
వెల బుడ్డి 1-కి రు. 0-10-0.

ఈ పంచాంగము

శ్రౌతశైవమార్గప్రవర్తకులును జోస్యుల వంశార్ణవ పూర్ణశశాంకులు నగు
బ్రహ్మశ్రీ మల్లయారాధ్యులవారి పుత్త్రుండును - బ్రహ్మశ్రీ, కుప్పా వేంకటకృష్ణశాస్త్రి గారు,
యీ. నాగేశ్వరశాస్త్రులవారి ప్రియశిష్యుండును నగు

కనకయ్యసిద్ధాంతి చే గుణింపబడి

ఆంధ్రపత్రికా ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

ఫలితాంశము.

ఈ సంవత్సరమున చైత్ర వైశాఖ మాసములయందు తొలకరి వర్షములు స్వల్పముగా కురియును. జ్యేష్ఠాషాఢ మాసములయందు అతివాయుసహితము లయిన యెండలు కాచును. అచ్చటచ్చట కొంచెముగా వర్షించును. శ్రావణ భాద్రపదముల యందు దేశభేదముచే కొన్నిచోట్ల సువృష్టియు కొన్నిచోట్ల మధ్యవృష్టియు కలుగును. ఆశ్వీజకార్తికమాసముల యందు చక్కగా సస్యోపయోగవర్షము కలుగును. పశువులు క్షీరప్రదములయి సౌఖ్యప్రదములయి యుండును. నదీనదములు చక్కగా ప్రవహించును. ఆరికలు ఉలవలు మినుములు శనగలు పెసలు ఇవి గాక, రక్తధాన్యములు గోధుమలు-వగయిరా ధాన్యములు చక్కగా ఫలించును. నువ్వులు నూనె బెల్లము తేనె శర్కర కర్పూరము బంగారము ముత్యములు వస్త్రములు వగయిరా రస నీరస వస్తువులకు ధాన్యాదులకు ధరలు హెచ్చును. ఆశ్వీజశు॥ ౧౫ లు సంపూర్ణచంద్రగ్రహణము కలుగును. చైత్ర శు॥ ౧౨ లు మొదలు బ ౭ ల పర్యంతం శుక్రమౌఢ్యమున్నూ భాద్రపద శు ౬ లు మొదలు ఆశ్వీజ శు॥ ౬ ల పర్యంతం గురు మౌఢ్యమున్నూ పుష్య శు ౮ లు మొదలు ఫాల్గుణ బ ౮ ల పర్యంతం శుక్రమౌఢ్యమున్నూ కలుగును. శ్రావణ శు ౧౨ లు కృష్ణా పుష్కర ప్రవేశము. దేశారిష్టరోగములవల్ల ప్రజలు ఈతిబాధలు గలిగియుందురు. పంటలు ౭ వీసముల కెక్కుడు ఫలించును.

స్వస్తి సర్వేజనాః సుఖినోభవంతు. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీగురుభ్యో నమః.

అబ్దత్రయవివరణం అస్మిన్ దేశే లోకవ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః శేషాచలస్యదక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః వింధ్యస్యోత్తరదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః సర్వత్ర గురూదయవర్షం గ్రాహ్యః చాంద్రమానేన అయం దుర్మతినామ సంవత్సరః సౌరమానేన ఏతత్సంవత్సర చైత్రశు॥ ౪ ల పర్యంతం రౌద్రినామ సంవత్సరః తదుపర్యబ్దాంతం దుర్మతినామ సంవత్సరః బార్హస్పత్యమానేన శ్రీముఖనామ సంవత్సరః గురూదయవశాత్ ఫాల్గుణాబ్దః అస్య సమస్తకళ్యాణభాజనస్య శ్రౌతస్మార్తనిత్యనైమిత్తిక కామ్యకర్మానుష్ఠాన క్రియాతంత్రజ్ఞానవ్యవహారహేతుర్భూతస్య దుర్మతినామ సంవత్సరస్య సృష్ట్యాదిగతసౌరాబ్దాః ౧౯౫ కో ౫౮ లక్ష ౮౫ వే ౨౨ కల్యాదిగతాబ్దాః ౫౦౨౨ శాలివాహనశకగతాబ్దాః ౧౮౪౩ ప్రభవాదిగతాబ్దాః ౫౪ హూణ ౧౯౨౧-౧౯౨౨ ఫసలి ౧౩౩౦-౧౩౩౧ హిజరి ౧౩౩౧ అస్య దుర్మతినామ సంవత్సరస్య అస్యబ్రహ్మణః సౌరసిద్ధాంతమార్గేణ పరమాయుః శతార్ధంగతం అనంతరం ప్రథమవర్షే ప్రథమమాసే ప్రథమపక్షే ప్రథమదివసే అహ్ని త్రయోదశ ఘటికాః ద్విచత్వారింశద్విఘటికాః గతాః.

అస్య సంవత్సరస్య రాజాదినిర్ణయః క్రియతే

రాజా శనిః	పురోహితో శనిః
మంత్రిః బుధః	పరీక్షకః శుక్రః
సేనాధిపః కుజః	గణకః రవిః
సస్యాధిపః శనిః	గ్రామపాలకః బుధః
ధాన్యాధిపః గురుః	దైవజ్ఞాధిపః కుజః
అర్ఘాధిపః కుజః	పశునాయకః బలభద్రః
మేఘాధిపః కుజః	ప్రకారాంతరేణ పోతరాజః
రసాధిపో చంద్రః	
నీరసాధిపో శుక్రః	

అస్మిన్ అబ్దే సంవర్తనామకో మేఘః మేరోః ఉత్తర దిగ్భాగే మేఘస్యోత్పత్తిః మేఘఫలం ॥ శ్లో॥ వారిపూరిత తోయంచ। వర్షణం పర్వదిక్షుచ। లవణార్ణవ పర్యంతం సంవర్తాభ్రస్య లక్షణం॥ ఏకాఢక పరిమితవర్షం। వాయుసహితవృష్టిః ఆఢకప్రమాణం శ్లో॥ షష్ఠియోజన విస్తీర్ణం శతయోజన మున్నతం ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే॥ దశభాగాః సముద్రేషు షడ్భాగాః పర్వతేషుచ। భూమ్యాంతు భాగా శ్చత్వారః వాసవేన వినిశ్చితః.

అథ వర్షధాన్యాదయో లిఖ్యంతే

వర్షం ౧౧ ధాన్యం ౧౨ శీతం ౫ తృణం ౧ః ఉష్ణం ౧౧ మారుతం ౧౧ ప్రజావృద్ధి ౧౨ ప్రజాక్షయం ౧౨ రాజవిద్వరం ౫ ఉగ్రం ౧౧ పుణ్యం ౧౨ పాపం ౫ వ్యాధయః ౧౫ తచ్ఛాంతిః ౫ ఆచారః ౧౫ అనాచారః ౧౩ జన్మాని ౫ మరణాని ౫ దేశ ఉపద్రవం ౧౩ దేశస్వాస్థ్యం ౧౩ చోరభయం ౯ తచ్ఛాంతిః ౨ అగ్నిభయం ౨ తచ్ఛాంతిః ౧౧ దుష్టనిగ్రహం ౩ శిష్టపరిపాలనం ౧౧ సుఖం ౨ దుఃఖం ౨ ఉత్సాహం ౧౧ క్షుత్ ౩ తృష్ణ ౧౧ నిద్ర ౨ ఆలస్యం ౧ ఉద్యోగం ౧ శాంతం ౧ క్రోధం ౯ డంబం ౯ మిత్రత్వం ౨ మిత్రభేదం ౫ రసనిష్పత్తి ౨ ఫలనిష్పత్తి ౧౧ అతివృష్టి ౧౨ అనావృష్టి ౯ శలభాః ౯ శుకాః ౩ మూషకోత్పత్తి ౧౩ స్వచక్రభయం ౯ పరచక్రభయం ౫ జ్ఞానం ౧౧ అజ్ఞానం ౧౨ కాపట్యం ౧౦ నిష్కాపట్యం ౯ ధార్మికం ౧౨ అధార్మికం ౩ సత్యం ౯ అసత్యం ౧౧ దయ ౯ నిర్దయ ౧౧ విశ్వాసం ౯ అవిశ్వాసం ౧౫ న్యాయం ౧౫ అన్యాయం ౧౨ కామం ౨ క్రోధం ౯ లోభం ౩ మోహం ౨ మదం ౨ మత్సరం ౨ భోగం ౧౧ మనోవ్యథ ౫ భయం ౯ శౌర్యం ౯ ద్వేషం ౨ ప్రతిష్ఠా ౫ అప్రతిష్ఠా ౫ సస్యవృద్ధి ౩ పశువృద్ధి ౧౧ తన్నాశః ౧౩ పిపీలికవృద్ధిః ౫ తన్నాశః ౫ వృశ్చికవృద్ధిః ౧౩ తన్నాశః ౧౩ పక్షివృద్ధిః ౯ తన్నాశః ౨ శుకవృద్ధి ౯ తన్నాశః ౨ గోమాయువృద్ధి ౯ తన్నాశః ౨ ఉష్ట్రివృద్ధిః ౯ తన్నాశః ౨ ఛాగవృద్ధి ౧౧ తన్నాశః ౨ మక్షికవృద్ధిః ౧౫ తన్నాశః ౩ శ్వానవృద్ధిః ౯ తన్నాశః ౧౫ మహిషవృద్ధిః ౧౫ తన్నాశః ౩ మృగవృద్ధిః ౧౫ తన్నాశః ౩ గోవృద్ధి ౧౫ తన్నాశః ౩ మూషకవృద్ధి ౨ తన్నాశః ౩ వ్యాఘ్రవృద్ధిః ౨ తన్నాశః ౨ భల్లూకవృద్ధిః ౨ తన్నాశః ౧౧ సర్పవృద్ధి ౫ తన్నాశః ౯ గార్దభవృద్ధిః ౯ తన్నాశః ౨ అశ్వవృద్ధి ౧౧ తన్నాశః ౫ విప్రవృద్ధిః ౧౫ తన్నాశః ౨ క్షత్రియవృద్ధిః ౨ తన్నాశః ౧౧ వైశ్యవృద్ధిః ౧ తన్నాశః ౨ శూద్రవృద్ధి ౩ తన్నాశః ౯ మ్లేచ్ఛవృద్ధిః ౫ తన్నాశః ౫ సంకరవృద్ధి ౧ తన్నాశః ౫ వజ్రవృద్ధి ౫ వైడూర్యవృద్ధి ౧౩ మరకతం ౯ మాణిక్యవృద్ధి ౩ గోమేధికవృద్ధి ౩ పుష్యరాగవృద్ధి ౩ నీలవృద్ధి ౧౧ ప్రవాళం ౧౧ మౌక్తికం ౯ సువర్ణం ౨ రజతం ౯ కాంస్యం ౧౧ తామ్రం ౧౩ లోహం ౩ అయోవృద్ధి ౧౩ సీసవృద్ధి ౧౧ త్రపు ౩ విద్యుత్ ౪ శిలావృష్టి ౧ ఘనగర్జితం ౪.

అథ సంవత్సరఫలాని

చాంద్రమానాబ్ద ఫలం:— శ్లో॥ దుర్మత్యబ్దే దుర్మతయోభవంత్యఖిల భూమిపాః తథాపి సుఖినో లోకాః సంగ్రామే నిర్జితారయః ఇదంఫలం అబ్దప్రభృతివత్సరాంతం। సౌరమానేన రౌద్రినామ సంవత్సరఫలం॥ శ్లో॥ అన్యోన్యనృపసంక్షోభం చోరవ్యాఘ్రాదిభి ర్భయం మధ్యవృష్టి రనర్ఘత్వం। రౌద్రాబ్దే మధ్యమంఫలం। ఇదంఫలం అబ్దప్రభృతి చైత్రశుద్ధ ౪ ల పర్యంతం తదుపర్యబ్దాంతం దుర్మతినామ సంవత్సరఫలం పూర్వమేవ ఉక్తం॥ బార్హస్పత్యమానేన శ్రీముఖనామ సంవత్సరఫలం॥ శ్లో॥ శ్రీముఖాబ్దేమర్ఘపూర్ణాలోకర్ణాబలయేవభూః సస్యపీతావరావారి గవాంస్తుంగ పయోధరాః॥ గురూదయ వశాత్ ఫాల్గుణాబ్ద ఫలం శ్లో॥ చోరాశ్చ ప్రబలాః స్త్రీణాం దౌర్భాగ్యం మనుజాః ఖిలాః క్వచిద్వృష్టిః క్వచిత్సౌఖ్యం క్వచిత్పుష్టిస్తు ఫాల్గునే శ్రీ శ్రీ శ్రీ.

అమృతాంజనము అన్నినొప్పులకు సిద్ధౌషధము

అథ రాజాదీనాం ఫలాని:— రాజ్ఞః శనేఃఫలం॥ శ్లో॥ మధ్యాని
సస్యాని విచిత్రవృష్టిః చోరామయ ప్రోద్ధత రాజకోపః యదుత్తరం
సస్యచయం సుధాన్యం సంపూర్ణ మస్మిన్ రవిజేబ్దనాథే ఇదంఫలం
సౌరాష్ట్రవిదర్భదేశేషు ప్రశస్తం॥ మంత్రిణః బుధస్యఫలం॥ వాయు
నా పీడితా మేఘాః సర్వేపాపరతానరాః సోమపుత్రస్య మంత్రిత్వే ఫలం। చంద్రమసః పంచమేమండలే విద్యమానత్వాత్ వృష్టినాశః
జాయతే మధ్యమంఫలం ఇదంఫలం పౌండ్రకళింగదేశేషు ప్రశస్తం॥ సే
నాధిపతేః కుజస్యఫలం శ్లో॥ వనేగ్నిబాధా గ్రామేచ దుఃఖితా సక
లాజనాః అత్యంతయుద్ధం భూపానాం భౌమే సైన్యాధిపే సతి॥ ఇదం
ఫలం సర్వదేశేషు ప్రశస్తం॥ సస్యాధిపతేః శనేఃఫలం॥ శ్లో॥ తిలమాష
కుళుత్థాది కృష్ణధాన్యానియానిచ కృష్ణభూమిస్తు ఫలితా మందే
సస్యాధిపే సతి॥ ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం ధాన్యాధి
పతేః గురోఃఫలం॥ శ్లో॥ సువృష్టి స్సర్వదేశానాం సర్వసస్య సమృ
ద్ధయః। భవంతి గావో మధుఘాః గురౌధాన్యాధిపే సతి॥ ఇదం
ఫలం సర్వదేశేషు ప్రశస్తం॥ అర్ఘాధిపతేః కుజస్యఫలం శ్లో॥ భౌమే
ర్ఘపతౌ స్వల్పవృష్టిర్వాయుసమన్వితా। క్వచిద్వృష్టిః క్వచిద్ధాన్యం
ప్రజారోగ్యంక్వచిత్క్వచిత్॥ ఇదంఫలం ఆంధ్రదేశే ప్రశస్తం॥ మేఘాధి
పతేః కుజస్యఫలం॥ శ్లో॥ మహావాయు రనర్ఘంచ స్వల్పవర్షం తథా భువి।
రక్తసస్యాని జాయంతే భౌమే మేఘాధిపే సతి. ఇదంఫలం సర్వదే
శేషు ప్రశస్తం॥ రసాధిపతేః చంద్రస్యఫలం॥ శ్లో॥ తిలతైలగుడక్షౌద్ర
పయాంసిదధిశర్కరాః అర్ఘవృద్ధ్యా ప్రజాయంతే చంద్రేయదిరసాధిపే
ఇదంఫలం కొంకణమాగధదేశయోః ప్రశస్తం॥ నీరసాధిపతేః శుక్రస్య
ఫలం శ్లో॥ కర్పూరాగరుగంధానాం హేమమౌక్తికవాససాం వృద్ధిర
ర్ఘణజాయంతే శుక్రేనీరసనాయకే। ఇదంఫలం మాళవదేశే ప్రశస్తం॥
పురోహితస్యశనేఃఫలం॥ శ్లో॥ మధ్యసస్యార్ఘవృద్ధిశ్చ బుద్ధిహీనాః పురో
హితాః। నరాణాంసుఖమత్యంతం సూర్యపుత్రేపురోహితే॥ పరీక్షకస్య
శుక్రస్యఫలం॥ శ్లో॥ వర్ధంతి సూకధాన్యాని ఫలితా వృక్షజాతయః
బహుక్షీరప్రదాగావో పరీక్షే భృగునందనే। గణకస్యరవేః ఫలం శ్లో॥
సర్వేయుద్ధకరాభూపాః అనర్ఘం వ్యాధిసంకులం అన్యోన్య వైరిణః
సర్వే గణకే భాస్కరేసతి॥ గ్రామపాలకస్య బుధస్యఫలంశ్లో॥ గ్రామా
ణాంపాలకేసౌమ్యే సుఖినో గ్రామవల్లభాః గ్రామాణాం సుఖమ
త్యంతం రాజానోనయగామినః॥ దైవజ్ఞాధిపతేః కుజస్యఫలం॥
శ్లో॥ చోరాగ్ని శస్త్రబాధాచ రాజానో యుద్ధకాంక్షిణః దైవజ్ఞే
భూమిపుత్రేతు దైవజ్ఞామందబుద్ధయః॥ ఇమాని పురోహితాదిఫలాని
సర్వదేశేషు ప్రశస్తాని॥ పశునాయకస్య బలభద్రస్యఫలం శ్లో॥ సువృష్టిః
సర్వదేశానాం తృణసస్య సమృద్ధయః మధ్యదేశే సుభిక్షంచ రామ
శ్చేత్పశునాయక॥ పక్షాంతరే పోతరాజస్యఫలం। పోతరాజోపశూన్
హంతి॥ శ్రీ శ్రీ శ్రీ

అథ ఆర్ద్రాప్రవేశ కాలఫలాని. ఏతత్సంవత్సర జ్యేష్ఠ
కృష్ణప్రతిపద్భృగువాసరే పూర్వాషాఢానక్షత్రే బ్రహ్మనామయోగే
తైతులాకరణే సూర్యోదయాది సప్తవింశద్ఘటికా త్రిపంచాశ ద్విఘ
టికాసమయే రవేః ఆర్ద్రాప్రవేశత్వాత్ తత్ఫలానిలిఖ్యంతే॥ తిథిఫలం

ద్వితీయాయాం సస్యవృద్ధిః॥ వారఫలం శ్లో॥ భౌమేవృష్టివినాశనం॥ నక్ష
త్రఫలం। తోయపూర్ణవృష్టిక్లృప్త్యదా। యోగఫలంవినాశః। కరణఫలం
తైతులేశుభకృష్ణిత్యం॥ కాలఫలం దివార్ద్రా సస్యనాశాయ గ్రంథాం
తరే శ్లో॥ అస్తంగతార్ద్రా బహుసస్యసంపదః॥ ధరణ్యాదిషణ్మండల

అథ మేష సంక్రాంతిఫలాని॥ ఏతత్సంవత్సర చైత్ర శుద్ధ ౧౧ బుధవా
సరే దివా సూర్యోదయాది త్రయోఘటికాః చత్వారింశద్విఘటికా
సమయే భానోః మేషరాశిప్రవేశత్వాత్ తత్ఫలం శ్లో॥ దివాచేన్మేష
సంక్రాంతిః అనర్ఘకలహప్రదా గ్రంథాంతరే। పూర్వాహ్నా కాలేజగ
తో విపత్తిః। వారఫలం సౌభాగ్యం సౌమ్యవాసరే.

అథ ఫలచతుష్టయం. జ్యేష్ఠశుక్ల ప్రతిపద్యుక్త భౌమవారఫలం।
సుభిక్షయుద్ధాయుధభీతికృత్స్య లోకాస్సదానోత్సవ నృపాశ్చరుద్ధాః।
దగ్ధంపురగ్రామవనానగాంశ్చ। జ్యేష్ఠాదిభూసూనుదినే మునీంద్రాః॥
ఆషాఢ శుక్ల ౧౧ భానువారఫలం అత్యల్పవృష్టిశ్చ.

ఆషాఢశుక్లనవమీయుక్త చిత్రానక్షత్రఫలం శ్లో॥ ఆషాఢస్య
సితేపక్షే నవమీచిత్రాసంయుతా సర్వసస్యసమృద్ధిస్యాత్ ప్రమో
దంతేనిరామయాః। తత్కృష్ణపక్షరోహిణీయుక్తదశమీఫలం॥ శ్లో॥
ఆషాఢేకృష్ణపక్షేతు దశమీరోహిణీయుతా। సర్వసస్యసమృద్ధిస్స్యాత్
ఏకాదశ్యాంతు మధ్యమం॥ ఏతత్ఫలచతుష్టయం చాంద్రమానేన
ప్రశస్తం॥ కుజచారఫలం॥

అస్మిన్ అబ్దే కుజవక్రాభావః॥ అథగురుచారఫలం॥ శ్లో॥
సింహరాశిగతే జీవే నిస్స్వా భూసురసజ్జనాః। అనావృష్టిర్వా శల
భయం నృపాయుద్ధే లయం యయుః॥ ఇదంఫలం అబ్దప్రభృతి
శ్రావణశుక్ల ఏకాదశీ పర్యంతం తదుపర్యబ్దాంతం కన్యారాశిస్థిత
ఫలం॥ శ్లో॥ జీవేకన్యాగతే పుష్టా వృష్టిః స్వస్థాఃక్షితీశ్వరాః। మహో
త్సుకాః క్షితిసురాః స్వస్థాస్స్యుర్నిఖిలాజనాః॥ శనిచారఫలం
శ్లో॥ మృగేంద్రసంస్థేర్కసుతస్యనాగాః। జనాస్స్యురన్యాయపథా
నుగాశ్చ। బాహ్లీకగాంధారక చీనదేశాః సద్యోనికన్యాగణకాశ్చ
నష్టాః। ఇదంఫలం అబ్దప్రభృతి శ్రావణశుద్ధ౧౦పర్యంతం తదుపర్యబ్దాం
తం। కన్యారాశిస్థఫలం శ్లో॥ కన్యాస్థితే సూర్యసుతేతురంగ మృగేభ
ధాన్యార్ఘ సువృష్టివృద్ధిః నష్టంతథా కాముకపంచకస్య రసాశ్చదధ్యాభ
పతయశ్చనష్టా॥ శనేః పూర్వఫల్గునినక్షత్ర సంచారఫలం శ్లో॥ భాగ్య
స్థార్కిర్యదారాష్ట్రే పణ్యస్త్రీ రజనీపహా। ఇదంఫలం అబ్దప్రభృతి
జ్యేష్ఠబహుళపర్యంతం తదుపర్యుత్తరానక్షత్రఫలం శ్లో॥ ఉత్తరస్థేశనిః
సర్వగుడాంబులవణాంతకృత్। ఇదంఫలం ఆశ్వీజబహుళ పర్యంతంతదు
పర్యబ్దాంతం। బుధాగత్యాదవక్రగత్యాచ హస్తానక్షత్రఫలం శ్లో॥ కర
స్థకో ద్విపగ్రామాభిమజ్ఞాపితచక్రవృత్ త్రినక్షత్ర సంచారఫలంత్రిభ
గతకథ మఫలాదిసకరతసయోవినిర్దిష్టః॥ అథ మౌఢ్యనిర్ణయః
చైత్రశుద్ధ ౧౨ జయవాసర ప్రభృతి బ౭ శుక్రవాసరపర్యంతం శుక్ర
మౌఢ్యం భాద్రపద శుద్ధ ౬ ఉ బుధవాసర ప్రభృతి ఆశ్వీజ శుద్ధ ౬
పర్యంతం పశ్చాద్గురు మౌఢ్యం పునః పుష్యశుద్ధ సోమవాసర ప్ర

అమృతాంజనమునకు సాటి వేరొండు లేదు

భృతి ఫాల్గుణ బ ౪ శుక్రవాసర పర్యంతం ప్రాక్ శుక్రమౌఢ్యం శేషాః మాసాః శుద్ధాః॥

అథ మకరసంక్రాంతి నిర్ణయః.

ఏతత్సంవత్సర పుష్య శుద్ధ ౧౫ శుక్రవాసరే పునర్వసు నక్షత్రే విష్కంభ నామయోగే బాలవాకరణే సూర్యోదయాది చత్వారింశత్ ఘటికా సప్తత్రింశ ద్విఘటికా సమయే భానోః మకరరాశి ప్రవేశత్వాత్ తత్ఫలం శ్లో॥ త్రిశీర్షం ద్విముఖంచైవ పంచవక్త్రం త్రినేత్రకం। లంబకర్ణం రక్తదంతం లంబభ్రూ దీర్ఘ నాసికం అష్టబాహుం ద్విపాదం చవికృతం కృష్ణ రూపకం స్త్రీపుంరూపం సువిజ్ఞేయం సంక్రాంతి నరలక్షణం॥ అస్య పురుషస్య మిశ్రనామధేయః తత్ఫలం పశూనా మరిష్టం నిర్మలోదక స్నానఫలం సువృష్టిః రక్తవస్త్ర ధారణం రోగప్రదం చందనలేపనం విప్రాణాంనాశః జాజిపుష్పధారణం శుభప్రదం ముక్తాభరణఫలం శుభప్రదం రజతపాత్రేపాయసభక్షణం పాత్రఫలం సుభిక్షం ఆహారఫలం పశునాశనం కదళీఫల భక్షణఫలం కదళీఫలనాశః రక్తచ్ఛత్రఫలం మహాయుద్ధం భిండివాలాయుధఫలం వ్యాధిభయం వ్యాఘ్రవాహనఫలం మృగక్షయం క్రోధచేష్టాఫలం జననాశం నివిష్టావస్థాఫలం శుభప్రదం దక్షిణదిగ్యానం తద్దేశానా మరిష్టం పక్షఫలం కృష్ణపక్షేయధాపుష్యే మకరస్తే దివాకరె సుభిక్షం క్షేమ మారోగ్యం జంతూనా మభయప్రదః తిథిఫలం క్షేమం వారఫలం శ్లో॥ భృగ్విందుగురుసౌమ్యేషు యదాసంక్రమతే రవిః సుభిక్షం క్షేమ మారోగ్యం సువృష్టి స్సర్వసంపదః కాలఫలం॥ రాక్షసనాశః, నక్షత్రఫలం శుభం-కరణఫలంయుద్ధంభవతి ముహూర్తఫలం అనిష్టః॥ శ్లో॥ సంక్రాంతి పురుషోధార్యః వర్ణద్రవ్యం నవృద్ధిదం । తస్మాత్సర్వప్రయత్నేన వర్ణద్రవ్యం నివృత్తయేత్ సంక్రాంతిపురుషోత్పత్తి కాలే స్నానదానాదికం కర్తవ్యం యేవమాలోడ్య నిశ్చిత్య ఫలం తృణాది సర్వసస్యాంతః సహాంశాధికం భవతి॥

అథ మౌఢ్యారనిర్ణయః క్రియతే.

శ్రావణ ౧౨ గురువాసరే పంచత్రింశద్ఘటికానంతరం సర్వమునీనాం కృష్ణాది మౌఢ్యారప్రవేశః.

అథ గ్రహణకాల నిర్ణయః క్రియతే.

ఏతత్సంవత్సర ఆశ్వీజ శుద్ధ ౧౫ భానువాసరే రేవతీనక్షత్రే కేతుగ్రస్త సోమోపరాగః సంపూర్ణగ్రాసః పింగళవర్ణః ఆగ్నేయస్పర్శః వాయవ్య నిమీలనం ఈశాన్యోన్మీలనం నైరృతి మోక్షః.



రాత్రౌ స్పర్శకాలః ఘ ౨౦-౪౦ ఘంటాః ౨-౬ నిమీలనకాల ఘ ౨౪-౨ ఘంటాః ౩-౨౭ మధ్యకాల ఘ ౨౪-౫౯ ఘంటాః ౩-౪౯ ఉన్మీలనకాలఘ ౨౫-౫౪ ఘంటాః ౪-౧౨ మోక్షకాలఘ ౨౯-౧౬ ఘంటాః ౫-౩౨ బింబాదర్శనకాలఘ ౧-౫ ఘంటాః ౦-౨౫ ఆద్యంతపుణ్యకాలఘటికాః ౯-౩౬ ఘంటాః ౩-౨౬.

గ్రహణఫలం— శ్లో॥ కాంభోజచీనా న్యవనాన్ సశల్యా బాహ్లీక సింధూ తటదేశగాంశ్చ ఆవర్తపౌండ్రక భిషాశ్చ కిరాతదేశాన్ దంష్ట్రాసురాశ్యేయుజి భూరి సువృష్టిదశ్చ।దక్షిణాయనత్వాత్ వైశ్య శూద్రాణా మరిష్టం గ్రాసఫలం. శ్లో॥ సర్వగ్రస్తౌ చంద్రసూర్యౌ క్షుద్వ్యాధ్యగ్ని భయప్రదౌ। రేవతీనక్షత్రే గ్రహణసంభవాత్ వారుణ మండల ఫలం॥ వారుణే సర్వజంతూనాం క్షేమం రాజ్ఞాంతు కలహప్రదం । చంద్రపర్వత్వా దనావృష్టిః జననాశః । కపిలవర్ణ ఫలం. శ్లో॥ కపిలే మ్లేచ్ఛనాశస్యాత్ దుర్భిక్షం సస్యనాశనం॥ అస్మిన్ గ్రహణః అర్ధరాత్రాత్ పరత్వాత్ ప్రత్యాబ్దికాది విషయే భోజనవిషయేచ నిస్సందేహః.

చాంద్రార్ఘాః.

చైత్ర వైశాఖ జ్యేష్ఠ శ్రావణ ఆశ్వయుజమాఘ ఫాల్గున మాసేషు సమార్ఘః. ఆషాఢ భాద్రపద కార్తిక పుష్యమాసేషు అత్యర్ఘః. మార్గశిరే శూన్యార్ఘః.

అథసౌరార్ఘాః.

మేష వృష మిథున సింహ ధను మకరేషు సమార్ఘః కన్యా వృశ్చికయోః అత్యర్ఘః కటక కుంభ తులా మీనేషు చ శూన్యార్ఘః.

అథ కందాయఫలాని.

అశ్వి	భర	కృత్తి	రో	మృ	ఆర్ద్ర	పున	పుష్య	ఆశ్రే
౪	౭	౨	౫	౦	౩	౬	౧	౪
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦
మఖ	పూఫ	ఉత్త	హ	చి	స్వా	విశా	అనూ	జ్యే
౭	౨	౫	౦	౩	౬	౧	౪	౭
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౩	౧	౪	౨	౦	౩	౧	౪	౨
మూ	పూషా	ఉషా	శ్ర	ధని	శత	పూభా	ఉభా	రేవ
౨	౫	౦	౩	౬	౧	౪	౭	౨
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౦	౩	౧	౪	౨	౦	౩	౧	౪

ఆదిశూన్యే మహావ్యాధి మధ్యశూన్యే మనోవ్యథా, అంత్యశూన్యే ఫలంస్వల్పం త్రిశూన్యే నిష్ఫలంభవేత్, విషమే త్వర్థలాభ

అమృతాంజనము సిద్ధామృతము ప్రతియింట నుండదగినది

స్యాత్ సమేతు సమతాంభవేత్ శూన్యేశూన్య మవాప్నోతి కందాయ ఫల మీదృశం.

ఆదాయవ్యయా.

మేష వృశ్చికయోః ఆ ౧౪ వ్య ౧౪ వృష తులయోః ఆ ౮ వ్య ౮ మిథునకన్యయోః ఆ ౧౧ వ్య ౫ కటకస్య ఆదాయః ౫ వ్య ౫ సింహస్య ఆదాయః ౮ వ్య ౧౪ ధనుర్మీనయోః ఆ ౨ వ్య ౮ మకర కుంభయోః ఆ ౫ వ్య ౨ సర్వాదాయః ౫౩ సర్వవ్యయః ౫౬.

అశ్వన్యాదీనాం సంవత్సరఫలాని.

అశ్విని	పుష్య	స్వాతి	ఉత్తరాషాఢానాం	భూషణం
భరణి	ఆశ్రేష	విశాఖ	శ్రవణానాం	రోగం
కృత్తిక	మఖ	అనూ	ధనిష్ఠానాం	ఆయువ్యం
రోహిణి	పూఫ	జ్యేష్ఠ	శతభిషాణాం	అర్థలాభః
మృగశిర	ఉత్తర	మూల	పూర్వాభాద్రాణాం	మనస్తాపం
ఆర్ద్ర	హస్త	పూర్వాషా ఉత్తరా	భాద్రాణాం	రాజపూజ్యం
పునర్వసు	చిత్త	అభిజిత్	రేవతీనాం	యుద్ధం

అథ రాజపూజ్యావమానాని.

	రాజపూ.	అవమానం.		రాజపూ.	అవమానం.
మేషస్య	౨	౬	తులాయాః	౭	౫
వృషభస్య	౬	౬	వృశ్చికస్య	౩	౧
మిథునస్య	౨	౨	ధనుషః	౬	౧
కటకస్య	౫	౨	మకరస్య	౨	౪
సింహస్య	౧	౫	కుంభస్య	౫	౪
కన్యాయాః	౪	౫	మీనస్య	౧	౭

అథ వర్ష యోగాః తద్భంగాశ్చ లిఖ్యంతే.

చైత్ర శుద్ధ ౧ ప్రభృతి బ ౩౦ ల పర్యంతం సర్వగ్రహాణాం జలామృతనాడీ సంచారవశాత్ శుక్రోదయవశాత్ స్వల్పవృష్టిః, వైశాఖ శుద్ధ ౧ ల ప్రభృతి జ్యేష్ఠ శుద్ధ ౧ పర్యంతం గురు శుక్ర శనీనాం శుభనాడీషు విద్యమానత్వేపి రవి కుజ బుధానాం చండ దహననాడీషు విద్యమానత్వాత్ వాయుసహిత ఆతపేనసహ కించి ద్వృష్టిర్భవతి, జ్యేష్ఠాషాఢేషు సర్వగ్రహాణాం క్రూరనాడీషు సంచార వశాచ్చ పురో బుధ దోషవశాచ్చ వృష్టినాశో విద్యమానత్వేపి గురు శన్యోః సునాడీషు విద్యమానత్వాత్ జలచంద్రయోగకాలే క్వచిద్వృష్టి ర్భవతి. శ్రావణమాసే రవి బుధ గురు శనీనాం సౌమ్యజీవజలామృతనాడీషు విద్యమానత్వాత్ శనే రస్తంగతత్వాచ్చ వృష్టియోగో సత్వేపి కుజ శుక్రయోః క్రూరనాడీషు విద్యమానత్వాత్ పురో బుధ దోషవశాచ్చ దేశభేదేన వృష్టిః భవతి. భాద్రపదమాసే రవ్యాది సర్వగ్రహాణాం సౌమ్యనాడీషు సంచారత్వాత్ గురో రస్తంగతత్వాచ్చ సువృష్టియోగః తన్మధ్యే సింహాంగారక పురో బుధ దోషవశాచ్చ వృష్టిభంగత్వేపి స్వల్పవృష్టిః భవతి. ఆశ్వీజమాసే రవ్యాదిగ్రహాణాం సునాడీషు సంచారవశాచ్చ శనేరుదయవశాచ్చ వృష్టియోగో సత్వేపి సింహాంగారక దోషవశాత్ క్వచిద్దేశే వృష్టిభంగః క్వచిద్దేశేవృష్టిః. కార్తికమాసే సర్వగ్రహాణాం సునాడీషు సంచారవశాచ్చ శుక్రస్య ప్రాక్‌దిశిస్థ మఖాపంచక నక్షత్ర సుయోగవశాచ్చ బుధ శుక్రసమీప వశాచ్చ సువృష్టిః.

అథ దేశారిష్టయోగాః.

చైత్ర శుద్ధ ౧ ప్రభృతి ఆషాఢ బ ౩ లు పర్యంతం శని గుర్వోః సింహగాశిస్థగోషః శ్రావణ శుద్ధ ౧౨ ల ప్రభృతి వత్సరాంతం గురు శన్యోః యేకరాశిస్థదోషః వత్సరాది మారభ్య ఆషాఢ బ ౩౦ ల పర్యంతం శనేః వక్రగత్వాచ ఋజుగత్వాచ సింహరాశి స్థితదోషః ఆశ్వీజ బ ౧౦ లు ప్రభృతి మార్గశిర శు ౧౪ ల పర్యంతం కుజ గురు శని రాహూణాం కన్యారాశిస్థితదోషః. శ్రావణ శు ౧౨ ప్రభృతి వత్సరాంతం గురురాహ్వోః యేకరాశిస్థితదోషః. భాద్రపద శుద్ధ ౩ లు ప్రభృతి బ ౬ ల పర్యంతం కన్యారాశౌ శని బుధ సంచార దోషః। భాద్రపద శుద్ధ ౧౪ లు ప్రభృతి ఆశ్వీజ శుద్ధ ౧౩ ల పర్యంతం రవి శన్యోః యేకరాశిస్థదోషః. ఫాల్గున శుద్ధ ౮ ల ప్రభృతి వత్సరాంతం గురుశుక్రయోః సంసప్తకదోషః భాద్రపద శుద్ధ ౭ ల ప్రభృతి, ఆశ్వీజ బ ౧౦ ల పర్యంతం సింహాంగారకదోషః యేతేషాంఫలాని లిఖ్యంతే.

శ్లో॥ రవిమందా వేకరాశౌ నృపాణాం కలహోభవేత్ బుధ మందా వేకరాశౌ దుర్భిక్షం వ్యాధిపీడనం॥ భౌమేజ్యమందాయది యేకరాశౌ పరస్పరం సప్తమభేస్వితాస్యుః ॥ సాకేత లంకా పురిదేశమధ్యే క్షుధాభయం శస్త్రభయం నరాణాం॥ప్రాక్‌పశ్చిమస్థానురజానవేజ్యౌ పరస్పరం సప్తమరాశిసంస్థౌ॥తథాప్రజానాం భయదం జలాగ్ని రోగాస్త్రచోరాహి నిశాచరేభ్యః॥ మేషే ధనుర్మీన వృషాళిసింహే ధరాసుతో సూర్యసుతశ్చ వక్రగః। హయాంశ్చ నాగాంశ్చ నరాంశ్చగోకులాత్రిభాగశేషం కురుతే ధరిత్ర్యాం॥ యావన్మార్తాండసూనా ప్రవిశతి ధనుషం మీనకన్యేచ రాశౌ తావద్రాజేంద్రపీడా జనపతి మరణం క్షుత్పిపాసాదిఘోరాః॥

పంచాంగశ్రవణఫలం.

యఃశృణోతి మధు శుక్లపక్షకే వర్షనాథ సచివాదికం ఫలం, ప్రాప్నుయా ద్దురిత ముక్త విగ్రహః ఆయు రర్థ మతులం యశస్సుఖం, కన్యావనీ కాంచన దిగ్గజానాం గవాం సహస్రం సతతం ద్విజేభ్యః, దత్వా ఫలం యల్లభతే మనుష్య స్తత్తత్ఫలా న్యబ్దఫలాని శృణ్వన్. రాజా మంత్రీః సస్యనాథో రసానా మీశాస్సార్ఘం స్వామినో నీరసానాం అర్ఘాధీశః కించ మేఘాధినాథో దద్యుఃశ్రేయః శృణ్వతాం తత్ఫలాని.

తామర తైలము:—తామర, తీట, దురద మొదలగువాటికి మంచిమందు.
డబ్బీ 1-కి వెల అణాలు 0-6-0 మాత్రమే — డజను 1-కి రూ 4-0-0 మాత్రమే.

అమృతాంజనము దురదను తొలగించును

శంకుస్థాపనాది ముహూర్తములకు శుభమైన తిథివారనక్షత్రములను తెలియజేయు చక్రము

ముహూర్తము పేరు.	తిథులు.	వారములు.	నక్షత్రములు.	లగ్నములు.	విశేషవిధులు.
శంకుస్థాపనం	౩-౫-౭-౧౧-౧౩	బు-గు-శు	రో-మృ-హ-రే-అనూ-ఉఫ-పుష్య-శ్ర-పున-ధ-శ-అశ్వ-స్వా	వృ-కర్కా-కుం-మీ	చతుర్థశుద్ధిః
గృహప్రవేశం	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉఫ-స్వాతి అనూ-శ్ర-ధ-శత	వృష-సింహ-వృశ్చి కుం-మీ-క-ధ-మి	అష్టమ, ద్వాదశశుద్ధిః
నిషేకం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-రో-ఉఫ-హ-స్వా-అనూ-మూల ఉషా-శ్ర-శత-ఉభా	వృ మి-కర్కా-సిం తు-ధను-కుం-మీ	లగ్నశుద్ధిః
గర్భాధానం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	రో-ఉఫ-హ-స్వాతి-అనూ-ఉషా-శ్రవ శత-ఉభా-ధని-మృగ	వృ-మి-క-సిం-తు ధను-కుంభ	లగ్నశుద్ధి-సప్తమమందు పాపగ్రహములు లేకుం డుట పర్వవర్జముగా
పుంసవనం	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వ-రో-మృగ-పు-పుష్య-ఉఫ-హ-చి స్వా-అనూ-మూల-ఉషా-శ్రవ-ధ-శత ఉభా-రే	మ-ధ-మి-మీ	నవమశుద్ధిః-మూడవ మాసం
సీమంతం	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	ఆ-మం-గు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉఫ-హ-చి స్వా-అనూ-మూ-ఉషా-శ్ర-ధ-శ-ఉభా-రే	మే-ధ-మీ	౪-౬-౮-మాసముల-నవ మ శుద్ధిః
జాతకర్మ	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	రో-ఉభా-ఉషా-స్వా-పున-శ్ర-ధని-శత అశ్వ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-క-ధను-మీన-కటక	అష్టమశుద్ధిః
నామకరణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-ఉత్తరాత్రయం-స్వా-పున-శ్ర ధ-శ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-కన్యా-ధను-మీన-కటక	అష్టమశుద్ధిః
డోలారోహణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-ఉత్తరాత్రయం-పున-హ-చి స్వాతి-వి-అనూ	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీ	౧-౩-౫మాసములు శుభం అష్టమశుద్ధిః
అన్నప్రాశనం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్ర యం-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధను-మీ	పురుషులకు-౬-౮-౧౦ మాసముల యందును స్త్రీలకు ౫-౭-౯-మాసములు, శుభం దశమశుద్ధి, లగ్నమందుపాపగ్రహములు లేకుండుట
కర్ణవేధః	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-మృ-పున-పుష్య-హ-చి-స్వాతి-అనూ శ్ర-ధ-శ-రే-ఆర్ద్ర-ఉత్తరాత్రయం	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ	౬ ౮ మాసములయందు శుభం అష్టమశుద్ధిః
కేశఖండనం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-మృ-పున-పుష్య-హ-చి-స్వా-శ్ర ధ-శ-రేవతి	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ	ఉత్తరాయణం - పూర్వాహ్ణం
అక్షర స్వీకారము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-పున-పుష్య-హ-చిత్త-అనూ శ్ర-ధ-రేవతి	మే-కర్కా-తు-మ	ఉత్తరాయణం, ౫-వ సం॥ అష్టమశుద్ధి, సూర్యుడు చర స్థిరరాసులయం దుండగా
విద్యారంభః	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	ఆ-సో-బు-గు-శు	అశ్వ-మృ-ఆర్ద్ర-పున-పుష్య-ఆశ్లే పూర్వత్రయం-హ-చి స్వా-అనూ-మూల	మే-కర్కా-తు-మ	అనధ్యయనములను విడిచి పెట్టవలెను. శస్త్రవిద్యా భ్యాసమునకు-ఆది-మంగళ వారములు-శుభం
ఉపనయనం	౨-౩-౫-౭-౧౦	బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్ర యం-హ-చి-స్వా-శ్రవ-ధ-శత	పాపగ్రహములు కేంద్రమందు లేకుం డ నుండు లగ్నము	అష్టమశుద్ధి-లగ్నమందు పాపగ్రహములు లేకుం డుట-పూర్వాహ్ణము

అమృతాంజనము సకలనొప్పులకు సంజీవివంటి దివ్యామృతము

ముహూర్తము పేరు.	తిథులు	వారములు.	నక్షత్రములు.	లగ్నములు	విశేషవిధులు.
వివాహం	౨-౩-౫-౭-౧౦-౧౩	బు-గు-శు	రో-మృ-మ-స్వా-హ-అనూ-శ్ర-రే-ఉత్తరాత్రయం-మూల	వృ-మి-కర్కా-కన్యా-తు-ధను-మీ-మే	సప్తమ శుద్ధిః
కంచుకధారణం	౨-౩-౫ ౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-ఉత్తరాత్రయం-హస్త-చి-స్వా-అనూ-శ్ర-రే	వృ-మీ-కర్కా-క-తు-ను-కుం-ధ	పూర్వాహ్నమందు శుభము
నవవస్త్రధారణము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩.	బు-గు-శు	అశ్వి-ఉత్తర-ఉత్తరాషాఢ-ఉత్తరాభాద్ర-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ-ను-కుం	తృతీయాశుద్ధిః
ప్రయాణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	మృ-అశ్వి-పుష్య-పున-హ-అనూ-శ్ర మూల-ధ-రేవతి	మే వృ-కర్కా-తు-ధను-మీనం-మకరం	పంచమశుద్ధిః-వారశూల-తిథిశూల-నక్షత్రశూలలు కల దిక్కులు వదలిపెట్టవలెను.
కూపారంభః	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో బు-గు-శు	రో-పుష్య-ఉత్తరాత్రయం-హ-అనూ-శ్ర శత-ధ-రేవతి	కర్కా-వృ-మీ-ను-	తూర్పు-ఈశాన్య-ఉత్తర దిక్కులయందు ఉత్తమము
బీజావాపము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	సో-బు-గు-శు	రో-హ-చి-స్వా-పున-పుష్యమి-ఉత్తరాత్రయం-మూల-ధ-రే	వృ-మి కర్కా-కన్య తుల ధను-మీనం	శుభగ్రహదృష్టిగల లగ్నము శుభమైనది

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు వదలిపెట్టవలెను. పంచకరహితము కావలెను. చంద్రతారాబలయుక్తముగా నుండవలెను. పాపగ్రహములు అనగా - రవి- చంద్ర- కుజ- రాహు కేతు-క్షీణచంద్ర - పాపయుత । బుధులు- లగ్నమునకు- ౩-౬-౧౧ స్థానములయందును శుభగ్రహములగు గురు - శుక్ర - పూర్ణచంద్ర పాపయుతను కాని బుధుడు వీరలు లగ్నమునకు, ౧-౨-౪-౫-౭-౯-౧౦-౧౧ ఈ స్థానములయందును ఉండిన శుభము. చంద్రుడు పాపుడైనను శుభుడైనను లగ్నమునందు నుండకూడదు.

పంచకరహితము చేయు విధము

శుక్లప్రతిపత్తు మొదలగు-తిథి సంఖ్యయును ఆదివారము మొదలు వారసంఖ్యయును అశ్విన్యాదిగా నక్షత్ర సంఖ్యయును మేషాదిగా లగ్నసంఖ్యయును గలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ౧ మిగిలెనేని మృత్యుపంచకము. ౨ మిగిలెనేని అగ్నిపంచకము. ౪ మిగిలెనేని రాజపంచకము. ౬ మిగిలెనేని చోరపంచకము. ౮ మిగిలెనేని రోగపంచకము. శేషసంఖ్యలు శుభమయినవి.

మతాంతరముగా తిథిసంఖ్య శుక్లపక్షములో శుక్లప్రతిపత్తు నుండియు కృష్ణపక్షములో కృష్ణప్రతిపత్తు నుండియు గణించుట కలదు. మార్తాండగ్రంథరీత్యా గతతిథులను లగ్నసంఖ్యను కలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ముందు చెప్పిన మోస్తరుగనే చూచుకొనుట కూడ గలదు. ధ్రువకము కలః స్ఫుట శాస్త్రసమ్మతము కాదు.

గౌరీపంచాంగం కాలము ౧-కి ౩¾ ఘడియ. ఘంట ౧. నిమిష ౩౦.

పగటిముహూర్తములు

వారాః	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	ఆదా	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రిముహూర్తములు.

వారాః	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
౪	రోగం	ఉద్యో	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

అమృతాంజనమునకు సాటి వేరొండు లేదు

సకలవిధములైన నొప్పులకు సంజీవిని యని ప్రఖ్యాతిని బడసియున్నది

సూర్యునియొక్క ఉదయాస్తమయ కాలములు

నెలలు	తేది	ఉదయం ఘం	ని	అస్తం ఘం	ని	నెలలు	తేది	ఉదయం ఘం	ని	అస్తం ఘం	ని
ఏప్రియల్ ౧౯౨౧	౧	౬	౪	౬	౧౪	అక్టోబరు	౧	౫	౫౯	౫	[illegible]
	౧౦	౫	౫౮	౬	౧౫		౧౦	౬	౦	౫	౪౪
	౨౦	౫	౫౧	౬	౧౭		౨౦	౬	౨	౫	౩౮
	౩౦	౫	౪౪	౬	౨౦		౩౦	౬	౫	౫	౩౩
మే	౧	౫	౪౪	౬	౨౦	నవంబరు	౧	౬	౬	౫	౩౧
	౧౦	౫	౪౧	౬	౨౨		౧౦	౬	౧౦	౫	౩౦
	౨౦	౫	౩౮	౬	౨౬		౨౦	౬	౧౫	౫	౨౮
	౩౦	౫	౩౬	౬	౨౯		౩౦	౬	౨౧	౫	౨౮
జూన్	౧	౫	౩౬	౬	౩౦	డిసెంబరు	౧	౬	౨౨	౫	౨౮
	౧౦	౫	౩౬	౬	౩౨		౧౦	౬	౨౭	౫	౩౦
	౨౦	౫	౩౮	౬	౩౫		౨౦	౬	౩౨	౫	౩౫
	౩౦	౫	౩౯	౬	౩౭		౩౦	౬	౩౫	౫	౩౬
జూలై	౧	౫	౪౦	౬	౩౭	జనవరి	౧	౬	౩౧	౫	౪౬
	౧౦	౫	౪౨	౬	౩౭		౧౦	౬	౩౫	౫	౫౫
	౨౦	౫	౪౬	౬	౩౬		౨౦	౬	౩౭	౬	౦
	౩౦	౫	౪౮	౬	౩౨		౩౦	౬	౩౮	౬	౫
ఆగష్టు	౧	౫	౪౯	౬	౩౧	ఫిబ్రవరి	౧	౬	౩౮	౬	౫
	౧౦	౫	౫౧	౬	౨౭		౧౦	౬	౩౫	౬	౧౧
	౨౦	౫	౫౩	౬	౨౨		౨౦	౬	౩౩	౬	౧౪
	౩౦	౫	౫౫	౬	౧౪		౩౦	౬	౨౬	౬	౧౬
సెప్టెంబరు	౧	౫	౫౬	౬	౧౪	మార్చి	౧	౬	౨౬	౬	౮
		౫	౫౬	౬	౮		౧౦	౬	౧౬	౬	౧౦
		౫	౫౭	౬	౫౬		౨౦	౬	౧౨	౬	౧౨
		౫	౫౮	౫	౫౨		౩౦	౬	౪	౬	౧౫

అమృతయోగములు.

ఆ॥ రో-ఉత్తర-ఉత్తరాషాఢ-ఉత్తరాభాద్ర-హస్త-రే-శ్రవ-[మూల

సో॥ మృగ-స్వాతి-రేవతి-పున-శ్రవ.

మం॥ రోహి-మూల-అశ్వ-ఉఫ-ఉషా-ఉభా.

బు॥ పూష-పూఫ-పూభా-కృ-ఉఫ-ఉషా-ఉభా.

గు॥ అశ్వ-పుష్య-స్వా-మ.

శు॥ మూ-హ-రే-అశ్వ-అనూ-స్వా-ఉఫ-ఉషా-ఉభా.

శ॥ మ-స్వా-కృ-రో-శత.

మరణయోగములు

ఆ॥ అనూ-జ్యే-మ-విశా-ధని

సో॥ విశా-కృ-మ-పూభా-ఉషా

మం॥ శత-ఆర్ద్రి-వి-పూభా

బు॥ ధని-మూల-రే-అశ్వ-హ

గు॥ మ-రో-శత-ఆర్ద్రి-వి-పూఫ

శు॥ పుష్య-రో-జ్యే-శ్ర-అ-మ

శ॥ ఉఫ-హ-చి-ఉషా-పూభా-ఉభా-రే.

రాహుకాలం మొదలైనవి

వారములు	రాహుకాలం మొదలు	వరకు	గుళిక కాలం మొదలు	వరకు
	ఘం.	ఘం.	ఘం.	ఘం.
ఆదివారము	4½	6	3	4½
సోమవారము	7½	9	1½	3
మంగళవారము	3	4½	12	1½
బుధవారము	12	1½	10½	12
గురువారము	1½	3	9	10½
శుక్రవారము	10½	12	7½	9
శనివారము	9	10½	6	7½

[illegible] 24.1.0 [illegible]

అమృతాంజనము

అన్ని నొప్పులకు పరమామృతము. తలనొప్పుల మాన్పును. వాయువుపోట్ల బాపును. పార్శ్వపునొప్పుల బారదోలును. పోట్ల పోగొట్టును. వనమూలికలచే హిందూదేశ మందు తయారుచేయబడు మంచిమందు. దీనిని విదేశములలోకూడ వాడుచున్నారు.

వెలస్వల్పము-ఫలమధికము.

చక్క-నిడబ్బీతో సహా 1-కి 0-10-0

109, ఫేరి రోడ్డు, బొంబాయి. అమృతాంజనము డిపో, 6, తంబుశెట్టివీధి, మద్రాసు.

అమృతాంజనము అన్నిచోట్ల దొరకును

రజస్వలా తిథిదోషములు.

పాడ్యమియందు మహాపాపియును, విదియయందు పుత్రవతియును తదియయందు సౌఖ్యవతియును చవితియందు వ్యభిచారిణియును, పంచమియందు శుభప్రదురాలును, షష్ఠియందు వికృతసంచారిణియును, సప్తమియందు శుభప్రదురాలును, అష్టమియందు వికృతసంచారిణియును, నవమియందు విశేషకష్టవతియును, దశమియందు పుత్రివతియును, ఏకాదశియందు శుచిర్భూతురాలును, ద్వాదశియందు పరులను దూషించునదియును, త్రయోదశియందు పుత్రివతియును, చతుర్దశియందు కోపియును, పూర్ణిమయందు దుష్టవిచారిణియును, అమావాస్యయందు దుష్టచారిణియును అగును.

రజస్వలా నక్షత్రపాదగండములు.

భరణి-ఆశ్రేష-పుబ్బ, పూషా, పూభాద్రలయొక్క 1-వ పాదము భర్తృగండ మనియు, 2-వ పాదము పుత్రనాశనమనియు, 3-వ పాదము ధననాశనమనియు, 4-వ పాద మశుభమనియు చెప్పినను, కృత్తిక, ఆర్ద్రా, ఆశ్రేష, పున, మఖ, జ్యేష్ఠా, యీనక్షత్రములయొక్క 1-వ పాదము మంగళప్రద మనియు, రెండవపాదము 25 మంది భోజన మనియు, 3,4 పాదములు యథావిధి శాంతి యనియు, చెప్పబడియున్నది. కృ-మఖ-ఆర్ద్రా-పునర్వసు యీ నక్షత్రములయందును, ఆదివారము, మంగళవారము, శనివారములును దోషమయినవి; శాంతి జరుగవలెను.

ప్రసూతి తిథిగండ విభాగములు.

శ్లో॥ కృష్ణపక్షే చతుర్దశ్యాం ప్రసూతిఫల మశ్నుతే చతుర్దశ్యాంతు షడ్భాగం ప్రథమేనచదోషకృత్, ద్వితీయే పితరంహంతి తృతీయే మాతరంతథా। చతుర్థే మాతులంహంతీ పంచమే వంశనాశనం, షష్ఠేచైవ శిశుంహంతి శాంతింకుర్యా ద్యథావిధిః॥ తా. అనగా, కృష్ణపక్షమం దైన చతుర్దశిగడియలు ఆఱుభాగములు చేయవలయును. అందు 1 భాగమునకు దోషములేదు. 2 భాగమునకు పితృగండము. 3 భాగమునకు మాతృగండము. 4 భాగమునకు మేనమామగండము. 5 భాగమునకు వంశనాశనము, 6 భాగమునకు శిశుగండము.

ప్రసూతి జ్యేష్ఠానక్షత్ర దశగండములు.

శ్లో॥ జ్యేష్ఠాదౌజననీమాతా ద్వితీయే జననీపితా। తృతీయేజననీ భ్రాతా శిశుమాతాచతుర్థకం। పంచమే ఆత్మనాశాయ, షష్ఠేగోత్రక్షయం భవేత్। సప్తమేచోభయకులం, అష్టమే జ్యేష్ఠభ్రాతరం నవమే శ్వశురం హంతి దశమే పితరం హరేత్॥

పదిభాగములకు ప్రత్యేకగండములు

1 భాగము తల్లియొక్క తల్లికిని, 2 భాగము తల్లియొక్క తండ్రికిని 3 భాగము తల్లియొక్క అన్నకును 4 భాగము శిశువుయొక్క తల్లికిని 5 భాగము శిశువునకును 6 భాగము శిశువుయొక్క గోత్రజులకును 7 భాగము ఉభయకులములకును 8 భాగము శిశువుయొక్క అన్నకును 9 భాగము మామకును 10 భాగము తండ్రికిని గండములని తెలియవలయును.

మరణమునకు ద్విపాది త్రిపాది నక్షత్రములు దుష్టతిథ్యాదులు.

రో, కృత్తిక, మృ, పున, ఉత్తర, చిత్త, విశా, ఉషా, భరణి, యీనక్షత్రములయందు, మృతి పొందినతావున 3 మాసములవఱకు దీపము పెట్టుటకాని మనుష్యసంచారముగాని చేయగూడదు. ధని, పూభా, ఉభా, రేవ, శత, యీనక్షత్రములందు మృతి బొందిన తావున 6 మాసములవరకు దీపము పెట్టుట కాని మనుష్యసంచారము కాని చేయగూడదు. ౧-౬-౧౧-౧౩-౧౪-౨ ౭-౧౨ యీ ౮ తిథులయందును - శుక్ర-శని -ఆది - మంగళవారములయందును, మరణము సంభవించినయెడల దోషకర మయినది.

క్షౌరమునకు యోగ్యనక్షత్రములు, తిథులు, వారములు.

పూషా, పుష్య, పున, రేవ, హస్త, శ్రవ, ధని, మృగ, అశ్వ, చిత్త, జ్యేష్ఠ, స్వాతి, శతభిషం, ఈనక్షత్రములయందును సోమబుధ గురువారములందును విదియ తదియ పంచమి సప్తమి యీతిథులయందును క్షురకర్మ ప్రశస్తము.

వారశూలలు,

ఆదివారము శుక్రవారము పడమరకు, సోమవారముశనివారము తూర్పునకు, మంగళవారము బుధవారము ఉత్తరమునకు, గురువారము దక్షిణమునకు వెళ్లగూడదు.

సుశకునములు.

ఒకరాజు, ఇద్దరు బ్రాహ్మణులు, వేశ్య, సపుత్రికా స్త్రీ, ఏనుగు, గుఱ్ఱము, తెల్లనియెద్దు, ఆవు, గోమయము, ఉద్ధృతమృత్తిక, ధౌతవస్త్రరజకుడు, మంగళధ్వని, మండెడి నిప్పు, దీపము, జలపూరితకుంభములు, కల్లు, మాంసము, రక్తము, భక్ష్యములు, మిత్రులు, చెఱకుకట్టలు, తేనె, తాంబూలము, శస్త్రము, అలంకారములు, బంగారము, వెండి, రాగి, అద్దము, అక్షతలు, జెండా, చామరము, గొడుగు, గరిక, దర్భ, రథము, వృషభము, చందనము, తెల్లనిపువ్వులు, పాలు, పెరుగు, నెయ్యి, అన్నము, శంఖము, గోరోచనము, ముత్యములు, ఆరోహాహయము, శుభవాక్యములు, బ్రహ్మచారి, గురువు దైవజ్ఞుడు, పద్మములు, లాజలు, తెల్లధాన్యము, గేదె, కోడి, కాకి, భరద్వాజము, నెమలి, ముంగిస, మేకపోతు ఇవి మార్గయాయికి దక్షిణముగ వెళ్ళిన సర్వార్థసిద్ధి॥ తుమ్మెద, ఒంటె, ఆడకుక్క, చిలుక, పిచ్చిక, యెడమభాగమున వెళ్లిన శుభము.

అమృతాంజనమునకు సాటియైన మందు అమృతాంజనమే. అన్నినొప్పులకు సంజీవివంటిది.

వెల బుడ్డి 1-కి 0-10-0 మాత్రమే. అమృతాంజనము డిపో, 6,7 తంబుశెట్టివీధి, మద్రాసు.

సకలవిధములైన నొప్పులకు సంజీవిని యని ప్రఖ్యాతిని బడసియున్నది

దుశ్శకునములు.

తాను ప్రయాణమునకు పట్టుకొని పోయెడి వస్త్రాదికము భూమియందు పడుట, కఠినవార్తలను, భయవార్తలను వినుట, తుమ్ము చూరు తగులుట, నీరసముగనుండుట, భోజనము చేసి వెళ్లుమని, నిర్బంధించుట, ప్రయాణము వెళ్లునప్పుడు వెనుకకుపిలుచుట, పిచ్చివాడు శత్రువు, ఘాతకుడు, దుష్టుడు, జోశివాడు-దిగంబరి- సన్యాసి-దొంగ-తైలాభ్యంగుడు, మలినుడు-జాతిభ్రష్టుడు, త్రాడు చేతిలో కలవాడు గర్భిణిస్త్రీ, వంధ్య, నల్లయెద్దు-పాము-కప్ప, చెవులపిల్లి-పంది- తొండ తోలు, వస్త్రము-ఎముకలు-ఊక- అమేధ్యము - రాళ్లు-ఉప్పు-నూనె తెలకపిండి -నువ్వులు-మినుములు-రోదనము-మజ్జిగ-ధూమాగ్ని-ప్రత్తి, రెల్లుని పువ్వులు - బెల్లము, గోక్షుతము - నపుంసకుడు - ఈ శకునములు కార్యప్రతిబంధకములు.

సుస్వప్న ఫలములు.

మేడయును, పర్వతమును, రథమును, గజమును ఎక్కినట్లు; గుఱ్ఱమును, ఆందోళికమును చూచినట్లు; ప్రభువులతో మాట్లాడినట్లు, చంద్రసూర్యులను చూచినట్లు; అమేధ్యములో పడినట్లు, తెల్లని వస్తువుల చూచినట్లు, తనకు వివాహమైనట్లు, శరీరమంతయు పసుపు అయినట్లు, అలంకారములు ధరించినట్లు, తాను మృతిపొందినట్లు- ఫలములు పుష్పములు ఒకరికిచ్చినట్లు, విద్యాభ్యాసము చేసినట్లు, తాను గంగాస్నానము చేసినట్లు, దేవతలను గోవులను ఎఱ్ఱని రక్తమును చూచినట్లు, పరులగృహము కాలినట్లు ఇత్యాదిస్వప్నములు గలిగిన శుభము ద్రవ్యలాభము గలుగును.

దుస్స్వప్న ఫలములు.

సర్పము మొదలయిన క్రూరజంతువులు, నువ్వులు, నూనె, ఆముదము, ఎముక, ప్రత్తి, నిప్పు, ఇనుము, మురికినీళ్లు, పడిన ఇల్లు చూచినట్లు, సముద్రమందు దున్నట్లు, జలమధ్యమందు దున్నట్లు, బురదయందు మునిగినట్లు క్షౌరమైనట్లు అవయవములు ఖండించినట్లు ప్రవాహమున కొట్టుకొని పోయినట్లు, మృతవార్తవిన్నట్లు తనకుటుంబములో చనిపోయినట్లు, గ్రహణస్పర్శ చూచినట్లు, విధవను చూచినట్లు, తనకు రోగమువచ్చినట్లు, వైద్యునిచూచినట్లు, ఔషధసేవచేసినట్లు, ఇత్యాది దుస్స్వప్నము లయ్యెనేని దరిద్రము, ద్రవ్యహాని, అపజయము కలుగును. తెలిసివచ్చినపిమ్మట నొక మహామంత్రము ౧౦౮ సార్లు ఉచ్చరించిన యెడల ఆదోషము పోవును. మంత్రం-సహస్రపరమా దేవీ॥ అను మహామంత్రము ఉచ్చరించి పచ్చనిగరిక తీసికొనివచ్చి యీమంత్రోచ్చారణతల్ల తనశిరస్సునందు ధరించుకొని గజేంద్రమోక్షపారాయణమైనను, పంచాక్షరీమహామంత్ర మైనను, నారాయణాష్టాక్షరీమంత్ర మైనను, జపము చేసినట్లయిన దుస్స్వప్నదోషము నివారణమైపోవును.

గండపురుషస్థితి.

గండపురుషుడు కార్తిక-ఆషాఢ-ఫాల్గున-వైశాఖ మాసములయందు ఆకాశమునను-మాఘ-భాద్రపద-చైత్ర-ఆశ్వయుజమాసములలో పాతాళమునను, జ్యేష్ఠ-శ్రావణ మార్గశీర్ష పౌషమాసములలో భూమియందును ఉండును. రజస్వల-ప్రసూతి - మొదలగునవి సంభవించినపుడు శాంతి కలిగినయెడల గండపురుషుడు భూమియం దుండెనేని దోషప్రాబల్య మగుటచే విశేషశాంతి. మిగతకాలములలో దోషము సామాన్యము.

వార దుర్ముహూర్తములు.

ఆ సో మం బుధ గురు శు శని

ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ ఘ

౨౭।౨౯। ౧౭।౧౯। ౭, ౯। ౧౫। ౧౬। ౧౧।౧౨। ౭।౯। ౧। ౨

౨౩।౨౪। ౪౩।౪౪ ౨౩।౨౪। ౧౭।౧౯। ౩।౪

బల్లిపాటువలన సంభవించెడు శుభాశుభములు.

శిరస్సున కలహము-ముఖమునందు బంధుదర్శనము- కనుబొమ్మలనడుమ రాజానుగ్రహము-పై పెదవిని ధనవ్యయము- క్రింది పెదవిని ధనలాభము-ముక్కుచివర రోగము, కుడిచెవియందు దీర్ఘాయువు-ఎడమచెవియందు వర్తకలాభము-నేత్రములయందు ఖైదు- గడ్డమున రాజదండనము-నోటియందు భయము-కంఠమున శత్రుహాని - కుడిభుజమున ఆరోగ్యము- ఎడమభుజమున స్త్రీసంగమము-కుడిముంజేతియందు కీర్తి ఎడమముంజేతియందు రోగము - స్తనయుగ్మమున దోషము-ఉదరమున ధాన్యలాభము-రొమ్మునను నాభియందును ధనలాభము-ప్రక్కలందు సుఖము-పాదములయందు ప్రయాణము - వీపున శుభము- గోళ్లయందు ధనవ్యయము-లింగమున దారిద్ర్యము-జుట్టుకొనను మృత్యువు ఈ ప్రదేశములయందు తొండ ప్రాకినను ఫల మిట్లే.

ప్రసూతివిషయమై తిథ్యాదిగండములు.

అమావాస్యా ప్రతిపత్తులయొక్క సంధియందును పంచమీ షష్ఠియొక్క సంధియందును దశమీ ఏకాదశులయొక్క సంధియందును పూర్ణిమాప్రతిపత్తులయొక్క సంధియందును రెండుగడియల కాలము తిథిగండ మనంబడు. కటకసింహములయొక్క సంధికాలమందును వృశ్చికధనుస్సులయొక్క సంధికాలమందును మీనమేషములయొక్క సంధికాలమందును అరగడియ కాలము లగ్నగండ మనబడును. రేవతి అశ్వనులయొక్క సంధికాలమందును ఆశ్లేషా మఖలయొక్క సంధికాలమందును జ్యేష్ఠామూలలయొక్క సంధికాలమందును ఎనిమిదిగడియలు నక్షత్రగండ మనంబడును. ఈ గండకాలములయందు జనించిన శిశువులకు శాస్త్రోక్తరీతిగా శాంతి జరుగవలెను. దుష్టనక్షత్రములయందు జనించినయెడలను శాంతి విధ్యుక్తముగా చేయవలెను. గండత్రయమందు జనించినశిశువు జీవించుట దుర్లభము.

అమృతాంజనము:—ఈమందును రుద్దగానే చెమటపట్టుటవలన శరీరమందలి దుష్పదార్థములను తొలగించి దేహమున కారోగ్యము గలిగించును. నొప్పులను తీసివేయును. వెల రూ 0-10-0 లు.

అమృతాంజనమునకు సాటి వేరొండు లేదు

ఆనందాదియోగములు

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని	మహూర్తరాజః
అశ్వి	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	శ	ఆనందం-ద్రవ్యలాభః
భర	ఆ	మ	చి	జ్యే	అభి	పూ	కాలదండం-విఘ్నః
కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	ధూమ్రాక్షం-హానిః
రో	పు	ఉఫ	వి	పూ	ధ	రే	ప్రజాపతిః-కార్యసిద్ధిః
మృ	ఆ	హ	అ	ఉషా	శ	అ	సౌమ్యః-ధనక్షయః
ఆ	మ	చి	జ్యే	అభి	పూ	భ	ధ్వాంక్షం-విఘ్నః
పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	ధ్వజం-రాజ్యలాభః
పు	ఉఫ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సం-లక్ష్మీలాభః
ఆశ్లే	హ	అనూ	ఉషా	శ	అ	మృ	వజ్రం-కలహః
మ	చి	జ్యే	అభి	పూ	భ	ఆ	ముద్గరం-మరణం
పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	ఛత్రం-రాజ్యలాభః
ఉఫ	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రం- కార్యసిద్ధిః
హ	అనూ	ఉషా	శ	అశ్వ	మృ	ఆ	మానసః-శ్రీలాభః
చి	జ్యే	అభి	పూ	భ	ఆ	మ	పద్మం-కార్యహానిః
స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	లంబం-భోజనలాభః
వి	పూ	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతం-ద్రవ్యనాశః
అనూ	ఉషా	శత	అ	మృ	ఆ	హ	మృత్యు-హానిః
జ్యే	అభి	పూ	భ	ఆ	మ	చి	కాణం-కార్యహానిః
మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	సిద్ధి-కార్యసిద్ధిః
పూ	ధ	రే	రో	పు	ఉఫ	వి	శుభం-శుభకార్యసిద్ధిః
ఉషా	శ	అ	మృ	ఆ	హ	అనూ	అమృతం-స్త్రీసన్తోషం
అభి	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలం-భోజనహానిః
శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	గదా-అశుభం
ధ	రే	రో	పు	ఉఫ	వి	పూ	మతంగం-స్వర్ణలాభః
శ	అ	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	రాక్షసం-క్లేశం
పూ	భ	ఆ	మ	చి	జ్యే	అభి	చరం-దుర్వార్తాశ్రవణం
ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	స్థిరం-కార్యసిద్ధిః
రే	రో	పు	ఉఫ	వి	పూ	ధ	వర్ధమానం- అతిశయలాభః

జీర్ణరసాయనము

26 మాత్రల డబ్బీ వెల రూ. 1-4-0.

అజీర్ణమువలన భుజించిన వస్తువులు రక్తముగను సరిగా మారవు. అజీర్ణము మిగిలిన రోగములకు కారణము. దీనివలన జీర్ణకోశములందు రసస్రావము, క్రమముగ గలిగి దుర్బల మేర్పడి ఆయువు క్షీణించును.

1 ఆకలి లేకపోవుట, 2 అగ్నిమాంద్యము, 3 మలబద్ధము, 4. కడుపులో శూల, 5. అరుచి, పుల్లత్రేపులు, 6 వికారము, గుండెలలోను రొమ్ములోను మంట, బరువు, 7 తలనొప్పి, తలదిమ్ము, 8. చిక్కిపోవుట, 9. జ్వరము, 10. వెన్నుపూస మీదను ప్రక్కలను గూళ్ళలోను పోటు, ఆయాసము మొదలగునవి: ఈ గుణములన్నియు నొకసారియే కనబడకున్నను అజీర్ణము వీటికి ప్రధానకారణము. అజీర్ణలక్షణములు కనిపించిన వెంటనే జీర్ణరసాయనము మాత్రలను సేవించిన జీర్ణశక్తి హెచ్చును; మలబద్ధము మానును. రక్తము పుష్టిజెందును. ఆకలి హెచ్చును.

అమృతాంజనము డిపో, 6 తంబుశెట్టివీధి, మద్రాసు.

అమృతాంజనము డిపో వారి దివ్యౌషధములు

	రూ.అ.
దంతమార్జనము, పండ్లుతోముటకు	0-2
జీర్ణరసాయనము మాత్రలు, అజీర్ణమునకు	1-4
దంతశూలహారి, పండ్లపోటుకు	0-8
వజ్రగుళికలు, ధాతుపుష్టికి	1-0
జ్వరహారి, జ్వరములకు సీసా 1-కి	0-12
మూలశంకకు తైలము, డబ్బి 1-కి	0-12
తేలుమందు, తేలుకాటుకు సీసా 1-కి	0-8
నేత్రాంజనము, కంటివ్యాధులకు	0-6
కలరామాత్రలు, వాంతిభేదులకు	0-4
గజ్జికి తైలము, గజ్జిచీడలకు డబ్బి 1-కి	0-8
కామకర్పూరము సీసా 1-కి	0-6
పేలకు మందు సీసా 1-కి	0-4
తామరతైలము, తామర, తీటకు	0-6
కుష్టుకు తైలము డబ్బి 1-కి	0-4
సురతిద్రావకము సీసా 1-కి	1-0
కఫహారి, శీతగట్టు దగ్గులకు	1-4
కఫహారిచూర్ణము, దగ్గు ఉబ్బసములకు డబ్బి	0-8
వాతపుపోట్లకు మందు	1-0
సుందరితైలము, ముఖకాంతికి	0-8
పగుళ్లకు తైలము, శీతపగుళ్లకు	0-6
కర్ణశూలహారి, చెవిపోటుకు	0-6
జులాబిమాత్రలు, మలబద్ధమునకు	0-8
జంతువాతహారి, ఎమిడికలకు	0-8
కుసుమహారిమాత్రలు, కుసుమవ్యాధులకు	1-0
మోహినీతైలము, వెండ్రుకలు పెరుగుటకు	0-12
రోమహారి, వెండ్రుకలు ఊడుటకు	0-8
ఉబ్బసమునకు మందు సీసా 1-కి	1-0
కస్తూరిమాత్రలు, పెద్దవి, మంచివి 50-కి	0-10
సుఖభోగి మాత్రలు	1-0
సుఖభోగి తైలము, పుండ్లకు	1-0
విరేచనములకు మాత్రలు డబ్బి 1-కి	0-8
గ్రహణిమాత్రలు డబ్బి 1-కి	0-8
శిరోభేదన మాత్రలు, తలనొప్పులకు	0-12
శంఖద్రావకము సీసా 1-కి	1-0
ఆడిపచ్చి కాన లేక జున్న తలము 1-కి	8-8
గోరోజనము బొంబాయిరకము ,, ,,	10-0
కుంకుమపువ్వు ,, ,, ,,	3-0
పచ్చకర్పూరము ,, ,,	3-0
,, రెండవరకము ,, ,,	1-0
రసకర్పూరము ,, ,,	0-10

అమృతాంజనము దురదను తొలగించును

9	౨౮	౫	శ॥శుక్ల ప్ర౯-౪౭ అశ్వి ౪౨-౩౧విష్కు ౫౬-౨౬బవ౯-౪౭ రావి౧-౪౧అహః౩౦-౪౨రేవరవిః ౩౯-౨౦ద్వి
			తీయాతిథిః-కే-క్రాం చాంద్రసంవత్సరాదిః తైలాభ్యంగం నింబకుసుమభక్షణంనూతనవస్త్రధారణం వసంత
			నవరాత్రారంభః యాగకాలః దక్షిణశృంగోన్నత చంద్రోదయః ప్రపాదానం భు౩-౩౦చ౨౯ [నెల చ౧
10	౨౯	౬	ఆ॥ద్వి౧౮-౨౩భర౪౪-౨౪ప్రీతి౫౧-౪౦కౌ౧౮-౨౩ ది౭-౬మ క్రాం వేదవ్యాసతీర్థానాం పు-భు౩-౩౭-పాబానీ
11	౩౦	౭	సో॥తృ౧౫-౨౨-కృ౪౦-౩౮ఆయు౪౬-౧౦గర౧౫-౨౨ది౧౨-౩౧వు త్తమమన్వాదిః ఆందోళనతృతీయసౌభాగ్య
			గౌరీవ్రతం డోలోత్సవః భు౩-౪౫చ౨
12	౩౧	౮	మం॥చ౧౧-౩౪రో౩౮-౧౮సౌ౩౯-౫౮భ౧౧-౩౪ది౯-౪ రావి౨౦-౪౪నంబెగుమానార్ తిరు భు౩-౫౨చ౩
13	౧	౯	బు॥పం-౭-౨మృ౩౫-౧౧శోభ౩౩-౧౦బా౭-౨రావి౨౪-౩అహః౩౦-౫౦అశ్వి౧చరణే పు-నపుంసక నక్షత్రే
			పాదజలరాశౌరవిః ౩-౩౫పరతః ఘు౧౦లపర్యంతం విషువత్పుణ్యకాలః సౌరసంవత్సరాదిఃభు౪-౦చ౪
14	౨	౧౦	గు॥ష-౧-౪౪ఏప్యం౫౪-౨౦అర్ద్ర౩౧-౩౦అతి౨౫-౫౨తై౧-౪౪రా౨౮-౩౮దగ్ధయోగః అవమాభు౦-౬చ౫
15	౩	౧౧	శు॥అ-౫౦-౨పున౨౭-౩౨-సు౧౮-౧౮భ౨౩-౪ శేషః౩-౩౦రా౧౫-౧౪ త్యాప్ర౩-౪౪అశోకాష్టమి భవాన్యు
			త్పత్తిః అనధ్యయనం భు౦-౧౩చ౬ [జయంతిః కవీంద్రతీర్థానాంపు॥ భు౦-౨౧చ౭
16	౪	౧౨	శ॥న౪౩-౫౦పుష్య౨౩-౨౫ధృతి౧౦-౩౬బా౧౬-౫౬-అశ్వి౨రవిః౨౮-౧౪రావి౨౨-౧౪అహః౩౦-౫౪శ్రీరామ
17	౫	౧౩	ఆ॥ద౩౭-౫౬ఆశ్రే౯-౧౬శూ౨-౫౨గ౦౫౬-౨౫తై౧౦-౫౪రా౧౬-౨౪వ్యప్ర౧౭-౪౮నిర్గ౩౧-౫౦ధర్మ-దశమి
18	౬	౧౪	సో॥ఏ౩౨-౨౩-మ౧౫-౩౩వృ౪౯-౯వణ౫-౧౦రావి౩-౩౫కు వైసర్వేషాం౧౧-శీడోలోత్సవఃభు౦-౩౬[భు౦-౨౯
19	౭	౧౫	మం॥ద్వా-౨౭-౨౦పూఫ౧౨-౯ధృతి౪౧-౨౨బా౨౭-౨౦ది౨౯-౧౭అశ్వి౩ రవిః౫౩-౧౨అహః ౩౦-౫౮ శుక్ర
			మౌఢ్యారంభః ఘు౧౫ రవేశక్రాంకిపే దవనోత్సవః భు౦-౪౪చ౧ [అనధ్యయన చతుష్టయం భు౦-౫౨
20	౮	౧౬	బు॥త్ర-౨౩-౦ఉఫ-౨౪వ్యా౩౫-౨౦తై౨౩-౦ది౨౯-౪౩తిథిద్వయం అనంగవ్రతం సత్యప్రియతీర్థానాం పుణ్య॥
21	౯	౧౭	గు॥చతు-౧౯-౩౦హ౭-౩౨హ౩౦-౧వణ౧౯-౩౦ దివి౨౭-౧౨వృషభాయనగతోరవిః ౫౬-౪౨ పూర్ణిమతిథిః
			మహాచైత్రి స్త్రీణాంచంద్రదర్శనం భు౧-౦చ౧౨ [భు౧-౭-చ౧౩
22	౧౦	౧౮	శు॥○ పౌ౧౭-౦చిత్త౬-౩౯వ౨౫-౨౮బ౧౭-౦ దివి౨౦-౪౦ ఆన్వాధానం రౌచ్యకమన్వాదిః దమనపూజా
23	౧౧	౧౯	శ॥కృష్ణ ప్ర౧౫-౪౭స్వా౬-౫౫సిద్ధి౨౧-౫౬కౌ౧౫-౪౭ది౨౧-౧౩అశ్వి౪రవిః౧౮-౪౨అహః౩౧-౧౦ యాగకా
24	౧౨	౨౦	ఆ॥ద్వి౧౫-౪౪విశా౮-౨౩వ్య౯-౫౮గ౧౫-౪౪దివి౧౮-౪౫కువెభు౧-౨౩చ౧౫ [లః భు ౧-౧౫-చ౧౪
25	౧౩	౨౧	సో॥తృ౧౬-౫౪అనూ౧౧-౪వ౧౭-౪౮వ౧౬-౫౪దివి౨౫-౫౩ చతుర్థీ తిథిః భు౧-౩౧చ౧౬
26	౧౪	౨౨	మం॥చ౯, ౨౨జ్యేష్ఠ౧౪-౯పరి౧౭-౩౮భా౯-౨౨త్యాజ్యాభావఃభరణిప్రథమచరణే స్త్రీ-నపుంసక నక్షత్రే
			పూర్ణజలరాశౌరవిః ౪౭-౩౭అహః౩౧-౩౬పంచమీతిథిఃభు౧-౩౮చ౧౭
27	౧౫	౨౩	బు॥పం౨౨-౫౪మూ౨౦-౪శివ౧౭-౨౮తై౨౨-౫౪దివి౧౫-౪౦ రావి౧౫-౨షూన్యతిథిః శ్వేతవరాహకల్పాదిః
28	౧౬	౨౪	గు॥వ౨౭-౨౨పూషా౨౫-౫౦సిద్ధ౧౮-౨౦వణ౨౭-౨౨రావి౧౬-౩౩భు౧-౫౪చ౯ [భు౧-౪౬చ౧౮
29	౧౭	౨౫	శు॥స౩౨-౨౭ఉషా ౩౨-౧౭సా౯-౪౯ బవ౩౨-౨౭ రావి౧౧-౪౪ వైప్రః
			౫౩-౩౮ప్రాగుదయంశుక్రః మౌఢ్యనివృత్తిః భు౨-౨చ౨౦
30	౧౮	౨౬	శ॥అ౩౭-౩౮శ్ర౩౮-౫౩శు౨౧-౨౫బా౫-౪భర౨రవి౧౧-౬రా౧౮-౩౦అహః
			౩౧-౨౪నిర్గ౯-౪౪కువె-భు౨-౯చ౨౧ [చ౨౨
1	౧౯	౨౭	ఆ॥న౪౨-౪౦ధని౪౫-౨౩శుక్ల౨౨-౩౭తై౧౦-౬త్యాజ్యాభావః భుక్తి౨-౧౭
2	౨౦	౨౮	సో॥ద౪౬-౩౫శత౫౦-౫౧బ్రం౨౩-౭వణ౧౪-౩౮దివి౫-౧భు౨-౨౫చ౨౩
3	౨౧	౨౯	మం॥ఏ౫౦-౧ పూభా౫౫-౩౮ ఐం౨౪-౧౫ బవ౧౮-౧౮ దివి౮- ౩భర౩రవిః
			౩౭-౪౯అహః౩౧-౩౦క ర్తరిప్రవేశఃసర్వేషామేకాదశిభు౨-౩౨చ౨౪
4	౨౨	౩౦	బు॥ద్వా౫౨-౭ఉభా౫౯-౧౬ వై౨౩-౪౯ కౌ౨౧-౩దివి౨౧-౫ భు౨-౪౦
5	౨౩	౩౧	గు॥త్ర౫౨-౫౮రేవ౬౦-౦విష్కు౨౨-౨౭గ౨౨-౩౨దివి౩౦-౨౦సత్యవిజయతీర్థానాంపుణ్యదినంభు౨-౪౮చ౨౬
6	౨౪	౧	శు॥చతు ౫౨-౨౦రేవ౧-౨౩ప్రీతి-౨౦-౩భ౨౨-౪౪రావి౨౦-౪౦మాసశివరాత్రిః శివసన్నిధాస్నానం అనధ్య
			యనత్రయంభు౨-౫౬చ౨౭ వె-అన్వాధానం పిండపితృయజ్ఞః కూర్మకల్పఃభు౩-౩చ౨౮
7	౨౫	౨	శ॥ ● అమా౫౦-౪౧-అశ్వి౨-౨౭ఆయు౧౬-౩౮చ౨౧-౪౦దివి౨౬-౨౧ అహః-౩౧-౩౬భర౪౪రవిః౫-౧౪వె-కె-

ఏప్రియల్ నె॥ — మే నె॥

బు-౪	శు-శు-కే		
	శు౫ మేషే రవిః		
	బ౫వృషే కుజః		
	బ౩ మేషే బుధః		గు-శ
		రా	

కుజచారః।	బ౧౪కృ౪కు౧౪-౦	శు౧౪రేవ౩బు౨౦-౧౦	బ౧౩భర౩బు౩౫-౨౦	బ౧అశ్వి౩శు౧౪-౨౦
శు౧భర౨కు౧-౨౦	బుధచారః।	బ౧రేవ౪బు౧౬-౦	బ౩౦భర౪బు౨౦-౧౪	బ౬అశ్వి౨శు౨౪-౩౬
శు౫భర౩కు౧౮-౦	శు౧ఉభా౧బుధః౪౦-౧౪	బ౩అశ్వి౧బు౧-౨౦	గురుచారః।	బ౧౨అశ్వి౧శు౨౦-౩౪
శు౧౦భర౪కు౫౬-౨౪	శు౩ఉభా౨బు౪౬-౧౦	బ౪అశ్వి౨బు౪౭-౦	బ౧౧వక్రత్యాగః౪౦-౧౪	శనిచారః।
శు౧౫కృ౧కు౩౪-౧౦	శు౫ఉభా౩బు౫౨-౫౦	బ౬అశ్వి౩బు౩౨-౨౦	శుక్రచారః।	శు౬పూభ౪వక్రీశనిః౨౫-౦
బ౫కృ౨వృషే కు౧౪-౧౦	శు౮ఉభా౪బు౫౪-౩౦	బ౮అశ్వి౪బు౯-౦	శు౩భర౧వక్రీశు౩౫-౧౪	రాహు కేతు చారా.
బ౯కృ౩కు౫౩-౧౦	శు౧౦రేవ౧బు౪౦-౫౦	బ౧౦భర౧బు౧౫-౩౦	శు౧౧అశ్వి౪శు౩-౫౦	బ౩౦చి౩రాహు } ౧౦-౦
బ౮పశ్చాదస్తంకు౩౪-౨౦	శు౧౨రేవ౨బు౩౩-౦	బ౧౧భర౨బు౫౧-౧౪	శు౧౨పశ్చాదస్తశు౧౪-౩౦	అశ్వి౧కేతు

8	౨౬	౩	ఆ॥శుక్లప్రథ౮-౦భ౧-౧సా౧౨-౧౧కి౧౯-౨౧ది౩౭-౧౯క్రాంతియోగకాలః భు౩-౧౧చ౨౯ [భు౩-౧౮చ౩౦
9	౨౭	౪	సో॥ద్వి౪౪-౩౪కృ౧-౯ రో౫౭-౫౨ శో౬-౫౯బా౧౬-౪౮రా౭-౫౬వృక్రాం దక్షిణశృంగోన్నత చంద్రోదయః
10	౨౮	౫	మం॥తృ౩౯-౨౨మృ౫౬-౪అతి౭-౨సుక౫౩-౩౨ తై౧౧-౨౭కృత్తికగచరణే పుంనపుంసకనక్షత్రే పాదజలరా శారవిః౩౨-౧౫దివి౧౯-౧౩అహః౩౧-౪౦ త్రేతాయుగాదిః అక్షతృతీయా పరశురామజయంతిః వృద్ధాదిశిలాకర్మాణి వర్జనీయాని వ్యాధిరాజతీర్థానాం పుణ్యస్నానం భు౩-౨౬చ౧ రంజాన్ నెల
11	౨౯	౬	బు॥చ౩౪-౦-ఆర్ద్ర౫౨-౨౮వృ౪౭-౨౮వణ౬-౩౯దివి౧౫-౪౭ రుంజాన్ మాసారుతిరు భు౩-౩౪చ౨
12	౩౦	౭	గు॥పం౨౩-౨౩పున౪౮-౩౪శూ౩౯-౫బవ౧-౧౦ దివి౨౦-౩౨ వ్యప్రః ౧౪ ౪౩నిర్గః ౩౯-౫౭ శంకరాచార్యజయంతిః చక్రవర్తి తిరు ఖసార్ తిరు భు౩-౪౧చ౩
13	౩౧	౮	శు॥వ౨౨-౮పుష్య౪౪-౧౪గం౩౨-౧౨తై౩౨-౮ది౭-౫తిథిద్వయం వృత్పాతయోగః భు౩-౪౯-చ౪
14	౧	౯	శ॥సౄ౧౬-౧ఆశ్లే౪౦-౧౨వృ౭౪-౩౨వణ౧౬-౧దివి౧౪-౫కృత్తిక౨వృవ.క్షేరవిః౦-౧౨అహః౩౧-౫౦అష్టమితిథిః హరిపదపుణ్యకాలః ప౬-౧౬పర్యంతం ద్వాపరయుగాంతః గంగోత్పత్తిః భు౩-౫౭ చ౫
15	౨	౧౦	ఆ॥అ౧౦-౨మ౩౬-౧౫ధృ౧౭-౧౭వ౧౦-౨ది౮ ౧౩ రా౨౩-౧౨యమకంటకయోగః భు౦-౭చ౬
16	౩	౧౧	సో॥న౪-౯పుష్య౦౫౪-౩౬పూ౩౨-౪౪వ్యా౧౦-౧కౌ౪-౯ రా౧౭-౩౩ శుక్రాంకేవేఅవమా భు౦-౧౫చ౭
17	౪	౧౨	మం॥ఏ౫౪-౪౨ఉ౯౯-౫౪హర్ష ౩-౧వజ్రం౫౩-౩౯వణ౨౬-౨౪కృత్తి౩రవిః౨౮-౫౧అహః౩౧-౫౭ రావి౧౮-౧౫స్మార్తకాదశీభుం-౨౪చ౮ [మద్వాదశీభుం-౩౩చ౯
18	౫	౧౩	బు॥ద్వా౫౦-౫౮హ౨౭-౫౦సిద్ధి౫౧-౧౨బవ౨౨-౫౩రావి౧౫ - ౩౦ సిద్ధయోగః వైష్ణవ ఏకాదశి పరశురా
19	౬	౧౪	గు॥త్ర౪౮-౨౫చిత్త౨౬-౪౯వ్య౪౬-౩౮కౌ౧౯-౪౧రావి౮-౪౮ రాక్రాంభుం-౪౧చ౧౦
20	౭	౧౫	శు॥చతు౪౭-౧స్వాతి౨౬-౪౧వరి౪౨-౪౫గ౧౭ - ౪౫రావి - ౫౪అహః౩౧-౫౮కృ౪రవిః ౫౨-౨౮ నృసింహజయంతిః నమ్మాళ్వారు తిరునక్షత్రంయమకంటకయోగః భుం-౫౦చ౧౧ [వ్రజం దధ్యన్న దానాని భుం-౫౯
21	౮	౧౬	శ॥ ○ పూ౪౬-౪౮వి౨౭-౫౧పరి౪౦-౫ధ౧౬-౫౩రా౬-౧౧౪పెఅ వ్యాధానం మహావైశాఖ వ్యాసపూజ కోకిలా
22	౯	౧౭	ఆ॥కృష్ణప్రథ౭-౫౩అనూ౩౦-౫శివం౩౮-౨౫బా౧౭-౨౩రావి౧౩-౭మృత్యుయోగః యాగకాలః భు౧-౭చ౧౩
23	౧౦	౧౮	సో॥ద్వి౫౦-౧౩జ్యే౩౩-౪౮సిద్ధం౩౭-౩౭తై౧౯-౧౨మిధునాయనగతోరవిః౨౨- ౫౯త్యాజ్యాభావః భు౧-౧౬
24	౧౧	౧౯	మం॥తృ౫౩-౪౨మూ౩౮-౩౭సా౩౮-౨వణ౨౨-౫ రా౨-౧౨రోహిణి చరణే స్త్రీ నపుంసక నక్షత్రే పాదజలరాశారవిః౨౬-౨౧అహః౩౨-౪పార్థివకల్పాదిః భు౧-౨౫చ౧౫
25	౧౨	౨౦	బు॥చ౫౮-౨పూషా౪౪-౧౦శు౩౮-౪౨బ౨౬-౧౭౪-౫౩క్రాంతిసామ్యాత్ పాతాభావః భు౧-౩౩చ౧౬
26	౧౩	౨౧	గు॥పం౬౦-౦ఉషా౫౦-౩౯శుక్లం౪౦-౪కా౩౦-౩౮ది౬-౨౪త్రిద్యుస్పృక్ సిద్ధయోగః భు౧-౪౨చ౧౭ .
27	౧౪	౨౨	శు॥పం౩-౮శర౫౭-౧౪బ్రం౪౧-౪తై౩-౮ది౧-౪౫అహః౩౨-౮రో౨వి౫౩-౫౩క ర్తరిత్యాగః భు౧-౫౧చ౧౮
28	౧౫	౨౩	శ॥వ౮-౧౨ధని౬౦-౦ఐ౪౩-౧౮వణ౮-౧౨ది౧౮-౧౯యమకంటక మరణయోగౌ భు౧-౫౯చ౧౯
29	౧౬	౨౪	ఆ॥స౧౩-౦ధని౩-౪౫వైధృ౩౮బక౧౩-౦దివి౨౩-౨౪భానుసప్తమి భు౨-౮
30	౧౭	౨౫	సో॥అ౧౭-౯శత-౨౮విష్కం౪౫-౧౬కౌ౧౭ ౯ది౨౬-౨౭భు౨-౧౭చ౨౧
31	౧౮	౨౬	మం॥న౨౦-౨౫పూభా౧౪-౨౭ ప్రీతి౪౫-౬౫ ౨౦-౨౫ రవి౭-౪౫రోహి౩రవి౨౫-౧౩అహః౩౨-౧౪దశమితిథిః రావెభు౨-౨౫చ౨౨ [భు౨-౩౪
1	౧౯	౨౭	బు॥ద౨౨-౨౪ఉభా౧౮-౯ఆయు౪౩-౫౧ధ౨౨-౨౪రా౧౭- ౧౪సూస్యతిథిః
2	౨౦	౨౮	గు॥ఏ౨౩-౧౫రేవ౨౦-౪౯సౌ౪౧-౪౫బా౨౩-౧౫త్యాజ్యాభావః యేకాదశి తిథిః సర్వేషామేకాదశి యమకంటకయోగః భు౨- ౪౩చ౨౪
3	౨౧	౨౯	శు॥ద్వా౨౨-౪౮అశ్వి౨౨-౮శో౩౮-౩౪తై౨౨-౪౮ది౧-౩౯రా౧౩-౫౦అహ౩౨-౧౮రోరవిః౫౪-౫౯తిథిద్వయం శవకే క్రాంభు౨-౫౧చ౨౫
4	౨౨	౩౦	శ॥త్ర౨౧-౭భర౨౨-౧౮అతి౩౪-౨౬వణ౨౧-౭రావి౧౯-౩౪చతుర్దశితిథిఃమాసశివరాత్రిఅనధ్యాయచతుష్టయం
5	౨౩	౩౧	ఆ॥చతు౧౮-౧౪కృ౨౧-౧౯సు౨౯-౨౧శ౧౮-౧౪రా౨౭-౪౧అమాతిథిః అన్వాధానంపిండపితృయజ్ఞః భు౩-౯
6	౨౪	౧	సో॥ ● అమా౧౪-౨౮రో౧౯-౧౮ధృతి౨౩-౨౯నా౧౪-౨౮ శేషః ౩-౫౭రా౦-౧౮యాగకాలః అమాసోమవారవ్రతం పద్మకయోగః మేషేద్విగ్రహకూటః భు౩-౧౮చ౨౮

ర-బు శు-కే	శు	
శు౭వృషేరవిః శు౩వృషేబుధ బ౫మిథునేబు		గు-శ
	రా	

కుజచారః	బుధచారః	శు౧౩రో౩బు౫౩-౧౦	౯ఆర్ద్ర౧బు౪౭-౨౪	బ౧౧అశ్వి౮శు౧౫-౨౦
శు౪రో౧శు౧-౨౦	శు౨కృ౧బు౧౦-౨౦	శు౧౪భర్ణాను బు౫౫-౦	౭౧౧ఆర్ద్ర౨బు౫౦-౩౦	బ౩౦అశ్వి౪శు౪౦-౦
శు౮రో౨శు౩౨-౫౦	శు౩కృ౨బు౫౦-౨౦	శు౧౫రో౪బు౧౪-౦	బ౧౪ఆర్ద్ర౩బు౩౦-౨౦	శనిచారః
శు౧౪రో౩శు౩-౪	శు౫కృ౩బు౩౭-౧౪	బ౨మృ౧బు౩౫-౧౦	గురుచారః నాస్తి	శు౧౫శనివక్రత్యాగః
బ౪రో౪శు౨౧-౧౦	శు౭కృ౪బు౨౩-౫౦	బ౪మృ౨బు౩౫-౦	. శుక్రచారః [౫౩-౧౫	౫౩-౩౦
బ౮మృ౧శు౯-౫౦	శు౯రో౧బు౧౦-౨౦	బ౫మృ౩బు౩౪-౦	శు౧౪శుక్రవక్రత్యాగః శు	రాహు కేతు చారా నష్టః
బ౧౨మృ౨శు౫౭-౧౪	శు౧౨రో౨బు౧౪-౫౦	బ౭మృ౪బు౪౧-౨౦	బ౪అశ్వి౨బుశు౧౧-౧౦	

అమృతాంజనము సకలనొప్పులకు సంజీవివంటి దివ్యామృతము

7	౨౫	౨	చం॥శుక్లప్ర-౪౦మృ౧౬-౪౨శూ౧౭-౧౩బ-౪౦రా౪-౧౦అహః౩౨-౨౦మృగ౧ప్రథమచరణే శ్రీ శ్రీ నక్షత్రే పాదజలరాశౌ రవిః ౨౫-౧౫క్రాం బౌద్ధకలికిజయంత్యౌ సోపపదం సమశ్శృంగ చంద్రోదయః సత్యసంధతీర్థానాంపుభు౩-౨౯ [మాభు౩-౩౫చ౧వ వ్యాలి సెట్ల
8	౨౬	౩	బు॥ద్వి౪-౩౧ఏమృ౧౫౪-౧౭ఆర్ద్ర౧౩-౮గం౧౦-౩౮కౌ౪-౩౧ రా౮-౫౩పాతాభావః రంభాగౌరీవ్రతం అవ
9	౨౭	౪	గు॥చ౫౨-౯పుత౯-౨౭వృ౨-౩౫ధృ౫౨-౨౪వణ౨౨-౨౮ది౨౮-౩భు౩-౪౩చ౨ [యోగాభు౩-౫౨చ౩
10	౨౮	౫	శు॥పం౪౬-౧౨పువ్య౫-౭వ్యా౪౭-౨౮బ౧౯-౨౮రావి౨-౩౧మృగ౨వి౫౫-౧౦అహః౩౨-౨౨వుత్పాతమరణ
11	౨౯	౬	శ॥ష౪౦-౮ఆశ్లే౧-౬మ౫౫-౫౬హర్ష౪౦-౪కౌ౧౩-౧౬దివి౨౮-౫౪మృత్యుయోగ అరణ్యగౌరీవ్రతభు౪ ౧చ౪
12	౩౦	౭	ఆ॥స౩౪-౨౦పూఫ౫౩-౯శ్యజం౩౨-౫౧గ౭-౧౩ది౧౫ ౨౩శక్రాంభానుసప్తమియమకంటకయోగఃభు౪-౯
13	౩౧	౮	సో॥అ౯-౮ఉఫ౫౦-౨౧సి౨౫-౫౮ధ౧-౩౫ది౧౦-౩౦భు౪-౧౮చ౬ [పర్యంతం షడశీతి పు॥భు౪-౨౭చ౭
14	౧	౯	మం॥న౨౪-౩౬హ౪౮-౪శ్య౧౯-౪౦కౌ౨౪-౩౬దివి౧౦-౩౩నవమితిథిఃమృగ౩మిధు సేరవిః ౨౫-౫౪వర౧౬ భు
15	౨	౧౦	బు॥ద౨౧-౨చి౪౬-౩౦శ౧౩-౫౩గ౨౧-౨ది౭-౨౬తిథిద్వయం పాపహారదశమిఅహః౩౨-౨౨భు౦-౫చ౮
16	౩	౧౧	గు॥ఏ౧౮-౨౨స్వా౪౬-౧౪వ౯-౬భ౧౮-౨౨దివి౦-౩౦ద్వాదశితిథిఃసర్వేషామేకాదశి నిర్జలైకాదశి కూర్మజయంతిః పెరియాళ్వారుతిరునక్షత్రంభు౦-౧౫చ౯ [మలత్మ్రణద్వాదశిభు౦-౨౫చ౧౦
17	౪	౧౨	శు॥ద్వా౧౬-౫౦వి౪౭-౫౪వ౫-౧౦బా౧౬-౫౦దివి౦-౨౪గావి౨౫-౨మృగ౪రవిః౫౬-౩౬అహః౩౨-౨౪రా
18	౫	౧౩	శ॥త్ర౧౬-౨౪అనూ౪౯-౩౪సి౨-౨౫తై౧౬-౨౪ శేషః౧-౨౬ నాధమునులతిరునక్షత్రంభు౦-౩౫చ౧౧
19	౬	౧౪	ఆ॥చతు౧౭-౩౦జ్యే౫౨-౨౩సా౦-౨౧కౌ౫౮-౫౦ వణ౧౭-౩౦ది౩-౯పాతాభావః సత్యాభినవతీర్థానాం పుణ్యదినం భు౦-౪౫చ౧౨ [వభి పూజా వటసావిత్రీవ్రతంభు౦-౫౫చ౧౩
20	౭	౧౫	సో॥○ పౌ౯-౪౬మూ౫౭-౦శు౫౯-౮బ౯-౪౬రావి౨౦-౧౬ప్రతిపత్తిథిః అన్వాధానం ధాచ్యకమన్వాదిఃవృ
21	౮	౧౬	మం॥కృష్ణప్ర౨౩-౦పూషా౬౦-౦బ్రం౬౦-౦కౌ౨౩-౦ది౨౩-౨౦శూన్యతిథిః అహః౩౨-౨౮ ఆర్ద్రా౧చరణే శ్రీ పుంనక్షత్రే పాదజలరాశౌ రవిః౨౭-౫౩౪ పెద్ద వెయాగకాలః భు౧-౫చ౧౪
22	౯	౧౭	బు॥ద్వి౨౭-౧౩పూషా౨-౪౬బ్రం౦-౧౪గ౨౭-౧౩ది౨౪-౫౦ద్వితీయాతిథిఃభు౧-౧౫చ౧౫
23	౧౦	౧౮	గు॥తృ౩౨-౩౬ఉషా౮-౫౮ఐం౧-౩౫భ౩౨-౩౬ది౨౦-౩అహః౩౨-౨౮ కటకాయనగతోరవిః ౩౪-౧౪భు౧-౨౫
24	౧౧	౧౯	శు॥చ౩౭-౦శ్రవ౧౫-౩౬వై౩-౨౨బ౪-౩౬ది౨౬-౩౫ఆర్ద్రా౨రవిః౫౮-౨౦భు౧-౩౫చ౧౭
25	౧౨	౨౦	శ॥పం౪౨-౦ధని౨౨-౦విష్క౪-౫౬కౌ-౩౫ది౯-౧౮ మకంటకయోగఃభు౧-౪౫చ౧౮
26	౧౩	౨౧	ఆ॥ష౪౫-౫౯శత౨౭-౫౬ప్రీ౬-౧౪గ౧౪-౫౮౧౩-౫భు౧-౫౫చ౧౯ [౨-౪
27	౧౪	౨౨	సో॥స౯-౧౮పూభా౩౩-౧౪ఆయు౭-౧౦భ౧౭-౫౯రా౨౬-౨౬ రా౫భు
28	౧౫	౨౩	మం॥అ౫౧-౨౬ఉభా౩౭-౨౩సౌ౭-౧౦బా౨౦-౧౧శేషః౨-౪ ౨ఆర్ద్ర౩రవిః ౯-౨౮అహః౩౨-౨౬దగ్ధయోగఃభు౨-౧౫చ౨౧ [భు౨-౨౪చ౨౨
29	౧౬	౨౪	బు॥న౫౨-౧౮రేవ౪౦-౪౫శో౬-౧౦తై౨౧-౪౯ది౮-౪౭ వుత్పాతయోగః
30	౧౭	౨౫	గు॥ద౫౨-౦అశ్వి౪౧-౩౭అతి౪-౮వణ౨౨-౧౪జివి౩౧-౩౦భు౨-౩౪చ౨౩
1	౧౮	౨౬	శు॥ఏ౫౦-౧౫భర౪౧-౫౭సుక౧-౯ధృతి౫౬-౧౫బ౨౧-౪ది౬-౦సర్వేషామేకాదశిభు౨-౪౪చ౨౪ [ఆరుద్రా౪ రవిః౧-౧౦భు౨-౫౪చ౨౫
2	౧౯	౨౭	శ॥ద్వా౪౭-౨౫కృ౪౧-౩౦శూ౫౨-౪౧కౌ౧౮-౯ది౧౧-౫౩అహః౩౨-౨౨
3	౨౦	౨౮	ఆ॥త్ర౪౩-౪౬రో౩౯-౩౪గం౪౬-౪౮గ౧౫-౪౧ది౨౦-౪౯రావి౨౦-౪౬పాతాభావః షడశీతిముఖ౨౬-౧౧భు౩-౪
4	౨౧	౨౯	సో॥చతు౩౯. ౦మృ౩౭-౦వృ౪౦-౨౪భ౧౧-౨౦రా౨౪-౯మాసశివరాత్రిః అనధ్యయనత్రయంభు౩-౧౪చ౨౭
5	౨౨	౩౦	మం॥● అమా౩౩ ౪౫ఆర్ద్ర౩౩-౩౭ధృ౩౩-౩౦చతు౬-౨౬ శేషః౦-౫౦అన్వాధానం పిండపితృయజ్ఞః పున౧చరణే శ్రీ పుంనక్షత్రే నిర్జలరాశౌ రవిః౩౧-౪౫చాతుర్గ్రహకూటఃభు౩-౨౪చ౨౮

	శు-కే	ర	కు-బు
	శ్లామిధు సేరవి బ౧౦వృషే శుక్ర		
			గు-శ
		రా	

కుజచారః	బ౧౩ఆర్ద్ర౪కు౪౧-౧౨	బ౪పశ్చాదస్తంబు౧౫-౨౦	శుక్రచారః	బ౧౦కృ౨శు౪౯-౦
శు౨మృగ౩కు౫౪-౨౦	బుధచారః	బ౭పునవక్రిబు౧౫-౨౦	శు౬భర౧శుక్రః౩౬-౧౪	బ౧౪కృ౩శు౯-౨౪
శు౮మృగ౪కు౩౪-౧౪	శు౨ఆర్ద్ర౪బు౧౨-౧౦	బ౧౨ఆర్ద్ర౪వ౪బు౧౪-౫౪	శు౧౦భర౨శు౧౦-౨౪	శనిచారః
శు౧౩ఆర్ద్ర౧కు౩౮-౧౪	శు౬పున౧బు౪-౨౦	బ౩౦ఆర్ద్ర౩వబు౫౨-౧౫	శు౧౪భర౩శు౪౪-౧౪	బ౧౦ఉఫ౧బుశ౩౨-౨౫
బ౩ఆర్ద్ర౨కు౪౨-౧౦	శు౧౧పున౨బు౧౪-౩౦	గురుచారః	బ౩భర౪శు౪౮-౧౪	రాహు కేతు చారా న స్తః
బ౮ఆర్ద్ర౩కు౩౮-౧౫	శు౧౫బుధవక్రారం౩౧-౨౦	శు౧౨పూఫ౩గురు౨౬-౧౪	బ౭కృ౧శు౧౮-౨౦	

అ మృ తాం జ న ము

అన్ని నొప్పులకు జగత్ప్రసిద్ధి గాంచిన దివ్యామృతము వేలకువేలు విక్రయము.

అమృతాంజనము డిపో, 6 తంబుశెట్టివీధి మద్రాసు లేక 109 ఫ్రెరిరోడ్డు, బొంబయి

అమృతాంజనమను సిద్ధామృతము ప్రతియింట నుండదగినది

6	౨౩	౩౧	బు॥శుక్ల ప్రతి౨౭-౫౪ పునర్వ-౪౫ వ్యా౨౬-౧౦ కిం౦-౫౦ దిన౧-౪౧-రా౧౬-౪ యోగకాలః ఉత్తరశృంగోన్నతచంద్రో
7	౨౪	౧	గు॥ద్వి౨౧-౩౯-పుష్య౨౫-౫౨ వ్యా౧౭-౪౭ కౌ౨౧-౩౯ రా వి౨౩-౨౦ తిథిద్వయంభు౩-౪౪-చ౧ జలశాబ్ [దయః
8	౨౫	౨	శు॥తృ౧౫-౨౪-ఆశ్లే౨౧-౩౧ వ౧౧-౧౨ గ౧౫-౨౪ రా వి౬-౪౭ వృత్త్యయోగః భు౩-౫౪ చ౨ [భు౪-౪చ౩
9	౨౬	౩	శ॥చ౯-౧౪ మఖ౧౭-౩౭ సి౩-౩౫ వ్య౫౨-౩౩ భ౯-౧౪ రా౬౪-౭ అహః౩౨-౧౬ పున౨౪వి౨-౪౮ స్కందపంచమి
10	౨౭	౪	ఆ॥పం౩-౪౮ పుబ్బ౦-౫౪-౩౨ పూఫ౧౩-౪౫ కౌ౪౯-౨౮ ౩-౪౮ దిః ౩౦-౧౧-కుమారషష్ఠి భుక్తి౪-౧౪ చ౪
11	౨౮	౫	సో॥స౫౩-౩౦ ఉత్తర౧౦-౪౧ పరి౪౮-౪౭ గ౨౫-౫౫ దివి౩౦-౪౮ శుక్రాం-కటా-భు౪-౨౪చ౫
12	౨౯	౬	మం॥అ౪౯-౩౨ హస్త-౧౯ శివం౩౬-౫౨ భ౨౧-౪౩ దివి౨౭-౪౭ అహః౩౨-౧౪ పున౩రవిః౩౩-౪౭ భు౪-౩౪చ౬
13	౩౦	౭	బు॥న౪౬-౫౦ చి ౬-౧౮ సి౩౨-౬ బా౧౮-౧౫ దివి౦-౩౦-కల్యాది రాజతీర్థానాం పుణ్యదినం-భు౪-౪౪చ౭
14	౩౧	౮	గు॥ద౪౫-౧౦ స్వా౬-౪ సా౨౮-౦ తై౧౬-౯ దివి౦-౧౧ చాతుర్మాస్యాదిః శాకవ్రతారంభః భు౪-౫౪చ౮
15	౩౨	౯	శు॥ఏ౪౪-౪౭ వి౬-౩౯ శు౨౪-౫౪ వ౧౫-౦ ది౧౬-౫౭ సర్వేషామేకాదశీ శయనైకాదశీ గోపద్మవ్రతం భు౫-౪చ౯
16	౧	౧౦	శ॥ద్వా౪౫-౪౭ అనూ౮-౯ శుభ్రం౨౨ ౩౭ బ౧౫-౨౨ దివి౨౩-౨౨ క్రాంతిసామ్యాత్పాతాభావః అహః ౩౨-౧౨ పున౪ కటకేరవిః౪-౪౧ దక్షిణాయనపుణ్యకాలః సంక్రమణాత్పూర్వం పు॥ వాసుదేవద్వాదశీ భు౫-౧౪ చ౧౦
17	౨	౧౧	ఆ॥త్ర౪౭-౪౩ జ్యే౧౧-౩౫ బ్ర౨౧-౪౨ కౌ౧౬-౪౦ త్యాజ్యాభావః భు౦-౧౦-చ౧౧
18	౩	౧౨	సో॥చతు౫౧-౬ మూల౧౫-౩౮ ఐ౨౧-౨౦ గ౯-౩౦ దివి౧౧-౨౦ రా వి౯-౩౪ రవె కవె భు౦-౨౧చ౧౨
19	౪	౧౩	మం॥○ పూ౫౫-౬ పూషా౨౧-౫ వై౨౨-౭ భ౨౩-౧ రావి౧౦-౫౬ అహః ౩౨-౧౦ పుష్య౧ చరణే పుం పుంనక్షత్రే పూర్ణజలరాశౌ రవిః ౩౫-౨౫ అన్వాధానం వ్యాసపూజ చతుర్మాస్యాం శ్వర కాలః కోకిలావ్రతం శివశయనం భు౦-౩౧
20	౫	౧౪	బు॥కృ ప్రతి౦ ఉత్తరాషా౨౬-౫౬ విష్కం౦౨౩-౧౨ బా౨౭-౪౨ రా వి౫-౫౨ యోగకాలః త్రిద్యుస్పృక్ భు౦-౪౨చ౧౪ [ద్వితీయా-భు ౦-౫౨-చ౧౫
21	౬	౧౫	శు॥ప్ర ౦-౯ శ్ర౩౩-౨౭ ప్రీతి౨౪-౪౮ కౌ౦-౯ రావి౧౨-౨౪ చాతుర్మాస్య
22	౭	౧౬	శు॥ద్వి ౫-౭ ధని౪౦-౭ ఆయు౨౬-౩౮ గ౫-౭ రావి౨౭-౩౧ భు౧-౨చ౧౬
23	౮	౧౭	శ॥తృ౧౦-౦ శత౪౬-౧౫ సౌ౨౮-౦ భ౧౦ ౦ శేషః౩-౩౬ అహః౩౨-౮ పుష్య౨రవిః౬-౦ భు౧-౧౩చ౧౭
24	౯	౧౮	ఆ॥చ౧౪-౧౧ పూభా౫౧-౪౩ శో౨౮-౫౩ బా౧౪-౧౧ ది౩-౪౪ రావే భు౧-౨౩చ౧౮ [పు॥భు౧-౩౪-చ౧౯
25	౧౦	౧౯	సో॥ప౧౭-౪౦ ఉభా౫౫-౫౬ అతి౨౮-౫౨ తై౧౭-౪౦ దివి౧౭-౧౮ సింహాయనగతో రవిః ౧౨-౧౭ జయతీర్థానాం
26	౧౧	౨౦	మం॥ష౧౯-౪౩ రేవ౫౯-౧౭ సు౨౮-౧౪ వ౧౯-౪౩ దివి౨౭-౪౧ అహః౩౨-౪ పుష్య౩రవిః౩౬-౨౨ సప్తమీతిథిః
27	౧౨	౨౧	బు॥స౨౦-౫౨ అశ్వ౬౦-౦ ధృ౨౬-౯ బ౨౦-౫౨ రా౧౮-౩౧ అష్టమీతిథిః భు౧-౫౫చ౨౧ [భు౧-౪౪చ౨౦
28	౧౩	౨౨	గు॥అ౨౦-౩౪ అశ్వ౦-౫౦ శూ౨౩-౩౧ కౌ౨౦-౩౪ ది౨౫-౫౭ నవమీతిథిః రుద్రసావర్ణికమన్వాదిః భు౨-౫చ౨౨
29	౧౪	౨౩	శు॥న౯-౧౪ భ౧-౭౯ గ౯-౪౪ ది౩౧-౧౪ పాతాభావః దశమీతిథిః భు౨-౧౬-చ౨౩ [-చ౨౪
30	౧౫	౨౪	శ॥ద౧౬-౨౦ కృ౦-౯౯ శో౫౮-౪౦ వృ౧౫-౩ ధ౧౬-౨౦ రావి౮-౧౦ పుష్య౪రవి౬-౨౭ అహః౩౧-౫౬ భు౨-౨౬
31	౧౬	౨౫	ఆ॥ఏ౧౨-౩౯ మృ౫౭-౯ ధ్రు౯-౩౨ బా౧౨-౩౯ దివి౧౩-౩ సర్వేషామేకాదశీ భు౨-౩౭ చ౨౫
1	౧౭	౨౬	సో॥ద్వా౮-౬ ఆర్ద్ర౫౩-౫౬ వ్యా౩-౯ వా౫౩-౧౮ తై౮-౬ దివి౧౭-౧ భు౨-౪౭చ౨౬
2	౧౮	౨౭	మం॥త్ర౨-౪౩ పుష్య౦౫౪-౨౧ పున౫౦-౧ వ్రజ౪౯-౧౦ కన౨-౪౩ ది౨౨-౩ అహః౩౧-౫౨ ఆశ్లే౧ స్త్రీనపుంసకనక్షత్రే అర్ధజలరాశౌ రవిః౩౬-౫౭ కృష్ణాంగారక చతుర్దశి మాసశివరాత్రిః భుక్తి౨-౫౮-చ౨౭
3	౧౯	౨౮	బు॥అ ● ౫౧-౩౧ పుష్య౪౬-౧౫ సి౪౧-౩౭ చ౨౪-౦ దివి౮-౫౮ అన్వాధానం పిండపితృయజ్ఞః భు౩-౮చ౨౮

	కే	శు	శ బు-ర
	శు౧౭౪-ర బ౩ ౪-శు బ౧౨౪- బు బ౯మి-శు శు౩క రా-మీ-కే		
			శ-గు
		రా	

కుజచారః.	బుధచారః.	బ౧౨ పున౪బు౫౧-౧౦	కు౧౦ శో౨కు౧౪-౨౦	శనిచారః స్థిః.
కు౩ పున౧కుజః౪౨-౪౪	కు౫ ప్రాగుదయః బు౧౦-౦	గురుచారః.	కు౧౩ శో౩కు౨౧-౨౦	రాహు కేతు చారా.
కు౯ పున౨కు౪౫-౦	కు౧౦ బుధవక్రత్యాగ౬-౨౪	కు౭ పూఫ౪గు౪-౨౦	బ౧ శో౪కు౨౮-౨౪	కు౩ చి౨ కే౪ కే౫౪-౨౦
కు౧౪ పు౩కు౪౮-౦	కు౧౫ ఆ౪ బు-బు౪౭-౧౪	బ౯ ఉఫ౧గు౫౪-౨౬	బ౩ మృ౧కు౩౮-౫౪	
బ౩ పున౪కు౪౮-౧౪	బ౪ పున౧బు౧౦-౧౧	శుక్రచారః.	బ౬ మృ౨కు౪౪-౧౪	
బ౮ పుష్య౧కు౫౦-౨౪	బ౬ పున౨బు౪౬-౧౪	కు౩ కృ౪కు౩౪-౧౪	బ౯ మృ౩కు౫౫-౧౪	
బ౧౩ పుష్య౨కు౫౫-౧౪	బ౯ పున౩బు౨౪-౦	కు౫ శో౧కు౫౩-౩౯	బ౧౨ మృ౪కు౫౦-౨౪	

అ మృ తాం జ న ము

చక్కని డబ్బీలో సహా సీసా ౧-కి అణాలు ౧౦ మాత్రమే

గొప్పగొప్పవారిచే వేనకువేలు యోగ్యతాపత్రములు పొందియున్నది. వేనకువేలు విక్రయము.

అమృతాంజనమును విదేశములలో కూడ వాడుచున్నారు.

అమృతాంజనము అన్నినొప్పులకు సిద్ధౌషధము

4	౨౦	౨౯	శు॥ శుక్లప్రథమ ౪౬ ఆశ్రేష ౪౧-౫౫ వ్యా ౩౪-౫౮ కిం ౧౯-౫౭ దిం ౧౬-౧ కర్కాటయోగకాలః భు ౩-౬ చ౨౯
5	౨౧	౩౦	శు॥ ద్వితీ ౭-౪౦ మఖ ౩౭-౪౮ వర ౨౬-౨౮ బా ౧౧-౧౯-౫౧ రా ౨౪-౨౫ ఉత్తరశృంగోన్నతచంద్రోదయః భు ౩-౨౯
6	౨౨	౩౧	శ॥ తృతీ ౨-౫౪ పూఫ ౩౨-౫౩ పరి ౧౮-౫౭ తై ౫-౪౯ రా ౧౯-౯ అహః ౩౧-౪౪ ఆశ్రేష ౨ రవిః ౫-౪౮ ఆండాళ్ తిరునక్షత్రం భు ౩-౪౦ జిహ్వాజ్ఞ చ౧ [భు ౩-౫౦ చ౨
7	౨౩	౧	ఆ॥ చ ౨౩-౩౪ ఉఫ ౩౦-౩౪ శివం ౧౧-౫౪ వణ ౧౦-౧౨ రా ౧౮-౫౫ జ్వాలాముఖియోగః నాగచతుర్థి శ్రాం కెవె
8	౨౪	౨	సో॥ పం ౨౨-౫౫ హస్త ౨౭-౫౪ సిద్ధం ౫-౨౦ సా ౫౩-౫౮ బా ౨౨-౫౫ రా ౧౫-౩౭ సామవేదినా ముపాకర్మ తిథిద్వయం గరుడపంచమి భు ౪-౧౨ చ౩ [౪-౧౧ చ౪
9	౨౫	౩	మం॥ ష ౧౯-౪ చి ౨౬-౪ శుభ ౫౪-౦ తై ౧౯-౪ రా ౨౭-౪౧ ఆశ్రేష ౩ రవిః ౩౫-౫ అహః ౩౧-౩౮ సప్తమీతిథిః రాత్రాంభు
10	౨౬	౪	బు॥ స ౧౬-౧౫ స్వాతి ౨౧-౧౫ శుక్ల ౪౯-౪౩ వ ౧౬-౧౫ వైధృః ౫౨-౪౩ రా ౪-౩౫ సిద్ధయోగః భు ౪-౨౨ చ౫ [చ౬
11	౨౭	౫	గు॥ అ ౧౪-౩౦ విశా ౨౫-౩౬ బ్ర ౪౬-౨౬ బవ ౧౪-౩౦ రా ౪-౧౭ నిర్గః ౨౨-౫౧ మరణయోగః దూర్వాష్టమి భు ౪-౩౨
12	౨౮	౬	శు॥ న ౧౪-౪ అనూ ౨౭-౫౨ ఐం ౪౪-౪ కౌ ౧౪-౪ రా ౧౦-౧౨ వరలక్ష్మీవ్రతం భు ౪-౪౩ చ౭ [భు ౪-౫౩ చ౮
13	౨౯	౭	శ॥ ద ౧౪-౯ జ్యే ౨౯-౫౧ వై ౪౨-౪౩ గర ౧౪-౯ త్యాజ్యాభావః ఆశ్రేష ౪ రవిః ౪-౫౪ అహః ౩౧-౩౨ దధివ్రతారంభః
14	౩౦	౮	ఆ॥ ఏ ౧౬-౫౦ మూ ౩౩-౫౨ విష్కు ౪౨-౨౧ భద్ర ౧౬-౫౦ ది ౨౯-౩౪ రా ౨౮-౨౧ ప్ర ౪-౨౦ ద్వాదశితిథిః సర్వేషామేకాదశి భు ౫-౪౯ [పంచత్రింశద్ఘటికానంతరం సర్వమునీనాం కృష్ణానదీ పుష్కరప్రవేశః భు ౫-౧౪ చ౧౦
15	౩౧	౯	సో॥ ద్వా ౨౦-౪ పూష ౩౮-౫౨ ప్రీతి ౪౨-౫౬ బా ౨౦-౪ శేషః ౪-౧౧ శూన్యతిథిః పవిత్రార్చనం దామోదరద్వాదశి
16	౧	౧౦	మం॥ త్ర ౨౪-౧౦ ఉషా ౪౪-౪౪ ఆయు ౪౩ ౫౩ తై ౨౪-౧౦ దిం ౫౦ అహః ౩౦-౨౮ ముఖ ౧ చరణే స్త్రీపుంనక్షత్రే అర్ధజలరాశౌ రవిః ౩౩-౧౫ రా ౨౫-౨౦ చతుర్దశితిథిః కృతయుగాంతః మారిపద పుణ్య॥ పూర్వే ౧౬ పర్యంతం భు ౫-౨౫
17	౨	౧౧	బు॥ చతు ౯-౨ శ ౫౧-౧౧ సౌ ౫-౨౩ శ ౯-౨ త్యా॥ దః ఋగ్వేదినాముపాకర్మ వరాహజయంతి భుం-౪ [భుం-౧౪
18	౩	౧౨	గు ○ పూ ౩౪-౫ ధ ౫౭-౪౭ శో ౪౭-౩ భ ౧-౩౩ ది ౨-౧౮ అన్వాధానం హయగ్రీవోత్పత్తిః యజుర్వేదినాముపాకర్మ
19	౪	౧౩	శు॥ కృష్ణప్రతి ౯-౩ శ ౬౦-౦ అ ౪౮-౯ బా ౬-౩ ది ౧౭-౩౮ యోగకాలః భుం-౨౫
20	౫	౧౪	శ॥ ద్వి ౪౩-౨౬ శ ౩-౫౭ సు ౪౯-౯ తై ౧౧-౧౪ ముఖ ౨ రవిః ౧-౨ దివి ౨౧-౩౫ అహః ౩౧-౨౦ శూన్యశయనవ్రతం చాతుర్మాస్యద్వితీయా భుం-౩౬ చ౧౫
21	౬	౧౫	ఆ॥ తృ ౪౬-౫౬ పూభా-౩౦ ధృతి ౪౯-౪౭ వణ ౧౫-౧౧ రా ౪-౩ రావె భుం-౪౬
22	౭	౧౬	సో॥ చ ౪౯-౧౮ ఉభా ౧౪-౨ గం ౪౯-౫ బ ౧౮-౮ రా ౪-౧౦ సంకటచతుర్థి భుం-౫౭ చ౧౭ [ముఖ ౩ రవిః ౨౯-౨౪ శే కే క్రాం ఉజ ఉపంచమిదగ్ధయోగః భు ౧-౮
23	౮	౧౭	మం॥ ప ౫౦-౨౮ రేవ ౧౭-౩౨ గం ౪౭-౩౧ కౌ ౧౯-౫౩ త్యాజ్యాభా అహ ౩౧-౧౨
24	౯	౧౮	బు॥ ష ౫౦-౧౮ అశ్వి ౧౯-౪౦ వృ ౪౪-౫౨ గ ౨౦-౨౩ వ్యతీః ౮-౭ నిర్గః ౨౨-౩౭ ది ౧౮ రా ౧౨-౪౭ మృత్యుయోగః భు ౧-౧౮ చ౧౯
25	౧౦	౧౯	గు॥ స ౪౮-౫౨ భర ౨౦-౩౮ ధృవం ౪౧-౨౦ భ ౧౯-౩౫ రా ౧౯-౨౩ కన్యాయనగతోరవిః ౩౩-౫౩ భు ౧-౨౯ చ౨౦
26	౧౧	౨౦	శు॥ అ ౪౬-౧౦ కృ ౨౦-౨౯ వ్యా ౩౬-౩౮ బా ౧౭-౩౧ రా ౨౮-౨౫ ముఖ ౪ రవి ౫౬-౩౫ అహః ౩౧-౮ దగ్ధయోగః మధ్వస్మార్తానాం శ్రీకృష్ణజయంతిః భు ౧-౪౦ చ౨౧ [జయంతిః భు ౧-౫౦ చ౨౨
27	౧౨	౨౧	శ॥ న ౪౨-౩౫ రో ౧౯-౪ హర్ష ౩౧-౧౮ తై ౧౪-౨౧ శేషః ౩-౨౧౮ ౧-౨౬ అమృతసిద్ధయోగః వైష్ణవానాం శ్రీకృష్ణ
28	౧౩	౨౨	ఆ॥ ద ౩౮-౩ మృగ ౧౬-౪౭ వజ్రం ౨౫-౧౫ వణ ౧౦-౧౮ రా ౨౫-౪౦ భు ౨-౧ చ౨౩
29	౧౪	౨౩	సో॥ ఏ ౩౨-౫౦ ఆర్ద్ర ౧౩-౪౯ సిద్ధి ౧౮-౧౭ బ ౫-౨౬ కా ౨౧౦-౧ సిద్ధయోగః సర్వేషాం ౧౧ దశి భు ౨-౧౬ [భు ౨-౨౨
30	౧౫	౨౪	మం॥ ద్వా ౨౭-౯ పున ౧౦-౧౦ వ్య ౧౧-౨౪ శాం-౩ దివి ౨౮-౫౧ పూఫ ౧ చరణే స్త్రీపుంనక్షత్రే నిర్జలరాశౌ రవిః ౨౩-౫౦
31	౧౬	౨౫	బు॥ త్ర ౨౧-౯ పుష్య ౬-౧౧ వరి ౩-౩౧ పరి ౫౨-౨౨ వణ ౨౧-౯ రా ౫-౦ తిథిద్వయం మాసశివరాత్రిః భు ౨-౩౩
1	౧౭	౨౬	గు॥ చతు ౧౪-౯ ఆశ్రే ౧-౫౭ మఖ ౫౫-౫౦ శివ ౪౮-౩ శ ౧౫-౦ ది ౨౯-౫౨ అమాతిథిః కర్కాం పిండపితృయజ్ఞః అన్వాధానం అగ్నిసావర్ణికమన్వాదిః భు ౨-౪౪ చ౨౭ [హేద్విగ్రహ కటః భు ౨-౫౪ చ౨౮
2	౧౮	౨౭	శు॥ ● అమా ౮-౫౫ పూఫ ౫౩-౫౦ సిద్ధం ౪౦-౩౧ నా ౮-౫౪ ది ౧౬-౩౦ పూఫ ౨ రవిః ౫౦-౪౦ యోగకాలః కర్కాం

కే			శు
	శు౧౩ సిం-ర-శు ౧౫ సిం-బు ౧౨ కన్యా గు౧ కన్యా శ బ౭శ-శుక్రః		శు-బు ౪
			గు-శ
			రా

కుజచారః
శు౫ పుష్య ౩ శు ౫-౨౦
శు౧౦ పుష్య ౪ శు౧౩-౨౦
శు౧౫ ఆశ్రే ౧ శు ౨౦-౧౪
బ౨ ప్రాగుదయం శు౧౫-౨౦
బ౫ ఆశ్రే ౨ శు ౩౮-౨౪
బ౧౦ ఆశ్రే ౩ శు ౫౦-౨౪
బుధచారః
శు౨ పుష్య ౨ బు ౨౦-౧౪
శు౪ పుష్య ౩ బు ౨౫-౩౦
శు౬ పుష్య ౪ బు ౩౦-౧౪
శు౮ ఆశ్రే ౧ బు ౩౬-౨౦
శు౧౦ ఆశ్రే ౨ బు ౪౦-౫౪
ప్రాగస్తం బుధః ౨౦-౨౪
శు౧౨ ఆశ్రే ౩ బు ౨౦-౨౪
శు౧౪ ఆశ్రే ౪ బు ౧౬-౨౦
శు౧౫ మఖ ౧ బు ౯-౨౫
బ౩ మఖ ౨ బు ౨౦-౧౪
బ౪ మఖ ౩ బు ౫౬-౨౪
బ౬ మఖ ౪ బు ౩౮-౧౫
బ౮ పూఫ ౧ బు ౩౦-౨౪
బ౧౦ పూఫ ౨ బు ౨౨-౧౪
బ౧౨ పూఫ ౩ బు ౧౪-౨౦
బ౧౪ పూఫ ౪ బు ౫-౨౦
బ౩౦ ఉఫ ౧ బు ౫౫-౨౪
గురుచారః
శు౧౨ ఉఫ ౨ గు ౩౫-౪౪
బ౧౩ ఉఫ ౩ గు ౧౫-౨౦
శుక్రచారః
శు౧ ఆర్ద్ర ౧ శు ౫౫-౨౦
శు౪ ఆర్ద్ర ౨ శు ౫౫-౨౦
శు౭ ఆర్ద్ర ౩ శు ౫౩-౧౮
శు౧౦ ఆర్ద్ర ౪ శు ౪౮-౨౮
శు౧౩ పున ౧ శు ౩౧-౨౬
బ౧ పున ౨ శు ౩౫ ౨౪
బ౪ పున ౩ శు ౩౦-౨౦
బ౭ పున ౪ శు ౬-౨౦
బ౯ పుష్య ౧ శు ౫౯-౨౦
బ౧౨ పుష్య ౨ శు ౫౦-౨౪
బ౩౦ పుష్య ౩ శు ౪౨-౨౦
శనిచారః
శు౧ ఉఫ ౨ శ ౯-౪
బ౧౦ పశ్చాదస్తం శనిః ౨౦
బ౧౪ ఉఫ ౩ శనిః ౨౭-౨౪
రాహు కేతుచారా వక్ష్య

అమృతాంజనము అన్నిచోట్ల దొరకును

3	౧౯	౨౮	శ॥ శుప్ర౩-౧౨ విష్కం౫౪-౩౨ ఉ౫౧-౩ పా౩ ౩-౧౮ బ౩.౧౨౭౧౧-౦ ఉ త్రిశృంగచంద్రోదయః భు౩-౫౯చ౯
4	౨౦	౨౯	ఆ॥ తృ౫౩-౧హా౪౭-౩౧ శుభం౨౬-౩౫ తై౭౫-౨౨౭౧౦-౫౦ వైధృః ౫౯-౪౮ అమృతసిద్ధయోగా బల రామ జయంతిః తామసమన్వాదిః హరితాళికస్వర్ణగౌరీవ్రతంభు౩-౧౬ మోహారంచ౧
5	౨౧	౩౦	సో॥ చ౪౯-౧౫చి౪౫-౨౮శు౨౦-౨౬వ౨౧-౯ దివి౬-౫౦ నిర్గః ౧౩-౫౩ రావి౨౮-౩ త్యాజ్య ౩-౫౫ సంక్రాం వినాయకచతుర్థీ భు౩-౨౬చ౨ [౩౦-౪౬ ఋషిపంచమీ భు౩-౩౭చ౩
6	౨౨	౧	మం॥ పం౪౬-౨౪ స్వా౪౪-౨౧ బ్ర౧౫-౨బ౧౭-౫౦ శేషః౨-౨౬ రా౨౭-౩౬ త్యాజ్య౪-౦ పూఫ౩రవిః౧౭-౩ అహః
7	౨౩	౨	బు॥ ష౪౪-౩౯వి౪౪-౨౧వి౦౧౦-౨౭కౌ౧౫-౩౧ శేషః౨-౨౨ రా౨౩-౩౫ గురుమాహాత్మ్యం సూర్యషష్ఠీ భు౩-౪౮చ౪
8	౨౪	౩	గు॥ స౪౪-౧౨ అనూ౪౫.౨౫వై౬-౪౯గ౧౪-౨౬ త్యాజ్యభావః శీతలావ్రతం అముక్తాభరణసప్తమీ భు౩-౫౮చ౫
9	౨౫	౪	శు॥ అ౪౫-౧౦ జ్యే౪౮-౨వి౪-౧౦ భ౧౪-౩౬౭౦ ౨అహః౩౦-౩౬ పూఫ౪రవిః౪౩-౨దూర్వాష్టమీ భు౪-౯
10	౨౬	౫	శ॥ న౪౭-౧మూల౫౧-౪౪ ప్రీతి౨-౩౨ బా౧౬-౫రా౧౬-౪౫ దగ్ధసిద్ధయోగా భు౪-౨౦చ౭
11	౨౭	౬	ఆ॥ ద౪౯-౫౬ పూషా౫౬-౩౫ ఆ౧-౫౧ తై౧౮-౨౮ జి౧౭-౪౧ గజలక్ష్మీవ్రతం క్షీరవ్రతారంభః భు౪-౩౦చ౮
12	౨౮	౭	సో॥ ఏ౫౪-౩౦ ఉ౬౦-౦ సౌ౨-౧వ౨౧-౧౨౭౧౮-౩౪ సర్వేషామేకాదశీ భు౪-౪౧చ౯ [శ్రవణద్వాదశీ భు౪-౫౨
13	౨౯	౮	మం॥ ద్వా౫౯-౨౯ ఉ౨-౨౬శో౨-౫౩ బ౨౭-౨౧౩-౨౯ ఉ౧ స్త్రీపుంసత్కృతే అగ్ధజలరాం౮-౩౫ వామనజయంతి
14	౩౦	౯	బు॥ త్ర౬౦-౦ శ్ర౮-౪౫ అతి౪-౧౪ కౌ౩౨-౭దివి౧౯-౫౦ సువె త్రయస్పృక్ భు౫-౭చ౧౧
15	౩౧	౧౦	గు॥ త్ర౪-౪౨ ధని౧౫-౧౯ సుక౫-౫౧ తై౪-౪౨ రా౫౪-౫౦ భు౫-౧౩చ౧౨
16	౧	౧౧	శు॥ చ౪౯-౪౧శత౨౧-౩౭ ధృతి౭-౧౪ వణ౯-౪౧ రా౮-౪౫ ఉఫ౨క న్యాయాంరవిః౩౩-౪౨ అహః ౩౦-౨౨-ష డశీతిపుణ్యకాలఃషోడశఘటికాః పూర్వే అనంతపద్మనాభవ్రతం ఉమామహేశ్వరవ్రతం భు౫-౨౪చ౧౩
17	౨	౧౨	శ॥ ○ పౌ౧౪-౧౦ పూభా౨౭-౨౧ శూల౮-౧౪బ౧౪-౧౦ రా౨౨-౫౯ రాత్రౌ అన్వాధానం మహాలయారంభః భు౦-౫చ౧౪ [౫-౧౨ నిర్గః౧౭-౫౬ యాగకాలః భు౦-౧౫చ౧౫
18	౩	౧౩	ఆ॥ కృష్ణప్ర౧౭-౪౨ ఉభా౩౨-౧౧గం౮-౩౪ కౌ౧౭-౪౨ త్యాజ్యభావః శ్వప్రః
19	౪	౧౪	సో॥ ద్వి౨౦-౧౦ రేవ౩౫-౫౪వృ౮-౪గర౨౦-౧౦ దివి౪-౨ ఉఫ౩రవిః౫౮-౧౮ అహః౩౦-౧౮ తృతీయాతిథిః భు౦-౨౫చ౧౬
20	౫	౧౫	మం॥ తృ౨౧-౨౪ అశ్వ౩౮-౯ధ్రువ౬-౩౫భ౨౧-౨౪వి౨౭-౫౭ శూన్యతిథిః బృహత్యుమావ్రతం భు౦-౩౬చ౧౭ [భరణీమహాలయః భు౦-౪౬చ౧౮
21	౬	౧౬	బు॥ చ౨౧-౯భ౩౯-౩౮ వ్యా౪-౯ బా౨౧-౯వి౨-౫౩ తిథిద్వయం కువె
22	౭	౧౭	గు॥ పం౧౯-౫౮కృ౩౯-౩౭హర్ష౦-౪౧వజ్రం ౫౫-౫౩ తై౧౯-౫౮౭౯-౩౯ షష్ఠీతిథిః సిద్ధయోగః చంద్రషష్ఠీ భు౦-౫౬చ౧౯ [కపిలాషష్ఠీ భు౧ ౭
23	౮	౧౮	శు॥ ష౧౭-౩౦రో౩౮-౩౩సి౫౧-౧౨వణ౧౭-౩౦ది౧౮-౫౫ రావి౨౧-౫౦ ఉఫ౪రవిః ౨౨-౩౨అహః ౩౦-౬
24	౯	౧౯	శ॥ స౧౪-౨మృ౩౬-౨౬వ్య౪౫-౪బ౧౪-౨రావి౨౬-౨౫ వ్యతీపాతమహాలయః మధ్యాష్టమి సూర్యసావర్ణికమన్వాదిః భు౧-౧౭చ౨౧ [పూజా మహాలక్ష్మీవ్రతం భు౧-౨౭చ౨౨
25	౧౦	౨౦	ఆ॥ అ౯-౪౦ ఆర్ద్ర౩౩-౩౬వరి౩౮-౨౧కౌ౯-౪౦ శేషః౦-౧౪ తులాయనగతోరవిః౨౫-౨౧ అహః౩౦-౦ సువాసినీ
26	౧౧	౨౧	సో॥ న౪-౩౫ వ్యాఘాం౫౪-౩౨ పున౩౦-౪వ౩౧-౭గర౪ ౩౫ ది౧.౫౦ రావి౧౮-౪౬ హస్తా౧చరణే స్త్రీపుంసత్కృతే నిర్జలరా శౌరవిః౪౬-౧౮ అవమా భు౧-౩౮చ౨౩ [దశ భు౧-౪౮చ౨౪
27	౧౨	౨౨	మం॥ ఏ౫౩-౪ పుష్య౨౬-౧౦ శివ౨౩-౩౭ బ౨౬-౫ రా౨౬-౦ త్యా౩-౪౩ స్మార్తానా [సిద్ధయోగః భు౧-౫౮చ౨౫
28	౧౩	౨౩	బు॥ ద్వా౪౬-౫౫ ఆశ్లే౨౧-౯సి౧౫-౫౧ కౌ౨౦-౧ రా౧౯-౯ యతీనాం మహాలయః వైష్ణవానామేకాదశీ
29	౧౪	౨౪	గు॥ త్ర౪౦-౫౩ మఘ౧౭-౪౮ సా౮-౫గర౧౩-౫౩ రావి౬-౩౭ సంక్రాంకలియుగాదిః గజచ్ఛాయా భు౨-౯చ౨౬
30	౧౫	౨౫	శు॥ చతు౩౫-౧౦ పూఫ౧౩-౫౦ శుం౨౩ శుభ౨-౩౫ భ౮-౧రా౦-౪౫హా౨ రవిః౯-౩౫ అహః ౨౯-౫౨ వైధృః ౧౫-౫౬ నిర్గః౨౮-౪౨ వ.చశీతిముఖః౫౦-౧౫ మాసశివరాత్రిఃవిషశస్త్రహతానాంమహాలయః అనధ్యయనత్రయం భు౨-౧౯చ౨౭ [య అమావాస్యాక న్యాయాం పంచగ్రహకూటః భు౨-౨౯చ౨౮
1	౧౬	౨౬	శ॥ ● అమా౨౯-౫౫ ఉఫ౧౦-౧౪ బ్రహ్మ౨చతు౨.౩౨ రాం-౨౨ సంక్రాంకే వేపిండపితృయజ్ఞః అన్వాధానం మహాల

	౨			
		శు౧౪క న్యారవి శు౭ సింహే గురు బ౬ తులాయాం బు-బ౩ సింహశుక్ర	కు-శు	
			౪	
				బు-శు గు-రా

కుజ-బుధచారా.	శు౫ ఉఫ౩ బు౩౬-౨౦	బ౬ చిత్త౩ బు౯-౨౦	శుక్రచారః.	బ౮ మఖ౩ శు౨౭-౩౬
శు౧ ఆశ్లే౪ శు౩-౩౪	శు౭ ఉఫ౪ బు౩౦-౧౮	బ౮ చిత్త౪ బు౫౦-౨౦	శు౪ పుష్య౪ శు౫౦ ౨౪	బ౧౨ మఖ౪ శు౧౪-౫౦
శు౭ మఖ౧ శు౨౦-౧౪	శు౯ హస్త౧ బు౨౪ ౨౫	బ౧౨ స్వా౧ బు౩౩-౨౦	శు౭ ఆశ్లే౧ శు౩౮ ౧౦	బ౩౦ పూఫ౧ శు౧౦-౯
శు౧౨ మఖ౨ శు౩౫-౨౪	శు౧౧ హస్త౨ బు౧౫-౨౦	బ౩౦ స్వా౨ బు౧౬-౨౦	శు౧౦ ఆశ్లే౨ శు౨౮-౨౦	శనిచారః.
బ౧ మఖ౩ శు౫౦-౨౪	శు౧౩ హస్త౩ బు౨౫-౨౦	గురుచారః	శు౧౩ ఆశ్లే౩ శు౧౮-౨౦	బ౧౧ ఉఫ౪ శ౪౮-౨౦
బ౭ మఖ౪ శు౧౫-౨౦	శు౧౪ హస్త౪ బు౨౪-౨౦	శు౬ పశ్చాద స్తంగు౨౦-౧౫	శు౧౫ ఆశ్లే౪ శు౧౫.౨౦	రాహు కేతు చారా.
బ౧౩ పూఫ౧ శు౪౫ ౫౦	బ౧ చిత్త౧ బు౨౫-౨౦	శు౧౩ ఉఫ౪ గు౨౦-౨౪	బ౩ మఖ౧ శు౬ ౨౦	శు౮ చి౧ రాహుః
శు౩ ఉఫ౨ బు౪౫-౨౭	బ౩ చిత్త౩ బు౨౮-౨౦	బ౧౪ హ౧ గు౩౮-౨౦	బ౫ మఖ౨ శు౪౪-౨౦	రేవ౩ కేతు॥౫౦ ౨౦

శ్రీదుర్మతినామ సం॥ మార్గశిరమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౩ కల్యాది ౫౦౨౨ హూణ 1921

30 ౧౫ ౨౬ బు॥ శుక్ల ప్ర౨౮-౯ జ్యేష్ఠ౩-౧౨ ధృ౫౦-౬ బ౨౮-౯ త్యాజ్యాభావః యోగకాలః భు౨-౩౮చ౨౯

1 ౧౬ ౨౭ శు॥ ద్వి౨౯-౧౩ మూల౪౫-౫౫ శూ౪౮-౧౬ కా౨౯-౧౩ రా౧౩-౪౬ చంద్రోదయః ఉత్తరశృంగం భు౨-౪౯చ౩౦

2 ౧౭ ౨౮ శ॥ తృ౩౧-౫౦ పూషా౫౦-౨౮ ౪౭-౩౬ తై౦-౩౫ ది౧౧-౨౬ అహః౨౭-౪౮ జ్యే౧౪ విః౧౭-౩౦ పాతాభావః భు౩-౦చ౧ గబ్బి యుసాని

౭ 3 ౧౮ ౨౯ ఆ॥ చ౩౫-౨౦ ఉ షా౫౫-౧౬ వృ౪౭-౪౮౩-౩౨౭౧౧-౪౦ సిద్ధయోగః వరద చతుర్థిభు౩-౧౨చ౨

4 ౧౯ ౧ సో॥ పం౪౦-౫ శ౬౦-౦ ధృ౪౮-౨౪ శు౭-౪౮౬-౬భు౩-౨౩చ౩

5 ౨౦ ౨ మం॥ ష౪౫-౭ శ్ర౧-౨౦ వ్యా౪౯-౪౭ కా౧౨-౩౧ ది౧౨-౨౪ అహః౨౭-౪౬ జ్యే౨ విః౩౩-౫౩ స్కందషష్ఠి శీతఘ్న దానానిభు౩-౩౪చ౪

6 ౨౧ ౩ బు॥ స౫౦-౪౭ ధని ౭-౪౯ హా౫౧-౧౯ ౧౮-౨ది౨౭-౩౬ మృత్యుమృత్పాత యోగా మిత్రసప్తమీభు౩-౪౫చ౫

7 ౨౨ ౪ గు॥ అ౫౬-౦శత౧౪-౯వ్రజ౫౨-౧౩భ౨౩-౧౨రా౪-౧౪ బుధాష్టమీ భు౩-౫౬చ౬

8 ౨౩ ౫ శు॥ న౬౦-౦పూభా౨౦-౯సి౫౩-౨౭బా౨౮-౨౧ రావి౧౮-౪౬ త్రిద్యుస్పృక్ ప్రళయకల్పః భు౪-౭చ౭

9 ౨౪ ౬ శ॥ న౦-౩౭ ఉభా౨౫-౪౮వ౫౩-౧౦కౌం-౩౭ వి౩౦-౨౧ కోవె రావె భు౪-౯చ౮

10 ౨౫ ౭ ఆ॥ ద౪.౭ రే౩౦.౮వరి౫౨-౩౫గ౪-౭ శేషః౨-౧౧భు౪-౩౦చ౯

11 ౨౬ ౮ సో॥ ఏ౬-౪౦ అశ్వ౩౩-౪౯ప౫౦-౫౧బ౬ ౪౦ది౨౩-౦ రా౩౦-౪౦ సర్వేషామేకాదశీ భు౪-౪౧చ౧౦

12 ౨౭ ౯ మం॥ ద్వా౮-౫౬ భ౩౫-౪౨౪౭-౫౩ బా౮-౫ శేషః౨-౩౮ అహః౨౭-౪౦ జ్యేష్ఠ౪౪ విః౫-౫౧భు౪-౫౨చ౧౧

12 ౨౮ ౧౦ బు॥ త్ర౮-౦కృ౩౬-౩౪ సి౪౪-౯ తై౮-౦ది౬-౧౪ తిరువణ్ణామలై తిరుఅరుణాచలక్షేత్రే దీపోత్సవః హనుమ ద్వ్రతం పాషాణచతుర్దశీ భు౫-౩చ౧౨
[భు౫-౧౪చ౧౩

14 ౨౯ ౧౧ గు॥ చతు౬-౪౦ రో౩౬-౨౧సా౩౯-౩౩వ౬-౪౦ది౨౧౬-౨౨ రావి౨౨- ౧౭ అన్వాధానం దత్తాత్రేయజయంతిః

15 ౧ ౧౨ శు॥ ౦ పూర్ణి౪-౧౧ మృ౩౪-౫౦ శు౩౩-౫౫బ౪-౧౧ రావి ౨౭-౨౪ అహః౨౭-౩౬ పాతాభావః మూలా౧ ధనుషి రవిః౨౧-౨౦ షడశీతి పుణ్యకాలః పరతః౧౬ఘటి కాపర్యంతం యోగ కాలః ధనుర్మాసారంభః-భు౫-౨౫చ౧౪

16 ౨ ౧౩ శ॥ కృ॥ పం ౫౭ విష్కం౫౫-౫౩ ఆర్ద్ర౩౨-౯ శు౨౭-౩౮కౌం-౫౨ త్యాజ్యాభావః ఆవమః భుం-౭చ౧౫

17 ౩ ౧౪ ఆ॥ తృ౫౧-౫౦ పున౨౯-౨౪ బ్రహ్మ౦-౫౭ వ౨౪-౯ ది౧-౧ రా౨౦-౪౧౮ వె భుం-౧౮చ౧౬

18 ౪ ౧౫ సో॥ చ౪౬-౦ పుష్య౨౫-౫౪ ఐం౩-౩౪ బ౯-౩ రా౨౮-౫అహః౨౭-౩౪ మూల౨రవిః౩౭-౨౩ భుం-౨౯చ౧౭

19 ౫ ౧౬ మం॥ పం౪౦-౫ ఆశ్లే౨౧-౩౬ వైకృ౫-౫౬ వి౫౭-౧౦ కౌ౧౩-౧౧ రావి౨౨-౧౬ భుం-౪౦చ౧౮

20 ౬ ౧౭ బు॥ ష౩౪-౧౭ మఘ౧౭-౩౪ ప్రీతి౪౯-౫౯ గ౭-౧౬ రా౮-౫౩ భుం-౫౨చ౧౯ [త్రిస్పృష్టకాలః భు౧ ౩చ౨౦

21 ౭ ౧౮ గు॥ స౨౮-౨౦ పూఫ౧౪-౧౪ ఆయు౪౨-౧౦ భ౧-౨౩ రా౩-౧౨ అహః౨౭- ౩౨ మూ౩రవిః ౫౨-౪౮ సిద్ధయోగః

22 ౮ ౧౯ శు॥ ౨౨-౪౯ ఉఫ౪౪ సౌ౩౪-౫౨ కా౨౨-౫౯ రావి౧ ౫౦ అష్టమీ తిథిః- కాలభైరవాష్టమీ భు౧ ౧౪చ౨౧

23 ౯ ౨౦ శ॥ న౧౮-౦ హ౬-౭ శో౨౭-౪౦ గ౧౮-౦ దివి౫-౧ తిథిద్వయం మకరాయ గతో రవిః౫౦-౧౫ భు౧ ౨౫చ౨౨

24 ౧౦ ౨౧ ఆ॥ ద౧౩-౪౪ చి౩-౭ సు౨౧-౧౪ ౧౩ ౪౪ ౫౩ వ్ర౦ భు౧-౩౫ ౨౩ [దః భు౧ ౪౮చ౨౪

25 ౧౧ ౨౨ సో॥ ఏ౦-౧౧ స్వా౧-౩౬ ౧౫-౪౦ బ ౧౦-౧౯ ౧౫-౯ అహః౨౭-౩౨ మూల౪ ౮-౧౬ సర్వేషామేకా

26 ౧౨ ౨౩ మం॥ ద్వా౭ ౪౪ ౦ ౩౪ ధృ౧౦-౪౬ తై ౭-౪౪ వి౧౦-౩౪ భు౧-౫౯చ౨౫

27 ౧౩ ౨౪ బు॥ త్ర౬-౪౩ అనూ ౦-౩౦ శూ౬-౩౨ ౬-౪౩ గ౧౪-౪౯ మాసశివరాత్రిః భు౨-౧౦చ౨౬

28 ౧౪ ౨౫ గు॥ చతు౯ జ్యే౨-౨౩-౩౮చ౬-౯ త్యాజ్యాభావః అహః౨౭-౩౬ పూషా౧రవిః౨౩-౩౯ పాతాభావః పిండపితృ యజ్ఞః అన్వాధానం భు౨ ౨౨-౨౭
[భు౨-౩౩చ౨౮

29 ౧౫ ౨౬ గు॥ ● అ౮-౦ మూల-౩౫ ధృ౧-౩౦ నా౮-౦ గివిం-౨౩ రా౯-౨౪ సిద్ధపద్మయోగా యోగకాలః త్రిగహాకూటః-

కుజచారః.
శు౫ చిత్త౧శు౧౮-౧౪
శు౯ చిత్త౦ శు౫౪-౧౮
శు౧౫ చి౩శు౩౫ ౧౪
బ౭ చిత్త శు౨౬-౧౧
బ౧౨ స్వాతి౧ ౧౧-౨౦
బుధచారః.
శు౧౨ ౪బు౫౮-౧౪

శు౩ అనూ౧బు౫ ౧-౨౩
శు౫ అనూ౨బు౫౫-౩౯
శు౬ ప్రాగస్తం బు౩౬ ౧౧
శు౭ అనూ౩బు౫౮-౪౪
శు౯ అనూ౪బు౧-౫౦
శు౧౧ జ్యేష్ఠ౧బు ౨౦
శు౧౨ జ్యేష్ఠ౨బు౫౯-౨౦
శు౧౫ జ్యేష్ఠ౩బు౫౪-౧౪

బ౧ జ్యేష్ఠ౪బు౫౦-౨౧
బ౪ మూల౧బు౪౪-౨౩
బ౬ మూల౨బు౩౮-౧౫
బ౮ మూల౩బు౩౩-౨౧
బ౧౦ మూల౪బు౯-౩
బ౧౨ పూషా౧బు౧౮-౫౭
బ౧౪ పూషా౨బు౧౪-౨౦

గురుచారః.
శు౭ ఉ౧శు౧౪-౧౨
శుక్రచారః.
శు౩ ఏకాదశ శు౧౪-౧౨
శు౫ అనూ ౧శు౫౩-౨౦
శు౮ అనూ౨శు౩౯-౨౦
శు౧౦ అనూ౩శు౨౩-౧౨
శు౧౩ అనూ౪శు౧౧-౯

శు౧౫ జ్యేష్ఠ౧శు౩౯-౨౦
బ౪ జ్యేష్ఠ౨శు౯-౨౦
బ౭ జ్యేష్ఠ౩శు౧-౧౮
బ౯ జ్యేష్ఠ౪శు౨౫-౨౦
బ౧౨ మూల౧శు౨-౧౮
బ౧౪ మూల౨శు౪౨-౧౪
శని రాహు కేతుచారాః
నష్టః

కే			
	శు౧౫ ధనుషి రవి		
	శు౧౫ తులా కు		
	బ౪ ధనుషి బుధః		
	బ౧౨ ధనుషి శు		
	బు-శు ౪		కు-గు శ-రా

అమృతాంజనము వంటి ఔషధం లేదు

1922 సం॥ జనవరి నెల

30	౧౬	౨౭	శు॥శు ప్ర౧౦-౪౧ పూషా౮-౧౮ ష్వం-౩౧ః౧౦-౪౧ రావి౨-౨౧ శక్రాం చంద్రోదయః ఉత్తరశృంగం ఘు౨-౪౪
31	౧౭	౨౮	శ॥ ద్వి౧౪-౧౬ ఉషా౧౩-౨౪ వ్యా౦ ౧౮ కౌ౧౪-౧౬ దివి౨౪-౧౨ అహ. ౨౭-౩౮ పూషా౨ రవిః౩౯-౦ తృతీయాతిథిః ఘు౨-౫౫ చ౧ జమాదిలవల్
1	౧౮	౨౯	ఆ॥ తృ౧౯-౬ శ్ర౧౯-౦ హ౦-౪౦ గ౧౯-౬ రావి౨-౧౬ శూన్యతిథిః ఘు౩-౭ చ౨
2	౧౯	౩౦	సో॥ చ౨౪-౨౨ ధని౨౫-౨౨ వ౧-౪౩ భ౨౪-౨౨ రావి౧౭-౪౨ చతుర్థితిథిః ప్రాగస్తంశుక్రః శుక్రమౌఢ్యారంభః ఘు౩-౧౮ చ౩
3	౨౦	౧	మం॥ ప౨౯-౪౦ శత౩౨-౬ సి౩-౧౩ బా౨౯-౪౦ రావి౨౧-౫౭ అహః ౨౭-౪౦ పూషా౩ రవిః౫౪-౧౦ దగ్ధమృత్యుయోగౌ ఘు౩-౨౯ చ౪
4	౨౧	౨	బు॥ ష౩౫-౦ పూభా౩౮-౨౪ వ్యతి౪-౨౪ కౌ౨-౨౩ త్యాజ్యాభావః ఘు౩-౪౧ చ౫
5	౨౨	౩	గు॥ స౩౯-౩౦ ఉభా౪౪-౧౩ వ౫-౨౪ గ౭-౨౦ వి౪-౪౬ శవె రావె ఘు౩-౫౨
6	౨౩	౪	శు॥ అ౪౩-౨౩ రే౪౮-౪౯ వ౫-౨ ధ౧౧-౩౩ వి౧౬-౨౪ దగ్ధఅమృతసిద్ధయోగాః ఘు౪-౩ చ౭
7	౨౪	౫	శ॥ న౪౫-౫౪ అశ్వ౫౨-౯ః౫-౩ బా౧౪-౩౮ అహః ౨౭-౪౨ రావి౧౪-౧౦ పూషా౪ రవిః౯-౪౨ ఘు౪-౧౫ చ౮
8	౨౫	౬	ఆ॥ ద౪౭-౦ భర౫౪-౫౬ సి౩-౪౦ తై౧౬-౪౯ వి౧౭-౨౮ ఘు౪-౨౬ చ౯
9	౨౬	౭	సో॥ ఏ౪౬-౪౭ కృ౫౬-౧౬ సా౧-౩౦ కు౫౬-౫౬ వ౧౭-౦ దివి౨౫-౪౧ షడశీతిముఖః౪౬-౩ శైవతమ స్వాదిః సర్వేషామేకాదశి వైకుంఠయేకాదశీ శ్రీరంగక్షేత్రే ద్వారదర్శనం-ఘు౪-౩౭ చ౧౦ [కూర్మద్వాదశి ఘు౪-౪౯ చ౧౧
10	౨౭	౮	మం॥ ద్వా౪౫-౨౪ రో౫౬-౧౨ శు౫౧-౩౯ బ౧౬-౬ దివి౮-౨౨ పాతాభావః అహః ౨౭-౪౬ ఉషా౧ రవిః౨౫-౭
11	౨౮	౯	బు॥ త్ర౪౨-౪౯ మృ౫౪-౫౯ బ్ర౪౮-౪౯ కౌ౧౪-౭ వి౯-౪౫ ఘు౫-౦ చ౧౨ [చ౧౩
12	౨౯	౧౦	గు॥ చతు౩౯-౧౨ ఆర్ద్ర౫౨-౪౮ ఐ౪౨-౩౭ గ౧౦-౫౧ వి౧౫-౩ చిదంబరక్షేత్రే ఆర్ద్రాద్వారదర్శనోత్సవః ఘు౫-౧౧
13	౩౦	౧౧	శు॥ ○ పూ౩౪-౪౯ పున౪౯-౮ వై౩౫-౪౫ భ౭-౧౧ దివి౨౦-౪౮ అహః ౨౭-౪౮ ఉషా౨ మకరే రవిః౪౦-౩౭ అన్వాధానం ఘు౫-౨౨ చ౧౪ [కాపర్యంతం కూష్మాండదానాని ఘుం-౨ చ౧౫
14	౧	౧౨	శ॥ కృప్ర౨౯-౫౫ పుష్య౪౬-౪౮ వి౨౮-౩౨ బా౨-౭ ర౮-౧౧ యాగకాలః ఉత్తరాయణపుణ్యకాలః పంచఘటి
15	౨	౧౩	ఆ॥ ద్వి౨౪-౨౨ ఆశ్లే౪౨-౯ ప్రీతి౨౦-౨౭ గ౨౪-౨౨ దివి౧౬-౦ ద్వితీయాతిథిః ఘుం-౧౨ చ౧౬ [ఘుం-౨౩ చ౧౭
16	౩	౧౪	సో॥ తృ౧౮-౩౩ మ౩౭-౫౯ ఆ౧౩-౧౦ భ౧౮-౩౩ వి౧౦-౪౪ రావి౨౮-౩౪ ఉషా౩ రవిః ౫౬-౫౫ తిథిద్వయం
17	౪	౧౫	మం॥ చ౧౨-౪౯ పూఫ౩౩-౪౮ సౌ౫-౧౫ శో౫౨-౭ బా౧౨-౪౯ శేషః౦-౧౮ రావి౨౨-౪౭ ఘుం-౩౪ చ౧౮
18	౫	౧౬	బు॥ ప౬-౫౨ ఉఫ౨౯-౫౧ అతి౪౯-౪౬ తై౬-౫౨ రావి౨౧-౪౪ ఘుం-౪౫ చ౧౯ [ఘుం-౫౫ చ౨౦
19	౬	౧౭	గు॥ ష౧-౨౪ ఏవ్యం౫౪-౫౪ హ౨౬-౧౮ సు౪౨-౩౪ వ౧-౨౪ రావి౧౭-౨౭ త్రిస్పృష్టకాః కూరత్తాళ్వారుతిరు
20	౭	౧౮	శు॥ అ౫౨-౫౭ చి౨౩-౨౧ ధృ౩౫-౫౬ బా౨౪-౧౨ రా౮-౫౭ అహః ౨౭-౫౪ ఉషా౪ రవిః౧౨-౨ ఘు౧-౬ చ౨౧
21	౮	౧౯	శ॥ న౪౮-౪౫ స్వా౨౧-౧౩ శూ౨౯-౫౮ తై౨౦-౨౫ రా౭-౨ దగ్ధసిద్ధయోగౌ ఘు౧-౧౭ చ౨౨
22	౯	౨౦	ఆ॥ ద౪౬-౨౭ వి౧౯-౫౯ గం౨౪-౪౬ వ౧౭-౩౬ రావి౨-౪ కుంభాయనగతో రవిః ౯-౪౪ పాతాభావః ఘు౧-౨౮
23	౧౦	౨౧	సో॥ ఏ౪౫-౧౦ అనూ౧౯-౫ వృ౨౦-౨౭ బ౧౫-౫౪ ర పి౬-౧౧ అహః ౨౭-౫౬ శ్ర౧ వి౨౭-౫౪ సర్వేషామేకా
24	౧౧	౨౨	మం॥ ద్వా౪౫-౧౭ జ్యే౨౧-౬ ధ్రు౧౬-౧౫ కౌ౧౫-౧౪ త్యాజ్యాభావ ఘు౧-౪౦ చ౨౫ [దశీ ఘు౧-౩౮ చ౨౪
25	౧౨	౨౩	బు॥ త్ర౪౭-౪ మూల౨౩-౨౦ వ్యా౧౪-౪౮ గ౧౬-౧౦ వి౧౯-౧౦ రా౨౦-౪ ఘు౨-౦ చ౨౬ [త్రిః ఘు౨-౧౧ చ౨౭
26	౧౩	౨౪	గు॥ చతు౪౯-౨౦ పూషా౨౬-౫౯ హ౧౩-౫౧ భ౧౮-౧౨ రా౨౦-౨౦ అహః౨౮-౦ శ్రీ౨ రవిః౪౪-౨౦ మాసశివరా
27	౧౪	౨౫	శు॥ ● అ౫౩-౯ ఉషా౩౧-౩౯ వరి౧౩-౪ చతు౨౧-౨౪ రా౧౪-౩౧ పిండపితృయజ్ఞః అన్వాధానం ఘు౨-౨౧ చ౨౮

కే		
	శు౧౫ మకరే రవి శు౭ మకరే బుధః బ౧౪ కుంభే బుధ బ౫ మకరే శుక్రః	
ర-బు శు	కు	గు-శ రా

కుజచారః.	శు౩ పూషా౪ బు౬-౨౦	బ౫ శ్రవ౪ బు౧౪-౫౮	శు౪ మూ౪ శు౫౩-౨౦	బ౯ ఉషా౩ శు౨౫-౧౪
శు౩ స్వా౨ కు౫౮-౨౩	శు౫ ఉషా౧ బు౫-౨౦	బ౮ ధని౧ బు౩౨-౧౮	ప్రాగస్తంశుక్రః౬-౧౮	బ౧౨ ఉషా౪ శు౨-౩౦
శు౯ స్వా౩ కు౪౨-౧౧	శు౭ ఉషా౨ బు౫-౨౦	బ౧౧ ధని౨ బు౧౦-౪	శు౭ పూషా౧ శు౩౦-౨౪	బ౧౪ శ్రవ౧ శు౩౬-౨౦
శు౧౫ స్వా౪ కు౩౫-౯	శు౯ ఉషా౩ బు౪-౩౦	బ౧౪ ధని౩ బు౫౨-౨౦	శు౧౦ పూషా౨ శు౬-౨౦	శనిచారః.
బ౬ వి౧ కు౩౧-౨౦	శు౧౧ ఉషా౪ బు౧౩-౦	గురుచారః	శు౧౨ పూషా౩ శు౪౪-౨౧	బ౩ శనివక్రారంభః౫౮-౧౧
బ౧౩ వి౨ కు౩౮-౨౦	శు౧౩ శ్రవ౧ బు౨౨-౧౮	శు౧ చి౨ గురుః౩౬-౨౦	శు౧౫ పూషా౪ శు౩౧-౨౦	రాహు కేతు చారా.
బుధచారః.	శు౧౫ శ్రవ౨ బు౩౮-౨౪	శుక్రచారః,	బ౩ ఉషా౧ శు౯-౨౦	శు౧౫ హ౩ రాహుః రేవ౧
శు౧ పూషా౨ బు౯-౨౦	బ౨ శ్రవ౬ బు౫౬-౧౧	శు౨ మూ౩ శు౧౭-౦	బ౫ ఉషా౨ శు౪౨-౧౪	కేతు౪౧-౨౦

అమృతాంజనమునకు సాటి వేరొండు లేదు
సకలవిధములైన నొప్పులకు సంజీవిని యని ప్రఖ్యాతిని బడసియున్నది

28	౧౫	౨౬	శ॥శుక్ల ప్ర౫౮-౩ శ౩౭-౬ సి౧౩-౧౨ కిం౨౫-౪౬ రా౨౦-౩౪ క్రాంయాగకాలః మాఘస్నానప్రారంభః భు౨-౩౨
29	౧౬	౨౭	ఆ॥ద్వి౬౦-౦ ధని౪౩-౨౩ వ్య౧౪-౭ బా౨౯-౧ త్యాజ్యాభావః చంద్రోదయః ఉత్తరశృంగం త్రిద్యుస్పృక్ భు౨-౪౩
30	౧౭	౨౮	సో॥ద్వి౩-౪౧ శత౪౯-౫౯ వరి౧౫-౭ కౌ౩-౪౧ దివి౩-౨౧ అహః౨౭-౭ శ౩ రవిః౦-౨౪ భు౨-౫౩ చ౧ జమాదిసాని
31	౧౮	౨౯	మం॥తృ౯-౨౩ పూభా౫౬-౩౫ పం౧౬-౫౭ గ౯-౨౩ ది౭-౫౨ సిద్ధయోగః తిలచతుర్థి భు౩-౪చ౨
1	౧౯	౩౦	బు॥చ౧౪-౬ ఉభా౬౦-౦ శి౧౭-౫౦ భ౧౪-౬ ది౨౨-౪౬ పంచమీతిథిః శివే సోపపదం భు౩-౧౫చ౩
2	౨౦	౧	గు॥పం౧౭-౪౫ ఉభా౨-౧౭ సి౧౭-౨౭ బా౧౭-౪ రా౬-౩౧ శూన్యతిథిః అహః౨౭-౧౭ శ౪ రవిః౧౬-౫౭ సిద్ధయోగః మదనపంచమీ భు౩-౨౬చ౪
3	౨౧	౨	శు॥ష౨౨-౨౪ రే౭-౧౬ సా౧౮-౧౮ తై౨౨-౨౪ త్యాజ్యాభావః షష్ఠితిథిః భు౩-౩౭చ౫
4	౨౨	౩	శ॥స౨౪-౩౪ అశ్వ౧౧-౯ శు౧౭-౧౭ వ౨౪-౩౪ ది౦-౩౦ రా౭-౫౪ వైవస్వతమన్వాదిః రథసప్తమీ అభోజ్యార్కవ్రతం సూర్యచంద్రవ్రతం భు౩-౪౭చ౬
5	౨౩	౪	ఆ॥అ౨౫-౩౬ భ౧౩-౫౧ శు౧౫-౧౨ బ౨౫-౩౬ రా౧౫-౪౦ అహః౨౮-౨౪ ధని౧ రవిః ౩౩-౫౬ వైప్రః ౪౦-౩౨ భీష్మాష్టమి-భీష్మతర్పణం భు౩-౫౮చ౭
6	౨౪	౫	సో॥న౨౫-౨౦ కృ౧౫-౦ బ్ర౧౨-౨౦ కౌ౨౫-౨౦ రావి౨౬-౫౫ నిర్గః౬-౫౦ నందనవమీ భు౪-౯చ౮
7	౨౫	౬	మం॥ద౨౩-౪౯ రో౧౫-౨౦ ఐం౮-౯ గ౨౩-౪౯ రా౦-౪౯ దశమీతిథిః భు౪-౨౦చ౯
8	౨౬	౭	బు॥ఏ౨౧-౧౧ మృ౧౪-౩౫ వై౩-౨౭ వి౫-౫౫ భ౨౧-౧౧ రావి౬-౨౭ అహః౨౮-౨౮ ధని౨ రవిః౫౦-౪౫ తిథిద్వయం సర్వేషామేకాదశీ భీష్మఏకాదశీ భు౪-౩౦చ౧౦ [ద్వాదశి భు౪-౪౧చ౧౧
9	౨౭	౮	గు॥ద్వా౧౭-౩౨ ఆర్ద్ర౧౨-౪౨ ప్రీ౫౧-౩౦ బా౧౭-౩౨ రా౧౨-౫౦ త్రయోదశీతిథిః సోపపదం భీష్మద్వాదశి తిల
10	౨౮	౯	శు॥త్ర౧౩-౫౯ పున౯-౫౮ ఆయు౪౪-౨౩ తై౧౩-౫౦ రా౦-౯ వరాహకల్పాదిః భు౪-౫౨చ౧౨
11	౨౯	౧౦	శ॥చతు౭-౫౮ పుష్య౬-౩౭ సౌ౩౬-౫౭ వ౭-౫౮ రా౮-౧ అన్వాధానం వ్యాసపూర్ణిమా భు౫-౩చ౧౩
12	౧	౧౧	ఆ॥ ○ పూ౨-౨౪ ఏమ్యం౫౪-౫౪ ఆశ్లే౨-౪౮ మ౫౫-౧౯ శో౨౯-౧౦ బ౨-౨౪ రావి౨-౭ అహః౨౮-౩౬ ధని౩ కుంభరవిః౭-౫౬ హరిపదపుణ్యకాలఉదయప్రభృతిసంక్రమణపర్యంతం యాగకాలః కలియుగాంతః అవమః భు౫-౧౪
13	౨	౧౨	సో॥ద్వి౫౦-౩౨ పూఫ౫౪-౨౭ అతి౨౧-౨౨ తై౨౩-౩౧ ది౭-౧౫ భు౦-౭
14	౩	౧౩	మం॥తృ౪౪-౩౮ ఉఫ౫౦-౩౮ సు౧౩-౩౭ భ౧౭-౪౦ ది౧౧-౧౫ సిద్ధయోగః కేతుభు౦-౧౬చ౧౬ [౧౦-౯ ధని౪ రవిః౨౫-౩ అశ్రాంక్రాం భు౦-౨౫
15	౪	౧౪	బు॥చ౩౯-౭ హ౪౬-౩౪ ధృ౬-౫ శూ౫౨-౪౩ బా౧౨-౧౦ అహః౨౮-౪౦ ది
16	౫	౧౫	గు॥పం౩౪-౧౩ చి౪౩-౪౮ గ౫౧-౫౩ తై౬-౪౦ దివి౫ ౨౨ రావి ౨౮-౨౭ వ్యప్రః౩౨-౫౬ నిర్గః౪౭-౫౭ భు౦-౩౪చ౧౮ [౪౩-చ౧౯
17	౬	౧౬	శు॥ష౩౦-౧౬ స్వా౪౧-౪౦ వృ౪౫-౫౧ వ౧-౧౫ శేషః౧-౦ రా౨౬-౨౩ భు౦-
18	౭	౧౭	శ॥స౨౬-౨౫ విశా౩౯-౫౧ ధ్రు౪౦-౫౦ భ౨౬-౫౫ రా౨౧-౧ అహః౨౮-౪౪ శతతారా౧ రవిః౪౩-౧౬ త్రిస్పృక్ శా-౪ వె భు౦-౫౨చ౨౦
19	౮	౧౮	ఆ॥అ౨౪-౪౦ అనూ౩౯-౨౮ వ్యా౩౫-౨౭ కౌ౨౪-౪౦ రా౨౪-౪౯ మృత్యుయోగః కుక్రాం భు౧-౨చ౨౧
20	౯	౧౯	సో॥న౨౩-౩౭ జ్యే౪౦-౧౦ హ౩౧-౫౪ గ౨౩-౩౭ త్యాజ్యాభావః మీనాయనగతో రవిః౪౯-౨౦ భు౧-౧౧చ౨౨
21	౧౦	౨౦	మం॥ద౨౩-౩౮ మూ౪౨-౨౭ వ౨౯-౧౬ భ౨౩-౩౮ రా౯-౨ భు౧-౨౦చ౨౩ [భు౧-౨౯చ౨౪
22	౧౧	౨౧	బు॥ఏ౨౫-౭ పూషా౪౫-౩౧ సి౨౭-౪౧ బా౨౫-౭ ది౭-౨౫ అహః౨౮-౫౪ శత౨ రవిః ౧౦-౨౫ సర్వేషామేకాదశి
23	౧౨	౨౨	గు॥ద్వా౨౮-౯ ఉషా౪౯-౫౬ వ్య౨౬-౫౬ తై౨౮-౯ ది౬-౫౯ భు౧-౩౮చ౨౫
24	౧౩	౨౩	శు॥త్ర౩౧-౫౦ శ్ర౫౫-౨౧ వరి౨౭-౦ వ౩౧-౫౦ దివి౦-౫౦ మహాశివరాత్రిః భు౧-౪౭చ౨౬ [భు౧-౫౬చ౨౭
25	౧౪	౨౪	శ॥చతు౩౭-౪ ధని౬౦-౦ పరి౨౭-౫౩ భ౪-౨౭ దివి౬-౨౫ అహః౨౮-౫౮ శత౩ రవిః౧౯-౫౧ మాసశివరాత్రిః
26	౧౫	౨౫	ఆ॥ ● అ౪౧-౪౦ ధని౧-౪౬ శివ౨౯-౧౧ చతు౨౭ ది౨౧ ౪౩ పిండపితృయజ్ఞః అన్వాధానం ద్వాపరయుగాదిః గ్రహకూటః భు౨-౬చ౨౮

కే			
బు	కు౧౫ కుంభేరవి కు౧౧ వృశ్చికు బ౪ మకరేబుధః కు౧౪ కుం శుక్ర		
శు-ర			
		కు	గు-శ రా

కుజ-బుధచారౌ.	కు౮ బుధవక్రారంభః౫-౧౧	గురుచారః.	కు౯ ధని౧కు౧౩-౧౪	బ౧౩ శత౪కు౪౧-౨౦
కు౩ విశా౩కు౪౪-౧౧	కు౧౧ పశ్చాదస్తం బు౪౩-౨౦	కు౧౫ గురువక్రారంభః ౪౦-౩౪	కు౧౯ ధని౨కు౫౦-౨౧	శనిచారః రాహు కేతు
కు౧౦ విశా౪కు౪-౨౦	కు౧౩ ధని౩ వక్రీబు౨౨-౧౧		కు౨౪ ధని౩కు౩౬-౨౦	చారాః వస్తః.
బ౨ అనూ౧కు౧౪-౨౦	బ౪ ధని౨ బు౫-౧౧	శుక్రచారః.	బ౩ ధని౪కు౫-౩౦	
బ౯ అనూ౨కు౧౮-౨౦	బ౮ ధని౭ బు౩౬-౧౧	కు౨ శ్రవ౨కు౧౩-౧౦	బ౫ శత౧కు౪౦-౧౪	
బ౩౦ అనూ౩కు౫౮-౧౧	బ౧౩ ప్రాగుదయం బుధః ౫౦-౧౧	కు౩ శ్రవ౩కు౫౧-౦	బ౭ శత౨కు౧౭-౧౧	
కు౮ ధని౪ బు౩౨-౧౧		కు౭ శ్రవ౪కు౩౬-౧౧	బ౧౧ శత౩కు౫-౨౦	

అమృతాంజనము సకలనొప్పులకు సంజీవివంటి దివ్యామృతము

27	౧౬	౨౬	సో॥ శుక్లప్ర౪౭-౩౦ శత౮-౩౫౩౩౦-౪౭ కిం౧౪-౯౨౬-౨౦ త్రాం యోగకాలః భు౨-౧౫
28	౧౭	౨౭	మం॥ ద్వి౫౨-౨౨ పూభా౧౪-౫౬ సా౩౭-౪ బా౨౦-౧౦ గ౧౭-౨ అహః ౨౯-౬౪౩౪ వి౩౮-౪౭ సమశ్వం... ద్రోదయః భు౨-౨౪చ౩౦
1	౧౮	౨౮	బు॥ తృ౫౬-౫౮ ఉభా౨౦-౪౬ శు౩౭-౪౪ తై౨౪-౪౯ గ౨౪-౧౩ ... భు౨-౩౩చ౧ రజబు సెల
2	౧౯	౨౯	గు॥ చ౬౦-౦ రేవ౨౬-౧౪ ౩౨-౫౫ ... ౩ త్యాజ్యాభావః వైధృ౩౮-౩ ... శుక్లక్రాం త్రిమ్య స్పృక్ భు౨-౪౨చ౨
3	౨౦	౩౦	శు॥ చ౦-౨౪ అశ్వ౩౦-౧౨ బ్ర౩౩-౧౧ బం౨-అహః ౨౯-౧...-౩౦ ... పూభా౧ వి౫౭-౪౮ భు
4	౨౧	౩౧	శ॥ పం౨-౧౨ భర౩౩-౧౧ ఐం౩౦-౨౦ బా౨-౧౨ త్యాజ్యాభావః భు౩-౧... [౨-౫౭చ౩
5	౨౨	౧	ఆ॥ ష౩-౭ కృ౩౫-౩ వై౨౮-౨౦ తై౩-౭ విష౪-౭ జ్వాలాముఖియోగః భు౩-౧౦...
6	౨౩	౨	సో॥ స౨-౪౧ రో౩౫-౮ విష్కం౦౨౪-౨౧ ... భు౩-౯... [౩-౨౮చ౭
7	౨౪	౩	మం॥ అ౧-౩ ఏమ్యం౫౭-౨౯ మృ౩౪-౪ ప్రీతి౧౯-౪౮ బవ౧-౩ ... పూభా౨ రవిః ౧౭-౧౪ అనఘాభు
8	౨౫	౪	బు॥ న౪౫౪-౩౭ ఆర్ద్ర౩౩-౬ ఆయు౧౪-౨౫ తై౨౬-౪౦ త్యాజ్యాభావః భు౩-౩౭...
9	౨౬	౫	గు॥ ఏ౫౦-౦ పున౩౦-౩౦ సౌ౮-౨౬ వణి౨౨-౨౦ వి౧-౪౫ ... తిలద్వాదశి గురువారవ్రతం భు౩-౪౭చ౯ [నృసింహద్వాదశి అమలకీ పూజా భు౩-౫౬చ౧౦
10	౨౭	౬	శు॥ ద్వా౪౪-౩౯ పుష్య౨౭-౨౦ శో౨-౦ అతి౫౨-౪౯ బ౧౭-౧౭ గ౨౭-౪౩ అహః ౨౯-౩౨ పూభా౩ రవిః ౩౭ ౧౧
11	౨౮	౭	శ॥ త్ర౩౯-౦ ఆశ్లే౨౩-౩౯ సు౪౬-౪౮ కౌ౧౧-౫౨ శే౦-౧ గ౨౧-౫౬ పవేశనిత్రయోదశిభు౪-౫౮చ౧౧
12	౨౯	౮	ఆ॥ చతు౩౩-౬౪ ఖ౧౯-౧౮ ధృతి౩౮-౫౪౫౬-౭ గ౮-౯ కాముదహనం భు౪-౧౪చ౧౨
13	౩౦	౯	సో॥ ○ పౌ౨౭ ౮ పూఫ౧౫-౧౯ శూ౩౧-౫౨ బ౭-౮ రా౨-౨౮ అహః ౨౯-౪౦ పూభా౪ మీనేరవిః ౫౭-౩౧ పూర్ణిమాతిథిః అన్వాధానం బ్రహ్మసావర్ణికమన్వాదిః వసంతోత్సవః హోళికోత్సవః భు౪-౨౩చ౧౩
14	౧	౧౦	మం॥ కృష్ణప్ర౨౧-౧౯ ఉఫ౧౧-౧౫౦౨౩-౨౬ కౌ౨౧-౧౯ గ౧-౯ వ్యప్ర౨౪-౩౭ నిర్గ౩౭-౪౧ తిథిద్వయం యోగకాలః చాతుర్మాస్యద్వితీయావదశితిపుణ్యకాలః పర౧౬ పర్యంతం భు౦-౧చ౧౪
15	౨	౧౧	బు॥ ద్వి౧౬-౬ హ౭-౧౧ వృ౧౬-౧౮ గ౧౬-౬ విష౨౬-౧౩ తృతీయాతిథిః బ్రహ్మకల్పః దగ్ధయోగః రక్రాంశక్రాంభు౦-౯చ౧౫
16	౩	౧౨	గు॥ తృ౧౦-౪౫ చి౪-౨౬ ధ్రు౯-౨౦ ధ౧౦-౪౫ వి౧౭-౫౮ వైభు౦-౧౬చ౧౬
17	౪	౧౩	శు॥ చ౬-౩౨ స్వా౧-౫౫ విశా౫౮-౫ వ్యా౨-౫౧ హర్ష ౫౪-౫౦ బా౬-౩౨ వి౧౫-౦ అహః ౨౯-౪౮ ఉభా౧ రవిః ౧౮-౪ పశ్చాదుదయం శుక్రః ౨౩ శుక్రమౌఢ్యనివృత్తిః భు౦-౨౫చ౧౭
18	౫	౧౪	శ॥ ప౩-౧౫ అనూ౫౯-౨౦ వ౫౨-౧౩ తై౩-౧౫ వి౯-౫౮ భు౦-౩౩చ౧౮
19	౬	౧౫	ఆ॥ ష౧-౮ జ్యే౫౯-౩౧ సి౪౮-౨౪ వ౧-౮ ది౧౩-౧౫ త్రిస్పృక్కాః భు౦-౪౧
20	౭	౧౬	సో॥ స౦-౫౯ మూ౬౦-౦ వ్యతి౪౫-౩౨ బ్రం౦-౫౯ రా౨౭-౨౦ అహః ౨౯-౫౪ ఉభా౨ రవిః ౩౯-౧౫ భు౦-౪౯చ౨౦
21	౮	౧౭	మం॥ అం-౧౪ మూ౧-౪౪ వ౪౩-౪౦ కౌం౦-౧౪ శేష౧-౨౩ ది౨౬-౫౬ భు౦-౫౭చ౨౧
22	౯	౧౮	బు॥ న౧-౪౪ పూష౪-౪ప౪౨-౪౬ గ౧-౪౪ ది౨౬-౮ అహః ౩౦-౦ మేషాయనగతోరవిః ౪౦-౨౩ భు౧-౩చ౨౨
23	౧౦	౧౯	గు॥ ద౪-౪౨ ఉషా౮-౫౮ శి౪౨-౩ ధ౪. ౪౨ ది౧౯-౫౦ సిద్ధయోగః భు౧-౧౩చ౨౩ [౧-౨౧చ౨౪
24	౧౧	౨౦	శు॥ ఏ౮-౧౩ శ్రవ౧౪-౧౦ సి౪౩-౨౦ బా౮-౧౩ ది౨౫-౧౨ అహః ౩౦-౪ ఉభా౩ రవిః ౦-౪౧ సర్వేషామేకాదశిభు
25	౧౨	౨౧	శ॥ ద్వా౧౨-౫౩ ధ౨౦-౧౨ సా౪౪-౪౮ తై౧౨-౫౩ గా౧౦-౨ భు౧-౨౯చ౨౫ [౧-౩౩చ౨౬
26	౧౩	౨౨	ఆ॥ త్ర౧౮-౧౪ శత౨౬-౪౧ శు౪౬-౪౯ వ౧౮-౧ రా౧౪-౧౮ చతుర్దశితిథిః మాసశివరాత్రిః అనధ్యయన చతుష్టయం భు
27	౧౪	౨౩	సో॥ చతు౨౩-౧౯ పూభా౩౩-౧౪ శుక్ల౪౭-౪౬ శ౨౩-౧౯ రా౨౯-౩౨ వైప్ర౧౧-౨౫ నిర్గ౨౩-౪౫ అహః ౩౦-౮ ఉభా౪ రవిః ౨౨-౩ అమావాస్యతిథిః ౧-౪౫చ౨౭ [౫౩చ౨౮
28	౧౫	౨౪	మం॥ ● అమా౨౮-౧౬ ఉభా౩౯-౪ బ్రం౪౮-౫౫ నాగం౨౮-౧౬ శేమః౪-౬ పిండపితృయజ్ఞః అన్వాధానం భు౧-
29	౧౬	౨౫	శ్రీదుందుభినామసంవత్సర చైత్ర శుక్లప్ర౩౨-౨ రేవ౪౫-౧ ఐం౪౯-౨౧ కిం౦-౨౩-దివి౧౨ ౧౨ యోగకాలః భు౨-౧

కే			
శు-ర	శు౧౪ ధని౩ శుం బు శు౮ పూఫ౪ మీనే శు శు౧౫ పూ౪ మీనే రవిః		
బు			
	శు		గు-శ రా

కుజ-బుధచారౌ.	బ౨ధని౪బు౧౨-౨౦	గురుచారః.	శు౧౨ ఉభా౧శు౭-౧౪	బ౧౩ రేవ౩శు౬-౧౪
శు౭ అనూ౪శు౨౩-౨౦	బ౪శత౧బు౪౫-౧౪	బ౧చిత్ర వక్రీగు౧౫-౧౧	శు౧౪ ఉభా౨శు౮-౨౧	బ౧౫ రేవ౪శు౫౦-౧౧
శు౧౫ జ్యే౧శు౪౧-౧౪	బ౭శత౨బు౧౮-౨౦	శుక్రచారః.	బ౨ ఉభా౩శు౨౬-౫౨	శనిచారః.
బ౯ జ్యే౨శు౨౧-౧౦	బ౯శత౩బు౧౮-౧౪	శు౧ పూభా౧శు౨౭-౨౦	బ౪ పశ్చాదుదశు ౨౩-౧౨	శు౪ హ౧ వక్రి శ౭-౧౧
శు౩ బుధవక్రత్యా ౨౩-౨౦	బ౧౧శత౪బు౪-౦	శు౪ పూభా౨శు౭-౧౧	బ౫ ఉభా౧శు౬-౧౨	రాహుకేతుచారౌ.
శు౧౧ ధని౨ బుజ్యేబు౬-౩౦	బ౧౩ పూభా౧బు౭-౧౧	శు౫ పూభా౩శు౪౮-౨౪	బ౭ రేవ౧శు౪౬-౫౪	బ౪ హ౨ రాహుః ఉభా ౪
శు౧౪ ధని౩బు౩౭-౨౦	బ౩౦ పూభా౨బు౧౨-౧౧	శు౮ పూభా౪శు౨౮-౦	బ౧౦ రేవ౨శు౨౬-౧౧	కేతుః౩౬-౦

వెలస్వల్పము! గొప్పవారిచే వేలకు వేలు యోగ్యతా పత్రములు పొందినది ఫలమధికము!!

అమృతాంజనము

వాయువునొప్పులకు వజ్రాయుధము

పంచభాష చీటిచూచి కొనిన మోసము గలుగదు

చక్కని డబ్బిలో సహా సీసా 1-కి, 0-10-0 అణాలుమాత్రమే

అమృతాంజనము సకలవిధ నొప్పులకు సంజీవివంటిది

తలనొప్పుల మాన్పును, వాయువుపోట్ల బాపును, పార్శ్వపునొప్పుల బారదోలును, పోట్లపోగొట్టును.

బెణుకుల భేదించును వాపుల రూపుమాపును దగ్గును తగ్గించును దురదను తొలగించును

వనమూలికలచే హిందూదేశమందు తయారుచేయబడు మంచిమందు సువాసనగలిగియుండును.

అమృతాంజనము గాయము పుండ్లకు ఘనమయినమందు



నెత్తురునందు మూత్రామ్లజము మొదలగు చెడు పదార్థములు చేరియవి సంధి బంధనములందు నిలిచియుండుట వలన సంధివాత

మేర్పడుచున్నది. కీళ్లువాచుట. జ్వరము, కీళ్లుపోట్లును మొదలగునవి దీనికి లక్షణములు.

వేలకు వేలు విక్రయము.

తామర తైలము

తామర, తీట, గజ్జికి మంచిది డబ్బీ 1-కి 0—6—0 మాత్రమే.

రాజా రాణి గుర్తుగల తామరతైలము పూతినాశకములగు చాల మంచి మందులతో తయారు చేయబడి ప్రఖ్యాతిగాంచినది. అనేక యేండ్లనుండియున్న తామర నాలుగైదు సారులు రాచిన తోడనే పోయినదని వేలమంది మాకు వ్రాసియున్నారు. దీని రాచిన మంటయుండదు. చర్మము నలుపెక్కదు.

దంతచూర్ణము

పండ్లపోటుకు తీపులకు మంచిపొడుము చక్కని డబ్బీ 1-కి 0—2—0

ఈ దంతచూర్ణముతో పండ్లు తోముటవలన చిగుళ్లనుండి రక్తము స్రవించకుండును, నోట దుర్గంధము లేక యుండును. పండ్లు ముత్యములవలె తెల్లగా నుండును. అనేకులవల్ల ప్రతిరోజు వాడబడుచున్నది.

అమృతాంజనము డిపో, బొంబయి లేక మదరాసు.

Printed at the Andhrapatrika Press, Madras.—1921.

ప్రస్తావన

శ్లో. ఓమ్నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే, నిర్మలాయ ప్రశాన్తాయ దక్షిణామూర్తయే నమః.

శ్రీ పరమేశ్వరుని మహాసంకల్పానుసారము మహాకాలచక్రమునం దొకయేడు ముగిసినది. ఇమ్మహాచక్ర పరిభ్రమణమునం దొకక్షణకాలమునందు సంభవమైన ప్రపంచప్రవృత్తిని సంభావించుట యసంభవము. బ్రహ్మాండమునం దనంతములగు గోళములు జీవజాలములు-పరమాణువులు-మహాపథమునందు నియమానుసారముగ ననుక్షణమును పరిభ్రమణము చేయుచు సృష్టి పరిణామమును పరిస్ఫుటము చేయుచున్నవి. ఒకక్షణమునం దగణ్యకోటి జీవజాలములు పుట్టుచు గిట్టుచున్నవి. అనంతమైన బ్రహ్మాండమునం దొక క్షణమునందు మహామండలములు విలయమును బొందుటయును నూతన మండలములు విస్మితములగుటయును సంభవము. లీలారూపధారిణి - యనంతశక్తి ప్రపంచప్రవృత్తియందు మహాసంభ్రమమును గలుగజేయుచున్నది. నామరూప విశిష్టమైన ప్రపంచమహానాటకమునం దేయణువు లే కార్యనిర్వహణమున కేర్పడినదియును గ్రహించుట దుస్తరము. ఒక భూగోళమునం దొకయేట నెన్నియో యుత్పాతములు గలుగుచున్నవి. భూకంపములు-జలోత్పాతములు- దావానలములు- మహామారుతములు- మహాజాడ్యములు-సంగ్రామములు - విలయసాధనము లగుచున్నవి. విలయము సతతము పునర్నిర్మాణమునకు గారణంబుగ బరిణమించుచున్నది. ప్రపంచప్రవృత్తియందు వృద్ధిక్షయములు దివారాత్రములవలె నవిచ్ఛిన్నముగ సంభవించుచున్నవి. ఆద్యంతములను నిర్ణయించుట దుస్తరము. వృద్ధిపథమునందు క్షయబీజములును క్షయమార్గమునందు నిర్మాణ బీజములును, సుప్రతిష్ఠితములుగ విమర్శకులకు గోచరం బగుచుండును. అహంకార మమకారములు నిజస్వరూపసందర్శనమునకు ప్రతిబంధకములై మహాసమ్మోహమును గలుగజేయుచున్నవి. సకలజీవములకును నిర్మాణ మానందప్రదము. విలయము దుఃఖభాజనము. సంపద లానందదాయకములు. విపత్తులు దుఃఖప్రదములు. మహావిష్ణువు ప్రియంకరుడు. మహాదేవుడు భయంకరుడు. మహాలక్ష్మి సౌమ్యస్వరూపిణి. మహాకాళి ప్రచండ స్వరూపిణి. ప్రకృతివిలాసములం దుభయ భావములను అవ్యవహితముగ బ్రవహించుచు ప్రపంచప్రవృత్తికి మూలబీజము లగుచున్నవి. సౌన్దర్యలక్ష్మి యుద్ధ మానందమును గలుగజేయును. వర్తకులకు వాణిజ్యము సంతృప్తిని గలుగజేయును. సుఖదుఃఖములకు మూలమైన ప్రకృతిప్రవృత్తి మానవభావముగ నున్నది. లోకము నావరించిన మహాసమ్మోహమున కిదియే మూలబీజము. ధర్మపరిజ్ఞానమున కిదియే పరమసాధనము. స్వరాజ్యప్రాప్తి కిదియే సరళమార్గము.

మహాప్రస్థానమునకు మూలసాధనమైన ప్రకృతివైచిత్ర్యము నొకక్షణమైనను సంగ్రహించుట యసాధ్యము. ప్రపంచప్రవృత్తియం దొకక్షణమునందు జరిగెడి నాటకమున కాద్యంతములను నిర్ణయించుట యసాధ్యము. లోకమునం దెటుచూచిన సంగ్రామప్రవృత్తి వ్యాపించుచున్నది. వ్యాపారతృష్ణ వర్ధిల్లుచున్నది. రాజ్యాభిలాష పెరుగుచున్నది భాగ్యారాధనాభిలాష వ్యాపించుచున్నది. భోగాభిలాష ప్రబలుచున్నది. మహాసంగ్రామము నామమాత్రమున కంతమునొందినను, భావము యథాప్రకారము పెరుగుచున్నది. యూరపు రాజ్యములందు వానినావరించిన మహాతృష్ణ వికటనాట్యకారణమును దాల్చుచున్నది. ఫరాసులు జర్మనులను సాధించుటకు కృతనిశ్చయులై యున్నారు. జర్మనులు వర్సైల్సు సంధి నియమముల నతిక్రమించుచున్నారు. మిత్రమండలి సంధి నియమములను బలవంతముగ జర్మనులమీద బ్రయోగించుటకు సన్నాహములను చేయుచున్నది లోకమునం దన్ని రాజ్యములందును సంరంభబీజములు వికసించుచున్నవి. అరిష్టప్రదములని నిర్ణయించిన ఇకారాంత వర్ష సప్తకమునందు రౌద్రి సంవత్సరము గతించినది. ఈ సప్తకమునందుః కాళయుక్తికి శుక్రుడు రాజు; సిద్ధార్థికి కుజుడు ప్రభువు; రౌద్రికి రవిరాజు; వర్తమాన సంవత్సరమగు దుర్మతికి శనైశ్చరాధీశ్వరుడు. వర్తమాన సంవత్సరఫలమును గణకు లిటులు నిర్దేశించిరి:—

దుర్మతి సంవత్సరమునకు శనైశ్చరుడు రాజు. ఫలము-రాజకోపము, చోరభయము, రోగములు. పురోహితత్వ ఫలము-అర్ఘ్యవృద్ధి, మధ్యసస్యములు, సౌఖ్య

ము. సస్యాధిపతి ఫలము-మందసస్యము, కృష్ణధాన్యాభివృద్ధి, కృష్ణభూమి సాఫల్యము. బుధుడు మంత్రి - ఫలము; మేఘములకు వాయుపీడ. పాపవర్తనము, మధ్యమ ఫలము-గ్రామపాలకులకు:-గ్రామసౌఖ్యము. రాజనీతివర్తనము. కుజుడు సేనాధిపతి-ఫలము - అగ్నిబాధ, దుఃఖము, సంగ్రామము. అర్ఘ్యాధిపతి ఫలము అల్పవృష్టి, అల్పధాన్యము, స్వల్పారోగ్యము. మేఘాధిపతి ఫలము - మహావాయువు, స్వల్పవృష్టి రక్తసస్యాభివృద్ధి; దైవజ్ఞాధిపతి - ఫలము - చోరభయము - అగ్నిభయము - శస్త్రభయము - యుద్ధాభిలాష - దైవజ్ఞులకు మందబుద్ధి. గురువు ధాన్యాధిపతి - ఫలము - సువృష్టి సస్యసమృద్ధి. గోక్షీరాభివృద్ధి. చంద్రుడు రసాధిపతి-ఫలము- తిలతైలగుడ మధుశర్కరాక్షీరాదుల ధరలవృద్ధి. శుక్రుడు నీరసాధిపతి - ఫలము - సుగంధద్రవ్యములకు సువర్ణమునకు ముత్యములకు వస్త్రములకు హెచ్చుధరలు. శుక్రుడు పరీక్షాధిపతి. ఫలము - శూకధాన్యాభివృద్ధి. వృక్షజాతుల ఫలాభివృద్ధి. క్షీరాభివృద్ధి. రవి గణికుడు. ఫలము రాజులయుద్ధము. పరస్పర వైరము, వ్యాధిసంకులము. అనర్ఘ్యము. బలరాముడు పశునాయకుడు. ఫలము తృణవృద్ధి. సువృష్టి, మధ్యదేశమునందు సుభిక్షము. వర్తమాన సంవత్సరమునందు శని గురువులకు సింహకన్యారాసులందు సమకాలసంచారము గలదు. ఫలము - క్షుద్భయము శస్త్రభయము. రవి కుజగురు శని రాహువులకు కన్యయందేక కాలమందు కూటమి గలదు. ఫలము రాజపీడామహారిష్టములు. రాజకలహము. ఇతర గ్రహముల స్థితిగతులును ననిష్టములను సూచించుచున్నయవి. సామాన్యఫలము :—

శ్లో. దుర్మత్యబ్దే దుర్మతయో భవం త్యఖిలభూమిపాః
తథాపి సుఖినోలోకా స్సంగ్రామే నిర్జితారయః.

దుర్మతి సంవత్సరమునందు పాపగ్రహములకు రాజాధిపత్యము సైన్యాధిపత్యము సచివాధిపత్యము గలదు. సామాన్యఫలము-సంగ్రామము దుర్భిక్షము కలహము కలవరము. వర్తమాన సంవత్సరమునందు దుర్భిక్షఫలము కఠినమైనను సస్యాదులధరలు తగ్గుననుటకు సూచనలు గలవు. సంగ్రామము సకలదేశముల యార్థికస్థితిని తారుమారు చేసినది. సంగ్రామము జపానుదేశమునకును నమెరికా సంయుక్తరాష్ట్రములకును సంపన్నతను కలుగజేసినను సామాన్యముగ సకలదేశములందును మహాసంక్షోభమును గలుగ జేసినది. పరాజితరాజ్యములందలి ప్రజలన్నాతురులై హాహాకారములను జేయుచున్నారు. సంపదలులేవు. పదార్థములులేవు. విజయముపొందిన రాజ్యములు ధనాధిగమనమునకు విశ్వప్రయత్నములను జేయుచున్నవి. ఆశాపిశాచము సంగ్రామాంకురములను నాటుచున్నది. భరతఖండమునకు సంగ్రామలాభములు సంక్రమించకపోయినను సంగ్రామదోషములు సంక్రమించినవి. సంపన్నత క్షీణించినది. వర్తకము స్తంభించినది. దేశాదాయము తగ్గినది. వ్యయము పెరిగినది. దేశాదాయమునందలి సగము భాగము సైనికవ్యయమునకు వినియోగపడుచున్నది. దేశవికాసమున కవసరమైన ధనము మృగ్యముగ నున్నది. ఇట్టి విషమపరిస్థితులు వర్తమాన సంవత్సరమునందు మహాసంక్షోభమునకు సంరంభమునకు సాధనము లగు నని ప్రాజ్ఞులు తలంచుచున్నారు. గాఢాంధకార బంధురమైన వర్తమానాగమనవత్సరముల ప్రవృత్తి భగవదనుగ్రహమువలన విశ్వవికాసమునకు వినియోగపడు గాక!

సంవత్సరాదిసంచిక

పండ్రెండవ సంవత్సరాది సంచికయందు గతసంచికలయందు వలె విజ్ఞులు వ్రాసిన పద్యములును, వ్యాసములును గలవు. వ్యాసములు ప్రత్యేక శీర్షికలుగ ముద్రితములు. ఇందు రాజకీయ, సారస్వత, సాంఘిక, మత, చారిత్రిక వ్యాసములు వర్తమాన పరిస్థితులకు సంబంధించినవి గలవు. ప్రచురించిన పద్యములందు ప్రజాహృదయము నావరించిన స్వారాజ్య ప్రబోధము ప్రత్యక్షమగుచున్నది. పద్యముల హృదయము ప్రజలయందు గలిగిన నూతన నిరీక్షణమును వ్యక్తము చేయుచున్నది.

గతవత్సరమునందు భారతమాతకు ప్రియపుత్రుడగు లోకమాన్య తిలకుమహారాజు పరమపదమును జేరెను. లోకమాన్యుని మరణము భారతభూమిని దుఃఖాంబుధియందు ముంచినది. దేశమునందు దుఃఖానుభవమును వ్యక్తముచేయుచు జేసిన ప్రసంగములు-వ్రాసినవ్యాసములు- చెప్పిన పద్యములు - లోకమాన్యుని యప్రతిమ దేశభక్తిని సాహస ధైర్యములను వ్యక్తము చేయుచున్నవి. ఆధునిక భారతరాజకీయ రంగమునందు స్వారాజ్య సంపాదనమునందు బాలగంగాధరతిలకు చూపిన వజ్రసంకల్పము వారిశత్రువులకు నయిత మాశ్చర్యమును గలిగించినది. లోకమాన్యస్తవమునకు సంబంచిన పద్యములు కొన్ని ముద్రింపబడినవి. శ్రీమా

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి యకాల మరణ మాయుర్వేదమునకును నాంధ్రదేశమునకును కొఱతను గలిగించినది. ఆయుర్వేదాభివృద్ధికి తమ విద్యావిభవమును సర్వస్వమును సమర్పించి దాని నుద్ధరించిన యాచార్యులవారి నామము చిరస్మరణీయము. వారి గుణగణములను దెలిపెడి పద్యములును కలవు. బ్రహ్మశ్రీ శతావధాని దివాకర్ల తిరుపతిశాస్త్రులుగా రాంధ్రవాఙ్మయమునందు ప్రసిద్ధనామమును గడించిరి. శతావధానమునకు ప్రతిష్ఠగల్పించిరి. వారి యకాలమరణము వలన గలిగిన సంతాపమును దెలుపుచు పండితులు వ్రాసినపద్యములును కొన్ని ప్రచురింపబడినవి. ఇతర విషయములకు సంబంధించిన వ్యాసములు పద్యములుగలవు.

చిత్రపటములు

భారతజాతీయాత్మమూర్తి యగు గాంధిమహాత్ముని రూపభావములు ముఖపటమునకు లక్ష్యములు. మహాత్ముడు-చేతినూలు రాట్నములు స్వరాజ్యయంత్రములని-యనవరతము చేసెడి బోధయే ముఖపటమునందు ప్రదర్శింపబడినది. రాట్నములు-కదురులు-కండెలు-మగ్గములు స్వరాజ్యసంపాదనమునకు భారతీయులకు దివ్యాయుధములు. ఈదివ్యాయుధపరివృతుడై స్వారాజ్యపదవికిని మానవకల్యాణమునకును గాంధిమహాత్ముడు నిష్ఠనుబూని యాత్మసమర్పణమును చేయుచున్నాడు. ఆమహానుభావుని యుపదేశానుసారముగ నాంధ్రప్రపంచము స్వారాజ్యప్రతిష్ఠాపనమునకై సేవావ్రతమును బూని యాత్మసమర్పణమును జేసి స్వధర్మమును నిర్వహించి శివానుగ్రహమునకు బాత్రమగుగాత. మానవులు భగవద్దత్తములైన కర్మేంద్రియజ్ఞానేంద్రియములను సంపూర్ణముగ వికసింపజేసి మాయావరణమును జయించి సంపూర్ణ యోగసిద్ధిని బడయుదురు గాత! మంత్రులు అసహాయోద్యమ ప్రచారకులు దేశీయనాయకులు సభాసమావేశములు మొదలగు విషయములకు సంబంధించిన చిత్రపటములు ముద్రింపబడినవి.

దుర్మతిసంవత్సరాది సంచికను జనోపయోగకరముగ నకాలమునకు బ్రచురించుటకు బ్రయత్నించితిమి. దేశభాషాభిమానులు మాయుద్యమసిద్ధికి జేసిన సహాయమునకు వంద్యులు. వ్యాసములను పద్యములను చిత్రపటములను బంపిన మహాజనులకు వందనముల నర్పించుచు ఇందలి గుణములను గ్రహించి లోపములను మన్నించుటకు పాఠకులను వేడుచున్నాము. సంచికాప్రకాశమునందు అనివార్యముగ గలిగిన కాలయాపనకు మహాశయుల మన్ననలను వేడుచున్నాము.

భావిసూచనలు

దుర్మతిసంవత్సరము భారతదేశచరిత్రమునందు మిగుల ప్రసిద్ధవత్సరముగ బరిణమించు నని విశ్వసించుటకు ప్రబలములైన నిదర్శనములు గలవు. ప్రజలయందు మహాసంచలన ముదయించినది. ప్రభుత్వ మసహాయోద్యమమును ప్రతిఘటించుటకు తలపడుచున్నది. గాంధిమహాత్ముడాత్మనిగ్రహమును బోధించుచున్నాడు. నవయుగధర్మనిర్మాణమునకు విశేషమునందంతటను ప్రయత్నములు జరుగుచున్నవి. ఈశ్వరానుగ్రహ మీప్రయత్నములు మానవకల్యాణ సాధకములగుటకై దోడ్పడుగాక!

ప్రపంచప్రవృత్తి

ప్రపంచప్రవృత్తియందు గలిగిన మహాసంచలనమును గతించిన సంవత్సరముల వృత్తాంతము వ్యక్తము చేయుచున్నది. మహాసంగ్రామము సంచలనమునకు మూలమైనను-సంగ్రామాంతము శాంతిస్థాపనమును గలుగజేయజాలకుండెను. సకలదేశములందును ప్రజాహృదయము నవముగ సందర్శనమునకు నిరీక్షించుచున్నది. రాజ్యాంగములందు విద్యాధన కులీనవర్గాధికారముపోయి ప్రజావర్గాధికారము వ్యాపించుచున్నది. అధికారవర్గమునకును ప్రజావర్గమునకును సకలదేశములందును మహాసంరంభము దినదినప్రవర్ధమానం బగుచున్నది నిరంకుశాధికారముగల దేశములందు ప్రజాధికారము స్థాపితమగుచున్నది ప్రజాధికారముగల దేశములందు ప్రజాధికారావరణము విశాలమగుచున్నది. పరాధీనములైన రాజ్యములందు స్వారాజ్య సంపాదనాభిలాష వర్ధిలుచున్నది. ప్రజలు స్వీయాధికారమును రాజ్యాంగావరణమునందువలె సకలావరణములందును బడయుటకు మహాప్రయత్నములను జేయుచున్నారు. కులాధికారమును ధనాధికారమును విద్యాధికారమును విజాతీయాధికారమును ప్రజలు పూర్ణముగ బ్రతిఘటించుటకు పూనుకొనుచున్నారు. సంగ్రామమునందు ధనార్జనమును జేసిన జపాను అమెరికా సంయుక్త రాష్ట్రములందును, విజయ

పమును బడసిన ఫ్రాన్సు బెల్జియము బ్రిటీషుసామ్రాజ్యములందును ప్రతిఘటనబీజములు మహాలయస్వరూపములు దాల్చి పోయినను పరివర్తనస్వరూపము నందాల్చియున్నది. ప్రజాధికారమునకు నిలయమైన యమెరికా సంయుక్తరాష్ట్రములందును, పగను సాధించుటయందు నిరీక్షణముగల ఫ్రాన్సు దేశమునందును పరివర్తనప్రవాహము వెల్లువలై ప్రవహింపకపోయినను, ఇతర రాజ్యములందు ప్రళయవేగమున బ్రవహించుచున్నది. జపానునందు మికాడోమిథ్యను నాశనము చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. పదేండ్లకు బూర్వము జపానునందు నోగిదంపతులు చక్రవర్తితో సహగమనమును చేసి ప్రపంచమునకు మహాశ్చర్యమును గలుగ జేసిరి. నోగిసేనాధ్యక్షుఁడు దిహమునందువలె పరమునందును మికాడోసేవాపారవశ్యానంద మనుభవించుటకు కాత్మసమర్పణమును జేసి దివ్యప్రతిభను గడించెను. ఇపుడు జపానునందు మికాడో మాహాత్మ్యమునందు విశ్వాసము పోవుచున్నది. రాజ్యాంగపరివర్తనమును జేయుటకు జపానురాజ్యమునందు ప్రయత్నములు జరిగినవి. నిరంకుశరాజ్యాధికారాధీనములైన మహాసామ్రాజ్యములు మటుమాయములైనవి. జర్మనీ ఆస్ట్రియా రుష్యా సామ్రాజ్యములకు సంప్రాప్తమైన పరివర్తన దశాఫలము ప్రాజ్ఞులహృదయములందు వివేకోదయమును గలుగజేయుచున్నది. ఆస్ట్రియాసామ్రాజ్యము నామరూపములు లేక నశించినది. సామ్రాజ్యభాగములు ఇటలీ హంగరీ పోలాండు జుగోస్లావియా రుమేనియా మొదలగు దేశములకు సంక్రమించినవి. ఇపు డాస్ట్రియాభాగము 30,000 మైళ్ల విస్తీర్ణమును 66,00 000 ప్రజలను మాత్రము గలిగియున్నది. ఈ శకలమునందైనను ప్రజ లన్నము లేక పరితపించుచున్నారు. యుద్ధమునకు పూర్వము 1914 సంవత్సరమునందు 2,40,456 మైళ్ల విస్తీర్ణమును 5,30,00 000 ప్రజలను గలిగియున్న మహాసామ్రాజ్యమునకు బట్టిన దుర్దశ సకలసామ్రాజ్యములకు జ్ఞానోపదేశమును జేయఁ జాలియున్నది. మహాసంగ్రామములకు మూలకారకులైన హాప్సుబర్గు రాజవంశజులు రాజ్యభ్రష్టులై భిక్షాటనమును జేయుచున్నారు. ఇటీవల రాజవంశజుడు కారలు మాక్సు రాజ్యాక్రమణమును జేయుటకు జేసిన ప్రయత్నములు విఫలములైనవి. సామ్రాజ్యాభిమానులకు నధికారాభిమానులకును గుణపాఠమును నేర్పుటకు హాప్సుబర్గు వంశచరిత్రము ఆస్ట్రియాసామ్రాజ్యచరిత్రము చాలియున్నది.

జర్మనుసామ్రాజ్యము

జర్మనుల యహంభావము పరాజయానంతరముననైనను నశింపక పూర్వార్జితాభిమానమే సంక్షోభమునకు కారణంబుగ బరిణమించుచున్నది. లోకసామ్రాజ్యాధిపత్యమునకు కంకణమును గట్టుకొనిన జర్మనుసామ్రాజ్య మిప్పుడు మహాదుర్దశ ననుభవించుచున్నది. యుద్ధారంభమునందు స్వస్థలమునందు 2,08,749 పరస్థలములందు 11,34,239 మైళ్ల విస్తీర్ణమును గలిగి యయిశ్వర్యములను ననుభవించుచుండిన జర్మనుసామ్రాజ్య మిపుడు 208,780 మైళ్ల ప్రదేశమును మాత్రము గలిగి స్వకర్మఫలము ననుభవించుచున్నది. దురాశ దుఃఖములకు చేటను సామెతకు జర్మనుల దురాశాఫలమున దృష్టాంతము వ్యక్తమగుచున్నది. అవతారపురుషుఁడ నని ప్రగల్భములను బలికిన జర్మను చక్రవర్తి ఇపుడు హాలండునందు అజ్ఞాతవాసము చేయుచున్నాడు. యుద్ధనష్టపరిహారార్థము నపారమైన ద్రవ్యమును జర్మనీదేశము జయమును బొందిన రాజ్యములకు సమర్పింపవలసి యున్నది. నిరర్థకముగ ఫ్రాన్సునకు గావించిన నష్టపూరణమునకు జర్మనీ తగినశిక్షను బొందనున్నది. సర్వసంహారమునకు బూనుకొనిన జర్మనికి స్వయంకృతాపరాధమున కనురూపమైన ఫలము గలుగుచున్నను పశ్చాత్తాపము గలుగలేదు. అహంకారము జర్మనులకు సంధిపత్రాతిక్రమణమునకు పురికొలుపుచున్నది. జినీవాయందు మిత్రమండలి రాజ్యములు నిర్ణయించిన యుద్ధవ్యయముల మొత్తము నిచ్చుటకు జర్మనీ నిరాకరించినది. మిత్రమండలిబలములు జర్మను పట్టణముల నాక్రమించుకొనినవి. సంగ్రామానలము మెల్లగ రగులుచున్నది. అమెరికాసంయుక్తరాష్ట్రములు సంధిసభయందు చేరకపోయినను మధ్యవర్తిత్వమును నిరాకరించినవి. లోకసామ్రాజ్యాధిపత్యమును బడయుటకు ముప్పదేండ్లు విశ్వప్రయత్నములను జేసి యధోగతిపాలైనను దురభిమానమును విడువజాలని జర్మనుదేశవ్యవహారములు సామ్రాజ్యాభిమానులకు గుణపాఠమును నేర్పదగి యున్నవి.

రుష్యాసామ్రాజ్యము

రుష్యాదేశచరిత్రము ధనాధికారాభిమానులకు

కన్నులను విప్పి జ్ఞానోపదేశమును జేయుచున్నది. నిరంకుశాధికారమునకు పుట్టినిల్లయిన రుష్యారాజ్య మిపుడపరూపమై సంపూర్ణప్రజాస్వామ్యత్వమును స్థాపించుటకు సమకట్టినది. రాజకుటుంబ మంతరించినది. భూస్వాములు మాయమైరి. కుబేరులు కూలిరి. సర్వసమత్వమును స్థాపించుటకు ముఖ్యాధికారులు లెనిను ట్రాట్స్కీగారులు సకలహింసలను జేయుచున్నారు. ప్రజాధికారాచ్ఛాదనమున సోవిటు ప్రభుత్వము చేయుచున్న వధలు నిరంకుశమైన జారుప్రభుత్వ వధలను మీరుచున్నవి. పట్టణములు పాడగుచున్నవి. ప్రజ లన్నము లేక కృశించుచున్నారు. యంత్రయానములు లేక పరిశ్రమలు సంపదలు క్షీణించుచున్నవి. పురములు దుర్భిక్షము పాలగుచున్నవి. గ్రామసీమలు మాత్రము విప్లవము పోయి సుఖపడుచున్నటులు వార్తలు తెలుపుచున్నవి. గ్రామములు పాడిపంటలుగలిగి సుఖజీవనమును జేయుచున్నను, నిర్మాణపదార్థములు లేక కష్టపడుచున్నవి. భోగపదార్థముల కభ్యాసమైన నాగరక ప్రపంచమునం దిరువదవ శతాబ్దారంభమునం దేదేశమును పరదేశసహాయము లేక సుఖజీవనమునుగడుపజాలదని రుష్యాదేశానుభవము వ్యక్తము చేసినది. రుష్యనుల పాడిపంటలు - సహజపదార్థములు - యూరపుదేశముల పోషణమున కవసరములు. ఇతరదేశముల నిర్మాణపదార్థములు రుష్యాదేశ పోషణమున కవసరములు. సోవిటు ప్రభుత్వమును ఇతర ప్రభుత్వములును నీసత్యమును గ్రహించుటకు సంగ్రామ మవసరమయినది. ఫ్రాన్సు గ్రేటుబ్రిటను రాజ్యములు సోవిటుబలమును నిర్మూలము చేయుటకు విశ్వప్రయత్నములను జేసినవి. నూతన రాజ్యములను స్థాపించుటకు సైన్యనిహావముల నంపినవి. యుద్ధ పరికరముల నందజేసినవి. పెట్టుబడి పెట్టినవి. రుష్యాదేశమునందు నెపోలియనునకు బట్టిన దుర్దశయే మిత్రమండలి యాజ్ఞాపాలకులకును పట్టినది. కాలక్రమమున సోవిటుల బలములు దేశద్రోహుల బలములను నిర్మూలము చేసినవి. డెన్కిను కోల్చకు మొదలగు నాయకులు పరారులైరి. యుద్ధమునకు పూర్వము రుష్యాసామ్రాజ్యము 85,00,000 చదరపు మైళ్ల విస్తీర్ణమును 18,30,00,000 ప్రజలను గలిగియుండెను. ఇపుడు రుష్యారాజ్యము 50,00,000 చదరపు మైళ్ల దేశమును 12,00,00,000 ప్రజలను గలిగియుండును. స్వయం నిర్ణయ ధర్మానుసారముగ ఫిన్లాండు, పోలాండు, ఎస్థోనియ, లాట్వియ, లిథుయానియ, జార్జియ, ఉక్రెయిను, డాను, కూబను, అజర్బైజాను, ఆర్మీనియా రాజ్యములు స్వతంత్రరాజ్యములుగ నిర్మింపబడెను. ఈ రాజ్యములు రుష్యారాజ్యవిభజనమునకును విస్తీర్ణము తగ్గుటకును గారణమైనను స్వయంనిర్ణయ ధర్మప్రయోగ మవలంబితమై శేషించిన రాజ్యము నేకముఖమునకు తెచ్చుటకు సాధనంబులైనవి. సోవిటురుష్యాతో నమెరికా సంయుక్తరాష్ట్రములు జర్మని పోలాండు లిథుయానియ పారసీకము తుర్కీ అఫ్ఘనిస్థానము మొదలగు దేశములు సంధిని జేసికొనినవి. బ్రిటీషు సామ్రాజ్యము వర్తకసంధిని చేసికొనినది. ఫ్రాన్సు రాజ్యము మాత్రము బిగియబట్టి నిలిచియున్నది. సోవిటు ప్రభుత్వము పారసీకమునకును అఫ్ఘనిస్థానమునకును చిరకాల లబ్ధములైన దేశములను తిరిగి సంక్రమింప జేసినది. పారసీకమునకు బాకీలను సయితము రద్దుచేసినది. మహామ్మదీయ ప్రపంచమును సోవిటుల యుదారప్రవృత్తి యాకర్షించుట సహజము. తురుష్కులకును రుష్యనులకును సంధినిబంధన లేర్పడినటులు వదంతి గలదు. సోవిటుల స్థితిగతులు గతసంవత్సరమునందు యూరపుఖండమునందు స్థిరపడినవి. సోవిటుల ప్రతిభ ప్రపంచశాంతికి వినియోగపడునదియును విప్లవమునకు వినియోగపడునదియును దుర్మతి సంవత్సర వ్యవహారములు నిర్ణయింప గలవు.

సోవిటులు బహుజనాధికారవిధాన స్థాపనమును ప్రకటించుచున్నను, వ్యవహారమునందు ముఖ్యాధికారులు నిరంకుశమార్గము నవలంబించుచున్న విధమును దేశవ్యవహారములు వ్యక్తము చేయుచున్నవి. క్రూరకార్యములును హింసావిధానములును ధర్మసంస్థాపనమునకు సాధనములు గాజాలవు. సోవిటులు ధర్మసంస్థాపనమునకు నిరంకుశప్రభుత్వ మవలంబించిన సాధనల నుపయోగించుచున్నారు గాని ప్రజాభిప్రాయమును గాని ధర్మబలమును గాని యుపయోగించుటలేదు. యూరపు రాజ్యముల కభ్యస్తమైన బాహుబల ప్రయోగమే సోవిటులకును నభ్యాసమగుచున్నది. సోవిటులు వారి ధర్మప్రతిపాదనమును లక్షలకొలది సైనికులమూలమున స్థాపించుచున్నారు. సోవిటుల నిరీక్షణము పాశ్చాత్త్యుల కభ్యస్తమైన భౌతికలాభముల మీందనే గలదు గాని సకల ధర్మములకును మూలమైన యాధ్యాత్మిక ప్రయోజనములందు లగ్నము గాలేదు. లోకమునందు ధనాధికారదాస్యము నిరంకుశాధికారదాస్యము శిథిల

మైనను ప్రజాశాసనదాస్యము విపరీతాకారమును దాల్చి మహాసంక్షోభమును కలిగించునని యూరపు రాజ్యముల పరిస్థితులు-ముఖ్యముగ రుష్యాదేశ పరిస్థితులు లోకమునకు బోధించుచున్నవి. గాంధిమహాత్ముఁడీయుపద్రవమునుండి భరతవర్షమును గాపాడుట కాధ్యాత్మిక సిద్ధాంతముల ననవరతము బోధించుచున్నాఁడు. భౌతిక వాసనలందు బడి పొరలుచుండు వారల కాధ్యాత్మిక వాసనలు స్ఫురింపవు. అసురసంపదల ననుభవించెడి వారికి దైవసంపదల ప్రభావ మగమ్యము. గాంధిమహాత్ముఁడు సోవిటుల భౌతికవిప్లవమునుండి భరతవర్షము నుద్ధరించుట కాధ్యాత్మిక బలప్రభావములను సంస్మరింపజేయుచున్నాఁడు. లోకమునకు మోక్ష మాత్మబలము వలన గలుగగలదు గాని భౌతికాడంబరమున గలుగజాలదు. ఆధ్యాత్మిక ధర్మక్షేత్రమైన భరతఖండమునకు సోవిటుల యుపద్రవము కలుగదని దేశపరిస్థితులు విశదము చేయుచున్నవి.

బ్రిటీషుసామ్రాజ్యము

పరమేశ్వరానుగ్రహము బ్రిటీషుసామ్రాజ్యమునకు పరమోచ్చదశను గల్పించినది. బ్రిటీషుసామ్రాజ్యమునకు గల పరపతి - ప్రతిష్ఠ - పలుకుబడి-లోకమునందు వేరొక సామ్రాజ్యమునకు లేదను సిద్ధాంతము నిర్వివాదాంశము. అమెరికా సంయుక్త రాష్ట్రములు కొన్ని విషయములందు బ్రిటీషు ద్వీపముల శుభస్థితిని మించినను బ్రిటీషుద్వీపముల శుభస్థితి యద్వితీయము. బ్రిటీషుద్వీపముల యాదాయము 1918-19 వత్సరము 120,0000,000 వ్యాపారము 200,00,00000 సవరనులు. తలఒకటికి ఆదాయము 26, వ్యాపారము 44 అప్పు 177 సవరనులు. యుద్ధానంతరము బ్రిటీషుద్వీపములకు 800,00,00,000 సవరనుల ఋణము నిలిచినది. అమెరికా సంయుక్తరాష్ట్రముల వ్యాపారము బ్రిటీషుద్వీపముల వ్యాపారమును క్రమముగ దాటుచున్నది. అమెరికా సంయుక్తరాష్ట్రములకు బ్రిటీషుద్వీపములకు గల యప్పులందు మూడవవంతు మాత్రమే గలదు. బ్రిటీషు ద్వీపములకు గల యప్పులందు విశేషభాగ మితర రాజ్యముల పెట్టుబడికై వినియోగింపబడినది. బ్రిటీషు సామ్రాజ్యాంతర్భాగముల రాబడిని సంపదలను బ్రిటీషుద్వీపాదాయసంపదలకు జేర్చినపుడు బ్రిటీషుసామ్రాజ్యశుభస్థితి విశదమగుచున్నది. బ్రిటీషు సామ్రాజ్యము 1,42,72,782 మైళ్లవిస్తీర్ణమును, 44,53,88,500 జనసంఖ్యను గలిగియున్నది. యుద్ధానంతరము 11,00,000 చదరపుమైళ్ళదేశము 1,00,00,000 ప్రజలు బ్రిటీషు సామ్రాజ్యమునకు లభించినవి. సామ్రాజ్య మహావైభవము మాతృదేశమునందును అంతర్భాగములందును పరరాజ్యములందును మత్సరములను గలిగించుచున్నది. భూగోళమునందలి నాల్గవవంతు వైశాల్యమును జనసంఖ్యను గల బ్రిటీషుసామ్రాజ్యమునకు లాభమునకు దగిన భారమును గలదు. ప్రపంచమునందు సుస్థిరశాంతిని స్థాపించుటకు బ్రిటీషుసామ్రాజ్యమునకు గల యవకాశములు ఏయితరసామ్రాజ్యమునకును లేవు. ఇమ్మహాసామ్రాజ్యమునందు మానవపోషణమున కవసరమైన సకల సంపదలును గలవు. సకల మతములును గలవు. సకల సముపాయములును గలవు. ఈ యదృష్టస్థితియే జర్మనుల మాత్సర్యమునకును అమెరికనుల స్పర్థకును గారణము. కాని యాంగ్లేయుల కార్యనిర్వహణ దక్షత్వము వారి నింతవఱకుద్ధరించినది. సంగ్రామఫలముగ సకల రాజ్యములందును మహాపరివర్తనము గలిగినది. సకలవ్యవస్థలందును పరివర్తనము గలిగి మానవ జీవితమునందు నూతననిరీక్షణము గలుగుచున్నది.

నవ నిరీక్షణము

ప్రపంచవ్యాప్తమైన పరివర్తనము మానవహృదయమునందు దాస్యభావవిచ్ఛేదమును జేయుటకు బూనుకొనుచున్నది. కర్మకారులు ధనపాశ బంధనములను ఛేదింపఁ దలపెట్టుచున్నారు. పామరులు విద్యాధికార పాశబంధనమును శిథిలము చేయ యత్నించుచున్నారు. ప్రజలు నిరంకుశాధికార పాశబంధనములను తొలగించుటకు తలపడుచున్నారు. సామాన్యులు కులపాశబంధములను నిర్మూలము జేయుటకు బూనుకొనుచున్నారు. పరాధీనజాతులు స్వారాజ్యస్థాపనమునకై తపమును జేయుచున్నవి. విశాల సామ్రాజ్యాధిపత్యముగల బ్రిటీషు ద్వీపములకీ కష్టము లన్నియును గలుగుచున్నవి. ఆర్థికసమస్యలు, మతసమస్యలు, వ్యాపారసమస్యలు, అధికారసమస్యలు, స్వాతంత్ర్యసమస్యలు బ్రిటీషు సామ్రాజ్యమునందు ప్రచండవేగమున బరువిడుచున్నవి. బ్రిటీషుద్వీపములందు కార్మికవర్గము నూతనధర్మములను కార్మికుల వేతనములందు స్థాపించుటకు

సమకట్టినవి. బొగ్గుగనుల పనివాండ్రు లాభనష్టములతో నిమిత్తము లేకయే యుద్ధకాలమునందు గల వేతనము ప్రమాణవేతనముగ నుండవలయు నని కోరుచున్నారు. అధికారులు యజమానులు ప్రతిఘటించుచున్నారు. బొగ్గుపనివాండ్రు యానవాహకులు రైలుపనివాండ్రు సమ్మెకట్టి వారి యభీష్టమును పడయుగోరుచున్నారు. ప్రభుత్వము సంపూర్ణముగ బ్రతిఘటించుట కేర్పాటులను జేయుచున్నది. కార్మిక ప్రపంచమునందు కార్మికుల విజయము నూతన సిద్ధాంతమును స్థాపించి కార్మికవర్గ విజయమును స్థాపించగలదు. పనివాండ్రు పరిశ్రమాధికారుల లాభనష్టము లెటు లున్నను సుఖజీవనోపాధిని బడయుట కధికారమును గలిగియున్నారని నిర్ధారణ జేయ సమకట్టుచున్నారు. లాభములను పంచుటయును పెట్టుబడికి వడ్డీ నిచ్చుటయును నిర్వహణ ప్రతిఫలమును కర్మకారుల వేతనానంతరము నిర్ణయింపదగిన విషయములు గాని పూర్వము నిర్ణయింపదగిన విషయములు గావని స్థిరపడినయెడల సోవిటుల సిద్ధాంతములు కాలక్రమమున ప్రాపకమును గాంచునని నమ్మవలసి యున్నది. సకల సంస్థాపనలు మానవప్రయోజనమున కేర్పడినవి గాని కేవలము ద్రవ్యోపార్జనమున కేర్పడలే దని స్థిరపడవలసి యున్నది. ఈ ధర్మసంస్థాపనము మహాపరివర్తనమునకు మార్గము నేర్పరచగలదు. కార్మికవర్గమునందు గలిగిన సంచలనము మానవహృదయమునందు గలిగిన సంచలమునకు నిదర్శనముగ నున్నది.

స్వాతంత్ర్యభిలాష

కార్మికవర్గము ధనవర్గ పాశబంధవిమోచనమును గోరునటులు పరాధీనజాతులు పరాధీనపాశబంధ విమోచనమును గోరుచున్నవి. ఈజిప్టు చరిత్రము - అయిర్లాండు హత్యలు-భరతవర్షపు భావపరివర్తనము-స్వాతంత్ర్యాభిలాషకు నిదర్శనములు. ఈజిప్టునందు స్త్రీలు స్వాతంత్ర్యసిద్ధి కంతఃపురవాసమును బరిత్యజించి పురుషులతో గలిసి పాటుపడిరి. విద్యార్థులు విద్యాలయములను వదిలి ప్రజాప్రబోధమును గావించిరి. ప్రజలు పరమోత్సాహముతోఁ గష్టముల నెదుర్కొనిరి. నాయకులు కారాగృహవాసములను స్వర్గవాసమువలె స్వీకరించిరి. బ్రిటీషు ప్రభుత్వము సూరేండ్లనుండియును ఈజిప్టునకు స్వాతంత్ర్యమును ప్రసాదించుటకు వాగ్దానములను జేయుచుండెను. కాని యేదో యొక కారణమస్తుపడి వాగ్దానభంగము గలుగుచుండెను. పరమోదారస్వభావమును గలిగిన గ్లాడ్‌స్టోను మంత్రియును స్థిరనిర్ణయములను మార్చజాలకపోయెను. యుద్ధసమయమునందు సంగ్రామావసరములకుగాను ఈజిప్టు సంరక్షకదేశముగ నిరూపింపబడినది. యుద్ధానంతరము గ్రేటు బ్రిటను రాజ్యబంధనములను బిగించినదే గాని సడలింపలేదు. ఐగుప్తులందు గలిగిన యావేశమును శాంతింప జేయుటకు మిల్నరుపంచాయతీసభ నియమింపబడినది. మిల్నరు ప్రభువు మోంటేగు పెమ్సుఫర్డు లవలంబించిన సంకుచితమార్గము నవలంబింపక దీర్ఘదృష్టితో సంపూర్ణ స్వరాజ్యస్థాపనము నాదేశించెను. అధికారదేవతల కీమార్గము వెగటుగ నుండెను. చర్చిలు ప్రభృతులు స్వరాజ్యప్రదానమును ప్రతిఘటించిరి. అందోళనము ప్రబలినది. ఈజిప్టునందు చర్చిలుగారికి పరాభవము గలిగినది. ఇపుడు జగ్లులుపాషాగారు స్వరాజ్యస్థాపనాశయములతో వ్యవహారనిర్వహణమునకు బూనుకొనుచున్నారు. పర్యవసానము మరతి కాలముననే వ్యక్తము గాగలదు. ఆంగ్లరాజనీతిజ్ఞుల సంకుచితస్వభావమును ఈజిప్టుదేశవ్యవహారములు విశదము చేయుచున్నవి.

ఐర్లాండు

అయిర్లాండు దేశ మిపుడు స్వరాజ్యప్రాప్తికి మహావేదన ననుభవించుచున్నది. సిన్ఫీనరుల బలము శుక్లపక్షచంద్రునివలె దినదినాభివృద్ధిని బొందుచున్నది. సిన్ఫీనరులు మూడువంతుల భాగములందు బ్రిటీషు ప్రభుత్వాధికారమును ప్రతిఘటించుచు స్వీయాధికారమును సాగించుచున్నారు. ప్రతికూలమైన అల్‌స్టరు భాగమునందు నయితము సిన్ఫీనరుల యధికారము వ్యాపించుచున్నది. సిన్ఫీనరులు లోకమునకు స్వతంత్రరాజ్యస్థాపనమును బ్రకటించుచున్నారు. స్వాతంత్ర్యమునకై సిన్ఫీనరులు జేయుచున్న హత్యలు దుర్ణయములు దౌర్జన్యకార్యములు పరమవిచారమును గలిగించుచున్నవి. గతసంవత్సరమునందు 2000 హత్యలు 20,000 దుర్ణయకార్యములు జరిగినవి. పరిపాలనవిధానము యథార్థముగ సిన్ఫీనరుల హస్తగతమైనది. పురపాలన సంఘములు మండలసంఘములు సిన్ఫీనరుల హస్తగతములైనవి. వారు పన్నులను తీసికొనుచున్నారు. న్యాయవిమర్శనమును చేయుచున్నారు. దురంతకముల నొన

స్థులు చేరుచుండిరి. వ్యాపారస్థులను మతబోధకులను గమించుచుండిరి. రక్షణార్థ మాయుధములు వెనువెంట వచ్చుచుండెను. వ్యాపారసంరక్షణమునకై గతశతాబ్ది యందు పాశ్చాత్యరాజ్యములు గావించిన హత్యలు క్రూరకర్మలు దుర్నయములు దుండగములు భావికాల చరిత్రకారులు మహాపాతకములుగ నిర్ణయింపగలరు. ఓనాగరకదేవీ! నీపేరను మానవు లెన్ని ఘోరపాపముల కొడిగట్టుకొనిరి? ఎందరిని కష్టములపాలు చేసిరి? ఎందరిని హింసించిరి? ఎన్ని మహాసంగ్రామములను దాపరింప జేసిరి? గతశతాబ్దిచరిత్రను తలపోయునపుడు మానవ హృదయమునుండి దుఃఖతరంగములు పొంగి పొరలును గదా! మానవుల ప్రకృతిశాస్త్రజ్ఞానము మానవ వికాసమునకు గాకను మానవసంహారమునకు వినియోగపడినది గదా! మానవుల మహాసంపదలు మానవ విలయమునకు సాధనంబులైన మారణయంత్రనిర్మాణమునకు వినియోగపడినవిగదా! గతించిన మహాసంగ్రామమునకు వివిధదేశములు వినియోగించిన సంపదలగణనము నెవరు నిర్ణయింపగలరు? యూరపురాజ్యములు ముప్పదేండ్లు కూడబెట్టిన సంపదలన్నియును నాలుగేండ్లలో మంట గలిసినవి. ఒక బ్రిటీషురాజ్యము యుద్ధములకుగాను స్వంతాదాయము గాక గతశతాబ్దియందు - స్వదేశము నందు 6,55,0763,318 విదేశములందు 1,27,87,13,405 సవరనులు మొత్తము 7,82,94,76,724 సవరనుల నప్పుచేసినది. అప్పులకు సంవత్సరమునకు 33,20,33,707 సవరనుల వడ్డీ నిచ్చుచున్నది. గ్రేటుబ్రిటను ఆదాయము ప్రస్తుతము 24,00,00,00,000 సవరనులుండు ననియును అందు 3,50,00,00,000 సవరనుల సంపదలు నాశనమయిన వనియును ఆర్థికపండితుడు ఎడ్గరు క్రామండు గారు గుణించిరి. ప్రాన్సు 6,30,00,00,000 జర్మని 8000000000 ఇటలి 336,000000 సవరనుల నప్పును గలిగియున్నవి. ప్రాన్సు నాలవపాలు జర్మని సగము ఇటలి అయిదవ వంతు సంపదలను నష్టపడినవి. జపాను సంపదలు రెట్టింపు పెరిగినను అమెరికా సంయుక్త రాష్ట్రముల సంపదలు 100-కి 30 వంతున పెరిగినను సంపదలకు గలిగిన నష్టమును ప్రజామరణములును విస్మయము గలుగజేయును. యుద్ధరంగములందు జేరిన 6,00,00,000 ప్రజలయందు 70,00,000 సైనికులు పరలోకమున కేగిరి. ఈమహాలయ మంతయును నాలుగేండ్లయందు జరిగినది. జాతీయాహంకారమునకు బలిహైన జీవముల సంక్షోభము నెవరు వర్ణింపగలరు? ఈ మహాసంక్షోభము సర్వజ్ఞుడైన విశ్వేశ్వరున కెఱుక.

రాజ్యాధిపత్యమునకువలె ధనాధిపత్యమునకును పాశ్చాత్యరాజ్యములు మహాసంక్షోభమును గలుగజేసినవి. సంపత్కాముకులు బానిసతనమును స్థాపించి మానవులను హింసలపాలు చేసిరి. వాటికల నిర్మించి క్రూరకర్మల నొనరించిరి. బంధకపద్ధతి నవలంబించి మానవులను పశుప్రాయులను జేసిరి. కర్మాగారములను నిర్మించి కీలుబొమ్మలను జేసిరి. పాశ్చాత్యులు స్వదేశస్థులను బెట్టినబాధలు మానవదుశ్శీలమును వ్యక్తము చేయుచున్నవి. మానవులు వనమృగములను సంహారించి దేశాక్రమణమును జేసికొనిన విధమునను నాఫ్రికాఖండమునందును నితరప్రాంతములందును స్వదేశస్థులు నిర్మూలము చేయబడిరి. కాంగో యందు జేసిన విచిత్రవధలు పాశ్చాత్యహృదయము నందు నయితము సంతాపమును గలుగజేసినవి. భాగ్యభోగములే పరమావధిగ నున్న నాగరకతాఫలమును పాశ్చాత్యరాజ్యములు ఇపు డనుభవించుచున్నవి. ధనాధిగమనాభిలాష పాశ్చాత్యరాజ్యములను దగ్ధపటలముచేసినను ధనప్రభావమునకు భంగము గలుగలేదు. ఆంగ్లదేశమునందు కర్మకారులు ధనాధిపత్యమునకు మహాప్రయత్నములను చేయుచున్నారు. రుష్యాయందు సోవిటులు ధనాధిపత్యమును నిర్మూలము చేయుచు ధనరాజ్యమునే స్థాపించుచున్నారు. మానవుల కన్నముతో ముక్తి గలుగదు. అక్షరాభ్యాసముతో వివేకము గలుగదు. భోగములతో సంతృప్తి గలుగదు. అయినను సోవిటులు పాశ్చాత్యానుభవమునకు సిద్ధమైన భౌతికసాధనముల మూలముననే నవయుగనిర్మాణమునకు బూనుకొనుచున్నారు. కర్మకారులు సోవిటులమార్గముననే ధనాధిపత్యమును సాంఘికపరివర్తనమును జేయ గోరుచున్నారు. పాశ్చాత్యనిరీక్షణము సుఖశాంతులకు బాహ్యప్రపంచమునందు లగ్నమగుచున్నది. ఆత్మోపలబ్ధికి ప్రతికూలమైన బాహ్యప్రపంచాధిపత్యము నిరర్థకమని యేసుక్రీస్తు చేసిన తత్త్వోపదేశము క్రైస్తవరాజ్యముల దృష్టిపథము నుండి యంతర్ధానమైనది. బాహ్యప్రపంచాధిపత్యము జీవితపరమార్థముగ బరిగణింపబడుచున్నది. బలము సంపదలు పాండిత్యము బాహ్యప్రపంచాధిపత్యమును బడయుటకు వినియోగింపబడుచున్నవి. పాశ్చాత్యులు బాహ్యప్రపంచాధిపత్యకాములై సామ్రాజ్యములను స్థాపించిరి. యంత్రములను నిర్మించిరి.

సంపదలను గడించిరి. పరిశ్రమలను నెలకొలిపిరి. వాణిజ్యమును వ్యాపింపజేసిరి. భాగ్యభోగాభిలాషను లోకమునందు వ్యాపింపజేసిరి. ధనాధిపత్యము వాణిజ్యాధిపత్యము సైన్యాధిపత్యము మహత్త్వమునకు చిహ్నములుగ బరిణమించినవి. సర్వాధిపత్యమునకై ఫ్రాన్సు ప్రయత్నించి విఫలమును పొందినది. జర్మనీ ప్రయత్నించి యధోగతిపాలైనది. సోవీటు రుష్యా సర్వసమత్వమును స్థాపించుటకు బ్రయత్నించుచున్నది. మహాసామ్రాజ్యాధిపత్యమును వహించుచున్న బ్రిటీషు సామ్రాజ్యము శాంతిస్థాపనభారమును నవయుగనిర్మాణభారమును వహించుట కవసర మేర్పడినది. ఈ సందిగ్ధసమయమునందు సామ్రాజ్యవ్యవహారనిర్వహణము దుర్భరముగ నున్నది. సామ్రాజ్యమునందు కలవరమునకు గారణములు ప్రబలుచున్నవి. సామ్రాజ్యాభిమానము దృఢతర మగుచున్నది. లాయిడుజార్జి మంత్రివర్గము చతుర్విధోపాయములను సామ్రాజ్యాభిమానమును సంరక్షించుచున్నది. సమ్మెకట్టులు-కలహములు ప్రతిఘటనములు-ప్రబలుచున్నను, మంత్రివర్గము ప్రతిష్ఠకై యధికారరక్షణమును జేసికొనుచున్నది. పాశ్చాత్యపరిపాలనము - పాశ్చాత్యసంసర్గము - పాశ్చాత్యశిక్షణము - పాశ్చాత్యసభ్యత్వము - ప్రాచ్యదేశములం దపారమైన భోగభాగ్యాభిలాషను గలుగజేసినవి. పాశ్చాత్యుల రాజసము రాచరికపు యహంకారము ప్రజలయందు సమ్మోహమును పుట్టించినవి. భోగ్యభోగారాధనాభిలాష విపరీతముగ బెరిగినది. ఆంతరంగికపరీక్షణము పోయి బాహ్యపరీక్షణము స్థిరపడినది. భావారాధన మంతరించి యర్థారాధనము వర్ధిల్లినది. ఆధ్యాత్మికచింతనము పోయి యాధిభౌతిక వాసనలు పెరిగినవి. నూరేండ్ల బ్రిటీషుపరిపాలనము భరతఖండమును విషయవాసనలందు ముంచినవిధమునకు నిత్యవ్యవహారములు నిదర్శనములుగ నున్నవి.

బ్రిటిషుపరిపాలన

భరతఖండము బ్రిటీషుసామ్రాజ్యమునకు మకుటమను ప్రసిద్ధనామమును బడసినను, సామ్రాజ్యాంతర్గతరాజ్యములందు నీచదశ ననుభవించుచున్నది. భరతఖండము సకలసంపదల కాకరంబయ్యును మహాదారిద్ర్యము ననుభవించుచున్నది. దివ్యౌషధులకు నిలయంబయ్యును మహావ్యాధులకు నిలయముగనున్నది. ప్రాచీనసభ్యతను గలిగియుండియును విజాతీయసభ్యతను గొలుచుచున్నది. ముప్పదిమూడుకోట్ల ప్రజలబలమును గలిగియుండియును పరాధీనమైనది. భావసామ్రాజ్యమునకు నిలయ మయ్యును సర్వసామ్రాజ్యమునకు మంగళములను పాడుచున్నది. ఆత్మవిభూతిని అపారముగ గాంచియును భౌతిక విభూతులకు దాస్యము చేయుచున్నది. తల్లీ! నీ మహావిభూతులను నీబిడ్డలకుజూపి యాత్మవిశ్వాసమును బ్రసాదింపరాదా? కైలాసశిఖరము-గంగాజలము-కాశ్మీరోద్యానము- సస్యఫలరాసులు-దిల్వారాలయము - తాజమహలు-చీనాంబరములు-కోహినూరువజ్రము - గీతాశాస్త్రము-శ్రీకృష్ణప్రభావము - నీదివ్యస్వరూపవిభవమును దెలుపుచున్నను, కన్నులు గలిగియును చూడజాలకున్నారు గదా! శ్రీకృష్ణుండు భారతరణరంగమునందు విజయునకు జేసిన ధర్మోపదేశము సమ్మోహావస్థయందనవరతము సంస్మరణీయముగ నున్నది. శ్రీకృష్ణకర్మయోగోపదేశమును లోకమాన్య బాలగంగాధరుడు చేసి సంశయవిచ్ఛేదనము చేసి యమరత్వమును బడసెను.

లోకమాన్య బాలగంగాధర తిలకు

శ్లో. క్లైబ్యం మాస్మగమః పార్థ నైతత్త్వ య్యుపపద్యతే
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప.

మహాకార్యనిర్వహణము దుష్కరము. అందునను మోహపరవశులైన ప్రజలకు దుష్కరతరము. అర్జునుడు మహారథుడు. ధనుర్విద్యాదక్షుడు. మహాశూరుడు. ధర్మజ్ఞుడు. మహాతపంబు జేసి మహాదేవాదులమెప్పించి పాశుపతాదిదివ్యాస్త్రములనుబడసెను. రణరంగమునందు భయవిహ్వలుడై చిరకాలమభిలషించిన సంగ్రామమునుమానందలంచెను. శ్రీకృష్ణుడు యోగప్రతాపము నుపదేశించి కర్మప్రవిష్టుని జేసి విజయమును బ్రసాదించెను. మహాబలసంపదను గలిగియును పరవశులైన భారతహృదయసమ్మోహమును బాపుటకు తిలకుమహాశయుడు స్వరాజ్యమంత్రోపదేశమును జేసి ప్రజలధన్యవాదములను బడసెను. స్వరాజ్యము నాజన్మస్వత్వము-అని నిర్భయముగ బోధించి కష్టములకు పాలైన భారతీయులందు లోకమాన్యు డద్వితీయుడుగ నున్నాడు. తిలకుమహారాజు మహాసామ్రాజ్యమును స్థాపించిన మహారాష్ట్రదేశస్థుడు. రాష్ట్రము నేలిన బ్రాహ్మణకులజుడు. మహాపండితుడు. సంస్కృత మహారాష్ట్రాంగ్ల భాషలందు మంచిపండితుడు. పాశ్చాత్యవిద్యాసంభవుడైనను సనాతనజన్మసంస్కారవాసనలనుగలిగియుండెను. దేశమునకు పరిపాటి

మైన న్యాయశాస్త్ర పాండిత్యమును గడించియును న్యాయవాదివృత్తి నవలంబించి యుండలేదు. యౌవన దశయందే తన ప్రజ్ఞాసంపదలను దేశసేవకై వినియోగించుట కుపక్రమించెను. పత్రికలను నిర్వహించెను. పాఠశాలలను స్థాపించెను. సంబోధనములను జేసెను. కేసరిస్వాతంత్ర్యసింహగర్జనము ననవరతము చేయుచు నధికారహృదయమునకు భయమును గలిగించెను. రాజభక్తిరాహిత్యము రాజద్రోహమను నపూర్వధర్మప్రవచనము తిలకుమహాశయునకై యేర్పడినది. శిక్షాస్మృతియందు 124 ఏ నిబంధన రాజద్రోహోపద్రవమును సంహరించుటకు గల్పింపబడినను, రాజభక్తి మాత్రము పెరుగలేదు. అవమానములు - పరాభవములు-శిక్షలు- లోకమాన్యుని వజ్రసంకల్పమును ప్రస్ఫుటము చేసినవి. కఠినశిక్షలు స్వరాజ్యావసరమును వ్యక్తముచేసినవి. భారతీయులు స్వదేశమునందు స్వపరిపాలనమును బడయగోరుట రాజద్రోహమని నిర్ణయింపబడినప్పుడు, భారతహృదయమునం దాత్మగౌరవ మస్తమించిన దని సువ్యక్తమైనది. బ్రిటీషుప్రభుత్వము విన్నపములను చక్కగ నాలకించును. సభావేదికలనుండి స్వాతంత్ర్యవితర్కములను జర్చించుట కంగీకరించును. ఉన్నతోద్యోగముల నిచ్చుటకు పూనుకొనును. బిరుదములతో సత్కరించి యుపలాలన జేయుటకు ప్రయత్నించును. ఆత్మవిశ్వాసజనకములైన భావములందును కార్యములందును రాజద్రోహమును ఆఘ్రాణించును. శివాజివర్ధంతులు-గణపతి నవరాత్రములు - జాతీయగీతములు - రాజద్రోహజనకములుగ బరిగణింపబడి ప్రభుత్వాగ్రహమునకు పాత్రములైనవి. బాలగంగాధరతిలకు ప్రభుత్వాగ్రహమును నిశ్చలచిత్తముతో నెదుర్కొని ప్రజాహృదయపీఠమునందు శాశ్వతపథము నధిష్ఠించెను.

ఆంగ్లేయులు రాజనీతియందు చతురులు. సమ్మోహనాస్త్రప్రయోగమునందు సమర్థులు. ప్రజ్ఞావంతులకు భోగభాగ్యలాభములను సమకూర్చి నిరాయుధులను జేయుచుందురు. ఉద్యోగముల నొసగి యూహామోదమును గలుగజేయుచుందురు. భేదములను గల్పించి విడదీయుచుందురు. దండించి భయమును గలిగించుచుందురు. వెఱపించి నిర్లేపత్వమును పుట్టించుచుందురు. బుజ్జగించి వశపరచుకొనుచుందురు. దేశభక్తుడగు గోపాలకృష్ణగోఖలే రాజనీతివాగురలందు జిక్కి ప్రతిభను గోల్పోయెను. తిలకుమహారాజునందు కర్మవైరాగ్యయోగములు మేళగించినవి. ప్రాచ్యసంస్కారసంజనితమైన భావక్షేత్రమునందు పాశ్చాత్యసంస్కారసంజనితములైన కర్మబీజములు ఫలించినవి. వైరాగ్యోపహతమైన భారతహృదయమునందు నిర్లేపత్వము గలిగినది. బాలగంగాధరుడు నిర్లేపత్వమును నాశనముచేసి కర్మక్షేత్రమునందు ధర్మబీజమును వికసింపజేయ సమకట్టెను. గీతారహస్యమునకు కర్మయోగనామకరణము తిలకుమహాశయుని జీవితవిలక్షణమునకు ప్రమాణముగ నున్నది. శ్రీకృష్ణుడు కురుక్షేత్రమునందు మహాసంగ్రామారంభమునందు విజయునకు జేసిన హితోపదేశమునే ఆత్మధర్మమును మఱచిన భరతపుత్రున కుపదేశించి హృదయోద్ధరణమును జేసెను.

శ్లో. క్లైబ్యం మాస్మగమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప.

భారతసంస్కారప్రవాహమును చిరకాలపరాధీనత్వము శుష్కింపజేసినది. దైన్యోపహతమైన ప్రజాహృదయము నిర్లేపత్వమును వహించినది. వ్యాసవాల్మీకికాళిదాస తిక్కనాది మహాకవులను శ్రీరామకృష్ణాద్యవతార పురుషులను నారదజనకశుక విద్యారణ్య వివేకానందాది తత్త్వజ్ఞులను విజయ పృథ్వీరాజ కృష్ణదేవరాయాది వీరులను గనిన మహామాత గొడ్డుపోయినది. ముప్పదికోట్ల ప్రజాహృదయము జడత్వమును దాల్చినది. భారతమహాహృదయము మాయామహత్త్వమై వికారస్వరూపమును పొందినది. దైవాధీనభావ మతివ్యాప్తిని బొందినది. పౌరుషధర్మము నామమాత్రావశిష్టమైనది. పాశ్చాత్యసంసర్గము మహావ్యామోహమును గలుగజేసినది. రైలుమార్గములు మోటారుబండ్లు న్యాయస్థానములు విద్యాలయములు సన్నసెల్లాలు సాకాయములు బిరుదములు భారతహృదయమును సమ్మోహసాగరమున ముంచినవి. సమ్మోహము హృదయదౌర్బల్యమును గలుగజేసినది. దుర్బలహృదయమును రక్షకభటులు సైనికబృందములు తుపాకులు ఫిరంగులు మీదుమిక్కిలి యధికారప్రతిభ స్వతంత్రచేష్టావిరహితముగ చేసినవి. ఉద్యోగవ్యామోహము గౌరవవ్యామోహము పారతంత్ర్యభావమును బలపఱచినవి. స్వాతంత్ర్యభావము తలయెత్తినపుడు రాజద్రోహశాసనాస్త్రము ప్రయుక్తమై సర్వసంహారమును చేయుచుండెను. సభావేదికలనుండి పంపెడి నివేదికల కధికారవర్గము ప్రత్యుత్తరములను నొసంగుచు సభయ.

దానములను జేయుచుండినది. జాతీయమహాసభ యవలంబించిన విజ్ఞప్తివిధాన మధికారవర్గామోదమును బడయుచు వచ్చినది. శ్రీ విక్టోరియామహారాజ్ఞి శ్రీ ఎడ్వర్డు జార్జి సార్వభౌములు మహాశాసనపత్రములను బ్రకటించిరి. శాసనపత్రాంశములు కేవలము గ్రంథస్థములై ప్రయోగమునం దపురూపముగనుండెను. ఆంగ్లవర్గాధికారసహాయము జీవనప్రవాహమునకు మూలసాధనముగ నుండెను. భారత జాతీయ మహాసభా స్థాపనమున కాంగ్లాధికారులు మూలకారకులు. జాతీయమహాసభాచారిత్రమునందు హ్యూమువెడరుబరనునామములు చిరసంస్మరణీయములు. హ్యూముగారి సహాయప్రోత్సాహములే జాతీయమహాసభను స్థాపించుటకు పరమసాధనములుగనుండెను. అధికారవర్గ మెంతస్వల్పాధికారశకలము నొసగినను భారతీయులు మహాభాగ్యముగ బరిగణించి ధన్యవాదములను సమర్పించుచుండిరి. ప్రభుత్వవర్గ మొక మండలాధికారునిగ భారతీయుని నియమించిన, దిగ్విజయము గలిగినటు లానందించుచుండిరి. ప్రభుత్వవర్గము మిత్రభేదమార్గము నవలంబించి హిందూమహమ్మదీయులను ప్రత్యేకముగ జేరదీసి పరిపాలించుచు ప్రజలకు సంతసమును గలుగజేయుచుండిరి. మహమ్మదీయు లధికారవ్యామోహమున మునిగి భారతీయుల ధిక్కరించుచుండిరి. భారతీయు లాత్మప్రత్యయము లేక పరావలంబనముననే రాజ్యాంగసంస్కరణములను పొంద గోరుచుండిరి. ఈ రాజ్యాంగధర్మప్రవర్తకులందు గోపాలకృష్ణగోఖలే యగ్రగణ్యుడుగ నున్నాడు. మింటోమోర్లే సంస్కరణములతో గోఖలే యుగము ముగిసినది. దేశసేవకై జీవితమును సమర్పించిన గోఖలె రాజ్యాంగములందు భారతీయులనిస్సహాయత్వమును గ్రహించెను. ఆయన పరావలంబనమే తరణోపాయ మని నమ్మి ప్రజాహితజీవనమునం దధికారసహాయము నధికతరముగ నభిలషించుచుండెను. స్వాతంత్ర్యతత్త్వములను బ్రకటించినను పరావలంబనోపాయమునందు విశ్వాసమును గలిగియుండెను. గోపాలకృష్ణ గోకలె కేవలము పాశ్చాత్యవిద్యాసంభవుడు. ఆయన జీవితమునందును సిద్ధాంతములందును పాశ్చాత్యసంసర్గసంజాతములైన భౌతికలక్ష్యము లనవరతము గోచరం బగుచుండును. మిల్లు, స్పెన్సరు హాక్సలివారలు మొదలగు పాశ్చాత్య పండితుల సిద్ధాంతములు గోకలె ప్రజాహిత జీవనసిద్ధాంతములకు సాధనంబులుగ నుండెను. సక్రమాందోళనము వారిదృష్టికి లక్ష్యముగ నుండెను. స్వాతంత్ర్య నిరోధక రాజద్రోహ సభాశాసనము ముద్రణశాసనమును గోకలె యామోదమును బడసినవి. ఆశాసనములు దేశమునకు గలుగజేసిన యనర్థపరంపరలు పరావలంబనలక్ష్యమునకు ఫలములుగ బరిణమించినవి. గోపాలకృష్ణ గోకలెగారి పరావలంబన లక్ష్యము వారి యద్భుత ప్రజ్ఞాపాండిత్యములకు దగిన ప్రయోజనమును సమకూర్పనివిధమును దేశవ్యవహారములు వ్యక్తము చేసినవి. భారతహృదయస్వరూపము పరిస్ఫుటమగుటకు బరావలంబనవృత్తి యస్తంగతమై యాత్మావలంబనవృత్తి యుదయించుట యవసరంబయిన విధము వర్తమానపరిస్థితులు సువ్యక్తము చేసినవి.

గోకలేకాలమునందే దాదాభాయి నౌరోజి కలకత్తా కాంగ్రెసునందు స్వరాజ్యధ్వజమును స్థాపించెను. స్వరాజ్యసిద్ధి కాత్మావలంబనమే మూలసాధనమను భావము వంగదేశ విభజనానంతరము ప్రజాహృదయమునం దంకురించెను. ఆయంకురములను పోషించుటకు లోకమాన్యతిలకు మహారాజు తనజీవితమును సమర్పించెను. వంగయువజనవర్గము స్వరాజ్యమును పాశ్చాత్యప్రవృత్తి కనురూపమైన హత్యలమూలమునను దౌర్జన్యపద్ధతులసాధనమునను నుపార్జించుట కుపక్రమించినది. నిర్లేపత్వాయత్తమైన భారతహృదయమునకు యువజనహృదయోద్రేకము మహాస్పందనమును కలిగించినది. భారతహృదయమును స్వదేశాభిమాన మావహించినది. స్వరాజ్యప్రాప్తి కాత్మావలంబనమే శరణ్యమని భారతహృదయము కనుగొనినది. భారతహృదయభావమును లోకమాన్యుడు స్వీయచరిత్రయందును కర్మయోగశాస్త్రమునందును బ్రతిపాదించెను. స్వరాజ్యము భారతీయజన్మస్వత్వమని సింహనాదము నిరంతరమును జేయుచు మిత్రుల తిరస్కారమునకును శత్రువుల పరిహాసములకును అధికారుల దండనమునకును బాల్పడి ఆత్మావలంబనయోగమహిమను భారతజాతి కుపదేశించి బాలగంగాధరతిలకు లోకమాన్యతను బడసెను. శ్రీకృష్ణులు కురుక్షేత్రమునందు మహాయోగప్రభావమును విశదముచేసి విజయుని సమ్మోహమును బాపి యోగారూఢుని జేసినవిధమున తిలకు మహాశయుడు కర్మయోగము నుపదేశించి భారతహృదయ సమ్మోహమును బాపెను. భారతీయులను "ఉత్తిష్ఠ జాగ్రత నిబోధత"యని సంబోధించెను. కర్మయోగ

మునకును ధర్మారాధనమునకును సనాతనం బైన భాగవతధర్మమునందు సమన్వయముచేసి యోగరహస్యమును వ్యక్తముచేసెను.

ప్రపంచ ప్రవృత్తియందు సృష్టిస్థితిలయములు మూఁడును సువ్యక్తముగ నున్నవి. సృష్టి విలయమును విలయము సృష్టిని దివారాత్రముల రీతిని ననుగమించుచు ప్రపంచవికాసమునకు దోడ్పడుచున్నవి. విలయము వికాససాధనంబైనను మహాకంపమును భీషంతుల హృదయములందును గలుగజేయుచున్నది. కర్మక్షేత్రమునందు హింసాహింసల ధర్మరహస్యమును నిర్ణయించుట గహనము. ధర్మావ్యాధోపాఖ్యాన మీధర్మసూక్ష్మమును విశదముచేయుచున్నది. ధర్మవ్యాధునకు మాంసవిక్రయము జీవనసాధనంబుగ నుండినను ధర్మచ్యుతి గలుగలేదు. ధర్మాధర్మవేదియైన ధర్మవ్యాధుఁడు నిరంతరవేదాధ్యయన పరాయణుం డైన బ్రాహ్మణునకు ధర్మరహస్యమును తెలిపి కృతార్థుని జేసెను.

ఆ. వినుమహింస ధర్మ-వితతి కెల్లను మేటి
యదియు సత్యయుక్త-మైన వెలయు
ననఘ శిష్టచరిత-లందు సత్యము కడు
నధిక మనిరి శ్రుతుల-నరసి బుధులు.—భా. అ.

ధర్మాచరణమునందు హింసాహింసల స్వభావస్వరూపములను నిర్ణయించి స్వరాజ్యమహాసంకల్పమును జేయుటకు విధానమును గీతారహస్యమునందు లోకమాన్యుఁడు వ్యాఖ్యానముచేసెను. స్వాత్మోద్ధరణమునకు స్వాత్మయే సాధనము గాని పరావలంబనము సాధనము గాదు. జాతీయమహాసభ చిరకాలము పరావలంబన సాధనమునను సక్రమాందోళనమార్గమునను జాతీయ వ్యక్తిత్వమును స్థాపించుటకుఁ బ్రయత్నించినది. కాని ప్రయత్నములకుఁ దగిన ప్రతిఫలము గలుగలేదు. నవయువజనవర్గము పరసంహార సాధనమునను పరావలంబనమును నిర్మూలముచేయ దలపెట్టినది. తిలకు మహాశయుడు పరావలంబనదృష్టిని నిర్మూలము చేయుటకాత్మావలంబనధర్మమును బోధించెను. స్వధర్మసాధనమైన స్వరాజ్యసంకల్పమును ప్రజల కుపదేశించెను. ధర్మసంకల్పము ధర్మసాధనమునకు బీజ మని యుపదేశించి ఆత్మావలంబనధర్మమును భారతజాతీయహృదయమునందుఁ బ్రతిష్ఠించెను. ఫలాపేక్ష లేని కర్మయోగము త్యాగమునకు బీజము. ఫలాపేక్షావిరహిత మైన కర్మయోగము ధర్మాధర్మస్వభావరహిత మై మోక్షసాధనం బగుచున్నది. భాగవతధర్మస్వరూపమైన కర్మయోగము పరమార్థసిద్ధికి సాధనం బని బోధించి ప్రజాహృదయమునందు మహాసంచలనమును గలుగజేసి ప్రజాహృదయసింహాసనము నధిష్ఠించెను. విశుద్ధసంకల్పము హింసారూపమునఁ బరిణమించినను, ధర్మచ్యుతి గలుగఁజాలదు. అపవిత్రసంకల్ప మహింసారూపమున నంతము నొందినను ధర్మహాని గలుగుచున్నది. యువజన హృదయము స్వరాజ్యసిద్ధికి పాశ్చాత్యచరిత్ర లుపదేశించిన మార్గము నవలంబించుటకు నడుకట్టినది. స్వాతంత్ర్యప్రాప్తికి గ్రేటుబ్రిటను ఇటలి ఫ్రాన్సు రుష్యాదేశములందు పరివర్తనము గలిగినది. బ్రిటీషుప్రజలు మొదటి చార్లెసును రాజ్యభ్రష్టుని జేసి శిరమును ఖండించిరి. ఫ్రాన్సు రుష్యారాజ్యములు రాజకుటుంబములను రూపుమాపినవి. భారతయువజనహృదయమును పరిచితమైన లక్ష్యములుగాని పరివర్తనమార్గమునకుఁ బూనుకొనినది. లోకమాన్యుఁడు భారతహృదయమునందు సహజమైన సనాతనధర్మ నిరీక్షణమును బునరుద్ధారణముచేయఁ బ్రయత్నించెను. ఆలక్ష్యమే నిష్కామకర్మయోగము. పాశ్చాత్యసంస్కారసంభవ మైన భారతహృదయమున కీలక్ష్యము గలుగుట దుర్ఘట మైనది. ఆత్మయోగము నుపదేశించిన లోకమాన్యుని లక్ష్యము నైతము సక్రమాందోళనమును పరావలంబనమును నవిస్మయుండెను. స్వరాజ్య స్వత్త్వభావమును దృఢముగ భారతహృదయమునందు బ్రతిష్ఠించిన బాలగంగాధరతిలకు పరమపదమున కేగినను నా మహాసీయుఁడు ప్రతిష్ఠించిన స్వరాజ్యబీజములు మహావికాసమును బొందుచున్నవి. గాంధిమహాత్ముఁడు స్వరాజ్యబీజముల నాత్మబలసాధనమున ఫలవంతము జేయబూనిన విధమును గత సంవత్సర జాతీయమహాసభావ్యవహారములు వ్యక్తము చేయుచున్నవి.

జాతీయమహాసభ

మానవులకు కార్యసిద్ధి కాంతరంగిక సాధనము ప్రధానసాధనముగ నున్నది. మహానుభావులు మహాతపమును జేసి మహాఫలములను బడసినవిధమును పురాణేతిహాసములు దివ్యముగ బోధించుచున్నవి. ఆదినుండియును స్వరాజ్యప్రాప్తికి జాతీయమహాసభ బహిరంగ సాధనములందు లక్ష్యమును నిలుపుచుండెను. పెద్ద గురు నాయకులు సభావేదికలందు గంభీరోపన్యాసములను జేయుచు పరిపాలన వికాసమును గోరుచుండిరి.

ఉన్నతోద్యోగములు ఆయుధశాసనసంహారము, భూమిశిస్తు, అధికారవిభజనము మొదలగు బహిరంగసాధనములు లక్ష్యములుగ నుండెను. లక్ష్యముల కనురూపముగ మోర్లేమింటోసంస్కరణములు మోంటుఫర్డు సంస్కరణములు చేయబడెను. సంస్కరణముల వెంటను నిర్బంధశాసనములును పుట్టుచుండెను. యుద్ధానంతరము బ్రిటీషు ప్రభుత్వము ప్రసాదించిన సంస్కరణశాసనము బ్రిటీషు హృదయమును విశదముచేసినది. మాటలయం దొకటి చేతలయం దొకటి యనురాజనీతి సంస్కరణములందు సార్థకమైనది. పంజాబు హత్యలు భారతీయుల నిస్సహాయస్థితిని విశదముచేసినవి. ముప్పదికోట్ల ప్రజలను డయరులు ఓడ్వయరులు యథేచ్ఛగ నవమానపఱుపగలరు. ప్రజల నవమానపఱచిన డయరును యూరపియనులు బహూకరించిరి. కాంగ్రెసు సభ్యులు గోరిన విధమున ప్రభుత్వమీ క్రూరాత్ములను దండింపలేదు. ప్రభుత్వము ప్రజాభిప్రాయమును నిర్లక్ష్యము చేసెడి విధమును పంజాబువధలు విస్పష్టము చేసినవి. జాతీయ మహాసభ సంపూర్ణముగ నాత్మావలంబన ధర్మము నవలంబించుటకు నిర్ణయించినది. సంస్కరణము లొడగూర్చెడి మిథ్యాస్వాతంత్ర్యమును జాతీయ మహాసభ గ్రహించినది. జాతీయ మహాసభ భారతీయుల జన్మస్వత్వమును ప్రకటించుటకు బూనుకొనినది. ఆంతరంగిక సాధనమునుపదేశించినది. కలకత్తాయందు గూడిన యవసరజాతీయ మహాసభయందు శాసనసభా బహిష్కారము నిర్ణయింపబడినది. మహాసభయం దామోదితమైన తీర్మానము ప్రజాహృదయమును విశదము చేసినది.

ఖిలాఫత్ సమస్యా సందర్భమున, భారతదేశ మహమ్మదీయుల యెడల చేయవలసిన, తమ విధాయకకృత్యమును భారత సామ్రాజ్య ప్రభుత్వములు తప్పెను. ముఖ్యమంత్రి గారు, తమ వాగ్దానమును చెల్లించుకొనలేక పోయిరి. కాబట్టి మహమ్మదీయులు కాని వారుగూడ సక్రమమైన పద్ధతులమీద, తమ మతమునకు గల్గిన ఆపత్తును పోగొట్టుటకు ప్రయత్నము చేయుచున్న మహమ్మదీయ సోదరులకు సహాయము చేయవలెను. పై రెండు ప్రభుత్వములవారును పంజాబులో నమాయకులైన ప్రజలను రక్షించుటకును మిక్కిలి మోటుతనముగా ప్రవర్తించునట్టియు నేరస్థులైనట్టియు, అధికారులను రక్షించుటకును, నిరాకరించిరి. మరియు అధికారుల నేరములకు బాధ్యుడనని ఒప్పుకొనిన, సర్ మైకేలు ఓడ్వయర్ గారిని నిర్దోషిగా నిర్ణయించిరి. ప్రభువులసభలోను కామన్సుసభలోను జరగిన చర్చయందు భారతీయప్రజలయెడల సానుభూతిని చూపలేదు.

పంజాబులో నవలంబింపబడిన, భయంకర కార్యములను బలపఱచిరి. ఇటీవల ప్రచురింపబడిన రాజప్రతినిధిగారి, ప్రకటనవలన ఖిలాఫత్ పంజాబుల విషయములను గురించి, ఇసుమంతైనను పశ్చాత్తాపమును జూపినటుల కనబడలేదు. కాబట్టి పై రెండు నేరములందును ప్రభుత్వమువారు తగిన న్యాయమును చూపనిచో భారతీయులు తృప్తినొంద జాలరనియు భావికాలమున నిట్టి దురంతములు జరుగకుండుటకును, జాతీయగౌరవమును, నిలువబెట్టుకొనుటకు స్వరాజ్య స్థాపనమే తగినసాధన మనియు, ఈ సభవారు అభిప్రాయపడుచున్నారు. పై నేరములకు, ప్రతిఫలము కలుగునంతవఱకు, స్వరాజ్యము స్థాపించువఱకు, క్రమాంతరపద్ధతులపై శాంతియుత మగు సహాయనిరాకరణావలంబనము తక్క భారతీయులకు వేరొకమార్గము లేదనియు, ఈ సభవారు అభిప్రాయపడుచున్నారు.

(అ) బిరుదములను, గౌరవపదవులను, విసర్జించి సర్కారు పాఠశాలలను, న్యాయస్థానములను, శాసనసభలను బహిష్కరించి యుద్యమమును జయప్రదము గావింపవలెనని, యీ సభవారు కోరుచున్నారు.

(ఆ) సర్కారువారు గావింపు, దర్బారులను విందులు మున్నగు వానిని బహిష్కరింపవలెను.

(ఇ) ప్రభుత్వమువారి పాఠశాలలకు బాలురను పంపుట మానివేసి జాతీయపాఠశాలలను నెలకొల్పవలెను.

(ఈ) బ్రిటిషు న్యాయస్థానములను బహిష్కరించి పంచాయతుల మూలమున వివాదములను పరిష్కరించుకొనవలెను.

(ఉ) మెసపొటోమియాలో గుమస్తాలుగా గాని; సైనికులుగాని, పనిచేయగూడదు.

(ఊ) శాసనసభలకు అభ్యర్థులు బహిష్కరింపవలెను. జనులెవ్వరిని ఎన్నుకొనగూడదు.

(ఎ) విదేశవస్తువుల బహిష్కారము గావింపవలెను.

(ఏ) సహాయనిరాకరణము శిక్షణక్రమముగా భావించి స్వదేశీవ్రతము ననుష్ఠింపవలెను. దేశమున బట్టలు నేయుటకు వీలు కలుగుటకై స్వగృహముల భారతీయులు నూలువడుకుటను నేర్చుకొనవలయును.

అయిదువేల ప్రతినిధులు 20 వేల సభ్యులు గల మహాసభ చేసినతీర్మానము ప్రభుత్వహృదయమునందు సంచలనమును గలుగజేయలేదు. భేదోపాయమునే ప్రభుత్వవర్గ మధికారసంరక్షణమునకు బూనుకొనినది. అవసరజాతీయ మహాసభాభిప్రాయమున కనురూపముగ నియోజనవర్గము నియోజనములను బహిష్కరించినది. ఎన్నికలందు 100-కి 10 వంతున నియోజకవర్గము పాల్గొనుట ప్రజానిశ్చయమునకు నిదర్శనము. సుప్రసిద్ధ జాతీయనాయకు లభ్యర్థిత్వమును వదలుకొనిరి. మితవాదులు ప్రభుత్వపక్షావలంబనులు సులభముగ విజయమును బొందిరి. అధికారవర్గము మితవాదులను

ప్రభుత్వావలంబనములను సత్కరించినది. మితవాదనాయకులు సురేంద్రనాథబెనర్జిగారు సర్ బిరుదమును బొంది మంత్రిపదవిని బడసిరి. అధికారవర్గమునకు మితవాదులకు ప్రతిఘటకులకు సంయోగముగలిగినది. మితవాదులు దేశావసరసమయమునందు నిరంకుశాధికారవర్గమునకు బలమునొసంగి నిరంకుశాధికారసంరక్షణమును జేసిరి. ఈ సంయోగ మసహాయోద్యమవ్యాపనావసరమును వ్యక్తముచేసినది. ప్రజాభిప్రాయమును నాగపురమునందు గూడిన జాతీయమహాసభ వ్యక్తముచేసినది.

నాగపురమహాసభ

నాగపురమహాసభ యన్వర్థముగను ప్రథమ జాతీయమహాసభ. భారతజాతీయసంయోగము స్థిరముగఁ బ్రతిబద్ధమైజాతీయబలము వ్యక్తమైనది. ముప్పది వేల ప్రతినిధులు ప్రేక్షకులు సభనలంకరించిరి. సభ్యుల స్వాతంత్ర్యస్వభావము ప్రశాంతస్వభావము భారతజాతీయ హృదయస్వరూపమును విశదముచేసినవి. సభాసమావేశములందు చిరకాలపరిచితము లైన ముఖము లదృశ్యము లైనవి. పండిత మదనమోహన మాలవీయుఁడు జిన్న కపర్ది సభ నలంకరించిరి. ఇంగ్లాండునుండి బెజ్‌స్పూరు ఆల్రెఫ్డ్ నైట్, కర్నలు వెడ్జివుడు వచ్చియుండిరి. బెజెంటమ్మగారు జాతీయమహాసభకు జాతీయలక్షణము మహాసభలక్షణము లేదని సభకు విముఖత్వమును జూపిరి. జిన్నా వెడ్జివుడు గార లారంభమునుండియును మందగమనము సక్రమాందోళనము బ్రిటిష్ సాహచర్యము సాధనములని ప్రతిపాదించిరి. మాలవీయుఁడును నయోక్తులను భయోక్తులను వారివాదమునే బలపఱచెను. మాలవీయుని విశుద్ధజీవనము మధురసంభాషణము శాంతస్వభావము సభ్యులదృష్టి నాకర్షించినను వారిభావములు కటువుగఁ గన్పించెను. మదనమోహనాస్త్రము శక్తిహీనమైనపు డితరాస్త్రములు నిరుపయోగములు. భారతభూమియందు పండిత మదనమోహనమాలవీయునకు గల మంచిప్రతిష్ఠ వర్తమానకాలమునందు క్షీణించినది. పరమావమానకరమైన పంజాబు హత్యలు ఖిలాఫతు సమస్య సారరహితములైన రాజ్యాంగసంస్కరణములు ప్రజాహృదయమునందు మహాసంచలనమును గలిగించినవి. ప్రజలకు స్వరాజ్యసంపాదనమునందు గల పట్టుదల గాఢమైనది. గాంధిమహాత్ముని వజ్రసంకల్ప మీవిషయమును వ్యక్తముచేయుచున్నది.

గాంధిమహాత్ముఁడు

లోకమాన్యతిలకు మహానుభావుఁ డస్తమించిన సమయము భారతజాతీయజీవనమునందు మహాసంధి సమయము. సంగ్రామము భారతహృదయమునందు స్వాతంత్ర్యాంకురములను వికసింపఁజేసినది. సంగ్రామసమయమునందు భారతభూమి చూపిన త్యాగ మేయితరసామ్రాజ్యాంతర్భాగమును జూపియుండలేదు. రణరంగములందు 16, 00, 000 భారతీయులు పాల్గొనిరి. భరతవర్షసంపదలు మిత్రమండలి విజయమునకప్రతిహతముగ వినియోగింపఁబడినవి. నూటయేఁబదికోట్ల రూప్యములు సమర్పింపబడినవి. మహాఖండస్వరూపమున కనురూపమైన స్వారాజ్యసంస్థాపనలు వినిర్మితము లగు నను నాశాపాశములు భారతహృదయమును సంపూర్ణముగ నావరించియుండెను. సంకుచితములైన మోంటుఫర్డు సంస్కరణవిధానములు భారతహృదయము నావరించిన యాశాలతలను శోషింపఁజేసినవి. తియ్యనిమాటలు కాఠిన్యకార్యములు బ్రిటీషురాజనీతియని స్థిరపడినది. క్రూరకార్యములను జేసిన డయరును యూరపియనులు సత్కరించిరి. ప్రభుత్వము దండింపఁబూనుకొనకుండెను. యథేచ్ఛగ భారతీయులనిందింప నాటంకపడకుండెను. సర్ మైకెలు ఓడ్వయరు యథాప్రకారము నిందాప్రవాహమును ప్రవహింపజేయుచుండెను అమృతసరసమావేశసమయమునందు గలిగిన విషమపరిస్థితులకు నాగపుర సమావేశ సమయమున కేవిధమైన నుపశమనము గలుగలేదు. కాంగ్రెసు సభ నిర్ణయించిన ప్రతీకారమునైనను ప్రభుత్వ మవలంబించియుండలేదు. మీదు మిక్కిలి ప్రభువులసభ పంజాబుహంతకులను మహాధీరులని పొగడినది. స్వస్థలమునందుగల యవమానమె పరస్థలములందును భారతజాతికి స్థిరపడినది. ఫిజిద్వీపములందు భారతీయులు పరమావమానములకు బాలైరి. నిర్బంధప్రవాసములు హత్యలు దౌర్జన్యములు భారతీయులకు సంప్రాప్తములైనవి. దక్షిణాఫ్రికానుండి భారతీయులను స్వచ్ఛందమిమను స్వస్థలప్రవేశమును జేయించుటకు యూరపియనులు దలపెట్టిరి. తూర్పుఆఫ్రికాయందు భారతీయులకు ప్రత్యేక నివాసస్థలములను గల్పించుటకు బ్రయత్నములు జరుగుచున్నవి. ఆస్ట్రేలియా కనడాదేశములందు భారతీయులకు ప్రవేశమే దుర్లభము. బ్రిటీషుసామ్రాజ్యాంతర్భాగములందును "స్వస్థలములందును భారతీయులకు దాస

నది. విద్యాలయములం దార్యమతనిరసనము క్రైస్తవమత ప్రశంస పరిపాటి యైనవి. అధ్యయనమునందు బ్రహ్మవిద్యాచింతనమే యనవసరంబైనది. విద్యాప్రవృత్తి యంతయును నుద్యోగలాభమున కేర్పడినది. జీవనప్రవృత్తి యంతయును నాధ్యాత్మికచింతనాశూన్యమై యాధిభౌతికలాభమయ మైనది. బ్రాహ్మణులకు బ్రాహ్మణవృత్తియందు భుక్తియును గౌరవమును దూరములైనవి. ఉద్యోగములందు భుక్తియును గౌరవమును గలిగినవి. ఈ భావములకు పాలకవర్గము స్వప్రయోజనములకై ప్రోత్సాహము నొసంగి పోషించినది. ఆంగ్లేయులు రాజ్యవ్యాపారనిర్వహణమునకు వారు నిర్ణయించిన లక్షణములు గలవారిని నియోగించిరి. వృత్తులు వసతులు భూములు లేని బ్రాహ్మణులు సేవకావృత్తియందుఁ జేరి వారి బుద్ధికౌశలమును రాజ్యాంగములందుఁ జూపి ధనగౌరవములను బడసిరి. ఇందు బ్రాహ్మణులు స్వయముగ బ్రాహ్మణేతరులకుఁ జేసిన యన్యాయ మేదియును లేదు. పాలకవర్గము పరీక్షలందు కృతార్థులైనవారల కుద్యోగముల నొసంగుట కుపక్రమించినది. పరీక్ష లధ్యయనసాధ్యములుగ నుండెను. వంశపారంపర్యముగ అధ్యయనాభ్యాసము గల బ్రాహ్మణులు పరీక్షలందు సులభముగఁ గృతార్థులై యుద్యోగముల కర్హతను గడించిరి. ఆంగ్లవిద్యావిధానము, ఆంగ్లపరిపాలనవిధానము, ఆంగ్లసంసర్గము గలుగఁజేసిన పరిస్థితులకు బ్రాహ్మణులు బాధ్యులుగ నెంచఁబడిరి. ఆంగ్లవ్యాపారము దేశమును స్వతంత్రవృత్తిశూన్యము చేసినది. ఆంగ్లరాజ్యనీతి దేశమును శౌర్యశూన్యము చేసినది. సామాన్యరాజ్యము లంతరించినవి. నిలిచియున్న జమీనులు సంస్థానములు ప్రతిభారహితములై అధికారాధీనము లయినవి. దుర్నిరీక్ష్యమైన క్షాత్రతేజము కృశించి తేజోహీన మైనది. శస్త్రోపజీవనము నశించి శౌర్యప్రతాపములు క్షీణించినవి. చేతిపనులు తఱిఁగి ప్రజలు వృత్తివిహీనులైరి. శ్వేతముఖుల యధికారప్రతిభ యవ్యవహితముగ సాగినది. పదిలక్షల రాబడి గల సంస్థానాధిపతికి సామాన్యాధికారికిఁ గల ప్రతిభ గలుగకున్నది. ఇట్టిపరిస్థితులందు సకలవర్ణముల దృష్టియును నుద్యోగములమీఁదను బ్రసరించినది. బ్రాహ్మణేతరులందు సహజముగ స్పర్ధ గలిగినది. అధికసంఖ్యాకులైన బ్రాహ్మణేతరు లధికముగ నుద్యోగముల నపేక్షించుట సహజ మైనను వర్తమానపరిస్థితులకు బ్రాహ్మణులు మాత్రము నిందార్హులు గారు.

బ్రాహ్మణేతరసంఘములందు విద్యాప్రవృత్తి వ్యాపించిన కొలఁది వారిసంఘమునం దుద్యోగవ్యాపనమును గలుగఁగలదు. కేవలము జనసంఖ్యయే యుద్యోగబాహుళ్యమునకు లక్షణముగఁ బరిగణించిన పంచమసంఘమును నుద్యోగలాభమునకుఁ బ్రతిబంధకము గాఁగలదు. అధికసంఖ్యాకులైన బ్రాహ్మణేతరులు రాజ్యాధికారమును గలిగి వికసింపఁగోరుట ధర్మమైనను బ్రాహ్మణపతనము బ్రాహ్మణేతరసంఘాభ్యుదయమునకుఁ బ్రయోజనము గాదు. ఆదికాలమునుండియును బ్రాహ్మణులు రాజ్యములను సంపదలను నాసింపకను రాజులను శ్రీమంతులను నాశ్రయించుచు భిక్షాటనమును జేయుచు జీవయాత్రను గడపుచుండిరి. వసిష్ఠుఁడు ధౌమ్యుఁడు చాణక్యుఁడు విద్యారణ్యుఁడు రామదాసు తిక్కనామాత్యుఁడు సమర్థులయ్యును రాజ్యముల కాసపడలేదు. పంచాఙ్గశ్రవణమైనను నవసరములేని కాలమునందు బ్రాహ్మణులకు భిక్షాటనమయినను సంభవము గాకున్నది. గుణకర్మలబ్ధమైన వృత్తిశీలసంస్కారములేని బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులు ఉద్యోగవృత్తియందు లక్ష్యమును నిలిపిరి. ఈ యుద్యోగలక్ష్యము మిత్రభేదమున కనుకూలముగ నుండెను. వెంట్లండు ప్రభువు వారి యనుచరులు బ్రాహ్మణద్వేషమును బెంపొందించిరి. అధికారుల మిత్రభేదము స్వప్రయోజనమునకు నిరుపయోగ మైనను దేశానర్థములకు మూలమైన విద్వేషమునకు సాధన మైనది. అధికారులు సంకల్పించిన యధికారసంరక్షణతంత్రము నిరుపయోగ మయినది. సంస్కరణశాసన మితరరాష్ట్రములందు వలె వ్యాపనమునకు వచ్చినది. ద్విరాజ్యాంగశాఖ ఏర్పడినది. బ్రాహ్మణేతరనాయకులు మంత్రిపదవులను బడసిరి. ఉద్యోగలాభ ముద్యోగాశను ప్రవర్ధమానము చేసినది. వేలకొలఁది సంవత్సరము లేకదేశమునందు సోదరులవలెఁ గలిసి జీవయాత్రను గడపిన సంఘములందు సమష్టిదృష్టి పోయి విభాగదృష్టి గలిగినది. పాశ్చాత్యపరిపాలనము పాశ్చాత్యాధికారవర్గమునందు ప్రబలిన ధనాధికారాభిమానమును భారతీయుల హృదయమునం దుదయింపఁ జేసినది. అధికారాభిమాన ముద్యోగతృష్ణగఁ బరిణమించుచున్నది. ఉద్యోగతృష్ణ పూరణమగుట యసంభవము. ఉద్యోగాభిలాష సంఘసంఘమునకును ప్రాకుచున్నపుడు కలహబీజములు స్థాపితము లగును గాని సాహచర్యబీజములు వర్ధిలవు. ఉద్యోగములు తాత్కాలికముగ నొకసంఘము

నకు సంతృప్తిని గలుగఁజేసినను వేఱొకసంఘమున కసంతృప్తిని గలుగఁజేయుచుండును. ఒకనికిఁ బ్రయోజనకరమైనను వేఱొకనికి నష్టదాయకముగ నుండును. హీనస్థితియందున్న పంచములవలె హీనస్థితియందున్న బ్రాహ్మణులును సంఘసౌభాగ్యమున కాటంకముగ నుందురు. బ్రాహ్మణబ్రాహ్మణేతరులు వారివారి సంస్కారములకుఁ దగిన వృత్తుల నవలంబించుచు స్వప్రయోజనములను విసర్జించుచు దేశప్రయోజనములకై వారిశక్తిసంపదలను వినియోగించి సకలసంఘముల సౌభాగ్యమును బెంపొందించుటకు పాటుపడుదురుగాత! నవశక్తి యనంతరూపములను బ్రపంచమునందు విహరించుచున్నది. వర్ణాశ్రమధర్మములు మాయమగుచున్నవి. జాతులును నంతర్జాతులును స్వయంవ్యక్తిత్వమును బ్రకటించుచున్నవి. ప్రాతసిద్ధాంతములు నవాకృతిని దాల్చుచున్నవి. ధనాభిమానము కులాభిమానము విద్యాభిమానము అధికారాభిమానము ప్రతిభను గోల్పోయినవి. సర్వసమానత్వభావము స్థిరస్థాపిత మగుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ప్రజలు సమష్టిబలమును సకలవ్యవస్థలకును సమన్వయము చేయుటకు నమకట్టుచున్నారు. దంభము పటాటోపము భోగభాగ్యములు పరమార్థములుగఁ బరిణమించుచున్నవి. మానము నిగ్రహము శీలము విరాగము పరమానర్థములుగఁ బరిణమించుచున్నవి. ఈ ప్రళయావస్థయందు బ్రాహ్మణులు బ్రాహ్మణేతరులు వినాశసాధనములైన వైరమును క్రోధమును మాని ధర్మార్థమైన సమగ్రజీవనప్రవాహమునకు వారి సంయుక్తబలమును విజ్ఞానమును వినియోగించి ధన్యవాదములను బడయుదురుగాత!

ఆంధ్రరాష్ట్రము

ఆంధ్రదేశము స్వయంవ్యక్తిత్వమును గలిగి భారతజాతీయజీవనప్రవాహమునకు బలవేగమాహాత్మ్యములను గలుగఁజేయుట కాత్మయోగమునకుఁ బూనుకొనుచున్నది. వ్యక్తివికాసము సమష్టిప్రకాశము నవయుగధర్మములు. స్వయంవ్యక్తిత్వముగల పదార్థముల యవ్యవహితయోగభావము విశ్వస్వరూపము. పరమాణువులు మహామేరువులు విశ్వస్వరూపమునం దవ్యవహితయోగమును గలిగియున్నవి. సకలపదార్థములు మహాతత్త్వానుసంధానమునకు నిదర్శనములు. స్వల్పరాజ్యములు సామ్రాజ్యములు స్వల్పజాతులు మహాజాతులు స్వల్పకార్యములు మహాకార్యములు విశ్వయోగమునకు సాధనములు. స్వల్పమహార్థములు పరార్థప్రతిపత్తికి ప్రతిబంధకములైనను భావార్థప్రతిపత్తికి ప్రతిబంధకములు గావు. మహాభారతప్రతిపత్తి కంతర్జాతీయప్రతిపత్తియె సాధనముగ నున్నది. ఆంధ్రద్రవిడకర్ణాటకమహారాష్ట్ర వంగమాగధ పాంచాలఘూర్జరాది జాతుల ప్రత్యేకప్రతిపత్తి భారతజాతీయ మహాప్రతిపత్తికి సాధనంబులగుచున్నవి. ఆంధ్రులు ప్రాచీనకాలమునం దసాధారణమైన ప్రతిభను బడసి భారతసంస్కారనిర్మాణమునకుఁ దోడ్పడిరి. శాలివాహనుఁడు, అమరావతిస్తూపము, ధరణికోటవిద్యాలయము, విద్యారణ్యులు, కృష్ణదేవరాయలు ఆంధ్రభారత భాగవతములు వారిప్రతిభకు నిదర్శనములు. కాలాంతరమున నాంధ్రహృదయమునందు స్తంభనము గలిగినను చైతన్యమవ్యవహితముగఁ బ్రవహించుచుండెను. నవయుగమునం దాంధ్రహృదయచైతన్యమునం దుత్తేజనము గలిగినది. ఆత్మస్వరూపమును సందర్శించి యాత్మోపలబ్ధిని బడయుటకనుతాపముదయించినది. స్వభాష స్వదేశము స్వధర్మము నిజస్వరూపసందర్శనమునకు సాధనంబులైనవి. ఆంధ్రజాతీయకళాశాల ఆంధ్రభాషాభిమానము స్వదేశోద్యమము స్వజాతీయయోగమున కుపయోగపడినవి. ఆంధ్రయోగసిద్ధి కాంధ్రోద్యమము మహాసాధనముగ గ్రహింపఁబడినది. ఆంధ్రమహాసభలు గూడినవి. ఆంధ్రవ్యక్తిత్వమును విశదముచేసినవి. ఆంధ్రరాష్ట్రనిర్మాణావసరమును ప్రతిపాదించినవి. స్వరాజ్యస్థాపనమునకు భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణావసరమును మోంటుఫర్డు సంస్కరణనివేదిక ప్రతిపాదించినది. నాగపురము జాతీయస్వరాజ్య మహాసభ భరతఖండమునందు భాషాధారికభాగములను నిర్దేశించి స్వరాజ్యవిధానమును ప్రతిపాదించినది. ఆరంభమునం దపహాలకుఁ గారణంబైన యాంధ్రోద్యమతత్త్వము సర్వజనాంగీకృతమై జాతీయమహాసభాశీర్వాదములను బడసినది. ఆంధ్రులసంకల్పము సఫల మగుట కాంధ్రోద్యమసిద్ధాంత మంగీకృత మైనను మహత్తర మైన కార్యకలాపము జరుగవలసియున్నది. ఆంధ్రమహాజనులు పక్షములను భేదములను స్వప్రయోజనములను బరిగణింపకను నాంధ్రయోగసిద్ధి కవసరమైన యాంధ్రరాష్ట్రసంపాదనమును వెంటనే చేసి గమ్యస్థానమును చేరుదురుగాత!

గత సంవత్సర మాంధ్ర చరిత్రమునందు ప్రముఖముగ నుండఁగలదు. ఆంధ్రుల కున్నతోద్యోగములు లభించినవి. బి. యన్. శర్మగారు భారత ప్రభుత్వమునందు వ్యవసాయాంగమంత్రిగను వేపా రామేశము పంతులుగారు న్యాయమూర్తిగను నియమింపబడిరి. రావుబహద్దరు కూర్మా వేంకటరెడ్డి నాయఁడుగారు దివానుబహద్దరు పానుగంటి రామారాయనింగారు సుబ్బరాయులు రెడ్డిగారు మంత్రులుగ నియమింపబడిరి. ఉద్యోగాభిమానులకీయుద్యోగములు సంతృప్తిని గలుగఁ జేయఁగలవు. స్వజాతీయజీవన విధానమునం దాంధ్రదేశము చూపిన త్యాగము సాహసధైర్యములు భారతజాతీయదృష్టి నాకర్షించినవి. అవసరజాతీయమహాసభ నిర్ణయించిన విధమునను అసహాయోద్యమవ్రతాచరణమునం దాంధ్రదేశము ముందంజ వేసినది. దేశభక్తుఁడు కొండ వేంకటప్పయ్య పంతులుగారు శాసనసభాసభ్యత్వమును సభ్యర్థిత్వమును వదలుకొనిరి. వేంకటప్పయ్యగారు విల్లింగ్డను ప్రభువునకు వ్రాసిన లేఖ పంతులుగారి స్వాతంత్ర్యప్రియత్వమును విశదము చేయుచున్నది. న్యాయవాదులు వృత్తులను విసర్జించిరి. విద్యార్థులు విద్యాలయములను విడిచిరి. దేశమునం దంతటను జాతీయవిద్యాలయములు స్థాపింపఁబడినవి. పండితులు కవులు గాయకులు స్వరాజ్యవిజయమును గాంధి విజయములను గంభీర మధుర గానమును జేయుట కుపక్రమించిరి. పాటలు పద్యములు నాటకములు ప్రజాహృదయమునందుఁ గలిగిన మహాప్రబోధమును విశదము చేసినవి. గాంధి మహాత్ముఁడు భారతనాయకులు విజయవాడకు వేంచేసిన సమయమునం దాంధ్రలోకము చూపిన పరమోత్సాహ మసహాయోద్యమవిజయలక్షణములను బోధించినది. లక్షలమంది స్వరాజ్యయాత్రికులు గూడ సమావేశ మైరి. శుద్ధ స్వదేశవస్త్రములను ధరించిరి. కృష్ణవేణీజలావగాహము చేసి భజనలను జేసిరి. పాటలను బాడిరి. కానుకల నర్పించిరి. సంబోధనలను జేసిరి. విజయవాడ మహాసమావేశ మాంధ్రనిజస్వరూపమును భారత భూమికి వ్యక్తము చేసినది. అసహాయోద్యమతత్త్వము నాంధ్రహృదయమునకు సువ్యక్తమైన విధమును ప్రశాంతమైన దేశస్థితి వ్యక్తము చేసినవి. విజయవాడ సమావేశ నిర్ణయమున కనురూపముగ దేశమునందు మూలమూలలను స్వరాజ్యప్రచారవిధానములు వ్యాపించుచున్నవి. స్వరాజ్యచక్రములు స్థాపింపఁబడినవి. స్వరాజ్యసంఘములందు సభ్యులు చేరిరి. తిలకస్వరాజ్యనిధికి మూఁడులక్షలరూప్యములు వసూలైనవి. గాంధిమహాత్ముఁ డాంధ్రదేశమునకు జనసంఖ్యకుఁ బ్రమాణముగ 1,60,000 రాట్నములు 7,00,000 రూప్యములు 7,00,000 సభ్యులు నిర్ణయించెను. ఆంధ్రులు స్వధర్మనిర్వహణపరాయణులై స్వరాజ్యాంధ్రరాష్ట్ర సంపాదనమున కాత్మసమర్పణమును జేసి పరమార్థమును సాధింతురు గాత!

దుర్మతిసంవత్సరమునందు స్వాతంత్ర్యసంరంభము భయంకరరూపమును దాల్చుననుటకు సూచనలుగలవు. పాలకవర్గము వాగ్బంధనమునకు శాసనాస్త్రములను విచ్చలవిడిగ నుపయోగించుచున్నది. అసహాయోద్యమ సంహారమునకు పాలకవర్గము స్వజాతీయ ప్రతినిధులు విశ్వప్రయత్నములను జేయుచున్నారు. నిర్బంధములు నిరోధనములు దినదిన ప్రవర్ధమాన మగుచున్నవి. అమృతసరసమస్యకు విమోచనము గలుగలేదు. ఖిలాఫతు సమస్య భయంకరాకారమును దాల్చునని యూహింపఁదగియున్నది. జ్వాలాముఖములైన మహమ్మదీయ రాజ్యములందు మతావేశము గలుగుచున్నది. కాబూలు నుండి కాన్‌స్టాంటినోపిలు వఱకును రాయబారములు సమరసన్నాహములు జరుగుచున్నవి. తురుష్కజాతీయవాదులు అంగోరయందు సమరసన్నాహములను జేయుచున్నారు. గ్రీకురాజు మతాచార్యుల ప్రార్థనలతో తురుష్కసంహారమున కుపక్రమించుచున్నాఁడు. నవసంగ్రామాంకురములందు, క్రైస్తవమత మహమ్మదీయ మతసంరంభ స్వరూపము యూరపు ఆసియా సంరంభస్వరూపము గోచర మగుచున్నవి. రీడింగు గంధిసమావేశము సంశయములకు గారణంబైనది. శాంతిసభలు సామ్రాజ్యసభలు స్వప్రయోజనసాధనమునకు వినియోగపడుచున్నవి. జాతులు సంఘములు కులములు వర్గములు పరస్పరవినాశనమునకుఁ బూనుచున్నవి. మహాప్రళయాంకురములు గల దుర్మతియందు మహానాటకసూత్రధారుఁడు లోకమునందు శాంతిమార్గమునను ధర్మసంస్థాపనమును జేయుఁగాత!

1921 వ సంవత్సరపు ఆంధ్రదేశపు జనాభా

జిల్లాలు	1921 లోని గృహములు	1921 జనసంఖ్య			1911 జనసంఖ్య			1901	1911 కను 1921 కిని నుండు తారతమ్యము
		జనులు	పురుషులు	స్త్రీలు	జనులు	పురుషులు	స్త్రీలు	మొత్తము	
1	2	3	4	5	6	7	8	9	10
బ్రిటిషు రాజ్యము									
1 ఏజెన్సీగ్రామము ...	341,614	1,508,105	758,704	749,401	1,577,519	791,500	786,019	1,551,550	-74,414
2 గంజాము ...	393,680	1,835,684	829,541	1,006,143	1,870,826	868,928	1,001,898	1,689,754	-35,142
3 విశాఖపట్టణము ...	5[illegible]8,318	2,231,666	1,081,860	1,150,806	2,169,670	1,050,609	1,119,061	2,082,662	61,996
4 గోదావరి ...	285,867	1,471,651	719,903	751,748	1,445,957	707,702	738,255	1,286,119	25,694
5 కృష్ణా ...	396,652	2,129,763	1,061,867	1,067,896	1,997,535	994,961	1,002,574	1,744,188	132,225
6 గుంటూరు ...	351,945	1,8[illegible]8,104	912,458	897,646	1,697,551	856,665	840,886	1,490,685	110,551
7 నెల్లూరు ...	282,611	1,385,415	697,633	687,782	1,328,152	665,305	662,847	1,274,831	57,263
8 కడప ...	185,613	888,085	452,182	435,908	893,938	454,031	439,907	880,081	-5,857
9 కర్నూలు ...	189,838	915,148	463,723	451,425	935,259	471,456	463,803	872,070	-20,111
10 బళ్లారి ...	179,105	863,149	439,744	428,405	969,456	490,843	478,593	947,214	106,283
11 అనంతపురము ...	218,675	1,042,058	537,087	505,001	963,228	494,232	468,991	938,751	-78,838
12 మదరాసు ...	64,621	522,951	272,944	250,007	518,66[illegible]	266,465	252,195	509,346	4,291
13 చెంగల్పట్టు ...	250,859	1,493,216	752,994	740,222	1,496,008	705,641	700,367	1,310,106	87,206
14 చిత్తూరు ...	289,025	1,269,169	647,978	621,171	1,238,218	619,099	619,119	1,172,889	30,954

అమృతాంజనము

అన్ని నొప్పులకు వజ్రాయుధమువంటి మందు, ప్రతియింట నుండతగినది

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే

తామర తైలము

తామర - తీట - దురద మొదలగువాటికి మంచిమందు, ఒకసారి పరీక్షించిన గుణము తెలియును

రాజా - రాణి - గుర్తుగల డబ్బా 1-కి అణాలు 6 మాత్రమే

దంతచూర్ణము

పండ్లపోటుకు తీపులకు మంచిపొడుము

డబ్బీ 1-కి అణాలు 0-2-0 మాత్రమే

అమృతాంజనం డిపో, బొంబయి - మద్రాసు

నూతన సంవత్సర ప్రశంస

శతావధానులు కొప్పరపు సోదరకవులు

సీ. నీలాంబుదారామ కేళీమరాళమై
సామేన శంకరస్వామి వెలయఁ,
పగలు రాతిరిసేయు భద్రతాటంకముల్
దరహాసరుచి ధగధగ వెలుంగ,
త్రయ్యంతవేణి పద్మజురాణి హరిరాణి
చెలికారమునఁ గెలంకుల మెలంగ,
కెంగేలి రాచిల్క క్రీడార్థ మెసఁగేఁగి
ప్రణవాక్షరార్థ ముపన్యసింపఁ,
గీ. గప్ర ముక్తాఫలప్రాయ గగనవాహి
నీ దయః కణపఙ్క్తి వం దే యటంచు,
విఘ్నపతి సేచన మొనర్ప విశ్వభరణ
దీక్షఁ గయికొన్న దేవి కిదే నమస్సు!

సీ. శ్రీ చిరాయుశ్శుభ స్థితి ధాత యిచ్చి ని
రామయానంద మబ్జాప్తుఁ డొసఁగి
బహుకళా సౌభాగ్య మహిమఁ జంద్రుం డిచ్చి
సకలవిద్యలు సరస్వతి యొసంగి
ధనమహోన్నతలను ధననాయకుం డిచ్చి
యిష్టభోగములు శచీశుఁ డొసఁగి
స్తుత్య సంతాన సంతోషంబు గురుఁ డిచ్చి
యరిభయంకరభక్తి హరుఁ డొసంగి
గీ. పంచభూతంబు లర్హశుభంబు లిచ్చి,
భరతమాత జయోపేత వరము లొసఁగి
ప్రజలఁ బ్రోవఁగ నూత్న సంవత్సరంబు,
విజయమంగళసిద్ధుల వెలయుఁ గాక!

సీ. కఠినదండము వోలె గాన్పించునిక్షువు
మనసారఁ గురియదే మధురరసము
కడు వికారాకృతిఁ గాన్పించు కోయిల
చేయదే కర్ణ రసాయనంబు
కంటకాన్వితమయి కానిపించు గులాబి
చల్లదే దెస లెల్ల సౌరభంబు
శ్రవణభయావహ స్తనితమై కాన్పించు
వనధరం బిడదె చల్లని సువృష్టి.
గీ. కాన, దుర్మతినామంబు గల్గియున్న,
"సన్మతి" యనంగ మెప్పించి, సత్ప్రజాభి
మతము, దీర్చుట యర్హమౌ మాట యెఱిఁగి
యభినుతులఁ జెందు మో నూతనాబ్దవరమ!

ఈ-వి.

క. ముందు జయనాదములతోఁ
దుందుభి యానంద మొసఁగ, దుర్మతి యని న
న్నిందింపకుఁ డిష్టము లను
రం దని వెద వంచు నబ్దరా జిదె వచ్చెన్.

సీ. అతిశరారోగ్య భాగ్యద నింబసుమ ముఖ్య
గంధలాభం బంది గంధవహుఁడు
సహకార కిసలయ సంతర్పణంబున
మూకభావము మాని కోకిలములు
బహుళఫలాహార పరితుష్టి ననురాగ
సుముఖవైఖరి నొప్పి శుకకులంబు
శిరముల నురములఁ గరముల మల్లికా
ప్రసూనదామము లూని భూమిజనులు.
గీ. ప్రసవసురసామధువ వ్యాప్తిఁ బడసి యళులు,
చిత్తజానంద విహరణ శ్రీకరుండు
ఋతువిభుఁడు రాఁ బ్రమోదార్హ రతి నుతించె
నుత్తమకృపాగమన శుభం బొనరి నప్రకు
ప్రజ కృతజ్ఞతఁ బొగడు టర్హంబ కాదె?

సీ. బ్రాహ్మిమై బ్రహ్మ ప్రపంచ నిర్మితికిఁ జేఁ
దోడు వాఁడోడుగాఁ దోఁచి తంచు
భరతమునీంద్రు సంప్రార్థనంబునఁ బుట్టి,
భారతీశుభసంజ్ఞఁ బరఁగితంచు
సత్య సంగీత సాహిత్య పయోధర
రసములఁ బ్రజల కింపొసఁగితంచు
యుపనిషదుక్తమై యుపమారహితకవి
తోజ్జ్వలసితాత్మవై యొప్పితంచుఁ
గీ. పూతతరకీర్తిధనుల, సనాతనాధు
నాతన కవీంద్రులం గన్న మాతవంచుఁ
గోలుమపుత్రుల భారతీయులను మమ్ము
స్థిరకృపం బ్రోవు మో భారతీమదంబ.

శా. ఆరోగ్యంబు చిరాయురాప్తిగ, మనం బన్యోన్య సఖ్యాప్తిఁగా
మీలక్ సర్వ సమర్హ గౌరవయశశ్శ్రీ హర్షముల్ సేరభీ
గారాబంపుఁ గుమారులన్ సుకవులన్ గావంగదే సంతతా
హారోదారకృపాసుధారసము వైవై బర్వ నో భారతీ!

శా. కవిరత్నంబులఁ గంటివెందఱినో, తద్గణ్య ప్రభల్ దిక్కులన్
దినము న్నించియు, నొక్కఁడొక్కరును నోడేవి చనంగాంచి రి
త్త విచారించితివేల, గోలవె దయాధారేయుఁడై నేఁటిస
త్కవిరత్నంబుల నేనిమన్న నిఁక ధాతన్ వేడుమా భారతీ!"

నూతన మదరాసు శాసనసభాసభ్యుల వివరము

1 వ వరుస:— 1 గౌ॥ సర్ లయనల్ డేవిడ్సను గారు 2 గౌ॥ ఏ. ఆర్. నాపు గారు 3 గౌ॥ ఖాన్॥ బ॥ మహమ్మదు హబిబుల్లా సాహెబు బహదూరు 4 గౌ॥ కే. శ్రీనివాస అయ్యంగారు 5 గౌ. దీ. బ. ఏ. సుబ్బరాయలు రెడ్డిగారు 6 గౌ. పి. రామరాయణింగారు 7 గౌ॥ రా. బ॥ కే. వెంకటరెడ్డి నాయుడుగారు

2 వ వరుస:—8 ఏ. వై. జీ. క్యాంపుబెలుగారు 9 ఎఫ్. జె. రిచ్చర్డ్సనుగారు 10 ఆర్. హెచ్. లిటిల్ హెయిల్సుగారు 11 ఏ. రామస్వామి మొదల్యారుగారు 12 పి. సుబ్బరాయనుగారు 13 ఈ. పెరియనాయకంగారు

3 వ వరుస:—14 సి. పి. రామస్వామి అయ్యరుగారు 15 కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డిగారు 16 ఎస్. ఆర్. వై. అంకినీడు ప్రసాదు బహదూరు 17 ఆర్. అప్పాస్వామి నాయడుగారు 18 వి. అప్పాస్వామి వాండయారుగారు 19 దీ॥ బ॥ సి. అరుణాచలం మొదల్యారుగారు

4 వ వరుస:—20 రా॥ బ॥ టి. బాలాజీరావు నాయుడుగారు 21 కే. చతుకుట్టి నంబియారుగారు 22 బి. పి. దేవరాజులు నాయుడుగారు 23 రా॥ సా॥ ఎస్. ఎల్లప్ప శ్రేష్ఠిగారు 24 రా॥ సా॥ పి. యతిరాజులు నాయుడుగారు 25 కే. గోపాలకృష్ణయ్యగారు

5 వ వరుస:—26 కే. పి. గోపాలమీనను గారు 27 జే. కుప్పుస్వామి నాయుడుగారు 28 బి. మునిస్వామి నాయుడుగారు 29 పి. సి. ముత్తుశ్రేష్ఠిగారు

6 వ వరుస:— 30 సర్ పిట్టి త్యాగరాయ శ్రేష్ఠిగారు 31 చింతలపాటి వేంకటసూర్యనరసింహరాజుగారు 32 ఎం. నారాయణస్వామి రెడ్డిగారు 33 సి. నటేశం మొదల్యారుగారు 34 రా. బ. ఏ పి. పాత్రోగారు 35 సి. పొన్నుస్వామి నాయుడు 36 పి. టి. రాజన్ గారు

7 వ వరుస:—37 టి. ఏ. రామలింగం శ్రేష్ఠిగారు 38 రా॥ బ॥ ఏ. రామయ్య పుంజగారు 39 ఎ. రంగనాథం మొదల్యారుగారు 40 కే. శరభారెడ్డిగారు 41 డబ్ల్యు పి. ఏ. సుందర పాండ్య నాదరుగారు 42 ఆర్. కే. షణ్ముఖం శ్రేష్ఠిగారు 43 ఎస్. టి. షణ్ముఖంపిళ్లెగారు

8-వ వరుస:—44 టి. శివశంకరంపిళ్లెగారు 45 ఎన్. ఏ. వి. సోమసుందరం పిళ్లెగారు 46 ఎన్. సోమసుందరం పిళ్లెగారు 47 టి. సోమసుందరం మొదల్యారుగారు 48 అంబట సుబ్బారాయుడుగారు 49 దీ. బ. కే. సూర్యనారాయణమూర్తి నాయుడుగారు 50 ఎ. తంగవేలు నాయకరుగారు

9 వ వరుస:—51 టి. సి. తంగవేలు పిళ్లెగారు 52 ఓ. తణికాచల శ్రేష్ఠిగారు 53 వి. సి. వెల్లింగి గౌండరుగారు 54 కే. సి. వేంకటాచలరెడ్డిగారు 55 సి. వేంకటరంగా రెడ్డిగారు 56 పంగులూరు వేంకట సుబ్బారావుగారు 57 దీ॥ బ॥ రఘుపతి వెంకటరత్నము నాయుడుగారు

10-వ వరుస:—58 డబ్ల్యు. విజయరాఘవ మొదల్యారుగారు 59 ఎం. సి. రాజాగారు 60 ఎల్. సి. గురుస్వామిగారు 61 ఆర్. టి. కేశవులు పిళ్లెగారు 62 ఎం. సి. మధురపిళ్లెగారు 63 64

11-వ వరుస:—65 దీ॥ బ॥ పట్టి కేశవపిళ్లెగారు 66 దీ॥ బ॥ మోచర్ల రామచంద్రరావుపంతులుగారు 67 శ్రీమాన్ ఎస్. శ్రీనివాసఅయ్యంగారు 68 దీ. బ. టి. దేశికాచారిగారు 69 ఎల్. ఏ. గోవిందరాఘవ అయ్యరుగారు 70 రా॥ బ॥ ఆమంచర్ల సుబ్బకృష్ణారావుపంతులుగారు 71 పి. శివరావుగారు

12-వ వరుస:—72 శ్రీమాన్ విశ్వనాథ దాసుగారు 73 ఎస్. ముద్దుమాణిక్యాచారిగారు 74 రా॥ బ॥ టి. ఎం. నరసింహాచార్యులుగారు 75 కే. వి. రామాచారిగారు 76 రా॥ బ॥ డాక్టరు సి. బి. రామారావుగారు 77 యు. రామారావుగారు

13-వ వరుస:—78 కే. సదాశివభట్టుగారు 79 శ్రీమాన్ శశిభూషణ రథోగారు 81 దీ. బ. డి. శేషగిరిరావు పంతులుగారు 81 ఎం. ఆర్ సేతురామ అయ్యరుగారు 82 శ్రీమాన్ ఆర్. శ్రీనివాస అయ్యంగారు 83 శ్రీమాన్ టి. సి. శ్రీనివాసఅయ్యంగారు

14-వ వరుస:—84 ఎం. సూర్యనారాయణగారు 85 రా॥ బ॥ కే. ఎస్. వెంకటరామ అయ్యంగారు 86 శ్రీమాన్ సి. వి. వేంకటరమణఅయ్యంగారు 87 దీ॥ బ॥ ఎం కృష్ణను నాయరుగారు 88 టి. అరుమైనాథం పిళ్లెగారు 89 ఎస్. ఆర్పుదస్వామి ఉడయరుగారు

15-వ వరుస:—90 ఎం. డి. దేవదాసుగారు 91 రా॥ సా॥ ఈ. ఎం మెస్కిరిన్ హాసుగారు 92 ఎ. టీ. పామరుగారు 93 జి. వందనంగారు

16-వ వరుస:—94 రామనాథపురం రాజాగారు 95 జయపురం రాజుగారు 96 శ్రీ మేక వి. అప్పారావు బహదూరు 97 మందస జమీందారు గారు 98 కే. ప్రభాకరన్ తంపన్ గారు 99 జే. ఏ. రిచ్చర్డ్సనుగారు 100

17-వ వరుస:— 101 ఖాన్. బ. సర్ మిర్జా అబ్దుల్ హుస్సేన్ సాహెబు బహద్దరు 102 అబ్బాసు అలిబహద్దరు 103 సయ్యదు దివాను అబ్దుల్ రజక్ సాహెబు బహద్దరు 104 ఖాన్ సాహెబు మహమ్మదు అబ్దుల్ రహిమాన్ సాహెబు బహద్దరు 105 మున్షీ మహమ్మదు అబ్దుల్ రహిమాన్ సాహెబు బహద్దరు 106 అహమ్మదు మిరాన్ సాహెబు బహద్దరు 107 ఏ. డి. ఎం. బావోటి సాహెబు బహద్దరు

18-వ వరుస:— 108 అబ్దుల్ కాశించిషరీ సాహెబు గారు 109 కే. కే. కోయా సాహెబు గారు 110 హామీద్ సుల్తాన్ మరక్కాయరుసాహెబు 111 ఖాదరు నవాజు ఖాన్ సాహెబు బహద్దరు 112 సయ్యదు మహమ్మదు పాచ్చాసాహెబుగారు 113 ఎ. పి. ఐ. సయ్యదు ఇబ్రాహీం రవుట్టారుగారు 114 ఖాన్ బ॥ మహమ్మదు ఉస్మాన్ సాహెబుగారు

19-వ వరుస:—115 జే. ఎస్. ఓమ్సనుగారు 116 డబ్ల్యు. అలగ్జాండరుగారు 117 దీ. బ. గోవిందదాసు చతుర్భుజదాసుగారు 118 ఎ. ఎం. మెక్ డౌగలుగారు 119 రా॥ సా॥ ఎం. సి. టి. ముత్తయ్య శ్రేష్ఠిగారు 120 రా॥ బ॥ టి. నంబెరుమాళ్ శ్రేష్ఠిగారు 121 రా॥ సా॥ పి. వేంకటరంగయ్యగారు

20-వ వరుస:—122 రెవరెండు డబ్ల్యు. మెస్టను గారు 123 పి. డబ్ల్యు. ఫ్లాటిరిడ్జిగారు ఏ. ఈ. రెన్ కాంటరు 125 టి. రిచ్ మెండుగారు 126 127 128

The Right Hon. The Earl of Reading
Viceroy of India

రీడింగు ప్రభువు - నూతనరాజప్రతినిధి

The Right Hon. Countess of Reading
C. B E

రీడింగు ప్రభ్వి

The Hon. Mr. Justice V. Ramesam Pantulu

గౌ. న్యా. వి. రామేశం పంతులుగారు

Rao Bahadur T. Raghavayya garu

టి. రాఘవయ్యగారు, తిరువాన్కూరు క్రొత్తదివాను

Dr. M. A. Ansari, Delhi

డాక్టరు ఎం. ఏ. అన్సారి

Mr. C. L. Wrenur, Principal
Pachappa's College, Madras 1920-1921

ప్రిన్సిపాలు, పచ్చయప్పకాలేజి, మదరాసు

Hon. Mr. Narayana Das Giridhara Das
Member, Council of State

గౌ॥ నారాయణదాసు గిరిధరదాను

Mr. O. Tanikachalam Chettiar
New council Member

గౌ. ఓ. తణికాచలం సెట్టిగారు

Mr. V. G. Vasudeva Pillai, Panchama member
of the Madras Corporation

వి. జి. వాసుదేవ పిళ్లగారు

Mr. Ch. Narasimha Rao
Cocanada

చిలకమూరి నరసింహారావుగారు, కాకినాడ



ప్లేగుమందులు

పెద్దసెట్టు రు. 2—2—0 లు
చిన్న ,, ,, 1—6—0 ,,

శారదామృతము తులము రు. 1—2—0 లు.

తులము రు. 1—12—0 లు

అన్నివ్యాధులకును తగిన అత్యద్భుతములగు ఆయుర్వేదీయ ఔషధములు

చెట్టునున్న మహాఘోరవ్యాధులమందులే గాక యింకను

బలమునకు, పుష్టికి:—

జీవామృతము 6 అ. సీసా		రు. 3-4-0

తలంటునకు:—

అమృతామలకతైలము 6 అ. సీసా		1-0-0

సవామేహమునకు:—

రక్తశోధక 6 అ. సీసా		3-0-0
పంచతిక్తగుగ్గులుఘృతం 6 అ. సీసా		6-0-0
విచిత్రరత్నలేపము వైపూతకు డబ్బా		2-0-0

మధుమేహమునకు:—

ప్రమేహభంజని డబ్బా		3-0-0
గోమూత్రశిలాజిత్తు తులం		2-0-0

ముట్టుకట్టునకు:—

అశోకవటి	సీసా	0-14-0
అశోకారిష్టము	సీసా	3-0-0

గర్భిణీస్త్రీలకు:—

మాతులుంగరసాయనము	సీసా	1-12-0

పడమూర్ఛలకు:—

అబలాసంజీవని	సీసా	1-12-0

గనేరియాకు:—

శృంగవటి	డబ్బా	1-12-0
చందనాసవ	సీసా	3-0-0

పక్షవాతమునకు, ఆమవాతమునకు:—

నారాయణతైలము	సీసా	3-0-0

ఉబ్బసములకు:—

చ్యవనప్రాశన	డబ్బా	3-0-0

గలవు. ఇంతియగాక

ఇంకను అనేక దివ్యౌషధములు శాస్త్రానుసారముగ సిద్ధమయినవి గలవు.
ప్యాకింగు, పోస్టేజి ఖర్చులు ప్రత్యేకము.

———:o:———

క్యాటలాగులు కోరువారి కుచితము.



వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లుగారిచే స్థాపితమైన

తంతివిలాసము పండిట్. మదరాసు.

ఆయుర్వేదాశ్రమం

41, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు

40 మాత్రలు

గల మా లోకప్రసిద్ధమైన మదనమంజరి మాత్రలను యుపయోగించిన, నిరంతర యౌవనమును ఇచ్చుటయే గాక, దేహమున నుండు, సకలవిధములైన జాడ్యములను, బలహీనము, ఆకలిలేకయుండుట, యింకను, అనేకరోగములను నివర్తిచేయు అద్భుతశక్తిని పొందియున్నది. అనేకులు ఉపయోగించి తృప్తిపడియున్నారు. కావలయువారికి మా యొక్క వైద్యశాస్త్రమనబడు **వైద్యవిద్య**, బహుమానముగ పంపబడును. ధరలేదు.

మదనమంజరి మాత్రలు ధర 1 డబ్బికి రూ 1.

రాజవైద్య నారాయణజీ కేశవజీ,

27, చైనాబజారురోడ్డు, మద్రాసు.

1 రూపాయ

హామిల్టన్ కంపెనీ అనుభవమైన సుప్రసిద్ధ కుటుంబ ఔషధములు

(1) Peruvian Ague Cure పెరూవియన్ ఏగ్యుక్యూర్. పెరూవియన్ మూలికలచే చేయబడ్డ జ్వరనివారిణి.

(2) Hamilton Co's Cure for Enlarged Spleen and Lever హామిల్టన్ కంపెనివారిచే చేయబడ్డ జ్వరగడ్డలను కరగించుటకు మందు.

(3) Gonnorhœa Cure తెలుపువ్యాధి స్వస్థతి. తెలుపు వ్యాధినివారిణి. సుఖరోగచికిత్స.

(4) Gleet specific దీర్ఘకాల తెలుపువ్యాధినివారిణి లేక దీర్ఘసుఖరోగమునకు మందు లేక చికిత్స.

(5) Ringworm Cure పొడమందు, తామరలకు మందు.

(6) Plasma for the Eye నేత్రాంజనము లేక నయన రక్షిణి.

(7) Constipation Cure మలబద్ధకములకు మందు.

(8) Best Eucalyptus Oil మేలైన యూకలిప్టస్ ఆయిలు.

(9) Ringworm Ointment తామరలకు ములాము.

(10) Dysmenorrhœa Pills సూతిక వాతాంకుశము మాదవిడాయ్ మాత్రలు. అంటు కాకుండుటకు, దూరమందలి కడుపునొప్పులకు మాత్రలు.

(11) Women's friend శిశుశోకరక్షిణి. సూతిక వాయువులకు మందు.

(12) Hamilton & Co,s Universal Tonic హామిల్టను కంపెనివారిచే చేయబడ్డ రసాయనము.

(13) Universal Pain Balm నొప్పిసంహారిణి.

(14) Rheumatine మేహనొప్పులకు-పైములాము.

(15) Hamilton Coy's Brain Reviver హామిల్టన్ కంపెనివారిచే చేయబడి మెదడు, నరములకు జీవమును - కలుగజేయునట్టి టానిక్.

HAMILTON & Co., Chemists, Druggists & Opticians

No. 10, Sannidhi Street, VILLIVAKKUM. P. O. (via) Perambur.

వాంతి భ్రాంతి నివారణి

ఓమం కర్పూర్



FOR

Fevers, Colds, &c.

1 Rs., Rs. 1.8, Rs. 2.12, and Rs. 11 per bottle, postage extra.

N.B.—Orders for one doz. sent *Post Free.*

Omum Carpoor

For INDIGESTION, DIARRHŒA, CHOLERA, &c.

1 Rs., Rs. 1.8, Rs. 2.12, and Rs. 11 per bottle, postage extra.

N.B.—Orders for one doz. sent *Post Free.*

HENRY'S

Great Indian Remedies Co.,
43, King William St., London, E.C.,
AND
2nd Line Beach, MADRAS.

ఓమం కర్పూర్ అను ఔషధము అతివిరేచనము, కడుపునొప్పి, కడుపులో వాయువు మొదలగు వ్యాధులను ఖండించుటకు ప్రసిద్ధమైన ఔషధము.

ఈ యద్భుతమైన మందు ప్రతిపాఠశాలయందును
ప్రతియింటియందు నుండదగినది.

మెడికల్ మిషనరీ హెన్రీ సౌల్టాప్, బర్మా, ఇట్లు వ్రాసిరి. నేను ఓమం కర్పూర్ మిగుల ప్రశస్తమైనదని చెప్పగలను. విరేచనబద్ధమునకు యీ మందు ప్రయోగపఱచ మని ప్రతి వైద్యుని సలహా చెప్పగలను. ఒకడు అజీర్ణవిరేచనముతో ఏకగ్రహణివలన బాధపడుచు మిగుల హీనస్థితియందుండెను. ఈ మందును రెండు మారులు సేవించిన వెంటనే పైజెప్పిన వ్యాధి బాధ తగ్గి శరీరమునకు వేడిమి యథాస్థితికి వచ్చెను.

ట్రిట్విక్ వైద్యులు యిట్లు వ్రాసిరి:—ఓమం కర్పూర్: ఈ మందును పరీక్షించి అమోఘమైన ఫలమును గంటిని. ఈ మందును అజీర్ణవిరేచనము, పైత్యవికారము మున్నగు వ్యాధులకు అనేక పర్యాయములు ఉపయోగపఱచి మోసము చేయకుండుటను కంటిని: అనగా అమోఘముగ కుదుర్చుటను గంటిని. ఈ మందు ప్రతియింట నుండదగినది.

ఒక సీసా ఎనమండుగురిని బ్రతికించినది.

వెస్లియన్ మిషన్ సొసైటి రెవరెండు టి. ఏఫ్. నికల్‌సన్ గారు వ్రాసిరి:— వాంతిభేది కలిగినవారికి మీయొక్క ఓమం-కర్పూర్ గుణము చేసినందుకు నేను మిక్కిలి సంతోషముతో సాక్ష్యము చెప్పగలను. 1884-వ సంవత్సరమున దక్షిణ ఇండియాలో నుండు మన్నారుగుడి అనే నాపూరిలోనున్న చుట్టుపట్ల గ్రామములో నున్న వాంతిభేది విశేషముగా వ్యాపించి ఉద్రేకించుచుండెను. ఒకరోజున యిద్దరు మనుష్యులు-అందులో ఒకరు పోలీసు బంట్రోతు-మిక్కిలి దుఃఖముతో నా యింటికి మందుకు గాను వచ్చిరి. వారికి మీయొక్క ఓమం-కర్పూర్ సుమారు - అనగా నడితరము - సీసా ఒకటి యిచ్చి వాడుకచేసే విధము చెప్పితిని. పక్షము అనగా రెండు వారముల లోపల వారు తిరిగివచ్చి నాకు వందనములు చెప్పిరి. ఐదుగురు బిడ్డలును, ముగ్గురు స్త్రీలును ఓమం-కర్పూర్ వల్ల కాపాడబడిరని నాతో చెప్పిరి. వారు చెప్పిన దృష్టాంతము నిజమని నమ్ముటకు నాకు పూర్ణమైన కారణము లుండెను.

మీకు ఔషధం దొరకడం కష్టమైనయెడల నేరుగా యీ క్రింది విలాసమునకు వ్రాయుడు.

దీనిని యింటిలో నుంచుకొనుము. ప్రతిషాపులోను వర్తకులవద్దను దొరకును.

సీసా ఒకటికి వెల రూ॥ 1-0-0, 1-8-0, 2-12-0, 11-0-0.

లిటిల్స్ ఓరియంటల్ బాం & ఫార్మస్యూటికల్స్-లిమిటెడ్

15, అరమనకారవీధి, మద్రాసు.

Little's Oriental Balm & Pharmaceuticals Ltd.

Successors to:— **Henry's Great Indian Remedies Company,**

15, ARMENIAN STREET, MADRAS.



జ్వరహారి

దీనియొక్క నామధేయము తెలుపురీతినే జ్వరమును హరించుట కిది సాటిలేని మందు. ఇది మలేరియా (విషవాయు) జ్వరములకును, విడిచివిడిచివచ్చు జ్వరములకును ఎత్తినది. కొయినా పుచ్చుకొనుటవల్ల కలుగు సెబ్బరలు జ్వరహారివల్ల కలుగవు. కాబట్టి నిర్భయముగ జ్వరముండు సమయమందును యీ ఔషధము పుచ్చుకొనిన నెలాటి సెబ్బరజ్వరమైనను బొత్తిగా నిలిచిపోవును.

ఈ ఔషధమునుగూర్చి వ్రాసిన అనేకులలో నొకరియొక్క ఉత్తరము:—

హాఫీజ్ షాఫిఉల్లాఖాన్—చౌకుబజారు, భోపాల 4-12-1918 తేదిన యిట్లు వ్రాసిరి :—

తాము వెనుకపంపిన జ్వరహారిమోస్తరు 20 ఔన్సుల బుడ్డి నొకదానిని వి. పి. ద్వారా నా పైవిలాసమునకు పంపుడు. ఈ మందు మిగుల నుపయోగకరమైనది. ఇన్ఫ్లుయన్జా జ్వరమును పోగొట్టుటయందు మిగుల ప్రసిద్ధిజెందినది. ఈ ప్రాంతములందు సుమారు 5,000 జనులు ఈ మందును సేవించి ఇన్ఫ్లుయన్జా జ్వరమును పోగొట్టుకొనిరి.

ఈ మందును శీఘ్రముగ నాకు వి. పి. ద్వారా పంపుడు.

ఇప్పుడే ఒక సీసాను కొనుము. ప్రతి ఔషధషాపులోను వర్తకులవద్దను చిక్కును.

సీసా ఒకటి వెల ర్పూ. 1-0-0, 1-8-0, 2-12-0, 11-0-0.

మీకు యీ ఔషధము దొరకడము దుర్లభమైన, నేరుగా యీ క్రింది విలాసమునకు వ్రాయుడు.

లిటిల్స్ ఓరియంటల్ బాం & ఫార్మస్యూటికల్స్-లిమిటెడ్

15, అరమనకారవీధి, మదరాసు.

Little's Oriental Balm & Pharmaticals Ltd.

Successors to:— **Henry's Great Indian Remedies Company**

15, Armenian Street, MADRAS.

అర్థసూత్రములు

దంటు శ్రీనివాసశర్మగారు బి. ఏ.

అర్థశాస్త్రమను పద మార్యలోకమునఁ జాలకాలము నుండి ప్రచారములో నున్నది. కాని, 'అర్థశాస్త్ర' మను పేర కౌటిల్యుఁడు వ్రాసిన గ్రంథమునకును ఆపేరుతో ప్రస్తుతము వెలువడు గ్రంథములకును విశేషము వ్యత్యాసము కలదు. కౌటిల్యుఁడు తన గ్రంథమున ప్రత్యేకము రాజనీతిని గుఱించియే ముచ్చటించియున్నాఁడు. ఈనాఁటి యర్థశాస్త్రములు రాజనీతి గ్రంథములు కావు. వీని యుద్దేశము ద్వితీయపురుషార్థముగఁ బేర్కొనబడిన యర్థమును సేకరించుటకు మనుజులు సేయు ప్రయత్నములను శాస్త్రీయపద్ధతులతో వివరించుట. పూర్వకాలమున 'అర్థశాస్త్ర' మను పద మీయర్థమందు ప్రయోగింపబడలేదు సరిగద–ఈవిషయముపై మనదేశమందు గ్రంథములుగూడ వ్రాయఁబడియున్నట్లు తోఁచదు. కౌటిల్యుఁడు తనగ్రంథమందు 'వార్తాశాస్త్ర' మని యొకదానిని బేర్కొనియున్నాఁడు. అద్దానియందు ధనోత్పత్తి మూలకము లగు వాణిజ్యము వ్యవసాయము, మున్నగు మనుష్యప్రయత్నములఁ గుఱించి ముచ్చటించియున్నట్లు తెలియుచున్నది. కాని 'వార్త' యను శబ్దము గాని, శాస్త్రము గాని ఏకారణముచేతనో, బొత్తుగా ప్రచారమున లేకుండ పోయినవి. కావునఁ బ్రస్తుతపు టర్థము గల యర్థశాస్త్రగ్రంథములు వార్తపేర గాని, మఱియే పేరుతో గాని ఒకప్పుడు వాడుకలో నున్నను, నేడు గనబడకుంటచే నట్టి గ్రంథము లిప్పుడు మనము వ్రాయవలసియున్నవి.

ఆంధ్రులకీ యవసర మింకను, బాగుగ నబ్బినట్లు కనఁబడదు. ఏలయనఁగా– ఆంధ్రగ్రంథసముదాయమునంతను, వెదకిచూచినను, రెండు మూఁడు అర్థశాస్త్రగ్రంథములు గూడ గనఁబడవు. ఈశాస్త్రమును చదువవలయు నన్న ఆంగ్లగ్రంథములు తప్ప, నితరములు దొరకుట లేదు. ఇయ్యది మిక్కిలి విచారకరము. ప్రస్తుతము ప్రపంచ మంతయు, నార్థికసమస్యలవలన కల్లోలమైయున్నది. లోకమునంతను చీకాకు పెట్టిన ఐరోపామహాసంగ్రామమునకు రహస్యకారణము లార్థికములు. మనదేశమం దెల్లెడలను ప్రబలుచున్న సమ్మెకట్టుటకు కారణము లార్థికములు. ఇదియుది యన నేల? ప్రస్తుతకాలమున జీవిత మంతయు నార్థికతత్త్వముపై నాధారపడియున్నది. కావున నాంగ్లపరిచితి లేని యాంధ్రులకు లోకవ్యవహారమును బోధపరుపవలయు నన్న నర్థశాస్త్రమును వారి కందుబాటులోనికి తెచ్చుట అవసరమై కనబట్టుచున్నది. కాని మూలసిద్ధాంతములను తెలియజేయకుండ ప్రత్యేకసమస్యలను బోధించిన ప్రయోజనము లేదు. కావునఁ బ్రస్తుతవ్యాసమునందు అర్థశాస్త్ర మన నేమో, తచ్ఛాస్త్రమునకు ప్రధానసిద్ధాంతము లెవ్వియో, మనదేశపు స్థితిగతుల కనుగుణ్యముగఁ బాశ్చాత్యసిద్ధాంతముల నెంతవఱ కెట్లెట్లు మార్చుకొనవలయునో ఇంచుకంత విమర్శింతము.

అర్థశాస్త్ర మన నేమి? మనుష్యులు ధనము సంపాదించుకొనుటకై సలుపు ప్రయత్నములు శాస్త్రీయముగ వివరించునది యర్థశాస్త్ర మని యిదివఱకే చెప్పియుంటిమి. విత్తసంపాదనము మనుష్యప్రయత్నములలో నగ్రస్థానమును వహించుచున్నదని చెప్పవచ్చును. ధర్మమోక్షముల మాట చెప్పెడిదేమి? కామముకంటెఁ గూడ నర్థమే యెక్కుడుగ జనసామాన్యము నాకర్షించునట్లు తోఁచుచున్నది. ఇయ్యది చాలవఱకు సమంజసమే. ఏలయన నర్థము సర్వపురుషార్థసాధకము. దారిద్ర్యము సకలకలుషములకును పుట్టినిల్లు. ధనము లేనివాఁడు సత్కార్యములఁ జేయజాలఁడు సరిగదా–ధనముకొఱకే యనేక దుష్కృతులకును గడంగును. దుష్కార్యములను జేయకున్నను రోగపీడితుఁడై ఆలుబిడ్డలను పోషింపనేరక, అకాలమృత్యువును పొందుచున్నాఁడు. కావున దారిద్ర్యమువలన రోగములు, దుష్కార్యములు, అకాలమృత్యువు, మఱియు ననేక దురవస్థలు సంభవించుచున్నవి. అట్లగుట నెల్లవిధముల దారిద్ర్య మవశ్యము నివారింపదగినది. దారిద్ర్యమును నివారింపవలయు నన్న దేశమును భాగ్యవంతముగఁ జేయవలయును. కావున దేశమందు ధనోత్పత్తికి సదుపాయము లేమేమి కలవో,

వాని నెట్లుపయోగింపవలెనో, ఉత్పత్తియైన ద్రవ్యము నెట్లు విభజింపవలయునో, వినిమయమున కెట్టి సదుపాయముల నేర్పాటు చేయవలెనో, మున్నగు విషయముల నాలోచింపవలసియున్నది. ఇట్టివిషయముల నాలోచించు శాస్త్రమే యర్థశాస్త్రము.

అర్థశాస్త్రము విధిశాస్త్రము కాదనియును, కేవలము నిర్దేశశాస్త్ర మనియు గొందఱి యభిప్రాయము. అనఁగా జను లీరీతిగ ధనము నుత్పాదింపుచున్నారు ఈరీతిగ విభజింపుచున్నారు. అని మాత్రమే చెప్పును గాని ధనోత్పత్తికై యీతీరునఁ బ్రయత్నింపుము ఇట్లు పంచిపెట్టుము అని విధింపదు అని కొందఱి యభిప్రాయము. కాని విధి నిర్దేశములు రెండును అర్థశాస్త్రమునకు క్రమమైన పద్ధతులే. కేవలనిర్దేశపద్ధతి భౌతిక, రసవృక్ష, జంత్వాదిశాస్త్రములకుఁ దగినపద్ధతిగాని మనుష్యశాస్త్రమునకు తగినది కాదు. ఏలయనఁ బశుపక్ష్యాదులకు యుక్తాయుక్తవైచక్షణ్యము లేకుండుటచే నన్నిఁటి ప్రవర్తనము నొక్కతీరుగనే యుండును. ఒక్కసింహము యొక్క స్వభావమును గుర్తెఱింగిన తక్కిన సింహముల నన్నిఁటి నెరుంగనగును. కాని ఒక మనుజుని ప్రకృతిని తెలుసుకొన్నఁ దక్కిన మనుజు లందఱి ప్రకృతుల నెఱుఁగుటకు వీలు లేదు. స్వచ్ఛందప్రవర్తనకు మనుజున కున్న సావకాశములు తక్కిన జంతువులకు లేవు. కాన ఎవరిష్టము వచ్చినట్లు వారిని చేయనిచ్చిన ప్రపంచమం దశాంతి చేకూరును. అట్లగుట, అర్థాన్వేషణమందు ఈ మార్గములు లాభములు ఇవి నాశకరములు, ఇయ్యవి నష్టదాయకములు, ఈత్రోవలు మంచివి, ఇవి చెడ్డవి అని అర్థశాస్త్రము విధింపవలసివచ్చును.

అర్థశాస్త్రము విధిశాస్త్రము కాదనుట దానికి మంచిచెడ్డలతోఁ బని లేదని చెప్పుటకంటె వేరొండు గాదు. అట్లైన నేయుపాయముచే ధన మార్జింపబడినను ఈశాస్త్ర మంగీకరింపవలసివచ్చును. దొంగతనము, జూదము, వ్యభిచారము మున్నగునవి గూడ ధనార్జనకు మార్గములే! కాన అర్థశాస్త్ర మంగీకరించి తీరవలయును. కాని శాస్త్రము వీని నంగీకరించుచున్నదా? లేదు. కారణ మేమి? స్థూలదృష్టులకే యీమార్గము లశాంతికరములై తోఁచుటచేతను. రాజనీతి వానిని దండించుటచేతను. స్థూలదృష్టతే అనింద్యము లగు యన్ని మార్గములచేతను ధనార్జనమును చేయవచ్చు ననియే పాశ్చిమార్థికుల యభిప్రాయము, ఈకారణము చేత మొన్నమొన్నటివఱకు ఇంగ్లాండునందు, ధనోత్పాదన విషయమునఁ బ్రభుత్వమువారు జనుల కెట్టి విధులను చేయగూడ దని పండితులు బోధించియున్నారు. ఈ బోధవలన నేమి పుట్టెనో చూడుడు ఫేక్టరీ యజమానులు, షాహుకారులు మున్నగువారు స్వార్థపరాయణులై కడుపుకక్కుఱితికి ఎట్టి యిడుములనైన గుడుచు, బీదవాండ్ర నన్నివిధముల హింసింపఁ జొచ్చిరి. పనివాండ్రకు తక్కువకూలి, ఎక్కువపని. తక్కువకూలికి దొరకుదు రను కారణముచేత ఈడుచాలని పసివాండ్రను, ఆండువాండ్రను కూలికి పెట్టుట మొదలిడిరి. ఈకూలీలకు కడుపునిండ తిండిలేదు. వంటినిండ బట్ట లేదు. ఉండుటకు పరిశుభ్రములైన యిండ్లు లేవు. భగవంతుడిచ్చిన మంచి గాలిని పీల్చి, మంచి నీటిని త్రావి ఎటులైన బ్రదుకుదు మన్న నవియును లేవు. గాలి యామరగొట్టములనుండి వెలువడు నేలబొగ్గుధూపముల చేత దూషితమైనది. నీరు ఎక్కడనుండియో త్రవ్వపట్టిన ఇనుపగొట్టములనుండి తీసికొనివచ్చిన విషము. అదియుంగాక పలువు రొక్కెడ నిరంతరమును పనిచేయుచుండుటచే నంటుడు వ్యాధులు ప్రబలజొచ్చెను. ఇట్టి సందర్భములందు పనివాండ్రస్థితి చాల దుర్భర మయ్యెను. అశాంతి, అనారోగ్యము. అకాలమృత్యువు వారిలోఁ బ్రబలఁజొచ్చెను. దొరతనమువారు ఫ్యాక్టరీ యజమానులకు నిర్బంధములు విధింపక తప్పదాయెను. ఆ నిర్బంధము లెట్టివో అవి ఎంతవఱకు ప్రయోజనకరములో చర్చించుట ప్రస్తుతము మనపనికాదు. కాని అర్థశాస్త్రమునకు విధినిర్దేశములు రెండును ముఖ్యపద్ధతులే యని నిరూపించుటయే మనపని.

అర్థశాస్త్రము చేయదగిన విధు లెట్టివి? అను విషయమును విచారింపవలసియున్నది. వివాహమును చేసికొను మని కామశాస్త్రము విధింప నవసరము లేదు. అటులనే ధనము సంపాదింపు మని అర్థశాస్త్రము విధింపవలసిన పని లేదు. కాని మన దేశస్థులకు ధనము సంపాదింపు మని గూడ బోధింపవలసియున్న దని రామలింగారెడ్డి గారు విచారపడుచున్నారు. హిందూదేశస్థులకు తృష్ణ లేదనియు, అర్థము నీషణత్రయములలోఁ జేర్చి దూషించి రనియును దైవ మిచ్చినదానితో సంతృప్తిఁ జెంది యూరకుండు మని రనియును, ఇట్టి 'బూతు' సిద్ధాంతములే ప్రస్తుతమున దేశపు దారిద్ర్యము

నకు కారణభూతము లనియును రెడ్డిగారు నీతులు వ్రాసిరి. రెడ్డిగారు 'బూతులు' వ్రాయుట మా కిష్టమే గాని, కొన్ని విషయములు మాత్రము వారి దివ్యచిత్తమునకు తేవలసియున్నవి.

ఆర్యులు అర్థము నీషణత్రయములోఁ జేర్చి యద్దాని నిందించుట వాస్తవము. కాని, అర్థదూషణమున కవసరమేమివచ్చె? జనులకు సహజముగ నర్థమందభిలాష మిక్కుటమగుటఁ జేసియే! జనులందఱును తృష్ణాపూరితులగుటఁ జేసియే తృష్ణవలదని బోధింపవలసివచ్చెను. చోరులు, హంతకులు కలరు గావుననే చోరత్వము, హననము పాపమని నేరమని చెప్పవలసివచ్చెను. చోరత్వమే లేనిచో, నయ్యది పాపమని చెప్ప నవసరమేమి కలుగును? కావున మనవారికి లేనిది తృష్ణ కాదు. తృష్ణారాహిత్యము పోనీ- మనవారికి తృష్ణ లేదనియే యంగీకరింతము. తృష్ణ కలిగినంత మాత్రమున మనము భాగ్యవంతుల మగుదుమా? తృష్ణవలన విత్తము చేకూరునా? మనము చేయు ప్రయత్నము లన్నియు కొనసాగుచున్నవా? ఎందఱు గొప్ప షాహుకారులు, ఎంతటి జాగ్రత్త వహించినను, దివాలా లెత్తుటలేదు. మన యదృష్టమునకు కర్తలము మనమే యగుదుమా? అగుదుమనుకొందము. పౌరుషమువలన తప్పక విత్తము చేకూరు ననియే తలంతము. అట్టి విత్తమువలన నేమి ప్రయోజనము విత్తమెంత యున్నను, ఆశాపిశాచగ్రస్తున కానంద మెక్కడనుండి వచ్చును? ఆనందముకంటె విత్తమునకు పరమప్రయోజన మేమి? విత్తమువలన ప్రాప్తవ్య మానంద మగుటను, అయ్యానందము మానసిక మగుటను, తృష్ణ గలయంతవట్టు సౌఖ్యము లేదు. భాగ్యము లేదు. 'మనసి చ పరితుష్టః కోఽర్థవాన్ కో దరిద్రః' అని యభియుక్తు లందురు. కావున ఎల్లవిధములను తృష్ణ గర్హ్యము. తృష్ణాదూషణమును చేసినంత మాత్రమున ధనమును దూషించినట్లు గాదు. ధనము వలదని ఎవ రనగలరు? ధనము లేకుండ ప్రాపంచిక వ్యవహారము లెవ్వియును ఒక్క నిముషమైన జరుగఁజాలవు. మనకే యేల? భగవంతుఁడైన విష్ణుమూర్తికే లక్ష్మి లేకుండ జగద్రక్షణము సాధ్యమైనదిగాదు. అర్థము సర్వపురుషార్థసాధక మని యిదివఱకే జెప్పియుంటిమి. కావునఁ బ్రతి మనుష్యుఁడును ధనార్జనమును తప్పక చేయవలయును. అందునను ప్రస్తుతకాలమున ధనమునకు గల యావశ్యకత మును పెన్నఁడు నెఱుంగము. సోమరిపోతుల కిది కాలము కాదు. మనదేశమున నింకను బిచ్చమైన దొరకుచున్నది గాని, పశ్చిమదేశముల నదియును దొరకదు. అచ్చట బిచ్చ మెత్తుట నేరమని తలంతురు. సోమరులను బలవంతపెట్టి, పనిచేయించి ప్రభుత్వమువారు వారికి కూలి నిత్తురు. ఈపద్ధతి మంచిదో చెడ్డదో విచారింప నిది తావుగాదు. విషయమేమనఁగా- ప్రతి మనుజుఁడును చెమట నోడ్చి కృషిసల్పి న్యాయ్యముగ, తనకు రావలసిన వేతనముపై జీవింపవలయునే గాని, సోమరిపోతులకు సత్రములు వేయు వెఱ్ఱి మహారాజు లీకాలమున లేరు. ఎవఁడైన ధార్మికుఁడు, చనిపోవునప్పుడు అన్నసత్రమునకై కొంత ధనమును వదలిపోయినను, ధర్మకర్తలాధనముతోనే పాఠశాలలనో నెలకొల్పుచున్నారు గాని, అన్నసత్రములు మాత్రము పెట్టుటలేదు. అవిభక్తకుటుంబముల (Joint Family) సంఖ్య నానాటికి తగ్గుచున్నది. కుటుంబములో నొక్క ప్రయోజకుడుండి సంపాదించుచున్న నప్రయోజకు లనేకులు వానియింటఁబడి తినుటకు అవకాశములు తగ్గుచున్నవి. కావునఁ బ్రతిమనుజుఁడును ఈకాలమునఁ దప్పక ధనమును సంపాదింపక తప్పదు. పైచర్చవలన నర్థశాస్త్రము జనుల కుద్బోధింపవలసిన విషయ మేమో సూచింపఁబడుచున్నది. ధనార్జన మవశ్యము చేయదగినదే కాని ధర్మకామమోక్షములకు మాత్రము విరోధము లేకుండ చేయవలయును. పురుషార్థముల నన్నింటిని సమదృష్టితో భావించి వానికిఁ బరస్పరవైరుధ్యమును కల్గింపకుండ ఎప్పు డెయ్యది యుచితమో అప్పుడు అద్దానిని యాచరించుటయే యుత్తముని లక్షణము. పురుషార్థముల నాల్గువిధములుగఁ జేర్కొనుటలో నభిప్రాయము ఏకమై యుండు మనుష్యప్రకృతి యీ నాల్గువిధములఁ బ్రవర్తించు నని గాని ఎవ రిష్టము వచ్చినది వా రాచరింపవచ్చు నని గాదు. కావుననే ఏ యొకటి రెండు పురుషార్థములనో స్వీకరించి తక్కినవి త్యజించువారు స్వభావవిరుద్ధముగఁ బ్రవర్తించుచు ఆత్మద్రోహపాతకము పాలగుచున్నారని గ్రహింపదగును. పురుషార్థములు వేదాంతులు సృష్టించిన నామమాత్రములు కావు. వ్యావహారిక ప్రపంచమందు ప్రవర్తించు జీవునకై స్వభావసిద్ధముగ నేర్పడిన రాజమార్గములు ఈ నాల్గు మార్గములందును సమానముగఁ బ్రవర్తించినఁ గాని ప్రపంచానుభవము సంపూర్ణము కానేరదు. అనుభవము పూర్తిగ నైన

గాని మోక్షప్రాప్తి లేదు. పురుషార్థచతుష్టయమును సమన్వయము చేయవలసిన యవసర మేమో మఱి కొంత విమర్శింతము. నాల్గుపురుషార్థములును కామము యొక్క వికారములే. ఏల యనగా- కామము ధర్మకామము మోక్షకామము అని ఇట్లు ఏది యైనఁ గావచ్చును. కావున మనుష్యప్రకృతికి ముఖ్యలక్షణము కామము. ఇయ్యది సకలసంకల్పములకు పుట్టినిల్లయిన మనస్సువలనఁ బుట్టుచున్నది. కావున మనస్సు గల అంతవట్టును తజ్జన్యమగు కామము గలదు. అది లేనప్పుడు కామము లేదు. నిదురబోవునప్పుడు మనస్సు జ్ఞానేంద్రియములద్వారా బాహ్యప్రపంచముపైఁ బ్రసరింపకుంటచే బాహ్యస్ఫూర్తి లేదు. కామమును నశించుచున్నది. సమాధియం దాత్మమనస్సులకు అవిచ్ఛిన్నమగు మైత్రి - అథవా సంయోగము సిద్ధించినప్పుడును ఇదియే స్థితియుండును. మనస్సు బాహ్యముఖమైనఁ గామము. అంతర్ముఖమైన నిష్కామము. కాన రాగవిరాగములకు రెండిటికిని కారణము మనస్సుతప్ప వేరొండు గాదు.

మనుష్యునకు రాగ మెంతయో విరాగము నంతియు. వినినంతమాత్రమున దీనియాథార్థ్యము కొందఱకు తట్టకపోవచ్చును. ఇటు చూతుము. ఆఁకలిగొన్నవానికి అన్నము మిక్కిలి హితకరముగ నుండును. ఆకలి తీరిన తరువాత ఆయన్నమే మిగుల నసహ్యమై తోఁచును. అన్నము మనకు హితమా? అహితమా? రెండును. అవస్థాభేదముచేత నొకప్పుడు హితమై, వేరొకప్పు డహితమగును. అదియుం గాక ప్రతివస్తువును, కొంత పరిమితివఱకు వాంఛనీయమై యాపైన ననిష్టమగును. ఒక యుదాహరణమును చూతము. తెల్లచీరలపై నొకయింతికి నిండువేడ్క కల దనుకొందము. ఎంత వేడ్కయున్నను, బహుశః రెండుమూఁడు చీరలకంటె నెక్కువ కట్టను. ఏలయన నంతటిలో వానిపై గల మురిపెము తీరును. అటుపైని నల్లకోకలనో-ఎఱ్ఱకోకలనో-యాశించునే గాని, తెల్లవానిని గోరదు. కోరఁదగిన వస్తువులు ప్రపంచమందు మిగుల కొద్దిగ నున్నచో నచిరకాలమున మనుష్యు లందఱును నిష్కాము లగుదురు. ఈశ్వర మహిమమువలన వాంఛలును వాంఛనీయములును అనంతములై యున్నవి. మనుష్యవాంఛలు రావణాసురుని తలలవంటివి. ఒకదానిని ద్రుంచివైచిన దానిస్థానమున వేరొండు ఉద్భవించును. కాని వాంఛల కన్నిఁటికిని ఒక్క సామాన్యలక్షణము కలదు. అది యెద్ది యనఁ గొంత యనుభవమైన పిదపఁ బ్రతివాంఛయు వెక్కసమై తోఁచును. కొన్ని మిగుల శీఘ్రముగ వెక్కసములై పోవును. మఱికొన్నిఁటిపైని చాలకాలమునకు గాని విరక్తి జనింపదు. ఎంత కల్గినను వెక్కసము కానట్లు కనుపడునది ధనము. ధనము పై విరక్తి ఎప్పటికో ఎవ్వరికో కాని జనింపదు. కాని ఎప్పటికైననేమి ధనాశకుఁగూడ అంతము కలదు.

ప్రత్యేకముగా వాంఛలు వెక్కసములై యుడఁగినటులనే నిఖిలప్రపంచముమీఁదను విరక్తి జనింపఁ గూడదా? జనింపవచ్చును. తప్పక ప్రపంచముపై రోత పుట్టును. కాని యది సామాన్యము కాదు. తత్త్వదర్శనమువలనఁగాని ప్రపంచవాసన నశింపదు. తత్త్వదర్శన మన నేమి? వాంఛితము లనేకము లయ్యు, వాని సిద్ధివలన గలుగు ఫలము ఏక మగు నానంద మనియు నయ్యది ఐహికసుఖములందు 'మీఁసాలపైఁ దేనియవంటిదై' క్షణభంగురమై యుండు ననియుఁ దెలియుటయే! ఈ పరమరహస్య మెఱింగినప్పు డారాటము మానును. తృష్ణానిరోధాన మగును. అఖండ మగు నానందమును పొందుటకు మార్గములు గానఁబడును. అట్టియెడ మనుజుఁడు ప్రహ్లాదునివలె వస్తువాంఛ నొందఁడు. వానికి శమదమాది సంపత్తి గలిగి జీవితపరమార్థము సిద్ధించును.

కాన మనుష్యునకు రాగ మెంతయో విరాగము నంతియు. ఈరహస్య మెఱింగి యర్థశాస్త్ర మేమి బోధింపవలయును? వాంఛలను వృద్ధి పొందించినఁ గాని నాగరకత వృద్ధి కాదని పాశ్చాత్యులు బోధింపుచున్నారు. వారివాదము కొంతవఱకు సమంజసమే! ఏల యనఁగా- ఆకలి కన్నము, దాహమునకు నీరు, చలికి బట్ట, ఎండకు నీడ, ఇంతకంటె వాంఛలు లేకున్నచోఁ బశుపక్ష్యాదులకును మనుష్యులకును భేదమే లేదు, వాంఛలు వృద్ధికానిచో ఇప్పుడుగూడ శిలాయుగమునాటి యాటవికులవలె గుహాలలో నివసించుచు, పచ్చిమాంసమును తినుచుఁ జర్మములను గప్పుకొని మహారణ్యములలో మన మందఱము తిరుగుచుండెడివారము.

ఈ కారణము నాధారము చేసికొని అర్థశాస్త్రజ్ఞులు మనదేశమందు, భిక్షాశనులై యోగాభ్యాసతత్పరులై తిరుగువారిని లోకమున కనర్థదాయకు లని నిందించుచున్నారు. వీ రందఱు లోకమందుండి యర్థాన్వేషణమును చేయుచున్నచో, దేశము మఱింత బాగుపడు

నని వారి యభిప్రాయము. కాని యిది ఆత్మతత్త్వము నెఱుంగని యార్థికులు చెప్పదగినమాట. ఏలయన సన్న్యాసులు అనాగరకులైన ఆటవికులవంటివారు కారు. ఆటవికులు ప్రపంచములో ననుభవించుట కేమున్నదో తెలియక, అరణ్యములలో నుందురు. సన్న్యాసులు ప్రపంచము నిస్సారమని అనుభవమునఁ దెలిసికొని యరణ్యములకు పోదురు. పుట్టనివానికిని చచ్చినవానికిని అభావము సామాన్యలక్షణమే యయ్యును, భేద మెట్లు గలదో అట్లే ఆటవికునకును సన్న్యాసికిని భేదము కలదు. ప్రాగభావమునకును ప్రధ్వంసాభావమునకును ఎంత భేదము కలదో, అనాగరకునకును సన్న్యాసికిని అంత భేదము కలదు. అదియునుగాక, సన్న్యాసియైనవాఁడు మొదటి మూఁడుపురుషార్థము లందును సంఘమందుండి ధనమును సంపాదించి సంఘసేవఁ జేసియున్నాడు. అటుపైని 55 సంవత్సరములకు పైన ఉద్యోగమును చాలించి యుపకారవేతనమును పుచ్చుకొన్నట్లాతఁడు సన్న్యసించిన మన మేల యతనిని నిందింపవలెను? ఆతఁడు కోరిన యుపకారవేతనము పూటకు పిడికెఁడు బిచ్చమే కదా! ముదుసలియుద్యోగియులు 'ఫింఛను' పుచ్చుకొనకున్న యువకులు ఆస్థానమునకు రావీలుకానట్లు కొందఱు సన్న్యసించి బయటకు తొలగకున్నచో యువకులకు అవకాశము లెక్కడనుండి వచ్చును? కావున సన్న్యాసివలన దేశమునకు రాఁబోవు నుపద్రవ మేమియును లేదు వారికిచ్చు బిచ్చమువలన దేశమునకు దారిద్ర్యము రాదు. వారు సంపాదింపకుండుటవలన యువకులకు మఱింత సావకాశములు గల్గునే గాని వేరొండు గాదు. ఇంతకంటెను విపులముగ నీవిషయమును చర్చించుట కిది తావుగాదు.

ఇంకను వాంఛలను వృద్ధిచేసినఁగాని నాగరకత గల్గదను మూలసూత్రమును పరికింతము. అది యెంతవఱకు సత్యమో ఇదివఱకు తెలిపియుంటిని. నిష్కాములమాట చెప్పినప్పుడా సూత్రమునఁ గల యాభాసయును సూచింపబడియెను. వాంఛలను వృద్ధినొందించుట న్యాయమే గాని ధర్మార్థకామమోక్షము లను మార్గములందే వానిని ప్రసరింపజేయవలయును. పురుషార్థములు రైలు పట్టాలవంటివి పట్టాలనుండి తొలగిన రైలు నష్టమగును. అటులనే పురుషార్థముల నతిక్రమించిన మనుజుఁడును. కాన పాశ్చాత్త్యుల ఆర్థికసూత్రమును మన మీతీరున సవరింపవలయును. కొన్ని యుదాహరణములను చూపినచోఁ పైని జెప్పిన సవరణ ఆవశ్యకత బాగుగఁ దెలియగలదు.

మన దేశములో నవిభక్తకుటుంబము లీనాటివఱకు నిలచియే యున్నవి. పశ్చిమదేశమందు సంసారమనఁగా- భార్య భర్త. ఉన్నచో వారి సంతానము. ఇంతియే మన సంసారములు. వీరితో సరిపోవు. అవివాహితులగు తమ్ములు, చెల్లెండ్రు, వితంతువు లగు తోఁబుట్టువులు, పినతల్లులు, మేనత్తలు, ఇంక నెందఱో యుందురు. ఇట్టి సంసారములను చూచి పాశ్చాత్త్యార్థికు లే మనుచున్నారో వింటిరా? అవిభక్తకుటుంబములలో చాలమందికి స్వయంకృషి లేకయే జీవితము గడచుటచే నుత్సాహశక్తి తగ్గిపోవుచున్నది. సోమరితనము బలియుచున్నది. మఱియును సంపాదకుఁడైనవాఁడు సంసారభారముచే క్రుంగిపోయి ధనార్జనమందు నూతనమార్గములఁ ద్రొక్క సాహసింపఁడు. ఒకఁడు సంపాదించు ధనమనేకమందికై వెచ్చింపబడుటచే విశేషధనము కూడఁబెట్టుటకు వీలు లేదు. అందుచే మూలధనము (Capital) వృద్ధియగుటకు అవకాశము లభింపదు. కావున నవిభక్తకుటుంబము లనర్థకము లని వాదించుచున్నారు. ఈవాదము ధనమే పరమార్థమని యెంచువారికి సమంజసమై తోఁచవచ్చును. గాని, కుటుంబశబ్దార్థము నెఱిగి బంధువుల ప్రేమించు వారికి రుచింపదు. ఇట్టి కుటుంబములే లేనిచోఁ కన్నుదెరువని పసికూనలు, కదలలేని వృద్ధులు, దిక్కులేని వితంతువులు, వీరందఱేమి కావలయును? పశ్చిమదేశములందువలె ముసలివాండ్రను ప్రభుత్వమువారు పోషించుట ఇంతకంటె సులభమా? సౌఖ్యమా? మగవాండ్రతోఁబాటు అసహాయులగు స్త్రీలుగూడ జీవనోపాధికై ప్రపంచమున నల్లాడుచున్న నైతికప్రవర్తనము సాధ్య మగునా? సంపాదించుకొనగలిగినఁ దినుము. లేకున్న పస్తు పరుండుము. అని జాతివారన్నట్లు అక్కటికముగల ఆర్యుఁ డెవఁడైన తన చిన్నతమ్ముని, ముసలితండ్రిని, తలచెడిన తోఁబుట్టువు ననఁగలఁడా?

మఱియొక యుదాహరణమును చూడుడు. పశ్చిమదేశములందు స్త్రీపురుషులకు వివాహముపై వాంఛ తగ్గుచున్నది. దీనికిఁ గారణ మేమన- వివాహమువలన జనసంఖ్య మితిమీఱి దేశము దరిద్రస్థితిలోనికి వచ్చునని కొందఱు ఆర్థికులు చెప్పుటచే దేశాభ్యుదయముకొఱకవివాహితులై ధనము సంపాదింపవలయు ననుకొనిరి.

ధనముకొఱకై సర్వసంగపరిత్యాగమును చేసికొనుటకు సిద్ధపడువారికి సూత్రము మిక్కిలి విహితమై తోఁచవచ్చును. ఏలయనఁగా వివాహము లేకున్న సంసారపు టీతిబాధ లేమియును గల్గవు. బిడ్డలను పోషింప నవసరము లేదు. ఎవరంతట వారు సంపాదించుకొని స్వచ్ఛందవిహారము చేయవచ్చును. ఇట్టి యుద్దేశములు శ్లాఘ్యము లనియు, మనదేశస్థుల కిది లేకుంట శోచ్యమనియును యదునాథసర్కారు మున్నగు నార్థికపండితులు వ్రాసియున్నారు. పై నుదాహరించిన యుద్దేశ్యము లెంతవఱ కవలంబింపదగినవో యూహింతము. అమితముగ జనసంఖ్య వృద్ధియైనచో తినుబండారములు సరిపోక దారిద్ర్యము వృద్ధి కావచ్చును. ఐనను జనసంఖ్య వృద్ధికాకుండ మాన్పుటకు వివాహమును మానుమని బోధింపవలయునా? వివాహముల మానుచున్న పాశ్చాత్య దేశములం దెట్టి దురాచారములు ప్రబలుచున్నవో చూచితిరా? గృహస్థధర్మమం దుండియు గర్భోత్పత్తి కాకుండ మాన్పువారు, భ్రూణశిశుహత్యాదుల కొడిగట్టువారు, అవివాహితులై యుండి కామమును జయింప నుపాయాంతరముల నారయుచున్నారు. ఇట్టి దుర్నీతిపరు లందఱును బలియుచున్నారు. ఒకానొక తుచ్ఛమార్గమువలన జితేంద్రియత్వము కల్గునని మనదేశమం దీమధ్య కొందఱు నవీనవేదాంతులు తలంచినట్లు - వీరును అట్టిమార్గమువలననే ఐశ్వర్యము సిద్ధించు నని యపోహ నొందుచున్నారు. కాని యట్టితుచ్ఛపుఁ బనులవలన వారికి జితేంద్రియత్వమును లేదు. వీరికైశ్వర్యమును లేదు.

మఱియు నీస్థితిగతులవలన ఫ్రాంసు మున్నగు దేశములలో జనసఖ్య తగ్గఁజొచ్చినది. మూలిగెడి నక్కమీఁద తాటిపండు పడినట్లు, మొన్నటి ఘోరసంగ్రామము సంభవించెను. ఈ యుద్ధమందు లక్షలకొలఁది జనులు నిహతులైరి. మిగిలినవారైనను వివాహము చేసికొని ప్రజాభివృద్ధికిఁ దోడ్పడకున్న దేశము లెట్లు బాగుపడగలవు? అందుకని ఒక యుక్తిని పన్నిరి. ఏమిటది? బిడ్డలగన్న వారికి బహుమానములు! బ్రహ్మచారులకు పన్ను. ఇంతతో నాగక కొందఱు బుద్ధిమంతులు వివాహమును నియమమును తీసివైచినచో జనసంఖ్య అచిరకాలమున వృద్ధికాగల దని యభిప్రాయపడుచున్నారు. ఆహా! నాగరకత! ఎట్టివిపరీతములను పుట్టించుచున్నది!!

ఇట్టి దురవస్థలను మనదేశమం దెం నివారింపదగునో చూడుడు. జనసంఖ్య వృద్ధియగు నను భయమున్నచో, ధర్మశాస్త్రములందు విధించిన ట్లమావస ఏకాదశి మున్నగు నిషిద్ధదినములను వర్జించి నియమానుసారముగ భార్యలయందు సంచరింపవలదా? ఆశ్రమనియమములను పాటించి, బ్రహ్మచర్యమున, గురుకులవాసము చేసి, గార్హస్థ్యమున సంఘమర్యాదలననుసరించి ధర్మపత్నివలన తార్తీయపురుషార్థమునఁ బ్రవర్తించుచు, వానప్రస్థుడై మునివృత్తి నవలంబించి, సన్న్యాసియై కామములం దెగఁగోసి యోగముచే దేహమును చాలింపవలదా? ఇట్లు నియమానుసారముగఁ బ్రవర్తింపుచున్నచో ప్రజాసంఖ్య మితిమీరునా? క్షీణించు నను భయమును లేదు. మన మెన్నఁడును బ్రహ్మచారికి పన్నులను విధింపవలసిన పనియు లేదు. 'అపుత్రస్య గతిర్నాస్తి' అని ఏనా డెవఁడు వచించెనో అది నేటికిని చెల్లివచ్చుచున్నది. బ్రహ్మచారులకును, కళత్రమును గోలుపోయినవారికిని, మనదేశమందు కర్మ కధికారము లేదు. సభయందు పూజ్యత లేదు. అందుచే ప్రతిమనుజుఁడును తప్పక వివాహమును చేసికొనును. కన్యాదానము దానము లన్నిఁటిలోనికి నగ్రగణ్యమని మనవారి నమ్మకము. అవివాహితులకు వివాహము చేయించిన విశేషఫలము కల దని ఆర్యులు వచింతురు. అదియును గాక, వివాహముయొక్క అవసరానవసరములు తుచ్ఛమగు నార్థికబుద్ధితో పరికింపరాదు.

గీ. అఖిలదుఃఖరోగార్తున కౌషధంబు
సురుచిరంబుగ భార్యయ చూవె యెందు
ఒనర భార్యాసమేతుఁడై యున్నవాని
కెంత యాపదలయ్యును నెరుఁకపడవు. (నలచరిత్ర)

పరమ పతివ్రతయగు నరుంధతీదేవిని 'వశిష్ఠస్య తపోమయం జ్యోతి' రని ప్రశంసించియున్నారు. ఇందలి భావమేమో పాఠకు లూహించుకొందురు గాక.

కేవల ధనాశవలన నెట్టి విపరీతములు పుట్టునో నిరూపించుట కిట్టి యుదాహరణముల నెన్నిఁటినో చూపింపవచ్చును. కాని ముఖ్యముగ గమనింపవలసినవిషయమిది. సదసద్వివేకరహిత మగు కామమువలన వ్యష్టిసమష్టుల కిరువురకును దుఃఖమేకాని సౌఖ్యము లేదు. కామమువలన ద్వైతభ్రాంతి వృద్ధి యగును. ఈ భ్రాంతి దుఃఖమునకు మూలకారణము. "ద్వితీయాద్వై భయం భవతి" యని శ్రుతివాక్యము. కాన నద్వైతానుసంధానమునకు విరోధము లగు వాంఛలను వృద్ధి చేయవ

దని ఆర్థికశాస్త్రజ్ఞులు బోధించి తీరవలయును. యథార్థమన్ని శాస్త్రములకు నందఱు మనుజులకు నన్ని దేశములకు కాలములకు ఒకేరూపమున ప్రకాశించుచుండునే గాని వేదాంతశాస్త్రరీతిగ నిజమైన విషయము అర్థశాస్త్రబుద్ధ్యా అబద్ధము కానేరదు.

కావున నర్థశాస్త్ర మంతెయుఁ బైన నిరూపింపబడిన మూలసూత్రముపై నాధారపడి యుండవలయును. ఆ పునాదిపై నిలువబడకున్న నయ్యది యనర్థశాస్త్ర మగును గాని యర్థశాస్త్రము కానేరదు. అదియును గాక మన మర్థశాస్త్రము వ్రాయునప్పుడు ఒక్క మనుష్యప్రకృతినే గాక సమస్తశాస్త్రములను దానితో సమన్వయము చేసికొనుచుండవలయును. ఏలయనఁ బ్రపంచ మంతయు విరాట్పురుషుని స్వరూపము. అందుగల స్థావరజంగమము లన్నియు, పరస్పరసంబంధములు గలవై జగత్పాలకుని సంకల్పమును నెఱవేర్చుచుండును. మన మజ్ఞానమువలన నపోహపడుదుము గాని జగత్తునందు నిరర్థక మగు వస్తు వొక్కఁడును లేదు. పాము అపాయకర మగు జంతు వయ్యును, దాని గరళ మౌషధమునకు పనికివచ్చుచున్నది. పెద్దపులి క్రూరజంతు వయ్యును, పులిచేరువలన లోకమున కుపకారము గలుగుచున్నది. ఇటులనే స్థూలదృష్టికి నిరుపయోగములై కనుపట్టు ననేకములు ఉపయుక్తము లగుచున్నవి.

అఖండమై అనంతమై యనితర సాధారణ ప్రభావముగలదైన ఏక మగు జ్ఞానమును, తెలియమిచేతను, చేతగామిచేతను ముక్కలు ముక్కలుగ నఱికి - ఇది వేదాంతము, ఇది రసశాస్త్రము ఇది జంతుశాస్త్రమియ్యది యర్థశాస్త్రము అని పరస్పర విరుద్ధము లగు శాస్త్రముల నల్లక జగత్తత్వము నెఱింగి సర్వసమన్వయమును చేయవలయును. ఇట్టి సర్వసమన్వయజ్ఞానము లేకున్న నెట్టి యిక్కట్లు సంభవించునో చూడుడు. ఒకటి రెండు ఉదాహరణములు:—

పశ్చిమదేశములలో పక్షుల రెక్కలను టోపీలపై పెట్టుకొనుట అంద మని తలంతురు. కాన టోపీల చేయువారు పక్షులను చంప మొదలిడిరి. ఇట్లు కొంత కాలము గడచినపిదప జర్మనీదేశములో పైరు లన్నియు కీటకములవలన నాశన మగుట మొదలిడెను. అటుపై వ్యవసాయశాస్త్ర పండితు లందఱును కలసి పైరులు చెడుటకు కారణ మేమి? యని విచారించి కీటకముల దినుచుండు పక్షు లన్నియు నశించుటవలన కీటకములు ప్రబలుచున్న వని కనుగొనిరి. ఇప్పు డేమి చేయవలయును. కీటకములజంపుటకు క్రొత్తమార్గము కనుగొందురా? ప్రకృతిసిద్ధముగ కీటకముల జంపు పిట్టలను రూపుమాపి పైని పురుగులజంపుటకు మార్గాంతరముల నారయుట మేలా? పక్షులను జంపకుంట మేలా? సహజమగు దంతములను కొనువాఁ డెవఁడైన నున్నచో నూడగొట్టియమ్ముకొని కృత్రిమ దంతములఁ గట్టించుట మేలా? సహజదంతముల నిలువబెట్టుకొనుట మేలా?

ఇప్పుడు ప్రపంచ మంతటను, నేలబొగ్గు, వెండి, బంగారు ఇనుము మున్నగు ఖనిజములను విశేషముగ పైకి తీసి పారిశ్రామికాభివృద్ధికి సావకాశము కలిగించుచున్నారు. కాని భూమిలోపలికి త్రవ్వుకొని పోయి యచ్చటనుండు పదార్థముల నన్నిఁటిని బయటకు లాగివేయుటవలన వసుమతి వంధ్య యగుచున్నది. ఎరువువేసి పంటలు వృద్ధిచేసినను పండిన వస్తువులలో పూర్వపుబలము గానిసారముగాని లేదు.

ఈమధ్య కృత్రిమపు రంగులను తయారుచేయు పద్ధతిని కనుగొనిరి. ఈ పరిశ్రమవలన జర్మనీదేశము చాల లాభమును పొందినది. జర్మనీవారు యుద్ధమునకు పూర్వము కృత్రిమపు నీలిమందును తయారుచేయుచుండెడువారు. జర్మనీనీలిమందు రాగానే మనదేశములో నీలిమందువ్యవసాయ మడుగంటినది సహజ మగు నీలిమందు రంగునకే గాక ఔషధమునకుగూడ పనికివచ్చును. కృత్రిమపు నీలి కట్టి గుణములు లేవు, అదియునుఁ గాక సహజ మగు రంగులు నిలచినట్లు కృత్రిమవర్ణములు నిలువ వనియు, వానిలోనుండు సౌమ్యము వీనిలో లేదనియు, రంగుపనివాండ్రు మొఱ లిడుచున్నారు. రంగుపనిలో నాజూకుతనమును నిలువబెట్టుకొనుట మేలా? ధనముకై కృత్రిమవర్ణములను తయారుచేయుట మేలా?

మఱబియ్యము తెల్లగ మల్లెపూలవలె నున్న వని మనమందఱము సంతసించుచున్నను వానివలన నంజువ్యాధి ప్రబలుచున్న దని వైద్యులు చెప్పుచున్నారు. మన మిప్పుడు మఱబియ్యమును మానివేసినచో మన బియ్యపు ఫాక్టరీ లన్నియు దివాలాతీయవలసి వచ్చును. దంపుడుబియ్యములో నున్న రుచి బలము మఱబియ్యములో లేవని మన మందఱ మెఱుంగుదుము. కాననిప్పు డేమి చేయవలయును? కొందఱకు ధనము కూడుటకై బియ్యపుమఱల పెట్టవలయునా? అందఱు నారోగ్య

ముగ నుండుటకై దంపుడుబియ్యమును తినవలయునా? పాఠకులు నిర్ణయించుకొందురుగాక.

ఇట్లు ధనాశచే ననేకములఁ దెగనాడుచున్నాము. గ్రామఫోను హార్మోనియముల పైడాబు కాగలేక నాద బ్రహ్మయవతారము చాలింపవలసెను. నారదుఁడు భూలోకమునకు రామానినాడు. ముఱికినీళ్లనుండి కిరసనాయిలునుండి, సారాలనుండి తయారుచేయు నాటోదిల్బహార్ మున్నగు సెంటువాసనలవలన- కస్తూరి పునుఁగు, జవ్వాజి, అత్తరులు, మున్నగు- సుగంధద్రవ్యము లడుగంటుచున్నవి. మఱబట్టల వేగమునకు చౌకదనమునకు ఆగలేక డక్కామజిలిన్లు, సరిగెచీరలు, బనారసుపంచెలు, నేతమగ్గము లన్నియు మ్రగ్గిపోవుచున్నవి.

గిల్టునగలు ప్రబలుచున్నను, వెండిబంగారులపై మనస్త్రీలకు మమకారము వదలలేదు. కాని మనయార్థికు లందఱును, బంగారునగల ధరించుట నాగరకలక్షణమనియు, నిరర్థకముగ కొంతసొమ్ము నగలపై వ్యయము చేయుటకంటె బ్యాంకులలో వడ్డీకి వేసియో జాయంటుస్టాకుకంపెనీల వాటాలను కొనియో వినియోగించిన యెడల తమకును దేశమునకును లాభకరమనియును, వచించుచున్నారు. నిజమే! కాని, అలంకారము సహజమగు సౌందర్యమునకు వన్నె పెట్టుననియు, ముత్తైదువుల కలంకారములు సౌభాగ్యలక్షణము లనియు మనవారి వెఱ్ఱి నమ్మకము. నగ లన్నియు నమ్మి సొమ్ముచేసికొనకున్న నింతలో దేశమునకు దారిద్ర్యము రాదు. ఎవరిరాబడికి తగినట్లు వారు నగల నమర్చుకొనుటవలన విశేష నష్టము లేదు. అట్లు కాకుండ అలంకారరహితలై నల్లపూసలోనికి తెల్లపూస లేకుండ, త్రెంపిపోసిన చెవిపెవలెనున్న గృహిణులను జూచుకొన్నచో హిందువులందఱు నొక్కనాడే సన్న్యసింతురు. గిల్టునగల ధరింపవచ్చును గదా యందురేమో? సువర్ణమందు కొన్ని విలక్షణములైన లక్షణములు కలవని చెప్పుదురు. స్వర్ణము క్రిమినాశక మని పెద్దలు చెప్పుదురు. జాతివారికీ విషయము తెలియక పోయినంతమాత్రమున తప్పుగాబోదు. స్వర్గతత్త్వనిర్ణయమందే వారికిని మనకును భేదము కలదు. బంగారము లోహవిశేష మని వారి నమ్మకము. బంగారము తేజోరూప మని మనవారిసిద్ధాంతము. ఇటులే రత్నములందు గూడ శుభప్రదములగు లక్షణములు కలవందురు. వాని నన్నిఁటి చర్చించుట కిది తావుగాదు.

ఇటులే సర్వశాస్త్రసమన్వయజ్ఞానము లేనందువలన ననేకదోషము లుద్భవిల్లును. కావున శాస్త్రము వ్రాయునప్పుడు నాల్గుపుమార్థములను, నవరసములను మనుష్యునందుఁ, ఆమనుష్య తత్త్వమును తక్కిన స్థావరజంగమ తత్త్వములందును, సమన్వయించి సర్వజ్ఞతతోఁ గడగవలయునుగాని భేదదృష్టితోఁ బ్రయత్నించిన మిథ్యాజ్ఞానము తప్ప వేరొండు సిద్ధింపదు.

ఇంతవఱకును, అర్థశాస్త్రమందు ముఖ్యముగ గమనింపవలసిన మూలసూత్రములను విమర్శించియుంటిమి. ఈసూత్రములను తచ్ఛాస్త్రమునం దంతర్భాగములగు (1) అర్థోత్పత్తి (Prodnchin) (2) విభజనము (Dislubrurrin) (3) వినిమయము (Exchange) (4) అనుభూతి (Connumpliar) వీనియం దెట్లు సమన్వయింపవలయునో వ్రాయ నీవ్యాసమునందుతావుచాలదు కాని బుద్ధిమంతు లగు పాఠకులు అర్థశాస్త్రమందాయా భాగములు చదువుచున్నప్పు డీ సూత్రమును మనస్సున నుంచుకొన్నచో, పాశ్చాత్యపండితుల స్ఖాలిత్యములు పొడగట్టఁగలవు. గుణదోషవిచక్షణ జేయక పాశ్చిమ సిద్ధాంతముల గ్రహించుట మనకు శ్రేయస్కరము కాదు ప్రస్తుతవ్యాసము యొక్క యుద్దేశము ఆర్థికశాస్త్రవిద్యార్థుల కొక నూతనదృక్పథము నొసంగవలయు ననియే గాని వేరొండు గాదు.

అమృతాంజనము సిద్ధౌషధము ప్రతియింట నుండదగినది

అమృతాంజనమును విదేశములలో కూడ వాడుచున్నారు.

సోవియట్టులు

భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులు గారు

రాజ్యాంగ విధానము లనేకవిధములుగా నున్నవి. కొన్నింటియందు రాజు నిరంకుశప్రభువై యేలుచుండును. మఱికొన్నింటియందు రాజు తన యధికారము నంతను ప్రజాప్రతినిధుల సభ వశము చేసి తాను నామ మాత్రావశిష్టుఁడై సంఘములో పెద్దగా మాత్రమే గౌరవమును బొందుచుండును. మఱి కొన్ని రాజ్యములందు రాజు లేకయే పరిపాలనావిధాన మంతయుఁ బ్రజాప్రతినిధులతోఁ గూడిన యొకసభలోఁ గాని రెండుసభలలోఁ గాని నిల్చియుండును. మొదటితెరగతికి ఉదాహరణము: మొన్నటివఱకుఁ బ్రబలియున్న ప్రభుత్వముగల రష్యా, జర్మనీ, ఆస్ట్రియా దేశములు. రెండవతెరగతికి ఉదాహరణములు: ఇంగ్లాండు, ఇటలీ, జపాను దేశములు. మూఁడవతెరగతికి: ఫ్రాన్సు, అమెరికాలోని సంయుక్తరాష్ట్రములు, స్విడ్జర్లాండులు. ఇవి మొన్న మొన్నటివఱకు ఏర్పడి ఉన్నటువంటి రాజ్యాంగ విధానములు. కాని యుద్ధము ముగియుటకు కారణము అనండి- లేక, ముగిసిన ఫలిత మనండి, జర్మనీ రుష్యా ఆస్ట్రియా దేశములలో నిరంకుశప్రభుత్వము నశించినది. రుష్యా దేశములో నిరంకుశప్రభుత్వముపై ప్రజలకు గలిగిన వైమనస్యమే నిరంకుశరాజుయొక్క పతనమునకును, యుద్ధముయొక్క ఆకస్మికమగు ముగింపునకును కారణములై ప్రజాపరిపాలనాస్వాతంత్ర్యమునకు మార్గము చూపెను. జర్మనీ ఆస్ట్రియా దేశములలో అట్లు కాక, యుద్ధమునందు పరాజితులైన ఈ రెండు దేశముల రాజులును పలాయితులు అయినపిమ్మట ప్రజలు బాధ్యతాయుత్తపరిపాలనమును స్థాపించుకొనిరి. కాని రుష్యాయందు స్థాపింపఁబడినపరిపాలనము పైన వివరింపఁబడిన మూఁడవతెరగతి పరిపాలనమువంటిది కాదు. ఆ మూఁడవ పరిపాలనయందు స్వాతంత్ర్య మున్నట్లు కనఁబడినను, సంఘముయొక్క ఆర్థికస్వాతంత్ర్యమును ధ్వంసము చేయు విధానము లుండుటచే రుష్యనులు వీనిని అవలంబింపలేదు.

పాశ్చాత్యదేశస్థుల సభ్యత యంతయును వర్తకముపై నాధారపడి యున్నది. ఈ వర్తకమును ఎవరి యింట వారు చేసికొనక, యావన్మంది ప్రజలు సంఘముగా నేర్పడి ద్రవ్యమును ప్రోవుచేసి, ఫ్యాక్టరీలు ఏర్పఱచి వేలకొలఁది కూలివాండ్రను నియమించి, లాభమును పొందుచున్నారు. ఇట్లు సంఘముల మూలమున వర్తకముచేసి కూలివాండ్రచే యావత్తుపనిని చేయించి సాంఘికులు శ్రమ లేకయే కోటీశ్వరు లగుచుండిరి. కూలివాండ్రందఱు తమ శ్రమవలన తమకు కూలి మాత్రమే లభించుటయును, సాంఘికులు అనాయాసముగా కోటీశ్వరు లగుటయుఁ దెలిసికొని సమ్మెకట్ట నారంభించిరి. ఈ అవబోధము 1878 లో ఇంగ్లాండునందు ప్రారంభమైనది. ఇంతకు పూర్వము యజమాని కూలివానిని వదలిన నేరము లేకుండుటయు, కూలివాడు యజమాని సేవను వదలిన వానిపై క్రిమినల్ నిందారోపణయు నుండెడిది. అది మొదలు ఇంతవఱకు కూలీలు సంఘము లేర్పఱచుకొని తమ ప్రతినిధులను పార్లమెంటునకు క్రమవృద్ధిగా ఒకరిని ఇద్దరిని పంపుచు నేడు సుమారు 70 మందిని పంపఁగలిగియున్నారు. నేఁడో రేపో వీరు రాజ్యాంగవిధానమునందు మంత్రిపదవులను గూడ, ఇప్పటివలె ఒకరిద్దరు కాక, పూర్ణముగ నలంకరింపగలరు. వీరలనుండియే ప్రధానమంత్రి నియమింపఁబడును. ఆయన తమ సహచరులను, పాలకపువర్గము వారి నుండియే ఏరుకొనును. కాని ఐరోపాయొక్కయు, ఇంగ్లాండుయొక్కయు ఆర్థికసమస్య, ఇట్టి పై పూత పెట్టుటవలన తేలదు. పెట్టుబడిదారులకును పాటకపువర్గము వారికిని గలుగు పోరాటము ఎక్కువ లోఁతైనది. గాఢమైన కారణములును సాంఘికపరిస్థితులును ఈ సమస్యయందిమిడియుండుటచే సమస్య క్లిష్టముగఁ గన్పించుచున్నది. ఈసమస్యయందున్న సారాంశము లెట్టివి? ఏ వస్తువు నుత్పత్తి చేయవలె నన్నను కుటుంబవ్యక్తి నశించినది. బహుజనము వాటాలు వేసికొనెద మని నటించుచు, ఏ కొలఁదిపాటిజనమో భాగ్యవంతు లయినవారు వాటాల నన్నిటిని తములో తామే పుచ్చుకొని కంపెనీలను స్థాపించి పని చేయువారిని కేవలము కూలీలనుగ చూచుచు, వారిచే ఒకవస్తువును మొదటనుండి తుది

వఱకు చేయింపక వస్తువుయొక్క వివిధభాగములు వివిధ జనుల కిచ్చి యంత్రసామగ్రిచే ప్రతివస్తువును ఉత్పత్తిచేయు విధానమును బలపఱచి యజమానులగు కొలఁదిమంది పనివాండ్రశ్రమచేఁ గలుగు స్వేదబిందువులపైనను, రక్తబిందువులపైనను నాధారపడియున్న భాగ్యభోగ్యముల నెల్ల ననుభవించుచున్నారు.

ఏ మనుష్యుడును ఏ స్త్రీయు ఏ బిడ్డయు తన కుటుంబములో తన స్వంతపని చేసికొనుటకు అవకాశమును పొందజాలక అందఱును ఒక్క యంత్రజాలమునందు—ఒక్క ఇంద్రజాలమునందు ఒక్క మహేంద్రజాలమునందు చిక్కుకొని ఒక్క మంత్రమునకు లోఁబడియున్నారు. ఏసంసారములోను తల్లితండ్రులును బిడ్డలును కలిసి, మనకుమ్మరులు మనసాలీలు మన నేతగాండ్రు కమ్మరులు విశ్వకర్మలు చాకలులు, రంగులవారు మున్నగు కుటుంబములవలె ఒక్కమనస్సు ఒక్కహృదయముతో - ఒక్కదీక్షతో - పనులను మొదలునుండి తుదివఱకు చేయుటకు అవకాశమును గలిగియుండఁజాలకున్నారు. అంతేకాదు. చంటిబిడ్డలను వదలి, తల్లులు యంత్రశాలలోనికి పనులకు పోవుచుండ, చంటిబిడ్డల నెల్ల నొక్క ప్రదేశమునందుఁ గూడఁబెట్టి గొఱ్ఱెలను కాఁచినట్లు, ఏదాయియో వీరిని జాగ్రత్తగా చూడవలసి వచ్చుచుండ, నిదియే మహాసంస్కరణ మని పాశ్చాత్యులు మురిసిపోవుచున్నారు. ఈ పద్ధతు లన్నియు సంసారములను విచ్ఛిన్నము చేసినవి. యంత్రములకు ప్రజలను దాసులను చేసినవి. ఏకొలఁదిమందికో భాగ్యభోగ్యములు మెండై జనసామాన్యమునకు తిండిలేక వసతిలేక మలమల మాడి పోవుచున్నారు. ఒకప్రక్కన 40 అంతస్తులమేడలో ధనికుఁడు కాఁపురముచేయుచు మురిసిపోవుచుండ, ఆసౌధము ప్రక్కనే 10 కుటుంబములు ఒకచిన్నగదిలో స్థలము లేక, పఱుఁగులేక, మంచిచెడ్డలు లేక, ముఱిగిపోవుచున్నారు. వంటచేసికొనుటకు-సంసారములకు-స్థలమును సావకాశమును లేక, పూటకూళ్ల ఇండ్లనుండి అనేకకుటుంబములు ఆహారమును దెచ్చుకొనుచున్నారు. పట్టణములలోని కార్మికులకు ఇండ్లు లేక, పెనిమిటి ఒకయింటను భార్య మఱొక ఇంటను, రాత్రులందు ఇరుగుపొరుగువారి యిండ్లలోను, 4 మాసములు కాలయాపన చేయవలసి వచ్చినది. కళాప్రవీణత యనునది వలయు పరిశ్రమలందు గూడ - అనఁగా తివాచీనేతయందు అనుకొనుఁడు—ఆ లతలు ఆపుష్పములు ఆ సౌందర్యము ఎవరి తెలివితేటలవలన వారు ఉత్పత్తిచేసి, అట్టి స్వజనశక్తిచేఁ గలుగు పరమానందమును బొందుటకు బదులుగ, యంత్రముచే సర్వము గావింపఁబడుచుండ - ఒకఁడు ఉన్నిని అందిచ్చువాఁడై, ఒకఁడు చుట్టువాఁడై, ఒకఁడు బొత్తిపెట్టువాఁడై, ఒకరిపనికిని మఱియొకరిపనికిని సంబంధము లేక, ఒకరికిని మఱియొకరికిని పనిలో కలుపుగోలుతనము లేక, ఎవరికి వారే యమునాతీరే అను సామెత ప్రకారము జీవనము నలుపుచున్నారు. ఐరోపాఖండమునంతను ఆవరించియున్న మహాదోషము ఇది. ఈ పోరాటము కేవలము - ధనము ఆర్థికస్థితి కుటుంబపోషణము గృహసౌకర్యము మున్నగువానితో నంత్య మగునది కాదు. ఈ సమస్య సంసారనిర్మాణము సాంఘికనిర్మాణము అను క్లిష్టసందర్భములకు వర్తించునది. ఇది కేవలము కూలివాండ్రు రాజ్యాంగాధికారము స్వీకరించుటతో తేలదు. వారు మంత్రిపదవుల నలంకరించుటవలన అంత్యము కాదు. బొగ్గుగనులను దొరతనమువారి వశము చేయుటవలనఁ దదినొందదు. అధికారములో నుండువారియొక్కయే కాకఁ బ్రజాసామాన్యము యొక్కయు సాంఘికాదర్శముల యొక్కయు సంసార లక్షణముల యొక్కయు, పద్ధతులు ధర్మములు పరిపూర్ణముగ మారవలెను.

ఇట్టి విప్లవపూర్వకము లగు మార్పులను చేయఁగలుగునది ఎవరు? ఆ మార్పు లన్నియు పాశ్చాత్యపద్ధతులలో ప్రాగ్దేశపు ధర్మములను వ్యాపింపఁజేయఁగలవారే నిర్వర్తింపఁగలరు. ఎక్కడ ప్రాక్పాశ్చాత్యసంపర్కములు సరిసమానముగ కలిసియున్నవో అక్కడనే ఈ సమస్య తేలగలదు. ఎక్కడ పాశ్చాత్యభౌతికాదర్శములును ప్రాగ్దేశపు ఆధ్యాత్మికాదర్శములును సమ్మేళనము చేయఁబడగలవో అచ్చటనే ఈసమస్యను తేల్చుటకు అవకాశము లుండును. అట్టి దేశము రుష్యాదేశము. రుష్యా ఐరోపాఖండమునకు ఎంత చెందియున్నదో ఆసియాఖండమునకు కూడ నంతయే చెందియున్నది. ఈ విషయము కేవలము ప్రాతప్రపంచమునకే కాక భావప్రపంచమునకు కూడ వర్తించుచున్నది. అట్టి రుష్యాదేశమునందు విప్లవమునకు అంకురములు 1905 సంవత్సరములోనే ప్రారంభించినవి. కాని 'జారు' గారి నిరంకుశప్రభుత్వబలముచే నవి అకాలమరణము నొందినవి. ఐరోపామహాసంగ్రామము ప్రారంభమయిన

మూఁడు సంవత్సరములకు రుష్యావారు జర్మనీవారితో తలవనితలంపుగ ఆకస్మికముగ సంధిచేసికొనిరి. ఆసంధి చేసికొనుటకు గల కారణములలోనే రానైయున్న మహావిప్లవబీజములు గన్పించుచున్నవి. రుష్యాప్రజలు ఈ యుద్ధమునకు, రాజులును ధనికులును పెట్టుబడిదార్లగు వర్తకులును కారకులని గ్రహించి ప్రజాసామాన్యము ఎన్నిలక్షలు మరణించినను, తత్ప్రయోజన మంతయు ధనికులను ఇంకను ఎక్కువధనికులుగను పేదలను ఇంకను ఎక్కువ పేదలుగను మార్చు నను నమ్మకముతో ప్రజలు కట్టుగట్టి యుద్ధము చేయ మని నిశ్చయించుకొని విప్లవము సలిపి, రాజ్యాంగవిధానమును మార్చి, జారును పారద్రోలి, జర్మనీవారితో పరిపూర్ణము లగు అపజయలక్షణములతోఁ గూడి వంచనపూర్వకమగు సంధిని బ్రెస్ట్‌లెటోవిస్కునొద్ద చేసికొనిరి. దీనికి కారణము మనకు తరువాత రుష్యాలో జరిగిన సందర్భములవలన స్పష్టము కాఁగలదు. ప్రక్కయింటివారితో చిన్నసందు తగాదాచే పోట్లాడుటవలన, ఇక్కడ ఇల్లంతయు గుల్ల అయి, నాశనమగుచు గబ్బిలములకు నిలయము అగుచుండ, సందును వదలుకొని, ఇంటిని చక్కబఱచుకొనుటయే శ్రేయస్సని రుష్యావారు తలంచి ఇట్లు చేసిరి. 1917-వ సం. మార్చిలో మొదటి విప్లవమును 1917-వ అక్టోబరులో రెండవ విప్లవమును జరిగినవి. అప్పటినుండి క్రమక్రమముగ విప్లవకారులు బోల్షివిక్కులు తమసంఘములను స్థాపించుకొని సురక్షితముగ రాజ్యము చేసికొనుచున్నారు. ఈసంఘములపేరే సోవియట్ అనెదరు. సోవియట్లన్నియు వ్యవసాయకులయు కూలివాండ్రయు సిపాయి లయి సంఘములు పనిచేయు వానికి ఈ సంఘములలో ప్రవేశము లేదు. పనిచేయు వానికి లేని అధికారమును లేదు.

ఈ సంఘనిర్మాణమును గూర్చియు రాజ్యాంగ విధానమును గూర్చియు ఇంచుక సూచన మనము తెలిసికొనవలసి యున్నది. ప్రతిగ్రామమునందును ఒక్కొక్క సోవియట్ ఉండును. కొన్ని గ్రామములు కలిసిన మన ఫిర్కావలెనే రుష్యాలో ఓలోస్టు అందురు. ఓలోస్టు కొక్కొక్కసంఘ ముండును. ఆ సంఘమునకు గ్రామసభలు ప్రతినిధుల నంపెదరు. మాసమున కొక్కొక్కసారి 'ఓలోస్టు' మహాసభ జరిగి గ్రామవ్యవహారము లెల్ల పరిష్కరింపఁబడును. దీని కార్యనిర్వాహకసంఘము తక్కిన సమయసందర్భములయందు పరిపాలన సలుపుచుండును. ఓలోస్టు సంఘముల ప్రతినిధులు మండలసభికులుగను, మండలసభల ప్రతినిధులు రాష్ట్రీయసభికులుగను, రాష్ట్రీయసభల ప్రతినిధులు అఖిల రుష్యాసభా ప్రతినిధులుగను, నుందురు. ఓలోస్టు సంఘమువలెనే మండలసంఘమును రాష్ట్రీయసంఘములును అఖిలరుష్యాసంఘమును, సంవత్సరమునకు రెండుసార్లకు తక్కువ గాకుండ మహాసభలను జరిపి అందు పరిపాలనావ్యవహారములను చక్కఁబెట్టుచు మధ్యసమయములందు ఆయాసంఘములకు చెందిన కార్యనిర్వాహణసంఘములే పరిపాలనము చేయుచుండును. అన్ని విషయములందును పరిపాలనావిధాన మంతయు మన కాంగ్రెసు అంగవిధానమునే పోలియున్నది. రుష్యాలో ఎన్నికలు బహిరంగముగ జరుగును. ఎందుచేత ఇట్లు జరుగును ? పూర్వము 18-వ శతాబ్దమందు ఎన్నికలు రహస్యముగ జరుపుపద్ధతి నుపక్రమింపఁజేయుటకు సబబేమియో తెలిసికొనినచో ఈ సబబు తెలియఁగలదు. యజమానుల నుండి కూలివానికిని ధనికునినుండి దరిద్రునికిని అప్పు నిచ్చినవానినుండి పుచ్చుకొన్నవానికిని, భూస్వామినుండి వ్యవసాయకునికిని తొందర గలుగకుండ నుండుటకు ఇట్టి యుక్తి అప్పుడు కనిపెట్టఁబడెను. అప్పుడు బర్కువంటి మహావేత్తలు ఈ రహస్యపు ఎన్నికలను నిరసించిరి. కాని అప్పటినుండి ఇప్పటివఱకు ప్రబలియున్న సందర్భములో రహస్యపు ఎన్నికలు అనివార్యములై యుండినవి. ఎప్పుడు యజమానుడు కూలివాడు ధనికుడు దరిద్రుడు భూస్వామి వ్యవసాయకుడు అమ్మువాడు కొనువాడు అను విచక్షణ సమసిపోయెనో, అప్పుడే మొగమాటములకు గాని నిర్బంధమునకు గాని అవకాశములు గూడ సమసిపోయినవి. ఎన్నికలకు రహస్యము అనావశ్యకమైనది. ఇంతేకాక సోవియట్ల పద్ధతిలో ప్రతినిధులను పంపిన పిమ్మట పంపువారు ప్రతినిధుల కెన్నఁడును అనువర్తనులై యుండ నవసరము లేదు. ఎప్పుడు ప్రతినిధి ప్రజల యభీష్టమునకు వ్యతిరేకముగా సంచరించుచున్నట్లు అనుమానము కలుగునో అప్పుడు వారియందు ఆరోపింపబడిన ప్రాతినిధ్యమును రద్దు చేయుటకు రుష్యాప్రజలు అధికారముంచుకొన్నారు.

ఈ సోవియట్లు, ఐరోపాఖండములో పూర్వమునుండియు ప్రజాప్రభుత్వమును బాధ్యతాయుత ప్రభుత్వమును గలిగియుంటి మని గర్వించు ఇంగ్లండు ఫ్రాన్సు ఇటలీ దేశస్థులకు రుచింపక, చిరకాలము సోవియటుపద్ధతి,

వారి యంగీకారమును బడసియుండ లేదు. కడపటికి 'అపజయము పొందినచో తిరుగుబాటు. జయము పొందినచో మహావిప్లవము' అను ఆంగ్లలోకోక్తిని అనుసరించి జయముపొందిన యీ సోవియట్ (బోల్షవిక్) విధానము కాలక్రమమున వివిధరాజ్యాంగముల యంగీకారమును బడయుటయే గాక ఆయా రాజ్యాంగము లెల్ల సోవియట్‌రష్యాతో వర్తకసంధి చేసుకొనుచున్నారు. మరియు రష్యాపై - స్త్రీలను సంఘముపాలు చేసి రనియు బిడ్డలను దేశముపాలు చేసిరనియు దుర్వాదంతులు వేసిన యాంగ్లేయ ప్రజలే ఈ సోవియట్ రుష్యానుండి ఒక్క వరమునుమాత్రము గోరుచున్నారు ఆవర మెట్టిది? "మేము మీతో వర్తకము చేయుదుము. మీ గోధుమపంట మాకు ఆవశ్యకము. అది లేకపోయిన మాకు తిండికి కష్టము. మా యంత్రసామగ్రి మీకు పంపెదము. ఇది లేనియెడల మీకు జరుగుబాటు కష్టము. కాని మీ బోల్షివిక్ భావములు మాదేశమునకు రాకుండ చేయుడు. అట్టి ప్రచారకులకు డబ్బును ఈయవద్దు." అని ఈ యొక్క వరమును ఆంగ్లేయులు రుష్యనులను ప్రసాదింప మని కోరుచున్నారు. తమయొక్క సాంఘిక విధానము, తమ పెట్టుబడితనము, తమయొక్క పారిశ్రామికపద్ధతులు, నిలువవలె నని కోరెడు ఆంగ్లేయులు-ఇట్టి వరమును కోరుట సహజము. కాని రుష్యావారు ఆవరమును ప్రసాదించెదమని తాత్కాలికముగ నంగీకరించినను వారిప్రతిజ్ఞ ప్రపంచమునందెల్ల తమ దేశమున స్థాపింపబడిన రాజ్యాంగవిధానమువంటి విధానములే ప్రబలియుండవలె నని అయి యుండుటచే వీరి వాగ్దానమునందు ఆంగ్లేయులు విశ్వాసమును ఉంచజాలకున్నారు. రుష్యనులు పదార్థములను ఉత్పత్తిచేయు కార్యములయందు వృత్తులను కల్పించుకొనక, పంటలను పండించుకొనక, పనులుచేయక, జ్ఞానసముపార్జనయందు కాలము గడుపక, కేవలము పరభృతు లయి, జలగలవలె ఇతరుల రక్తమును పీల్చుకొని తన్నాశ్రయించుకొన్న ప్రజలకు ఇంచుకైన మేలు కలిగింపజాలని ఉన్నత తరగతులకును మధ్య తరగతులకును జెందియున్న ప్రజలను అంత్యము చేయుటయే లక్ష్యముగ నుంచుకొనుచున్నారు. అందుచేతనే ఇట్టివారికి వోట్లు నిచ్చుట లేదు. కాని పరిపాలనయందు పాల్గొనువారెల్లరు శరీరకష్టము చేయవలసిన దని నిర్బంధము లేదు. ఉపాధ్యాయులకు ఉద్యోగస్థులకు వర్తకులకు సహకారులకు ఎల్లరకు ప్రాతి ్యము గలదు. కావలసిన దెల్ల సంఘముకొఱకు ప్రతి వ్యక్తియు పాటుబడవలయును. ఈ ధర్మమును అనుసరించియే, రాజ్యాంగమునకు అధ్యక్షుఁ డగు లెనిన్ (Laenin) సేనానియును ట్రాట్స్కీయు, వారమున కొకసారి శని ఆదివారములలో చేతులతో పని చేయుదురు. మురుగుకాలువలు తుడుచుటయో రాళ్లు బ్రద్దలు కొట్టుటయో ఏదో ఒకపనిని ప్రతి రుష్యనుడును, వారమున కొకసారి ఒకగంటపైనను చేయవలయును. ఇట్లు దేశములో 100 కి 90 మంది రాజ్యాంగ విధానమునందు పాల్గొనుచున్నారు. అమెరికాలో గూడ ఇంతమంది పాల్గొనుట లేదు. చేతితో గాని బుద్ధితో గాని పని చేయువారెల్లరు సోవియట్ సభలయందు ప్రాతినిధ్యము కలిగియున్నారు. ఉపాధ్యాయులు వైద్యులు వీ రెల్లరు ప్రాతినిధ్యము కలిగియున్నారు. ఆఱువారములకంటె ఈరాజ్యము నిలువ దనుకొన్న సోవియట్ ప్రభుత్వము ఇప్పుడు శాంత పరిపాలనమును జరుపుచున్నది.

రుష్యాప్రభుత్వముమీఁద వేసిన యపవాదములు ఇన్ని అన్ని అని చెప్పుటకు వీలు లేదు. మాస్కోపట్టణము నంపు ముప్పాతిక తగులఁ బెట్టబడె నను వదంతికి ఆధారమంతయు అయిదిండ్ల దహనమే. జారుగారి 'క్రెమ్లిన్' అను మహాసౌధము నాశనము చేయబడె ననుమాట విని పరిశోధింపగా ద్వారముయొద్ద నున్న ఒక శిలాప్రతిమయొక్క భాగ మొకటిమాత్రము విరిగినటుల కనుపించెను. మఱియు నచ్చట సురక్షితముగ నున్న రెండు గోడలలో కొన్నిగుండ్లు రంధ్రములు కనుపించెను. కాని కొన్ని విపత్తులు జరిగినమాట నిజమే. రుష్యాలో పెద్ద ఉద్యోగులుగ నుండి యున్నవారు రైలువద్ద బాటసారుల సామాను మోసికొని పోవుచుండిరి. నిర్ణయింపఁబడిన కూలిమీద దమ్మిడియైనను ఈనాము అడుగుటకు వీలు లేదు. పెట్రోగ్రేడ్ పట్టణములో ఒకరోజు మంచు విశేషముగా పడిన పిమ్మట శరీరపుష్టిగల ప్రతివాడును మంచును తీసివేయవలసిన దని ఉత్తరువు చేసిరి. ఈ ఉత్తరవును ఇంటింటికి నుండు ఉపసంఘమువారు అమలుపరచిరి. సొవియట్లు అధికారములోనికి రాగానే బ్యాంకుగుమాస్తాలును కచేరిగుమాస్తాలును పూర్వపు అధికారులచే ప్రోత్సాహింపబడి సమ్మెకట్టిరి. వెంటనే "లెనిన్" క్రొత్తపరిపాలనాధ్యక్షుడు బ్యాంకుల నన్నిటిని పట్టుకొని యెంత భాగ్యవంతు డైనను సరే తన కుటుంబములో "ఒక్కొక్క మనిషికి మాసమునకు

45 రూపాయలకంటె సొమ్మును పొందజాలడని ఉత్తరువుచేసెను. తక్షణమే ఈభాగ్యవంతులు సమ్మెకట్టిన వారిని పోషించుటకు డబ్బులేక సమ్మెను నిలిపివేసిరి. ఇంతియ కాక 'ఆపత్తుమీాద అవమానమా?' అన్నట్లు డబ్బుగలవా రందఱు-మాసవారి మనోవర్తి తీసుకొను నప్పుడు వరుసగా నిలువబడవలె నని ఉత్తరువు చేయబడెను. ఇందువలన రవ్వలు బంగారముతో మెరిసిపోతున్న స్త్రీలుకూడ ఇట్లు నిలువవలసి వచ్చెను.

ఈ అపవాద లన్నిటికి కారణ మేమనగా రష్యాలో పరిశోధనకు పోయిన ప్రేక్షకు లెల్లరు తమతమ దేశములోని కెల్ల భాగ్యవంతులు. రష్యాలోని విప్లవము భాగ్యవంతులను అధికారమునుండి తప్పించుటయే కాక భాగ్యవంతులు, పెట్టుబడిదారులు అను తరగతికి చెందిన వారిని నిర్మూలముచేయుటయే యని వీరు గ్రహింపజాలక రష్యాకుపోయినప్పుడెల్ల అచ్చట పరిస్థితులను వీరు అవగాహనచేసుకొనజాలకున్నారు. విప్లవసమయమునందు జనులను విభజించునది యుద్ధముకాదు. ప్రవర్తనయే! విప్లవము లన్నియు జయప్రదములు కాకపోవచ్చును. విప్లవ మనునది ఒకచర్య కాదు. రాజకీయ జీవనమునందు ఒకకృత్యము కాదు. ఒకఅవస్థ. ఒకదశ. ఒకమార్పు ఒకపరివర్తనము. విప్లవ ప్రతికూలు రెల్లరు ఒకచర్య యని భ్రమించి దానిని నశింపచేయవలయునని ప్రయత్నము గావింతురు. ఆ ప్రయత్నమే ఈపరివర్తనమును బలపరచును. విప్లవము జయప్రదము కాకపోయినదని దాని ప్రముఖతను గోల్పోదు. ఫ్రాన్సు దేశమునకు స్వేచ్ఛాస్వాతంత్ర్యములు లభింపకపోయినను ఐరోపాఖండములోని తక్కినదేశముల కెల్ల ఇట్టి స్వాతంత్ర్యస్వేచ్ఛలు కొంతవఱకు ప్రసాదింపఁబడెను. అపజయము పొందిన ఈఫ్రెంచివిప్లవమువలన 1795-1801 ల మధ్యభావప్రచారము వృద్ధియై, 19-వ శతాబ్దము మొదటిభాగమునందు జరిగినపోరాటములు ఎక్కువ తీవ్రముగ నడుపబడెను. పోరాటములయందు అనేకదీపములు వెలిగింపబడెను. ఈదీపావళి విప్లవమనెడి సూర్యాస్తమానంతరము వీచిన మహాతుపానులో రక్షింపబడెను. విప్లవములు అపజయములైన నేమి? అమెరికా ఇంగ్లండు ఫ్రాన్సు, జర్మనీ మున్నగు దేశములలో అపజయము పొందినభావ మెద్దియో తెలియనిమ్ము. ఎట్లు అపజయముపొందెనో ఎవరు మోసపుచ్చిరో, ఎవరు దానిని భావవిధ్వంసము గావించిరో బహిరంగము కానిమ్ము. మనుష్యుని జీవితమునకు ఉత్సాహము కల్పించునవి కార్యములు కావు. ఆకార్యములను ప్రేరణసేయు మహోద్దేశములు. ఎన్ని పక్షులు బాల్యమునందెగురుటను ప్రయత్నించుటను మనము చూచుటలేదు? ఆనిశ్చిత విషయమును ఎవరు నశింప చేయగలరు? అనంతరము ఈ పక్షు లన్నియు నొకదాని తరువాత నొకటి విరిగిన ఱెక్కలతో నేల పడిన నేమి?

రష్యావిప్లవము ఇటీవలనే జరిగిన కారణముచే అందలి సత్యాసత్యములు గ్రహించుట కష్టము. కాని సోవియట్లన నేమో, విప్లవముయొక్క పథక మెద్దియో ఫలితము లెవ్వియో, ఎల్లరు తెలిసికొనవలసి యున్నది. రష్యాలో పనిచేయు ప్రతివారును ప్రతివ్యవసాయకుడును తన స్థానిక సోవియట్‌నందు ప్రతినిధిని ఎన్నుకొను హక్కు గలిగియున్నా డనియు, స్థానిక సోవియట్లు అఖిల రష్యా సోవియట్ సభకు ప్రతినిధుల నెన్నుకొను హక్కుకలిగియున్నా రనియు ఇదివఱకే చెప్పియున్నాము. ఈ అఖిలరష్యా సమావేశము తమప్రతినిధులలో 5 గురికి ఒక్కొక్కరిచొప్పున గలిగిన ఒక కార్యనిర్వాహక సంఘమును ఎన్నుకొనును. ఈసంఘమే మంత్రివర్గమును నియమించుటకును తీసివేయుటకును అదుపులోనుంచుటకును అధికారము గలిగియున్నది. రాజ్యాంగనిర్ణయము లన్నియును ఈకార్యనిర్వాహకసంఘముచే గావింపబడి పిమ్మటమంత్రివర్గముచే శాసనముగజాహిర్ చేయబడును. అఖిల రష్యామహాసభ సమావేశమగునపు డెల్ల కార్యనిర్వాహసంఘము తనపదవికిరాజీనామా నిచ్చి క్రొత్తసంఘ మేర్పడుటకు అవకాశ మొసంగును. అప్పుడు కార్యనిర్వాహక సంఘముయొక్కయు మంత్రివర్గముయొక్కయు చర్యలను అఖిలరష్యా మహాసభ తనిఖీచేయును. ఈపథకములో అపూర్వవిషయము ఎద్దియన ఎన్నుకొనువారు ఎన్నుకొనబడువారిని ఎప్పటికప్పుడు సందర్భానుసారముగ వారిపదవులనుండి తప్పింపవచ్చును.

భూమి

భూమి యావత్తు ప్రజలదై దాని నాశ్రయించి పనిచేయువారిచే పాలింపబడుచున్నది. సంఘమే పొలములకు అవసర మగు పనిముట్లు • విత్తనములు వగైరా పరికరములను ఇచ్చును. పనిచేయువారు ప్రత్యేకముగా గాని పరపతిసంఘముల మూలముగా గాని ఇట్టి ఏర్పా

టులు చేసికొనవచ్చును. ఒకరిచేత పనులుచేయించుట యనునది లేదు. ఒక్కపనివాడును జబ్బుగానుండి పని చేయలేనిచో, వానిపని మఱియొకరిచేత సంవత్సరములో జరిగేది రెండు సంవత్సరములలో జరుపబడును. అప్పటికిని శరీరారోగ్యము వానికి కలుగనిచో వానికి మనోవర్తి ఇయ్యబడును. భూమి తక్కువ అయి పని చేయువారిసంఖ్య అధికమగుచో ప్రక్కన విడిభూమిగల జిల్లాలకు పోయి పనిచేయు నేర్పాట్లు గావింపబడును.

గృహములు

పట్టణపరిపాలన సంఘమువారు ఖాళీస్థలములను స్వాధీనముచేసికొని ఇండ్లులేనివారికిని ఇరుకులోనుండు వారికిని అనారోగ్యస్థలములలో నుండువారికిని సమానముగా పంచి ఇచ్చెదరు. ఇండ్లు తక్కువగా నుండుచోట్ల మనిషి 1-కి గాని ఇద్దరు పిల్లలకుగాని ఒక్కొకగదిపద్ధతిని పంచుదురు. కలపలేనివారికి, దీపముల వసతిలేని వారికి, ఉచితముగా సంఘమే ఏర్పాట్లు చేయును. ఇండ్ల మీాద నూటికి 90 కంటె ఎక్కువగా పన్ను వేయుట చేత అవి సత్వరముగ ప్రత్యేకముగ ఒక్కని ఆస్తి అగుటకు మారుగ సొవియట్ సంఘము ఆస్థి యగుచున్నది. రష్యాలో ఇండ్లు పెద్దరాళ్లచే కట్టబడుటచే, ఈరాళ్ళను ఏర్పాటుచేయుటకును సంఘపుపనులను నెఱవేర్చుటకును గృహసంఘములు ఏర్పాటు చేయబడును.

రుష్యాలో 150 రూ. మొదలు 210 రూ వఱకు మ 1 కి నిర్ణీతమగు కూలియున్నది. ఎవరికిని రెండు పనులకు కూలి ఇవ్వరు. రెండవపనిచేసేవాడు డబ్బులేకుండా చేయవలయును. శరీరకష్టముతో పనిచేయువారికి 210 రూపాయలును, నిలకడగా కూర్చుని పనిచేయువారికి 150 రూపాయలును, "ప్రవడ" అను బోల్షివిక్కుల దినపత్రికా సంపాదకునకు 150 రూ. జీతమును, ఆపత్రిక అచ్చుకూర్చువారికి 210రూ. జీతమును రాజ్యాంగమునకు అధ్యక్షుడయిన "లెనిన్" అను ప్రధాన మంత్రికిని 150 రూ. జీతము ఇత్తురు. చివర ఇద్దరకును కాపురమునకు ఇల్లుమాత్రము పైని ఇచ్చెదరు.

పనిలేమి

పనిలేనప్పుడు పనిచేయునప్పటి జీతము సర్కారువారు ఇచ్చెదరు,

విద్య

అక్షరాభ్యాసము మొదలు పట్టపరీక్షవఱకు ఉచితముగా చదువు చెప్పుదురు. అన్నిచోట్ల క్రొత్త కళాశాలలు, క్రొత్తపద్ధతులు ఉత్పన్న మగుచున్నవి.

బాల్యములో కూలీ

20 సంవత్సరముల లోపుగల వారెవరును కూలి చేయుటకు వీలు లేదు. అంతవఱకు ఎక్కడనైన ఒక్కచోట చదువుకొనవలయును. అట్లు బిడ్డలకు చదువు చెప్పించుటకు తల్లిదండ్రులకు తగినసౌకర్యము లేర్పఱుపబడును.

బోల్షివిక్కులు దండయాత్రలు చేసి, ఇతర దేశములను స్వాధీనపఱచుకొనెద రని యొక దుర్వదంతి కలదు. వీరి భావప్రచారమునకై శ్రమచేయుదురే కాని ప్రాంతవ్యాపకమునకు ఎంతమాత్రము వీరికి కోరిక లేదు. ఇందుకు నిదర్శనముగ 1917 వ సం. 12-వ నవంబరు తేదీ గల ఈ దిగువ శాసనము చూడుడు :—

"ఇంక నిరంకుశ ప్రభుత్వ మనెడి కాడిక్రింద తలయుంచిన రుష్యాలోని కొన్నిజాతులవారి విషయమై, వారివిమోచనమే మా కర్తవ్యమును పరమధర్మమును అని చెప్పుచున్నారము. జారుగారికాలములో అంతఃకలహములు పెంచబడినవి. ఇందువలన పరస్పర హత్యలు బానిసత్వము సంభవించినవి. లజ్జాకర మగు ఈనీతిని తిరిగి అవలంబింపజాలము. ఇదివఱకు ప్రబలియున్న అవిశ్వాసము మోసము కయ్యమునకు పురికొల్పుట అనుపద్ధతికి బదులుగ, బహిరంగమైనట్టియు, నిజాయతీకూడియున్నట్టియు, నీతిని పెంపొందించి పరస్పరవిశ్వాసమును ప్రజలకు నమ్మకమును గలిగించెదము. అప్పుడే రుష్యాప్రజలు స్వార్థపరు లగునట్టియు సామ్రాజ్యాపేక్ష గలిగినట్టియు ధనికుల యొత్తిడిని తప్పించుకొనగలరు.

కావున సోవియట్లు అభిమతమును అనుసరించి వారిచే నియమింపబడిన మంత్రివర్గమువారు ఈదిగువ ధర్మములను ప్రచారము చేయుచున్నారు.

1. రుష్యాలోని ప్రజలకు సర్వసమత్వము స్వామ్యత్వము.

2. వ్యక్తత గలిగిన ప్రతిప్రజాకూటమునకును స్వయంనిర్ణయ ధర్మమును అనుసరించి అవసరమైతే ప్రత్యేక రాజ్యాంగ విధానముల గూడ నియ్యవలెను.

3. జాతి మత భేదములపై నాధారపడియుండు ప్రత్యేకపు హక్కులున్న ప్రత్యేకపు న్యూనతలున్న సహింపఁబడవు.

4. రుష్యాదేశములో నివసించుచు, అల్పసంఖ్యాకులుగ నుండు జాతిమత వర్గములవారెల్లను స్వేచ్ఛగ నభివృద్ధి చెందవలెను.

ఇన్ని వాగ్దానము లొసంగబడినను యూక్రేన్ ఫిన్‌లండు దేశములపై నేలల దండెత్తిరని ప్రశ్నింప వచ్చును. ఆయా ప్రాంతములలో సోవియట్లు స్థాపింప బడినప్పుడు ఆయా ప్రాంతములలో నుండు పెట్టుబడి దారులును భాగ్యవంతులును ప్రజాస్వామిక ప్రతిష్ఠాపన లగు నీ సోవియట్లను నశింపచేయ యత్నింపగా రుష్యా రాజ్యాంగమువారు తమ విప్లవాదర్శములను పెంపొందించు సోవియట్లకు దేశములకు గాని అనగా ఈ దేశములకుగాని, పోలండు పర్షియా లిథ్యుయేనియా మున్నగు ఇతర దేశములకు గాని వారు సైనికసహాయము గావించినపుడు ఆదేశములో నొకతెగవారి ఇష్టమువిూద నాతెగవారికి సహాయము చేసి ప్రజాస్వామికము స్థాపించుటకే అట్టి సంబంధమును గల్పించుకొనిరి గాని రాజ్యము నాశించి కాదు. బొల్షివిక్కు రుష్యాలో స్త్రీలును బిడ్డలును సంఘముపరము చేయుటకు బదులుగ వ్యభిచారము నశించినది. బిడ్డలకు పాఠశాలలలో భోజనము పెట్టుదురు. కళాశాలలయందు ప్రజలెల్లరకును చదువు ఉచితముగ గఱపబడును. ఎప్పుడే ఆస్తి రద్దుఅయినదో అప్పుడే న్యాయశాస్త్రశిక్ష కళాశాలలనుండి ఎత్తివేయబడినది. దీనితోఁబాటు పౌరోహిత్యపువిద్యయు ఆపుదలచేయబడినది. మంత్రివర్గము వారు వచ్చి కళాశాలలో సంవత్సరముల తరబడి పాఠములమూలమున బోధించువిద్యను గంటలలో ఉపన్యాసములవలనను ప్రదర్శనములవలనను నాటకముల మూలమునను ముగించుచున్నారు. పూర్వము రుష్యాచక్రవర్తిగారు నివసించు క్రెమ్లిన్ సౌధము ప్రజలకు విశ్వవిద్యాలయముగ మార్పఁబడినది. అచ్చటి అపరూపములగు చిత్తరువులు కళాకౌశలతను దెలుపు పదార్థములును అత్యంత శ్రద్ధతో జాగ్రత్తచేయఁబడి ప్రతిగదియందును ప్రతిమందిరమునందును ఆయావస్తువులను గూర్చి పూర్ణముగఁ దెలిసియున్న వారిని ప్రజలకు బోధించుటకుగాను అధ్యాపకులుగ నియమించుచున్నారు. విద్యయంతయు దేశానుగుణ్యముగ ప్రజలా భాగ్యభోగ్యములకు అభివృద్ధికరముగ నుండునట్లు మార్పఁబడినది. కళలు • సంగీతము సాహిత్యము రాజ్యాంగముయొక్క • ప్రత్యేకపు ఆదరణను పొందుచున్నవి.

ప్రతిపురుషుఁడును ప్రతిస్త్రీయును ఎద్దియో యొకవిధమున పని చేయుచుండవలెను. ఆప్రకారము ప్రతివ్యక్తికిని తన పనివృత్తాంతమును దెలుపు పుస్తకముండును. ఆ పుస్తకమునందు ఎవరియొద్ద ఏజీతమువిూద ఎంతకాలము పనిచేయునదియు తెలుపబడును. ఎప్పుడైన సక్రమముగఁ బనిచేయువారు పనిగలిగియుండనిచో వారికి రాజ్యాంగమునుండి భృతి ఇయ్యబడును. సంవత్సరమునకు కొన్ని వారములు ప్రతిమనుష్యుఁడును విరామమును బొందగలడు. గర్భవతి యగు ప్రతిస్త్రీయును ప్రసవించకపూర్వము 6 వారములును, పరము 8 వారములును ఉచితముగ రాజ్యాంగముచేఁ బోషింపబడును. ప్రతి మనుష్యుఁడును శనివారమునాడు ఒక్కొక్కచోట ప్రజాహితైకమగు చేతిపనిని చేయవలసియున్నది ఈ ప్రకారము 1 వ మే తేదిని దేశమునకై పాటుబడు ఒకపుణ్యభూమియందు 60,000 చెట్లు ఒక్కరోజున నాటిపెట్టఁబడి అంతవఱకు ఎడారిగ నున్న ప్రదేశము దేదీప్యమానముగ ఉద్యానవనమై శోభిల్లుచుండెను. ప్రతివాడును వృత్తిరూపకముగ శరీరశ్రమతో గాని బుద్ధివినియోగముతో గాని కూడిన పనిని చేయవలెను. అట్లు చేయనివారికి భుక్తియు లేదు వోట్లును లేవు.

రుష్యాలో ఇచ్చిపుచ్చుకొనుటకు నవకాశములు లేవు. ప్రతిపనివానికిని ఒక చీటిఇచ్చిన ఆచీటి ఒక సహకార పదార్థనిలయమునందు చూపి అతను తనకు వలయు భోజనపదార్థములును బట్టలను తెచ్చుకొనఁగల్గును. ఈ సంఘమువారు ఈ చీట్లను ఎవరిపనిచోటికి వారి చీటిని పంపించి జమాఖర్చు చేతురు. వ్యవహారము లన్నియు జమాఖర్చులవలననే పరిష్కరింపబడుచున్నవి. బ్యాంకులలోని భాగ్యవంతులు ధనమంతయు వారు అనుభవించుటకు వలనుపడదు. కాని మాసమునకు 1200 రూ. వఱకు వారికి పరపతి ఇయ్యబడును. కూలివానికిని తగినన్ని జీతములున్నవి. రైళ్లమీద ప్రయాణమునకు ఎవరును డబ్బును ఇయ్యనక్కఱ లేదు. ఉత్తరములకు తపాలాఖర్చులు లేవు. త్రాగుటకు కల్లుసారాయులు లేవు. ఎప్పుడు సహకారసంఘములమూలమున క్రయవిక్రయములు జరుగుచున్నవో అప్పుడే అమ్మువాడే కొనేవాడు - కొనేవాడే అమ్మువాడు - అగుచున్నారు. మధ్యనుండు వర్తకులు కేవలము ధనమునే పూజించి ధనమూలమున లాభములను బొందువారు నిర్మూలము చేయబడినారు. ఈ తత్వబోధ యంతయు

నలుపుటకు ప్రత్యేకపు శిక్ష ప్రజలకు ఆఱువారముల కాలము మొదలు ఆఱుమాసములకాలమువఱకు మారుచుండును. విధానములమూలమున నేర్పబడుచున్నది. అన్నము లేనివాడు లేడు. చదువులేనివాడు లేడు. భాగ్యవంతుడు లేడు. పేదవాడు లేడు. అమ్మువాడు లేడు. కొనువాడు లేడు. సోమరి లేడు. పనిభారముచే క్రుంగిపోవువాడు లేడు. రక్షించుభటుడు లేడు. రక్షింపఁబడు తిండిపోతులు లేరు. ఇట్టి మహావిప్లవము అనేక సందర్భములలో అసంపూర్ణముగను అపర్యాప్తముగను ఉండవచ్చును. కొన్ని సందర్భములలో అసంతృప్తికరముగ నుండవచ్చును. ఎన్నడైనను ఆశాభంగకరముగ నుండవచ్చును. కాని ఆర్యావర్తముయొక్క యుగధర్మములను గుర్తెఱిగిన మనకు ఈ నూతన విధానము కృతయుగ లక్షణసమన్వితమై తనరారుచున్న దనుటకు సందియము లేదు.

కొండవీడు

దువ్వూరు రామరెడ్డి గారు

సాంధ్యరాగాంకితాంభోద శకలచయము
లనెడి కీలల నిర్మగ్నుఁ డయ్యె నినుఁడు;
శర్వరీకాంత కుంతల చ్ఛాయలందు
నెలవుకొనె విషాదపు రామణీయకంబు.

తే. గీ. కొండవీటి దుర్గంబునకు న్సమీప
మున నొకానొక కేదారమునఁ గృషీవ
లార్భకుఁడు దున్నుచుండి సూర్యాస్తమయము
గాఁగఁ దలపోయుచుండె నాగలిని విప్ప.

చ. ఇటుఁ దలపోసి పూనుకొను నెద్దుల నిల్పఁగ మేడి నూని నం
తటు, మొనకఱ్ఱులోఁ దవిలి ధారుణిఁ జీల్పఁగ నందు వెండి సం
పుట మటు పుఱ్ఱపై వెడల భూతమటంచును గేకవైచి య
చ్చటఁ బనిసేయు తండ్రిఁ దనచక్కికి రాఁ బిలిచెన్ భయంబునన్

చ. తనయుని వెఱ్ఱికేకలకుఁ దంపరలాడుచు వృద్ధుఁ డేమిరా
యని పరుగెత్తి, సీరపథమందునఁ బుఱ్ఱను జూపి బాలకుం
డను, నిది యేమి తండ్రి! తల యాకృతిగల్గినరాయి దున్నుచుం
డిన వసుధార్ద్రగర్భము వడి న్వెడలెం గనుఁ గొమ్మ నావుడున్.

గీ. కృషికుఁ డంతటఁ బుఱ్ఱను గేల నెత్తి
యశ్రుధారాభిషేకంబు నలవరించి
భయమునను సంభ్రమంబునఁ బలుకకున్న
తనయునిం గాంచి గద్గదధ్వని వచించె.

గీ. మాతృదేశ పరాయణమానసు లయి
సలిపి రిచ్చోట రెడ్డివీరులు రణంబు
కత్తిగంట్ల నమూల్య రక్తంబు దొరఁగి
కీర్తి వల్లికపాదు క్రిక్కిఱిసి నిండ.

గీ. శ్యామలాకాశ వీథి నక్షత్రము లటు
కాలవాహినీ తటములఁ గానిపించు
రెడ్డి వీర కుమార చరిత్రపాద
చిహ్నములు మృతశౌర్యంబు చివురువెట్ట.

మ. అరివీరుల్, పులిగర్జలన్ విని కురంగానీకముల్ కాననాం
తరముం జొచ్చెడు పోలికన్ రణమునన్ ధైర్యంబు వోనాడియే
డ్తెఱఁ బర్వన్, భుజవిక్రమంబు బలమున్ దీపింపఁ, బోరాడి కీ
ర్తిరమం గాంచి ధరిత్రిగర్భమున శాంతిం బొందుదారల్ నృపుల్

తే. గ. అట్టి శూరాగ్రగణ్యుల యందునొక్క
పురుషశిరముగఁ దోఁచు నీపుఱ్ఱ, తనయ!
దీని వీక్షించినంతనే స్తిమితమైన
నాదురక్తంబు నైత ముష్ణముగఁ బాఱె.

చ. అనవిని బాలకుండు జనకా! మనవార లెవారు? వారికిన్
మనకును బూర్వమెన్నఁడయినం గల చుట్టఱికంబుఁ దెల్పుమా
యనఁ, దలయూఁచి వృద్ధుఁడు, దిగంతములన్ బలమయ్యెఁ జీకటుల్
మనము గృహంబు సేరనెడ మార్గమునన్ వచియింతు నంతయున్

క. అని యెద్దులఁ బోఁదోలుచుఁ
దనయుండును దాను నింటిదారి నడచుచున్
మునుగొండ వీటి నేలిన
జనవంద్యుల రెడ్ల పూర్వ చరితలఁ వినిచెన్.

గీ. పూర్వవీరుల ధమనులఁ బొంగినట్టి
రక్తపూరంబె మనలోనఁ బ్రజ్వరిల్లుఁ
గాని, కాలభరంబునఁ గండ లెల్ల
శాంత కర్షకవృత్తి దాస్యమునఁ దవిలె.

ఉ. ఒక్కక్షణంబునన్ గగన ముల్లసితంబుగఁ జేసి యుల్క వే
ఱొక్కక్షణంబులో మఱుఁగునో జగ రెడ్ల ప్రతాప వహ్ని న
ల్దిక్కులనుండి యాంధ్రమహిఁ దేజము నిమ్మడిచేసి మోసపుం
డక్క లెఱుంగకుంట. నకటా! యలకత్తుల బావిఁ జెన్నఱెన్.

గీ. ఇటులఁ జెప్పెడి నంతలో నిల్లుసేరి
యెద్దులను దొడ్డిఁద్రోలిరి యిరువు రపుడు.
కొడుకు మనమున నిసియెల్లఁ గొండవీటి
స్వప్నమే దక్క, మఱియొండు స్మరణలేదు.

ఉ. కత్తికి నడ్డులేక రిపుఖండన లీలల నారితేఱి భూ
పోత్తములన్ యశంబుగన నుర్విఁ బాలన చేసినట్టి రె
డ్డిత్తఱి సీరచోదకపు వృత్తిగ్రహించిరి పోటుకత్తులన్
నెత్తుటఁ ద్రుప్పువట్టి చెడనే చెడె శూరత యంతరించుటన్.

మ. పరవీరావళి హృత్పుటంబులను జీల్పన్ శక్తిమంతంబులై
దురమందున్ మెఱుపట్లు శోభిలిన కత్తుల్, నేఁడు రూపాంతర
స్ఫురణన్ సీరములందుఁ గఱ్ఱులుగ నెప్పున్ సొంపువోనాఁడి యా
ధరణీగర్భముఁ జీల్చుచున్న యవి శాంత ప్రక్రియం గోరుచున్!

జయప్రదమైన అద్భుతమగు మందులు!!

పరమహంస క్రియా వైద్యశాల.

గవర్నమెంటు ఫారెస్టు డిపార్టుమెంటులోనుండి పోరాటములను జరిగి, అందుండు పరమహంస క్రియాకుశలురగు అనేకమంది మహనీయులనుండి, మూలికాదులచే భస్మాగులను తయారుచేయు కొన్ని మహాయోగములు సంపాదించి, అనేక వ్యాధులను బాగుచేసి, ఆ బాబహద్దరవల్ల సహా మెప్పువడసి కౌమార్యభృత్యాత్రికులను బొందిన రాజవైద్య పి. వి యస్. రావు, యీ వైద్యశాలను బెజవాడలో స్థాపించిరి.

రజితత్రివంగం:—వెండి, తగరము, సీసము పత్తు యీ నాల్గిటిని గలపి మూలికచే భస్మము చేయబడెను. దీనిని సేవించుటచే శుక్లనష్టము, ప్రమేహము, దగ్గులు, క్షయరోగము, నైర్బల్యములు, సర్వమేహములు వీటిని హరించును. బలము బుద్ధిబలము వీర్యవృద్ధి, ధాతుస్థయిర్యము వీటిని గలుగజేయును. మోతాదు పూటకు ఒక గురిగింజప్రమాణం, వెన్నతోగాని, నేతితోగాని మెత్తనిపంచదారతోగాని కలిపి సేవించవలెను.

పావుతులం ఖరీదు రు. 5. అరతులం ఖరీదు రు. 9-8-0 తులం రు. 18.

నాగసుందూరం:—మూలికచే భస్మంబై సింధూరించును. దీని గుణము:—(బసవరాజీయం) శతనాగబలం ధత్తే మృతనాగో రుజాపహః । ఆయుః కాంతిం వీర్యవృద్ధిం యుంక్తే సేవయేత్సదా॥ తా॥ నాగభస్మము నూరు ఏనుగుల బలమును గలుగం జేసి సర్వరోగముల హరింపజేయుటయే గాక, ఆయుర్వృద్ధిని, కాంతిని, వీర్యవృద్ధిని గలుగజేయును. కావున దానినెల్ల ప్రజలు సేవింపుచుండవలయు. మోతాదు పూటకు ఒకగురిగింజ ప్రమాణము.

వెన్నతోగాని, నేయిలోగాని, మెత్తని పంచదారతోగాని కలిపి సేవించవలయును.

పావుతులం ఖరీదు రు. 4 అరతులం ఖరీదు రు. 7-8-0 తులం ఖరీదు రు. 14.

సెగమందు:—పచ్చసెగ, తెల్లసెగ, ఎఱ్ఱసెగ, రక్తసెగ మొదలగు సెగరోగములన్నియు హరించును.

బుడ్డి 1-కి రు. 1-8-0.

మూత్రరోగహారి:—సెగలు జీర్ణించుటచే గలిగినబాధ, రక్తము, రాళ్లు, తొరకలు, శుక్లము, సుద్దకట్టు మొదలగు వాటితోగూడి, బొట్లు బొట్లుగగాని, సన్నగిలిగాని, విస్తారముగగాని, దాంకంటుదిగాని వెలువడిన మూత్రవ్యాధులను మూత్రబద్ధమును హరించును.

బుడ్డి 1-కి 1-8-0.

సవాయిమందు:—బిళ్లలు, అడ్డగర్రలు, పుండు, బగ్గి, చిట్టెలరంగి, పొక్కు, రసపొక్కు, పల్లిక, చిడప, రొచ్చు, మూత, కొరుకు, కోడిజుట్టు, బొకణాసి, కీళ్ల, మచ్చ, చమ్మ మొదలగు సవాయివ్యాధులు హరించును బుడ్డి 1-కి రు. 1-8-0.

సవా మేహాంతకం:—సవాయిరోగములు జీర్ణించుటచే కలిగిన పొడలు, పుళ్ళులు, భగంధరములు, లూటీలు, గండమాలలు, వ్రణములు, కుష్టు మొదలగు మేహవ్యాధులు అంతరించును.

బుడ్డి 1-కి రు. 2-0-0.

N. B. వ్యాధుల పుట్టుక ప్రస్తుతపుస్థితి తెలిసినంతవరకు స్పష్టముగా తెలియజేయవలయును. పైరోగములు ఎంతచిరకాలబాధితములై ఎట్టి దుస్తరస్థితియందున్నను వాటిని కడ్డి, శస్త్రము, యింజక్షను వీటి సహాయము లేకుండా, ఔషధములచే గ్యారంటీగా బాగుచేయబడును. హిందూదేశీయ ఋషిశ్రేష్ఠుల ఆయుర్వేదోక్తములగు మూలికాదులచే తయారుకాబడిన యీ భస్మౌషధముల మహిమను లోకమంతటను వెల్లడించి, వీటిని అభివృద్ధిలోనికి దెచ్చుటకును ధనవ్యయప్రయాసలు లేకుండగ పేదసాదల యుపకారార్థము కొరకును, యిండియా, బర్మా, సిలోనుమున్నగు దేశములలో 1000 చందాదారులు గావలయును.

సంవత్సరమునకు చందా రు. 8. ముందు తమ చిరునామాతో మనియార్డరుద్వారా పంపవలయును. మొదటి 1000 చందాదారులకు, పైనవివరింపబడిన యేఒక్క వ్యాధికైనను నెలకొక్క బుడ్డిచొప్పున ఔషధము ఒక సంవత్సరమువరకు ఉచితముగా పంపబడును.

(పోస్టేజీవగైరాలు ఔషధములు తెప్పించుకొనువారే భరించవలయును)

పరమహంస క్రియా వైద్యశాల, ఆవులవారిసందు, బెజవాడ. (కృష్ణాజిల్లా.)

జాతకము.

కావలసినవారు వారి జాతకచక్రముయొక్క నకలుగాని, సరియైన జననకాలఘడియలు గాని వ్రాసి పంపినయెడల జాతకునియొక్క రూపము, స్వభావము, శరీరదార్ఢ్యము, ధనవృద్ధి, సోదరసోదరీవృద్ధి, మాతృసౌఖ్యము, భూలాభము, భూవ్యయము, విద్యాభివృద్ధి, వాహనసౌఖ్యము, వివరముగా పుత్రపుత్రికా, సంతానవృద్ధి, శత్రువృద్ధి, రోగము, ఋణము, కళత్రము, కళత్రము యొక్క ఆయుర్దాయము, ద్వికళత్రయోగము, జాతకునియొక్క ఆయుర్దాయము, భాగ్యము, పితృ సౌఖ్యము, ఉద్యోగము, జీవనము, లాభము, వ్యయము, మొదలగు యావత్తుసంగతులు ఇంకను ఇదివరకు జరిగిన విశేషాంశములును వ్రాసి వి. పి. ఖర్చులు సహా రు 1—4—0 లకు వి. పి. గా పంపబడును. ఈవ్రాసిన సంగతులు సరిగా నున్నయెడల, జాతకునియొక్క ఆయుర్దాయము ఆఖరు వరకు జరుగు ప్రతిసంవత్సరఫలము అనగా మహాదశాంతర్దశలు గల పూరాజాతకము శాస్త్రసమ్మతముగా తయారుచేసి పంపించబడును. పూరాజాతకమునకు రు 5—0—0 లు చార్జి చేయబడును. పూరాజాతకము వ్రాయించుకొనునప్పుడు రు 2—0—0 లు అడ్వాన్సు ముందుగా పంపవలెను. అట్లుపంపగానే జాతకము పూర్తిగా తయారుచేసి తక్కిన రు 3—0—0లకు వి. పి. గా పంపెదము.

ప్రశ్న.

జన్మనక్షత్రము మాకు పంపినయెడల ఎవరికి ఏబాపతుప్రశ్న కావలెనో దానికి సరిగా ఫలితము వ్రాసి పంపించబడును. అందుకుగాను రు 0-12-0 చార్జి చేయబడును. ముందు జరుగుబోవు 1 సం॥ ఫలములు అనగా ప్రతినెల ఫలములతోను వ్రాయుటకు వి. పి. ఖర్చులుసహా రు 1-4-0 అగును.

జాతకమార్తాండము

ఈగ్రంథము జ్యోతిషమందేమియు ప్రవేశములేనివారికి కూడ బాగుగా తెలియునటులు బహుసులభశైలిని వ్రాయబడినది. ఇది దగ్గర నున్నయెడల ఉద్యోగస్థులు, స్కూలుపిల్లలు, వర్తకులు, వ్యవసాయదార్లు, వ్యవహారస్థులు మొదలైన యావన్మంది జనులు ఎవరికి కావలసిన అంశములు వారు వేరువేరుగా ప్రతిసంవత్సరము ప్రతినెలలోను జరుగుసంగతులు ఎప్పటికప్పుడు సులభముగా తెలిసికొనవచ్చును. ఎవరిజాతకములు వారు పూర్తిగా వ్రాసికొనవచ్చును. ఈ గ్రంథములో అనేకమైన అనుభవజాతకములు చక్రములతోను ఉదాహరణములతోను బోధనపూర్వకముగాను, శాస్త్రసమ్మతముగాను వ్రాయబడినవి. దీనివెల పోస్టుఖర్చులు సహితము రు 2—8—0. కావలసిన వారికి ఈ గ్రంథము వి. పి. గా పంపబడును. ఋజువుగా లేదని వాదించినవారికి తిరిగి సొమ్ము ఇచ్చివేయబడును. ప్రతులు స్వల్పము.

ఆకెళ్ళ వేంకటశాస్త్రి, దైవజ్ఞుడు, గోపాలపురం

కొత్తపేట పోస్టు, గోదావరిజిల్లా.

చెన్నపురి ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గము

The Hon'ble Sir Lionel Davidson

గౌ. లయొనలు దేవిడ్సనుగారు

The Hon'ble A. R. Knapp

గౌ. ఎ. ఆర్. నాప్పుగారు

The Hon'ble Khan Bahadur
Mahammad Habibullah Sahib Bahadur

గౌ. హబిబుల్లా సాహేబుగారు

The Hon'ble Mr. K. Sreenivasa Ayyangar

గౌ. కె. శ్రీనివాస అయ్యంగారు

మంత్రివర్గము

The Hon'ble Rao Bahadur
K. V. Reddy Naidu Garu

గౌ. రావు బహద్దరు
కూర్మా వెంకటరెడ్డి నాయుడుగారు

The Hon'ble Dewan Bahadur
P. Ramarayaningar

గౌ. దివాను బహద్దరు
పానుగంటి రామారాయణింగారు

The Hon'ble Dewan Bahadur
A. Subbarayulu Reddiar

గౌ. దివాను బహద్దరు
ఎ. సుబ్బరాయలు రెడ్డిగారు

బాడపమహారాజు — అరుంబాక తామ్రశాసనము

కొమఱ్ఱాజు వేంకట లక్ష్మణరావు గారు, ఎమ్. ఏ.

ఈ శాసనము కొలఁదిదినములక్రిందట కృష్ణాజిల్లా బందరు తాలూకా పొలమూరు గ్రామమునందు అల్లాడ పరశురాముఁడు అను రైతు తనయింటి గోడపునాది త్రవ్వుచుండఁగా దొరకినది. ఇది యొక కుండలో భద్రముగాఁ బెట్టఁబడియుండెను. రేకులు మకిలపట్టినందున బంగారమో వెండియో యని భ్రమపడి గడ్డపారతో కొట్టి చూచిరి. కత్తితో గీసిరి. కంసాలిచే నొకరేకును పగులఁ గొట్టించిరి. తుదకు రేకులపై నైట్రిక్ ఆసిడ్ పోసియు, వానిని పిడకలదాలిలోఁ గాల్చియు, చింతపులుసులో నుడకఁ బెట్టియు శుభ్రపఱుప యత్నించిరి. ఈ రేకుల కిన్ని యవస్థలు సంప్రాప్తించుటచే నందలి రెండవరేకు రెండు తునకలగుటయే కాక యందలి కొంతభాగము విరిగి యొచ్చటనో పడిపోయెను. ప్రతిరేకు మీఁదను కొన్ని యక్షరములు అణిగియు రూపుమాసియు సూక్ష్మదర్శినిలోఁ బరీక్షించినను జదువుటకు వీలులేని యవస్థను జెందినవి. చివఱ కీరేకులను ఆగ్రామనివాసులును దేశాభిమానులు నగు శ్రీయుత క్రొత్తపల్లి నరసింహము గారు సంపాదించి ఆంధ్రపత్రికా కార్యాలయమునకుఁ బంపిరి. ఆ కార్యాలయమునుండి యవి నావద్దకి వచ్చెను.

ఈ శాసనమునందు అయిదు రాగిరేకులు ఒక కడియములోఁ గ్రుచ్చియున్నవి. ఆకడియముపై- శ్రీ 'త్రిభువనాంకుశ' అని యక్షరములు గల యొక ముద్ర కలదు. అందుపై పూర్వచాళుక్యుల ముద్రలపై నున్నటులనే అక్షరములకు పైభాగమున చంద్రుఁడును అంకుశమును గలవు; క్రిందిభాగమున వరాహప్రతిమయు, దాని ప్రక్కను సూర్యుఁడును, అన్నిటికంటె క్రింద పద్మమును ఉబ్బుగ పోతపోయఁబడియున్నవి. ఇందలి రేకులు రమారమి 9½ అంగుళముల పొడవును 4½ అంగుళములు వెడల్పును గలవి. ఒకటవరేకు లోపలి భాగమున మాత్రము అక్షరములు చెక్కఁబడి యున్నవి.

శాసనభాష సంస్కృతము. గద్యపద్యాత్మకము. వ్రాతతప్పులు కొన్ని కలవు. ఇందలి లిపి పదవశతాబ్దపు పూర్వచాళుక్యుల శాసనముల లిపిని బోలియున్నది. క్రీ. శ. 927-934 వఱకు రాజ్యము చేసిన యుద్ధమల్లుని[1] బెజవాడశాసనమునందలి యక్షరములును, క్రీ. శ. 945-970 వఱకు రాజ్యముచేసిన అమ్మరాజు శాసనము[2] లోని యక్షరములును ఇందలి యక్షరములును ఒకేవిధముగ నుండును. ఇవి రాజరాజు నందంపూడి శాసనపు[3] టక్షరములకంటె పురాతనములు. కొన్నిచోట్ల మొదట వ్రాసిన యక్షరములు తరువాత దిద్దఁబడియున్నవి.

శాసనమందలి గద్య పద్యములు చాలభాగము పూర్వశాసనముల నుండియే గ్రహింపఁబడినవి. రెండవ అమ్మరాజు శాసనములోని పద్యములను గూడ వీనిని కవి యిష్టమువచ్చినట్లు మార్చెను.

ఇందలి యక్షరస్వరూపమును గుఱించి విచారింపగా యుద్ధమల్లుని శాసనమును, అమ్మరాజు శాసనములును ప్రకటించినవారు చెప్పిన విశేషములే ఇందును గానవచ్చుచున్నందున ఇందలి యక్షరస్వరూపము వేఱుగ వివరింప నక్కఱలేదు. ఇతరులు చెప్పని యొకటి రెండు సంగతులు మాత్రము చూపించెద.

ఈ శాసనమునందుఁ గొన్ని శబ్దములలో వట్రసుడియుండుటకు మాఱుగ రకారమును ఇకారమును వ్రాయఁబడినవి. ఉదా:— హ్రిషీకేశ (మూఁడవరేకు, రెండవ ప్రక్క 7 వపంక్తి); శస్త్రభ్రితాంవరః (నాలుగవరేకు, రెండవ ప్రక్క, 4 వపంక్తి). దీనిని బట్టి చూడ నాకాలమునందు ఋకారమును అప్పటియుచ్చారణ ఇప్పుడు తెనుఁగు దేశమునం దున్నట్లుగా 'రు' అని లేదనియు, ఇప్పు డుత్తర హిందూ దేశమునం దున్నటుల 'రి' అని యుండె ననియుఁ దెలియుచున్నది. ఇందుచేతనే మనపూర్వులు 'ఋ' కారమునకును 'రి' కారమునకును యతిమైత్రి యొప్పుకొనిరి. 'ఋత్విజుండని విచారించి పూజించితే' అని మహాభారతము. ఈ శాసనకాలమువఱ కనుస్వార మింకను సున్నగా మాఱలేదు. నాగరములో వలె చుక్కగనే యుండి అక్షరము పైభాగమునఁ జూపఁబడుచుండెను.

హల్లులలో ఱ అను నొకయక్షరము కానవచ్చుచున్నది. (రే-2; ప్ర-2; పంక్తి 6.) దీని పూర్వాక్షరము స్పష్టముగ లేనందున ఆ శబ్దస్వరూపము నిశ్చయమై యధికముగ వ్రాయుటకు వీలులేదు.

కథాసంగ్రహము

పూర్వచాళుక్యులలో నొకఁడైన బాడపుఁడు అను మహారాజు వెలనాఁటిలోని అరుంబాక యను గ్రామమును గండనారాయణుఁడు అనువానికి ఇచ్చిన సమాచారమును, మఱల దానిని ఆగండనారాయణుఁడు తనపినతల్లి కుమారుఁడైన చండేనాఖ్యున కిచ్చిన సమాచారమును దెలుపుట కీశాసనము పుట్టినది. ఇది పూర్వచాళుక్యుల ఇతర శాసనములలోనున్న బిరుదావళులతో ప్రారంభమైనది. ఇందు కుబ్జవిష్ణువర్ధనుని మొదలు రెండవ అమ్మరాజువఱకు రాజ్యముచేసిన రాజుల పేళ్లును వారికిఁ గల సంబంధమును, వారి రాజ్యకాలపరిమితి సంవత్సరముల సంఖ్యలును ఈయఁబడినవి. అవి యితర శాసనములలోని సంఖ్యలతో సరిపోవుచున్నవి.

రెండవ అమ్మరాజు న్యాయ్యముగ వేంగిదేశమును త్రికళింగసహితముగ రక్షించెను అనిచెప్పఁబడినదే కాని అతని రాజ్యసంవ

---

[1] ఆం. సా. ప. సం. 6. పుట. 49; Ep. Ind. Vol XV. p. 150.
[2] Ind. Ant. Vol. XIII, p-248
[3] ఆం. సా. ప. ప. సం. 1. పుట. 46.

త్సరములసంఖ్య ఇచ్చియుండలేదు. కర్ణరాజాఖ్యుఁడను వల్లభుని సాయమున అమ్మరాజును ఓడించి దేశమునుండి వెళ్లఁగొట్టి బాదపరాజు రాజైనట్లు చెప్పఁబడినది. ఈతఁడు యుద్ధమల్లుని కుమారుఁడు. ఏడు సంవత్సరములు రాజ్యముచేసిన యుద్ధమల్లుఁడు నెలదినములు రాజ్యముచేసిన తాలపునికొడుకు. బాదపుఁడు దాయాదులను జయించెననికూడఁ జెప్పఁబడియున్నది. ఇతనికి 'సమస్త భువనాశ్రయ శ్రీ విజయాదిత్య రాజాధిరాజ పరమేశ్వర పరమభట్టారక' అన్నబిరుదులుండెను.

[బా]భువిత్యుఁడను ధనుర్ధరుఁడుకలఁడు. వానికి నృపకాముఁడు అనుకొడుకుకలిగెను. ఇతఁడే నృపకామసరోనాథుఁడు. ఇతనిభార్య నాయమాంబ. వీరిరువురికి గండనారాయణుఁడు పుట్టెను. బాదపమహారాజు ప్రీతుఁడై ఈగండనారాయణునకు వెలనాండువిషయమున అరుంబాకయను గ్రామము సర్వకరపరిహారముగ నిచ్చి శాసనమువ్రాయించి యిచ్చెను. తన తల్లి చెల్లెలైన స...కాంబపుత్త్రుఁడగు చండేనాఖ్యునకు గండనారాయణుఁడు ఈ గ్రామము నిచ్చివేసెను. ఈగ్రామమునకు సీమలు—తూర్పున చెఱుకుంబల్లి; దక్షిణమున శ్రీపూండి; పశ్చిమమున కాపూరు; ఉత్తరమున గోమదువు. ఆజ్ఞప్తి కటకరాజు. కవి అయ్యనభట్టు. శాసనము చెక్కినవాఁడు భట్టదేవుఁడు.

శాసనకాలము

శాసనమునందు శక మీయలేదు. కాని బాదపుఁడు తాను రెండవ అమ్మరాజు తరువాత రాజ్యముచేసినట్లు చెప్పుకొనుచున్నాఁడు. అమ్మరాజు క్రీ. శ. 945 మొదలు 970 వఱకు రాజ్యముచేసెనని యతని శాసనములనుబట్టి యిదివఱకే నిర్ణయముచేయఁబడినది. అతనితరువాత అతని యన్నయగు దానార్ణవుఁడు మూఁడు సంవత్సరములు రాజ్యముచేసెనని అతనికుమారుఁడైన శక్తివర్మశాసనమునందును, విమలాదిత్య రాజరాజాదుల శాసనములందును జెప్పఁబడియున్నది. దానార్ణవుని తరువాత ఇరువదియేడు సంవత్సరములవఱకు నాంధ్రదేశ మరాజకముగ నుండెననియు, క్రీ. శ. 999 మొదలు దానార్ణవుని కుమారుఁడైన శక్తివర్మ రాజ్యము చేసెననియు శక్తివర్మాదుల శాసనములవలనఁ దెలియుచున్నది. కావున ఈబాదప మహారాజు ఈ యరాజక కాల మనఁబడు ఇరువదియేడు సంవత్సరములలోపల (క్రీ. శ. 973-999) రాజ్యముచేసి యుండవలెను.

స్థలనిర్ణయము

శాసనము దొరకిన గ్రామము పొలమూరు అనునది. ఇది కృష్ణాజిల్లా తెనుకుతాలూకాలో నున్నది. ఈ శాసనమునందు దానముచేయఁబడిన గ్రామము అరుంబాక. ఈ పేరుగల గ్రామమేదియు ఇప్పటి తెనుకుతాలూకాలోఁ గానరాదు. అరుంబాక యొకటి రేపల్లితాలూకాలోనున్నది. శాసనమునం దీగ్రామమునకు సరిహద్దులుగఁ జెప్పఁబడిన శ్రీపూండి, చెఱుకుంబల్లి, కాపూరు అను గ్రామములుకూడ ఆతాలూకాలోనే యున్నవి. శ్రీపూండికిపుడు సిరిపూడియనియు, చెఱుకుంబల్లికి చెఱుకుమిల్లియనియు, కాపూరికి కాపూరనియు ఇప్పుడు పేళ్లుగలవు. కావున దానవిషయమైన గ్రామము రేపల్లితాలూకాలోనిదియే యని నిశ్చయింపవచ్చును. ప్రతిగృహీతగాని, వారివంశమువారుకాని, మఱి యితరులుకాని ఈ శాసనమును రేపల్లితాలూకానుండి తెనుకుతాలూకాకు తీసికొని వెళ్లియుందురు.

దానముతీసికొన్నవారు

ఈ గ్రామము మొదట బాదపునిచే గండనారాయణుఁడను వానికీయఁబడినది. ఈతఁడు దానిని తరువాత తనపినతల్లికుమారుఁడైన చండేనాఖ్యునికిచ్చెను. గండనారాయణుఁడు రాజబంధువుగఁ గానవచ్చుచున్నాఁడు. ఈతనితండ్రి నృపకాముఁడు; తల్లి నాయమాంబ. రెండవ అమ్మరాజు క్రీ. శ. 945 లో వేయించిన శాసనమువలన నృపకాముఁడును, నాయమాంబయు, అమ్మరాజు అత్తమామలని కనఁబడుచున్నది. కావున గండనారాయణుఁ డమ్మరాజునకు బావమఱఁది. *

శాసనమువలన స్పష్టపడు నూతనవిషయములు

ఈ శాసనమువలన నిదివఱకుఁ జరిత్రకారులకుఁ దెలియని యొక నూతనవిషయము వెలువడుచున్నది. ఇదివఱకుఁ బూర్వచాళుక్యుల చరిత్రమును వ్రాసినవారందఱును క్రీ. శ. 973 మొదలు 999 వరకు 27 సంవత్సరములు ఆంధ్రదేశమునం దేరాజును రాజ్యము చేయలేదనియు, అరాజకముగ నుండెననియు వ్రాసియున్నారు. అట్లువ్రాయుటకుఁ గారణము లేకపోలేదు. శక్తివర్మకాలమునుండి మఱల రాజ్యమునకు వచ్చిన పెద్దవంశపు చాళుక్యరాజులు ఈకాలమునందు వేంగిదేశ మరాజకముగ నున్నదని వ్రాసియున్నారు:—

అథ దానార్ణవాదాసీత్ దైవదుశ్చేష్టయా తతః
సప్తవింశతివర్షాణి వేంగీమహీరనాయకా !

అని నందంపూడి శాసనమునందుఁ గలదు. (ఆం.సా.ప.సం.౧.పు.౭౪.)

'తతో దానార్ణవాధీశా దను వేంగిమహీతలం
సప్తవింశతివర్షాణి వేంగీదేశ మరాజకం.'

అని శక్తివర్మశాసనములోఁగలదు. (ఆం. సా. ప. సం. ౨పు. ౩౯౯.)

ఇట్టి వాక్యములను బట్టి చరిత్రకారులు ఆకాలమున వేంగిదేశమునందు రాజులేరని వ్రాసిరి. కాని యిది భ్రమయని యీ శాసనమువలనఁ దేలుచున్నది. ఈయరాజక కాల మనునది చాళుక్యులలోని పెద్దవంశమువారికే అరాజక కాలముకాని, చిన్నవంశమువారికి, దేశమందలి ప్రజలకు కాదు. ఈ యిరువదియేడు సంవత్సరములును, పూర్వచాళుక్యులలోని పెద్దవంశమువారిని వెడలఁగొట్టి చిన్నవంశమువారు వేంగిదేశముఁ బరిపాలించుచున్నట్లు ఈ శాసనమువలనఁ దెలియుచున్నది. ఈవంశమువాఁడే ప్రస్తుతశాసనము వ్రాయించిన బాదపరాజు. పూర్వచాళుక్యులలో పెద్దవంశము చిన్నవంశము అను భేదము ముఖ్యముగా కలివిష్ణువర్ధనుని కుమారులవలనఁబుట్టినది. ఈ భేదము తెలియుటకై కలివిష్ణువర్ధనునినుండి రాజరాజువఱకు చాళుక్యవంశములోని యావశ్యకమైన భాగము ఈక్రిందఁ జూపఁబడినది.

* Ind. Ant Vol Xiii p 248

- కలివిష్ణువర్ధనుఁడు (843–844)
  - గుణకవిజయాదిత్యుఁడు (844–888)
  - విక్రమాదిత్యుఁడు
    - చాళుక్యభీముఁడు (888–918)
      - విజయాదిత్యుఁడు (918)
        - అమ్మరాజు విష్ణువర్ధనుఁడు (918–925)
          - బేటవిజయాదిత్యుఁడు (925)
          - భీముఁడు (926–927)
        - చాళుక్యభీముఁడు (934–945)
          - * దానార్ణవుఁడు (970–973)
            - శక్తివర్మ ♦ (1002–1015)
            - విమలాదిత్యుఁడు (1015–1022)
              - రాజరాజు (1023–63)
          - అమ్మరాజు విజయాదిత్యుఁడు (945–970)
      - విక్రమాదిత్యుఁడు (925–926)
  - యుద్ధమల్లుఁడు
    - తాళరాజు (925) ఒక నెల
      - యుద్ధమల్లుఁడు (927–934)
        - బాడబ రాజు
        - తాళ రాజు (970–999)

కలివిష్ణువర్ధనునకు ముగ్గురు కుమారులుండిరి. గుణగాంక విజయాదిత్యుఁడు, విక్రమాదిత్యుఁడు, యుద్ధమల్లుఁడు వీరిలో పెద్దవాఁడు క్రీ. శ. 844 మొదలు 888 వఱకు రాజ్యముచేసి సంతానములేక మృతిపొందినట్లు కానవచ్చుచున్నది. ఇఁక మిగిలినవి రెండు వంశములు. విక్రమాదిత్యుని వంశమును పెద్దవంశమనియు యుద్ధమల్లుని వంశమును చిన్నవంశమనియు మనము గుర్తుపెట్టుకొనవలెను. పెద్దవంశమువారే రాజ్యాధికారమును వహించియుండిరి. కాని చిన్నవంశమువా రప్పుడప్పుడు రాజ్య మాక్రమించుకొనుటకు ప్రయత్నముచేయుచుండిరి. పెద్దవంశములోని బేట విజయాదిత్యుఁడను వానిని వెడలఁగొట్టి చిన్నవంశమువాఁడైన తాలపుడు ఒక నెల రాజ్యము చేసెను. పెద్దవంశములోని చాళుక్యభీముని కుమారుఁడైన విక్రమాదిత్యుఁడు తాళపరాజును వెడలఁగొట్టి పదునొకండు సంవత్సరములు రాజ్యముచేసెను. మొదటివంశములోని మొదటి అమ్మరాజు కుమారుఁడైన భీముని జయించి రెండవవంశములోని తాళరాజుకుమారుఁడైన యుద్ధమల్లుఁ డేడుసంవత్సరములు రాజ్యముచేసెను. ఈతఁడే బెజవాడలో ఆంధ్రపద్యాత్మకమైన శాసనమును వేయించినవాఁడు. వీనినిజయించి కొల్లిభిగండ విజయాదిత్యుని కొడుకైన చాళుక్యభీముఁడు పదునొకండు సంవత్సరములు రాజ్యమేలెను. ఇతని కిద్దఱు కుమారులు. పెద్దవాఁడు దానార్ణవుఁడు. చిన్నవాఁడు అమ్మరాజు. దానార్ణవుఁడు బ్రదికియుండఁగనే అమ్మరాజు రాజ్యమునకు వచ్చెను. ఈయమ్మరాజు తరువాతనే రెండవవంశములోని ఏడేండ్లు రాజ్యముచేసిన యుద్ధమల్లుని కుమారుఁడైన బాడపుఁడు వేంగిదేశము నాక్రమించుకొని పాలించినట్లు ప్రస్తుతశాసనమువలనఁ దెలియుచున్నది. అమ్మరాజు క్రీ. శ. 945 మొదలు 970 వఱకు ఇరువదియైదు సంవత్సరములు రాజ్యముచేసినట్లు పెక్కు శాసనములలోఁ జెప్పఁబడియున్నది. కాని ప్రస్తుత శాసనమునందు అతని రాజ్యవత్సరముల మితి చెప్పఁబడలేదు. అమ్మరాజుతరువాత అతనిసవతి సోదరుఁడగు దానార్ణవుఁడు మూఁడు సంవత్సరములు రాజ్యముచేసెనని ఇరువదియేడు సంవత్సరముల తరువాత మరల రాజ్యముసంపాదించిన ఇతని కుమారుఁడైన శక్తివర్మకాలమునుండి వ్రాయింపఁబడిన శాసనముల వలన తెలియుచున్నది. అమ్మరాజు శాసనమొకటి ఈ దానార్ణవుని పేర్కొనుచున్నది. * ఈ శాసనము దానార్ణవునిదని చెప్పవచ్చును. అమ్మరాజ విజయాదిత్యుఁడు 11 సంవత్సరములు రాజ్యముచేసి కళింగమునకు వెళ్లినప్పుడు అతని సమ్మతిమీఁద దానార్ణవుఁడు రాజ్యమేలినట్లు కలదు. కాని బాడపుని ప్రస్తుత శాసనమునందు దానార్ణవుఁ డెవ్వటను పేర్కొనఁబడియుండలేదు. కర్ణరాజవల్లభుఁడను వాని నాశ్రయించి బాడపుఁడు అమ్మరాజు నోడించి దేశమునుండి వెడలఁగొట్టెనని మాత్రము చెప్పఁబడియున్నది. కర్ణరాజవల్లభుఁడను పేరులోని వల్లభశబ్దమువలననే అతఁడు రాష్ట్రకూటరాజని మనము వెంటనే గుర్తింపవచ్చును. మహాప్రతాపశాలియైన కణ్ణరనామము గల రాష్ట్రకూటరాజొకఁడు ఈ కాలమునందు కన్నడదేశములో పరిపాలనము చేయుచుండెను. ఈతనిని చరిత్రములో మూఁడవ కణ్ణరదేవుఁడు, లేక, మూఁడవ కృష్ణుఁడు అందురు. ఈతని రాజ్యకాలము క్రీ. శ. 940 మొదలు 971 వఱకునని చరిత్రకారులు నిశ్చయించియున్నారు. ఇతఁడు చోళరాజైన రాజాదిత్యునిజంపి, కాంచీపట్టణమునుగాల్చి, తంజావూరి పట్టణమును ముట్టడించెను. కణ్ణరశబ్దములోని రేఫము గౌరవసూచకము. మూలశబ్దముకణ్ణ. దీనిని సంస్కృతమున మార్చునపుడు శాసనకర్త కర్ణయని మార్చెననుట స్పష్టము. +

రాష్ట్రకూటరాజగు నీమూఁడవకణ్ణరుని సాయమున బాడపుఁడు అమ్మరాజు నోడించెనని యెంచవలెను. రాజ్యముచేయుచున్నట్టి పెద్దవంశమువారికిని, రాష్ట్రకూట రాజులకును బహుకాలమునుండి పోరాటము జరుగుచుండెనని శాసనములవలన స్పష్టపడుచున్నది. అమ్మ

* దానార్ణవుఁడు 3 ఏండ్లు రాజ్యముచేసినట్లు బాడపుని శాసనము ఒప్పుట లేదు.

♦ ఈతఁడు రాజ్యమునకు వచ్చినది 999 లోనా, 1008 లోనా అనునది చింత్యము.

* C. P. No. 1 of 1916-1917

+ అసలు కణ్ణశబ్దము కృష్ణశబ్దభవము. కన్న, కణ్ణ అనునవి ప్రాకృతరూపములు. కావుననే యీకణ్ణరదేవుఁడు కొన్ని శాసనములలో కృష్ణనామముతో పేర్కొనఁబడెను.

రాజు తండ్రియైన రెండవచాళుక్యభీముఁడు రాష్ట్రకూటరాజును, మూఁడవకృష్ణునికిఁ బూర్వుఁడునైన యైదవ గోవిందరాజుతో పోరాడి యాతని నోడించెను. అందుచేత రాజ్యభ్రష్టులైన చిన్నవంశమువారు రాష్ట్రకూటుల సహాయమునుబొంది పెద్దవంశమువారిని పదచ్యుతులను జేసియుండుట సహజము. కాని బాడపుఁడు తనశాసనమునందు 'మహారాజాధిరాజ పరమేశ్వర పరమభట్టారక' మొదలైన బిరుదులు వేసికొనుటవలనను, ఇతని ముద్రమీఁద 'త్రిభువనాంకుశ' యని యుండుటవలనను ఇతఁడు ఇతరులకు సామంతుఁడుగ నుండక జ్యేష్ఠవంశపు చాళుక్యులవలెనే స్వతంత్రముగ ప్రభుత్వముచేసినట్లు కానవచ్చుచున్నది.

అమ్మరాజు చివరకాలమే మనము బాడపుని రాజ్యప్రారంభకాలముగఁ దీసికొనవలెను. శక్తివర్మ శాసనాదులలో అమ్మరాజు తరువాత ఆతనియన్నయైన దానుఁడు అనఁబడు దానార్ణవుఁడు మూఁడుసంవత్సరములు రాజ్యముచేసినట్లు చెప్పఁబడినది. కాని యది స్థిరమైన రాజ్యముగఁ గనఁబడదు. అమ్మరాజు రాజ్యభ్రష్టుఁడైనతరువాత కొలఁదికాలములోనే మృతుఁడైయుండును. బలహీనుఁడగుటచే వంతకు పూర్వము తమ్ముఁడగు అమ్మరాజునకే రాజ్యము వదలియూరకయున్న దానార్ణవుఁడు మూఁడుసంవత్సరములవఱకు రాజ్యమునకై కొంతవఱకు పెనఁగులాడి మరణమునొందెనని పైశాసనమునకు మన మర్థము చేయవలెను. దానార్ణవుని బాడపుఁడు లెక్కలోనికిఁ దీసికొనినట్లు కానఁబడదు. అరాజక కాలము 27 యేండ్లని సాధారణముగ శాసనము లన్నింటిలోను, 30 యేండ్లని కొన్నిశాసనములందును గలదు. అమ్మరాజు మరణమునుండి లెక్కవేసిన 30 సంవత్సరములు, దానార్ణవుని మరణకాలమునుండి లెక్కవేసిన 27 సంవత్సరములు. ఇట్లు బాడపునిరాజ్యము క్రీ. శ. 973 లో ప్రారంభమైనను అది యెప్పుడంతమయ్యెనో నిశ్చయముగఁ జెప్పజాలము. బాడపుఁడు 27 యేండ్లు గాని, 30 యేండ్లు గాని రాజ్యము చేసి క్రీ-శ1000 ప్రాంతమున దానార్ణవుని కుమారుఁడైన శక్తివర్మచే నోడింపఁబడియెనో, లేక కొన్నిసంవత్సరములు రాజ్యముచేసి మరణము నొందఁగా వాతనితమ్ముఁడైన తాలపుఁడు రాజయ్యెనో చెప్పఁజాలము

బాడపునకు తాలపుఁడను* నొక తమ్ముఁ డుండెను. అతనిచే నీయఁబడిన తామ్రశాసన మొకటి కలదు. + అందు తన యన్నగారి పేరువచ్చినప్పుడు 'బాడపాఖ్య మహారాజాధిరాజః పరమేశ్వరః' అనిచెప్పి తనను గుఱించి చెప్పుకొనునప్పుడు 'తదనుజో విష్ణువర్ధన స్తాలి భూపాలః' అనిమాత్రము వ్రాసికొనెను.

ఇదియుగాక కడియముమీఁది ముద్రలో ప్రభుత్వముచేసిన రాజులువేసికొనిన 'త్రిభువనాంకుశ' అన్న బిరుదు వేసికొనక 'త్రిభువనసింహ' అన్న బిరుదు వేసికొనెను. అందువలన ఈ శాసనకాలము దీతఁడు రాజుకాఁడేమో, అన్న ప్రభుత్వకాలమందే దానమిచ్చెనేమో యని సంశయింపవలసివచ్చుచున్నది. కాని 'విష్ణువర్ధన స్తాలి భూపాలః స్వరాజ్యసమయే' అనియొకచోటను, మఱియొకచోట 'విష్ణువర్ధన మహారాజాధిరాజః' అని యింకొకచోటను నుండుటవలన నీతఁడన్నతోఁ గలిసి రాజ్యము చేసెనని కాని, స్వతంత్రముగ రాజ్యము చేసెనని కాని యూహించుటకు వీలున్నది. దానముపుచ్చుకొన్నవానిని వర్ణనము చేయుచు 'పల్లవమల్లాన్వయాయ కలివర్మస్య పౌత్రాయ అస్మత్ప్రస్తావమ్మృతస్య కృతక్లేశస్య మకరియ రాజస్యపుత్రాయ కుప్పనయ్యవర నామ్నే' అని యొకచోటను, 'ఘనమనిభృక్శ్యస్య క్రిత క్లేశామరజిత స్వామి హ్రాపయస్య పలవాన్వయస్య చతురుపధాశుద్ధస్య మహాసామంతామాత్య పద నియుక్తస్య సకలగుణాలంకృతస్య పలిహితధవలస్య' అని మఱియొకచోటను జెప్పఁబడియున్నది. దీనినిబట్టిచూడ కుప్పనయ్యతండ్రి బాడప తాలపుల కొఱకు అమ్మరాజాదులతోఁ బోరాడి మృతినొందినట్లును, ఆ విశ్వాసమునకై తాలపుఁడితని కీగ్రామమిచ్చినట్లును కానవచ్చుచున్నది. బాడప, తాలపరాజుల ఈ రెండు శాసనములును, రెండవ అమ్మరాజుయొక్క శాసనములతో పోల్చిచూచిన యెడ అమ్మరాజు పక్షమువారిని పెక్కుమందిని చీలదీసి, బాడపతాలపులు తమపక్షములోఁ జేర్చుకొనినట్లు స్పష్టమగుచున్నది. ఎందుకన బాడపుని శాసనములోని ప్రతిగృహీతయైన గండనారాయణుఁడు అమ్మరాజుయొక్క బావమఱఁది. తాలపుని శాసనమందలి ప్రతిగృహీతయైన మహాసామంతామాత్యుఁడగు కుప్పనయ్య అమ్మరాజు రాజ్యకాలమందుఁగూడ నా బిరుదములనే వహించుచు తాండేఱు, వేలిపూండి అను గ్రామములను అగ్రహారముగఁ బడసెను. *

అన్నదమ్ములైన బాడప తాలపుల పైరెండు శాసనములను, వేంగిదేశ మిరువదియేడు సంవత్సరములు నాయక రహితముగ మండెనన్న యుత్తరకాలీనచాళుక్యశాసనములను కలిపి సమన్వయించుకొనినయెడల ఆ కాలమునందు జ్యేష్ఠకుటుంబమువారు దేశాంతరగతులైరనియు, కనిష్ఠకుటుంబమువారు బలవంతులై రాజ్యమాక్రమించుకొనిరనియు తేలుచున్నదే గాని యిరువదియేడు సంవత్సరము లాంధ్రదేశమునందు ఏరాజును రాజ్యముచేయక దేశమంతయు ఒకపేకల్లోలముగ నుండెనని తేలుట లేదు.

దక్షిణమున చోళులును పశ్చిమమున పశ్చిమచాళుక్యులును ప్రబలులైన రాజులుండ, ఆంధ్రదేశము ఖాళీగా నున్నయెడల దానినాక్రమించుకొనక యూరకుందురా? శక్తివర్మాది రాజులు తరువాత పోయినరాజ్యమును మరల సంపాదించుకొని తిరుగ బాడపతాలపులపై మిక్కిలి ద్వేషముండుటచేతనో, లేక వారుకూడ రాజ్యము

* ఈశబ్దము శాసనములలో తాలిప, తాలప, తాడప, తాళప అను రూపములతోఁ గానవచ్చుచున్నది. పెక్కు శాసనములలో తాలి రూపము కనఁబడుచున్నది.

+ Ep. Rep. 1908-1909, C. P. no 5; ఈ శాసనము నకలు లోకల్ రికార్డులు 57-వ సంపుటములో నీయఁబడియున్నది. అందువలన మెకంజీవాఁడికే యీశాసనము అప్పుడు నిజాంపట్నం సర్కారులో నున్న సిరిపూడి కరణముగారికి దొరకినట్లు కానవచ్చుచున్నది.

* Ep. Ind. Vol. IX p 131.

చేసిరని చెప్పినయెడల వారి సంతతివారికి ముందు హక్కుండునన్న భయముచేతనో, వారిపేరైనఁ జెప్పనొల్లక దేశమునకు రాజే లేకుండ యుండెనని తమశాసనములలోఁ వ్రాయించియుందురు. ఈయిరువది యేండు సంవత్సరముల తరువాత బాదపునో, తాలపునినో, ఓడించి మఱల జ్యేష్ఠవంశమును రాజ్యముపై నిలిపినవాఁడు దానార్ణవుని పెద్దకుమారుఁడైన శక్తివర్మ. ఇతనిరాజ్యప్రారంభకాలమును, చోళరాజైన రాజరాజకేసరివర్మ వేంగీదేశముపై దండెత్తివచ్చినకాలమును ఒకటియే. ఈశక్తివర్మశాసనము లిదివఱకు రెండుదొరకినవి. ఇంకొక దానిలో * నీతఁడు బద్యెమాధిప మహారాజును ఓడించినట్లును, చోడభీముఁడను వానిని జంపినట్లును బాల్యమున చోళులతో † యుద్ధముచేసినట్లును చెప్పఁబడి యున్నది. ♦ ఇంకొక శాసనమందు ఈతఁడు చిన్నతనమునందే ద్రమిళయుద్ధమునం దనేకశత్రుగజములను స్వఖడ్గముచేత ఖండించెననియు, చోడభీమునిచేఁ బంపఁబడిన యొక మహావీరుని స్వయముగఁ జంపెననియు, జటచోడుఁడను మహావృక్షమును వ్రేళ్లతోఁ బెఱికివైచె ననియు చెప్పఁబడి యున్నది. బద్దెయ మహారాజుతోఁ బోరినట్లును ఉన్నది కాని యాభాగము స్పష్టముగ లేదు.

బద్యెమహారాజు, బద్దెమహారాజు అను పేళ్లు బాదపమహారాజను దానికి కొంచెము భేదముతో మాఱురూపములు. § మహారాజపద మున్నందువలనను, ఆకాలమునందు బాదపుఁడు తప్ప అట్టిపేరు గలవారు మఱియెవరును మహారాజ పదవిగలవారు లేనందున వేంగీరాజైన బాదపునే గ్రహింపవలయును. అట్లయిన బాదపుఁడిరువదియేండ్లవఱకు బ్రదికియున్నట్లే గ్రహింపవలసియున్నది. ఆకాలమునందు అతనితమ్ముఁడైన తాలపుఁడు యువరాజుగనో, మంత్రిగనో యధికారము చేయుచుండెను కాఁబోలు.

పైశాసనములోఁ జెప్పఁబడిన జటాచోడుఁడనువాఁడు రాజేంద్రచోడుని కుమారుఁడైన జటావర్మసుందర చోళపాండ్య అనువాఁడు. ఇతని మూలనామము జటావర్మచోళుఁడు. రాజేంద్రచోళుఁడు పాండ్యదేశమును గెలిచినతరువాత అచ్చట తన కుమారుని తన ప్రతినిధిగా నిలిపి యాతఁడే పాండ్యరాజని తెలుపుటకు 'సుందరపాండ్య' శబ్దము నతనిపేరున జేర్చెను. రాజేంద్రచోడుఁడు పాండ్యదేశమును గెలిచినకాలము మనకు నిశ్చయముగ దెలియదు. కాని యాపని క్రీ.శ. 1016 నకు పూర్వమే జరిగెనని తజ్ఞులయభిప్రాయము.†

* Ep. Rep. 1917-18, C. P. No. 15.

† బాల్యే కీర్తిలాభి చోళికరణే యేన ప్రణోద్యాపితా। యేనాత్యుద్ధత బద్యెమాధిప మహారాజాదయా విద్రుతాః రావణప్రతినిధి శ్చాళుక్య నారాయణౌ। నాహాస్త ద్విష తాపియేననిధనం శ్రీచోడ భీమాధిపః

♦ ఆం. సా. ప. సం. 2 పుట 406.

§ బద్దెమలోని మకారము, బాదపలోని పకారము మూలశబ్దములోనివి గావు: గౌరవసూచకములగు ప్రత్యయములు.

† చోళులు పాండ్యదేశమును ఆక్రమించుకొనుటకు ప్రారంభించినది రాజరాజు కాలములో క్రీ. శ. 994 ప్రాంతమునుండి యని కానవచ్చుచున్నది. V. A. Smith's Early History of India p 451.

కావున శక్తివర్మ జటాచోడునితో పోరాడినది అరాజకమనఁబడిన కాలములోనో, తాను రాజ్యమునకు వచ్చిన ప్రథమదినములలోనో అయియుండును. భీమచోడుఁడెవఁడో స్పష్టముగఁ దెలియుట లేదు. ఎవఁడైనను చోడరాజు పక్షమున శక్తివర్మతోఁ బోరాడినవాఁడై యుండవలెను. ఈచోళసంబంధము ద్రావిడులే గనుకను, వీరిని శైశవము నందు గెలిచితినని చెప్పుటవలనను ఈపోరాటములు శక్తివర్మ యిరువదిసంవత్సరముల వయస్సునప్పటికిఁ బూర్వమే జరిగియుండవలెను. తండ్రియగు దానార్ణవుని మరణకాలమువఱకు అనఁగా 973 వఱకు పెద్దకుమారుఁడు పదిసంవత్సరముల వాఁడనియు, చిన్నవాఁడగు విమలాదిత్యుఁడు అయిదుసంవత్సరములవాఁడనియు అనుకొన్నయెడల శక్తివర్మకు క్రీ. శ. 983 వ ప్రాంతమున 20 సంవత్సరముల వయస్సుండును.

శక్తివర్మచోళులతోఁ బోరుటకు కారణమేమి ? ఈతఁడు మఱల రాజ్యము సంపాదించినది ఎవరిసహాయమువలన ? అనువిషయమై పండితులు భిన్నాభిప్రాయులై పెక్కువిధముల వ్రాసియున్నారు. చోళులు ఆంధ్రదేశము మీఁదికి క్రీ. శ. 972 ప్రాంతమున దండెత్తివచ్చినందున 27 సంవత్సరములవఱకు దేశమరాజకముగనుండెనని చాలకాలము పండితు లభిప్రాయపడియుండిరి.౧ కాని 999 వఱకు చోళు లాంధ్రదేశముమీఁదికి దండెత్తివచ్చియుండుట యసంభవమనియు, ఆసంవత్సర ప్రాంతమున రాజరాజు కొడుకైన రాజేంద్రచోడుఁడు దండెత్తివచ్చియుండెననియు, అతని సాయమువలననే అరాజకముమాని శక్తివర్మ మఱల రాజ్యస్థుఁడాయెననియు ఇటీవల కొందఱుపండితులు తమయభిప్రాయమును మార్చుకొనిరి. చోళులు క్రీ. శ. 999 వఱకు తెనుఁగుదేశముమీఁదికి రానిమాట వాస్తవమే. కాని శక్తివర్మ వారి సాయమువలన బాదపాదులను జంపి, పోయినరాజ్యమును సంపాదించుకొనెనన్నమాట మాత్రము శక్తివర్మ శాసనములనుబట్టియే యసత్యమని తేలుచున్నది. ద్రావిడులతోను, జటాచోడునితోను, భీమచోడునితోను బోరాడినశక్తివర్మ రాజేంద్రచోళుని సాయమున రాజ్యమున కెట్లువచ్చును ? కావున శక్తివర్మ మఱియొకరి సాయమువలన పోయినరాజ్యమును సంపాదించుకొనెనని మన మనుకొనవలయును.

ఆకాలమునందు శక్తివర్మకు సాయముచేయఁ గలిగినట్టి గొప్ప రాజెవఁడుండెనని విచారింపఁగా పశ్చిమచాళుక్యవంశోద్ధారకుఁడైన రెండవ తైలపుఁడును, అతని కుమారుఁడైన సత్యాశ్రయుఁడు కనఁబడుచున్నారు. తైలపుఁడు క్రీ. శ. 978 మొదలు 997 వఱకును, సత్యాశ్రయుఁడు క్రీ. శ. 997 మొదలు 1008 వఱకును రాజ్యముచేసిరి. బాదపునకు సాయముచేసిన కణ్ణరదేవుని జంపి తైలపదేవుఁడు కర్ణాటాదిదేశముల నన్నింటిని ఆక్రమించుకొనెను. బాదపునకు సాహాయ్యముచేసిన కణ్ణరదేవునకును, అతని వంశమునకును బరమశత్రువులైన తైలపాది చాళుక్యులను బాదపుని

౧ ఆం. సా. ప. సం 1. పుట 45.

౨ Ep. Ind. Vol. VI. P.358.

శత్రువైన శక్తివర్మ ఆశ్రయించుట సహజము. కాని తండ్రిమరణ సమయమున శక్తివర్మ చిన్నవాఁడగుటచే వయస్సు వచ్చువఱకూరకుండి తరువాత పశ్చిమచాళుక్యుల సైన్యములోఁజేరి వారచోళులతో హోరాహోరిగఁ బోరునప్పుడు తన పౌరుషముంజూపి వారి యనుగ్రహమును సంపాదించి తైలపుఁడు పోయినతరువాత అతని కుమారుఁ డగు సత్యాశ్రయుని సాయమువలన పూర్వరాజ్యమును మఱల సంపాదించి యుండవచ్చును. ఇది యూహ. కాని శక్తివర్మకు, చోళులకు గల వైరమును స్పష్టపఱచునట్టి శక్తివర్మ శాసనములును, పశ్చిమ చాళుక్యరాజైన సత్యాశ్రయుఁ డాంధ్రదేశమునకు వచ్చినట్లు తెలుపు గుంటూరుమండలములోని చేబ్రోలు శాసనమును ఈ యూహను మిక్కిలి బలపఱచుచున్నవి.[1]

ఇందుకు వ్యతిరేకముగ చోళుల సహాయమువలననే శక్తివర్మ మఱల రాజ్యమును సంపాదించుకొనె ననువారు శక్తివర్మ తమ్ముఁడైన విమలాదిత్యునకును చోళరాజులకును గల సంబంధమును జూపవచ్చును. చోళరాజైన రాజరాజు కూఁతురు కుందవ విమలాదిత్యుని భార్య. విమలాదిత్యుఁడు చోళదేశమునందున్నట్లు ద్రావిడదేశమునందలి క్రీ. శ. 1013 నాటియాతని శాసనమువలనఁ దెలియుచున్నది.[2] తమ్మునికి బంధువులైనవారు అన్నకు శత్రువులగుదురా? కాని రాజ్యాతురులైన రాజులచరిత్రమునకును, సామాన్య జనుల చరిత్రమునకును మిక్కిలి భేదముండు నని మనము మఱవఁగూడదు. శక్తివర్మయొక్కయు, విమలాదిత్యునియొక్కయు శాసనాదులనుజూడ అన్న పశ్చిమచాళుక్యులను, తమ్ముఁడు చోళులను ఆశ్రయించినట్లు కనఁబడుచున్నది. తండ్రి చనిపోయినప్పుడు వీ రేప్రాయమువారో, యెంతకాలము కలిసియుండి యెప్పుడు చీలిరో యూహించుటకు సాధనము లేవియు లేవు. కాని అన్నకు చోళులతో వైరమును, తమ్మునకు వారితోనే బంధుత్వమును స్నేహమును ఉండె ననుట వారి శాసనములవలన స్పష్టము. చోళులు క్రీ. శ. 1011 తరువాత విమలాదిత్యుని చెఱఁబట్టికొనిపోయి, తమపిల్లనిచ్చి పెండ్లిచేసిరని కొందఱు వ్రాసియున్నారు.* గంజాములోని మహేంద్రగిరిమీఁద రాజేంద్రచోడుని శాసన మొకటి గలదు. అందు నాతఁడు విమలాదిత్యుని జయించె నని యున్నందున వీరట్టి యూహచేసిరి. కాని యా శాసనమును మఱల శాసనశాఖవారు మహేంద్రగిరి కేగి చదివి చూడఁగా నందుఁ జెప్పఁబడిన విమలాదిత్యుఁడు చాళుక్యుఁడు కాఁడనియు, అటువైపున నుండు నొక చిన్నరాజనియుఁ దెలిసినది. ఇదియుఁగాక విమలాదిత్యుని వయస్సునుబట్టి చూచినను, అతని వివాహము క్రీ. శ. 1010 కు పూర్వమే అయియుండవలె నని స్పష్టపడఁగలదు. ఇతని తండ్రియైన దానార్ణవుఁడు క్రీ. శ. 973 లో మృతిఁబొందెను. అప్పుడితఁడు 5 సంవత్సరములవాఁ డనుకొనినను 1011 లో నీతనికి 38 ఏండ్ల వయస్సుండును. ఇంత వయస్సు ముదిరినవానికి రాజరాజు తనబిడ్డ నిచ్చె ననుట అంతగ సంభవము కాదు. వివాహకాలమువఱకు విమలాదిత్యుని వయస్సు 25 సంవత్సరములు మించలేదని యనుకొనుట స్వాభావికము. అప్పు డాతని వివాహము క్రీ. శ. 993లోనో అంతకు పూర్వమో అయియుండవలెను. ఇట్లు విమలాదిత్యుని క్రీ. శ. 1011 లోఁ జెఱఁబట్టుకొనిపోయి చోళులు పిల్లనిచ్చి రనుట పొసఁగ నేరదు. చోళులకును, అతనికిని అంతకుఁ బూర్వము నుండియే సంబంధము కలిసియుండవలెను.

[1] Ep. Rep. No 145 of 1897.
[2] Ep. Rep. No. 215 of 189;

* Ep. Ind. Vol. VI, p 2;o.

[1] తామ్రశాసనము - మూలము

మొదటి రేకు

(1) స్వస్తిశ్రీమతాం సకలభువన సంస్తూయమాన మానవ్యసగోత్రాణాం హారీతిపుత్రాణాం కౌశికీ (2) వరప్రసాదలబ్ధ రాజ్యాణాం మాతృగణపరిపాలితానాం, స్వామిమహాసేన పాదానుధ్యాతానాం భగవన్నారా (3) యణ ప్రసాద సమాసాదితవర [వరా]హలాంఛనే క్షణ క్షణవశీకృతారాతిమణ్డలానాం మ[2]శ్వమేధా (4) వభృతస్నాన పవిత్రీకృత వపుషాం[చాళుక్యానాం]కులమలఙ్కరిష్ణోః సత్యాశ్రయవల్లభేన్ద్రస్య భ్రాతా కు (5) బ్జవిష్ణువర్ధ[3]నోష్టాదశ వ [ర్షాణి] వేంగీదేశమపాలయత్। తదాత్మజో జయసింహస్త్రయస్త్రి (6) ంశతం। తదనుజేన్ద్రరా [జనన్దనో] విష్ణువర్ధనో, నవ। తత్సూనుర్మఙ్గియువరాజః పంచవింశతి (7) తత్పుత్రో జయసింహస్త్ర [యోదశ। తదవ] రా(ర)జః కోకిలిః షణ్మాసాన్ తస్యజ్యేష్ఠో భ్రాతా విష్ణు(8)వర్ధనస్స ముచ్చాట్యసప్తత్రింశతం। తత్పుత్రో విజయాదిత్యభట్టారకోష్టాదశ। తత్సుతో విష్ణువర్ధన (9) నవత్రింశతం। తత్సుతో విజయాదిత్యనరేన్ద్రమృగరాజ శ్చాష్టచత్వారింశతం। తత్సుతః కలివిష్ణువ (10) ర్ధనో [ధ్యర్ధవర్షం] తత్సుతో గుణగాంక విజయాదిత్య శ్చతుశ్చత్వారింశతం। తదనుజయుక్తరాజవి

1. తామ్రశాసనమునుబట్టి యథామూలము వ్రాయఁబడినది. అక్షరములు పోయినచోటను, బాగుగ తెలియనిచోటను, అక్షరము లూహింపఁబడి కుండలీకరణమునందుంచబడినవి. ఊహించుటకు వీలులేనిస్థలములందుఁ జుక్కలు పెట్టఁబడినవి. తప్పులుగానున్నను మూలప్రకారమువ్రాసి, పుటయడుగున ఇది యిట్లుండవలయునని చూపఁబడినది.
2. నామశ్వ.
3. వర్ధనశబ్ద మీలేఖకుఁడంతటను వద్ధన అనివ్రాసియున్నాఁడు. అంతటను దిద్దవలెను.

రెండవ రేకు — మొదటి ప్రక్క

(1) క్రమాదిత్య భూప [శేక్తనచాళుక్యభిధ] భూపాల స్త్రి [0] శతం । తత్పుత్ర కొల్లభిగణ్డ విజయాది (2) త్యఃషణ్మా

సా౯[।]తత్సుతో౦బ[1] రా [జస్స ప్తవషా౯ణి] తత్సుత[౦]విజయాదిత్య బాల ముచ్చాట్య తాలపోమా (3) సమేకం తంజిత్వాచాలుక్య [భీమ సూను] విక్రమా దిత్య ఏకాదశమాసా౯ [।] తతస్తాలపరాజస్య (4) సుతో యుద్ధమల్లః స ప్తవషా౯ణి తంజిత్వా కొల్లబిగణ్డవిజయా దిత్య సుతో భీమరాజో ద్వాదశవషా౯ (5) ణి తస్యమహేశ్వర [మూ] ర్తే౯ః భీమభూపతేః ఉమాసమానాకృతేః లోకమహాదే వ్యాః సు (6) మారాభః ఖలు యస్స మభవ దమ్మరాజాఖ్యః అసౌ సమ్యక్ధమ్మ౯న్యాయేన వేంగిదేశంత్రి (7) కలింగ సహితంరక్షతిస్మ; అ(శ్రి)త్యకణ౯రాజాఖ్యవల్లభం బాదపాధిపః వినిగ్గమయ్య [5] తద్నే (8) శాదమ్మరాజాఖ్యముజ్జితం [॥] జిత్వా [దా] యాన్మృదిత్వారి పుని కరమథాభ్యర్థి౯ణాం వస్తురాశిం దత్వాసంపూజ్యబ (9) న్ధూన్స కల గుణగణాలంకృతోత్తుంగ్గ[6] । కీర్తి౯ః మానీపీరః ప్రతాపీమను మత చరితః పాలయన్భాతిభూ (10) మిం వేంగీశోయుద్ధ మల్ల క్షితిపతి తనయో బాదపాఖ్యాధి రాజః ॥ యస్మిన్మాసతి నృపతో[7] పరిప క్వా

రెండవ రేకు—రెండవ ప్రక్క

(1) నేకసస్య సంపత్స హితః । చ (ర) మతి ధమ్మ౯నురక్తోఽ నిరిరీతి రపరుజ్నైరస్త చోరోడేశః ॥ మనురివ సకలజనానాం జనక (2) ఇవాశేవ భృత్యవగ్గా౯ణాం కామ ఇవ [కా] మినీనా మర్థి౯ జనానాంచ కల్పతరుః ॥ స్న సమ స్తభువనా శ్రయ శ్రీవిజయా (3) దిత్య మహారాజాధిరా [జప] రమే [శ్వర] పరమభట్టారకః పరమ మాహేశ్వరః పరమ బ్రహ్మణ్య మాతా పిత్ర పాదాను (4) ధ్యా యీ వెలనాణ్డు విషయనివాసి [నో రాష్ట్రకూట] ప్రముఖా న్సర్వా౯ న్కుటుంబిన స్సమాహూయేత్థ మాజ్ఞాపయతి విదిత మ (5) స్తువః [॥] శ్రేష్ఠోయశ్చ ధనుర్ధ౯ర (ః) [కలి] యుగే తత్కాత్య౯ [10] వీయా౯పహః భూయోజాత ఇతి ప్రక్యమ[11] (6) హి [మో] రామాజ్జు౯నాభ్యాంసమో [బా?] లాదిత్య విశేష నామ వినుతో ధమ్మే౯ రతస్సత్యవాక్ । త్రాతా (7) .... [12] విద్విష్ట కాలానలః । తత్పుత్రో నృపకామ ఇత్యభినుత స్స త్యప్రతి (8) [జ్ఞోధ] స [1] ద్ధమ్మ౯ంచా...........).విఖ్యాత శౌయా౯కరః యద్దాత్రిప్రేషధిగచ్ఛతాంచ పవణోనాస్రం(9) సయ... ఖ్య కిం చోరాః[13].................................తాయస్య ప్రతాపానలః, సకామ్మ౯కజితారిత్వాత్కామ్మ౯కా (10) జ్జు౯న నా[మ]......భృత్ సత్య...............తసేబ్కాకః [॥] ధీస్యా లీగురుమాగ్రి[14] జస్మ నికరావ్య

మూడవ రేకు—మొదటి ప్రక్క

(1) సంసహోయం నృపాః [భి త్యానీకగణా.] నాస్య...... [15]జనకంకల్పద్రుమం చార్థి౯ణః మన్యన్తేపిస (2) దైకమూజ్జి౯త మనేక [ప్రస్థమూర్ధ౯న్వినః [॥] చిత్రంశ్రీవరకాముకాజ్జు౯న నృపం కామాశ్స కామా [16] స్త్రియః । (3) యచ్చాభయ్య౯ం యుధి వైరి భూపనివహా వ్యాఘాతజాతం భ్రింశం[17]యద్దానం ద్విజసంశ్రి (4) తార్థి౯ జన సంత్రిప్తి[18]క్రియాపాల [న]౦ । యత్కీర్తి౯ స్సకలాశ్చ చన్ద్రిభవ (5) లాశుభ్రీకరోతిక్షితి ( ) [।] సోయం చాతి సుకామ్ముక౯ కాజ్జ౯న సరోనాథోజ్జి (౯) తోపి (6) య్య౯ వాక్ కనతిస న్నృ [ప] కామసరః పతి [ః] శ్రితజనానన పస్మను నన్దనః । ఇహా సదో (7) దితిరంశునిధిః క్షితౌ । రిపుత మోనుదినేన[19] సమోనఘః । దానోదారదయా బలప్ర

మూడవ రేకు—రెండవ ప్రక్క

(1) కటి[త] ప్రావీణ్యశౌచక్షమా మానాలంఘ్య శివాచ్చ౯నో రుగుణముక్తాహార సంభూషితః (2) దీనానాథనటాన్ధ నగ్నకవి వాగ్మి న్ద్రిద్విజానన్దక్రి [20]ద్భాతి ప్రస్తుతకీర్తి౯ మానృణజయీ(3) శ్రీసత్య [బ] ల్లాతరాట్ [॥] ధవలగుణో ధవలయశో ధ వలితదిగ్మణ్డలో [వి] దమితారా (4) తిః । భవక్త్రో భపకరుణా[21] ద్భవ భవభోగా న్వితో విభాతి సుకీర్తి౯ । అకఃప్రతా (5) పారివిద గ్రద్గ్ధి శ్రీహ్రీ క్షమాజ్ఞా కరుణాశ్రీశోభిః ఏనః క్షిదస్యం[22] భువి భాతినిత్యం । (6) సత్యాశ్రితస్స న్నృపకామశౌరి[23] ॥ యోవధీత్తు రికేణోకః పంచ వీరా స్బలా త్స్వయం। పు(పూ)(7)[ణా౯తథ]సుపాం శత్రూన్సహస్రా స్యధిభాతిసః। బ్రహ్మేశేన్ద్రిప్రిషీ కేశ కుమారాణాం

నాలుగవ రేకు-మొదటి ప్రక్క

(1) [త] థాభవ న్వాగ్వధూమా శచీ లక్ష్మీ । జయశ్రీ సుభ గాస్త్రియః ॥ తథా తేషాం సమ (2) స్యాభూ న్నృప కామసరః పతేః తాసాంసమా ప్రియాభార్యా నాయమంబా[24] ఇతి (3) శ్రుతా॥ సవ్వ౯[25] లక్షణసంపన్నా సర్వాభరణ భూషితా। సర్వస్త్రీధర్మతత్వ జ్ఞా శీ (4) లవృత్త వతీసతీ॥ తస్యాం పతివ్రతాయాంచ గణ్డ నారా యణాహ్వాయః స (5) త్య బల్లాతనామాంకః పాత్రంపుత్ర మజీ జనత్ ॥ ఉమావృషాంక యోయ్య (౯) (6) [థా?] గుహ [శ్చ] చిన్ద్రి[26] యోరివజయ న్త ఇత్యభూ త్సుతః తయోశ్చ తత్సమానయోః॥ (7) [వ్యా] ఘోరస్కా వృషస్కన్ద స్కన్ద ప్రతిమ విక్రమః [।] మహోత్సాహీ మహోద్యోగీ మహా

నాలుగవ రేకు-రెండవ ప్రక్క

(1) బాహుర్మహాబలః॥ నృపకామసరోనాథ పుత్రోజ్యేష్ఠోతి బుద్ధిమాన్గణ్డనారాయణ (ః) (2) శ్రీమాన్గజాశ్వామాధ కౌశలః॥ పటు

---

1. అంబరాజ గా అమ్మరాజు

5 వినిర్గమయ్య 6 తుంగ 7 నృపతౌ 8 ధవతిధర్మానురక్తో 9 స

10 త్కార్త. 11 ప్రకాశమహిమో, లేక, ప్రసిద్ధమహిమో అనిగాని యుండవలెను. 12 ఇచ్చటి అక్షరములు పూర్తిగ నణగఁ గొట్టఁబడినవి. 13 రేకులో నిచ్చట నొకటునక విరిగి యిచ్చటనో పోయినది. నాయొద్దకురాలేదు. అందువలన 8, 9, 10 వ పంక్తులలోఁ గొన్ని యక్షరములు పోయినవి. 14 శాలీకురుమగ్ర

15 ఈ పంక్తిలోని కొన్ని యక్షరములు సుత్తిదెబ్బకు అణిగి పోయినందున స్పష్టముగఁ దెలియుట లేదు. 16 కామంస కామా స్త్రియః 17 భృశం 18 సంతృప్తి 19 తమోనుదనేన 20 కృద్భా 21 కరుణోద్భవ 22 దస్యాం 23 శౌరిః 24 నాయమాం బేటిపి 25 సవ౯ 26 శ్చచీరంద్ర.

న్నార శ్చచిర్దక్షః శీలవృత్త గుణాన్వితః [।] ధనుష్మత్సు (3) రుష శ్రేష్ఠః శ్రేష్ఠస్సర్వకలాసుచ॥ మాతాపితృపాదాబ్జ[27] భ్రమరో భాస్క (4) రోన్నప [ః గ] ణ్డనారాయణాహ్వాయ స్సర్వ శత్రుభి [28] తాంబరః॥ తస్మై బాదపరాజాధి (5) [రా] జారా [జేన్ద్ర][29] పుం గవః] ప్రీతః ప్రాదాన్మహాగ్రామ మారుంబాకేతి విశ్రుతః ॥ తస్మై గ (6) [ణ్డనారా] యణాయ వెలనాణ్డువిషయే ఆరుంబాక నామ గ్రామం సర్వ[30] పరిహారం[31] (7) [తామ్ర] శాసనీ [కృత్యవ] యాదత్త ఇతి ॥ బాదపరాజేన్ద్రేణ దత్త దత్త గ్రామస్వీకృత్వా,

అయిదవరేకు — మొదటిప్రక్క

(1)...గణ్డనారాయణ స్స్వయం స్వమాతుర్నాయ మంబా యాః కనీయసీ సహోదరీ సా (2) ...కాంబాత [స్యాః పు] త్ర శ్చన్దేనాఖ్యః తస్మై చన్దేనాఖ్యాయ స్వీకృత మారుంబాక నామ(3) [గ్రా]మం ము[32] ద[క పూర్వం][33] ప్రాదాత్ తం గ్రామ(౦)స్వీకృత్వా

27 పదాంభోజ 28 భృతాం 29 రాజేంద్ర 30 గ్రామస్సర్వ 31 పరిహారః 32 గ్రామముదక 33 పూర్వకం

చన్దేనాఖ్యః కలాస్స్వీకృత్వా పూర్ణచన్ద్ర ఇవ భ్రా (4) జతిస్మ కుమారః కుమారస్సుధ [టా] గ్రగణ్య స్సరోవరాణా [౦] సకలాగమజ్ఞః కారుణ్యా వా (5) స్వర్జిత శత్రుహస్తా చారూదయో భాతి సుచన్దే నార్యః॥ తస్య గ్రామస్యావధయః పూర్వ (6) తః చెఱుకుంబల్లి దక్షిణతః శ్రీపూణ్డి పశ్చిమతః కాపూరు ఉత్తరతః గోమదువు । అస్య గ్రామ (7) స్యోపరి నకేనచిద్బాధా కర్తవ్యం[34] కరోతి స పఞ్చమహా పాతక సంయుక్తో భవతి । స్వద (8) త్తాం పరదత్తాం వా యోహ రేత వసుంధరాం [।] షష్టివర్ష సహస్రాణి విష్టాయాం జాయతే కృమిః[35] । వ్యాసేనాఖ్య

అయిదవరేకు — రెండవప్రక్క

(1) క్తం—బహుభి ర్వసుధా దత్తా బహుభిశ్చాను పాలితా యస్యయస్య యదాభూమి[36] తస్యతస్యత దాఫలం। అజ్ఞప్తి (2) క[ట]క నృపః కవిరయ్యనభట్ట సర్వశాస్త్రజ్ఞః లిఖితం భట్టదేవేన శాసన మాచన్ద్రతారార్క (౦) ॥

34 కర్తవ్యా 35 క్రిమిః 36 భూమి స్తస్య

శ్రీ మహాత్మా గాంధి స్తవము

కలశపూడి శ్రీశైలము గారు, బి. ఏ.

భారతధర్మతత్త్వపుం బ్రభావము ప్రస్తుతకాలమందు నే
ధీయుని దివ్యరూపమున దేశము నెల్లెడఁ దేజరిల్లఁగన్
దారుణ దాస్యపుంబసము దద్దయుఁ ద్రెక్కలఁగ నాత్మశక్తి వి
స్తారపటుత్వముం దెలియఁ జేసిరి భారతదేశవాసు, లా
పారగభీరు శాంతగుణసాంద్రుని, నిస్తులలోక సంగ్రహా
ధారుని, గాంధిదేవుని, విధాయకమందు నుతింతు నెంతయున్

ఉ. ద్వ్యక్షురిత్రై మహాత్మయుతమాటను నే బుషినామ మిప్డు పం
చాతురి సన్నిభంబగుచు సర్వజనాస్యములందు మ్రోయుచున్
రక్షణమయ్యెఁ గ్రూర పరరాక్షసబాధ లడంప, నా దయా
వీక్షణు, నాత్మమాభరణు, ద్వేషవిదూరుఁ బ్రశాంతు, నాహిర
ణ్యాక్ష సహోదరాత్మజ సమంచిత వర్తను, గాంధిఁ గొల్చెదన్

శా. స్వార్థత్యాగ విశిష్టశిక్షణము దేశక్షేమ మన్నట్టి స
త్యార్థంబుల్ ప్రకటించి, యాత్మబలముల్ స్థాపించి, యేభీరుఁడా
వ్యర్థప్రార్థన లెల్లమాన్పి నిరపాయంబైన మార్గంబునన్
వర్తిల్లంగ నొనర్చి దేశమును గాపాడంగ బన్నించె, నా
నిర్ధూతాఖిల కల్మషున్ గొలుతు గాంధిన్ సత్యసంపన్నునిన్

ఉ. బంధురకాంత సాత్త్వికవిభాకర తేజము జూపిఁ ద్వేషభా
వాంధతను బాపి, నిస్తుల మహాయనిరాకృతి నల్పి, దాస్యపుం
బంధము నుర్చి, సర్వసుఖవర్ధనమైన స్వరాజ్యమున్ దయా
సింధుఁడజాతశత్రుఁడు ప్రసిద్ధుఁడెవండిట నిల్పుచుండెనా
గాంధిని సత్యసంధుని బ్రశాంతుని నిశ్చలభక్తిఁ గొల్చెదన్.

ఉ. కష్టములన్ సహించి కడకన్ మనభారతమాతపుత్రకా
మేష్టి నొనర్చియుండ బ్రకవించి, చరించియు దక్షిణాఫ్రికా
నిష్ఠురవన్యభూములను, నేత్రము సల్పి మహమ్మదీయులన్
శిష్టులఁగూడి, రాజ్యరమ చేకొననెవ్వఁడు దాస్యరావణున్
భ్రష్టుని జేయుచుండె, జనవంద్యుఁడు, రామసమానధీరుఁడా
శ్రేష్ఠుఁడు, దేశబాంధవవరేణ్యుఁడు, గాంధిమహాత్ముఁడెంతయున్
నిష్ఠను గొల్చు నా హృదయనీరజమందు వసించు గావుతన్.

ఆంధ్రవాఙ్మయమున నాచన సోమనాథున కీయఁదగిన స్థానము

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారు

నాచన సోముని కవిత్వముఁ జర్చించుచు పైపేరుతో నేను గొన్ని యేండ్లక్రిందట వ్రాసిన వ్యాస మాంధ్రదేశీయ పండితుల కనేకుల కాందోళనముఁ గల్గించినది. శ్రీ శతావధాని వేలూరి శివరామ శాస్త్రులు గారు, పేమమళ్ల అమృతరావు గారు, దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారు, నడకుదుటి వీరరాజు పంతులుగారు మొదలగువారు పై విషయమును జాలఁ జర్చించిరి. శివరామ శాస్త్రిగారు ‘నాచనసోముఁ’ డను గ్రంథమున నతని గుణదోషముల రెంటిని జర్చించి మధ్యమణిన్యాయము వహించిరి. అచ్యుతరావు గారాంధ్రసాహిత్య పరిషత్పత్రికలో సోముని జాలఁ బొగడి నాసిద్ధాంతము (సోముని కవిత యెఱ్ఱనకవిత కన్నఁ గొఱత యను విషయము) ఖండింపఁ దగినదని మాత్రము వచించి యుదాసీనులైరి. దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారును నాసిద్ధాంతమును సమగ్రముగఖండించుచు గొన్నాళ్లక్రింద నెల్లూరిలో నుపన్యసించిరఁట. శ్రీ వీరరాజుగారు విమర్శరూపముగ నొక గొప్పగ్రంథమే వ్రాసిరఁట. కాని, యందలి కొంతభాగము మాత్రమే కడచిన సంవత్సరాదిసంచికలోఁ బ్రకటించిరి. సోమునికన్న నెఱ్ఱన మే లను నామతము నంగీకరించినవారు శ్రీ నాగపూఁడి కుప్పుస్వామయ్యగా రొక్కరే యిదివఱకు నాకుఁ గానవచ్చినవారు.

నేను వ్రాసిన నలుబదిరెండుపుటల వ్యాసమందు ప్రత్యక్షరమును ఖండనీయ మని తలఁచినవారు వీరరాజుగారు. అందు లోపము లనేకములు కల వని నే నెఱుఁగుదును. కాని వీరరాజుగారు తలఁచినట్లు దోషములు తప్ప వే ఱేమియు నందు లేదని తలఁపవలసినంత యక్కర నా కింకను దోఁపలేదు. శ్రీ శివరామశాస్త్రులు గారు నాయందలి లోపములను జూపుటయే కాక, గ్రహణీయమైన విషయములఁ గూడ మఱుఁగులేక యంగీకరించిరి. శ్రీ వీరరాజుగారి సంపూర్ణగ్రంథము బైలువడువఱకు నే నూరకుండవలసినదే. కాని, వారి ఖండనఖండముఁ జదివిన తరువాత వారి విమర్శనమార్గము గుణపక్షపాతము గలది కా దని స్పష్టమై, ఇంతకన్న గ్రంథములో నేర్చుకొనవలసిన దేమియు నుండదని నే నూహింపవలసెను. కావున నేను వ్రాయవలసిన దంతయు నిప్పుడే సాధ్యమైనంతసంగ్రహముగా వ్రాయఁగలను.

మొదలు ఫల్గు, పరంధామ, శబ్దములఁ గూర్చి నా పొరఁబాటు తెలిపినందుకు వారికిఁ గృతజ్ఞుఁడనై వందనము లర్పించుచున్నాను. పైవిషయము మొదలే తెలిపిరి గాన శ్రీ శివరామశాస్త్రులును నాకు వంద్యులు. బలరాముని గదుఁ డను పేర సోముఁడు వ్యవహరించినందుకు వా రిచ్చిన సమాధానము యుక్తమైనను తృప్తికరము గాదు. బలభద్రునిచేత నతఁడు మున్న ‘ఈపాదంబె’ మున్నట్లు సోముఁడు వర్ణించెనే కాని ‘గద యతనిచేత నున్న ట్లెప్పుడును జెప్పలేదు. కావున ‘గదుండు సగదుండై గదాధరున కిట్లనియె’ ఇత్యాది స్థలముల ‘గదగలవాఁడ’ని వ్యుత్పత్తిని గల్పించినను, సోముఁడు ‘భాషాభూషణుఁడు’ కాఁగలఁ డేమో కాని, బలరాముఁడు మాత్రము ‘గదుఁ’ డగుట కష్టము. పోనిండు. పైపొరఁబాటు లొక వేళ నేఁ జేయకుండినను, నావ్యాసము నిర్దుష్టము గానేరదు. అందలి యభిప్రాయములు కొన్ని నాయిప్పటిరుచికి విరుద్ధములుగా నున్నవి. నాచనసోముఁ డెఱ్ఱనకన్న నొకవన్నె తక్కువ యను నామత మిప్పటికిని మాఱలేదు. గాని, నే నతనికిఁ జూపఁదలఁచినంత గౌరవము నా వ్యాసమునఁ జూపనైతి నని చింతింపవలసి యున్నాను.

శ్రీ వీరరాజు గారి మొదటి శంక, ‘ఆంధ్రభాషాభివర్ధనీ సమాజము’ వా రెంత దోషపుంజ మగు వ్యాసము నెట్లు బహూకరించిరి?’ యని. బహుమాన మేర్పఱిచిన పిదప నందుకై వచ్చిన వ్యాసములలో మేలైన దని పరీక్షకులకుఁ దోఁచినదానిని బహూకరించుట సంప్రదాయమే కదా! వచ్చినవ్యాసములలో మే లన్నారు గాని యన్నివిషయముల మే లని వారు తలంప లేదని నానమ్మిక. మఱియు నావ్యాసము బహూకరించిన పండితులలో శ్రీ వావిలికొలను సుబ్బరావు గారు, జయంతి రామయ్య పంతులు గారు, మానవల్లి రామకృష్ణ కవి గారును గల రని విన్నాను. వీరిలో నెవరు గాని నామతమును నేటికి నంగీకరించునట్లు లేదు. ఈ విషయము పై సమాజపుఁ గార్యదర్శులును, సోమపక్షపాతులు నగు శ్రీ కురుగంటి సీతారామయ్య గారు వచించిరి. పైవిషయము లెఱుఁగక శ్రీ వీరరాజుగారు నాయందు వారికిఁ దోఁచిన యపాండిత్యము బహుమతిని గాంచుటకు సమాజపండితుల యపాండిత్యమే ప్రధాన కారణ మని యొక యన్యాయ్యపు టూహను బైలు వేర్చిరి! పైమూవురి పాండిత్యము నాంధ్రలోక మంతయు చక్కఁగ నెఱిఁగియే యున్నది. గావున, నేఁడు నేను వారిపక్షము వహించి స్థాపింపవలసినది లేదు. ‘ఆంధ్రభాషాభివర్ధనీ సమాజము’ అను నామధేయమున మొదటిపదము స్త్రీలింగము గాను, రెండవది పుంలింగము గాను, ఉండుటచే విశేషణవిశేష్యములకు సమానలింగకత్వము లేమి తప్పనియు, నదియే పైసమాజపండితుల పాండిత్యాభాసమును వెల్లడించు ననియు వీరరాజు గారనిరి. కాని, ‘తింత్రిణీవృక్షము’ ఇత్యాది ప్రయోగములందు వలె, పూర్వపదము సంజ్ఞ యనియు, నియతలింగక మనియు, కావుననే ‘వర్ధనసమాజ’ మని పుంవద్భావము రాక ‘వర్ధనీసమాజ’ మనియే యుంపఁబడిన దనియుఁ బంతులుగారు నిదానించి చూచి

యుండి లేని వైపరీత్యప్రయోగము, వారి 'మహాదానంద' మను ప్రయోగమునకన్న వేయింతలు సాధు వని గ్రహించియుందురు. సంజ్ఞ మనమే కల్పించినది. గావున సమాజపదమునకుఁ దగినట్లుగా 'వర్ధన' సమాజ మనియే యేల పేరుంచి యుండఁగూడ దందురేమో! నామధేయములలో స్త్రీలింగపదములయం దున్నరూపి పుంపదములయం దుండమికి మానవమనోధర్మము ప్రమాణము. ఐన 'సమాజ' మునకు బదులుగా 'సభ' యుండిన నీకష్టము లేనే యుండదు లేని, సభాసమాజపదముల కర్థమందుఁ గల భేదము నా కెఱుఁగనిది గాదు. ఇట్లే 'కాశ్మీర' పదమునకు నా కర్థము కాలే దని వ్రాయుట వారి ముఖోద్దేశము సరిగదా, నాతోఁ బాటు సమాజపండితులకును కాలే దనిరి. 'కాశ్మీర' మనఁగాఁ జందన మంటిని. కలపము, లత్స్నాధము గూడఁ జందన శబ్దమున పేము వాడందురు. అత్తరు బిళ్ళలు రాచిన పన్నీటికిఁ గూడఁ జందన మని యుండలి వాడుక * పైశబ్దమును గూర్చిన నా యాక్షేప మల్ప మనియు, నేఁ జేయరాని దనియుఁ బంతులుగారితో నంగీకరించుటకు నాయభ్యంతరము లేదు. నేను ప్రయోగించిన 'పైనసే' శబ్దముపై వారి యాక్షేపము నిట్టిదే. అల్లన, మెల్లన, లోన, నెట్టన ఇత్యాదికళ లన్నియుఁ బ్రకృతము ద్రుతాంతములుగా మాఱినవి. 'పైన' గూడ నట్టిదే. 'నఱకెం దత్తిమిరంబు నంబుదము లోనం దోఁచె, అని సోముని ప్రయోగము. 'పాదవు' 'పాదువు' రెండును వ్యవహారమున సామాన్యములు.

పోనిండు. కవిత్వమర్మములను బరిశీలింపఁగా సోమునికన్న నెఱ్ఱన యుత్తముఁ డని నేనును, కాదు సోముఁ డుత్తముఁ డని పంతులుగారును వాదించుచున్నాము. అసలు ప్రాచీనమహాకవుల నొకరితో నొకరిని పోల్చుటయే యసంగత మని కొందఱు పండితులు తలఁచెదరు. కాని నా కామతమున గౌరవము లేదు. భరతఖండమును పాలించి ధర్మస్థాపన చేయుటమాత్రము నూచితిమేని, చంద్రగుప్తుఁడును కృష్ణదేవరాయలును తుల్యగౌరవార్హులే; కాని, వారిరువురిలోఁగల భేదము గమనించి- రాయలకన్న గుప్తుఁడు గొప్పవాఁ డని యెవ్వ రన్నను, అది రాయల నగౌరవపఱచినట్లు తెలియఁదగునా? తాతగారు గొప్ప పండితు లన్నమాత్రాన కుమారుఁడు తండ్రి నవమానించిన ట్లాయెనా? అట్లే నెఱ్ఱనసోమనల కిరువురకును తెనుఁగు జాతియే యప్పువడి యున్నది. వారి పేరు చెప్పుకొని బ్రతుకవలసి యున్నది. కాని, వారిరువురిలో నెవరికన్న నెవరు గొప్పవా రని సకారణముగఁ దలఁచినను, ఇతరునియెడ గౌరవమున కేలోపము నుండదు. మఱియు, 'సోమునికి వాఙ్మయమున నిట్టిచోటని యిచ్చు నధికారము మన కెక్కడిది?' అని పంతులుగారి యాక్షేపము. తిక్కనను 'కవిబ్రహ్మ' యని నిరూపించిన యెఱ్ఱన కీ యధికార మెక్కడిది? 'వాణి నారాణి' యని పినవీరభద్రుఁడు మఱుగుమర్యాద లేక చాటిన మాత్రాన, మన మందఱము నతని యోగ్యతాయోగ్యతల విచారింపక, తలవంచుకొని, 'పినవీరభద్రుఁడు మాతాత' యని యంగీకరింపవలసిన దేనా? సోముఁడు గొప్పవాఁ డని చెప్పుట కధికార మెవ్వ రిచ్చిరో కాఁ డని చెప్పుటకును వారే యీఁగలరు. మఱియు నిట్టి విషయములందు పెద్దలవాక్యములే ప్రమాణముగాఁ గొనవలయు నని వారు వాదించుచున్నట్లు తోఁచెడిని. నా కంతె విశ్వాసము లేదు. అంతమాత్రమునఁ బెద్దల నగౌరవించితి నని తలఁపరాదు. 'గొప్పవారిని గౌరవించుటకు వారి సిద్ధాంతములను విమర్శించుటయే యుత్తమమార్గ' మని యొకానొక పండితుఁడు వచించిన వాక్యమందు నాకుఁ జాల నమ్మిక కలదు. శ్రీ మానవల్లి రామకృష్ణకవి గారు, వీరేశలింగము పంతులు గారు మొదలగువారు నాచనసోముని మేడపై కెక్కించి రన్న మాత్రమున నాంధ్రలోక మంతయు వారిపల్లవి నే యనువదింపవలయునా? మఱియు, రామకృష్ణకవి గారు, వీరేశలింగము పంతులు గారు మొదలగువా రసాధారణపండితు లైనను, వారి పాండిత్యమందుఁ గాని కార్యనిర్వాహణశక్తియందుఁ గాని, మావంటివారికి నూఱవపాలును లే కున్నను, ఇట్టివిషయముల నావంటివానికి వారివాక్యములే ప్రమాణములు కానేరవు. వారు చరిత్రశోధకులు. ప్రాతవానికంటెఁ గ్రొత్తవానియందు వారి కభిమాన మెక్కువ. నూతనగ్రంథములను సంపాదించి యాంధ్రవాఙ్మయమును వృద్ధిపఱచుటకును, మఱుఁగుపడి మునిఁగిన మహాకవులను బైటికిఁ దీయుటకును వారు చాల పరిశ్రమించువారు. ఏదైన నూతనవిషయము లభించెనేని దానిగుణముఁ గొండంత చేసి, యందఱును దాని తెలిసికొనునట్లు చేయుదురు. తత్త్వదృష్టికన్న నభిమానము చరిత్రశోధకుల [illegible] వన్నె పెట్టును. నన్నెచోడుని కుమారసంభవము బైటికిఁ దీసినపుడు శ్రీ కవిగారు, 'రాజకవులలోను కవిరాజులలోను ఇంతటివాఁడు లేఁ' డని గంట వాయించిరి. సోముని గ్రంథము వెలువడినప్పుడు వీరేశలింగము గారు నట్లే పొగడిరి. తప్పులు దప్పులుగా వెలువడి పనికిరాని ప్రబంధములు శతకములు మొదలగువానినే చూచిచూచి రోసిన యీపండితులు నిట్టి యుత్తమజాతి గ్రంథములు బైలుపడఁగా, ఆఱుమూరల పొడవుగల మనుష్యుని జూచి 'బెంకాయ[illegible] నున్నాఁడురా' యనిన 'బొంకురా' యని మన మందఱ మనునట్లే, ఇట్టి యతిశయోక్తు లసత్యము లనక యుండ [illegible] పదార్థము సంబడిగావున పొగడ్త కొంచె మెక్కువయైనను ఓర్చుకొన్నది.

'ఏకతః సర్వశాస్త్రాణి తులసీకాష్ఠ మేకతః
వక్తవ్యం కించి దత్యుక్తం వస్తుతః తులసీ వరా'

యను నీలకంఠదీక్షితుని మాట మనము మఱవరాదు. కవ్యుఁడైన

* కాశ్మీరపదము గాక నా కర్థము గాని పదము లనేకములు సోముని హరివంశమున నున్నవి. శ్రీ శివరామశాస్త్రులు వారు నిట్లు తలంచిరి. 'కుఱుము కుంజరముచే' ఇత్యాది పద్యమునకు శ్రీ వద్దాది సుబ్బారాయుఁడు గారు, వానిలకొల్లను సుబ్బారావు గారు మొదలగు పండితులు సమంజసముగ నర్థము నాకుఁ జెప్ప రైరి. శ్రీ వీరరాజుపంతులు గారు సోముని హరివంశమునకు వ్యాఖ్య వ్రాసి తెనుగువారి కుపకరింతురు గాక.

కేతన దశకుమారచరిత్రమును తెనిఁగించుటచే నతని యితరగుణములకు వశుఁడైన తిక్కన 'అభినవదండివిరా నాయనా' యని పిలిచియుండును. అతని కదే బిరుద మయ్యెను. కాని నేఁడు సంస్కృతాంధ్రములఁ బ్రక్కలో నుంచుకొని చూచినవారి కెవ్వరికి దండికేతనల కజగజాంతర మని తోఁపదు? అంతమాత్రమున తిక్కనను స్మరించి మ్రొక్కని తెనుఁగువాఁ డెవఁడు?

ఇట్లు మాయిరువురకును మార్గములు వేఱు. పెద్దలవాక్యములు స్థాపింపఁజూచువారు వారు. నారుచికి పెద్దలవాక్యములు సరిపోవునా యని చూడఁ బ్రయత్నించువాఁడను నేను. ఐనను నామతమునకుఁ గూడఁ బెద్దల యంగీకారము గల దని నే నొక కారణముఁ జూపితిని. అదేదన సోముని విడిచి యెఱ్ఱనను కవిత్రయములో నొక్కనిగాఁ బరిగణించియుండుట. సోమునికన్న నెఱ్ఱనయే ప్రాచీనుఁ డను సిద్ధాంతమునే వీరేశలింగము పంతులుగారు మొదలగువారు తొలుత నంగీకరించియుండిరి. తరువాత బుక్కరాజు శాసనము బైటఁబడి వారిరువురును సమకాలికు లని తేలినది. నేను వ్యాసము వ్రాయునపుడు పంతులుగారి కవిచరిత్ర పూర్వముద్రణము మాత్రము చూడఁగల్గితిని. (నేను మైసూర నుండుట యాంధ్రులు మఱవరాదు) ఎఱ్ఱనహరివంశము బాగుగ నుండలే దను తాత్పర్యముతో సోముఁ డుత్తరహరివంశము వ్రాసె నని పంతులుగా రూహించిరి. నేను నట్లే తలఁచితిని. రెండు గ్రంథములును బోల్చిచూడఁగా, ఎఱ్ఱనపురాణకవిత్వమునకు సోముఁడు ప్రబంధపుమెఱుఁగులు వెట్టినట్లు కానవచ్చినది. ఆ విషయమే నేను వివరించితిని. పరిషత్పత్రికలో నది ప్రకటింపఁబడుటకుఁ గొంత ముందుగా ఎఱ్ఱన్నకన్న సోముఁడే ప్రాచీనుఁ డను వాద మొకటి శ్రీ వంగూరు సుబ్బారావుగారు బైలుదీసిరి. చరిత్రపరిశ్రమ మెక్కువ లేని వాఁడ నగుటను, ఆవివాదవాఙ్మయము పూర్తిగా నాకు లభింపమిచేతను, అవిషయము చర్చింపక, శ్రీ సుబ్బారావుగారి వాదమే సత్యమైనను, సోమునికన్న నెఱ్ఱన యుత్తమకవి యను సిద్ధాంతమున కేమియు బాధ లేదనియు, ప్రాచీనుని విడిచి యర్వాచీనుని కవిత్రయములో నొక్కనిగాఁ బరిగణించుటయే నిదర్శన మనియు, భూమికలోఁ జేర్చి పంపితిని. అది యట్లే ముద్రిత మయ్యెను. ఎఱ్ఱన్నకు కవిత్రయములోఁ జేర్పఁబడుటకుఁ గారణ, మే 'నాలవభారము' బాలుఁడైనను జెప్పఁగలఁ డని వీరరాజుగా రనుచున్నారు. అది భారతశేషమును బూర్తిచేయుటయే యఁట! ఆ'పంచమవేదము'ను తెనిఁగించినవారిలో నథర్వణాచార్యుఁడు లేఁడా? అధునికులలో తిమ్మయ లేఁడా? వీరినిగూడఁ జేర్చుకొని కవిచతుష్టయమో కవిపంచకమో యని యేల చేయరైరి? తిక్కన భారతము వ్రాయుటచేతనే కవిబ్రహ్మ, యయ్యెను గాని, యదేశైలిలో నికనేగ్రంథమును వ్రాసియుండినను అతని కాబిరుదము లభించుచుండదే దందురా? నిజము చూడ, తక్కినదేశములకన్న తెనుఁగువారికి భారతము దెక్కువ గౌరవము గలుగుట తిక్కనాదులవలననే. గాని, గౌరవమున రామాయణ మెందులో తక్కినది? మఱియు, భాస్కర రంగనాథ రామాయణాదులకంటె నెక్కువ కవిత్వము కలిగియుండెనేని, ఎఱ్ఱన రామాయణ మేల యంతరించుచుండె నని వీరరాజుగారి ప్రశ్న! దీనికి నే నెట్లుత్తర మీవలయునో తెలియకున్నది? అంతరించుట యనఁగా నచ్చుపడకుండుట యని యర్థమా? సోముని హరివంశమువ మొదటినుండి లేని కవిత్వము వీరేశలింగము పంతులు గారి కాలమున నెవరైన నించిరా? లేకున్న నంతవఱకు దేల 'అంతరించి' యుండవలయును? మఱియు నెఱ్ఱన రామాయణము పూర్తిగా నశించిన దనియే నిశ్చయముగఁ జెప్పఁగలవా రెవరు? తెనుఁగుదేశ మంతయు నెవరు గాలించి చూచినారు? అలాభము నాశమే యగునా?

'చ. పలుకఁ దలంప దవ్వు లగు భారతరామకథార్థముల్ విభా
సిలఁగ నరంటిపం డొలిచి చేతికి నిచ్చినకీర్తి నాంధ్రవా
క్సులలితశక్తి నందుటకు సుప్రథితంబుగఁ జేసినట్టి ధ
న్యుల నుతియింతు నన్నయబుధోత్తముఁ దిక్కన నెఱ్ఱసత్కవిన్'
(కళా. ఆ. ౧.)

పై సూరనార్యుని పొగడ్తలో నర్థాధికాధికార మెఱ్ఱనదే కదా? రంగనాథుని, భాస్కరుని సూరన యెఱుఁగఁడా? దేనిచే నత్యుత్తమఖ్యాతిం బొందితి, నని వేమారెడ్డి తలఁచెనో, అట్టి రామాయణము నశింపవలసినదే యగు నేని యది వ్రాయఁబడుచునే యుండ లేదు. అది నేఁడు గాకున్న రేపు లభింపఁగల దనియు, నప్పుడు వీరరాజుగారు తమ యభిప్రాయమును మార్చుకొనవలసియుండు ననియు, నానమ్మిక.

మఱియొకమాట. ఇపుడు లభించిన వాదము లన్నియుఁ జూడఁగా నెఱ్ఱనసోమనలు సమకాలికు లను భావమే బలియుచున్నది. గాని, సోముఁడు ప్రాచీనుఁ డని రుజువుచేయఁగల సాధనము లింకను నాకుఁ దోఁపలేదు. పండితు లనేకు లట్లే తలఁచెదరు. ఇరువురిలో నెవరు పెద్దలో యెవరు చిన్నలో చెప్ప సాధ్యము గాదు. సోముఁ డెఱ్ఱన్న హరివంశమును జూచియే వ్రాసినాఁ డను భావము నాకింకను నశింపలేదు. అనఁగా నెఱ్ఱనకన్న నతఁడు పాండిత్యమునఁ దక్కువ యని నాయాశయము గాదు. ఎఱ్ఱన వృద్ధుఁడై, సోమన తరుణుఁడై సమకాలికస్పర్థచే నతఁడు వ్రాసిన గ్రంథముకంటె యింకను మెఱుఁగుగ వ్రాయవలయు నని పూనినవాఁ డని తలఁచెదను.

'అభ్రంకషం బైన యాలపోతు నితం డుత్రుంచినాఁ డీకంపు వెంచినాఁడు'. అను సోముని చమత్కారపూర్ణ మగు పద్యమును జూచిన తరువాత, ''యజ్ఞరక్షకుఁడును యజ్ఞవిధ్వంసియునై లోకము తలఁబెంపారువాఁడు' అను కల్పనలేని పద్యము నెఱ్ఱన వ్రాసినాఁడన్న నాకు నమ్మిక లేదు. సోముని గ్రంథము నందలి "నిండారఁ దెగఁగొని నిగిడించు తూఁపుల" "చేతులఁ గసి వోఁ గయ్యపు" అను రెండుపద్యము లెఱ్ఱనగ్రంథమందు లభించుచున్నవి. గాన, సోమునిహరివంశమును జూచియే యెఱ్ఱన వ్రాసె నని పంతులుగా రనుచున్నారు. కాని యిందలిపద్యములే యం దున్న వని యేల చెప్పరాదు? సోముని గ్రంథమునం దేర్చి తీసికోవలయు నన్న నెఱ్ఱన కింతకంటె మంచిపద్యములు దొరకవయ్యెనా? లేక, యామాత్రపుఁ బద్యములు వ్రాయవచ్చువేళకు సరిగ ప్రబంధపరమేశ్వరుని ప్రతిభ కుంటువడెనా? ఎఱ్ఱన్నకు సహజ

ముగ జాలని చిత్రకళాకౌశలము పైరెండుపద్యములు చేర్చుటచేఁ బూర్తియయ్యె నని తలఁచు వెఱ్ఱిచదువరి యెవఁడైన నుండునా? ఇందులఁగూర్చి విశేషచర్చ వేఱొకచోఁ జేసెదమనిరి. సరి; అందాఁక వేచియుండుట నాకు విధి.

ఒకవేళఁ బై రెండుపద్యములును సోమునివే యని పంతులు గారు స్థాపింపఁగల్గినను, నే నిట్లు తలంతును. ఎఱ్ఱన గ్రంథము లన్నియుఁ జాల దురవస్థలపాలైనవి. భారతభాగమే కొంత మేలు. నృసింహపురాణ హరివంశములు రెండును అనేక దుస్సంస్కరణములఁ బొందినవి. రామాయణ మింకను బైలుపడనే లేదు గదా! నృసింహపురాణపుఁ దాటాకుల ప్రతి యొకటి యొకప్రక్క శిథిలమై యుండఁగా, నాధునికు లొకరాభాగ మంతయుఁ బూరించిరని వదంతి గలదు. ఎంతనిజమో యెఱుఁగను. సోముని కవనమునం దితరులు దూర్చిన కవిత్వాభాసమును పంతులుగా రెఱుఁగక పోలేదు. అట్లే హరివంశమునందును ఎఱ్ఱనవి కావనిపించు భాగములు చాలఁ గలవు. యతిగణప్రాసాదిభంగములు, అర్థశబ్దవైకల్యములును, దిక్కు లేక యున్నవి. వానిని వివరింప నిది గాదు చోటు. అట్టిచో గ్రంథపాతమును సవరించుటకై పై సోమునిపద్యము లెవఁడో చేర్చియుండును. కాని, ఎఱ్ఱనపై దయచే శిల్పభిక్షము నితరుని నుండి దొంగిలించి యీవలయు నని, నాకుఁ జూడఁగా కాదు.

ఎఱ్ఱన సోమనల పరస్పరభేదమును గూర్చి నాయభిప్రాయ మిప్పుడు చెప్పుటకు మున్న నే నెట్టి కవిత్వధర్మ మాధారముగాఁ గొందునో, యది సంగ్రహముగా నిందు వివరించుట యావశ్యకము. కావ్యమునకు జీవనము రసము. ఇప్పటిపండితుల కనేకులకు చమత్కారమునకును రసమునకును భేదము లేదు. కావ్యమున దీనిచే మనసున కెట్టి యానందము గల్గినను, అందుకు రసమే కారణ మని భ్రమించి 'ఎంత రసవంత మైన కావ్య' మని మెచ్చుకొనుట వాడుక. 'రసము లేవలయు నన్న వసుచరిత్రకారుఁడే లేవలయు' నని యుద్ఘోషించువా రున్నారు. శ్లేష తప్ప వేఱొకటి నేరనివారికి 'సరసకవిచక్రవర్తి' యని బిరు దిచ్చువా రున్నారు! పాండిత్యమును ఉపజ్ఞయుఁ గల చోట రసము గల దని భ్రమించెదరు. కావుననే కల్పనాకవిత్వము వృద్ధికిఁ దెచ్చిన ప్రతికవియు నొక 'సరసప్రబంధము' వ్రాయఁ బూనితి ననుచున్నాఁడు! మన వాఙ్మయమున నా లోకోత్తరపదమునకు వచ్చిన దురవస్థ మఱి దేనికిని రాలేదు. రస మనఁగా, మన లాక్షణికులు నియమించినట్లు శృంగారము మొదలగు తొమ్మిదిభేదములే కలిగి 'యలౌకికచర్వణావిషయ' మగు నొక వివరింపరాని పదార్థ మని నాయుద్దేశము గాదు. తర్కశాస్త్రపరాధీనులగు మన లాక్షణికుల వాదవివాదములను బెంచి యెవరో వ్రాసిన రసలక్షణమునే స్థాపింపఁబూని, రసశబ్దమునకు మార్గమును సంకోచపఱిచి రని నా యభిప్రాయము, [...]పండితుల సిద్ధాంతము ప్రకారము.

"ఆలో[...] [...]పవ్వఅ సివారత్థిఅ ధణుణిసణ్ణా,
[...]హావ విఞ్ఝం పూరిజ్జంతం ణవబ్భేహిమ్"

[శా. స. ౨. శ. ౧౬.]

ఆ. చెంచుమగలు ముదముచేఁ జూచుచున్నారు,
విండ్ల నూని శిఖరవీథి నిలిచి,
మత్తగజము లట్లు క్రొత్తమేఘంబులు,
ప్రాఁకుచున్న వింధ్యపర్వతంబు.

అను హాలికుని పద్యమున నేరసమును లేదు. కాని, దీనిని జదువునపుడు ఆ యెండకుమాఁడిన పర్వతరాజు, ఉక్కుబొమ్మలవంటి చెంచుదొరలు, వారు చేతులూనుకొన్న విండ్లు, చలువనీడనిచ్చు వానకాలము సూచించు క్రొక్కారు మొగిళ్లు - ఇవన్నియు మన కన్నులఁ గట్టినట్లు తోఁచును. విండ్లపై నూని వింధ్యము నభిమానప్రమోదములతోఁ జూచు చెంచుమగలకెట్లో యట్లే, మనకును తన్మయత్వము గలిగి, నిర్వచింపరాని యానందము గలుగును. లేదన్న నాతప్పు లేదు. శృంగారము మొదలగు రసముల 'చర్వణ' యలౌకిక మేమి? యిది లౌకిక మేమి? ఏ భావమునైనను వాని తీక్ష్ణదశలో నవిదిత వేద్యాంతరముగా ననుభవింపఁగల్గుదు మేని, యానందస్వరూపములై రసశబ్దవాచ్యము లగును. అనఁగా శిల్పమందన్న మాట. జుగుప్సాభక్తివాత్సల్యాదులు గూడ రసములే యని వాదించినవారు మనలో లేకపోలేదు. తర్కశాస్త్రము నోరుమూసినను హృదయమును మూయఁజాలదు. కావున, కవి భావనాబలముచే తనకుఁ గలుగు వివిధములగు శోకము, మోహము, అసూయ, ద్వేషము, సంతోషము, ప్రణయము, మొదలగు భావము లనఁబడు చిత్తవికారముల మూలమున వర్ణింపవలసిన పదార్థముల స్వరూపమును నిర్ణయించి, విగ్రహమును (ఏవిగ్రహమైనను సరే) సరళమగు భావతోఁ దీర్చి యెదుర నిలిపినపుడు రసానుభవ సంస్కారము గల సహృదయుల కట్టి మనోవికారములే కలిగి, అవి యెట్టివైనను, శిల్పమందుఁగల యొకానొక యనిర్వచనీయ మహిమచే, ఆనందముగాఁ బరిణమించును. ఈయర్థమందే ప్రకృతము రసపదమును నే నుపయోగించెదను. అవి యిన్నే విధము లని పలకపై సుద్దతో వ్రాసి చూప సాధ్యము గాదు.

కవిత్వసామాన్యమున కది ప్రాణము. కవి దానిని దీర్చినకొల్ల నందుకుఁ దగిన మర్యాదఁ బొందును. చక్కనగుణములు, అలంకారములు, రీతులు, పాకములు మొదలగు నర్థశబ్దధర్మము లన్నియు స్వాభావధర్మమున కుపస్కారకములు గాఁగలవు. గాని, దానితరువాతివి. వీనిని చక్కఁగానిర్వహించుటచేఁగూడ నొక యానందముదయించును. గాని, అది రసముతోఁ దులఁదూఁగదు. వీనిని గూర్చిన యొండు రెండు లోపములను గమనింపక పోవచ్చును. గాని, మూలమగు రసమున కీమాత్రపు విఘ్నము గల్గినను రసికులు సహింపలేరు.

ఇది మనసున నుంచుకొని యెఱ్ఱన సోమనల కవిత్వములను బరిశీలింపఁగా, రసపోషణదృష్టి యెఱ్ఱనకన్న సోమునికిఁ దక్కువ యని నాకుఁ దోఁచెడిని. సోముని సర్వజ్ఞబిరుదము, నవీనగుణసనాథత్వము మొదలగు వానిని గూర్చి నాయాక్షేపము లేదు. అతని పాండిత్యమును గూర్చి నేఁ జేసిన యాక్షేపము లల్పము లనియు నేఁ జేయరాని వనియు నంగీకరించితిని గదా! అతఁ డష్టాదశపురాణముల నుపపురాణములతోఁ గూడఁ జదివియున్నను, లేకున్నను, ప్రకృతము

మనకుఁ బనికివచ్చున దతని కవిత గాని పాండితి గాదు. ఎఱ్ఱనకన్నను బండితుఁ డని మీరంగీకరింతురేని నాయద్దు లేదు. ఎందుకన, సోమనను టతను గా దనుటకును బ్రమాణములు చాలవు. ఆతఁడు సర్వజ్ఞుఁ డైన నితఁడు పరమేశ్వరుఁడు. మఱియు నెఱ్ఱన హరివంశాదులలోఁ గొన్నిచోట్ల నతిబల్బజము లైన భాగములును గలవు. శాంతిపర్వమునకును విరాటపర్వమునకును శైలిబిగువులో సడలు లేక వ్రాసిన తిక్కనయోర్పతనికి లేదని మనము నమ్మవచ్చును. వంశావళి, స్తోత్రములు,ధర్మములు, మొదలగు చప్పిడివిషయములు వ్రాసినచోట్ల నతఁడు వ్రాయవలయునే యని వ్రాసె నని మన మూహింపవచ్చును. కాని, యేచోటి వర్ణ్యమైన విషయమునకును అతనికిని మానసిక సంబంధము గలదో యాచోట నతనివలె, ధారాళముగ, తీక్ష్ణముగ వ్రాయఁగలవా రరుదు. సోమునికి నట్టి రసపోషణశక్తి గల దనుటలో సందేహము లేదు. కాని యతఁ డాశక్తికి స్వేచ్ఛాచార మిచ్చినవాఁడు కాఁడు. ఆకాలమునకే సంస్కృత వాఙ్మయమున మాఘుఁడు, బాణుఁడు సుబంధువు, రాజశేఖరుఁడు మొదలగువారిచే స్థాపింపఁబడిన కల్పనాప్రధానమగు నాలంకారిక శబ్దార్థరచన యితనిని లోఁబఱుచుకొన్నది. కాని రామరాజభూషణాదులవలె దానికిఁ బూర్తిగా లోఁగియుండమిచే నతని యుత్తరహరివంశము రసికుల నాకర్షింపఁగలిగి యున్నది. ఐనను రసప్రవాహమున నెఱ్ఱనయం దున్నంత బిగువు నిర్మలతయు నితనియెడ లేవు. ఒక్కయుదాహరణము. మన్నింతురుగాక. ఉలూఖలబద్ధుఁ డగు బాలకృష్ణుఁడు ఱోటిని జమిలిమద్దులనడుమ నీడ్చుకొని పోఁగా, నాచెట్లు కూలెను. అప్పుడు కొందఱు గోపికలు సంభ్రాంతలై పాఱివచ్చి యశోదతో ని ట్లనిరి.

“ఉ. ఎక్కడిబిడ్డ నీకు? నిటు లెంతయుఁ గట్టిఁడి. వేయుఁగంబులన్
బొక్కెడుఁ ఱోటితో బలియుఁ బుత్రుని త్రాళులఁగట్టినాఁ డువా
రక్కట! కల్గిరే! వినఁగ నాఱడిపోయెఁ గుమారుఁ డీపునన్
మిక్కటమైన మ్రాఁకు లవె మీఁదఁ బడన్ వడిఁ దాఁ
[బెనంగెడున్.”

మ. అనినం దల్లడమంది మేను విరియన్ హాయంచు గోపాలభా
మిని విస్రస్తములౌ స్తనాంచలము ధమ్మిల్లంబు దూలంగ, లో
చనపద్మంబుల బాష్పధార లెసఁగన్, సంభ్రాంతిఁ బాదద్వయం
బును దొట్రిల్లఁగఁ బాఱె, గోపికలు నుద్భ్రాంతార్తులై తోఁ జనన్”

ఉత్తరహరివంశమున ననిరుద్ధుఁడు చిత్రరేఖచే నపహరింపఁబడఁగా నతని యాఁడువారు,

“సీ. చెందమ్మివిరులతోఁ జిందు తేనెలవోలెఁ
గన్నుల బాష్పాంబుకణము లడర,
వలుదఁచీకట్లలో వ్రాలుచుక్కలు వోలె,
వేణీభరమ్ముల విరులు వ్రేలఁ,
దూలు తీఁగలవెంటఁ దూఁగు తేటులువోలె,
నసదు నెన్నడుమున నారు లాలయ,
రాపుఁ జక్కవలఁ జేరని చంద్రికలు వోలెఁ
జన్నుల ముత్యాలసరులు సోఁగ,
ముద్దుమోము లల్లార్చుచో మూఁపులందుఁ
గర్ణభూషణజాలంబు గళవళింప
మార్చిమార్చి చేతులవ్రేళ్లు మడిచికొనుచు
‘నింక నెట్లమ్మ’ యనుచు నయ్యింతులేడ్వ”

(ఉ. హ. ఆ. ౫-౨౭౬)

పై రెండుపద్యములను బరీక్షింపవేఁడెదను. ఏడ్పు సన్నివేశ మొకటే యయినను రసధార రెండవపద్యమునకన్న మొదటిదానియందు తీక్ష్ణము కాదా? రెండవదానియందు చమత్కార మెక్కువ యని యంగీకరించితి. కాని యంతమాత్రమున మనము మోసపోరాదు. యశోదవెంటనే, కృష్ణుఁడు కాలో చేయియో విఱుచుకొన్నట్లు, ఎఱ్ఱన్న ‘సంభ్రాంతి’తోఁ బరువెత్తినట్లు, మనలఁ బరువెత్తించినట్లు, ఉన్నది మొదటిపద్యము. రెండవది, యేడ్చువారితో సానుభూతిలేక తూలికను వన్నెలుఁ దీసికొని నిదానముగా నవ్వుచుఁ జిత్రించినట్లున్నది. ‘చెందమ్మివిరులతోఁ జిందు తేనెలు’ ‘వలుదచీకట్లలో వ్రాలు చుక్కలు’ మొదలగు భావము లుదారములే; చమత్కారజనకములే; కాని ప్రకృత రసముతో సంబంధము వానికి లేదు. ఇదిగాదు చోటువానికి. మొదటిదానియందు ‘విశేష మేమియు లే’ దని భావించెదరు వీరరాజుగారు. విశేషములకు విశేషమగు రస మందున్నది. సోముని పద్యము వ్రాయుటకు అతనివంటి ప్రతిభాశాలియే కావలయును. గాని ఎఱ్ఱనపద్యములవంటి పద్యముల నెవరైన వ్రాయఁగల రని పంతులుగా రందురు. కాళిదాసుని స్వయంవరమునకన్న శ్రీహర్షుని స్వయంవరమున ‘విశేష’ మెక్కువ యున్న దని, యందుచే నతనికన్న నితఁడు గొప్పవాఁ డని వాదింతురేని వారి కొక్క నమస్కారము తప్ప నావంటివాఁ డేమియుఁ బ్రత్యుత్తర మీఁజాలఁడు.

‘లోకమంతయు నౌ నన్నది నేను కాదన్నా’ నని తలఁచి, నాయెడ ననూయను, సోముని సర్వజ్ఞబిరుదము నెడఁ బక్షపాతమును వహింపక, యెఱ్ఱనసోమనల కవిత్వమును మఱియొకతూరి పంతులుగారు పరిశీలింతురేని, నావ్యాసము నంత యెక్కువగా నింకమీఁద ఖండింప రని నానమ్మిక. వారి సిద్ధాంతము వే ఱని మొదలే విన్నవించితిని. సోముని పాండిత్యము, పదవాక్యప్రమాణజ్ఞత, మొదలగునవి వారి యభినందములకు మూలములు. నాచనసోముని తక్కిన బిరుదము లెట్లయినను ‘సాహిత్యరసపోషణ’బిరుదమం దతిశయోక్తి కొంత యున్న దని నామతము. ఇది గమనింపక వారు నామతమును ఖండించిరి.

“మ. ధనదాంతఃపుర తారహారములు; యాదఃపాల బాలా ఘన
స్తనకాశ్మీరము, ధర్మరాట్కులవధూ సంవ్యాన కౌశేయమున్
దనుజేంద్రారివరావరోధ దయితా ధమ్మిల్లమాల్యంబులున్
గినుకం దెచ్చి ఘటింపఁ జూచు జయలక్ష్మి నిత్యనైపథ్యమున్”

ఇత్యాది సోమపద్యములలో, దిక్పాలక జయమును గూర్చి యోజించునపుడు నరకాసురుఁడు తనకును దెలియక యప్రదక్షిణక్రమముగనే వారిపేళ్లను దడవినట్లు సోముఁడు వ్రాసె ననియు, అందువలన నరకునికి రాఁగల యపజయము సూచింపఁబడిన దనియు,

ఎఱ్ఱన యట్లు చేయఁజాలఁ డయ్యె ననియు వా రనుచున్నారు. ఈ శకునశాస్త్రజ్ఞానము నరకునికే లేనప్పు డెఱ్ఱన కేల యుండవలయునో? ఉండినను కవిత కది యె ట్లుపకరించునో? యెఱుఁగలే కున్నాను! మఱియు,

"బలిమికోలున నవ్వు దలకొత్తినను మొగం
బెల్లఁదానై యున్న వెల్లఁదనము*"

అను సీసపద్యము భావపూర్ణ మని పొగడి నేను తిక్కన యొక్క "మునమున నెలమి" యను పద్యములోఁ బోల్పఁగా పాదాంతములలో తిక్కనపద్యములో నున్నట్టి చదరపునడక యెఱ్ఱనపద్యమున లే దని రెంటికిని బోలిక యనుచిత మనిరి! ఇట్లే,

"సీ. దైతేయ మదవతీ ధమ్మిల్లములతోడ
విరుల నెత్తావికి వీడుకోలు,
దనుజశుద్ధాంత కాంతాకటాక్షములతోఁ
గలికికాటుకలకుఁ గానివాపి,
దానవమానినీ స్తనకుంభములతోడఁ
బసపుపయ్యెదలకుఁ బాయు తెరువు,
దైత్యావరోధన దయితాధరములతో
సొబగువీడెములకుఁ జుక్కయెదురు,
చేసి, సురసుందరీకరాశీరతాళ
వృంత చలితాంతకుంతలవిలస దింద్ర
కులవధూటీ లలాటికా కుంకుమంబు
పదిలపఱుపఁ జక్రంబ! నీభరము కాదె!"

అను సోమునిపద్యమున నాల్గుపాదములయందుఁ గల 'దైతేయ మదవతీ' 'దనుజశుద్ధాంతకాంతా' 'దానవమానినీ' 'దైత్యావరోధన దయితా' పదములందలి పనికిరాని పునరుక్తిని వారు మఱుఁగు పెట్టి రాక్షసకాంతలకు విరులు, కాటుక, పసపు, వీడెము మొదలగు సౌమంగల్య చిహ్నములను శ్రీవిష్ణుసుదర్శనము నశింపఁజేయు నని, చెప్పుటచే వారికి వైధవ్యము సూచించె నని యతిశయోక్తిలో నత్యుక్తి సంకరించిరి! ఇంతేకాక, 'వైధవదాంతఃపుర' యనుపద్యమున దేవతాస్త్రీలకు వైధవ్యము గలిగించుటఁ గూర్చి నరకుఁ డాలోచించువేళ "పెరిగినను, కరఁగినను, మాసినను, నలఁగినను, మఱలమఱల ధరించుకొను నవియు, సౌమంగల్యమునకు భంగము తేనివియు నగు తారహారములు, కాశ్మీరము, సంవ్యానకౌశేయము, ధమ్మిల్లమాల్యము అను తాత్కాలికాలంకారములమీఁదికే నరకునిదృష్టి పోవునట్లు చేసినాఁడు." అని స్తుతించిరి. రాక్షస్త్రీల ధమ్మిల్లములనుండి తీసివైచిన వైధవ్యము గలిగించు 'విరులు' ను దేవతాస్త్రీల ధమ్మిల్లములనుండి తీసినను 'సౌమంగల్యమునకు భంగము తేని' 'మాల్యములు' ను వేఱుపదార్థములా? తారహారములు, స్తనకాశ్మీరము, ధమ్మిల్లమాల్యములు- ఇవి సౌమంగల్యచిహ్నములు కావేని, విరుల నెత్తావి, కాటుక పసపు, వీడియము మొదలగునవి మాత్ర మెట్లగును? ఒక వేళ దేవతలకును రాక్షసులకును స్త్రీధర్మశాస్త్రములు వేఱువే అనుకొన్నను, వైభాసములు సోమునికవిత సమయాచారబద్ధమే కాని రసస్వాతంత్ర్యమును వహించినది గా దని బోధింపవా? రసదృష్టితోఁ జూచువారికి రాక్షసవిధవ యని దేవతావిధవ యని భేదము గలదా? మగని బోఁగొట్టుకొని యేడ్చు నేయాఁడుది యైనను భావుకుని మనసు గరఁగింపదా? రాక్షసుల తప్పులకు వారిని సంహరించుట యుక్తమే. కాని వారిభార్యల యేడ్పులకుఁ గని సంతసింపవచ్చునా? రావణుని జంపిన తరువాత 'మరణాంతాని వైరాణి నివృత్తం నః ప్రయోజనం' మ్మని పల్కిన యుదారహృదయుఁ డగు శ్రీరామచంద్రుని కింతమాత్రము తెలియదాయెనా?

ఇఁక సోముని కవనమున నిరర్థకము లగు దీర్ఘసమాసము లనేకములు గల వని నే వచింపఁగా, నెఱ్ఱనాదులయందును గల వని వారు చూపిరి. తిక్కన వ్రాసిన యొక్క సమాసపద్యమును వెదకి యెత్తిరి. తిక్కనభారతమున నట్టి సమాసము లనేకములు వ్రాసియుండె నని, అతని యుద్దేశముప్రకారము 'ఆంధ్రావళి మోదముం బొరయ' నుండెనా? అట్లైనను సోమునిసమాసములకు నెఱ్ఱనాదులసమాసములకు సమాసత్వము సమానమైనను అర్థాన్వయాదులలోఁ జాల భేదము గల దని పంతులుగారు గమనింపఁ దలచుకొలేదు.

"మందటిదిక్కాఁడి మొలత్రాటఁ దవిలిన
తోఁకగోములవెంటఁ దూలువారు"

అనుపద్యము సోముఁడు మొగము ముడివేసికొనియే వ్రాసె నని వారి యభిప్రాయము. పరిహాసదృష్టి యున్న దని నామతము. మహర్షులయవస్థకు నేను నవ్వితి నని వారు భ్రాంతిపడిరి. నవ్వినది సోముఁడో? నేనో? చదువరులు మఱలనూహింతురుగాక. ఇట్లే 'పోరాని చుట్టమితఁడే'ను పద్యమున నెఱ్ఱన యింద్రుని గేలిచేసె నని నేఁ దలఁచితి. నాది విపరీతవ్యాఖ్య యని పంతులుగా రనెదరు. కాని, ఊర్వశికి వైధవ్యమును గలిగించిన వారివ్యాఖ్యకన్న నిది విపరీతమా?

ఈసందర్భమున నింకొక విమర్శము. నరకాసురుఁ డూర్వశిని బీడించినకథ మూలమున లేదంటిని. 'ఏ రేమూలచూచిరో?' యని నన్నధిక్షేపించి పంతులుగా రొక శ్లోక ముదాహరించిరి. గోపాలనారాయణకంపెనీ వారి నాగరముద్రణమును, పురాణం హయగ్రీవశాస్త్రులుగారి తెనుఁగుప్రతియు నేఁ జూచినవి. కాని పైరెండుప్రతులలో 'నేమూల'లోను వారుచూచిన 'మూల' లేదు. విష్ణుపురాణమందును ఈకథ గానరాదు.

ఈ పాపరిణామఘట్టము, ఊర్వశీచరిత్ర మొదలగు వానిపై వారి విమర్శమునకు నేను ప్రతి యీఁదలఁచుకొలేదు. రుచిభేద మిందుకుఁ గారణము. మఱియు వారి పూర్ణవిమర్శ యింకను బైలుపడలేదు గదా! నావ్యాసనామము, ఎఱ్ఱనపద్యములలోని పదములు,

* పైపద్యపాద మున్నదున్నట్లు వ్రాసితి. 'ఉన్న'కు బదులుగా 'ఉండు' చేసినచోఁ దొందఱలేదు. 'మొగమంతా కన్నతే' యన్నట్లు క్రియలేకయే వాక్యము ముగింపఁగల్గుట పంతులుగా రెఱుఁగనిదిగాదు. రెండవపాదము స్పష్టపడలే దంటిని. వారు టీకవ్రాసిరి. అప్పటికిని ఎఱ్ఱనపాఠముగా నాకుఁ దోఁపదు. ఈ సందర్భమున వారు వ్రాసిన మాటలు వారికిని నాకును యోగ్యములు గావు.

నావ్యాసమందలి పదఖండములు మొదలగువానిని గూర్చిన తక్కిన విమర్శము వారు చేయఁదగినదియుఁ గాదు. నేను ప్రత్యుత్తర మీయఁదగినదియునుఁ గాదు.

కృష్ణకైలాసయాత్రాఘట్టమున స్పష్టముగఁ గానవచ్చు పూర్వోత్తర విరోధమును విరోధముగాకుండఁ జేయుటకై పదునెనిమిది పుటల విమర్శనము పంతులుగారు వ్రాసిరఁట! సోమునియెడ వారికిఁగల పక్షపాతమును, నాయెడ వారికిఁగల యసూయయు నీయొక విషయముచేఁ జదువరులు గ్రహింపఁగలరు.

సోమునియందలి పక్షాభిమానముచే నెఱ్ఱనను వీరు చాల తక్కువపఱచిరి. దీనికి విపరీత మగు పనియే నావ్యాసమున నేను జేసితినని యంగీకరించితిఁ గదా! అందుకు నేను పరితపించునట్లు పంతులుగారును పరితపింపఁగలరా? నాకుఁ దోఁపదు. ఏలయన నెఱ్ఱన కవితయందు లేని గౌరవ మెఱ్ఱనయందుఁ గలుగుట కష్టము. సోముఁడు సింహ మనియు, నెఱ్ఱన చిఱుతపులి (పెద్దపులియుఁగాదు) యనియు వారింకను దలఁచుచున్నారు. ఐన నదే చిఱుతపులికే సింగము తరువాతఁ జక్రవర్తి పదవి నియ్యవలసెను! వీరందఱిముందఱి నక్కవంటివాఁ డనియా నన్నయ్యకు వా రేపదవియు నీయరైరి? కాని, అతఁడు మహాత్ముఁడని దక్షుఁ డని వారే వాకొనిరి! ఎఱ్ఱనకన్న హీనుఁడయ్యెనా? అతనికే యాంధ్రవాఙ్మయ సామ్రాజ్యమున నధికారము లేదేని తిక్కనయెఱ్ఱన లేమని సిగ్గులేక యాయధికారమును గైకొందురు? ఎఱ్ఱనకుఁ దరువాత శ్రీనాథుడు ప్రయత్నించెనఁట గాని, యా సింహాసనము మాత్ర మతనికి లభింపలే దఁట! ఏల? అతఁడు కవిసార్వభౌముఁడే!

ఈ యీర్ష్యావాదముల కేమి? పోనిండు. ముగింపున నొకమాట. రసికుల కెఱ్ఱనయందలి యభిమాన మెన్నఁడును గృశింపదు. చిత్రకర్మచే నెవరి మనసులు రంజిల్లునో, వారి కెఱ్ఱనకన్న సోముఁడు మేలుగాఁ దోఁచును. పంతులుగారు చిత్రకవితాభిమాను లని నమ్ముచున్నాను. అట్లయిన, నాయందలి యొండురెండు లోపములను సవరించినఁ దుదమఱియొకతూరి వందనము లర్పింతును. అంతియ. కాని, మే మిరువురము నేకాభిప్రాయులమై చేరి వాఙ్మయసేవను చేయఁగలకాలము రాఁజాలదేమో! కానిండు. భవభూతి మన పాలనున్నాఁడు.

"యే నామ కేచి దిహ నః ప్రథయం త్యవజ్ఞాం
జానంతి తే కి మపి, తాన్ప్రతి నైష యత్నః
ఉత్పత్స్యతేఽస్తి మమ కోఽపి సమానధర్మా
కాలో హ్యయం నిరవధి ర్విపులా చ పృథ్వీ."

కరవుకాలము

బాలకవి దోమా వేంకటస్వామిగుప్త గారు

సీ. పుట్టినప్పటినుండి పూర్ణ భాగ్యముతోడఁ గెరలువారలను "బకీర్లఁ" జేసి
తలమీఁద రెండుకాసుల నిడం గాసుఁ జేయని దరిద్రుల మహాధనులఁ జేసి
ఏపూట కాపూట యేఁగునా? యనుఁ జింత సామాన్యులందు మించంగఁ జేసి
కూలి యెంతయుడిన కూలివారికిఁబొట్ట నిండనిరీతిని నియతిఁజేసి
గీ. మెలఁగునట్టులఁ జేసినా విలను. నీకు, నిప్పటికినైన మది నింత తృప్తి కలదె?
తగదు, తగదమ్మ! కష్టాలఁ దాళఁ గలమె? కరవుకాలమ! యిఁక లెమ్ము! కదలిపొమ్ము.

సీ. బీదవారలఁ గూడు లేదులే' దనఁ జేసి పెద్దపెట్టున నేడిపించినావు
సామాన్యులకుఁ దమ సరణిఁదప్పఁగఁ జేసి కకుత్కార్త్తులం జెందఁ గఱపినావు
మోసమ్ము, దోసమ్ము పీసమ్ము, సందు లేకుండ మించంగాను గూర్చినావు
గౌరవంబుగఁ బ్రదుకఁగ నిచ్చగలవారిఁ బెను ముప్పు త్రిప్పలఁ బెట్టినావు
గీ. ఇన్నికష్టాల నిలను జెందించినావు; ఇంక నీచేయవలసిన దేమి కలదు?
సరిగ, నిప్పటికైనను శాంతిఁ బొంది, కరవుకాలమ! యిఁక లెమ్ము! కదలిపొమ్ము.

సీ. "త్రామేలు" పట్టాలఁ దూఁగి దొర్లిననాఁడుఁ బ్రజ లింత యారాటపడఁగ లేదు;
"అర్బుత్తునాటు" ద్రవ్యంబుఁ దోఁచిననాఁడుఁ బ్రజ లింత యారాటపడఁగ లేదు;
"ఎమ్డను" గుండు తా "ఢమ్డు" మ్మనిన నాఁడుఁ బ్రజలింత యారాటపడఁగ లేదు;
"యూరోపు" నందైన ఘోరసంగ్రామానఁ బ్రజ లింత యారాటపడఁగ లేదు;
గీ. తల్లి! యొక్క నీవే తెంచి, యెల్లజగము, నల్లకల్లోలముగఁ దల్లడిల్లఁ జేయు
టాయె, గరుణించి, మా మొఱ లాలకించి, కరవుకాలమ! యిఁక లెమ్ము! కదలిపొమ్ము.

భావగీతములు

సుధాకరుఁడు

పలుకు వెలందికి సత్కవుల మనసు తెలుపుటద్దంబు. సత్కవుల మనసునకు వారి కవితయే తెలుపుటద్దంబు. సర్వకాలసర్వస్వరూపములును కవివరుని హృదయఫలకమునం బ్రతిబింబించియుండును. పురాణ ప్రబంధ నాటకాదులు మొదలు, భావగీతములు చాటుధారలవఱకుం గల కావ్యభేదంబు లన్నింటియందు నీ గుణము స్ఫుటమై యున్నది. విరాటోద్యోగపర్వములలోఁ దిక్కన మనోవిశేష మెట్లు వికసించి యున్నదో, యట్లే శృంగార నైషధాదుల యందును శ్రీనాథుని మనోగాంభీర్యము స్పష్టముగ విలసిల్లుచున్నది. ముక్కుతిమ్మన్న పారిజాతాపహరణమున స్వభావ సౌందర్యము ఎట్టు స్పష్టమగుచున్నదో యావిధంబుననే కళాపూర్ణోదయమున సూరనార్యుని మనోవైచిత్ర్యము తెల్లమగుచున్నది. రాయప్రోలు సుబ్బారావుగారి గీతములందు సమృద్ధమగు భావసౌభాగ్యము ఎట్లు వెల్లడియగుచున్నదో యారీతినే "ఊహాగానము"న రామకృష్ణ రావుగారి రసమహిత మగు మనస్తత్వము విదిత మగుచున్నది. కవిత యననేల? చిత్రలేఖనము నందును, శిల్పమునందును ఈస్వభావ మీరీతినే పరిణమించి యున్నది. అమరావతియందలి శిల్పములు పూర్వకాలపు టాంధ్రుల ప్రతిభావిశేషమును వేయినోళ్ల చాటుచుండుటలేదా? ఆగ్రాయందలి "తాజ్ మహల్" మొగలాయీ శిల్పకారకుల యశేష శేముషీవైభవమునకు నిదర్శనము కాదా? వేయేల? కర్తృస్వభావము తత్కృతులయందుఁ బ్రతిబింబించి యుండు ననుట నిక్కము.

అయినను, ఈ ప్రతిబింబ మొక్కొక్కప్పుడు స్వచ్ఛమై, విస్పష్టమై తనరారుచుండును. వేరొక్కొక్కప్పు డంత నిర్మలముగాఁ గన్పట్టదు. అందులకుఁ గారణ మా యా కావ్యముల విషయములందలి భేదములే. నాటకముల నుదాహరణముగాఁ గొనుము. అందు కవికిని పాఠకునకు గాని, కవికిని సభాసదునికిఁ గాని, సంబంధముండునా? ఉండదు. ఉండుటయును తగదు. కర్తమాటయే సంపూర్ణముగ మఱువఁజేసి నాటకమునందే హృదయమును లీన మొనర్పఁ జేయుటయే మహాకవిలక్షణము. కాళిదాసాది మహాకవుల నాటకరాజములఁ జదువునప్పుడు గాని, తత్ప్రదర్శనములను చూచునప్పుడు గాని, మన కా కవివరుని హృదయాంతర్గత భావములు తెలియుచున్నవా? లేదు. శకుంతల ముద్దుపలుకులయందును కణ్వాశ్రమ దివ్య సౌభాగ్యమునందును మాత్రమే మనహృదయము లీనమై యుండును. పురాణములందు నీవిధముననే కవిస్వభావము విస్పష్టముగఁ బ్రకటమై యుండదు. పురాణమునందుఁ బ్రధానము కథ. కల్పనకు సైతము అవకాశ ముండదు. ప్రబంధములందు కొంత మేలు. కల్పనాశక్తి కవకాశ ముండును. పాత్రపోషణమునందు స్వాతంత్ర్య ముండును.

కాని, ప్రస్తుతము భావగీతములను పేరఁబరఁగు కావ్యవిశేషము నందువలె నింక నే యితర కావ్యభేదమునందును కవియొక్క భావప్రతిబింబము స్వచ్ఛమై, నిర్మలమై, మనోజ్ఞమై కన్పట్టదు. ఈగీతములను జదువునప్పుడు కవివరునకును పాఠకునకును మధ్య నంతరాయ మేదియు నుండదు. ఆప్తునకుఁ బోలె కవివరుఁడు నిజహృదయాంతర్గత భావసమూహమును తన గీతములయందు వెల్లడింపగలిగియుండును.

'భావగీతమన నేమి?' అని యడిగిన శాస్త్రయుక్తంబుగ నుత్తర మొసంగుట యశక్యము. అలంకారశాస్త్రములందు ప్రబంధనాటకాదుల లక్షణములు వర్ణింపఁబడి యున్న తెఱఁగున భావగీతముల లక్షణములను నియమింపఁజాలము. అట్లు నియమింపఁజాలమియే దాని ముఖ్యలక్షణము. కావ్యము పురాణమైనను ప్రబంధమైనను విషయపరిణామమునకు మేర గలదు. అందు ప్రధానము కథ తత్సంబంధములైనవర్ణనలు. కథసైతము కొన్ని ముఖ్యమార్గములనే యనుసరించును. ఇఁక భావగీతము లన్ననో వీనికి విషయపరిణామము లేదు. ఇందు ప్రధానము భావము-రసోత్తరమైన భావము. వీనియందు భావ తరంగములకుఁ గథ యడ్డురాదు. సరసిజమునుండి వచ్చు క్రొత్తతేనియల వలె నీగీతములు నిర్మలములై యనర్గళధారలతోఁ బ్రవహించును. కావుననే వీనియందు భావనాపూర్ణమగు కవిమనోబింబము స్పష్టముగ వెల్లడియగుట సంభవించుచున్నది.

ఈ ముఖ్యలక్షణమున కనుగుణమైన భావగీతములకు ఉదాహరణములు మనపూర్వవాఙ్మయమున నెవ్వియైన నున్నవేమో పరిశీలించి, అటుపైని నేను నిర్ణయించినభావగీతముల స్వరూపమును ప్రదర్శింతును. ఈనాఁడు మనము భావగీతము లని వ్యవహరించు కావ్యభేదము ప్రత్యేకస్వరూపముతో నుండెననుట యసంభవము. ఈస్వరూప మితర భాషల సాంగత్యముచేతనే యేర్పడినది. అయినను మనము భావగీతములం దేలక్షణమును ముఖ్యముగ నెన్నుచున్నారమో, ఆలక్షణము కలభాగములు మనవాఙ్మయమున నచ్చటచ్చట నున్నవి.

పోతనామాత్యుని భాగవతమునందలి భక్తిరసప్రధానము లగు భాగములకును, భావగీతములకును, నెంతయో పోలిక యున్నది. అందునను రెండు స్థలములందు పోలిక మిక్కుటముగా నున్నది. అవి దశమస్కంధమునందలి మణులలోఁ జేర్పఁదగినవి. గోపికాగీతలు, భ్రమరగీతలు. ఈరెంటియందును భావమే ప్రధానము. భావతరంగములకుఁ గథ యడ్డురాదు. కథాసందర్భము మిళితమై యున్నను అది సాయమై వచ్చును. కవివరుని హృదయచిత్రము ప్రతిబింబించి యుండును. ఉదాహరణమునకు క్రిందిపద్యములఁ గనుఁగొనుఁడు.

శా. "భ్రమరా! దుర్జనమిత్ర! ముట్టకుము మా పాదాబ్జముల్, నాగర
ప్రమదాళీ కుచకుంకుమాంకిత లసత్ప్రాణేశ దామప్రసూ

నమరందారుణితాననుండ వగుటకా నాథుండు మన్నించుఁగా
కమము స్నేఁపుచు జారకాంతల శుభాగారంబులన్ నిత్యమున్.

శా. ఒకపువ్వందలి తేనెఁద్రావి, మధుపా! యుత్సాహివై నీవు వే
ఱొకటిం బొందెదు భంగి నమ్మధకపీయూషంబునం దేల్చి, మా
యకలంకోజ్జ్వల యౌవనంబుఁ గొని. యన్యాసక్తుఁ డయ్యెన్ విభుం
డకటా! యాతని కెట్లు దక్కె సిరి మిథ్యాకీర్తి నమ్మెం జుమీ.

శా. భృంగా! కృష్ణుఁడు మంచివాఁ డనుచు సంప్రీతిం బ్రశంసించెదీ
సంగీతంబున నేమి సౌఖ్యదుమె? తచ్చారిత్రముల్ వింతిలే!
యంగీకారము గావు మాకుఁ, బురకాంతార ప్రదేశంబులన్
సంగీతం బొనరింపు. వా రిడుదు రోజ న్నీకు నిష్టార్థముల్

ఇవిగాక భావగీతములకు సరిపోలునవి మన వాఙ్మయమున శతకములు. భక్తిశృంగారరసోదంచితము లగు నీ స్వల్పకావ్యముల యందుఁ గవీశ్వరుఁడు నిజభావములను వెల్లడించుచు. శతకరాజములం దగ్రస్థానము నలంకరింపఁ దగిన ధూర్జటి ప్రణీతం బగు కాళహస్తీశ్వరశతకమే ఇందులకు దివ్యమయిన యుదాహరణము. రసికవతంసుఁడై రాజసభాసరోవరముల విహరించిన రాజహంస మగు నీకవి విషయసుఖములకు రోసి కాళహస్తీశ్వరునకు తన హృదయము నీ శతకమున వెళ్లబోసి కొనె నని ప్రతీతి కలదు.

శా. "సంతోషించితిఁ జాలుఁజాలు రతిరాజద్వార సౌఖ్యంబులన్
శాంతిం బొందితిఁ, జాలుఁజాలు బహు రాజద్వార సౌఖ్యంబులన్
శాంతిం బొందెదఁ జూపు బ్రహ్మపదరాజద్వారసౌఖ్యంబు ని
శ్చింతన్ శాంతుఁడ నౌదు నీకరుణచే శ్రీకాళహస్తీశ్వరా.

శా. నీరూపంబు దలంపఁగాఁ దుదమొద ల్నేఁగాన నీవైనచో
రా రా రమ్మని యంచుఁ జెప్పవు వృథారంభంబు లిం కేటికిన్
నీర న్మ్రరపుము పాలముంపు, మిఁక నిన్నే నమ్మినాఁడం జుమీ
శ్రీరామార్చితపాదపద్మయుగళా! శ్రీకాళహస్తీశ్వరా!

శా. పాలుం బువ్వయుఁ బెట్టెదం గుడువరా! పాపన్న! రా! యన్న, లే
లే లెమ్మన్న, నరంటిపండ్లు గొని తే, లేకున్న-నే నొల్ల నం
ట్లే ల్లాలింపరె తల్లిదండ్రులు? లపు డట్లే తెచ్చి వాత్సల్యల
క్ష్మీలీలావచనంబులం గుడుపరా? శ్రీకాళహస్తీశ్వరా!

ఇఁకఁ బూర్వవాఙ్మయమున మనము గమనింపవలసినది "చాటుధార." భాగ్యవశమున నెట్లో మనకు లభించిన మహాకవులచాటువులు వారి హృదయ కమలపరిమళములను వెదఁజల్లుచున్నవి. సహజపాండిత్యవిరాజితుండును, భక్తాగ్రేసరుండును, నగు పోతనామాత్యుని స్వాతంత్ర్యేచ్ఛ యీపద్యమున నెట్లు చిప్పిలుచున్నదో పరికింపుడు.

ఉ. బాల రసాలసాల నవపల్లవ కోమల కావ్యకన్యకన్
కూళల కిచ్చి యప్పడుపుఁగూడు భుజించుటకన్న సత్కవుల్
హాలికు లైన నేమి! గహనాంతరసీమల కందమూలికో
ద్దాలికు లైన నేమి? నిజదారసుతోదర పోషణార్థమై.

ఇట్టి స్వాతంత్ర్యప్రీతితో, నిట్టి నిర్భయముతో, నిట్టి మనోదార్ఢ్యముతో, నిండియున్న యీ పద్యమును భావగీతములయం దెట్టి పూజ్యస్థానమున నుంపవలయునో చదువరులే యూహింతురు గాక!

ఈ కవివరుని పద్యరత్న మింకొక్కటి కలదు. అందలి భావోత్కర్షమును భావోద్రేకమును సాధారణముగ నాంధ్రభాషయందే గాక మఱియే యితర భాషయందును, పెక్కుచోట్ల గన్పట్టదు. అట్టి కవిత లోకమున నరుదు. కావుననే పూజార్హము. మనభాషయం దట్టి రత్నముండుట మన భాగ్యము. ఎన్నిమాఱులు పఠించినను తనివి తీరని పద్యములు. మఱియొకమాఱు ఉదాహరించుచున్నందులకు నన్ను చదువరులు మన్నింపఁగోరెదను.

ఉ. కాటుకకంటినీరు చనుకట్టుపయిం బడ నేల యేడ్చెదో
కైటభదైత్యమర్దనుని గాదిలికోడల! యో మదంబ! యో
హాటకగర్భురాణి! నిను నాఁకటికిం గొని పోయి యల్ల క
ర్ణాట కిరాట కీచకుల కమ్మ త్రిశుద్ధిగ నమ్మ భారతీ!

ఇట్టి భావగీతములు మన వాఙ్మయమున నుంట నవీన కవివరులకు నుత్సాహకారణము. ఉదాహరణమునకై చాటుధారలనుండి మఱియొక్క పద్యముతోఁ బూర్వవాఙ్మయమునందలి భావగీతచ్ఛాయా విషయమును ముగించెదను. శ్రీనాథుఁడు సర్వజ్ఞసింగ భూపాలుని కొల్వునకుఁ బోవుదారిని సరస్వతీదేవి విగ్రహమును జూచి నుడివిన ఈ క్రింది పద్యముఁ జిత్తగింపుడు.

సీ. దీనారటంకాలఁ దీర్థ మాడించితి దక్షిణాధీశు ముత్యాలశాల
పలుకుతోడై తాంధ్రభాషామహాకావ్య నైషధగ్రంథసందర్భమునకు
పగులఁ గొట్టించి తుద్భటవివాదప్రౌఢి గౌడడిండిమభట్టు కంచుఢక్క
జంద్రశేఖరక్రియాశక్తి రాయలయొద్దఁ బాదుకొల్పితి సార్వభౌమబిరుద
మెటుల మెప్పించెదో నన్ను నింకమీఁద
రావుసింగమహీపాలు ధీవిశాలు
నిండుకొలువున నెలకొని యుండి నీవు
సరససద్గుణ నికురంబ! శారదాంబ!

కావ్యమునకుఁ బ్రధానమైనది హృదయాహ్లాదకరమైన రసము. రసప్రతిపాదకమున కనుకూలంబైన భావము. ఈ రెంటికి నుచితము అగు భాష. ఈ మూఁటియం దెయ్యది కొఱవడినను-కావ్యము మనోజ్ఞము గానేరదు. కేవలము భాషానైపుణ్యము మాత్ర ముండిన ఫలము లేదు. రసపోషితమైనదే కావ్యము. కావ్యమునకు రసము జీవగఱ్ఱ. రసము స్థాయియై యుండిన, భావమును భాషయును దాని ననుసరించును.

రసము కావ్యపరిణామమును బట్టి వేర్వేఱు రీతుల విలసిల్లును. ఐదాశ్వాసముల ప్రబంధమునందును - నలువదిపంక్తుల భావగీతమునందును - రస మొక్కరీతిగనే వెల్లడియగుట యసంభవము. ఉదక మొక్కటియే యైనను చిన్నపాత్రలలో నుండునప్పటి తీరునకును, విశాలప్రదేశము నాక్రమించినప్పటి తీరునకును చాలభేద ముండుట సహజము. అట్లే రసమునకును ఆయా విషయములను తత్పరిపాకములను బట్టి భేద ముండును. అట్లుండుట కావ్యధర్మము.

భావగీతము సర్వసాధారణముగ నాతిదీర్ఘమై యుండును. ప్రబంధాదులతో బోల్చి చూచిన నతిస్వల్పముగ నైత ముండును. ఈకారణముననే పైని నుడివినరీతి నిందు రసము కేంద్రీకృత మగును.

పరిమాణము స్వల్ప మగుటచేత రసోత్సేధము సిద్ధించును. హృదయాంతరజనిత మగుటచే స్వచ్ఛందమై, స్వచ్ఛంద మగుటచే బంధవిముక్తమై, బంధవిముక్త మగుటచే నుత్కటమై, యుత్కట మగుటచే తీక్ష్ణమై, విశాలప్రదేశము నాక్రమింపమి నిశితమై, రసము చిప్పిలుచుండును.

రసోత్పన్న మైన భావ మెట్లుండవలయునో పాఠకు లిప్పుడే యూహింపవచ్చును. రసము కేంద్రీకృత మైనప్పుడు భావైక్యము నిక్కటముగ నుండును. రసపోషణకుఁ గాని భావము లనవసరము లగును. అనావశ్యకము అగు భావసమ్మేళనము రసోత్సేధమున కంతరాయమై రసనైర్మల్యమునకు భంగమును గల్పించి, రసాభాసమునకుఁ గారణ మగును. భావమునకును రసమునకును సంపూర్ణోత్సంగము సంభవించినప్పుడే భావగీతము హృదయోత్సవకరమై యుండును. ఆధునికకవివరుల గీతములనుండి రీతి కొక దాని నుదాహరించుచున్నాను.

కాపుపాట

ఉ. ప్రేయసి! లేచిరమ్మ, చివురించిన మావులక్రింద శీతల
చ్ఛాయలలోన యౌవన వసంతశుభోదయమయ్యె, నవ్వుచున్
చేయికిఁ జేయిఁ జేర్చి, వెరచింతనలన్ మఱపించు రాగముల్
తీయుచు, వాసనల్ బరిమళించెడు చోటులయందు బోవఁగన్

ఉ. వ్రాలినసంజల న్మఱలివచ్చెడు గోవులఁ బాలఁ దీయఁగా
దోలెడుదాక, త్రాడులును దుత్తలు నావలఁబెట్టి సిగ్గులన్
సోలెడు చిన్నదాన! యెటుచూచిన నెవ్వరు లేనిచోటను
య్యాలల నెక్కి యూఁగ మనసయ్యెడు నీవును నేను వేడుకన్.

ఉ. పాడుట కొప్ప వేని, పడవ ల్నడిపించెడు యేటిత్రోవలే
చూడగవద్దు లేఁతమనసుల్ తడిసేసెడు చెట్లచాటునన్
గూడిన మేను లాను కొన కొమ్మల కాయలవోలె నొక్క మా
టాడకఁ గూరుచుండ మనువైన పొలమ్ముల గట్టునీడలన్.

[అ. రామకృష్ణారావు.]

పరిమాణము స్వల్ప మగుటం జేసియు, రసము కేంద్రీకృత మగుటం జేసియు, భావైక్యము నిశితమై యుంటఁ జేసియు, భావగీతములు చిత్రలేఖనా సారూప్యమును కొంతవఱకు చెందియున్నవి. ఈ పోలిక ప్రకృతి సౌభాగ్యవర్ణనలందును, స్థాయీభావ విలాసాది వర్ణనలందును, నతిమనోహరముగఁ గన్పట్టుచుండును. చిత్రకారుఁ డెట్లు తన భావనాశక్తి నంతయు వినియోగించి ఎదే నొక్క విషయమును చిత్రించునో, అట్లే కవివరుఁడును భావగీతమున నొక్కరసమును మహిత మగు భావసమూహముతో ప్రతిపాదించును. చిత్రకారుఁ డెట్లు బహుతెరంగుల రంగుల ఛాయా స్థానముల నుపయోగించి చిత్రసౌందర్యమునకు భంగమును గల్పింపడో, అట్లే కవిశేఖరుఁడును భావగీతమున వివిధభావములను రసపోషణార్థము వినియోగించును.

ఉదాహరణార్థము రాయప్రోలు సుబ్బారావు గారి "ఎవరు" అను గీతరాజమునుండి ఒక రెండు గీతములు:—

గీ. ఆరుచున్న కలంకారి చీరచెఱఁగు
లనఁగ నాశాముఖంబుల నందగించె
భాద్రపద నీలనీరద పంక్తు లపుడు
వ్రాలుచుండె నభోమణి వాఁడు కళల
తామ్రపర్ణీప్రవాహంబు దరులు దాటి
వఱదఁ బెట్టినయట్లు చూపట్టె, సంధ్య
నిండుకొన్న సంధ్యారామణీయకంబు
పొంగిపొరలు ప్రవంతీ తరంగ శోభ
యొండొరుల ముద్దులాడుచు నుల్లసిల్లె
లసదపూర్వ ప్రణయలగ్న లాలనమున.
ఇంతలోన రక్తిమ కృశియించి పోయె.
చీకటి జడల్ ముడుల్ విచ్చి చిందులాడె.

రసమును గుఱించియు, రసోత్పన్న మైన భావమును గుఱించియుఁ జాలించి, ఇఁక భాషావిషయమును కొంత వ్రాసి విరమించెద. ఉచితమైన భాష రసపోషణమున కెంతయావశ్యకమో మఱల చెప్ప నక్కఱలేదు. రసము హృదయ జనితము. దాని నితరులకు సంపూర్ణ సౌభాగ్యమునఁ దెలుపుటకు భాషయే సాధనము.

భాష రసమును భావమును అనుసరించి యుండవలెను. ఔచిత్యము లేనప్పుడు భాష యెంత నిర్దుష్టముగ నుండినను ఫలము లేదు. లక్షణానుసారముగ రచింపఁబడిన ప్రబంధముల భాషాశైలియును శయ్యయును స్వచ్ఛందము లగు భావగీతములకుఁ బనికిరావు. దీర్ఘసమాసములును, కఠినము లైన యన్వయములును హృదయాంతర జనిత మగు కవితా ప్రవాహమున కడ్డువచ్చును. పదలాలిత్యము భావగీతమునకుఁ బ్రధానగుణము. భావగీతములు గీతములను మాట మఱువ కూడదు. ఆచారములోనుండు శార్దూలమత్తేభాదివృత్త స్వరూపములే కాక వేరుస్వరూపములను సైతము ప్రస్తుతకాలమున పాడుచున్నారు. నూతన మార్గమున రచింపఁబడిన లలితము లగు గీతములు కొన్ని "ఉషాగానము"నఁ గన్పట్టుచున్నవి. శ్రావ్య మైనప్పుడు స్వరూప మెద్దియైన నేమి?

పూజాతిసాంద్ర కర్పూరమ్ములందు
ప్రాఙ్నదీ పాథోలవమ్ముల యందు
మడుగు సన్నని పాట -
పాడుచు వెన్నెల తేట-
కలవు తిక్కన పల్కు తెలుఁగు పల్కులకు.

ఆంధ్రభాషామణి యిట్టి సుందరమైన యలంకారము నూతనమని పారవైచునా?

నిమ్మరాజు వేంకటాద్రి కవి

కొణిదెన బాలకృష్ణయ్యా గారు

వేంకటాద్రికవికి గుంటూరు మండలమునందలి నర్సారావుపేట తాలూకాలోని యనమదల గ్రామము నివాసస్థలము. ఈయన వేంకటకృష్ణమంత్రికిని తిరుమలాంబకును పౌత్రుఁడు. ఇతని తండ్రి వేంకటరమణప్ప. తల్లి పుల్లమాంబ. విద్యాగురువు ఇనగంటి వేంకటజోగి. శ్రీవత్ససగోత్రము. ఆఱువేల నియోగి. ఇతని యిష్టదైవము వేణుగోపాలమూర్తి. ఈగోపాలుని యనుజ్ఞవలనఁ దాను "కైవల్యకందరామాయణమును" రచించినటు లిక్కవి తన గ్రంథమునఁ జెప్పియున్నాఁడు. ఈ రామాయణము భారత మంత గొప్ప గ్రంథమై యున్నది.

వేంకటాద్రి కవియొక్క స్వీయసంతతివారు నశించిరి. కాని యాతని జ్ఞాతులు యనమదలగ్రామమునఁ బెక్కు రున్నారు. వారు చెప్పుచున్న వంశక్రమము ననుసరించి చూడ నిక్కవి పదునెనిమిదవ శతాబ్దిమధ్యమున, ననఁగా క్రీ. శ. 1740—1760 ప్రాంతమున జీవించి యుండినట్లును, కొంచె మించుమించుగ నాకాలముననే "కైవల్యకందరామాయణము" రచింపఁబడినట్లును తోఁచుచున్నది. కవి తన గ్రంథమునఁ దన సమకాలికు లగు కవులను గాని తక్కుంగల సనాతనాధునాతన కవీశ్వరులఁ గాని పేర్కొనక, గీర్వాణరామాయణ కృతికర్త యగు వాల్మీకినిఁ బ్రార్థించి, యవ్వల నాంధ్రమున రామాయణముల రచియించిన భాస్కరాదులను మాత్ర మీక్రిందిపద్యములలో నుదాహరించియున్నాఁడు.

కం. ఘన మాదికావ్య మీవలఁ
దెనుఁగున భాస్కరుఁడు జెప్పెఁ; దేటగ జగతిన్
అనువొంద రంగనాథుం
డును నాదికవీంద్రు లెల్ల నధికత రామా.

కం. పరిపరివిధముల రఘుపతి
చరితంబులు జెప్పి రట్టి చతురులలోనన్
పరమదయాకర! యిమ్మ
ద్వరకవి నే వేంకటాద్రి తనరుగ రామా.

ఈతఁడు శ్రీరామభక్తిధురంధరుఁడై "కైవల్యకందరామాయణ" మను నొకగ్రంథమును మాత్రమే రచించినటుల నాతని బందుగులు చెప్పుచున్నారు. వారియొద్ద నా రామాయణపు ప్రతి (పుత్రిక) యొక్కటి తాటియాకులపై వ్రాయఁబడియున్నది. మాతృక యేమయ్యెనో యిప్పటివారు చెప్పఁజాల కున్నారు. ఈ తాళీదళసంపుటములను నిమ్మరాజు వేంకటదాసు (పెద్దవెంకయ్య) గారు మిగుల శ్రద్ధగాఁ గాపాడుచుఁ బఠించుచున్నారు. కొలఁదికాలముక్రిందట నీరామాయణపద్యములను వీధిబడులలోని విద్యార్థులకు, అచటి గ్రామములలోని యుపాధ్యాయులు బోధించుచుండినట్లు, గొందఱు వృద్ధులిప్పుడును జెప్పుచున్నారు. ప్రకృతము మన కలవడిన తాళీదళసంపుటము గ్రంథకర్తమనుమఁడును కీర్తిశేషుఁడును నగు నిమ్మరాజు అప్పయ్య స్వహస్తమున లిఖించినటులఁ దదంతమున వ్రాయఁబడియున్నది.

ఈ రామాయణమున నాఱు కాండములును, ఎనిమిది యాశ్వాసములు గల యుత్తరకాండమును నున్నవి. అన్నియుఁ గందపద్యములు. ఉత్తరకాండముతోఁ గలిసి యిందలి పద్యసంఖ్య 11051. ప్రతిపద్యమునకును చివర "రామా" యను మకుటము జేర్పఁబడినది. కవి యన్నియుఁ గందపద్యములుగ వ్రాసిన తనసామర్థ్యమును గ్రంథాంతమున నిట్లు వ్రాసికొనియున్నాఁడు.

కం. కందమునకు ఘనుఁ డందురు
కుందవరము చౌడకవిని, గురిగా నన్నున్
అందముగ వేంకటాద్రియు
కందములకు ఘనుఁడె యండ్రు కవు లిల రామా.

ఈ పద్యము చౌడప్పపద్యమున కనుకరణమే గాని యన్యము గాదు. చౌడప్పకందములకుఁ గల సరళత వేంకటాద్రికవి కందములలో నొక్కదానియందును గన్పట్టదు. గ్రంథ మంతయు రంగనాథరామాయణము ననుసరించి వ్రాయఁబడినట్లు అందందుఁగల కథలపట్టులు చెప్పకయే చెప్పుచున్నవి. ఇందు చ్యుతసంస్కార ఛందోవ్యాకరణాదికము లగు దోషములు లెక్కలేనన్ని యున్నవి. కొన్ని ప్రక్షిప్తములును లేకపోలేదు. గాని యన్నియు నట్టివే యన నవకాశము లేని ప్రమాదములు పెక్కులు గన్పట్టుచున్నవి.

వేంకటాద్రికవికి సంస్కృతభాషాపరిచయ మంతగ లేనట్లాతని రామాయణమువలన మనము దెలిసికొనవచ్చును. ఇప్పటి గ్రామ్యభాషాపోషకు లగు నూతనసంస్కర్తల ప్రయోగములకుఁ దగు నిదర్శనము లిం దనేకములుగ నున్నవి. కవిత్వ మంత సరసమైనదిగ నుండలేదు. కాని తనకుఁ గలిగిన భాషాపరిచయము నారకవ్యర్థము చేసికొనక భాషాభిమానముననో, భక్తిపారవశ్యముననో, యింత పెద్దగ్రంథమును రచించిన వేంకటాద్రికవియొక్క సమర్థతయును ఓపికయును దలంచినపుడు మాత్రము మనకు అమ్మహాత్ముని కవితను గౌరవింపకఁ దప్పదు. మఱియు "రామకథ" గావున రంధ్రాన్వేషణమునకుఁ బనిలేదు. రామభక్తుఁ డగు నిక్కవి తన గ్రంథమున నీక్రిందివిధమున గద్యమును వ్రాసియున్నాఁడు. "గద్యము : ఇది మఱియు వాల్మీకిమహర్షివలన సంస్కృతోక్తివిరచితం బైన శ్రీమద్రామాయణ మహాకావ్యం బాంధ్రభాషగా శ్రీ తిరుమల వేంకటాచలపతి కరుణాకటాక్ష వరలబ్ధకవి నిమ్మరాజు వంశపయఃపారావార

రాకాసుధాకర వేంకటరమణప్పనందన వేంకటాద్రినామధేయ ప్రణీతంబైన కైవల్య కందరామాయణంబునకు కృతికర్తయైన వైకుంఠపతి శ్రీమన్నారాయణమూర్తి కర్పణంబుగా నొనర్చిన యుద్ధకాండము సంపూర్ణము."

ఇఁక నీ కందరామాయణము నందలి పద్యముల గొన్నింటి శైలికై ఈ క్రిందఁ బొందుపఱచెదను.

బాలకాండము.

కం. "అందము గలిగిన మేడల
చందము దినమణిశతంబు చాఱ్పన వెలయన్
అందలిచిత్రంబెంచగ
కందర్పునియన్న కలవి గాదుగ రామా."

అయోధ్యకాండము.

కం. తన నగరుఁ జేరవచ్చుట
విని, సీతాదేవి తాను వెలదులతోడన్
వినయమున నెదురుగ వచ్చియుఁ
దనపతి నటుఁ బారజూచి తలకుచు రామా.

ఆరణ్యకాండము.

కం. నిను, నాతమ్ముని, నిద్దఱ
పనివడి నే విడుతుఁగాని పలికిన ప్రతినన్
విను, విడువక నే జరిపెద
నను పతిపలుకులకు సులికి యవనిజరామా.

కిష్కింధకాండము

కం. కన సుకృతికి నిటు దగు నా?
జనకజతోఁ గూడ బుద్ధి-జనియెనొ నీకున్
ఘనవిరహాగ్నినిఁ గ్రాగితి
నిను వనఁగానేమి ఫల మి కియ్యెడ రామా.

సుందరకాండము.

కం. అనయముఁ గొండల దిరుగుచు
నిడుమలఁబడి యున్నయట్టి హీనుని పొందున్
విడువక గోరగ నేటికి?
పడతీ! నను గోరితేని భాగ్యము రామా.

యుద్ధకాండము.

కం. ఇనకులమున నుదయించిన
ఘనుఁడే శ్రీరామమూర్తి కారణపురుషుం
డని యెంత జెప్పినను మఱి
విననేరవు. పాప మేమొ? విను మిట రామా.

ఉత్తరకాండము.

కం. తనబల మెదిరిబలంబును
గననేరక నెవ్వఁడయిన గడిసినయేనిన్
విను మతఁడు జయముఁ జెందం
డని పలుకుదు రార్యు లెప్రుడు నలినిని రామా.

ఎట్టిది కవిత్వము?

హనుమంతవఝుల జగన్నాథశర్మ గారు

చం. సరసులు మెచ్చునట్లు పదసౌష్ఠవమున్, విపులార్థయుక్తియున్
గురుతరభావగుంఫనము, కోమలమా రసపోషణంబు, సుం
దరవరవర్ణనాదు లుచితంబుగ గూర్చి రచించినట్టి దే
సరసకవిత్వ మంచు బుధసంతతు లెల్ల గ్రహించు నెప్పుడున్.

చం. అతికఠినంబు గాక, మఱి యంత సుబోధము గాక, మధ్యమా
చతురను బోలి యల్లిన పసం దని మెత్తురు గాని ధాత్రిలో
యతిగణప్రాసము ల్మిగుల యత్నము జేసియు చాటుమాటలన్
వెతకి యిమిడ్చి యల్లిన కవిత్వము మెత్తురె, పండితోత్తముల్.

తే. గీ. ఎచట నేరీతి వలయునో యెఱిగి పాత్ర, గతుల నతికెడి నాటకకర్త ప్రోలె,
సత్కవియు కావ్యములయందు సరస మైన, భావముల గూర్పఁ బండితు ల్భళి యటంచ్రు.

మార్పు

విద్వాన్, గ. సోమన్న గారు, ఎం. ఏ; ఎల్. టి

సంఘ నియమములు-భాషలు-పాలనపద్ధతులు మున్నగున వేవియు శాశ్వతముగ నేకరూపముగ నుండవు. అన్నిటిలో నానాటికి మార్పు గలుగుచునే యుండును. నిజమునకు మార్పు లేకుండుట మృతావస్థను సూచించును.

మార్పు కాలానుగుణముగఁ గలుగుచుండును. క్రొత్త సందర్భము లేర్పడినప్పుడు ప్రాత నియామకములు మారక తప్పదు. మార్పు వలదనువారు వారి యభీష్టమును చిరకాలము కొనసాగించుకొనఁ జాలరు. వివేకముగలవారు, బాధించు మార్పులను మాని యభివృద్ధి కారణము లగు మార్పులను గ్రహింతురు. ఇప్పటికాలము ననుసరించి మన సాంఘిక సాంప్రదాయములు మారుచునే యున్నవి. బ్రాహ్మణులు వేదపాఠ నిత్యాగ్నిహోత్రములు మాని, రాజకీయోద్యోగములు మున్నగు వ్యాపారములయందుఁ బ్రవర్తించుచున్నారు గద! సముద్రయానము సమ్మత మగుచుండ లేదా? ఆఁడువారికిఁ గూడ విద్య యబ్బుచుండుట మన మెల్లెడలఁ గనుచుండువిషయమే. ఇఁకముం దవసరములగు మార్పులు పెక్కులు గలవు. బాలురకును బాలికలకును యుక్తవయస్సునందు వివాహములు చేయుట, స్త్రీలకుఁగూడ వైద్య వృత్తి యుపాధ్యాయ వృత్తి మున్నగునవి కల్పించుట, కన్యావిక్రయము, వృద్ధులకు బాలికలనుఁ గట్టు దురాచారమును మాన్పుట, పిన్న వయసున వైధవ్యముఁ గనినవారి కష్టముల నెంచి తగిన యుపచారమున కవకాశ మొసఁగుట, దృఢగాత్రులను బిచ్చ మెత్తకుండఁ జేయుట, ఇట్టి సంస్కరణములు మన కత్యవసరములు. పంచముల దురవస్థ చెప్ప నలవి గాదు. ఏ పంచముని యింట నైనను మూఁడుపూటలకుఁ జాలిన బత్తె ముండదు. పూర్ణయౌవనము వచ్చిన స్త్రీకైన నిండుగుడ్డ యుండదు. నివసించుతావు సర్వవిధముల నేహ్యముగ నుండును. త్రాగుటకు నీరు దుర్లభమై యుండును. ఈ పంచములు చేయు దేహకష్టమునకు మితి లేదు. మగవాండ్రు ఆఁడువాండ్రు పిల్లలు వృద్ధులును నిరంతరము కూలిపనులలోఁ దిరుగుచుందురు. కాని, వారికిఁ గడుపునిండఁ గూడు దొరకదు. పైఁగ, వారి నితరవర్ణములవారు మిక్కిలి నిరాదరణము సేయుదురు. హిందూసంఘము పంచములయెడల గావించు పాతకము వెంటనే యంత మొందవలయును. పంచములను వేఱు మతములలోనికిఁ ద్రిప్పు నుద్యమములు ప్రబలముగఁ గాన్పించుచున్నవి. పంచములను వేఱు మతములలోనికిఁ బోనిచ్చుట సంఘబలమును తగ్గించుటయే! దూరదృష్టి గలవారు, దీనిని గ్రహించి, తగిన ప్రతిక్రియఁ జేయనగును. ఈ చిన్నవ్యాసమునందుఁ బైనిఁ దెలుపఁబడిన విషయములను విపులముగఁ జర్చించుటకు వీలు పడదు. కాలోచితము లగు విపర్యాసములకు నెడమీయనిచోఁ దప్పక కీడు మూడు నని యెఱుఁగవలయును. పరిపాలన ప్రకారము కూడ స్థిరరూపము నొందియుండ లేదు. ఇదియునుఁ గాలానుగుణముగ మారుచుండవలయును. లేనిచోఁ గల్లోలములు గలుగును. రాజకీయ విధానము లెంత త్వరగ మారుచున్నవో మన మిప్పుడు చూచుచున్నారము. నిరంతరము ఏవో క్రొత్త యేర్పాటులు పుట్టుచున్నవి దేశమునందు జ్ఞానచైతన్యము వృద్ధియగుచున్నది. ఉత్తరోత్తరాభివృద్ధిఁ బడయక దేశము శాంతినిఁ బొందదు. స్వార్థపరులు ప్రతిఘటించినను, దురాశాబద్ధు లెదిరించినను, పరిపాలన ప్రక్రియ ప్రజానుకూలముగ మారక తప్పదు. వర్షానంతరము భూమిపై సస్యోత్పత్తి యగునటుల, జ్ఞానోదయము అయినతోడనే నూతనావిర్భావము లుదయించును. ఇట్టివానికి సహజవికాసము కలుగఁజేయుటయే నీతియును ప్రాజ్ఞతయును.

ఇఁక భాషావిషయమును కొంత విచారింతము. ఏభాషయు నెల్లకాలము నొక్కరూపముఁ గలిగియుండదు. సంస్కృతము, ఇంగ్లీషు, లాటిను, మున్నగు భాషల చరిత్రలఁ జూచిన నీ విషయము తెలియవచ్చును. ఇప్పటి సంస్కృతభాష వృద్ధిక్షయములు లేక నిలిచిపోయినది. గనుకనే దీనిని మృతభాషయని వాడుచున్నారు. వ్యవహారములో లేని భాషకు, జీవము లేదని చెప్పవచ్చును.

మన తెలుఁగుభాష సజీవమైనది. గనుక దీనియందుఁ గాలానుసారముగ మార్పు లేర్పడుచున్నవి. ఇట్టి మార్పు లుండఁగూడ దనుట యనుచితము. తెలుఁగు భాష బహుముఖముల విస్తరించుచున్నది. వార్తాపత్త్రికలు, నాటకములు, నవలలు మున్నగున, వెన్నియో క్రొత్త క్రొత్త రచనము లుదయించుచున్నవి, రచన శైలి మాఱుచున్నది. వచనకావ్యములు మెండుగఁ బుట్టుచున్నవి.

మనభాషకుఁ బెక్కు నూతనవికాసములు రావలసియున్నవి. పాశ్చాత్త్యుల యుత్తమగ్రంథము లన్నియుఁ దెలుఁగులోనికిఁ బరివర్తితములు కావలయును. కేవల సాహిత్యగ్రంథములే కాదు. వైద్యము, జ్యోతిషము, ప్రకృతిశాస్త్రములు, గణితము, చరిత్రము వాణిజ్యము వివిధపరిశ్రమలు మున్నగు నూర్లకొలఁది విషయములను బోధించు గ్రంథములు మన భాషలో లేవు. ఈ లోప మున్నంతవఱకు మనభాష ప్రథమదశయందే యుండక తప్పదు.

ఇట్టి గ్రంథములు బయలువెడలుటకుఁ గొన్ని యభ్యంతరములు గలవు. ఉన్నతపాఠశాలలలో నీవిద్యలు తెలుఁగుభాషలో నేర్పఁబడకుండుట మొదటి యభ్యంతరము. పాఠకు లుండినఁ గాని పుస్తకములు పుట్టవు. ఈకాలమునందు ఇంగ్లీషు రానివారికి పాశ్చాత్త్యుల శస్త్రవైద్యము వంతెనలు కట్టుట, గడియారములు చేయుట ఖనిజములనుండి లోహములను తీయుట విమానములు స్టీమర్లను గట్టుట, మున్నగు విషయము లేవియును తెలియరావు. ఇట్టి వాఙ్మయము తెలుఁగున నుండినఁ గాని తెలుఁగొక గొప్పభాషగ గణింపఁబడదు. ఉన్నతవిద్యాలయములలోఁ దెలుఁగుననే యన్ని విషయములను బోధించుటయు, రాజకీయ వ్యవహారములు తెలుఁగుభాషలో జరుపుటయుఁ దెలుఁగుయొక్క యభివృద్ధికిఁ ముఖ్యమార్గములు.

పై సంస్కరణముల నొనర్చినతోడనే భాషకుఁ గల కొన్ని యనవసర నియమములు తొలఁగిపోవును. వ్యవహారభాషలో శకటరేఫము అర్ధానుస్వారము క్లిష్ట సంధులు మున్నగునవి తమంతటఁ దామే తొలఁగిపోవును. ఇట్టి వానినిఁ బాటించు పండితబృందములు-భాషయందుఁ బ్రకృతిశాస్త్రములును ఉత్తగ్రంథములును ఉత్పత్తిగాకుండ నభ్యంతరముఁ గలుగఁజేయుచున్నా రనుట యవివేకము. ఈలోపమునకుఁ గారణము వేఱుగ నున్నది. పండితుల ననవలసిన పనిలేదు. పైలోపములను దీర్చుటయే ప్రజ్ఞ గాని ప్రల్లదము లాడుట ప్రజ్ఞ గాదు.

మార్పు లేకుండు సంవిధాన ముండదు. ప్రయోజనకరము లగు మార్పులను గ్రహించుట వివేకము. దేశకాలవిపర్యాసముల నెఱుఁగక, మార్పు వల దనువారు దేశాభివృద్ధికిఁ దోడ్పడరు.

అమృతాంజనము

సకలవిధమైన నొప్పులకు సంజీవినియని ప్రఖ్యాతిని బడసియున్నది

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే

అమృతాంజనము డిపో, మద్రాసు

అమృతాంజనము డిపో, 169, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబయి

ఉపాధ్యాయత్వ గౌరవపరిరక్షణము

రాయసము వేంకటశివుఁడు గారు, ఎమ్. ఏ., ఎల్. టి.

లోకములో సామాన్యముగా నెవ్వనికైనను తా ననుభవించు కష్టములు, తాను మోయు భారములు మాత్రమే తోఁచును గాని తాను బడయుచున్న సౌఖ్య గౌరవము లంత స్ఫుటములుగ నగపడుట లేదు. ఉపాధ్యాయులకును వారియెడల సహానుభవము గలవారికిని, సాధారణముగ వారు లోనగు నిక్కట్టులే గోచరించును. గాని, వారు "పాలకొఱకు ఱాయి మోయు"చుండు సంగతి విదితము గాకున్నది. జననీజనకుల ఋణమును మనుజుఁ డీ జన్మమునఁ దీర్చుకొనలేఁ డని మన దేశీయులు తలంతురు. గురువు ఋణమును నంతకుఁ దీసిపోవునది కాదు. ఐహికాముష్మిక సుఖము లొనఁగూర్పఁ దగిన జ్ఞానము ప్రప్రథమమున మనకు లభింపఁజేయ నుద్యమించిన గురువర్యునకు మన మేపాటి దక్షిణల నీయఁగలము? ఏ యుపకృతులను చేయఁగలము? విద్యాబోధమునకును దదితర వ్యాపారములకును చాల వ్యత్యాసము గలదు. జ్ఞానప్రబోధనము, 'వృత్తులలో నుత్కృష్టమును- వేరములలో నికృష్టము' నని యాంగ్లేయుల మతము. ఐనను నిజ మారసినచో, నిది కేవలము వృత్తి యని చెప్పఁ దగినది గాదు. జీవనోపాధిని సంపాదించుకొనుట కుపకరించునది వృత్తి. నిజమునకు జ్ఞానబోధన మటువంటిది గాదు. ఇది కేవలము పారమార్థిక చింతవలననే పూనవలసిన మహాకార్యము. ధనార్జనము చేయు నుపాధ్యాయులను దూషించుచు, సోక్రటీసు, వారిని విద్యావిక్రేతలని నిందించెను. ప్రాచీనకాలమున మన దేశమునను గురువు శిష్యుల వలనఁ బ్రతిఫల మేమియు నపేక్షింపక, మీఁదు మిక్కిలి వారికే తాను భోజనాది సౌకర్యములను సమకూర్చి, విద్యాపరిపూర్తి యైనపిమ్మట వారు శక్తికొలఁదిని మనఃపూర్వకముగను నొసఁగిన దక్షిణలను స్వీకరించెడివాఁడు. వారి సంతతివార మగు మనమును జ్ఞాన విక్రేతల మను నపయశస్సును ఒడిఁగట్టికొనకుందుము గాక! ప్రాచీనకాలమునందువలె గురుశిష్యుల పరిపోషణమునకు వలయు మంచి వసతులు ప్రస్తుతకాలమునఁ బొడకట్టని లోపముచేత, గురువుల మగు మన మిపుడు ధనమును గ్రహింపవలసి వచ్చుచున్నది. కాని, నిమిత్తమాత్రముగను, ఆపద్ధర్మముగను, ప్రస్తుత మేర్పడిన యీధనస్వీకారముచుపరమావధిగ నెంచి, మనము పూనిన కార్యముయొక్క పవిత్రతను మఱచిపోవుచున్నాము. శ్రీరామానుజాచార్యులవారి జీవితమునుండి మన మొక సందేశమును గ్రహింపవలయును. మోక్షమార్గ ప్రబోధనమే ముఖ్యకర్తవ్యముగఁ జేకొని జీవయాత్రను గడపు నామహానీయునికి, ఒకనాఁడు తమయింటికి భిక్షకే తెంచు సమయమున గృహస్థులు కొందఱు పిడికిట బియ్యము తోఁ బంగరునాణెములను గలిపి వేయుచువచ్చిరఁట. కాని యాపుణ్యపురుషుఁడు దానిని గనిపెట్టి, "పచ్చపురుగులున్న వే!" యని యా నాణెములను స్పృశింపనైన నొల్లక, ఒక పుడకతోఁ నేర్చి, వానిని వారి యిండ్ల కడనే దిగవిడుచుచుండు నఁట! "సువర్ణము నాసత్తోఁ దిలకించు కన్నులు గలవానికి విజ్ఞాన ప్రబోధన కార్యదీక్ష వహించుట కధికారము లే" దని గుర్తెఱిఁగి మనమును దగినట్టుగ మనస్సును దిట్టపఱచుకొందుము గాక!

మోక్షమార్గప్రదర్శకుఁ డగు నాచార్యునివలెను - హృదయము నానందసాగరమున నోలలాడింపఁజాలు కవిపుంగవునిరీతిని - విద్యాప్రబోధకుఁడు ఫలాపేక్ష లేక, తృప్తియు హృదయ పవిత్రతయుఁ గలిగి, నియతమగు కార్యమును నిర్వహించుటకుఁ దొడంగవలయును

తాను రచించిన మహాభాగవత కావ్యమును గృతి నందుకొన నువ్విళ్ళూరుచు, లెక్కింప నశక్యములగు ధనరాసులు తన కీయ సమకట్టిన రాజాధిరాజులకు తాసీయక, మన దేశీయుఁడగు పోతనమహాకవి శ్రీహరికే దానిని సమర్పించెను. దరిద్రదశలో నున్నను తాను రచించిన యుద్గ్రంథమును పొట్టకూటికై యేరాజునకో అంకితము చేసినచో-మరణానంతరమునఁ దాను గాలుచే, సమ్మెటవ్రేటులఁ బడుదు నని యతఁడు వెఱఁగందెను! కవితామతల్లిక కన్యకారూపమును దాల్చి నీచులకుఁ దన్ను నాతఁడు విక్రయించునేమో? యని భీతిల్లి, యెదుట నిలిచినపు డాకవివర్యుఁడు చెప్పిన పద్యములు దేశమం దన్నిదిశలను వ్యాపించి యున్నవి.

ఉ. బాల రసాల సాల నవపల్లవ కోమల కావ్యకన్యకన్
గూళల కిచ్చి యప్పడుపుఁగూడు భుజించుటకంటె సత్కవుల్
హాలికు లైన నేమి? గహనాంతరసీమలఁ గందమూలకౌ
ద్దాలికు లైన నేమి? నిజదారసుతోదర పోషణార్థమై.

ఉ. కాటుకకంటినీరు చనుకట్టుపయిం బడ నేల యేడ్చెదో
కైటభదైత్యమర్దనుని గాదిలికోడల! యో మదంబ! యో
హాటక గర్భురాణి! నిను నాఁకటికిం గొని పోయి, యల్ల క
ర్ణాట కిరాట కీచకుల కమ్మఁ త్రిశుద్ధిగ నమ్మ భారతీ.

ఆఁకలిచే నల్లాడుచుండియును, ఈ కవివర్యుఁడు కావ్యకన్యకను నీచులకు విక్రయింపక, ఈశ్వర సమర్పణము గావించెను. ఆరీతిగనే మనమును విద్యాకన్యకను గడుపుకూటికై విక్రయింపకుందుము గాక! మానవ సేవకై - ఈశ్వర ప్రీతికై - సమర్పింపవలసిన యీపవిత్రమగు విద్యను క్షుద్ర మగువస్తు సంపాదనకు వినియోగింపకుందుము గాక!

ఈ తీయనిపల్కుల చొప్పున నడుచుకొనట నీ పాపపులోకమున సాధ్యమా? యని యెవరైన నడుగ వచ్చును. సాధ్య మనియే నాతలఁపు. కాని-చో నెటులైనను సాధింపవలయును. ప్రస్తుతము వ్యావహారిక ధర్మముల ననుసరించి భుక్తికై యుపాధ్యాయుఁడు ధనమును గైకొనవలసి వచ్చుచున్నది. కాని, ధనకాంక్షచే నిరతము పీడింపఁబడువాని హృదయమునుండి ప్రబోధన శక్తి నానాఁటఁ దొలఁగిపోవును. సొమ్ముమీఁదనే కన్నువేసియుండు దేశికుని యాత్మ శిష్యమోహము నాకర్షించి హృదయరంజకముగ విద్యనేర్పగల శక్తిని గోలుపోవును. ఉత్కృష్టనికృష్టపదార్థములచే నేకసమయమున నాత్మ యాకర్షింపఁబడనేరదు. ఉత్తమవిద్యాబోధకునియందు గనఁబడెడి తృప్తి - హృదయనైర్మల్యము- పవిత్రప్రేమ- మొదలుగాఁగల గుణసంపద వట్టి బేరగానియందుఁ బొడగట్టునా? ఇతర వృత్తులలోఁ జేరవలసినవారును, ఉపాధ్యాయవృత్తికి బనికిరానివారును, పలువు రిపుడు బోధకు లగుచున్నారు వీరిలోఁ గొందఱు ధనార్జనమునకు సహాయభూత మగునే వర్తకమునందో ప్రవేశింపక, కాలకర్మలోపము చేతనుపాధ్యాయులై, మేకవన్నెపులులుగ మెలఁగి, బోధకలోకమున కవమానమును తెచ్చుచున్నారు. వీరికి "చిత్తము శివునియందును భక్తి చెప్పులమీఁదను." ఉపాధ్యాయబృందమునకు వీరంత శ్శత్రువు లని చెప్పవచ్చును. ఇట్టి యుపాధ్యాయాభాసుల సహవాసమువలన తక్కిన వారికి గూడ నప యశస్సు ఆపాదిల్లుచున్నది. తనశిష్యుల కిట్లొకానొకతరి జీససు బోధించెను:-"ఇరువురు స్వాములకు మీరు దాస్యము చేయనేరరు. ధనదైవమును మీరు ఏకసమయమున నే భజింపలేరు." అని. ఆవిధముగ, ధనకాంక్షాదులు హృదయసీమ నావరించినచో నట్టి విద్యాబోధకుఁడు జ్ఞానప్రబోధనరూప మగు పవిత్రకార్యమును సాధింప సమర్థుఁడు గాఁడు.

నే నిట్లనుటవలన అధికారులు - ఉపాధ్యాయుని దరిద్రదశ తొలఁగునట్టి ప్రయత్నములు చేయవలదనుచున్నానని కాదు. విద్యాబోధక మహాకార్యమును నెరవేర్పఁబూనునుపాధ్యాయులకు సంసారయాత్ర యవ్యాహతముగ జరగు వసతులను రాజును ఆరాష్ట్రికులను ఏర్పఱుపవలయును. అట్లు చేయరేని, ఉపాధ్యాయుఁడు తగు జీవనోపాధి లేక తన పనులను సరిగ నిర్వర్తింపలేకపోవును. సంతత దరిద్రదశ "చెప్పులోని రాయి" వలె గురువుల మనస్సును కలవరపెట్టుచు, వారి కార్యమునకు విఘ్నములు గలిగించుచుండును. కావున నుపాధ్యాయునికి ఇహలోకయాత్ర సౌఖ్యముగ జరగునట్టి యుపపత్తి గలిగించుట దేశీయుల యొక్కయు దొరతనమువారి యొక్కయు ప్రథమకర్తవ్యమే !

కాని, తన స్థితిగతు లెటులున్నను, గురూత్తముని మనస్సు ధనమున నోలలాడుట కిచ్చగింపక, విదురుని హృదయసీమవలె భాగ్యదారిద్ర్యములకు దూరమగు స్థితిని గోరును. ఒకటేల? జ్ఞానధనానుభవము గల మనస్సునకు పరధనము లంతగ రుచింపవు. "దేశికోత్తములు విద్యాసంపన్నులై తమ్ము పోషించుభారమును స్వదేశీయులకు విడిచివైచి యిచ్ఛావిహారులై, జ్ఞానవ్యాపనమును చేయుచుందు" రని ప్రజాతంత్రరాజ్యమను పుస్తకమున ప్లేటో వచించెను. ఇంక మనదేశమందును జ్ఞానోపదేశమునే ముఖ్యకార్యముగఁ జేసికొని సంపదలు రోసి, కృతకృత్యులైన గురూత్తములు, వేలకొలఁది గలరు. కావున నిప్పటి బోధకులును తృణాభంగురము లగు నైహిక సంపదలకై పరితపింపక తమ పవిత్ర కార్యమునందు దీక్ష వహింపవలయును: నవలాగ్రంథకర్త్రి యగు మేరీకారెల్లి, మహాభాగ్యము యొక్క దుర్లక్షణములను వర్ణించుచు, "భాగ్యము దారిద్ర్యము నను నీరెంటిలో నేదియైనను గోరుకొనుమని దైవము నన్ను నిర్బంధించెనేని, నేను తప్పక దారి

The First Arundhatia Conference



ప్రథమ ఆరుంధతీయ సమావేశము

Andhra Parisodhak Mandal. Third Anniversary.



ఆంధ్రపరిశోధకమహామండలి తృతీయవార్షికోత్సవము

Scoutmasters' Training Camp



స్కౌటుమాష్టర్ల ట్రెయినింగు కాంపు, నంద్యాల

Godavery Pushkaram Camp Scouts.



గోదావరీ పుష్కర బాలభట సేవకులు

The youngmens' Union—1920

యువజనసంఘము, బందరు

ద్రవ్యమునే కోరుకొందు" నని పలికెను. ప్రస్తుతకాలపు నాగరకతకు బరమావధి - ధనసంపాదనము. దీనివలన నన్నిపనులును సమకూరుచున్నవి. కాని, ప్రాప్యములలో నుత్తమ మగు మనశ్శాంతి మాత్రము చేకూరుటలేదు. కావునఁ బామర జనులవలె నుపాధ్యాయుఁడు మోసపోకుండవలయును. తాను గైకొను స్వల్పజీతమును పాటించి కాక, తన యుద్యమముయొక్క యుత్కర్షతను గుర్తెఱిగియే యతఁడు కార్యసాధనమునకుఁ దొడంగవలయును. తన యధికారి కను సన్నలఁగాక దైవముఖమును జూచియే యతఁడు పనులను నిర్వహింపవలయును. తన కీయఁబడు వేతనము గౌరవవేతన మనియే భావింపవలయును గాని రోజు కూలి యని తలంపరాదు. తన యధికారులు వీరును వారును గాక, వీరందఱకు స్రష్టయై పరిపాలించు లోకపాలకుఁడేయని గుర్తెఱుఁగవలయును. అట్లు వర్తించి మనము కృతకృత్యుల మయ్యెదముగాక !

కోకిల

నిడుమ్రోలు కనకసుందరము గారు

గానపాథోధి నోలాడి, గాఢ మైన
వింటిదెబ్బకు నసువుల విడచి, మర్త్య
లోకమున సెలవు గైకొని, లోభియైన
బోయనికి బొంది నర్పించి, పుణ్యభూమి
కేగితివి భాగ్యవతివి. కోకిలమృగాక్షి!
ఇన్ని దినములు నీ వున్న యిల్లు, నెట్లు
కలిప్రపంచమ్ము విడి చనఁగలవు నీవు?
దినదినము నీ మధుర గాన దివ్యసుధను
కడుపు నిండంగ గ్రోలి నీ గానమందు
నమలుఁడౌ సృష్టికర్త వాక్యముల వినెడి
మానవోత్తంసులకు నేది మార్గ మింక?

*　　*　　*　　*

నమ్రమై నట్టి నీ కంఠనాదము విని
ధారుణీస్థలి జనసముదాయమునకు
భావ ముప్పొంగఁ గీతము ల్పాడు నట్టి
కవిశిఖామణి కగుఁ గష్టకాల మింక.
గానవిద్యాప్రవీణతఁ గంటి మంచు
గర్వపడునట్టి నరుల ప్రఖ్యాతి కింక
మేర యుండఁగఁ బోదు నిమేషమాత్ర
రిపులను జయింపఁ గల నీవు లేనికతన.

*　　*　　*　　*

స్తబ్ధులై విని నీదు సుస్వరము లన్ని
ఎల్లపుడును ప్రతిధ్వను లీనుచుండు
చిత్తసందీప్తి లేని నిర్జీవరాశి
చలనమే లేక యుండఁగావలయు నింక.
ప్రకృతి జన్మదినోత్సవ ప్రభలమధ్య
నల వసంతాగమమునఁ గ్రొమ్మొలక లెత్తు
మావిగున్న నధిష్ఠించి మావిచిగురు
లను భవింపంగ నెవరుఁ గలార లింక !

*　　*　　*　　*

గాఢ మై నట్టి నష్టము కలిమిలోన
కలిగె విశ్వాన నీదు నిర్గమమువలన
సర్వరక్షకుఁ డగు మహేశ్వరుని కరుణ
పెంచి బిడ్డల, దయఁ బ్రసాదించి యుంటి
వపుడె, పుణ్యము! వాని యవ్యక్త గాన
మాలకించుచు సంతృప్తి నందగలము.
అవియుఁ గ్రమమున నీవలె నైన దనుక.

*　　*　　*　　*

తరుశిఖర మెక్కి మందగీతములఁ బాడి,
పాంథజనులకు శ్రమ బాపి, పండితులకు
సర్వదేవుని చెయ్దముల్ జ్ఞప్తి దెచ్చి,
గానవేత్తల మను యంత్రగాంద్ర గెలిచి,
ఎల్లరకు హృదయమ్ము రంజిల్లఁ జేసి
సుఖ మొసంగుట నీబిడ్డ సొమ్ము ఇంక.

*　　*　　*　　*

కలిని జీవించునే కలకాల మొకఁడు?
ఋణము చెల్లిన వారలు చనుట, మిగులు
తమ రెఱింగిన విధ్యుక్త ధర్మములను
మానకుంట, ప్రపంచధర్మమ్ము గాన,
వసుధ నీచావునకు సుంత వగవ నయ్య!
వగచినన్ నీదు వాక్సుధాస్వాదనమ్ము
లభ్యమగుఁ నెట్లొకో? మాకు దుర్లభము గాదె!

గ్రంథాలయ సమాలోచనము

సాహిత్యసరస్వతి నారాయణశర్మ గారు

జ్ఞానము ఐహిక మనియుఁ బారమార్థిక మనియు రెండు విధములు. అందు మొదటిది చతురాశ్రమంబుల కాశ్రయభూతం బగు గృహస్థధర్మము నడపుటకు మార్గదర్శకము. ఆధర్మము నే లోకులు లౌక్య మందురు. ప్రతిజీవియు సంసారయాత్రను జరపినమీఁద నధమగతికిఁ బోక యుత్తమగతినిఁ బ్రవేశింపఁ బ్రయత్నపడుట విధి యని ఋషుల యాదేశము. ఇది మనదేశమునఁ గశ్యపాది ప్రాచీన మహర్షులచేతను, శంకరాచార్యాది మతోద్ధారకులచేతను బ్రచ్ఛఁబడి జీవన్ముక్తి జ్ఞానముగఁ బరిణమించినది. ఖొరాను, బైబిలు పిటకము, నింక నెట్టి మతప్రమాణము లయినను దుదకు ముక్తిధామమే గంతవ్యస్థానమని అంగీకరించుచున్నవి. ఇట్టి మహత్తరవిద్యలు శ్రుతపూర్వముగఁ గాని, కంఠస్థముగ గాని, యనశ్వరస్థానమును బడసి, లోకపరంపరలకు ఇహపరసాధనము లుపదేశించుట యెట్లు? వీని కాయా యాదికు భావ లాధారములు. భావలను బ్రతికించి, సౌకుమార్యముతోఁ బెంచి పెద్దవిగఁ జేయునవి గ్రంథములు. గ్రంథసంపత్తిలో ఋగ్యజుస్సామాథర్వములు ప్రథమములు. నఖర్వ విజ్ఞానప్రదములు. వానిం బట్టియే యాదియుగమునకు వేదయుగ మను నాఖ్య యొసఁగినది. త్రయీలతలయందలి యమానుషీయములు నమూల్యము లగు వివిధజ్ఞానామృతములు జగంబున ధ్రువముగఁ దనుపుచుండుట గ్రంథరూపధారణమునఁ గాదా?

పూర్వోదంతము

గ్రంథములు వేదయుగమునుండి మనకు బ్రబుద్ధములై యుండుటచే వానిపుట్టువు కాల మిది యని స్ఫురించెడు. ఈతలంపు శ్రుతుల కాలనిర్ణయ మొనర్చు వారల యాశయమునకు సమీపస్థము. 'పరిత స్సీదం త్యత్ర పరిషత్' అనువ్యుత్పత్త్యర్థ మిచ్చు పరిషత్తత్త్వమునుఁ జూడఁగ, నాకాలమునఁ బండితసమావేశము లున్నట్లు కనఁబడుచున్నవి. మఱియును మొదటిపరిషత్తు బ్రహ్మావర్తమున నియుక్తమైనదట. అప్పుడు గోష్ఠీస్థలము లున్నట్లును, అందు గ్రంథాధానమును, ఉన్నట్లు ప్రమాణముల వినంబడు. అట్టి పరిషత్తులందు గ్రంథపేటిక లుండెను. గ్రంథములు పారిషదులచేఁ దేఁబడుచుండెను. అవి కేంద్రస్థానముల నుండి శాఖాస్థానములకు గొనిపోఁబడుచుండెను. ఇప్పు డమెరికా ఆస్ట్రేలియాలలోని సంచారగ్రంథాలయములు దీనిస్మరణ చిహ్నము లేమో! కొన్ని పరిషత్తులు నియమిత కాలానుకూల్యముగను, మఱికొన్ని నిత్యములై గురుకులాశ్రయములకుఁ బోఁబుట్టువు లగను ఉండెను. స్థిరపరిషత్తులందు స్థిరగ్రంథపేటికలు విరాజమానములు. ఇవియే కోశాగారములు. వీని యధ్యక్షుఁడు కోశాచార్యుఁడు. ఈతఁడు కోశాగారమందలి గ్రంథరత్నముల విలువ నెఱిఁగిన విశారదుఁడు. మొగ్గ, కత్తియొర, ధనసమూహము, ప్రమాణము లేక పుస్తకము లోనగు నర్థములను వివరించుచు, కోశశబ్దము విజ్ఞానవిస్తరం బగు పుస్తకం బని నిష్కృష్టార్థ మిచ్చుటచేతను, విశ్వకోశ మనియు, నమరకోశ మనియు నుదాహృతములై యున్నవి. చూడుఁడు! యోగసిద్ధులు సంగ్రహించి యుంచిన జ్ఞానదాయకంబు లగు వేదాద్యుత్తమశాస్త్రములు మొన్న మొన్నటివఱకు విదేశీయులు తీసికొనిపోవుటయు, రేఖాక్షరగణిత సూత్రము లారబ్బులు నేర్చుకొని పడమటిదేశములయందు గణితశాస్త్రోన్మేషమును గలిగించుటయు, వరాహమిహిరుఁడు గ్రహణములయునికిని భూవలయాకారమున నాఁటికాలముననే సిద్ధాంతీకరించుటయును, ప్రాచీనాలయములఁ బుట్టి పెరుగుచున్న శిల్పకళలు యవనాదిదేశముల మోమెత్తుటయు, విశల్యకరణి లోనగు నపూర్వమహత్తులు ప్రద్యోతించు నాయుర్వేదసువాసన విదేశకల్మషముల హరించుటయు పాతివ్రత్యము లోకోపకారము మున్నగు పతిలోకసద్గుణములు పాశ్చాత్త్య స్త్రీపుల్లోకములను జమత్కృతులం జేయుటయు, భారతీయుల గ్రంథాలయ ప్రణాళికవలన వెల్లడియగుచున్నది.

కోశాగారమందుఁ గోశాచార్యుండును లిపికరుండును ననునిద్దరు కార్యనిర్వాహకు లుండిరి. శ్లో॥ 'సాంగంచ సరహస్యంచ తమాచార్యం విదుర్బుధాః' అని మనువు శాసించిన ట్లాచార్యుఁడు కోశస్థ గ్రంథములు సాంతముగఁ జదివిన చదువరియుఁ బాఠకులగు దర్శకులకు జనించు శాస్త్రసందేహములు తీర్చువేత్తయునై యుండెను. ఈతఁడు గోష్ఠీస్థలంబులఁ బ్రసంగముల నుపన్యాసముల నొసఁగి, శ్రోతలవ్వాదయముల నీశ్వరభక్తి యందును వారిప్రవర్తనముల నైతిక విధులందును బొందుపఱచుచుండిన గురుఁడు. ఈతఁడు రాజుల యాదరణమును బ్రజల యనురాగమును సంపాదించి, కోశాగారములను సర్వవిధముల నున్నతికిఁ దెచ్చుచుండెను. ఆగారమందలి పురాతన ప్రతిష్ఠగ్రంథములను వ్రాయుటయే లిపికరుని కార్యము. ఇట్టియాగారముల కార్యవర్తనమే మొదటి చోటని మీఁద వ్రాసియున్నాఁడను. కాని ఋషుల యజ్ఞశాలలందలి ప్రాగ్వంశములు పవిత్రకోశాగారములై యుండెనని యూహాపోహము మున్నది. గార్గి శ్రద్ధ, విశ్వవార, వాక్ప్రభృతు లగు తపస్వినులకు ఆకోశాగారములు విద్యాక్షేత్రంబులై యుండెను. కానఁ గోశాగారముల జననము ప్రాచీనములకు సమకాలికముగఁ గన్పట్టుచున్నది. గ్రంథాలయము లిట్లు వానప్రస్థుల యొద్దఁ బాల్యావస్థఁ గడపి, గృహస్థపంక్తుల యొద్ద యౌవన మూనెను.

ఉన్నతావస్థ

దీనికిఁ జంద్రగుప్తునికాలము లగ్నస్థానము. ఆమౌర్యవంశతిలకుఁడు తనవీటఁ గోశాగారములను నిర్మించెను. ఈతని మనుమఁ డశోకవర్ధనుఁడు పితామహుని గ్రంథాలయదీప్తి నుచ్ఛదశకుఁ దెచ్చెను. మఱియు నీచక్రవర్తి రాజ్యాంగములలో నొక్కటిగ గ్రంథాలయోద్యమ వ్యవస్థను శాసించెను. అనేకభాషలవలన సత్తమగ్రంథముల ననువాదము చేయించుచుండెను. తరువాత విశ్వవిఖ్యాతి అక్బరు చక్రవర్తి యీసత్కార్యమునఁ గంకణబద్ధుఁడై యుండెను. ఆ పాదుషా యంతిపురమునను సభామందిరమునను నున్న గ్రంథాలయము ప్రాపంచిక సారస్వతమునకు క్రీడామందిరమే! ఇందు గ్రంథస్థమూల్యముకొలంది పుస్తకములు పేర్చఁబడియుండెను. ఈపద్ధతి శోమకులయందును విద్యమానము. ఈలాగు బేగుకృత మగు ఖగోళశాస్త్రము హిందీభాషకును, వ్యాసవిరచితభారతము యవనకవిత్రయముచేత పారసీకిని, రామాయణ మథర్వవేదము లీలావతీగణితములు పారసీకిని అనువదింపఁబడియె. ఈమార్గము గ్రంథాలయ విస్తరమునకు రాజపథము కాదా? మఱియు నీచక్రశృంగారముతప్పఁ దక్కిన యెనిమిదిరసములు సాక్షాత్కరించునట్లు పటములు చిత్రింపఁబడి యాతని గ్రంథాలయముల నమర్పఁబడుచుండెను. దీన నాలయములం దపూర్వసౌందర్యము తాండవితంబై, దర్శకులను జారిత్రికానందమునఁ దేల్చుచుండెను. తదుపరి కాశ్మీరము - శ్రీనగరము - తక్షశిల, శిలాదిత్యుని రాజధానివల్లభిపురి - యుజ్జయిని - చైతన్యస్వామి జన్మభూమి నవద్వీపము, పాటలీపుత్రము - మున్నగుచోట్ల గ్రంథాలయములు ప్రసిద్ధివహించి యుండెను. దక్షిణదేశము గుఱించి యోజింపఁగ "మమనోజనవాదరణస్థానమ్" అని విశ్వగుణాదర్శము వెల్లడిపఱచుచున్నందున నట్టి గాంచీనగరమున గ్రంథాలయవికాసము తెలియఁబడుచున్నది. పెంజపురి సామాంతరము గల తంజావూరునందుఁ గోశాగారము లుండెను. ఇట్టి వృద్ధికాలపరిపక్వమున నష్టదశఁ బొందెను. అలభ్యము లగు నెన్నియో గ్రంథముల యాలయములును, గ్రంథాలయరూపములు ధరించు కోవెలలును, తురుష్కుల కరవాలాఘాతములకును ఘోరదహనములకు లోనయి, విలయ మొందెను. సరస్వతీనికేతనం బగు తక్షశిల కాలిపోయి నపు డెన్ని గ్రంథములు నిప్పులై పోయెనో! జ్ఞానస్థానంబు వారణాసిని మహమ్మదుగజని కబళించి నపు డెన్ని యమోఘశాస్త్రములు జీర్ణించెనో? ఆలంఘీరు హైందవులకుచిత్వముఁ జెఱుప విశ్వప్రయత్నము సేయునపు డెన్ని గ్రంథములు పాడైనవో! ఇటీవల శార్మణ్యులు ఆ సంఖ్యాకప్రమాణము లెన్ని కొనిపోయిరో! ఆహా! భారతమాత! నీ శాస్త్రైశ్వర్యములు ఖండాంతరములఁ బ్రవాస మొనర్చుచున్నవి! ఇప్పటికి భారతవర్ష గ్రంథాలయ పూర్వమధ్యమ చారిత్రమునుఁ గొంతఁ దెలిసికొంటిమి. ఆంధ్ర దేశగ్రంథాలయ పూర్వకథనమునకుఁ గడంగెదము.

కృష్ణా గోదావరీమధ్యస్థములు శ్రీశైల ద్రాక్షారామ కాళహస్తులు. వీనిక త్రిలింగాఖ్య. వీనికి వేఁగినాఁడు హృదయస్థానము. ఇది యాంధ్రభాషకు మొదటిచోటు. కొందఱు త్రిలింగభవముఁ దెలుఁగనియు, మఱి కొందఱు తినగవలనఁ దెనుగు వచ్చినదనియు, నింకఁ గొందఱు తేనె అగు తెనుగనియు, ననేకవిధముల తెనుంగు శబ్దతత్వమును సాధించి, తెలుంగుకోమలికతనుఁ జాటియున్నారు. తదనుకూలముగ నీభాష గోదావరీ కృష్ణా వాసులయిన భూసురుల ముఖములం బ్రోదిగ వర్ధిల్లినట్లు కనబడుచున్నది. ఆంధ్రి వయసునఁ గన్నడిఁ దోఁబుట్టు వని యక్షరతత్త్వజ్ఞు లందురు. దక్షిణదేశమున వాడుకలో నున్న బ్రహ్మలిపి కవి యెల్ల నంతర్భూతములై యున్నందున నాంధ్రలిపి ప్రప్రాచీన మనుట నిర్వివాదాంశము. శాతవాహనలిపి నాఁబడు నాంధ్ర రాజలిపి కాలము. క్రీ. శ. మూడవశతాబ్దియని విమర్శకుల యభిప్రాయము. ఇంక నిది చర్చింపవలసియున్నది. ఆంధ్రసీమ దక్షిణాపథదేశములలో సుప్రసిద్ధమై యున్నట్లు పురాణములందు వినంబడు. ఋగ్వేదమందలి యాంధ్రప్రశంస ఇందునకు బలము. లిపి సంస్కరింపఁబడిన క్రమమున గ్రంథములు వికాసిల్లె. ప్రస్తుతపు మన గ్రంథోదయము కాలక్రమమునఁ బెరుగుచు దక్షిణగంగం జేసి తుంగభద్రవఱకు వ్యాప్తినొందెను. పండితకులపతి యనఁదగు విద్యారణ్యస్వామి హంపివిరూపాక్షాలయమున విద్యావ్యాసాయ మొనర్చెను. ఇచటి గ్రంథపరంపరలే యా యద్వితీయవిద్యానిధికి శిక్షాబోధకములై యొప్పారెను. రాయసికాలమున గ్రంథములు అభ్యుదయసమృద్ధములు గాఁజొచ్చెను. ఈతని చింతామణి మందిరమునను; దదుపాంత సభాభవనమునను బెక్కు వేలు పుస్తకము లుండెను. ఆంధ్రభోజునితరుణమున భాషామతల్లి జైత్రయాత్ర చేసి యుండెను. క్షేత్రస్థానములు, దేవతాగృహములు పంచాయతీకూటము లప్పటికి గ్రంథాలయములకుఁ జేయూతలై యుండెను. తదనంతర మాంధ్రదేశము విప్లవకారుల హస్తములలోఁబడి, ఆందోళనావస్థను గ్రుంగినది.

ప్రస్తుతము పాశ్చాత్య గోళములో బ్రిటను ద్వీపమందును ఫ్రాన్సు జర్మన్యాది దేశములందును, గ్రంథాలయములు తమ ప్రజల సంఖ్యలో నాలవభాగము వారికి సమృద్ధిపఱచునంతటివి యైయున్నవి.

మన పూర్వు లింద్రపదవు లనుభవించి రని మన మువ్విళ్లూరుచుండుటవలనఁ బ్రయోజనము లేదు. తదుద్యమము నిర్విఘ్నోత్సాహమునఁ గొనసాగింపవలసినవారము మనమే! బరోడామహారాజా అమెరికావారి దక్షతను దన రాష్ట్రమున గ్రంథాలయజ్యోతిని వెలిగించుచున్న ప్రతిభాశాలి. మహీశూర దేశమం దీకిరణము లవయించుచున్నవి. వంగమహాశయు లీప్రయత్నమునఁ బురోగాములై తమ భాషను భారతఖండమున రెండవ యంతస్థున కెక్కించిరి. పూర్వగౌరవమును బవిత్రవ్యక్తిత్వమును పోషించుకొనుట యాంధ్రసభ్యతకు గమ్యస్థానము. కావున నే తెనుంగు సహజమాధురీసుకలన నన్నిభాషల గౌరవము బడసిన యది. ఇపుడు నవ్యశకాకలాపములు సర్వత్ర నృత్యములు చేయఁ దొడంగుచున్నవి. వ్యక్తిత్వతేజము ప్రబలమై భూవలయమును కబళింపఁ గించుచున్నది. యుగయుగమునఁ బుట్టు నుద్యమలీలలు సమయాసన్నములు కాకమానవు. తల్లులందు భక్తిప్రప

త్తులు గనుపట్టుప ల్లసంతానములు పురస్కరించుకొనుచున్నవి. ఇట్టి శుభావహతర ణమున నాంధ్రికిఁ బ్రాణబంధురము లగు గ్రంథాలయముల వన్నె కెక్కించుట యాంధ్రమహాశయుల కర్తవ్యదీక్ష. భాషాపల్లవములకు గోశాగారములు స్కంధములు. ఆంధ్రసామ్రాజ్య వైశాల్యమునకుఁ దగినన్ని గ్రంథాలయములు లేమినికి సరస్వతీవిజయయాత్ర కాతంకము వాటిల్లుచున్నది. వాఙ్మయాభ్యుదయ మెంత వఱకు సాగిన నంత బాగుగఁ దేశోత్తేజము ప్రజ్వరిల్లును. కొన్ని బాలారిష్టముల పాలఁ బడుచున్నవి. కొన్ని యకాలమృత్యుముఖమునఁ బడుచున్నవి. కొన్నింటి యావృతులు దృష్టిగోచరము లగుచున్నవి. ఇవి వైద్యునఁ జిరజీవులు కావలసియున్నవి. ఇట్లున్న వాఙ్మయప్రశస్తికి నిస్తుల్యలత్వము అయత్తపడదు. ప్రభువు లీ కార్యమున నాగంతుకులు కాక కూటస్థులు కావలయును. ధనికు లాంధ్రభారతికి బ్రహ్మరథమును పట్టవలయును. తన యావదాస్తియు గ్రంథాలయోద్యమునకై ధారవోసిన అండ్రు కార్నీజు వోలె మన ధనసంపన్నులు విద్యావితరణమును చేయవలసియున్నది. బోసువంటి మహాత్ములు ఆంధ్రిగర్భమున నుదయించి యుండరే దని చెప్ప సాహసింపము. అట్టి యీవికై తెలుఁగుంబలుకు వెలంది పెద్దమొగముతో నెదురుచూచుచున్నది. చూడుడు! ఆంధ్రదేశమునఁ బదునెనిమిదేండ్లకుఁ బూర్వమునుండి రాజమహేంద్రవరమున గ్రంథాలయస్థాపనము జరిగియున్నందున, నిది నూతనోద్యమమై వింశతివత్సరప్రాయమున నున్నది. అభిమానుల పురస్సరమున నిపుడీ యుద్యమము సర్వత్ర వ్యాపింపఁ దొడంగుచున్నది.

ఉదయగానము

పూడిపెద్ది వేంకటరమణయ్యగారు

గీ. సుమముఖమ్ములఁ గళ లూరి సొగసు లీన
జివురుసద్పద నతిశయచేష్ట లమర
హిమకణానందబాష్పము లిట్టె రాల
నగుచుఁ గదలెడు వృక్షసంతతులు వేడ్క
జీవమా! యేలఁ దహాతహఁ జెందెదీవు?

* * * *

గాలిశ్రుతి మేళవించి సంగతుల నించి
గళరవమ్ముల మేర లాకసము నంటఁ
గలిసి యొండొంటి జీరలేకయ సుఖానఁ
బక్షు లన్నియు ముదమునఁ బాటపాడు
జీవమా! యేలఁ దహాతహఁ జెందెదీవు?

* * * *

త్రుళ్ళిపడు చిఱుచేప చప్పుళ్ళ, తాళ
గతికి లయగాగ నలల సద్గతులు దూగ
నీటితెరచీర యంచుల నెగడ మడత
లవిగొ నాట్యముసేయు జలాశయములు
జీవమా! యేలఁ దహాతహఁ జెందెదీవు?

* * * *

పూర్వదిశ నదె బంగారుబొమ్మ పోల్కి
నంద మయి స్నేహవాత్సల్య మతిశయిల్ల
గరములం బ్రకృతినిఁ దట్టి కౌఁగలించి
నవ్వుమొగమున భానుఁ డానంద మొందు.
జీవమా! యేలఁ దహాతహఁ జెందెదీవు?

* * * *

నిర్మలమ్మయి సుఖదమై నెగడునట్టి
మేన సుమగంధమును బూసి మెల్లమెల్ల
నోలపాటల నటునిటు నూగికొంచుఁ
జల్లఁగాఁ బవనుఁ డదిగో! షికారుసేయు
జీవమా! యేలఁ దహాతహఁ జెందెదీవు?
ఉండియును లేనియట్టుల నొప్పి జగతి
నెందుఁ జూచినఁ దానయై హెచ్చుతగ్గు
లెఱుఁగకుండగ నన్నింట నిమిడి సమత
సౌఖ్యమునఁ దోచు నదె యాక సమ్ము ప్రబలి
జీవమా! యేలఁ దహాతహఁ జెందెదీవు?

* * * *

ప్రకృతియే నిన్నుఁ జేసె నాప్రకృతిలోన
నైక్య మాటయె నీ యాశయమ్ము గాదె!
ప్రకృతి యంతయు సౌఖ్యవారాశిఁ దేల
లేని దుఃఖము లెన్నొ గల్పించుకొంచు
జీవమా! యేలఁ దహాతహఁ జెందెదీవు?

విద్యావిధానము

డా॥ వేంకటసుబ్బారావుగారు

హిందూదేశచరిత్ర నామూలాగ్రము చూచినచో ప్రాచీనాధునిక విద్యావిధానములందు హస్తిమశకాంతరము లున్నవని తెలియనగును. తొల్లి ఆర్యావర్త మెట్టి సంపర్కము లేక నాగరికతాభివృద్ధి జెంది అధికారాభ్యుదయమునం దున్నతదశ ననుభవించి పాండిత్యప్రకర్షవలనను తత్త్వజ్ఞాన పరంపరవలనను సహజముగా గౌరవింపబడుచు వేలకొలది విదేశీయవిద్యార్థుల నాకర్షించుచు జాతీయ విశ్వవిద్యాలయములను విజృంభింపజేసిన హిందూయుగపు నాటి ప్రాచీనజాతీయ విద్యావిధాన మీ కాలమున లేకపోవుటచేత మనదేశ మీ దుస్థితికి వచ్చినదని ప్రతివారికిని తెలియును. పూర్వకాలమున నుచితముగా నేరుపబడుచున్న జాతీయ విద్య మహోత్కృష్ట మైనదని వేరుగ చెప్ప నక్కఱలేదు. ఆ కాలపు పద్ధతుల ప్రకారము విద్యార్థులు బాల్యముననే తమ స్వగృహములను వదలి జననీజనకుల నెడబాసి గురుకులవాసమును చేయుచు కాయకష్టముల కోర్చి, నీతి, జ్ఞాన, శరీరసౌష్ఠవాదు లభివృద్ధినొందునట్లు ఉండెడివారు. అనాటి జాతీయవిశ్వ విద్యాలయములు, బహుజన సమ్మత మై కేంద్రస్థానముల నలంకరించి యుండెడివి. అందలి గురువులు సర్వజ్ఞులై కేవలము ద్రవ్యార్జనాశక్తపరులు గాక, పరిజ్ఞానమును హితమును, దేశభక్తిని, తదితర మగు నున్నతోపదేశములను శక్తివంచనలేక బోధించి యావజ్జీవమును వినియోగింప గలవారు. ఆ విశ్వవిద్యాలయములు స్వతంత్ర జీవితమునకు పరిశోధనలకు పరిశ్రమలకు జన్మస్థానములుగ నుండెను. పెక్కు పండితులు, తత్త్వవేత్తలు, పరిశోధకులు, శిల్పకారులు, పారిశ్రామికులు ఆ విశ్వవిద్యాలయములనుండి వెడలి స్వదేశమున కలంకారభూతులై దేశోన్నతికి వన్నె బెట్టుచుండిరి.

మన విద్యావిధానము పరరాజుల హస్తగతమైన దాదిగ మిక్కిలి లోపభూయిష్ఠమై మార్గదర్శిశను పొందకున్నది. నేటి విశ్వవిద్యాలయములు కేవలము అంతర్గర్భితమైన విజ్ఞానశక్తిని వృద్ధిపరచుటకు సమర్థతలేని విద్యార్థులను తయారు చేయుచున్నవి. స్వతంత్రజీవనోపాధి కనువగు విద్య నేర్పుటకు మారుగా బానిసత్వమున నుపకరించు గుమస్తాలను తయారుచేయు యంత్రాగారములుగ పరిణమించుచున్నవి. ఇప్పటి విద్యావిధానమందు అన్యభాషామూలమున పాఠము లన్నియు నేర్పబడుటచే ఆ భాషాజ్ఞానము తదర్థము తెలిసికొనుటయందే యువజనులు బుద్ధిసామర్థ్యములను వినియోగించుటచేత విషయగ్రహణాసక్తి బొత్తుగా నశించి విద్యాభ్యాసానంతరము స్వతంత్రమైన విషయపరిశోధనాశక్తిని నిర్వహించ గల పట్టభద్రులు ఒక్కరైన కనుపించరు. ఇప్పటి మన పట్టభద్రులలో ననేకు లనారోగ్యులై, స్వజాతీయధర్మములను విసర్జించి, స్వమతాభిమానశూన్యులై స్వతంత్రాభిలాష లేక పాశ్చాత్య సాంప్రదాయములకు లోనై సోదరస్పర్థకు తాళజాలక పెక్కు లిడుములపా లగుచున్నారు. పూర్వపశ్చిమ పరిజ్ఞాన సంఘట్టనముచేత మన యలవాటులు, మర్యాదలు, వేషభాషలు అన్ని విధముల సంకర మొందినవి. దేశోదయమునకు, దేశ స్వాతంత్ర్యమునకు దేశభాషయే ఆయువుపట్టు. భారతీయుల స్వతంత్రాధికారమునకు లోబడిన జాతీయ విద్యావ్యాప్తియే స్వాతంత్ర్య సంపాదనకు మూలసూత్రము.

గనుక మన దేశములోని విద్యావిధానము లనేకము మార్పు జెందవలసియున్నది. దేశభక్తి నణుమాత్ర మైన ప్రోత్సాహపరచని ప్రభుత్వవిద్యావిధాన మవలంబించు విద్యాశాల లన్నియు సంస్కరింపబడవలెను. అట్టి పాఠశాలలను బహిష్కరించవలెను. బోధన పద్ధతులను మార్చి యుచిత రీతిని వృద్ధిజేసి తగిన పాఠపుస్తకములను నిర్ణయించి జాతీయవిద్యా ప్రబోధమునకు నూతనమార్గము త్రొక్కవలెను. మాతృభాష రాజభాషతోబాటు సమానమైన యగ్రస్థాన మలంకరింపవలయు. రాజభక్తిని పురికొల్పు ప్రాచీనాధునిక హిందూదేశచరిత్రలు పఠనీయగ్రంథములుగా నియమించవలెను. జాతీయ పాఠశాలలందు పురాణేతిహాసములను, కళాకల్పనములను భగవద్భక్తియుక్తము లైన దేశచరిత్రలును, వేదాంత సిద్ధాంతములను భారత భాగవత, రామాయణాది భక్తిపూరితము లైన కథలను, మహావీరుల చరిత్రాంశములతో మన విద్యార్థుల హృదయపీఠము లందు నెలకొనునట్లు చేయవలెను. సేవకవృత్తి నుపకరించు ప్రస్తుత విద్యావిధానమును మొదలంట పెకిలివేసి యద్దాని కేమాత్రము తావీయవలదు. పూర్వము మనసంఘ విజృంభణమునకు మూలకారణమును, అవి క్షీణించుటకు ఏర్పడిన విషయములును విద్యార్థులు తెలిసికొనుట అత్యావశ్యకము. పూర్వ సాంప్రదాయముల ననుసరించు జాతి యెల్లపుడును వృద్ధి జెందుచుండును. తద్భిన్నముగా స్వజాతి సాంప్రదాయములను విసర్జించి విదేశ సాంప్రదాయములను మన సంఘమునందు నాటబూనుట జాతివిఘాతమునకే యనియు దేశారిష్టకమునకే యనియు నూహింపనగును.

స్వజాతీయాభివృద్ధి కనువగు నున్నతాదర్శములను మాతృభాషామూలమున బోధించినచో సులభముగను శీఘ్రముగను గ్రహించి విషయమును జీర్ణముచేసికొని జాతీయాభివృద్ధికిఁ మనవారు తోడ్పడగలరు. దేశాభ్యుదయమునకు పాటుబడగలరు. కేవలము తర్కమునకు వివేకమున నుపయోగించు ప్రస్తుతవిద్యవలెగాక, హైందవజాతియొక్క యార్థిక నైతికాధ్యాత్మికాభివృద్ధికి తోడ్పడు విద్యయై యుండ

వలెను. శాస్త్రీకకర్మవిద్యలు సహితము నేర్పవలెను. తదనుకూలములగు కర్మాగారములను కూడ నిర్మించవలయును. ఇట్టి విద్యమీఁదనే దేశముయొక్క భవిష్యత్సౌఖ్య మాధారపడి యున్నది. దేశమును కాలమానపరిస్థితులను గమనించి పాఠశాలలను చల్లనివేళలయందు పెట్టవలయును. విద్యార్థులు దేశీయము లగు పరిశుభ్రము లైన సామాన్యదుస్తులను ధరించుటకు కాటంక పెట్టరాదు. జాతీయ గ్రంథపఠనము జాతీయవీరపురుషారాధనము జాతీయాదర్శబోధనము దేశభక్తి వాణిజ్య, పారిశ్రామిక, వ్యావసాయికాభివృద్ధులు కళాకల్పనాశక్తులు మున్నగునవి జాతీయవిద్యయొక్క ముఖ్యలక్షణములు. మన జాతీయవృత్తులు నశించుటచేతనే దరిద్రదేవత భాగ్యవంతమగు నీభరతఖండమునందు తాండవ మాడుచున్నది. నిన్న మొన్నటి ఐరోపామహాసంగ్రామమునం దాంగ్లేయులు తమ దేశపు పారిశ్రామిక ఫలితముల నీ దేశమునకు పంపలేకపోయినపుడు మన ప్రభుత్వమువారు జపానుదేశీయ వస్తువులను రావించుటకైన సహించిరేగాని దేశీయ పరిశ్రమలను వృద్ధిజేయుట కణుమాత్రమైన సహింపలేక పోయిరి. మీదుమిక్కిలి యొకటిరెండు చోట్లలో నున్న పారిశ్రామికాలయాధికారులయొద్ద నుండి కొన్ని యంత్రములజేయు లైసెన్సులు సహితము లాగికొనిరి. వారికిఁ మన దేశీయులు సందుదొరికినచో సకలవిద్య లల్పకాలములో సులువుగా నేర్చుకొని త్వరలో నగ్రగణ్యులై పోటీకి నిలబడెదరన్ని, బాగుగఁదెలియును. పూర్వపు వృత్తు లన్నియు మరల మహోన్నతదశ నొందినచో జనులు సంపన్నులై వర్ధిల్లుదురు. దేశము సుభిక్షముగా నుండును. క్షామ మదృశ్యమగును. గనుక వాణిజ్య పారిశ్రామికవ్యవసాయిక సాంకేతికాధ్యాత్మిక విద్యలను బాలుర కామూలాగ్రముగ నేర్పినచో వారు స్వతంత్రజీవనులై సంతృప్తులై యుందురు. దీని కనువగు విద్యావిధానము ప్రభుత్వమువారి పాఠశాలలలో గాని, తత్సహాయపాఠశాలలలో గాని కాన్పించదు. మహాత్మ గాంధిగారు ప్రభుత్వమువారియొక్క సహాయము నొందు పాఠశాలలనుండి జనులు తమబాలురను చదువ మాన్పించి జాతీయవిద్యాప్రతిష్ఠాపనలను నెలకొల్పి, దేశహితైకవిద్యావిధానము లవలంబింపఁ గృతనిశ్చయులు కావలయునని సందేశము లంపుచున్నారు. ఉత్తరహిందూస్థానమునందు, గుజరాతీరాష్ట్రమునందు జాతీయకళాశాల లనేకము నెలకొల్పి విద్యార్థులకు జాతీయవిద్యాబోధనమును చేయించుచున్నారు. ప్రజలు విద్యార్థు లీ యుద్యమమున కన్నివిధముల సహకారులుగ నున్నారు. మన యాంధ్రదేశమునందు సహితము జాతీయపాఠశాలా ప్రతిష్ఠాపనములు బయలువెడలవలెను. ఇందుకు తెనాలిపురవైశ్యశిఖామణులే ముందంజవైచి ఆంధ్రరాష్ట్రమున కంతకు మార్గదర్శకు లైరి. మన దేశములో విరాజిల్లుచున్న ప్రాచీనాధునిక కవివర్యులు - వీరాగ్రేసరులు - వాణిజ్యాధికారులు - పారిశ్రామికులు వ్యావసాయికాగ్రణులు మున్నగువారి పవిత్ర చరిత్రాంశములు మన యువకుల కుగ్గుబాలతో నేర్పి జ్ఞాన, నీతి, శౌర్యబీజములను హృదయఫలకములయందు నాట జేయవలెను. మనవిద్యార్థులు ప్రభుత్వవిద్యాపరీక్షలను దయ్యములవలె నెంచవలయును. ఇదియే భుక్తికి ముక్తికి సాధనము. ఈపాఠశాలలలో సార్థకులగు నుపాధ్యాయు లుండితీరవలయును. ఇతర యుద్యోగములు దొరకక తాత్కాలికముగా కాలముగడుపు బోధకులును గాక, ఇతరాదాయము లనుభవించుట కనువగునట్లు నటించు గురువులును గాక, బాలుర కుచితమగు విద్యను నేర్పి యజ్ఞానమును పారద్రోలి, వారి మనఃపథములందు సుగుణపుంజముల నెలకొనజేసి యున్నతాశయముల బోధించి విద్యార్థులపురోవృద్ధిని దేశాభ్యుదయమును గోరు నుపాధ్యాయులుగా నుండవలెను. బాలురు శాస్త్రయుక్తముగను విస్పష్టముగను ఆలోచించుటకును మేధస్సునందు ప్రవేశించు ప్రతిష్ఠాలసూక్ష్మవిషయములను జీర్ణింపచేసికొనుటకును తగిన జ్ఞానబోధ చేయవలెను. విద్యార్థులందు జ్ఞానసముపార్జనాభిలాషను అంకురింపఁజేయవలెను, బాలురతో కలసి మెలసి యుండి వారి కష్టనిష్ఠురములను గమనించి నిర్వహింప వలయును. గనుక నో స్వదేశాభిమానులారా! ధర్మపరతంత్రులారా! ముందంజవేయుడు. జాతీయతాభివృద్ధిని గోరి దేశోన్నత్యమునకై తోడ్పడుడు. మన దేశమునుండి వస్త్రములకొఱకు కెన్నికోట్లరూపాయ లాంగ్లదేశమునకు పోవుచున్నవో, నిప్పుపెట్టెలకొఱకు కెన్నికోట్ల రూపాయలు జపానుదేశమున కరుగుచున్నవో, లాంతర్లు గాజుపెంకులకై అమెరికాదేశమున కెంత ధనము పోవుచున్నదో, బ్రాండిబుడ్లు కత్తులు కత్తెరలు పింగాణిబొచ్చెలు మున్నగువానికి మన మెట్లు విపరీతధోరణితో ధనమును గుమ్మరించుచున్నామో, యాలోచింపుడు. మనదేశదారిద్ర్యమున కిదియే మూలకారణము. మనదేశములోని పంటలు మన దేశసోదరుల కొక్కపూటకైన చాలకున్నవి. ఇంగుల కేమి కారణమో గ్రహింపుడు. స్వదేశాభిమానులై దేశాభ్యుదయమును కోరి, తమ పుత్రపౌత్రపారంపర్యము నౌన్నత్యదశ ననుభవించవలె ననునుద్దేశము దృష్టియందునిలిపి స్వతంత్రతకు ప్రథమసోపాన మనఁదగు జాతీయవిద్య నేర్పు విద్యాలయములను నిర్మింపుడు. అట్టివాటిని పోషింపుడు.

మోహినీతైలము—వెంట్రుకలు పెంచి నిగనిగ లాడించును

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తు॥ నూనెగల సీసా 1-కి రూ 0-12-0

అమృతాంజనము డిపో, బొంబయి — మద్రాసు

తరణోపాయము.

ముదిగొండ నాగలింగశాస్త్రులు గారు

ఉత్తరతర గురుకరుణోదయంబున గాని, మదమానజోద్ధతి మట్టుపడదు
మదమానజోద్ధతి మట్టుఁ జెందిన గాని, సమరసభావంబు చక్కపడదు
సమరసభావంబు సంభవించినఁ గాని, భేదభావం బెల్ల పెల్లగిలదు
భేదభావం బెల్ల పెల్లగిల్లినఁ గాని, మిత్రభావము బుద్ధి మెలఁగఁబోదు

గీ. మిత్రభావంబు బుద్ధిని మెలఁగకున్న, బంధము విముక్తి నొందదు భాసురముగ
బంధముక్తిని గాని నిర్భయతగలుగ, దీ వెర వెఱుంగుడీ సుహృద్భావులార !

సీ. స్నాన సంధ్యాదుల జాడఁ జూడని బాపఁ, డెక్కువయే నని నిక్కఁ బోవు,
ఎక్కు వెట్టులో చూపు మిక్కడ ననినాయుఁ, డొక్కఁడు వానిని వెక్కిరించు,
నాకు జందెం బిదో! నీ కది యే దని, మూర్ధాగ్రజుఁడు వాని మూదలించు
నటులేని నేను నింతటఁ దాల్తు జందెంబు, నని యొక్కటిని గొని యతఁడు దాల్చు

గీ. జనము లన్యోన్య మిట్లు వైషమ్యబుద్ధిఁ, జెలఁగ నరిషడ్గణంబు నశించు నెట్టు?
లరిజయము లేక మైత్రి కుదురుట యెట్లు? మైత్రి లేక లభించునే మహితముక్తి.

సీ. తనవలె సర్వభూతంబులఁ గను మని, శ్రుత్యంతసూక్తి భావింపలేదె
ఘనునందు నల్ప పుల్కసుపట్ల గనుమని, భగవానుఁడును గీతఁ బలుకలేదె ?
శత్రునందును దన మిత్రునందును సమ, భావము నిడుట శుభంబు గాదె
ద్వేషావము సర్వదోషమూలంబుగ, ధీయుతుల్ తొల్లి బోధింపలేదె

గీ. కాన వైరంబు పోనాడి లోన మైత్రి, గూడి నిజబుద్ధిదేశంబు గురుసుఖాబ్ధి,
నోలిలాడంగఁ జేయంగ నోపి దుఃఖ, బంధ మెడఁ బాయుడీ మీరు భవ్యులార !

సీ. దేశమందున భేదలేశంబు గని కాదె, యింపున నొరు లాక్రమింపఁ గనుట
వాక్కునందున భేదపద్ధతిఁ గని కాదె, జనము లవ్వాని నల్పునిగఁ గనుట
ఘనకుటుంబపు భేదకలనఁ గాంచియె కదా, జెలఁగి దుష్టులు దానిఁ జెఱుపఁగనుట
ఒరులకు భేదంబు పురిగొల్పియే కాదె, వారిఁ బాల్యులఁ జేయఁ బరులు గనుట

గీ. అట్టి భేదంబు హృద్వీధి నమరఁ గాంచి, కామముఖ వైరివర్గంబు క్రమ్ముకొనును
కాన, నద్దాని విడనాడి ఘనతఁ గూడి, స్వేచ్ఛఁ గని యాడిపాడుడీ విజ్ఞులార!

సీ. బ్రాహ్మణ తదితర భండనం బొకవంక, నొకవంక రెడ్డికమ్మకుల రణము
వైదిక నియోగ వ్యాజ్యంబు లిట, నట, వెల్నాటి తెల్నాటి వికటభాష
శైవ వైష్ణవమత సంవాద మీలోన, నాలోన నగ్రతాంబూల కథ
వడఘు తెంగలి కుడి వైరభావం బిందు, నందు పశుద్వయాభ్యధిక చర్చ

గీ. జనత యీరీతిఁ గలహభాజనతఁ దనర, పిట్టపో ర్పిట్టపోరును పిల్లి తీర్చె
నన్నయట్లు లరివ్రాత మాక్రమింప కున్నె? మిత్రత వహియించి వన్నెఁ గనుడు.

ఆంధ్ర వ్యాకరణములలోఁ గల
కొన్ని సంస్కృత సిద్ధాంతములు

వఝల చిన సీతారామ శాస్త్రి గారు

ఆంధ్రవాఙ్మయాభివృద్ధికి సంస్కృతవాఙ్మయమే చాలవరకు మూలమై యున్నది. అక్కారణముననే సంస్కృత వ్యాకరణములోని మార్గము లనేకములు తెలుఁగు వ్యాకరణములందుఁ బ్రవేశించినవి. ఆంధ్రవాఙ్మయము చాలవఱకు సంస్కృతప్రచురమై యుండుటం జేసి సంస్కృతభాషా పాండిత్యము లేనివారి కయ్యది దుర్గ్రాహ్య మని చెప్పుటకు సందేహము లేదు. ఆంధ్ర పండితు లెల్లరు సామాన్యముగా నాంధ్రముతో పాటు సంస్కృతమును గూడ బాగుగా నభ్యసించి యందలి రీతుల నెల్లఁ దమ తెనుఁగునఁ జూపింప నభిలషించుచువచ్చిరి. అందు ముఖ్యముగా నాంధ్ర వైయాకరణులు సంస్కృత వ్యాకరణములను బాగుగ నభ్యసించి యా మార్గముననే తెనుఁగు వ్యాకరణములను సైతము నడిపింపసాగిరి.

ప్రాచీను లెల్లరును లోకులను మంచి వ్యాపారమునందుఁ బ్రవర్తింపఁజేయుటకై యిట్టి యుపయుక్త కార్యములకు బుణ్యఫలమును ననుపయుక్త కార్యములకు బాపఫలమును గల్పించుచు వచ్చిరి. తుదకుఁ గుడిచెడికూటికిని గట్టెడిబట్టకును, దంతధావనాది కార్యములకును నియమములను కల్పించి వానికిఁ బుణ్యపాపఫలముల నుపదేశించుచు వచ్చిరి. ఇట్టి యలవాటు చొప్పుననే కావలయు వేదవిదులు వేదపారాయణమునకుఁ గూడఁ బుణ్యఫలము లభించు నని వక్కాణించిరి. కాని ప్రాప్య మగు పుణ్యఫలము పారాయణమాత్రముననే లభించుచుండఁగా, నిఁక నర్థావబోధ ప్రయాసముతోఁ బని యేమి యను వింత యభిప్రాయములు మనవారికిఁ బొడము నని యూహింపరైరి.

క్రమక్రమముగా వేదములకువలెనే తదంగము లగు శిక్షా వ్యాకరణాదుల పారాయణమునకును స్మృతిపురాణేతిహాసప్రభృతుల పారాయణమునకును పుణ్యఫలమును తత్తదాచార్యులు గల్పింపసాగిరి. ఇట్టి యభిప్రాయమే శబ్దేందుశేఖరమునఁ జూపఁబడినది.

పతంజలి తాను పాణినీయమునకు భాష్యము వ్రాయఁబూని యాగ్రంథము మొత్తముమీఁద మంచి కట్టుబాటుగ నగపడినందున నం దెచ్చటను వ్యర్థసూత్రాదులు లేవనియుఁ బూర్వోత్తర విరోధములు లేవనియు స్తుతించెను. కాని కొన్నికొన్నిచోట్ల సూత్రసూత్రాంశములను నాయా సందర్భములలో వ్యర్థము లని ఋజువుచేసి ప్రత్యాఖ్యానము చేసియుండెను. అది యాధారముగాఁ జేసికొని యిటీవలి వైయాకరణులు పాణినీయమునం దెచ్చటను నిరర్థకభాగము లే దని చెప్పుచూ నిట్లు కొన్నియెడలఁ బ్రత్యాఖ్యానములను జేయుటం బట్టి యా ప్రత్యాఖ్యాత భాగములకు ఫల మదృష్టమే యన్న నిర్బాధ మని యెంచి, వెనుకటి సంప్రదాయానుసారముగా భాష్య తాత్పర్యమును దీయసాగిరి.

వైరీతినే కావ్యాచార్యులు కావ్యపఠనాదికమునకును, వైద్యాచార్యులు వైద్యపఠనాదికమునకును, నట్లే, తత్తచ్ఛాస్త్రాచార్యులు తత్తచ్ఛాస్త్రపఠనాదికమునకును, బరమపురుషార్థమును ఫలముగా నుపదేశింప నారంభించిరి.

వ్యాకరణ శాస్త్రపఠనమునకుఁ బ్రయోజనములను బేర్కొను సందర్భమున మహాభాష్యకారుఁడు వైదికకర్మలందు వాడుటవలనఁ బుణ్యమును కలిగించునట్టియుఁ బాపమును గూర్చునట్టియు సుశబ్దముల నుపదేశించుట మున్నగునవి వ్యాకరణ శాస్త్రపఠనమునకు ముఖ్య ఫలము లనియుఁ దక్కినవి యానుషంగికఫలము లనియుఁ జెప్పెను.

“కాని పున శ్శబ్దానుశాసనస్య ప్రయోజనాని- రక్షోహాఽగమ లఘ్వసందేహాః ప్రయోజనమ్...ఇమాని భూయ శ్శబ్దానుశాసనస్య ప్రయోజనాని మ్లేచ్ఛా మాభూమే త్యధ్యేయం వ్యాకరణమ్... దేవేనసహ సామ్యం స్యాది త్యధ్యేయం వ్యాకరణమ్...ప్రాయశ్చిత్తీయా మాభూమే త్యధ్యేయం వ్యాకరణమ్ “సిద్ధే శబ్దార్థసంబంధే లోకతః శాస్త్రతో ధర్మనియమః...ఏవ మిహాపి సమానాయామ ర్థావగతౌ శబ్దేన చాఽపశబ్దేనచ ధర్మనియమః క్రియతే. శబ్దేనై వార్థోఽభిధేయో నాపశబ్దే నేతి. ఏవంక్రియమాణ మభ్యుదయకారి భవతీతి” “ఏకస్యైవ శబ్దస్య గావీ గోణీ గోతా గోపోతలి కేత్యేవ మాదయో బహవోఽపభ్రంశాః” “అథ కిమర్థ ముపదిశ్యతే వర్ణజ్ఞానమ్ వాగ్విషయో యత్రచ బ్రహ్మ వర్తతే...సర్వవేదపుణ్యఫలాప్తి శ్చాస్య జ్ఞానే భవతి, మాతాపితరౌ చాస్య స్వర్గేలోకే మహీయతే” (ప్రత్యాహారాహ్నికము)

పయిరీతిని మహాభాష్యాదులలోఁ జెప్పఁబడి యుండుటచేతను, సంస్కృతాపభ్రంశములు ప్రాకృతమునందును, సంస్కృతప్రాకృతాపభ్రంశములు తెనుఁగునందును నిండియుండుటచేతను నాంధ్ర వ్యాకరణ వ్యాఖ్యాత యగు నహోబలపండితుఁ డట్టి చిక్కు, ఆ ఆంధ్ర భాషాపఠనమునకును సంభవింప కుండునట్లును నాంధ్రభాషాపఠనమువలనఁ గూడఁ బుణ్యఫలము లభించునట్లును సిద్ధాంతము చేయుటకు గట్టిఁగా వెనుకలాడి తుది కెట్టులో కృతార్థుఁ డయ్యెను.

మహాభాష్యకారుఁడు యజ్ఞాది వైదికకర్మములందు మాత్రమే యపశబ్దముల వాడరాదని చెప్పియుండుటం జేసి యది యాధారముగ

గాని యహోబిలపండితుఁడు “సర్వో ప్యపశబ్దనిషేధః క్రతువిషయ ఏవ. నతు వ్యవహారవిషయ ఇతి ప్రతిపాదితం. తత స్స్వదేశభాషాభిమానధారేయాః పండితశశాంకా నిశ్శంకా స్స్వదేశభాషాకావ్యనిర్మాణేపి ప్రవర్తంత ఏవ” (అహో. 89 పుట) అని యిట్లు మూఁడు నాలుగువందల పంక్తులతోఁ జర్చించి యాంధ్రశబ్దజాలమున కపభ్రష్టత్వ మొప్పుకొని, మహాభాష్యకారుని మతముచొప్పునఁ దెనుఁగు చదువువారికిఁ బాపము లే దని నిర్ధారణ చేసెను.

అయినను, పై సిద్ధాంతమువలన నహోబలపతిమనసునకుఁ దృప్తి కలుగఁజాల దయ్యెను. ఆంధ్రభాష కపభ్రష్టత్వము నంగీకరించి యద్దాని వ్యవహారమునఁ బాపము రా నేర దనిగదా సిద్ధాంతము చేయఁగల్గెను. కాని,పాపము రాకున్నను బుణ్యము రా నేరదు గదా! మఱియు “దుష్టాన్ శబ్దాన్ మా ప్రయుఙ్క్ష్మహీత్యధ్యేయం వ్యాకరణమ్” “నమ్లేచ్ఛితవై నాపభాషితవై మ్లేచ్ఛో హవా ఏష యదపశబ్దః” అను మొదలగు భాష్యకారధోరణి యాతని మనసును బీడింప కుండునా? కావుననే తుద కహోబలపతి యట్టి కొఱఁతనుఁగూడ సహింపఁజాలక, యాంధ్రభాషకును - దద్వ్యాకరణములకును - పరబ్రహ్మమూలకత్వమును సాధించి తత్పఠనమునకుఁ గూడ మోక్షఫలమును బ్రసాదించి యాప్రకరణము నంతతో ముగించినాడు. [చూ. అహో 116 వ పుట. వస్తుతస్తు ఇత్యాదిగ్రంథము.]

ఏభాషయైనను పూర్వభాషల యపభ్రంశమే యగుచుండును గదా! సంస్కృతభాషమాత్రము తత్పూర్వభాషల యపభ్రంశము కాదా? ఇంతమాత్రమున కింతటి గ్రంథము వ్రాయవలయునా? అయినను నీసందర్భమున నహోబలపతి త్రొక్కిన యీవింతమార్గము కూడ గమ్యస్థానము నే చేరినది. ప్రపంచమెల్ల బ్రహ్మవివర్తమే యగుటఁజేసి-ప్రపంచాంతఃపాతి యగు సంస్కృతమును దెనుఁగు వలెనే వివర్తమే యనియుఁ, దెనుఁగుతోఁబాటుగ దానికిని బ్రహ్మమే మూల మనియు, నక్కారణమున నద్దానివలె నియ్యదిగూడ సాధువును సుశబ్దమయము నగుటకు సందేహము లే దనియు, పురాణయోగమువా రధరస్పందము చేయ వలనుపడని రీతిని సిద్ధాంతము చేసెను.

“సిద్ధే శబ్దార్థసంబంధే లోకతః...” అను మహాభాష్యోక్తికిఁ బర్యాయ మగు ‘సిద్ధి ర్లోకాద్వ్యాక్యా’ అను చింతామణివచనము చొప్పునఁ దత్తత్కాలములందలి సుశబ్దాపశబ్దములు తత్తత్కాలములోని శిష్టవ్యవహారమువల్లనే తెలిసికొనుట సుకరమైనను, పూర్వపూర్వకాలములలోని భాషను దాని సౌష్ఠవమును మాత్ర ముత్తరోత్తరకాలములందలి వ్యవహారమును బట్టి తెలిసికొనుట సుకరము కాదు. మఱియును వాఙ్మయస్థభాషయంతయును వ్యవహారమును బట్టి తెలిసికొనుటయు శక్యము కాదు. కావున, నట్టి పూర్వపూర్వ కాలములందలి భాషయొక్క సౌష్ఠవమును వాఙ్మయస్థ భాషాప్రపంచమును దెలిసికొనుటకు విశేషపరిశ్రమ మక్కఱలేకుండ వ్యాకరణకర్త తానట్లు శ్రమించి సంపాదించిన యాజ్ఞానమును పాఠకులకుఁ జాల వఱకు సులువుగను నిస్సంశయముగను లభించునట్లు చేయుటయే వ్యాకరణరచనకుఁ బ్రధానఫలమై యున్నది.

ఈనడుమను బయలు దేరిన యాంధ్రభాషావివాదములలో గ్రాంథికవాదులు కొందఱు - వెనుక నుదాహరించిన భాష్యకారోక్తులను —“మ్లేచ్ఛా మా భూమే త్యధ్యేయం వ్యాకరణమ్” అను మొదలగు వానినిస్వవాదోపస్థాపకములను గా నుదాహరించి శిష్టవ్యవహారస్థాంధ్రభాషను నిరసింపసాగిరి. కాని భాష్యకారునిమతము చొప్పున వ్యావహారికాంధ్రమువలెనే గ్రాంథికాంధ్రముగూడ నపభ్రష్టమే యను విషయమును గ్రహింపరైరి గదా !!

శాస్త్రమునకు సాకల్యముగాఁ బ్రామాణ్యము సిద్ధించుటకును, శాస్త్రమునం దేవిధమగు కొఱంతయును లే దనుమాట స్థిరపడుటకును, శాస్త్రమునకుఁ బరిపూర్ణత్వము దృఢపడుటకును, శాస్త్రము పరమేశ్వరమూలక మనియు, ననాది యనియు, నపౌరుషేయ మనియు, శాస్త్రకర్త సర్వజ్ఞుఁ డనియు, నీశ్వర వరలబ్ధవిద్యావైభవుఁ డనియు, దివ జ్ఞానసంపన్నుఁ డనియుఁ జెప్పుటకూడఁ బురాణయోగమువారి తలవాటు అట్టి యలవాటుచొప్పున ‘అఇఉణ్’ మొదలగు వర్ణసమామ్నాయసూత్రములు- ఈశ్వరుఁడు ఢక్కిణీ వాయించుటలో జనించిన వనియును, ఇట్లీశ్వరమూలక మగుటచే నిదియే వేదాంగ మనియు, లోకమునం దీ శబ్దశాస్త్రము వెలయుటకై యా వర్ణసమామ్నాయ సూత్రముల నీశ్వరుఁడు పాణినికిఁ బ్రసాదించె ననియు వైయాకరణులు చెప్పియున్నారు.[చూడుము శేఖరములోని మాహేశ్వరాణి సూత్రాణి అనుమూలపు వ్యాఖ్యానసందర్భము.]

ఇట్టిప్రసంగములు రేచిపెట్టుటచేతనే కావలయు, నాంధ్రకౌముది మున్నగు కొన్ని యాంధ్రవ్యాకరణములలో సైత మట్టి మహాత్త్వమే యాంధ్రవ్యాకరణ తత్కర్తలకుఁ గూడఁ గల్పింపఁబడినయది.

“ఆంధ్రవిష్ణు స్స్వరయుతో దనుజేన నిశంభునా, యుద్ధ్వా త్రయోదశయుగాన్ హత్వా తం రాక్షసోత్తమమ్, అవస త్తత్ర ఋషిభి ర్యుక్తో గోదావరీతటే, తత్కాలప్రభృతి క్షేత్రం త్రిలింగ మితి విశ్రుతం, తత్రత్యా స్తత్సమాలాపా స్తత్కాలేన హరే ర్భటాః, కాలేన మహతా సర్వం తత్సమం స్వల్పబుద్ధిభిః, అస్ఫుటోచ్చారితా నీతి తద్భవానీ తి సమ్మతిః, బ్రహ్మణా నిర్మితా వాచః పూర్వ మాంధ్రేశితు ర్హరేః, అచ్చా ఇతిచ కథ్యన్తే సుప్తిజ్ ధాతుసమన్వితాః, ... త్రిలింగశాస్త్రవిహితస్య లక్షణస్యాపి ప్రయోగేణ హైన్యం న కారయే దితి నాగరాజః ... యుగభేదా దాంధ్రభాషాచార్యభేదః ప్రకీర్త్యతే, కృతేనుధాయనః ప్రోక్త స్త్రేతాయాం శుకసాధకః......(ఆంధ్రకౌముది)

“శాస్త్ర మపౌరుష. మాద్యం ప్రాయః నిత్యప్రయోగలక్ష్మైతత్ దృశ్య మతిస్థిరం యద్ జ్ఞాత్వా శబ్దః ప్రయుక్త అర్హ సమః” (ఆంధ్రశబ్దచింతామణి) నను సంస్కృతప్రాకృతవ్యాకరణయో రార్షత్వేన భవతి ప్రామాణ్యమ్. నన్నయాథర్వణయో రిదానీంతన కవిమాత్రత్వేన కథం తత్ప్రణీతయోః ప్రామాణ్యం స్యాత్?... నాన్నపేః కావ్యకరణచాతుర్యధుర్యత్వం సంభవత్యేవ ఖలు. నాన్నపిః కురుతే కావ్య మిత్యభియుక్తోక్తేః, అనితరసాధారణ వ్యాకరణనిర్మాణ పటు

తయా పండితకవీంద్ర ప్రథమగణ్యత్వేనచ పరిప్రాప్తం సార్వజ్ఞ్యం తయో రిదానీంతనత్వమాత్రేణ కథం నివార్యేత? అతఏవ 'బ్రహ్మాదే వానాం పదవీః కవీనా' మిత్యోపనిషదే వచనే పదజ్ఞస్య విశిష్యే శ్వరభూతిసత్తా ప్రతిపాదితా" (చూ. అహో 110 పుట).

హైరీతినే బాలసరస్వతియుఁ దన కాంధ్రశబ్ద చింతామణి నొక సిద్ధుఁడు ప్రసాదించె ననియుఁ దత్కర్తయగు నన్నయ యుగాది సంభవుఁ డనియుఁ జెప్పుకొని యున్నాఁడు.

ఉ. ఏమి మహాద్భుతం బిది హరీహరి యెక్కడి యాంధ్రశబ్దచిం
తామణిపక్కి యెక్కడి మతంగనగంబు యుగాదిసంభవుం
డై మనిచన్న నన్నయమహాకవి యెవ్వఁడు సిద్ధుఁ డెవ్వఁ డా
హా మదగణ్యపుణ్య సముదగ్రతఁ జేరెఁ గాక యిన్నియున్.

బాలసరస్వతిపద్యమునే యాధారము చేసికొని, యప్పకవి కూడ నట్లే చెప్పియుండెను. గాని "యుగాదిసంభవుండై మని చన్న నన్నయ" యని అంత ఘోరముగాఁ జెప్పఁజాలక, కొంత సంకోచించి "ఎన్నఁగ నన్నయాఖ్యకవి యీకలి కాదిని జెప్పె". అని చెప్పియున్నాఁడు. యుగాది యుగాంత శబ్దములు కల్పాద్యంతములందు రూఢములై యున్నవి. లేదా యుగశబ్దమునకుఁ గృతయుగ మనియైన నర్థముచేయక తీరదు. కేవల యుగశబ్దమునకుఁ గలియుగ మన్న యర్థ మెంతమాత్రమును లేదు. ఇప్పుడు బయలు వెడలిన శాసనాదుల నిదర్శనములను బట్టి - సృష్ట్యాదిని గాని, కల్పాదిని గాని, కృతయుగాదిని గాని, తుదకుఁ గలియుగాదిని గాని, నన్నయ పుట్టియుండ లేదనియు, రమారమి వేయియేండ్ల లోపలివాఁ డనియు నెల్లరకును విదితమే గదా! ఇట్లే పాణినియును దివ్యజ్ఞానతపోమహిమలచేతఁ గ్రొత్తగా లోకములో వ్యాకరణశాస్త్రము నవతరింపఁజేయ లేదనియు, నంతకు మున్నే సైతము వ్యాకరణశాస్త్రము వ్యాపించియే యుండెడి దనియు, నట్టివానిని బాగుగాఁ జదివికొని గొప్ప పాండిత్యమును సంపాదించి కొన్ని క్రొత్తవిషయములను జేర్చి యష్టాధ్యాయిని రచించె ననియుఁ దోఁచక పోదు. పాణినీయమునందు శాకల్య శాకటాయన భారద్వాజాది పూర్వ వైయాకరణులు పేర్కొనఁబడి యున్నారు. ఇంతయేల? యష్టాధ్యాయిలో నొకచోటఁ బాణిని పూర్వాచార్య మతమును విమర్శించియు నున్నాఁడు. [చూడుడు-లుపియుక్తవద్వ్యక్తివచనే-అనునది మొదలు, ప్రధానప్రత్యయార్థవచనమర్థస్యాన్యప్రమాణత్వాత్-అనువఱకు తత్త్వబోధినీవ్యాఖ్యానము 288-289 పు.]

పాణిని గ్రంథమునందలి కొఱంతలు పెక్కింటిని వార్తికకారుఁడును, భాష్యకారుఁడును, కాశికాకారాదులును పూరించుచు వచ్చిరి. ఇంకను వాఙ్మయసారజ్ఞులు పూర్తిచేయవలసియు నున్నది. ఇట్టి స్థితిలోఁ బాణినికి సర్వజ్ఞత్వమును దివ్యదృష్టిసంపన్నతను, గల్పించుట యెంతవఱకు యుక్తమో విమర్శకులే గ్రహింతురు గాక. అష్టాధ్యాయికిఁ బూర్వమునందును వ్యాకరణములు ప్రసిద్ధములై యుండఁగా వానికి వేదాంగత్వమును గల్పింపక, యష్టాధ్యాయికి మాత్రమే గల్పించుటకుఁ గారణ మేమో !!

శాస్త్రకర్తలకుఁ బుషిత్వ సర్వజ్ఞత్వ దివ్యదృష్టి సంపన్నత్వాదులను, శాస్త్రమునకు భగవద్విలసితత్వాదులను అంగీకరించునప్పుడే శాస్త్రోక్తవిషయములకు సాకల్యముగాఁ బ్రామాణ్యము నీయక తప్పదని, మనవారు తచ్ఛాస్త్రముచే సాధింపఁదగిన శబ్దజాల మెల్ల సాధువే యనియు, తద్విలక్షణము లసాధువు లనియుఁ దలంప నారంభించిరి. కావుననే వ్యాకరణమునకు లొంగని కాళిదాసాది మహాకవుల ప్రయోగములకుఁ గూడ నసాధుత్వము కల్పింపఁబడు చున్నది.

"కృఞ్ చానుప్రయుజ్యతే లిటి" అను సూత్రపు తత్త్వబోధినిలో "కథం తర్హి తం పాతయాం ప్రథమ మాస పపాత పశ్చాత్. ...ప్రమాద ఏవాయం, నచ విపరీతప్రయోగ నివృత్తిమాత్రే సూత్రస్య తాత్పర్యాత్ పశ్చాత్ప్రయోగో వ్యవహితోఽపి న దుష్యతీతి వాచ్యం విపర్యాస నివృత్త్యర్థం వ్యవహితనివృత్త్యర్థం చేతి వార్తికవిరోధాత్." అని యిట్టి ప్రయోగముల కసాధుత్వము కల్పింపఁబడెను. పైసూత్రము నభిప్రాయమునే చెప్పుచున్న "భ్రస్కన్యాపః" అను ముగ్ధబోధసూత్రము వ్యాఖ్యానములో దుర్గాదాసుఁడును "అమ ఇతి పంచమ్యేవ. పరతః ప్రయోగేసిద్ధే అనుగ్రహణం క్రియావిశేషణోపసర్గవ్యవధానేపి ప్రయోగార్థమ్. తేన తం పాతయాం ప్రథమమాస పపాత పశ్చాదితి రఘుః. ఉత్థాం ప్రచక్రన్నగర స్యమార్గాన్, ఇతి భట్టిః" అని చర్చించి యున్నాఁడు. ఇంకను "ప్రభ్రంశయాం యో నహుషం చకార" అను ప్రయోగాంతరము కుదురనే లేదు. భాషాపరిపాటిచేఁ బ్రయోగింపఁబడిన ప్రయోగము లిట్టి నియమములకు లొంగునా?

"అక్షాదూహిన్యా ముపసంఖ్యానమ్" అను వార్తికము, గుణమును వారించి 'అక్షౌహిణీ' అను వృద్ధిరూపమును సాధించుటకే పుట్టె నని తోఁపకపోదు. అట్లయ్యును అక్షోహిణీ అను రూపము సయితము కవిప్రయుక్త మగుటంజేసి 'అక్షశబ్ద మూహినీశబ్దముతో సమసించినపుడు మాత్రము పై వార్తికము ప్రవర్తించు' నని అక్షశబ్ద మూహశబ్దముతో సమసించినపిదప 'ఇని' ప్రత్యయము చేసినచో 'అక్షోహిణీ' అను గుణరూప మగు నని తత్త్వబోధినీకారుఁడు చెప్పెను. కాని వార్తికకారునకు 'అక్షోహిణీ' — అక్షౌహిణీ' అను రూపద్వయము సాధుత్వ ముపదేశించుతలంపే యున్నయెడల నాతఁ డావార్తికమును వైకల్పికముగా నుపదేశింపకుండునా?

మునిత్రయమువారి వచనములచే సాధ్యము కాని ప్రయోగము సాధువు కానేర దనియు, నెట్టి కవిప్రయోగ మైన సాధు వనిపించుకొనుటకు మునిత్రయమువారి వచనములకు లొంగితీరవలయు ననియు సంస్కృతవైయాకరణుల మనస్సున దృఢముగా నాటుకొని యుండుటచే వారికి రీతిని సూత్రములను సాగఁదీసి గాని, లేక వింతవింత యెత్తుల నెత్తి గాని, ఆయా మహాకవుల ప్రయోగములను లొంగినట్లు తోఁపించుటకు యత్నించుచు వచ్చి రని తోఁపక పోవునా?

వ్యాకరణకర్తలు శబ్దప్రపంచములోఁ గొన్ని కొన్నిటియందుఁ గల సాజాత్యములను బట్టి వానిని వేర్వేఱు తెగలుగా నేర్పఱిచి వానియందుఁ బ్రవర్తించు కార్యముల కనుగమములను సూత్రించు

చుందురు. సాకల్యముగా నట్టి యనుగమములకు భాష లొంగియుండ నేరదు. కావున నట్టి యనుగమములను బ్రయుక్తములందే ప్రవర్తింపఁజేయవలయును గాని, ఆ యనుగమములవలన నప్రయుక్తశబ్దములను సృజింపరాదు. మొదటమొదట సంస్కృతవైయాకరణుల సిద్ధాంత మిదియే యైనను క్రమక్రమముగా నిట్టి సిద్ధాంతము మాఱి వ్యాకరణసూత్రములచొప్పున నిరంకుశముగా శబ్దములను సృజించు నలవాటు చాలకాలము వ్యాపించినది. వ్యాకరణసూత్రములకు లక్ష్యములను జూపునపుడు ప్రయుక్తాప్రయుక్తతలను బాటించు ప్రయత్నమే యగపడదు. కావున నానాఁటికి వ్యాకరణముచే సాధించుటకు వీలుపడెడు రూపములెల్లఁ బ్రయోగయోగ్యములే యను సిద్ధాంతము దృఢపడినది.

"యథేష్టం నామధాతుషు" అను వార్తికమున యథేష్టమ్మని యున్నది గాన నామధాతువుల కెల్ల సన్నిమిత్తకద్విత్వము యథేష్టముగా సంభవింపవలసినదే యయ్యెను, "పుపుత్రీయిషతి, పుతిత్రీయిషతి, పుత్రీయియిషతి," అని యిట్లు భట్టోజీదీక్షితుఁ డుదాహరించినాడు. బోపదేవుఁడంతతోఁ దృప్తిపొందక "విధోర్యథేష్టం ద్విః..." అని సూత్రించి పై యుదాహరణములనే గాక "పుపుతిత్రీయియిషిషతి" అనిగూడ నుదాహరించెను. వైయాకరణు లుదాహరింప రైరి గాని యింకను బ్రస్తార వశమున నెన్నియేని రూపములను సృజించుట కాసూత్రము సమర్థమై యున్నది. ఇట్టి భాష యేమాత్రమును సహజము కాదనుటలో నెవ్వరును విప్రతిపన్నులు కాఁజాల రని నా నమ్మకము.

కొందఱు వైయాకరణు లీ విషయమున నెక్కుడు స్వాతంత్ర్యము నభిమానమూనిఁ పుపుతిత్రీయియిషిషతి వంటి ప్రయోగములు గూడ సహజములే యనియుఁ, బ్రయుక్తములే యనఁదగు ననియు, సంస్కృతశబ్దప్రపంచము నెల్ల సాకల్యముగాఁ బరిశీలించుట యశక్య మగుటం జేసి యట్టివి యప్రయుక్తము లనుట సాహసమనియు, వాదించుచు పస్పశాహ్నికమునందలి "సంతి వై శబ్దా అప్రయుక్తాః" మున్నగు భాష్య పంక్తుల నుదాహరింతురు.

ఇట్టివి శాస్త్రమునకు అప్రామాణ్యము రాకుండుటకై సత్యకాలపువారు కల్పించుకొన్న యుక్త్యాభాసములు కాని సద్యుక్తులు కాఁజాలవు. సంస్కృతభాష యెల్లలోకములందును నెల్ల ద్వీపములందును వ్యవహరింపఁబడునట్లు భాష్యకారుఁడు గాని, యింకెవ్వరు గాని, ఋజువుచేసి యున్నారా? ఋజువుచేయఁ గలరా? అది యటుండ నట్టి సంస్కృతశబ్దప్రపంచము నెల్ల మునిత్రయమువారు మాత్ర మెట్లు గ్రహింపఁగల్గిరో తెలియకున్నది. భాష్యకారుఁడే వేఱొకచో సంస్కృతశబ్దప్రపంచ ప్రతిపదపాఠమునకు దివ్యవర్షశతము చాలదయ్యె ననియు, నట్టియెడ నొకని యాయువు చాల దనుటలో వింతయేమున్న దనియుఁ జెప్పియుండెను. [చూడుడు — పస్పశాహ్నికము బృహస్పతి రింద్రాయదివ్యం వర్షసహస్రం శబ్దపారాయణం ప్రోవాచ అను మున్నగు వాక్యములు.]

ఈ విషయములను బాగుగాఁ బరిశీలించియే యశోబలపం డితుఁ డీ క్రిందరీతిని బ్రసంగించియున్నాఁడు. "ఆద్య ప్రకృతే రపి ప్రయోగానుసారిత్వ మేవ. తదుక్తం ధనంజయాచార్యైః- "వక్తా వాచస్పతి ర్యత్ర శ్రోతా శక్ర స్తథాపితౌ । శబ్దపారాయణస్యాంతం నగతౌ తత్ర కే వయం ॥ తథాపి కించి త్కస్మైచిత్ ప్రతిబోధాయ సూచితం । బోధయేత్కియ దుకిజ్ఞో మార్గవిత్సహ యాతి కిమ్? ప్రమాణ మకలంకస్య పూజ్యపాదస్య లక్షణమ్. అని. [చూ. అహో. 514 పు]

వైరితి కేతన, తన యాంధ్రభాషా భూషణమునఁ బేర్కొని యున్నాఁడు. తే. గీ. కంచి నెల్లూరు మఱి యోరుగ ల్లయోధ్య యనుపురంబులపై గంగ కరుగు మనిన । పగిది, నొకత్రోవఁ జూపెద బహుపథంబు । లాంధ్రభాషకుఁ గల వవి యరసికొనుఁడు.

మఱియుఁ బైరీతిని దుష్కరమే యగు భాషాప్రపంచాన్వేషణమును బ్రతిపారును చేయలేనంతమాత్రమునఁ దద్వ్యాకరణసాధితములైన-యప్రయుక్తము లనఁదగు-'పుపుతిత్రీయియిషిషతి' వంటి రూపముల నెల్లఁ బ్రయోగింపవలసినదేనా? ఇంక నిరంకుశముగా నెల్లధాతువుల నుండియు-క్విబంతములు - భావక్తాంతములు - ఘుఞంతములు మున్నగు వానిని బుట్టించి ప్రయోగింపవలసినదేనా? [బాలవ్యాకరణగుప్తార్థ ప్రకాశికాకారులు ఘుఞంత రాజశబ్దమును బుట్టించిరే.] ప్రయుక్తానా మేవేద మన్వాఖ్యాన మ్మని భాష్యకారుఁడే చెప్పియుండఁగాఁ-దత్సాధితరూపములు ప్రయుక్తము లని ఋజువుచేసికొను భారము వైయాకరణులయందే యున్నది కాదా? ఇంతయేల! పైరీతిని బ్రసంగించిన భాష్యకారుఁడే ప్రతివాదులు అప్రయుక్తములన్న వానిలోఁ గొన్నిటికిఁ బ్రయోగములు చూపి యవి యప్రయుక్తములు కావని ఋజువు చేసికొనెను. [చూడుడు- యేచాప్యేతే భవతాఽప్రయుక్తాః, మున్నగు పంక్తులు. పస్పశాహ్నికము.]

వ్యాకరణాభిమానము ముదిరిన కాలములోనివాఁ డయ్యు, నాంధ్రశబ్ద చింతామణికర్త యీవిషయమునఁ జాల మంచిమార్గమునే యనుసరించినాడు. భాష్యకారుఁ డీసందర్భమునఁ బ్రతివాదులు అప్రయుక్తము లని చూపినవానిలోఁ గొన్నిఁటికి వేదములోఁ బ్రయోగముం జూపి వాని ప్రయోగమున కభ్యనుజ్ఞ నిచ్చుట జూచి యదియు సరికాదని తలఁచి కాఁబోలును అప్రయుక్తములేగాక విరళప్రయుక్తములుగూడ నాంధ్రకావ్యములందుఁ బ్రయోగార్హములు కావని సిద్ధాంతము చేసినాడు:—

"విరళాన్ పేచో పాదిక శబ్దాన్ ప్రవ్యాహరంతు శబ్దజ్ఞాః
ఇహతు ప్రవ్యాహార్యం సంకేతిత సుప్రసిద్ధ మేవ పదమ్"

[చింతామణి]

వేయేల! పైరీతిని బ్రసంగించిన భాష్యకారుఁడే వ్యాకరణసూత్రముల నప్రయుక్తశబ్దముల సాధించుటలో నుపయోగింపరాదని "యథాలక్షణ మప్రయుక్తే" అని స్పష్టముగా వచించియున్నాఁడు. అప్రయుక్తశబ్దములవిషయమున లక్షణమును బ్రవర్తింపఁజేయరాదని యుద్దాని తాత్పర్యమై యున్నది. అట్లయినను పైభాష్యకారోక్తి అప్రయుక్తశబ్దములను వ్యాకరణముచొప్పున సాధించి గ్రహిం

పవలె నని వేఱొకయర్థమును గూడఁ గైయటుఁడు చెప్పియున్నాఁడు. కాని, యీ యర్థము సమంజసము కానేరదు. "ప్రయుక్తానా మేవేద మన్వాఖ్యానమ్" అని యిట్లు ప్రయుక్తముల స్వరూపమునే వ్యాకరణము సాధించునను స్వసిద్ధాంతమునకు విలక్షణముగా నప్రయుక్త శబ్దములను లక్షణముచొప్పున సాధించుకొనవలె నని భాష్యకర్త యెట్లు చెప్పియుండును? మఱియు గ్రంథాదిని భాష్యకారుఁడు ప్రతిజ్ఞచేసిన "అథ శబ్దానుశాసనమ్ * * * కేషాం శబ్దానాం, లౌకికానాం వైదికానాంచ" అను ద్వివిధశబ్దములును బ్రయుక్తవిషయకములే యని - "సిద్ధే శబ్దార్థసంబంధే లోకతః * * * వేదాన్నో వైదికాః శబ్దాః సిద్ధా లోకాచ్చ లౌకికాః, అనర్థం వ్యాకరణమ్" అను మొదలగు భాష్యకారోక్తులచే స్పష్టపడుచునే యున్నది. కావుననే "అష్టన ఆవిభక్తౌ" అను సూత్రపు శేఖరమునందును నీయర్థము నిరాకరింపఁబడినది. ఇట్లే హల్ జ్యాది సూత్రపు మనోరమా వ్యాఖ్యానమునందును, శబ్దరత్నమునందును హరిదీక్షితులచే నప్రయుక్త శబ్దములందు లక్షణమును బ్రవర్తింపఁజేయరా దనియే సిద్ధాంతము చేయఁబడెను.

ఇఁక మునిత్రయమువారి కాలములో సంస్కృతము వ్యవహారస్థమై యుండెడి దనియు, నందలి శిష్టవ్యవహారస్థభాషకును వాఙ్మయస్థభాషకును గూడ వారన్వాఖ్యానము చేసి యుండుటచేఁ దల్లక్షణసాధితములు వాఙ్మయప్రయుక్తములు కాకున్నను, వ్యవహారప్రయుక్తములై యుండునేమో యనుకొనుటకు బాధక మేమియు లే దనియు, నిప్పు డట్టి వ్యవహారము లేకుండుటచే నట్టి వ్యవహారప్రయుక్తతను జూపలేకుండుటవలన క్షతి లేదనియు, నక్కారణమున వానివిషయమున లక్ష్యమే ప్రమాణము కానోపు ననియుఁ జెప్పుటకు గొంత యవకాశ మగపడుచున్నది. కాని, మునిత్రయమువా రట్లు కేవలము ప్రయుక్తములకే లక్షణము చేసియుండలే దనియు, వ్యాకరణసాధితరూపములలో ననేకము లప్రయుక్తములు గూడఁ గలవనియు నట్టివానివిషయమున లక్షణమును బ్రవర్తింపఁజేయరాదనియు భాష్యకారుఁడే కంఠోక్తముగా "యథాలక్షణ మప్రయుక్తే" అని చెప్పియుండుటచేత పూర్వము వ్యవహారమునఁ బ్రయుక్తములై యుండునేమో యనుకొని వాఙ్మయమున కెక్కిన వ్యాకరణసాధితరూపములను సాధువులుగా నంగీకరించుట యుక్తము కాదుగదా. ఒకవేళ నవి యప్రయుక్తములయినఁగూడ నుండిన నుండవచ్చునుగదా.

సంస్కృత వైయాకరణులు పాణిన్యాదులకుఁ బ్రసాదించిన సర్వజ్ఞత, నన్నయాథర్వణుల కహోబలపతి ప్రసాదించిన సర్వజ్ఞత వంటిదే యన్న క్షతి లేదు. కాని యది వాస్తవమే యన్నచో నిఁక "యథోత్తరం మునీనాం ప్రామాణ్యమ్" అను మొదలగు సిద్ధాంతము లెట్లు పొసఁగును? సర్వజ్ఞుఁ డగువాని మాట యెన్నఁడైన నప్రమాణము కాదు గదా. ఉత్తరముని వాక్యమును బట్టి పూర్వమునివాక్య మప్రమాణ మగునపు డిఁక వానికి సర్వజ్ఞత్వ మెట్లు పొసఁగును? అష్టాధ్యాయికి లోఁగనిరూపములఁ గుదుర్చుటకై పుట్టిన వార్తికములను వృత్తికారాదుల "అంగగాత్రకంఠేభ్యో వక్తవ్యమ్" అను మొదలగువానికంటె విషయముల నుపదేశింపలేకుండ పాణిని సర్వజ్ఞతకు బాధకము కాదా? మఱియు సూత్రములలోని చకారాదుల కనుక్త సముచ్చయార్థకత్వమును గల్పించియు, వాశబ్దాదులకు వ్యవస్థిత వికల్పార్థకత్వమును గల్పించియు, యథేష్టవ్యవస్థలను జేసియు, యోగవిభాగము చేసి యథేష్టముగా నిష్టరూపసాధనమును జేసియు, వార్తికకారవృత్తికారాదులు పూరించిన విషయము లెల్లఁ బాణినిసూత్రములకు లోఁగినవే యని నిర్వహించుచు, పాణిన్యాచార్యులవారికిఁ గల్పించిన సర్వజ్ఞత్వమునకు భంగము రాకుండుటకై "సూత్రేష్వేవహి తత్సర్వం యద్వృత్తౌ యచ్చ వార్తికే" అను నొక వింత సిద్ధాంతము బయలువెడలదీసిరి. అట్టి సిద్ధాంతముయొక్క దౌర్బల్యమును విశదీకరించుటకై యిట దిఙ్మాత్రముగా నుదాహరించుచున్నాను.

"విభాషా ప్రకరణే తీయస్య ఙిత్సూపసంఖ్యానమ్" అను వార్తికము సూత్రకృదభిప్రేతమే యనియు 'విభాషాజసి' అను సూత్రమును యోగవిభాగము చేసికొని యీ యర్థమును సంపాదింపవలసిన దని మాత్రమే వార్తికతాత్పర్య మనియు, న్యాసాపరనామక కాశికావివరణపంజిక యను గ్రంథములో వ్రాయఁబడెను. విభాషా జసీత్యత్ర విభాషేతి యోగవిభాగః క్రియతే. తత్రచ సర్వాదీని ద్వంద్వ ఇతి చ నివృత్తమ్. తేన తీయస్య విభాషా సర్వనామసంజ్ఞా భవిష్యతీతి. నచైవ మతిప్రసంగః, యోగవిభాగా దిష్టసిద్ధేః నాపి విభాషా ద్వితీయా తృతీయాభ్యా మిత్యస్య వైయర్థ్యాపత్తిః ప్రపంచార్థత్వాత్. తతో జసీతి ద్వితీయో యోగః. అత్ర విభాషా గ్రహణం ద్వంద్వగ్రహణం చానువర్తతే" (1 అ. 1 పా. 36 సూ.) జస్ప్రత్యయాధారకార్యము చేయవలసినపుడు ద్వంద్వమందు సర్వనామసంజ్ఞ విభాష యని తెలుపుటకై 'విభాషాజసి' అని సూత్రించెనని భట్టోజిదీక్షితుఁడు జసాధారం యత్కార్యం శీభావాఖ్యం తత్ర కర్తవ్యే ద్వంద్వే ఉక్తసంజ్ఞా వా స్యాత్' అని మహాభాష్యానుసారముగా వృత్తిని రచించెను. న్యాసకారుల యర్థము భాష్యవిరుద్ధమగుటచేతనే యప్రమాణ మని దృఢముగాఁ జెప్పవచ్చును. సూత్రకర్త యీయర్థము నాఘ్రాణించియైన నుండలేదనుటయు స్పష్టము. సూత్రకర్తకే యిట్టి యాశయ మున్నయెడల 'విభాషా ద్వితీయాతృతీయాభ్యా' మను సూత్రమును 'విభాషాద్వితీయాతృతీయాభ్యామ్' అని యిట్లు పుంలింగములకుఁ గూడ సిద్ధించునట్లు సూత్రము చేసియుండును గదా! ఇట్లే గ్రామ్యపశుసంఘేష్వ తరుణేషు స్త్రీ (౧ అ. ౨ పా. 23 సూ.) నాసికోదరోష్ఠ జంఘాదంతకర్ణశృంగాచ్చ, అను మున్నగు స్థలములందును వింతవింత యర్థములు వ్రాయఁబడినవి. [స్థలసంకోచముచేత ఆయాగ్రంథభాగము లిందు ఉద్ధృతములు కాలేదు.]

ఇట్టులు వింతయర్థములు తీయుట పాణిన్యాచార్యులవారి సర్వజ్ఞత్వమును గాపాడుటకే గదా! ఆ పక్షమున నవోధకుఁ డని యెల్లవైయాకరణులు నొప్పుకొనుచున్న భాష్యకారుఁ డట్టి యర్థవిశేష మాసూత్రములకుఁ జేయఁజాలకుండుటచే నాయనయొక్క సర్వజ్ఞతను గోలుపోతి మని యీపక్షమువా రేట్లు తలంపకున్నారో

తెలియవచ్చున్నది. మఱియు నిట్టి రచనలవలననే వ్యాకరణము పరిపూర్ణమగు నన్నప్పుడు-ఒక్క చకారముతోనో, ఒక్క, వాశబ్దముతోనో, ఒక్క బహుళ శబ్దముతోనో, సూత్రములను రచించి దానితోనే వ్యాకరణశాస్త్రమునెల్ల సంగ్రహించుట గూడ మఱింత లఘువుగానుండును గదా! ఇదియును గాదేని—"కొన్ని కొన్ని శబ్దములకుఁ గొన్ని కొన్ని యెడలఁ గొన్ని కొన్ని కార్యము లగును!" అను నొకసూత్రముతో రచింపఁబడిన వ్యాకరణశాస్త్రముగూడఁ బరిపూర్ణమే యగు ననియుఁ, దత్కర్తగూడ వ్యాకరణవిషయముల నెల్లఁ జెప్పినవాఁడగు ననియు ననఁదగును గదా!!

మఱియుఁ బై వార్తికకార వృత్తికారాదులు పూరించిన విషయము లెల్లఁ పాణిన్యాచార్యులవా రెఱిఁగియెఱిఁగి ముందు పుట్టఁబోవు వార్తికకారాదులు పూరింతు రను విషయమును దివ్యదృష్టిచే నెఱిఁగి, యట్లా విషయములను జెప్పక విడిచియుండి రని చెప్పుచుఁ బాణిన్యాచార్యుల సర్వజ్ఞతను గాపాడు సంప్రదాయము నున్నది.

'నబహువ్రీహౌ' అను సూత్రపు వ్యాఖ్యానావసరమునమూలములోని 'యథోత్తరం మునీనాం ప్రామాణ్యమ్' అను పరిభాష నంగీకరించుచు వ్యాఖ్యానముచేసిన శేఖరకారుని 'యథోత్తరమితి-ఏతచ్చ ధిన్వికృణ్వ్యోరచ, ఇతి సూత్రే భాష్యే ధ్వనితమ్.' అను వాక్యములకు వ్యాఖ్యానము చేయుచు దీపకకారుఁడు "ధ్వనితమితి - తత్ర హి లోపవిధానేపి 'నధాతులోప' ఇతి సూత్రేణ 'ధినోతి' ఇత్యాదౌ గుణనిషేధే సిద్ధే కారాదేశవిధానం కిమర్థ మిత్యాశంక్య తత్ప్రత్యాఖ్యానపక్షే స్థానివద్భావాయ తద్విధాన మిత్యుక్తమ్. యది పూర్వముని రుత్తరమున్యభిప్రేతం న జానీయాత్తర్హి ప్రత్యాఖ్యానస్య భాష్యకృత్కృతత్వేన తత్రపక్షే తత్సిద్ధ్యర్థం సూత్రకారకృత మకారాదేశ విధాన మసంగతం స్యాదితి నిరుక్తమ్..."అత్రారుచిబీజంతు మహర్షీణాం సర్వజ్ఞత్వ భంగః - అతోఽస్మిన్ శాస్త్రే ఉత్తరముని తాత్పర్యానుసారే ణైవ పూర్వమునే స్తాత్పర్య మవధారణీయ మితిబోధ్యమ్" అని వివరించియున్నాఁడు. ఇట్టి యుక్తులతో సామాన్యముగా నెట్టివ్యాకరణమును బరిపూర్ణము కానేరదు. అనంత మగు భాష సమగ్రముగా నియమింపఁబడునన్న మాట యెంతమాత్రమును బొసఁగ నేరదు. అందును నొక్కని గ్రంథమే యట్లు నియమింపఁజాలు ననుట యింకను సరికాదు. అనేకమహాపండితులు పూరించుచువచ్చినను ఇంకను ననేక విషయములందు కొఱవడియే యున్నది. ఇంకను సంస్కృతభాష వ్యవహారభ్రష్టత నందియుండుటచే నద్దాని లక్షణ గ్రంథములందలి కొఱంతలంతగా నగపడవు. కాని, యాభాషయొక్క వ్యవహారస్థితి నెఱుఁగఁదగు కాలమునం దింకను వేనవేలు కొఱంతలందు గన్పట్టియుండు నని నా నమ్మకము. పూర్వు లనేకు లీ వాఙ్మయమును శోధించి లోపములను బూరించుచు వచ్చుచుండుటం జేసి యిపు డంతగా గొఱంతలు గన్పట్టవు. కాని కృత్తద్ధిత సమాస విషయములందును ఉణాదిప్రత్యయములందును నింకను దృష్టిలేక వైయాకరులు తీక్రింజిరీతిని వ్రాసియున్నారు.

"కృత్తద్ధితసమాసానా మభిధానం నియామకమ్,
లక్షణం త్వనభిజ్ఞానాం తదభిజ్ఞానసూచకమ్
సంజ్ఞానుధాతురూపాణి, ప్రత్యయాశ్చ తతఃపరే,
కార్యాద్విద్యాదనూబంధ, మేతచ్ఛాస్త్ర ముణాదిషు"

ఇంతియ గాక, వ్యాకరణములలోఁ జేర్కొనఁబడిన యాకృతిగణములును, బాహుళక విధానములును, ప్రామోవిధానములును, పృషోదరాదీని యథోపదిష్టమ్ అన్యత్రాపిచదృశ్యతే. అనువానివంటి విధానములును, శాస్త్రముయొక్క యపరిపూర్ణత నగ్గడింపఁజాలియే యున్నవి గదా! పైనిఁ జేర్కొన్న సంస్కృత వైయాకరణుల నమ్మకములు జూచియే యహోబలపండితుఁ డాంధ్రవ్యాకరణకర్త లగు నన్నయాథర్వణులకును ఋషిత్వము సర్వజ్ఞత్వము నున్నగువానిని సాధించి వారివాక్యములకే పరమ ప్రామాణ్యము నొసంగి వారిలక్షణములకు లొంగని తిక్కయజ్వాది మహాకవుల ప్రయోగములను గూడ నిరసింపసాగెను.

"నను - నెలఁతముద్దుమోము నెఱికురుల్ గుబ్బలు" ఇత్యాది ప్రయోగే వ్యసమాసేపి షష్ఠీ ద్వితీయాత్వైవ వర్తతే. తత్ర కిం మూల మితిచేత్ "మహాత్ములైన భూపతులయు విప్రముఖ్యులసభన్," "ఎవ్వనియేని ముఖాంశుబింబంబున నిత్యాద్యాచార్య వచన మేవ మూలమ్. ఏనిశబ్దప్రయోగే నైవాత్ర భిన్నతా స్పష్టీక్రియతే. తత్ర తద్వచనమహిమ్నైవ ద్రుతస్య లుగితిధ్యేయమ్. ....వస్తుతస్తు ఆచార్యప్రయుక్తస్యైవ తాదృశవాక్యస్య నిపాతన్యాయేన ప్రామాణ్యమస్త్వేషాంతు నైవ సాధుత్వ మిత్యనుసంధేయమ్. ......[అహో. 218 పుట.]

అగ్గలంబు నాయెదుట బాహుప్పలించి, పర్వము లేకయును రాహు భానుని బట్టెన్, తనతనువు రాహుసోమామృతంబు మ్రింగ, దిక్పాలతను వెత్తి తిరిపెంబు తనుతోన, ఇత్యాద్యాస్తిక్కయజ్వాది కవిప్రయోగాః అస్త్రియా మిత్యథర్వణవచనే స్త్రీవాచకవ్యతిరిక్తానా ముదంతానా మితి వ్యాఖ్యానా న్నత్వాదిభ్యో వువర్ణకవికల్పో విరుద్ధః. విద్యుత్సహస్రముల్ విలసిల్లె మఱి రాహు పర్వంబు లేకయ భాను బట్టె నిత్యాది ప్రయోగా చ్ఛబ్దశాసనస్యాపి వువర్ణవికల్పస్సమ్మత ఏవ అనుతాంస్త్రియా మిత్యుక్తే రాచార్యస్య మతేతు తన్వాదిభ్యో నేష్టఏవ వికల్పః. "జరత్కారు న్మదీయానుజు న్నితి తదుక్తే స్తస్మాత్తస్య సాధుత్వ మితి బోధ్యమ్" [అహో-296 పుట]

"నను సంస్కృత ప్రాకృతవ్యాకరణయో రార్షత్వేన భవతి ప్రామాణ్యమ్. నన్నయాథర్వణయో రిదానీంతనత్వేన కథం తత్ప్రణీతయో ర్వ్యాకరణయోః ప్రామాణ్యం స్యాత్. నాన్యృషేః కావ్యకరణచాతుర్యధుర్యత్వం సంభవ త్యేవ ఖలు. నాన్యృషిః కురుతే కావ్యమిత్యభియుక్తోక్తేః, అనితరసాధారణ వ్యాకరణనిర్మాణ పటుతయా పండితకవీంద్ర ప్రథమగణ్యత్వేనచ పరిప్రాప్తం సార్వజ్ఞ్యం తయో రధునాతనత్వ మాత్రేణ కథం నివార్యేత? అతఏవ బ్రహ్మదేవానాం పదవీః కవీనా మిత్యుపనిషదే వచనే పదజ్ఞస్య విశ్వైశ్వర్యభూతిసత్తా ప్రతిపాదితా". [అహో 110 పుట]

సంస్కృతవ్యాకరణ వాసనావాసితుఁ డగుటచే నహోబల పండితుఁడు, వైరీతిని నన్నయాథర్వణులకే పరమప్రామాణ్య మొసంగి వారికి సర్వజ్ఞత్వవిశిష్ట ఋషిత్వమును బ్రసాదించి వారి వ్యాకరణములకు లొంగిన ప్రయోగములు సాధువు లనియుఁ దక్కినవి యసాధువులనియు, వారి వ్యాకరణము లేగాక వారి ప్రబంధములలోని ప్రయోగములుగూడ వ్యాకరణములకు లొంగకున్నను బరమప్రమాణము లనియు నీరీతిని బ్రసంగించియున్నాఁడు. అహోబలపతియే గాక తత్పూర్వుఁ డగు నప్పకవియు నిట్టి యభిప్రాయమునే పొంది యుండెను:—

ఉ. ఆదిని శబ్దశాసన మహాకవి చెప్పిన భారతంబులో
నేది వచింపఁగాఁబడియె నెంమను దానినె కాని సూత్రసం
పాదన లేమిచేఁ దెనుఁగుపల్కు మఱొక్కటిగూర్చి చెప్పగా
రాదని ప్రాజ్ఞవాటి కవిరాజులుఁ డీనియమంబు చేసినన్.

కం. ఆమూఁడు పర్వములలో
నా మాన్యుఁడు నుడువు తెనుగు లరసికొని కృతుల్
దాము రచించిరి తిక్కను
ధీమణి మొదలైనతొంటి తెనుఁగు కవీంద్రుల్.

[అప్పకవీయము]

ఇది కేవలమును సత్యేతర మనుట కేమి సందియము? సంస్కృత వ్యాకరణ వాసనావశమున నే వికృతివివేక కారుఁడును గొందఱు సంస్కృత వైయాకరణులవలెనే యొకచో వ్యాకరణములకు లొంగని శబ్దము లపశబ్దము లనియు - శాస్త్రవిరోధము లేనపుడే ప్రయోగమునకుఁ బ్రామాణ్య మనియు, శాస్త్రప్రయోగములకు విరోధము గల్గినపుడు శాస్త్రమునకు ప్రామాణ్యము నంగీకరించి యా ప్రయోగమును నిరసింపవలసినదే యనియు సిద్ధాంతము చేసియున్నాడు. అట్టి సిద్ధాంతము నవలంబించియే యహోబలపండితుఁడును "ఆద్యుఁడు హిరణ్యగర్భునం దంతకంటె" నిత్యాది కవిపితా మహోద్యుక్తిస్తు నిర్మూలైవ. (అహో 315 పుట) "మధుకైటభారాతి మఱఁది రమ్మని పిల్చి పనిఁగొంట నీకుఁ బ్రాభవము గాదె" ఇత్యాది శ్రీనాథ వచనస్య ప్రామాదికత్వమే వేత్యవధేయమ్" అహో 499 పుట.] "సుతులఁ గనియెదు కొఱకు! నీవు ఘటించు కంటె" ఇత్యాదీనాం భాస్కరతిక్కయజ్వాది వచనానాం కిం మూల మితి వయం న విద్మః" [అహో 500 పుట.] అని యిట్లతిసాహసముగా జర్చించియున్నాఁడు. ఇట్టి ధోరణులను బట్టి చూచినపుడు వ్యాకరణములు ప్రయోగముల నాధారముగాఁ జేసికొని రచింపఁబడె నను మాటను మఱచి వ్యాకరణములనుండియే భాష పుట్టిన దను వెఱ్ఱి యభిప్రాయమును మన వైయాకరణులందిరని తోఁపకపోదు గదా.

సంస్కృత వైయాకరణులు కాళిదాసాది మహాకవుల కావ్యములలోని కొన్ని ప్రయోగములు వ్యాకరణములకు లొంగనపుడు వానిని బ్రామాదికము లనుమఁ జేయు సిద్ధాంతమే మన యీ తెనుఁగు వైయాకరణుల సిద్ధాంతమునకు మూలమై యున్నది. "త్రియంబకం సంయమినం దదర్శ" అను కాళిదాసుప్రయోగములోని త్రియంబక శబ్దము ప్రామాదిక మనియు నపశబ్ద మనియు వైయాకరణులు చెప్పుదురు. అట్లే-విమానకా "సుభ్రు కుతః పితుర్గృహే" అను కాళిదాసు ప్రయోగములోని సుభ్రు అను సంబుద్ధ్యంత మపశబ్ద మని చెప్పుదురు. కాళిదాసువంటి మహాపండితకవి మనపాటి 'ఇకోయణచి' నెఱుఁగకుండునా? అట్లే "అంబార్థనద్యోర్హ్రస్వః" అను సూత్రవిషయమును మాత్ర మెఱుఁగకుండు నా? అరయనరయ నట్టి మహాకవు లూరక యిట్టి యపశబ్దములను బ్రయోగించి యుండరనియు, వారు పూర్వ పూర్వ వాఙ్మయమును బాగుగఁ జదివి యందలి సత్ప్రయోగముల నాధారముగఁ జేసికొనియే వ్యాకరణములకు లొంగకున్నను, వానిని సరకు సేయక యట్లు ప్రయోగించియుందు రనియుఁ దోఁచుచున్నది. ఇంత యేల? కేవలము వ్యాకరణోదాహరణమునకు రచింపబడిన భట్టికావ్యమునందు సైతము "హా పితః క్వాసి హే సుభ్రు!" అను నిట్టి ప్రయోగముండుటయే యట్టి ప్రయోగముల సాధుత్వమునకును సమ్మూలకత్వమునకును ప్రబల నిదర్శనమై యున్నది.

మఱియుఁ గొందఱు సంస్కృత వైయాకరణులు సంస్కృత మహాకవుల ప్రయోగములు వ్యాకరణములకు లొంగనపు డవి యపశబ్దము లయ్యు, మహాకవి ప్రయుక్తము లగుటంజేసి, యెట్లైనో వాని నంగీకరింపవలయు ననుచు "మహాకవి ప్రయోగత్వాత్ కథంచి త్సోఢవ్యః" అని యిట్లంగీకరింతురు. గాని యట్టి వ్యాకరణ విరుద్ధ ప్రయోగము లాంధ్రమహాకవుల కావ్యములందు గన్పట్టునపుడు వాని నెంతమాత్రము నంగీకరింపరు. ఇదియు మిక్కిలి వింతగ నగపడుచున్నది. వారు సంస్కృతభాషయందు మంచి పాండిత్యము గలవారని వారి తత్సమపుఁ దెనుఁగువాడుకలు వేనోళ్ల నుద్ఘోషించుచుండఁగా, నట్టివారి ప్రయోగములకు సంస్కృతమహాకవుల కిచ్చు ప్రామాణ్య మేల యీయరావో తెలియకున్నది. వారికి సంస్కృతకవులకు లేని యాంధ్రభాషాజ్ఞాన మధికముగా నుండుట యిట్టి యప్రామాణ్యమునకు సాధకముగ నెంచుట యర్హమా?

"చ. అటఁ జని కాంచె భూమిసుతుఁ డంబరచుంబి శిరస్సరజ్ఝరీ
పటల ముహుర్ముహుర్లుఠ దభంగతరంగ మృదంగనిస్వన
స్ఫుటనటనానురూప పరిఫుల్ల కలాప కలాపిజాలముం
గటకచరత్కరేణు కరకంపితసాలము శీతశైలమున్"

అను నిట్టి నిరర్గళధారణఁ గవిత్వముఁ జెప్పఁగలుగు మహాకవిప్రయోగము ప్రామాణ్యము కాదఁట! అందుఁ దెనుఁగువిభక్తి యుండుటయే యాతని యప్రామాణ్యమునకు మూల మఁట! ఆ రీతిని సంస్కృత సమాసమును గూర్పఁజాలిన కవి యిఁక నా సమాసము తుదను సంస్కృత విభక్తి నిలుపఁజాల కుండునా? ఒకవేళ నట్టి పద్యమే—

"చ. అట నవిధానపశ్యదము కోంబరచుంబి శిరస్సర జ్ఝరీ,
పటల ముహుర్ముహుర్లుఠ దభంగతరంగమృదంగ నిస్వన
స్ఫుటనటనానురూప పరిఫుల్ల కలాపకలాపిజాలకం,
కటకచరత్కరేణు కరకంపితసాలక శీతభూధరమ్"

అని యిట్లు సంస్కృతవిభక్తులతో నున్నయెడలఁ బ్రమాణమే గదా! (ఇందు విభక్త్యాది విపరిణామమే ప్రస్తుత మగుటచే పూర్వోత్తరార్థ సమాసము పాటింపలేదు.)

"శా" వేదాభ్యాస పవిత్ర పూతరసనావిర్భూత భూరి స్తవా
పాద బ్రహ్మముఖౌఘ విఘ్నిత నవస్వర్గక్రియా కేళిచే......

ఇందలి "చే" అను తెనుఁగు విభక్తి తుదినుండుటచే నిది యప్రమాణ మగునఁట.

"శా" వేదాభ్యాస పవిత్ర పూతరసనావిర్భూత భూరి స్తవా
జిహ్వా బ్రహ్మముఖౌఘ విఘ్నిత నవస్వర్గ క్రియా కేళినా...

అని యిట్లు సంస్కృత విభక్తితో నున్నయెడల మాత్రమే యది ప్రమాణ మగునఁట! — "అహా ఏమివింత! బాగుగాఁ జూచుకొన కున్నారు గాని, మహాభాష్య కర్తయే "పృషోదరాదీని యథోపదిష్టమ్" అను సూత్రము భాష్యమున వ్యాకరణము శిష్టప్రయోగ మూలక మనియు శిష్టు లిట్టివా రను విషయమును దెలుపుటకు మాత్రమే యష్టాధ్యాయి యుపచరించును గాని సాకల్యముగా భాష నంతను నుపదేశింపఁజాల దనియును, వ్యాకరణములకు లొంగని ప్రయోగములు గ్రంథములో నగపడునపు డాగ్రంథములోని యితర ప్రయోగములు వ్యాకరణశుద్ధి నందియున్నట్లును, తద్గ్రంథకర్త పండితుఁ డైనట్లును సహృదయులకు తోఁచునేని యా వ్యాకరణ విరుద్ధ ప్రయోగములు కూడ సాధువులే యనియు, నాతఁడు వాని సాధుత్వము నరసియే ప్రయోగించి యుండుననియు నంగీకరింపవలసినదే యనియు సిద్ధాంతము చేసియున్నాఁడు.

"యది తర్హి శిష్టా శ్శబ్దేషు ప్రమాణం, కి మష్టాధ్యాయ్యా క్రియతే? శిష్టపరిజ్ఞానార్థాఽష్టాధ్యాయీ. కథం పున రష్టాధ్యాయ్యా శిష్టా శ్శక్యా విజ్ఞాతుమ్" అష్టాధ్యాయీ మధీయానోఽన్యం పశ్యత్యనధీయానమ్. యే ఽత్ర విహితా శ్శబ్దాః తాన్ ప్రయుంజానం సపశ్యతి నూన మస్య దైవానుగ్రహః స్వభావో వా, యోఽయం అష్టాధ్యాయీ మధీతే యే చాస్యాం విహితా శ్శబ్దా స్తాంశ్చ ప్రయుఙ్క్తే నూన మయ మన్యానపి జానాతీతి. ఏవ మేషా శిష్టజ్ఞానార్థాష్టాధ్యాయీతి [మహాభా. ౬ అ. 3 పా. 3 అహ్ని.]

పై గ్రంథమును బట్టి కేవల మవైయాకరణుఁ డయినను నే గ్రంథకర్త తన వాఙ్మయ పఠన జనిత సాహితినిబట్టి పరిశుద్ధ శబ్దములను బ్రయోగించునో యట్టివాని గ్రంథ మందలి వ్యాకరణములకు లొంగని ప్రయోగములు సైతము ప్రమాణీకరింపఁ దగినవే యని తేలుచున్నది. ఇట్టి స్థితిలో గ్రంథకర్త వ్యాకరణాభ్యాసము కలవాఁడని కూడ నాతని గ్రంథము చదివిన విమర్శకులకు విశదపడుచుండ నట్టి మహాకవికి మఱొకభాష వచ్చినంత మాత్రమున నెట్టుల ప్రామాణ్యము ప్రసక్త మగునో తెలియరా కున్నది. గ్రంథవిస్తరభీతిచేత నింతతో విరమించుచున్నాను గాని యింకను నిట్టివి పెక్కువిషయములు విమర్శింపఁదగి యున్నవి. వ్యాకరణము శబ్దతత్త్వశాస్త్ర మగుటం జేసి యందు వేదపురాణాదులందువలె నర్థవాద ప్రసంగములును నతాత్త్విక విషయములును నయౌక్తిక సిద్ధాంతములును నమానుష మాహాత్మ్యములును నుండుట యర్హము కాదు. ఒకవేళ పురాణయుగమున నప్పటి నాగరకత చొప్పున వెనుక నుదాహరించిన యట్టి విషయములు ప్రాచీనుల గ్రంథములలోఁ బ్రవేశించినను బ్రవేశింపఁగాక. పాశ్చాత్య నాగరకత ప్రబలిన యిక్కాలమునందుఁ గూడ నట్టి సిద్ధాంతములనే నమ్ముచు నిర్విచారణబుద్ధితోఁ జెప్పినదాని నెల్ల నంగీకరించుచుండుట యర్హమా? వ్యాకరణశాస్త్ర పఠనమువలనఁ బుణ్యము వచ్చునా? రాదా? అను పెనఁగులాట నటుండనిచ్చి మునిత్రయమువారి సర్వజ్ఞత్వమునకు భంగము కలుగకుండుటకై వైయాకరణులు పరిశ్రమచేసి రచించిన యతివిపుల శాస్త్రార్థ సముద్రమునందు మునిఁగి కాలమును గడపికొనక, భాషాస్వరూపమును సులువుగాఁ దెలిసికొనుటయే వ్యాకరణాభ్యాసమునకుఁ బరమప్రయోజన మనియెంచి వ్యాకరణశాస్త్రములోని యనుగమము లెంతవఱకు వాఙ్మయస్థ ప్రయోగములచే రూఢమూలములు కాఁగలవో యను మంచి విషయమును గ్రహించుటకు యత్నింతురు గాక.

గుణత్రయము

శిరిపి ఆంజనేయులు గారు

గీ. స్వాత్మగౌరవ మాత్మ విజ్ఞానగరిమ, మాశ్రమవశ మీగుణ త్రితయంబ సూవె,
నరున కమలజీవన విధానమ్ముఁ గఱపి, సార్వభౌమ పదమ్మును సంతరించు.

గీ. సార్వభౌమ పరాక్రమ సరణిచూడ, సారహీనం బదెంత! నిష్కామవృత్తి
నీ గుణత్రయమును దాల్చునేని నరుఁడు, తాన కోరక నాయకత్వము వహించు.

గీ. ధర్మమే విధాయక మగు తత్వ, మట్టి నియమ సూత్రానువర్తియై నెగడు నరుని
జ్ఞానమే జ్ఞాన, మద్దానఁ గలుగు ఫల మదెట్టిదైన, నతండు లెక్కింపఁబోఁడు.

ఆంధ్ర సారస్వతము

జంధ్యాల వేంకట శివకవులు

మన తెలుఁగుబాస లాతిబాసలవలె గాక కన సొంపు నింపు చక్కని యక్కరములును మృదుమధురములై విన నింపుఁ గూర్చు నజంతశబ్దములును గలిగి సులభోచ్చార్యమై నెగడుచున్నది. ఆంధ్రభాషయందు స్వరములకుఁ బ్రత్యేక సంజ్ఞలు గలవు. సంస్కృత కవనాభిజ్ఞు లయ్యును త్యాగరాజాదులు తెలుఁగుననే కృతులు సేయుటయు, దాక్షిణాత్యగాయకు లాంధ్రకీర్తనలనే తఱచు గానము సేయుటయుఁ జూడఁ ద్రిలింగభాష గీర్వాణాది సమస్తభాషలకన్న మార్దవముఁ గల్గున దని తెల్లము గాఁ గలదు. మన యాంధ్రభాషయం దనేకము గ్రంథరత్నము లున్నవి. వీనిలో మూఁడువంతు లితర భాషలనుండి యనువాదితములు. ప్రాచీనకావ్యములు చాలవఱకు సంస్కృతమునుండి యాంధ్రీకరింపఁబడినవి. ప్రస్తుతకవులు పల్వు రాంగ్లేయ, హిందీ, మరాటీ, వంగాది, భాషాగ్రంథముల కనువాదము సేయుచుండిరి. అనువాదకుఁడు సంపూర్ణకవిలక్షణములు గల్గువాఁడు గాకపోయినను యితరభాషాకవిరహస్యములను దెలుపుచు భాషకు మహోపకారి యగుచున్నాడు. తిక్కన, పోతనాది మహాకవు లనువాదకు లయ్యును, తమ కృతిరత్నములందు స్వతంత్రశక్తిని జూపి వన్నె కెక్కినారు. కవిబ్రహ్మ నిజహృదయకేదారంబున భావామృతసస్యములఁ బండించి రసికులకు విందు చేసినాడు. అద్వైతిభావనావశమునఁ దాను పరబ్రహ్మమగునటుల కవి భావనావశమున సర్వప్రపంచము తా నగును. ఏసమయమం దేయే స్థితిగతులయం దెట్టి రసపోషణమును గావింపవలయునో వాని నెల్లఁ జూపెట్టును. చిత్రకారుఁడు ప్రకృతిని జిత్రించి యద్భుతానందముల నొందించునటుల కవి స్వభావకల్పనలచే మెప్పువడయును. హేమంతమును వర్ణించుచోఁ దుషారబిందువులచే మేను తడసినటులనే యుండును. వసంతమును నుడువుచో నందనోద్యానమునఁ దాను విహరించునటులనే యుండును. కవి యజరామరుఁడై రసజ్ఞహృదయవీథుల నెల్లపుడు విహరించుచుండును. పురాతనాధునాతన ప్రపంచకము నాగరకతను జాటుచుఁ బ్రజల యుత్తమజీవనమునకుఁ గవులే కారణభూతులు. "ద్విత్రా ఏవ కవయః ద్విత్రాణ్యేవ కావ్యాని" యని యానందవర్ధనుఁడు వాక్రుచ్చినట్లు భాషాప్రపంచ మంతయుఁ గాలించిచూచిన కొలఁదిమంది సత్కవులును కొలఁదిగ సత్కావ్యములును జూపట్టును. వ్రాసిన వెల్లను కావ్యములు గావు. వ్రాయువా రెల్లరు కవులు గారు. కవి యౌచిత్యవిచారదక్షుఁడును దీర్ఘదర్శియు సల్లోభుఁడును సత్యవాక్కును రససిద్ధుఁడు నయ్యి యుండవలయును. దేశాటనము పూర్వకృతి విమర్శనమును సాధుదుర్జనచేష్టా పరిశీలనమును ధారణాశక్తియు కవివిజ్ఞానమునకు సాధనములు,

ఔచిత్యము

ఔచిత్యమే కావ్యమునకు జీవితము. వివిధాలంకారములు గాని మిథ్యాకల్పితగుణగణంబులు గాని యౌచిత్యహీన మగు కావ్యమునకు మృతకళేబరమునకుం బోలె వన్నెఁ గూర్పవు. ఉచితస్థానముల నెలకొల్పఁబడిన యలంకారములును, గుణములును, గృతికన్యను శోభాధన్యను గాఁ జేయును.

శ్లో॥ కంఠే మేఖలయా నితంబఫలకే తారేణ హారేణ వా
పాణౌ నూపురబంధనేన, చరణే కేయూరపాశేన వా
శౌర్యేణ ప్రణతే రిపౌ కరుణయా, నాయాంతి కే హాస్యతా
మౌచిత్యేన వినా రుచిం ప్రతనుతే నాలంకృతి ర్నో గుణాః.

అటుత వడ్డాణమును కటిప్రదేశమున ముక్తాహారమును, హస్తముల కందెలును, పాదములకు బాహుపురులును, వినతునిపైఁ బీరమును, అరిపైఁ గరుణయు, నవహాస్యతామూలకంబు లగునట్టులనే ఔచిత్యశూన్యంబులగు కావ్యములును భవ్యములు గావు. కాన నిట్టి యౌచిత్యానుభవమునకై కవి దేశకాలజ్ఞానమును లెస్సగ సంపాదింపవలయును. పూర్వకృతులను సవిమర్శముగఁ దిలకింపవలయును. హిమానీదూషితంబు లగు నైకోపాఖుండారామములు పరిణత ఫలనత శాఖాయుత చూతశోభితంబు లని వర్ణింపరాదు. హూణాంగనాముఖ హేమాంభోజంబు చికురభ్రమరలలితంబని నుడువరాదు. భాగీరథీ గ్రీష్మశోషితపయోధార యని పలుకఁ గూడదు. కమలాసనాసీనయై భృంగము సంగీతముఁ బాడుచున్న దనిగాని, కోయిల కూఁతలకు వెఱచి రాయంచలు మానసకాసారమున కరిగెననిగాని, శంకరుఁడు శరత్పయోధరగాత్రుఁ డనిగాని చెప్పుట యపహాస్యము. కాంతాకేశపాశమును మాలకాకి యీఁకెలతోఁ బోల్చుట యుచితమా? ధీరోదాత్తునకు లాఘవముఁ గూర్చుట న్యాయ్యమా? అస్యాది ప్రసంగోచితముగను వన్నెలును చిన్నెలును గలిగినదిగా నుండవలెను. పురాతనకావ్యము లాధునికకావ్యములట్లు కథాప్రధానములు గావు. ఔచిత్యప్రధానములు. కనుకనే తృతీయపథగామి యగు మురారిమహాకవి రామవాలిసంగ్రామమును ప్రత్యక్షముగఁ జూపినాఁడు. కాళిదాస మహాకవి పద్మపురాణమందలి కథను పుచ్చుకొని యభిజ్ఞానశాకుంతల మెంత మనోహరముగ వ్రాసినాఁడు. శకుంతలాదుష్యంతుల దాంపత్యధర్మముల నుపపాదించుటలో నౌచిత్యముఁ జక్కఁగఁ బోషించి మూర్తీభవించిన వారి ప్రేమ దేవతను గన్నులకుఁ గట్టినాఁడుగదా! ఇంతయేల? తిక్కన కవిబ్రహ్మ యౌచిత్యమును బాటించియే గదా భారతమును బలుచోట్ల మార్చి వ్రాసినాఁడు. కాన నాధునిక కవు లెల్లరు నిర్థకము లగు నవధానము లందును, ఆశుకవి, బాలకవిత్వాది

బిరుద సంపాదనము లందును మనసుఁ జొలనీయక పూర్వగ్రంథ పరిశీలనమునఁ దమ బుద్ధికిఁ బదనుపెట్టుచు దేశకాల జ్ఞాన సంపాదనమునఁ దమజ్ఞానము నినుమడింపఁ జేయుచు, మఱియుఁ దగిన సాధన సామగ్రితో నుత్తమ కావ్య నిర్మాణమునకుఁ గడఁగినచో, మన యాంధ్రభాషయందు బెక్కు లుత్తమము లగు స్వతంత్ర కావ్యములు బయలు వెడలును. ఇప్పుడు మన యాంధ్రులు - ఇంగ్లీషు బెంగాలీ మరాఠీ హిందీ మొదలగు భాషాగ్రంథములను తర్జుమా చేయుచున్నట్టులు అప్పుడు వారే మన యాంధ్రగ్రంథములను స్వభాషలోనికిఁ దర్జుమా చేసికొందురు.

కావ్యముల యుద్దేశము

కాళిదాస మహాకవి పద్మ విష్ణు వాయుపురాణము లందలి యంశములఁ బుచ్చుకొని రఘువంశమును, శైవపురాణ జ్ఞాన సంహిత యందలి యాశయమును గ్రహించి కుమారసంభవమును, పద్మపురాణ స్వర్గఖండమందలి కథాభాగముఁ దీసికొని యభిజ్ఞానశాకుంతలమును రచించెను. ఇటులనే పలువురు సంస్కృత కావ్యములను రచియించిరి. వీరి యుద్దేశము కథలను దెల్పుట కాదు. విజ్ఞేయాంశములను విననివారికిఁ గూడ నభిరుచిఁ గల్పించి యందములను చందములను చిత్రము లగు రీతులను నీతులను జేర్చి హృదయరంజకముగ నుపదేశించుటయే వీరి తలంపు. ఈ యాశయమునే కాళిదాసమహాకవి రఘువంశమున సూచించినాఁడు.

శ్లో. అథవా కృతవాగ్ద్వారే వంశేఽస్మిన్ పూర్వసూరిభిః
మణౌ వజ్రసముత్కీర్ణే సూత్రస్యేవాస్తి మే గతిః.

పురాణగాథలు వజ్రముచేఁ దొలిచివేయఁబడిన రత్నములు. తన కావ్య మాయంశముల నేకత్రఁ గూర్చి ధారణాయోగ్యముగాఁ జేయు సూత్రమని భావము. కావ్యప్రయోజనముఁ గూర్చి కావ్యప్రకాశకారుఁ డిటుల వక్కాణించినాఁడు.

శ్లో. కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే, కాంతాసమ్మితతయోపదేశయుజే.

కావ్యము కీర్తి నొసంగును. కీర్తిమంతు లుత్తమ లోకమున నుందురు. పురుషార్థములు బోధింపని కావ్యము లసత్కావ్యములుగఁ బరిగణించుటచే నుత్తమకావ్యములు పురుషార్థము లొసంగును. దేశకాలజ్ఞుఁ డగు కవిచే వ్రాయఁబడిన కావ్యము లోకవ్యవహారమును బోధింపుచు నమంగళములను బోఁగొట్టును. వెంటనే హృదయముఁ గఱఁగించి సుఖముఁ గూర్చును. మచ్చకంటులువలె వలయు నంశములను జెప్పకయే చెప్పును.

ధ్వని

పదగ్రహణము మాత్రమే ఫలముగా గలిగి ధ్వని విరహితంబు లగు కావ్యములు తాదృశము లగు కాంతానూపురంబుల వలె హృదయరంజకములు గావు.

*గీ. ధ్వనిరహితము పదగ్రహపరము నగుచు
కేళియందున మంజీర లీల దీర
నదములందున కావ్యమ్ము హృదయమునకు
శ్రవణమున కేని మోద మొసంగ లేదు.

"అవ్యంగ్య మవరం స్మృతమ్" మ్మని ఆలంకారికులు చెప్పినటుల నవ్యంగ్యములగు కావ్యము లధమములు. ఉత్తమ కావ్యములు ధ్వని ప్రధానములు.

మ. ఫలభారమ్మున నంగమెల్లఁ గరమున్ వంగెన్ జుమీ, యన్నిది
క్కుల సౌరభ్యము పర్వె, నైనను శ్వపాకుల్ నీపయిన్ గుండబో
చ్చెల నెల్లప్డుఁ దగుల్చుచుండు రను పొచ్చెంబొందు బాధించుచూ
తలతా! సత్ఫల వద్యు నిష్ఫలవుగా! తర్కింప నా నిందులన్.*

ఉ. రాజనిభాననా! సరసురాలవు, జబ్బుగ నల్లినా వదే
మే జడ? యింతకంటె వలెనే? వల నొప్ప బిగించి యల్లవే
యోజకురాల! వేఱె పని యున్నది; దోసము దోసమె మహా
రాజగు నట్టి యవ్విజయరాఘవు మై చిగురాకె కోమలీ!
(పూర్వుల చాటువు).

రసము

కావ్యమునకు జీవకళఁ దెచ్చునది రసమే. రసము లేక నాలుగు జల్లిపదము లల్లిన మాత్రాన నది కావ్యము గాదు. సత్కావ్యములు బహిరంత స్స్ఫురద్రస ప్రవాహముల నొప్పారు చుండును.

గీ. అంతరంబున గూఢమౌ యర్థములను
గోచరము సేయక ప్రసాద గుణము లేకఁ
దనరుచుండెడు కావ్యపదమ్ముల రస
మరయఁగా రసజ్ఞానంద కరము గాదు.

పండితపామరాది ప్రజలకే కాక, పిపీలికాది బ్రహ్మపర్యంతము గల జీవరాశికిని యా యా సమయములయం దంతరంగములు నార్ద్రములుగ గావించి సంతోషవార్ధియం దోలలాడఁ జేయుచు సహృదయ హృదయకుహరములనుండి వెల్లువగ ప్రవహించునదియే రసము.

కావ్యోపాత్తములు గాని యభినయోపదర్శితములు గాని విభావానుభావ సాత్త్విక వ్యభిచార భావములచే శ్రోతృప్రేక్షకాంతః కరణములకుఁ బరివర్తనముఁ గలిగించు రత్యాది స్థాయిభావమే రసము. ఉప్పుసంద్రమువలె స్థాయీభావము విరుద్ధావిరుద్ధ భావములచే మార్పుఁ జెందక, ఇతరభావముల కాత్మభావ మొసంగును.

చ. అసమశరోత్సవంబునఁ గ తాంశుకయౌ ప్రియుమాడ్కి నుల్లస
ద్రసముఁ జెలంగు వాణి ప్రమదం బొనగూర్చును శుద్ధయయ్యు. నీ
రస యగు వాణి యొకరము రాజదలంకృతియుక్త యయ్యు, మా
నసమున సాలభంజివలె నవ్యముదం బొనగూర్ప దేరికిన్.

రసావిస్ఫురణమునకు (ఉదాహరణము)

సీ. లలనాజనాపాంగ వలనావసదనంగ
తులనాభికాభంగ దోఃప్రసంగ
మలసానిలవిలోల దళసాసవ రసాల
ఫలపాదరశుకాల పనవిశాల

* ఉదాహృత పద్యములు మా రచించిన శృంగారసప్తశతి లోనివి. (వేం. శి.)

మలినీగరుడనీక మలినీకృత ధునీక
మలినీసుఖిత కోకకుల వధూక
మతికాంత సలతాంత లతికాంతర నితాంత
తతికాంతర ణతాంత సుతనుకాంత

వ. మకృతకామోద కురవకా వికలవకుల
ముకుళసకల వనాంతప్రమోదచలిత
కలిత కలకంఠకుల కంఠ కాకలీవి
భాసురము వొప్పు మధుమాస వాసరంబు. (వసుచరిత్ర.)

సరస కవిత్వము

మ. తమిఁ బూఁదీఁగెలఁదూఁగుటుయ్యేలలఁబంతాలాడుచుండూఁగునా
కోమలుంబ్రాయఁపుగబ్బిగుబ్బెతలయంఘ్రుల్ చక్కఁగాఁ జాఁగిమిం
టిమొగంబై చనుదెంచు తీవిఁ గనుఁగొంటే! దివ్యమానీంద్ర! నా
కమృగీనేత్రలమీఁదఁ గయ్యమునకుం గాల్ దాఁచులాగొప్పెడున్.
(కళా)

సీ. ఉష్మాన హోమాగ్ని నూఁద నొల్లఁడు గాని
విరహజ్వరార్తుఁడై వెచ్చ నూర్చు
సంధ్యకు బ్రార్థనాంజలి ఘటింపఁడు గాని
యెరఁగు నీర్ష్యాకషాయితల కర్థి
నాగమవాదంబు లాఁగా దనఁడు గాని
విటవాదములు తీర్చు వేగిలేచి
కంబుభృత్పాదోదకంబు గ్రోలఁడు గాని
యువతాధరసీధు వాని చొక్కుఁ

తే. బుణ్యచిహ్నంబు లఘునంబున ఘటింప
సిగ్గుపడుఁగాని కరనఖ శిఖరలిఖిత
జాత నూత్నక్షతాంకముల్ సమ్మతించు
నారజమువీరి యా దుర్విహారవారి.

ఉ. నాదు సహోదరుండు సుజనస్తవనీయనయప్రసక్తి, బ్ర
హ్మాదుల మెచ్చఁ, డే నతనియజ్ఞమునం గడుఁ బూజ్యురాలనై
వేది యలంకరింతు నని వేపురిలోపల నాడుకొందు నీ
వేదియు లేక సర్వగుణహీనుఁడవౌట యెఱుంగఁ దమ్ముఁడా.
(పాండురంగ మాహాత్మ్యము)

ఉ. ఏవనితల్ మముం దలఁప నేమిపనో? తమ రాఁడువారు గా
రో? వలపించు నేర్పెఱుఁగరో? తమ కౌఁగిటిలోన నుండఁగా
రా వదియేమిరా? విజయరామ యటం చిలు దూఱి బల్మిచేఁ
దీవరకత్తెనై వెనఁగి తీసుక వచ్చితినా? తలోదరీ! (చాటువు)

ఇట్లు రసము చిప్పిలునట్లు వ్రాయఁబడిన గ్రంథరాజములే పాఠకులను శ్రోతలను నెక్కువగ సంపాదించు కొనఁగలవు. అప్పుడే విద్యాదేవత శ్రోతల భావవీథులఁ బ్రవేశించి విముఖులనుఁ గూడ వెంబడించి, మంజుల నూపురశింజాధ్వనులనుఁ జేయుచు నవిద్యా నిద్ర నుండి మూఢులను సైతము మేల్కొల్పుచు నజ్ఞానాంధకార మగ్నులకు మంచిత్రోవఁ జూపఁగలదు. రసప్రాధాన్యమును గూర్చి ధ్వన్యాలోకమున నిట్లు చెప్పఁబడెను. "కవి నా ప్రబంధ ముపనిబధ్నతా సర్వాత్మనా రస పరతంత్రేణ భవితవ్యంతత్రేతివృత్తే యది రసాననుగుణాం స్థితిం పశ్యేత్తాం భంక్త్వాపి స్వతంత్ర రసానుగుణం కథాన్తర ముత్పాదయేత్. నహికవే రితివృత్త మాత్రనిర్వాహేణ కించిత్ప్రయోజనం, ఇతిహాసా దేవ తత్సిద్ధేః" ప్రబంధము వ్రాయుకవి యన్ని విధముల రసమునకు లోఁబడి యుండవలెను. ఇతివృత్తమునందు విరసంబగు విషయ మున్నను దానిని మార్చియైనను రసానుగుణంబుగ వ్రాయవలెను. కథా నిర్వహణ మాత్రమున కవి కేమియుఁ బ్రయోజనము లేదు. ఇతిహాసమునుండియే యది యలవడును గదా! యని భావము. ఇట్టి రసవత్తరము లైన గ్రంథముల నిర్మింపఁ దొరకొనుటయే గాక-ఆంధ్రమున నిదివఱకు వెలువడిన యుద్గ్రంథములను సదుద్దేశముతో విమర్శింప వలయును. ఉత్తమ కావ్యములకు ఔచిత్య

ఆవశ్యక గ్రంథములు

విమర్శన, రస వివేచన, ధ్వన్యర్థ స్ఫుటీకరణ పూర్వకముగ వ్యాఖ్యలు రచింపఁ జేయవలయును. క్షేమేంద్రుని యౌచిత్య విచారచర్చ సువృత్త తిలకము ధ్వన్యాలోకమువంటి గ్రంథములును, ఆంధ్ర భాషకు సంపూర్ణ వ్యాకరణమును. వెలువడవలయును ఆంధ్రభాషా ప్రాశస్త్యమును దెలుపు గ్రంథములను, ఇతరభాషలందు వ్రాయించి బుద్ధిమంతులు గల దేశములో వెల్లడిచేయుచు, నాంధ్రభాషా ప్రచారమచ్చటఁ గూడఁ జేయించుట ఉత్తర కాలక్షేమకర మనిమాతలంపు. మఱియు మన యాంధ్రాక్షరములలోఁ గొన్నిఁటికి అరవము బెంగాలి మొదలగు నక్షరముల పోలిక కలదు. తావత్తు, క్యావడి, క్రావడి మొదలగు వత్తులు బెంగాలీ వత్తులను బోలియుండును. ఇ, ఒ, ఖ, ఘ, చ, ఠ, ద, ధ, ల, మొదలగునవి మలయాళాక్షరములనుబోలినవి గూడ కలవు గాన నాంధ్రాక్షరముల కితరభాషా క్షరములతోఁ గల సంబంధమును దెలుపుచు నాంధ్రవర్ణోత్పత్తి యను గ్రంథమును సమర్థులు వ్రాయవలయును. శ్రీ సూర్యారాయనిఘంటువుచే నాంధ్ర శబ్దముల కొఱఁత దీరినది. ఈ గ్రంథమువలన నక్షరముల కొఱంతగూడఁ దీరగలదు. ఇట్టి యుద్గ్రంథములను వెలువరించి యాంధ్ర భాషను సమస్తాభ్యుదయ సమన్వితనుగా దిద్దుటకు భాషాభిమానులు పూనుకొనవలయు నని గోరుచున్నాము.

మోహినీ తైలము—వెంట్రుకలను పెంచి నిగనిగ లాడించును
స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తు॥ నూనెగల సీసా 1-కి రూ. 0-12-0
అమృతాంజనము డిపో, బొంబయి — మద్రాసు.

* ఛందోరహస్యదర్పణము: పద్యరచనావ్యవస్థ

గిడుగు వెంకటసీతాపతి గారు, బి. ఏ., ఎల్. టి

కోట్లకొలదిగా ఉన్న రాగములు 72 మేళకర్తల నుండి పుట్టినట్లు సంగీతశాస్త్రజ్ఞులు రాగ విభాగము చేసినారు. కోట్లకొలదిగా ఉన్న వృత్తములు 26 ఛందములనుండి పుట్టినట్లు ఛందశ్శాస్త్రజ్ఞులు వృత్తవిభాగము చేసినారు. అయితే, సంగీతశాస్త్రజ్ఞులు చేసిన రాగవిభాగమునకున్ను ఛందశ్శాస్త్రజ్ఞులు చేసిన వృత్తవిభాగమునకున్ను వ్యవస్థాసాదృశ్యము లేదు. ఒక్కొక్క మేళకర్తను బుట్టిన రాగములకు గల పరస్పర సంబంధము రాగమునకు జీవనమైన స్వరములను బట్టి ఉన్నది; గాని, ఒక్కొక్క ఛందమున పుట్టిన వృత్తములకు గల పరస్పర సంబంధము వృత్తములకు జీవనమైన నడకను (Rhythun) బట్టిలేదు. ఇందుకు నిదర్శనముగా ఒకటి చూడండి:—
29-వ మేళకర్త యైన ధీర శంకరాభరణమున బుట్టిన ఆరభి, బిలహరి, దేవగాంధారి మొదలయిన రాగము లన్నిటికిన్ని ఒక్కవిధమైన స్వరములే (అనగా షడ్జమము, చతుశ్రుతి రిషభము, అంతర్గాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్రుతి ధైవతము, కాకలినిషాదము) ఉండును. గాని,—మాటకు—పంక్తి యను పదియవ ఛందమున పుట్టిన వృత్తములకు నడక ఒక్కలాగుననే ఉండవలెనన్న నియమము లేదు. చూడండి :—

1. చంద్రవదన * సాయకాగ్నులన్ - (ఇది మూడు మాత్రలకు విరుగుతూ 'త్రిశ్ర' గతిని § నడుచును.)
2. నలగగ గాగాల్ * నాళీకాక్షా-(ఇది చతురస్రగతిని నడుచును.)
3. దీపింప నిది యొప్పు * దివ్యమై - (ఇది 5 మాత్రలకు విరుగుతూ ఖండ గతిని నడుచును.)
4. కంజాక్షున్ * కంబుగళున్ గీర్తించున్ - (ఇది 6 మాత్రలకు విరుగుతూ రూపకతాళమునకు సరిగా నడుచును.)
5. శైల విరతులు * సాగుచుండున్-(ఇది 3 + 4 = 7 మాత్రలకు విరుగుతూ మిశ్రగతిని నడుచును.)
6. గోత్ర విశ్రమము * గూడున్ శౌరి - (ఇది 8 మాత్రలకు విరుగుతూ ఆదితాళమునకు సరిగా నడుచును.)
7. కాలాగ్ని చంద్రుల్ * గల్గించు సంఖ్యన్ - (ఇది 5 + 4 = 9 మాత్రలకు విరుగుతూ సంకీర్ణగతిని నడుచును)
8. మహాశయుల్ * మహోన్నతుల్ ధరన్-(ఇది త్రిశ్రగతిని విలోమముగా నడుచును.) †
9. ఖగేంద్ర యానా * గజేంద్రపాణీ - (ఇది విలోమ చతురస్ర గతిని నడుచును.)
10. భజింతున్ నుతింతున్ * వాసుదేవున్ - (ఇది విలోమఖండ గతిని నడుచును.)

పై నుదాహరించిన వృత్తపాదము లన్నీ పదియవ ఛందమున బుట్టిన వృత్తముల పాదములే అయినా ఒక్కొక్కటి ఒక్కొక్కలాగున నడుచును.

అంతేకాదు, ఒక వృత్తములో ఉండవలసిన గణములు ఎన్ని విధములుగా నడిపించ వచ్చునో చూడండి:—

(1)	∪|	∪|	|||	|∪	మూడక్షరము లొకగణ మన్న సంప్రదాయ మనుసరించి అన్నిటను "రనస" గణములే ఉన్నవని చెప్పవలెనట.
(2)	∪|	∪|||	||∪		
(3)	∪|	∪||	|||	∪	
(4)	∪|	||	|||∪		

1. శౌరి ముద్దు పలుకు వినన్
   శౌరి మోము సొగసు గనన్ (3 + 3 + 3 + 3 మాత్రలు)
   శౌరి తోడ నెపుడు చనన్ = 12
   గోరు చుండు మదిని సదా.

2. శౌరి పాటలను వినుమా.
   శౌరి రూపమును గనుమా (3 + 5 + 4 = 12)
   శౌరి చెంతకును జనుమా
   శౌరి చిత్తమున నిడుమా.

3. శౌరి పాటలు వినుటకున్
   శౌరి రూపము గనుటకున్ 3 + 4; 3 + 2 = 12)
   శౌరి చెంతకు జనుటకున్
   గోరు చుందును మనమునన్.

4. న్యాయమా ప్రియ నడుపుమా
   ప్రేయసిన్ నను నడవిలో (5 + 2 + 5 = 12)
   బాయుదే! నిను వెతకుచున్
   రోయు దే? మది పగులగాన్

ఈ నాలుగున్ను భిన్నవృత్తముల వలె నడుచుచున్నా ప్రతి దానిలోను "రనస" గణములే ఉన్నవి; గనుక, ఇవి అన్నీ హాలముఖి వృత్తములే అన వలెను గదా! మూడక్షరముల కొకగణమన్న సంప్ర

---

* ఈ శీర్షిక క్రింద్ధ నేనిదివరకు "తెలుగు" అనే పత్రికలో 5, 6, 7, 8 సంచికలలో వ్రాసిన వ్యాసములు చూడండి.
§ త్రి * అస్ర=త్ర్యస్ర అని ఉండవలెను; గాని సంగీతపుస్తకములలో త్రిశ్ర అని ఉన్నది. గనుక వ్యవహారములో ఉన్నట్లే వ్రాసినాను.
† ఇది మృదంగ వాద్యములో ఎదురుదెబ్బవంటిది. రామ రామ రామ, అనునది అనులోమగతిని, 'రమా రమా రమా' అన్నది విలోమగతిని నడుచును.

దాయ ముండబట్టి, అన్నిటిను గణము లొకటే అని భ్రమ పుట్టు చున్నది; గాని నడకను బట్టి గణ విభజన మున్నయెడల, అట్టి భ్రమ కలుగదు.

ఇంకను ఒక్కలాగుననే కొన్ని పద్యములు నడిచినా పాద మందలి గణములున్ను, అక్షరముల సంఖ్యయున్ను మారిన వని వాటికి వివిధ నామములు పెట్టినారు. చూడండి:—

1. శౌరిం జూడన్ * సంతోషించున్ (8-వ ఛందము మొదటివృత్తము)
2. శౌరిని జూడన్ * సంతోషించున్ (9-వ ఛం. 7-వ ,,
3. శౌరిని జూడఁగ * సంతోషించున్ (10-వ ఛం. 55-వ ,,
4. శౌరిని జూడఁగ * సంతస మొందున్ (11-వ ఛం. 439-వ వృ.
5. శౌరిని జూడఁగ * సంతస మొదవున్ (12-వ ఛం. 1975-వ వృ.
6. సరసిజ నేత్రుని * సద్గుణ చరితున్ (13-వ ఛం. 3952-వ వృ.)
7. సరసిజ నయనుని * సద్గుణ చరితున్ (14-వ ఛం. 7935-వ వృ.)
8. సరసిజ నయనుని * సదమల చరితున్ (15-వ ఛం. 16384-వ వృ.)

ఇవి అన్నీ ఒక్కలాగుననే నడిచినా- భిన్నచ్ఛందోవృత్తపాద ము లని మన శాస్త్రమును బట్టి చెప్పవలసి వచ్చినది.

భిన్న భిన్నముగా నడిచే వృత్తములు ఒక్క ఛందము నుండే పుట్టుటయున్ను, ఏకరీతిగా నడిచే వృత్తములు వివిధచ్ఛందములనుండి పుట్టుటయున్ను, చూడఁగా వృత్తవిభాగము నడకను బట్టి లేదనుట స్పష్టము.

మూడక్షరము లొక గణముగా ఎన్నుటచేత గణనామముల బట్టి పద్యముల నడక తెలుసుకొనుట కష్టము. ఉత్పలమాలా చంపక మాలలున్ను, శార్దూల మత్తేభములున్ను, మానినీ కవిరాజవిరాజిత ములున్ను, ఏకరీతిగా నడిచినా, లాక్షణికులు పెట్టిన గణనామ ములను బట్టి, విశేషముగా భిన్నములైన వృత్తములవలె కనఁబడును. మానినికి ఏడు భగణములున్ను గురువున్ను గల వనిన్ని, కవిరాజ విరాజితమునకు ఒక నగణము, ఆరు జగణములు, లగము కలవనిన్నీ చెప్పిన యెడల, ఆ రెండు వృత్తములకు గల సామ్యము బోధపడదు. గాని, ఒక నలమున్ను, 6 భగణములున్ను గురువున్ను ఉన్నవని చెప్పిన యెడల, బోధపడఁగలదు. అంతేకాక, నడకను బట్టి గణవిభజన మేర్పడును.

పొత్తులెడఁ బాయుటను బోరసమ యంబునను
బొంగుచుఁ గురూద్వహుల నెల్లన్

ఈ లాగున అయిదు మాత్రల గణములైన భలములు కనబడు నట్లు గణ విభజనము చేయుట సహజముగా ఉండును; పద్యగమనము గుర్తించుటకు అనుకూలము బాగా నుండును. అంతేకాని—

భ జ స న భ
పొత్తులె డఁబా యు టను * బో రసమ యంబున
జ స న గగ
ను * బొంగు చుఁ గురూ ద్వహుల నెల్లన్

అని గణవిభజన చేయుటచేత మంగళమహాశ్రీవృత్త గమన మునకు సరిగా లక్షణము చెప్పలేదు. అంతే కాక, యతిస్థానములు గణముల నడుమ నుండునట్లు గణ విభజనము చేయుట సమంజసము కాదని నాయభిప్రాయము.

గణవిభజనము పద్యముల నడకను బట్టి చేసుకొనే సంప్రదా యము లేకపోవుటచేత, కొన్ని కొన్ని వృత్తములు చక్కగా నడి పించుటకు అవకాశ మున్నా, లక్షణకర్తలు తమ లక్ష్యలక్షణ పద్య ములు వ్రాయవలసినట్లు వ్రాసినారు కారు. అందుచేత చక్కని వృత్త ములు ప్రచారములోనికి వచ్చినవి కావు. ఇందునకు నిదర్శనముగా- గ్రంథవిస్తర భీతిచే - మూడు మాత్రమే చూపిస్తున్నాను:—

1 పాలాశదళము (దీనికే త్వరితగతి యని కూడా, పేరు కలదు)

అదనదనున హరినుతు * లమరు ధరఁ బాలా
శదళ మనఁ దనరుఁ గవి * జనులు వచియింపన్
బదునొకఁ డగు నెడ యతి * పదిలముగఁ జేరన్
గదియు నగణము లయిదు * గగముతుద నొందన్ (అప్పకవి)

ఇంతకంటె,

అయిదునము లొకగగము * నయిదయిదు మాత్రల్
లయఁజనును త్వరితగతి * లములు పది సాగన్
నియమమున వడియమర * నిలుచు శ్రుతి కింపై
కయితలను దనరునిది * ఖగతురగ శౌరీ.

అని లక్ష్య లక్షణపద్య మున్నయెడల పద్యగమనము వెంటనే పట్టు పడును.

2. విచికిలిత

ప్రవిలయ సమయమునను బద * పడి జలనిధి నడుమ స
ద్భువనములు కడుపున నిడుక * భుజగపతి శయనము పై
నవిరళమతిఁ గురుశువరదుఁ * డని విచికిలితఁ బదు మూఁ
డవ యెడ వడి యిరుకడియొక * లఘువుగము బలుకనగున్

(అప్పకవి)

ఇటువంటి లక్ష్య లక్షణ పద్యమునుబట్టి దీని నడక ఎట్లు తెలుసుకొగలము? ఇందులో 21 లఘువులున్ను చివరను గురువున్ను గలవు గనుక, తిశ్రగతిని సులభముగా నడిపింపవచ్చును. తిశ్రగతి గణములు:—హగణము,నగణము. 7 హగణములున్ను గురువున్ను గలది సుగంధి; 7 నగణములున్ను గురువున్ను గలది విచికిలిత; హగణ నగణ ములలో ఏవయినను 7 గణములున్ను గురువున్ను గలది ఉత్సాహము. విచికిలిత ఎట్లు చక్కగా నడుచునో చూడండి:—

మునుల వలపు, సబల బలము, * ముదిమి సొగసు, కలసిరుల్,
చెనటిహితము,విమమురుచియు, * చెఱలసుఖము,పగహితుల్,
తనివి త్రుమను, కపికిస్థిరత, * తమికి వెలుఁగు, సెగనగల్
శనికి సుకృతి, శిలలరసము, * సవతిచెలిమి, కలుగునే?

3. తురగము

ననన సజజగలు తిథివిరమ * ణంబగున్ దురగంబునన్
గనలుచు నగరముపయి విడిసిన * గాంచి తానొకరుండెదు
రొక్కనిదవులముఁ గొనిచనిగిరిగుహాఁ*గూర్కనాముచికుందు చే
తను యవనునిఁ బొరిగొనితనివను * ధన్గణింతును భూసురుల్.

దీని నడకతీరు కనుగొనుట శక్యమగునా? ఇదే— (అప్పకవి)

వనల యుగళము హాభము రగణము * నాల్గుపంక్తులనొప్పఁగా
దనరు విరమము నసలయుగళము * దాటఁగాఁ దురగంబునన్

అని ఉంటే, మత్తకోకిల, తరళ, కరిబృంహితమువలెనే తురగము కూడా మిశ్రగతిని నడుచునని సులభముగా బోధపడగలదు.

నడకనుబట్టి గణవిభాగము లేకపోవుటచేత గణములబట్టి పద్యములకూర్పు ఉండవలెనన్న నియమము ఏర్పడినది కాదు. వృత్తపాదముల గణవిభజనము అసందర్భముగా ఉండడముచేత కలిగిన అనర్థము కొందరు వ్రాస్తూయున్న జాత్యుపజాతి మొదలయిన దేశ్యపద్యములలో కనబడుచున్నది. ఈ దేశ్యపద్యములకు లక్షణము చెప్పినవారు నడకనుబట్టి వాటిలో ఉండవలసిన గణములనే పేర్కొన్నారు. అయితే నేమి? గణములబట్టి పదములకూర్పు వృత్తములతో పాటించలేదు గనుక దేశ్యపద్యములలో సయితము పాటింప నక్కరలేదన్న భ్రమ కలిగినది.

నాలుగుమాత్రల గణములైన నల, గగ, భ, జ, స గణములతో కంద ముండునంటే, చతురస్రగతిని పద్యము నడుచునని స్పష్టముగా కనిపిస్తూ యున్నది. గనుక, ఈదిగువనిచ్చిన పద్యములు కంద పద్యములవలె కనిపించుచున్నా నడకనుబట్టి కందములు కావని చెప్పవలసెను.

1. చిలుక పలుకు చెవిని బడిన
చెలియ పలికె ననుచు దలఁచి * చెలిని బిలువఁగా
చిలుక మఱలఁ బలికె నతని
చెలియపలుకు గా దటంచు * చెప్పునటులుగా.

ఇది తిశ్రగతిని నడుచును గనుక, గతిని అనుసరించి త్రిమాత్రాగణములుగా గణవిభజనము చేయవలెను; గాని, నాలుగుమాత్రల గణములుగా గణవిభజనము చేసి ఇది కందపద్య మనరాదు.

2. చెలిపలుకె యగు ననుచు నొక
చిలుక పలుకు విని మదిఁ దలఁచి నిలిచి కనఁగా
చెలి యెచట నున్నదని యా
చిలుక యొక తరువుపయి నిలి * చి చేసె రుతమున్

ఇది ఖండగతిని నడుచును; గనుక, కంద మనరాదు.

3. వనము నడుమను విశేషర
మణీయము లగు తరుల సు * మముల నెటులఁ జే
సెనో కద! యా బ్రహ్మ యని, క
డు నలరుచుండఁగ వసంతుఁ * డు పిలిచె నన్నున్.

ఇది కందమువలె కనబడును. గాని ఇందులో నడకకు నియమమేమీ కనబడదు. గనుక ఇది పద్యమా అని భ్రమకలుగజేస్యే గద్య అని చెప్పవలెను; గాని దీనిని కందమనరాదు. ఈలాగుననే మరియొక పద్యము చూడండి:—

ఒంటెకును సుందరత గేదె * కొడలి శుభ్ర
త ముసిఁడికిఁ దీపి కపికిఁ జి * త్తస్థిరత, వె
లుతురునకు బర్వు, కవికిఁ గ * లుములు, గులట
కును గృతజ్ఞత యాకాశ * కుసుమ మటులె

(ప్రచండచా. పు. 41)

ఇది తేటగీతి ఆకారమున మున్న గద్యముగాని పద్యము కాదు. దీనినడక ముళ్లపాదలు దాటుతూపోయే సొట్టవాని నడకవలె నున్నది.

దేశ్యపద్యములు మాత్రాగణయుతములు; గాని, వృత్తములు మాత్రాగణయుతములు కానక్కరలేదని కొందరియభిప్రాయము. గాని చక్కగానడిచే వృత్తములన్నీ మాత్రాగణయుతములనియే నావాదము. * మాత్రాగణయుతములు కాని వృత్తములు చక్కగా నడవకపోవుట చేతనే కోట్లకొలది వృత్తములున్నా అనేకములు ప్రచారములోనికి రాలేదు.

అయితే కొన్నివృత్తములు చక్కగానడుచును; మాత్రాగణ సంయుతములైనట్లు స్థూలదృష్టికి కనబడవు; ఏల యట్లు నడుచునో సులభముగా పట్టుపడదు; గాని, జాగ్రత్తగా విమర్శించి చూచిన యెడల వాటి నడకతీరునకు గల వ్యవస్థ బోధపడగలదు. ఇందు కొక నిదర్శనము:—ఉత్పలమాలా చంపకమాలా వృత్తములు చక్కగా నడుచుననుటకు సందేహము లేదు. స్థూలదృష్టికి సమానమాత్రాగణయుతములయినట్లు కనఁబడవు; గాని వాటి పాదములు చతురస్రగతి, తిశ్రజాతి త్రిపుటతాళమునకు సరిగా నడుచును. చూడండి:—

తిశ్రజాతి లఘువు	దెబ్బ ఊసి	దెబ్బ ఊసి
సందియమేల సర్వగుణ	సంపదఁ జూడఁగ	బాహుకుండు భూ

ఏదో ఒక తాళమునకు సరిగా నడచినా లయకు సులభముగా దొరకక, అప్రతిహతముగా సాగే-ఉత్పలమాలా చంపకమాలల వంటి వృత్తములు అనేకముగా లేవు. వీటిలో చక్కని నడక ఉన్నది. గనుక ఇటువంటివి ఇంకా కావలెను. శోధనకోసము నేను వ్రాసిన వాటిలో ఒకటి:—

"కవికాంత"

§శూరుఁడు వీర్యపరాక్రమోన్నతుఁడు సుశ్లోకుండు జనార్దనుండు కంసారి, మురాసురవైరి మాధవుఁడు సౌమ్యుండంచు వారిన్నుతింపఁగా

* నా వాదమును బలపరచినవారు బ్రహ్మశ్రీ బంకుపల్లి మల్లయశాస్త్రి గారు (పర్లాకిమిడి రాజావారి కాలేజీలో ప్రధాన సంస్కృతోపాధ్యాయులు.) వీరు పురాణము చదువుచు ప్రతిపద్యమున్ను లయకుగాని తాళమునకు గాని సరిగా పాడగలరు.

§ ఇది 22-వ ఛందమునందు 1412791-వ వృత్తము. నే నిప్పుడు క్రొత్తగా వ్రాసిన వృత్తము. గనుక రెండు మూడు సార్లు చదివితేనే కాని, పైవారికి దీనినడక వెంటనే పట్టుపడక పోవచ్చును. (పరిచితి లేక తొలిసారి చదివినప్పుడు ఉత్పలమాలాది వృత్తములను సయితము సంగీతవిద్వాంసులై చక్కగా నడిపించ లేరు.) అంతేకాక, పరిచితి గల వృత్తములవలె చదువబోయి నడువ దన్న భ్రమ పడవచ్చును. ఈ కవికాంతలో ప్రతిపాదము చతురస్రగతి, చతురస్రజాతి. త్రిపుటతాళమునకు సరిగా నడుచును. (అనగా క్రియకు నాలుగక్షరములు గల ఆదితాళము.)

'భారనమష్టగ' మునిచి విశ్వయతి * పాటింపన్ గవికాంత యాకృతిన్ సూరిజనస్తుత వృత్తమై తనరు * సాంపారన్ గవి చెప్పఁ గల్గినన్.

ఈవిషయములన్నీ జాగ్రత్తగా పరిశీలించి, ఎటువంటి ఛందో వ్యవస్థ ఏర్పడినయెడల పద్యరచన హృద్యముగా నుండగలదు? అనే విషయముగురించి ఆలోచింపగా, ఒకమార్గము స్ఫురించినది. దానిని గూర్చి విపులముగా వ్రాయుటకు అవకాశము చాలదు. గనుక నా యభిప్రాయములను సంగ్రహముగా తెలియజేస్తున్నాను.

1. గణప్రస్తారము

1. ద్విమాత్రాగణములు:— U గ; I I లలము

2. త్రిమాత్రాగణములు:— (త్రిశ్రగతిగణములు)

- I I I నగణము }
- U I గలము } ఇవి అనులోమమార్గమున నడుచును
- I U లగము—ఇది విలోమమార్గమున నడుచును

3. చతుర్మాత్రాగణములు:— (చతురస్రగతి గణములు)

- I I I I నలము }
- U I I భగణము } (అనులోమ)
- I I U సగణము }
- U U గగము }
- I U I—జగణము (విలోమ)

4. పంచమాత్రాగణములు:— (ఖండగతిగణములు)

- I I I I I నలలము }
- U I I I భలము }
- I I U I సలము } అనులోమ;
- I I I U నగము }
- U U I తగణము }
- U I U రగణము }
- I U I I జగణలఘువు } విలోమ
- I U U యగణము } విలోమ

5. షణ్మాత్రాగణములు:— (2 + 4 ; 4 + 2) రూపకతాళ గణములు

6. సప్తమాత్రాగణములు:—(మిశ్రగతిగణములు 3 + 4)

7. అష్టమాత్రాగణములు:—ఆదితాళగణములు(4 + 4;3 + 5)

8. నవమాత్రాగణములు:—సంకీర్ణగతి గణములు (5 + 4)

పై నుదాహరించిన 5,6,7,8 విభాగములలోని గణములు మొదటి 4 విభాగములనుంచి ఏర్పడును గనుక ఊహింపవచ్చును.

2. వివిధచ్ఛందములు :—వృత్తములు; పద్యములు.

1. త్రిమాత్రాగణచ్ఛందము, అనులోమ త్రిశ్రగతి వృత్తములు, పద్యములు :—

పాదమునకు రెండు మొదలు 8 గణముల వఱకు ఉండవచ్చును. వీటికి చివరను గురువు చేర్చవచ్చును. మానవచ్చును. గాని నాలుగు గణములకు తక్కువగా ఉండినయెడల విన సొంపుగా ఉండదు. రెండు గణములు గల పాదములు నాలుగు విధములుగా వ్రాయవచ్చును. ((1) UI, III; (2) UI, UI; (3) III UI; (4) III III). మూడు గణములు గల పాదములు 8 విధములుగా వ్రాయవచ్చును. ఎనిమిది గణములు గల పాదములు 2^8=256 విధములుగా వ్రాయవచ్చును; నాలుగుపాదములు ఒక్కలాగుననే ఉంచి వృత్తములు వ్రాయవలెనంటే 256 వృత్తములు వ్రాయవచ్చును; నాలుగు పాదములు నాలుగు విధములుగాను ఉంచి పద్యములను వ్రాయదలచినవారు 256^4=4294967296 విధము లయిన పద్యములు వ్రాయవచ్చును. ఈలాగున త్రిశ్రగతి వృత్తములు పద్యములు ఎన్నికోట్లు పుట్టునో చూడండి. అన్ని చక్కగా నడవగలవు.

ఇదివరకు లాక్షణికులు చెప్పిన విభూతి, భోగివిలసితము, భద్రకము, శ్యేని, సుగంధి, విచికిలిత, ఉత్సాహము, మదనదర్పణము మొదలైన వృత్తములు, పద్యములు అన్నీ త్రిశ్రగతి పద్యజాతిలో చేరును.

2. విలోమ త్రిశ్రగతి వృత్తములు. పద్యములు:-

నీటిలో I U లగములే ఉండును. రెండు మొదలు 8 వరకు గణములుంచి పాదములు కూర్చవచ్చును.

లక్ష్యములు :—

1. ఇదేయశిన్
మదాన్వితున్
సుదేవునిన్
వధించెదన్ (సునందనీ పరిణయము)

2. పంచచామరము (ఇదివఱ కున్నదే)

పరాత్పరున్ రమాపతిన్ భజించెదన్ మనంబునన్
(యతిస్థానము మార్చినాను)

3. అనులోమ విలోమగతులు కలిపి చెప్పవచ్చును.

1. వీను లలర వినం బడున్
2. నార దాది మౌని వరుల్
3. రామరామ హారేరామ రామరామ హారే హారే

చతుర్మాత్రాగణచ్ఛందము

పై ఛందమునకు చెప్పినట్లే అనులోమ విలోమ చతురస్రగతి గణములతో కోట్లకొలది వివిధములైన పద్యములు చెప్పవచ్చును.

1. పాదమునకు రెండుగణములు గలవి:—

రెండే గణములు, ఉండున్ దీనికి...
వసుదేవసుతున్ బొసగింపు మనన్...

2. మూడుగణములు గలవి:—

స్తోత్రము సేయగ నొప్పన్
ధాత్రిని భాగగ యుక్తిన్ (చిత్రపదము)

ఈలాగునే మాణవకము, మొదలయిన వున్నవి.

3. నాలుగు గణములు గలవి.—విద్యున్మాలా, మౌక్తికమాలా, కుసుమవిచిత్రము, ప్రమాణకలితా, మత్తా, చంపకమాలీ; రుగ్మవత్, వృత్తము లెన్నో ఉన్నవి.

ఈలాగుననే పాదమునకు 5, 6, 7, 8 గణము లుంచి చెప్పవచ్చును. మానిని, కవిరాజవిరాజితము మొదలయిన వాటిలో 7 గణములున్ను గురువున్ను కలవు. లక్ష్మి, సరసిజ, క్రౌంచపద, భాస్కరవిలసితము మొదలయిన వాటిలో పాదమునకు 8 చతు

ర్మాత్రాగణము లున్నవి. పై నుదాహరించిన జాతులలో చివరగణము లఘ్వంతమైతే గురువు చేర్చవచ్చును.

ఖగపతివాహా కపర్దిసుతా

విలోమగతిని నడిచే గణములు కలిసిన పాదములు:—

1. జగదేకదేవ * సజసాయుతమై
2. పరోజనయనా * జలోద్ధతగతిన్

కందపద్యములు మొదలయిన వాటిలో జగణములు కనబడును.

III పంచమాత్రాగణచ్ఛందము

అలసగతి, పద్మనాభము, మంగళమహాశ్రీ, లయగ్రాహి, లయవిభాతి మొదలయినవృత్తము లిదివరకు లాక్షణికులు చెప్పిన వున్నవి. ఇవిగాక పాదమునకు రెండు మొదలు ఎనిమిది గణములవరకు గణము లుంచి, కావలసినయెడల చివరనొకగురువు చేర్చి, కోట్లకొలది వివిధము లయిన వృత్తములు కల్పించి చెప్పవచ్చును. భుజంగప్రయాతమువంటి పద్యములు విలోమమార్గమున నడుచును. ఈలాగుననే పై నుదాహరించిన మాత్రాగణప్రస్తారముబట్టి కొన్ని ఛందములున్ను ఆ ఛందములలో బుట్టిన వృత్తపద్యములున్ను ప్రత్యేకముగా ఒక లక్షణగ్రంథము వ్రాసి వివరించి తెలియజేయవలయును గాని. ఒకవ్యాసమున స్పష్టముగా వ్రాయుట కష్టము.

పైని పేర్కొన్నవిగాక కొన్నికొన్ని మిశ్రమైనజాతులున్నవి. వాటిలో ద్విపద, తరువోజ, తేటగీతి, ఆటవెలది, సీసము ప్రచారములో నున్నవి. నన్నయకాలమువరకు మధ్యాక్కరలు ప్రచారములో నుండియుండును. గాని, (ఎర్రాప్రగడతప్ప) తర్వాతికవులు మధ్యాక్కరలు చెప్పినట్లు కనబడదు. వీటిఅన్నిటిలో సూర్యేంద్రగణము లుంటవి. అనగా, 3,4,5 మాత్రల గణములు అనేకవిధములుగా కలిసి వుంటవి. ఇదివరకు లాక్షణికులు చెప్పినవికాక, మరికొన్ని కల్పించవచ్చును. సుమారు ముప్పదిసంవత్సరముల క్రిందట కొక్కొండ వేంకటరత్నము పంతులుగారు వెండి, బంగారము మొదలయినపద్యములు చెప్పినారు; వాటిలో నడక చక్కగా వున్నదని చెప్పలేను; గాని, ఇప్పుడు కొందరు వ్రాస్తూవున్న "సాట్ట" పద్యములకంటె బాగానే వున్నవి. అయితే ఆదినములలో అన్ని విషయములందును నిరంకుశాధికారమునకు దాసులై ఆత్మగౌరవము సహజస్వాతంత్ర్యాభిలాష లేక యుండిరి గనుక పూండ్లరామకృష్ణయ్యవంటి పండితులకు క్రొత్త ప్రయత్నములు రుచింపలేదు. గురుజాడ అప్పారావుపంతులుగారు ముత్యాలసరములు వ్రాసినప్పుడు సయితము కొందరు పరిహసించినారు. ఇప్పుడు ఎందరెందరో వాటిని మెచ్చుకొంటున్నారు. పద్యముల నడక చెడినప్పుడు చూపించవచ్చును; ఎట్లు నడక బాగుపడెనో చెప్పవచ్చును; గాని, కొత్తపద్యములు వ్రాయకూడదని శాసించుట అటువంటి శాసనమును మన్నించుట, అవివేకము. అనర్థకము.

దేవకీ సుతుఁ డంత దేదీప్య మాన

అమర లోకంబు వేశ్యల మైన మాకు

ఇటువంటి పాదములు ద్విపదపాదములుగాను తేటగీతిపాదములుగాను గణవిభజన చేయవచ్చును. దానిని బట్టి ఈ పద్యములకు గల సంబంధము బోధపడగలదు.

పృథుఁడు విశ్వ కుఁడను * పేరిపుత్రునిఁ గాంచె
నతని కిఁ జని యించె * శార్ఙ్గిఁ డనఁగ

ఇటువంటి పాదములు సీసపద్య పాదములుగాను ఆటవెలది పాదములుగాను గణవిభజనము చేయవచ్చును. దాని బట్టి సీసములకు ఆటవెలదులకు గల సంబంధము బోధపడవచ్చును. అందుచేతనే నన్నయ సాధారణముగా ఆటవెలదులనే సీసములందు కూర్చినాడు.

ఈ సీసగీతాదుల నడకను గూర్చి విశేషము వ్రాయుట కవకాశము లేదు. గాని, ఒక్కవిషయము సూచనగా మాత్రము తెలియజేస్తున్నాను. ఈ సీసాదులలోని ఇంద్రగణములు అయిదు మాత్రలు గలవయినప్పు డున్న సొగసు - నాలుగు మాత్రలు గల వయినప్పుడు కనబడదు. అందుచేతనే కన్నడమువారు అయిదుమాత్రల విష్ణుగణములనే సీసాదులం దుండవలెనన్నారు. మన తెలుగు లాక్షణికులు కూడా సర్వలఘు సీసములందు మాత్రము అయిదు మాత్రల గణములు కావలెనన్నారు.

"మందార మకరంద మాధుర్యమును గ్రోలు
మధుపంబు వోవునే మదనములకు"

ఇటువంటి పద్యపాదములు చక్కగా నడిచినట్లు "శ్రీసరి మీఁఱంగ భాసురతఁ దగంగఁ గేసరి కేసరి కేసరి యను" ఇటువంటి సీసపద్య పాదములు నడవవు.

ఇంద్రగణములలో చెప్పకపోయినా, భలము, నలలము సీసాదులలో చక్కగా నడుచును. చూడండి:—

ద్విపద. సీతపై శ్రీరామ * చంద్రునకు ప్రేమ
సీతకును శ్రీరామ * చంద్రుపై గలదు.

సీ. పా. నిను వినుతి సేయుదురు * సనకాది మునివరులు
నీపేరు మధురమై * నిలిచియుండు.

3, 4, 5 మాత్రల గణములు అనేకవిధములుగా కూర్చి క్రొత్త క్రొత్త పద్యము లెట్లు కూర్పదగునో చూడండి:—

1. చందమామ రావే * జాబిల్లి రావే } 33454
అందమైన బంతిపువ్వ * ఆడుకోను తేవే } 3333334

2. తెలివి మాలిన మిడుత * దీపంబునన్ జచ్చు
తెలివి మాలిన చేప * వలలోన జిక్కు
జ్ఞానసంపద గలిగి * మానవుం డయ్యయో
మోహ వల్లులఁ జిక్కి * మోసపోవు

(1)	3 4 3 + 5 5	5 5 5 5	20
(2)	3 4 3 + 5 3	5 5 5 3	18
(3)	3 4 3 + 5 5	5 5 5 5	20
(4)	3 4 3 + 3 3	5 5 3 3	16

౩. సౌందర్య సార సముదాయ మునకామె *
సదనమే యైయుండు ; కాకయున్న,
లాలిత్య నిధికి నధిదేవతయొ ; కాక *
మాలతీ కాంత సామాన్యురాలె ?

(1)	5 3 5 5	= 18
(2)	5 5 3 3	= 16
(3)	5 3 5 5	= 18
(4)	5 5 3 3	= 16

యతిప్రాసములు, అక్షరమైత్రులు, శబ్దాలంకారములు మొదలయినవి కవుల స్వాతంత్ర్యమునకు విడిచిపెట్టవలసిన విషయములే కాని నిరంకుశాధికారము వహించి లాక్షణికులు శాసించరాదు. అయినా, తమ ఇష్టానిష్టములను అభిప్రాయములను తెలియజేయవచ్చును.

విశ్రమస్థానములను బట్టి ఏర్పడిన పాదఖండములు ఉద్దిష్ట మాత్రాగణ సంయుతములై ఉన్నయెడల, పద్యములు శ్రుతి రంజకములుగా ఉండగలవు. ఇందుకు నిదర్శనముగా ఒకటి చూడండి:—

"క్ష్మాహారంబు మనయత * స్కంబుల్ చెంది * మనును నందంబై" (అప్పకవి).

ఇది నాలుగేసి మాత్రలకు విరుగుతూ నడవవలసిన వృత్తము. గనుక,

"క్ష్మాహారంబులు మధురంబయ్యెన్ * మైత్రులు యతులన్ * గూర్పన్. అని చెప్పవచ్చును; లేదా,

క్ష్మాహారంబున చరణంబుల్ * మాత్రాగణముల శ్రావ్యంబుల్ అని పాదమధ్యమందు వడి పాటించి చరణములు చక్కగా నడిపించవచ్చును. ఒకపాదమున ఒకచోటను, మఱియొక పాదమున మఱియొకచోటను, కవి తనమనోభావముల ననుసరించి రసోచితముగా వడి మార్చవచ్చును.

రసజ్ఞు లయిన విద్యావంతుల కొక మనవి :—

ఇదివరకు లాక్షణికులు చెప్పిన వృత్తలక్షణములు నాకు తృప్తికరములు కాకపోవుటచేతను, ఇదివరకున్న గణప్రస్తారము ననుసరించి చెప్పిన వృత్తములు అనేకము ప్రచారము లోనికి వచ్చుటకు అనుకూలములు కాక పోవుటచేతను, ఛందోరహస్యములు కొన్ని తెలుసుకొని, పద్యరచనా వ్యవస్థ ఎట్లుండినయెడల పద్యములు హృద్యముగా నుండును? అన్న విషయముల గురించి నాకు శక్యమైనంత వరకు ఆలోచించి వ్రాసినాను. ఈ ఉద్యమము వల్ల మేలు కలిగితే కలుగవచ్చును. గాని కీడు ఎంతమాత్రము కలుగ కూడదు. గనుక ఈ ఛందోవిషయములు ఉత్సాహముతో విమర్శిస్తూ ఉన్న విద్యావంతులు వీటినిగురించి తమ అభిప్రాయములను ఉపదేశములను తెలియజేతురు గాక !

ఓటుపాట

రా. చెన్నరాయశ్రేష్ఠిగారు

౧. ఓటునివ్వ నెందుబోకురా - వద్దురా
గోటిపనికి గొడ్డెలేలరా
సాటివారు నవ్వపేట
పేటదిరిగి సరిగెవల్లె
వాటువేసి నీటుజెంది
పాటబాడి వోటరనుచు
పాటుగాని మాటచెప్పి
కూటమట్టి కొట్టుకొనకు. ఓటు.

౨. యెందుగన్న నేమి లేదురా - రాజులీ
భండకంబు పెట్టినారురా
అందుబోయి నట్టివారు
యెందుకైన పనికిరారు
భండనంబుచేసి గొప్ప
నొందగోరి విఱ్ఱవీగి
వందకైవ నొక్కమాట
అందలేరు పొందలేరు. ఓటు.

౩. అమృతసరపు క్రౌర్య మెన్నరా-యెంచగా
నఘమనంబుతోడ జూడరా
రమణులనక బాలులనక
సమగుణంబు లేక ఘోర
కమనురీతి వృద్ధజనుల
ప్రమదమునను గాల్చినట్టి
యమునిబోలు డైరు
తప్పు నేమిజేసె జూడు. ఓటు.

౪. మనకు నేమి ఫలము లేదురా - ఓటునివ్వ
పనికిరాదు లాభమేమిరా
మనము జేసినట్టి పనికి
తనకలాడకాను ముందు
మనల బ్రతుకనీరు వారు
ఘనముగాను పన్నులెక్క
తనకుతాను ముప్పుదెచ్చు
కొనుచున్నటన్న సామితోను. ఓటు.

౫. పూరమన్న మేలుజూడరా - పౌరముప్ప
దారు వత్సరముల నుండిరా
ఘోరకష్టములను బొంది
దారితెచ్చి యున్నవారు
శ్రీరమేశు బోలు గాంధి
గారు వారి మదికి నెదురు
దూరి భూర్తిలేని సాధి
కారమునకు చేరవలదు. ఓటు.

౬. నాకు ఓటు నివ్వమంచును - యెందరో
మూకులాడి చత్తుమంచును
లేఖలంపి దిమ్మతిరిగి
లోకబంధు లనుచు జెప్పి
మూకలైన మనల నూతి
లోకి ద్రోసి పత్రికల న
నేకములగ బంపి బంపి
దేశమునకు గీడుదెత్తు. ఓటు.

Mr. M. Durga Saukar

మాచిరాజు దుర్గాశంకర్ గారు
నాగపూరు

Mr. G. Ramaswamy

గొట్టిపాటి రామస్వామి గారు నాగపూరు

Mr. M. Bhawani Saukar

మాచిరాజు భవానీశంకరు గారు
నాగపూరు

Mr. Moturu Aukineedoo

మోటూరు అంకినీడు గారు

Mr. K. Venkatachalapathiah

కా. వెంకటాచలపతయ్య గారు

Mr. J. Veeraswamy Naidu

జంపా వీరాస్వామినాయుడు గారు

Late Mr. P. Venkataswamy Chetty

కీ॥ శే॥ పాతాళం
వేంకటస్వామి శ్రేష్ఠిగారు

Mr. Bomma Ratnam Chetty Garu, Ellore

బొమ్మా రత్నం శ్రేష్ఠిగారు. ఏలూరు

Mr. D. Venkataswamy Gupta

దోమా వేంకటస్వామి గుప్తగారు

Mr. V. Venkata Subbaraya Chetty

ఊటుకూరు వేంకటసుబ్బారాయ శ్రేష్ఠిగారు

Mr. V. Kotilingam Chetty
Vetapalem

ఊటుకూరు కోటిలింగం శ్రేష్ఠిగారు
వేటపాలెము

Late Venkataswamy Chetty Garu
Vetapalem

కీ॥ శే॥ ఊటుకూరు వేంకటస్వామి
శ్రేష్ఠిగారు, వేటపాలెము

యక్షగానములు — లేక, జక్కులపాటలు

పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు - కావ్యవ్యాకరణతీర్థులు

సరస్వతీ పవిత్రాణాం జాతి స్తత్ర న దేహినాం, వ్యాసస్పర్థి కులాలో భూ ద్యద్ద్రోణో భారతే కవిః — అని రాజశేఖరమహాకవి చెప్పిన సుభాషితము కలదు. "సరస్వతీపవిత్రు లగు దేహులకు — అనఁగా సరస్వతీదేవి యనుగ్రహమునకుఁ బాత్రము లైన మానవులకు — జాతి యంత ప్రాముఖ్యము కాదు. ఎట్లనఁగా, భరతఖండమునం దున్న ద్రోణుఁ డను కవి జాతినిబట్టి కుమ్మరి యైనను, సమస్త వేదవేదాంగములను సాకల్యముగా నధిగమించి వేదవ్యాసుఁ డను బిరుదము నొంది భారత మను పేరితో పంచమవేదమును రచించిన వ్యాసమహర్షితో కవిత్వవిషయమున స్పర్ధచేయువాఁడుగ నయ్యెను." — అని పై సుభాషితమునకు తాత్పర్యము. ప్రస్తుతము ఈ వ్యాసమున చర్చింపఁబోవుచున్న యక్షగానముల విషయమున మనము ఈ పై సుభాషితపు టర్థమును ఆదర్శముగా నుంచుకొనవలెను.

ఆంధ్రవాఙ్మయము తొలిరూపము యక్షగానములు

ఆంధ్రవాఙ్మయము చిరప్రవర్ధమాన మగు రసాలముతోఁ బోల్పఁదగి యున్నది. ఈరసాలమునకు మధ్యకాలమునందు ప్రతిభానిధులును ప్రాభవోపేంద్రులును నగు పండితోత్తములును ప్రభువతంసులును పోషకత్వమును వహించి సర్వాంగపరిపూర్ణతను సర్వాభరణభూషితతను నెఱవేర్పఁ గలిగినను, రసాలపు ప్రాదుర్భావకాలము నుండి — స్వార్థరహితబుద్ధులై యగణ్యములును అనివార్యములును నగు ననేకకష్టనిష్ఠురములకు లోనయ్యును బాలారిష్టాది బాధలు వొరయకుండ నవ్యత నిసుమంతయైన నొందనీయక, సౌకుమార్యమును దొఱఁగనీక అప్రమత్తులై అహర్నిశమును తత్పరిరక్షణాత్తమతులై పెంచి పోషించి కలయంతలో గౌరవించి పిదప నద్దానిని సమర్థులగు పండితప్రభువుల కరపల్లవముల నర్పించి కృతార్థులైన మన జక్కుల (యక్షులని వీరిపేరును మనవారు సంస్కరించినారు.) వాఙ్మయమును గుఱించి చర్చించుకొనుట మనము నిర్వహింపవలసిన ధర్మములలో నొక్కటియని నాభావము. ఇందుల కంగీకరింపని యాంధ్రవాఙ్మయవేత్తలు నుందురా ? ఆంధ్రదేశమునందలి విద్యావివేకఘను లగు ప్రాచీనజాతుల వారిలో జక్కులు బవినీడులు మున్నగువారు మిక్కిలి ప్రాచీనులు. వీరు మంచి మేధావులును సంగీతసాహిత్యముల సారము నెఱిఁగినవారలు మాత్రమే గాక చిత్రకళాకౌశలమునందును నద్వితీయులని పేరొందినవారు. ఇంతవఱకును మన జక్కులు తొలుదొలుత విజ్ఞానపూర్ణ మగు జాతికి చేరినవారై సంగీతసాహిత్యములను అభివృద్ధి చేసినారు. కాని కాలవశమున భారతవర్షమునందలి తక్కిన జాతులవలెనే, వీరిలోను - ఉన్నతి ఆదర్శము శుచిశీలములు వంశానుస్మృత ధర్మములు మున్నగునవి నశించి, ఆస్థానమునందు స్వజాతివిస్మరత్వము శీలభ్రంశత అవనతి మున్నగునవి ప్రవేశించినవి. తోడనే వా రథఃపతితులైరి. ఆంధ్రదేశమునందు ప్రాచీనకళాకౌశల్యమును వెలువరింపఁ జాలిన స్మరణచిహ్నము లేవైన వాఙ్మయరూపమున నున్నవని మనము తలంతుమేని అద్యాపి జక్కుల పాటలును జక్కుల యాటలును జక్కుల చిత్రకళాకౌశలములును మాత్రమే యగును కాని వేఱు గావు. మన కిపుడు లభ్యమైనంతవఱకుఁ గల యక్షగానవాఙ్మయమును విమర్శించికొన్నచో, ఈ విషయములకు తగినంతటి యాధారములు లభ్యములు కాగలవు. కాని ప్రకృతము స్థాలీపులాకన్యాయమున వారి ప్రాచీనస్థితిని మిగుల సంగ్రహముగాఁ బ్రదర్శింపఁగలిగిన ఒకటి రెం డుదాహరణముల నిచ్చుచున్నాను :—

సీ. కోణాగ్రసంఘర్ష ఘుమఘుమధ్వని తార
  కంఠస్వరంబుతో గారవింప
మసిబొట్టుబోనాన నసలుకొల్పిన కన్ను
  కొడుపుచేఁ దాటించు నెడపఁ దడప
శ్రుతికి నుత్కర్షంబుఁ జూపంగవలయుచోఁ
  జెవిత్రాడు బిగియించు జీవగఱ్ఱ
గిలుక్కు గిలుక్కున మ్రోయు కింకిణీగుచ్ఛంబు
  తాళమానంబుతో మేళవింప

తే. రాగమునుండి లంఘించు రాగమునకు
సురుమయూరుద్వయంబుపై నొత్తిగిల్లి
కామవల్లీ మహాలక్ష్మి కైటభారి
వలపుఁ బాడుచు వచ్చె జక్కులపురంధ్రి.

సీ. ముద్రికామాణిక్యముల దీప్తి కెంగేలి
  పింఛంబు గుంచెతోఁ బ్రస్తరింప
ఉపవాసమున నున్న యుంవిదపన్ను నికొను
  చనుదోయిభరమున జలదరింప
తోఁకచుక్కల బోలు తోరంపు తెలికన్ను
  లావైళమున సిగ్గు నతికరింప
నిద్దంపువెలిపట్టు నెఱికదూలిన యప్డు
  తొడలమించులు వెలి దొంగలింప.

తే. ఉరుప చప్పుళ్ళకుఁ బిళ్లకొరుల మ్రోత
కంఠకంఠకుఁ బేరుబ్బు నావహింప
నాడెఁ బీటలపై నోలిఁ గూడియున్న
యక్క లేద్వురిలో నొక్క యలరుఁబోఁడి.

ఈపద్యములు క్రీ. వె. పదునాల్గవ శతాబ్దిలోని వాఁ డగు వల్లభరాయని క్రీడాభిరామములోనివి. ఇది రచనావిన్యాసమును బట్టి దశరూపకాంతర్భాగ మగు వీథిలో చేరినది. ఇందలి నాయ

వాఁడు అగు మంచనశర్మ ఓరుగంటిపురంబున విహరించి ఆయా విశేషములను తెలిసికొనుచు, కామెపల్లివారి భాగవతకలాపములోని లక్ష్మీనారాయణుల ప్రేమఘట్టమును పాడుచు జక్కులవారి చిన్నది నృత్యముచేయు సందర్భమును వర్ణించుటను ఉదాహృతము లగు పద్యములు తెలుపుచున్నవి. దీనిని బట్టి పదునాల్గవశతాబ్దినాటికి యక్షగానముల ప్రచారము ఎక్కుడుగా నున్నట్టు మన మూహింపవచ్చును. మఱియును యక్షగానములు అనఁగా ఆకాలములోని జక్కులపాటలే అనియును, ఆకాలమునందు పర్వదినములలో సంతానకాంక్షు లగు శ్రీమంతులు శుభార్థులై జక్కులను బిలిపించి వారిచేతఁ బాటలఁ బాడించు నాచార ముండెననియును తెలియుచున్నది.

యక్షులు అను పదమునకు మన పండితులు జక్కులు అనునది తద్భవరూప మని వ్యవహరించు నాచార మున్నది. కాని జక్కులు అనుమాట కేవలమును దేశ్య మని నాభావము. మనవారు దేశ్యశబ్దముల కనేకమునకు ఆర్యతాప్రాకట్యమునకుఁ గాబోలు - సంస్కృతరూపములను కల్పించి వ్యత్యయముచేసి, సంస్కృతభవత్వమును అనుగ్రహించియున్నారు. ఈవాడుక మనపండితులకు గ్రొత్త కాదు. తెలుఁగు అను పదమునకు త్రిలింగాదిరూపములు గల్పించుటలు మున్నగువానిఁ బరీక్షించినచో పైని చెప్పిన మనవారి వాడుకలోఁగల యాథార్థ్యము తేలఁగలదు. అప్రస్తుత మగు ఈ విషయము నింతతో విడిచి ప్రకృతమునకు వత్తము. మొత్తము మీఁద యక్షు లనఁగా జక్కులనియును, యక్షగానము లనఁగా జక్కులపాట లనియును తేలినది. ఇప్పుడిప్పుడు మనవారు ఈ యక్షగానములను నాటకాంతర్భేదములనుగాఁ బరిగణించి నాటకచర్చ చేయునప్పుడు ఈ యక్షగానములను గూడ నందు చేర్చుచున్నారు. కాని ఇది యంత న్యాయ్యము కాదు. ఇప్పటి నాటకములలోఁ గల కొన్ని ఛాయలు యక్షగానములందు గన్పట్టినంతమాత్రమున వీనిని నాటకములకు పూర్వరూపములుగాఁ జేర్కొనఁదగునా? అభినయప్రధానము లగు నాటకములలో సంగీతప్రధానము లగు యక్షగానములను చేర్చుటవలన లాభ మేమి? దీనిని మనవారు చర్చింపవలసియున్నది.

యక్షగానముల ప్రాచీనత

ఇఁక మనము యక్షగానముల ప్రాచీనతను కనిపెట్టవలసియున్నది. వెనుక నొకవిధముగా యక్షగానములు ఆంధ్రవాఙ్మయమునందలి ఆద్యదశను సూచించుభాగమునకు జేరిన వని సూక్ష్మరీతిని వ్రాసియున్నాము. అనఁగా ఆంధ్రవాఙ్మయరసాలము తొలుత యక్షగానములు (జక్కులపాటలు) మున్నగువాని రూపమున నంకురించి కాలక్రమమున దోహదవిశేషములు జరుగుకొలఁదిని వ్రేళ్లు నాటుకొని, ద్విపద నాఁ బరిణమిల్లి - అటుపైని గద్యపద్యోభయాత్మకముగా వెలసి ఈ మనకాలమునాఁటికి విశ్వరూపమున వెలయుచున్న దని మాభావము. ఉదాహరించుటకు ప్రాథమికరూప మైన ఆకాలమునాఁటి గానవాఙ్మయ మిప్పుడు అదృశ్యమేయైనను కొన్ని యుక్తులవలన నా కాలమునందు యక్షగానాదుల ప్రచార మున్నట్లు ఋజువుచేయ వచ్చును:—

"పదములు తుమ్మెదపదముల్ ప్రభాత, పదములు పర్వతపదములానంద, పదములు శంకరపదముల్ నివాళి, పదములు తాలేశుపదములు గొబ్బి, పదములు వెన్నెలపదములు సంజ, వర్ణన మతి గణవర్ణన పదము, లర్ణవఘోష ఘూర్ణిల్లుచు నుండఁ, బాడుచు నాడుచు బరమహర్షమున, గూడి సద్భక్తసంఘుల మేగుదేర"—

ఈ యుదాహృతపఙ్క్తులు పండితారాధ్యుని చరిత్రములోనివి. పండితారాధ్యుఁడు వాదార్థమై వెలనాటిచోడుని సభ కేగునప్పుడు ఆయన శిష్యులును అనుయాయులును నగు శివభక్తులు కొందఱు తుమ్మెదపదములు ప్రభాతపదములు వెన్నెలపదములు మున్నగువానిని పాడుచు నతనివెంట ఆసభకు పోయిన ట్లన్న సందర్భము నివి తెల్పుచున్నవి. ఈపంక్తులలో నుద్ధృతము లైన తుమ్మెదపదములు ప్రభాతపదములు వెన్నెలపదములు మొదలగునవి కేవల మొక్క యక్షగానములందు మాత్రమే గ్రథితము లగుచున్నవి. ఆంధ్రవాఙ్మయములోఁ గల తక్కిన ఏకృతిగ్రంథములలోను కూర్పఁబడక ఇవి యక్షగానములలో మాత్రమే యుండుటచేత పండితారాధ్యుని కాలమున నియ్యవి జనసామాన్యమునందు ఎక్కుడుగ ప్రచారపథమున నున్నట్లు - బాల్యదశను గడచి యౌవనదశ ననుభవించుచున్నట్లు - తోఁచుచున్నది. కావున యక్షగానములు ఆంధ్రవాఙ్మయపు ఆద్యదశను వివరించు గ్రంథము లని మనము నిర్ణయింపవచ్చును. కాని ఒక చిక్కు మాత్రము గలదు. ప్రస్తుతము మనకు అగపడుచున్న యక్షగానములు యక్షగానయుగపు అంతిమభాగపు గ్రంథము లగుటచేత భాషానిబంధాదులలోఁగల వైరూప్య సారూప్యాదులను పోల్చుకొనఁ జాలము. కాని ఈ లోపము లుప్తవాఙ్మయపు ప్రతిభాగమునకును జెందు సామాన్యవిధి యగుటచేత నంతగా మనము పాటింప ననవసర మనుకొందుము. అయినను రచనలలో గొంత భేదము లేకపోలేదు. మఱియును యక్షగానముల ప్రాచీనతను స్థిరపఱచుకొనుట కింతకంటెను బలవత్తరమగు సాధన మింకొకటి కలదు. ప్రబంధాదిని మనవారు షష్ఠ్యంతములను చేర్చినట్లే యక్షగానములందును షష్ఠ్యంతము లుపనిబద్ధములై యుండును. దీనిని బట్టి చూచినను కూడ యక్షగానములకు గల ప్రాచీనత వెల్లడి కాఁగలదు. ఇట్టివాని నింకను ప్రదర్శింపవచ్చును గాని విస్తరభీతిని విరమింతును.

యక్షగానముల నిర్మాణ రీతి తత్పరిణామము మున్నగునవి

ఆంధ్రవాఙ్మయమునందలి తక్కిన గ్రంథజాలపు నిర్మాణపథముకంటె యక్షగానముల నిర్మాణములో అపూర్వములును అద్భుతములును ప్రశంస్యములును గద్యపద్యాదులకు మార్గదర్శకములు నగు రీతులు కొన్ని యున్నవి. ఉపక్రమోపసంహారములు - కృత్యాదిప్రస్తావనలు-పాత్రప్రవేశతత్సంభాషణములు-దగనుస్వతములగు వృత్తముల పోకడలు-గానములయభినివేశనములు-రసపోషణక్రమము - ఛందోనియమములు - పదవిన్యాస

ములు భావప్రదర్శనపథకములు మున్నగునవి ఇందులకు సాధనములుగా గ్రహించి మనము చర్చించెద మేని ఈయంశము స్పష్టపడును.

యుద్ధములు మున్నగు కారణములవలనగాని, గతి యితరవిధములగు కారణములవలనగాని తమతమ సతీత్వవీరప్రసూత్వాదులను ప్రదర్శించి యతిసాహసమున వీరస్వర్గమును జూఱగొని పేరటాండ్రై వెలసిన ఆంధ్రనారీమణుల చరిత్రములను తొలుదొల్తటి జక్కులు తమకు గల గానప్రౌఢిమచే శ్రోతల మనశ్శరీరములు రసాతిరేకమునఁ బులకలెత్తునట్లుగ కీర్తించెడివారు. ఇట్లు కీర్తింపఁబడిన సతీచరిత్రములు కొన్ని ఈనాఁటివఱకును పలనాడు మున్నగు ప్రదేశములలో గల జక్కుల యొద్ద మనము కనుగొనవచ్చును. ఇట్లు దేశీయ నాయికానాయక గుణగణోత్కర్షలను వెల్లడించుటకై బయలు వెడలిన యీ వాఙ్మయప్రవాహమును ఎవ్వరో కొందఱు తప్ప, తక్కిన యాంధ్రదేశము వారందఱును పవిత్రభావమునఁ దిలకించుటయే గాక, శుభశోభనాదు లగు కార్యసందర్భములందును జక్కులను పిలిపించి సుహృద్బాంధవపరివారమున కానందముఁ గూర్చుటకై కీర్తింపఁజేయు నాచారము గూడ మన వారిలో నున్నది. ఉదాహరణముగా వల్లభరాయని క్రీడాభిరామమును చూడుడు :—

"ఇదె యీ యింటి యజమానుండు సంతానకాంక్షియై ప్రతిబంధనోదనార్థంబు యక్షకన్యలం బరీక్షారాధనంబు సేయుచున్నవాఁడు గావలయు."
1వ పేజి 139 ప.

ఈ వల్లభరా యని వీధిలో చెప్పఁబడిన అక్కలు పాడినపాటలు ఇప్పుడు మనలో అక్కలపాటలు అక్కమహాదేవి కథలు కామేశ్వరి పాటలు కులదేవతలపాటలు అను పేరులతో వ్యవహరింపఁబడుచున్న పాటలే యగునా? లేక భిన్నములా? విమర్శకులు పరీక్షింపఁదగును.

ప్రాచీనము లగు యక్షగానముల నిర్మాణరీతులను విమర్శించుటకు ప్రకృతము అయ్యవి అలభ్యములు. ఈకాలమున మనకు లభించుచున్న యక్షగానములలో నెల్ల మిక్కిలి ప్రాచీనములైనవి గరుడాచలము నీలాచలము ననునవియే. గరుడాచల నాటకమును రచించినది ఓబన మంత్రి యని యొక నానుడి యున్నది. కాని ఈ యోబనమంత్రి ఏకాలమువాఁడో ఎవ్వరో నిర్ణయింపఁగల యాధారములు ఆగ్రంథమునం దేమియును గానరావు. గరుడాచల నీలాచల నాటకములకంటె ప్రాచీనము లగు యక్షగానములు తదితరము లిపుడు లేవు. గనుక మనము యక్షగానముల నిర్మాణరీతులను ఇప్పటికి వాని యాధారముననే చర్చించుకొనవలయును.

యక్షగానములు నాచూచినంతలో మూఁడు తెగలుగా నున్నవి. శైవమత విజృంభణ కాలమునకు వెనుకటివి మొదటి తరగతివి. ఆపిమ్మటివి- అనఁగా శైవమతానంతరము రచితములై వ్యాప్తిలోనికి వచ్చినవి రెండవ తరగతివి. ఆపిమ్మటివి - అనఁగా నేఁటిదనుక ప్రచారములో నున్న అధునికరచనలు మూఁడవ తరగతివి అని యొక స్థూలవిభాగమ్మును మొదట నేర్పఱచుకొందము. తొల్తటివానిలో సాధారణముగా ప్రప్రథమమున సంస్కృతభాషయందు గ్రథితములైన మంగళశ్లోకములు గలిగి, పిదప శైవవైష్ణవాది మతాచార్యుల స్తోత్రములు, ఆపిమ్మట జంపె లను పేరుతో నొప్పెడి యొకవిధము లగు గేయములు కలిగి, కథ యారంభ మగును. కథ యారంభమైనది మొదలుకొని చివఱవఱకును సందర్భములకు తగుమాత్రముగా నుండి సహజధోరణిని సూచింపఁగల శృంగారరసము తఱుచు కానవచ్చుచుండును కాని, ప్రబంధయుగమున మితిమీఱినంతటి దుస్థితి వీనిలోఁ గానరాదు. వర్ణనలు సహజములును మృదువులు నై యుండి కల్పనాక్లిష్టతయు భావగోప్యమును లేక ప్రాకృతస్థితిని వెల్లడింపఁ జాలియుండును. ఈకాలమువానిలో తొలుత కథారంభమునకు పూర్వము గూర్చెడి జంపెలలో సాధారణముగా మన ప్రబంధములందుఁ గల రీతిని షష్ఠ్యంతములు నెలకొల్పఁబడి యుండుటను మనము గాంచఁగలము. దీనిని బట్టి షష్ఠ్యంతముల యాచారము మనకు మిక్కిలి ప్రాచీన మని తేటపడుచున్నది. మఱియును రచనా సంవిధానములయందు నుత్తమ పాత్రములఁ బ్రవేశపెట్టవలసినచోట ద్విపదలును కవి తనంతతాను విషయమును ప్రదర్శింప వలసినచోటుల జంపెలును, పాత్రల పరస్పర సంవాదమును విశదము చేయవలసినచోటుల కందార్థములును, స్తుతులు విన్నపములు జోహారులు చేయవలసిన స్థలములలో దండకములును, సీసములును నెలకొల్పఁబడి యున్నవి. పద్యయుగమున సంస్కృత వాసనావాసితములై మన గ్రంథముల కెక్కిన చంపక మత్తేభ శార్దూలాది వృత్తము లిందు తఱుచు కానరావు. గాని వానిస్థానమున సీసము కందము గీతము మార్గికలు అర్ధచంద్రికలు త్రిపుటలు ఏలలు మున్నగు జాతీయ ఛందములు విచ్చలవిడిగా గానవచ్చుచుండును. ఆంధ్రభాష గేయప్రధాన మనియును స్వచ్ఛందముగఁ బెరిఁగిన దనియు ననుటకు దీనిని గూడ నొక కారణముగా తీసికొనవచ్చును. మఱియు నీకాలమువానిలోఁ గూర్పఁబడిన ధూపహారతి పాటలు మున్నగు వానిని బట్టి మనవారు జనసామాన్యమున మతాదరాభినివేశములఁ గలిగించుటకును, వారిని తమప్రక్క కాకర్షించుటకు పండితులే కొందఱు రమ్యఫణితిని ఈ పాటలను వ్రాసియున్నట్లును మనకు గోచరించును. ఒక్కొక్కచోట పామరహృదయమునకు గోచరింపని శాస్త్రీయవిషయముల కూర్పుండుట ఈ విషయమున దృఢ మగు సాక్ష్యము నీయఁగలదు.

ఇఁకను మధ్యకాలపువానిలో పైని బేర్కొన్న విషయములు మార్పునొందుటను మనము కనిపెట్టఁగలము. వీనిలో పైవానివలె తమ మతమునకు సంబంధించినంతవట్టునకు వలసిన యాదరాభినివేశములను మాత్రమే ప్రదర్శించి యూరకుండక, విమతస్థులఁ జేయు పరిహాస పద్ధతులును, ఒక్కొక్కచోట నతిమాత్ర మనఁదగిన శృంగార వర్ణనాతిరేకములును, ఆత్మశ్లాఘా మూలకంబును అనఁదగు కుకవినిందాది గ్రథనములును యక్షగానగ్రంథనిర్మాతలు గూర్పసాగిరి. ఈమధ్యకాలపు యక్షగానములలో జంపెలతో చేయు కథారంభదశ యొక్కింత మాఱి, అందులకు బదులుగా—తెర వెడలి వచ్చుట సంధి వాక్యముల యోజనలు మున్నగా గల నిరర్థకము లగు డాంభిక ప్రక్రియలు తలసూపినట్లు అందలి వర్ణనములను బట్టి మనము

గ్రహింప వచ్చును. తొల్లిటి హార్దిక పారిశుద్ధ్యము విశుద్ధప్రేమ మున్నగునవి అంతరించి వానికి బదులుగా వేళాకోళములు వింతవింత లగు భావోదయములు వీనిలో సంచరించినవి. ఇఁకను చెప్పవలసిన దేమున్నది? ముమ్ముందు ఈపాటలు పొందఁగల దుర్దశల కన్నింటికిని అంకురారోపణము ఈ మధ్యకాలపు యక్షగానవాఙ్మయమున నుదయించిన దనిన చాలదా?

విద్యాధన ప్రాభవాదుల నుత్తము లగు వారి పథకములను పామరసామాన్య మనుకరింపఁ జూచుచుండు ననుటకు భిన్నముగా దేశీయుల యాదరాతిశయములఁ బట్టియో, లేక మరేకారణమును బట్టియో యక్షగానములను విరచన సేయుటలో ఆ కాలమున నొకరిద్దరు పండితులు గూడ నడ్డికట్టిరి. యక్షగానవిరచనము తమ పాండిత్యమున కొక ప్రౌఢతగా గూడ నెన్నుకొని ప్రకటించుకొనిరి. కాని వారిరచనలలో పాండిత్యప్రభావములు వెల్లడి యయ్యెనే గాని సహజమధురము లగు గానఫణితులు గాని కల్పనలు గాని కథా రచనానివేశములు గాని నెలకొనఁజాలక పోయినవి.

ఈస్థితి యిట్లుండ నల్పప్రజ్ఞావిభవులు గూడ యక్షగానములను రచించి పేరొందవలయు నను తలంపుతో దొరకినకథ నెల్ల వర్ణ్యాంశమునుగా గ్రహించి రచనల సాగింప నారంభించిరి. ఈ కాలము గ్రంథములే యక్షగానములలో మూఁడవతరగతికిఁ జేరినవి యగును. ఈ గ్రంథములకు గ్రంథవిరచయితలకుఁ దగినట్లుగా దేశస్థితిలోఁ గూడ నొకవిధ మగు దుర్దినచ్ఛాయ లావరించుటచేతఁ గాఁబోలు మోటుతనములను సూచించు శృంగారహాస్య రసములును, మృదు మధురము లగు కందార్థాదులకు బదులుగా సీసార్థములు దరువులును, కొండవీటి చేఁద్రాడుల ననుకరించుచు గుణరహితములును కృత్రిమములు నగు కల్పనలును వర్ణనములును బయలువెడలినవి. యక్షగానముల యధఃపతనమునకు ఇయ్యవి అంత ప్రముఖము లైన కారణములు కాకున్నను అట్టి కారణవర్గములో వీనికిని గొంత స్థలము నీయక తప్పదు. ఇఁక నీచర్చను ఇంతతో నిలిపి, యక్షగానములందు కూర్పఁబడిన గానముల స్వభావమును సౌకుమార్య సారళ్యములను బోధపఱుటకై కొన్ని గానముల నుదాహరణార్థమై యుద్ధరింతును. వీనిని చదువుటకు వాని యానుపూర్వి నెఱిఁగి యుండవలసిన దనుట ముఖ్యమే. ఐనను యక్షగాన వాఙ్మయమునందుఁ గల ఛందోవిశేషములు గొంతవఱకు పాఠకుల మనస్సులకు స్ఫురింపవచ్చు నను నమ్మకముతో నిట్లు చేయుట యైనది. ఇందు ఉదాహరించిన గానముల క్రమము—అవి ప్రచారమునకు వచ్చిన కాలక్రమము ననుసరించి వ్రాయబడుచున్న యవి:—(1) జంపె, (2) కందార్థాదులు, (3) ద్విపద, (4) ద్విపదార్థము, (5) లాలిజోలలు, (6) ధూపారతి దీపారతులు, (7) త్రిపుటకురుజంపెలు (8) చంద్రికలు అర్ధచంద్రికలు, (9) సింధు (చిందు?) రగడలు, (10) వెన్నెలలు-విన్నపములు, (11) ధవళము-త్రిభంగులు, (12) సువ్విపాటలు, (13) మేలుకొలుపులు, (14) పరిశిష్ట గానములు.

(1) జంపె:—శ్రీరమేశ పురారి విధులను - చేరి కొలుతున్ ముదమున, శ్రీరమాసతి గౌరి వాణుల - సేవఁజేతున్.

(2) కందార్థములు:—(1) గురు పరమేశుల భక్తిని, పరగఁగ మది నిల్పి తత్త్వపారాయణులై, పరతత్త్వబోధ దెల్పెదు, పరిపూర్ణుల భక్తిఁ దలఁతు-పదముగ నిల్పి, తద్దాస్యము నిరతము సలిపి. పరిపరి విధముల, దిరిగెడు చిత్తము, స్థిరము లేని పాప, చింతమాన్పు మని, పరముగ నిలిపి - తద్దాస్య, మూ స్థిరముగ సలిపి.

(3) ద్విపద:—వినవయ్య తనయుల వృత్తాంత మెల్ల గనుగొన భ్రమ లెల్ల గ్రక్కునఁ బాయు

(4) ద్విపదార్థము:—కొందఱు మందులు కూర్మితో సుతుల, యందు మోహంబు చే నలరుదు రెపుడు, గాన - బుత్రుల దుఃఖముఁ వినవయ్య తెల్పెదా, పూని కనఁగొను మనిశము.

ద్విపదార్థములవలెనే సీసపద్యముపైని సీసార్థము లను ఒకవిధ మగు ఛందము కూడ ఏర్పాటు చేయఁబడినది. ఉదాహరణముకై—

సీసార్థము:—పురుషుని వీర్యంబు పొందుగా హెచ్చిన పురుషుఁడై యుదయించు భూమియందు, తరుణుల రక్త మంతట హెచ్చఁ దరుణియౌ సమమైన షండుడౌ సత్యముగను. కుడిప్రక్కఁ బురుషుండు కుదురుగా నివసించు వామభాగంబున వనిత సరియుండు, మధ్య మందున షండుడౌ నిజముగా, తెలిసి మదిలోనఁ గొల్వరా - చిద్ఘన వెలుఁగు - దేవు మదిలోఁ దల్వరా - పురుషులూ గర్భమున పాలతూల కున్నపుడె, తరుచుగ గ్రౌర్యములు తప్పక పుట్టును - తెలిసి మదిలో గొల్వరా.

(5) లాలిజోలపాటలు:—(1) లాలిపాట:—లాలీ పాడుచు నూచరమ్మా-కృష్ణ, లీలామృతమూ గ్రోల రమ్మా - (ఇది ప్రాచీన కాలపుది.) (2) లాలీబాడి లాలించారే బాలకృష్ణునీ-భక్తి, లోలురై వర్తింపగదరే శీలకృష్ణునీ - (ఇది మధ్యకాలపుది.) (3) లాలి శ్రీకృష్ణ లాలి-పరమాత్మ, లాలీ మాయన్న లాలీ - (ఇది చివఱకాలపుది.) (2) జోలపాట:—జోజో గోపాలా, భక్తైకలోలా.

N. B. ఇందులో రెండవరకపుది రెండవరకపు లాలిపాటవలె నున్నది.

(6) ధూపారతి దీపారతులు:—ధూపోయం ఘోరపాపా దూరాయతే-సర్వ తాపస హృదయ ధ్వాంత దీపాయతే - హరహర. (ఇవి ఇప్పటి జంగముల పాటలను పోలి యున్నవి. కాని శైవుల నాఁటి యక్షగానములలో వీనికి ప్రచారము అధిక మని తోఁచుచున్నయది.)

(7) త్రిపుట, కురుజంపెలు:—(1) త్రిపుట—మగని నీ వని పల్కఁగూడదు, మహితభక్తిని మీ రటంచును, తగును బల్కఁగ నెట్టి యాటల, దనరి యున్నన్. (2) కురుజంపె—పతిని నరుఁ డనుచు నే - మతిహీననై దేవ - తతిఁ గొలిచి నా నరక - తతిలోనఁ బడితిన్, కుమత గురువుల మాట కోరి విని పతిని - దై, వ మని కొల్వక నరక వనధిలోఁ బడితిన్.-

(8) చంద్రికలు అర్ధచంద్రికలు:—(2) అర్ధచంద్రికలు:— పడతికిని పాలిండ్ల పై నలుపు దోచెన్. పట్టిపై రుచి గల్గె మానినీ మణికిన్. సన్నుతాంగియు భర్త్రు సంగతిని గోరెన్. ఇభరాజవదన పతియెడ ప్రేమ హెచ్చెన్.

(9) సింధు.—భామామణి వినుము - యమ పట్టణములోని చట్టము లెల్లా. N. B. ఇవి మిక్కిలి ప్రాచీన ప్రతులలోనే యున్నవి. ఇప్పటి చిందా? బహుశః ఇవి ఇప్పటి చిందుల కొక్క యుదాహరణము:— వెయ్యర - దమ్ వెయ్ వెయ్-మజీ, మొయ్యర అమ్మోర్మి మొయ్, (2) రగడ:—సిరివరుఁడు నత్తెరవు, చేరవచ్చినఁ జూచి, కరము ముద మొదవ మది, కలక లన్నియుఁ ద్రోచి.

(10) వెన్నెలలు—విన్నపములు:—(1) నూకాలమ్మను కొలవగానే - వెన్నెలాలో - మీద, నూకానికీ పెండ్లి యయ్యె వెన్నెలాలో, (2) విన్నపములు:—శ్రీరామ జయరామ, శృంగార రామ. గారామూనను బ్రోవు కరుణాసముద్రా. నాలోని జాలి నీకే, లా తో చదురా? మనసిచ్చి నాతోను, మాటాడవేరా? వీనిని పల్లెటూరి తిరునాళ్లలో గరుడస్తంభము నెట్టుకొని భజనచేయువా రిప్పటికిని పాడుచున్నారు.

(11) ధవళము—త్రిభంగులు:—(1) ధవళము:—శ్రీకర పుణ్యశరీరా! ప్రాకట వంశోద్ధారా!........తత్త్వవిచారా! చెల్లరె చిక్కన! బళిరా.

ఇవియును శైవుల యక్షగానములలో చాల గలవు. (2) త్రిభంగులు:—పసపూ నందలు మేన బూసి - మంచి - పాలు నేతులు చల్లా బోసి, బిసరుహాక్షులు గుములు కూడి - దొడ్డ - బిడ్డని వాసంత మాడి.

(12) సువ్విపాటలు: —తండ్రి కైక కొసగు వరముఁ, దలచి సీతా లక్ష్మణులతో, దండకాననము కరుగు ను, ద్దండ రామా!— సువ్వీ సువ్వాలే.

ఇంకొక విధము సువ్విపాట:—సువ్వీ సువ్వాలే. సువ్వీ సువ్వాలే, సువ్వి సువ్వీ యనుచు సువ్వీయనుచూను, సువ్వి బాడ రారె సుదతు లందారూ - సువ్వీ సువ్వాలే.

(13) మేలుకొలుపులు:—(1) మేలుకొనవే చిన్ని కృష్ణా! మేలుకొను శేషావతారా! మేలుకొను కేశవకుమారా, మేలుకొనవయ్యా- కృష్ణా - మేలుకొనవయ్యా.

(14) పరిశిష్టము లగు గానములు:—(1) ఏలలు — మొదలు మీదా కొనలు క్రిందా, మొలచి యున్నా చింత లోన, పదిలమై పద్మములు పూచెనే - ఓగొల్లభామా, కదిసిమాడా, కానూపించూనే! (2) మంగళహారతులు:—శ్రీలక్ష్మీ నాథాయ మంగళం - పో - షిత భక్తయూ థాయ మంగళమ్. వాగీశముఖ్య గీర్వాణ వందితాయ, భోగీశశయనాయ భువనరక్షకాయ-శ్రీ లక్ష్మీ నాథాయ మంగళమ్. (3) అల్లోనేరేళ్లు:—(1) అల్లో నేరే డల్లో, చెలగి కృష్ణుండనుచుఁ జెప్పరే మీరు. (2) కరివేల్పు మనవారకు, గలిగెనే నేడు - సిరివరుని వలె నితఁడు - చెలగుచున్నాడు—అల్లో నర్రే డల్లో.

ఇంకను యక్షగానములలో - లయగ్రాహి కవిరాజవిరాజితము పంచచామరము మత్తకోకిల మున్నగు కొన్ని వృత్తములు కూడ వచ్చుచుండును. కాని అవి మనవారికి పరిచితపూర్వము లగుటచేత నిందు ఉదాహరింప లేదు.

యక్షగానముల పతనదశ

జక్కులు తొలుదొలుత చక్కని విశ్రాంతులును మృదుమధురీతులును సరస ఫణితులును నొప్పారిన గానములనుకూర్చి, దేశకాలపాత్రానుసారము వానిని వ్యాప్తి నొందించుచు వచ్చినను రాను రాను మననాఁటికి బొత్తుగ ప్రచారపథము నుండి తొలఁగి మాలమాలల వారి వాఙ్మయము పడియుండవలసి వచ్చుటకు కొన్ని విశేష కారణములు గలవు. అందులో నీక్రింద వివరించిన మూఁడును ముఖ్యకారణము లని నా భావము. (1) సమర్థులు నిర్వహింపఁదగిన పనుల కసమర్థులు నిర్వహింపఁబూనుకొనుట (2) ప్రదర్శనములందు కేవలము సభ్యుల కభిరుచి గల మార్గము లవలంబించుట (3) అసభ్యశృంగారము. ఈ మూఁడుగులను ఈ వాఙ్మయము అవనతి నొందిన విధము ఈక్రింద సూచింపఁబడును.

(1) సమర్థులు నిర్వహింపవలసినపనుల కసమర్థులు నిర్వహింపఁబూనుకొనుట. తొలుతనుండియును జక్కులు ఈ గానములను వంశానుసృత మగు నభినివేశముతో నిర్వర్తింపుచుండగా, దేశీయులు వారికి చేయు గౌరవాదరములను చూచి, తమరు నట్టి గౌరవాదరముల నొందుటకై - బవినీడులు, దాసరులు, పెద్దింటిగొల్లలు, పెతికలు-(ఒక జాతి వారు) మున్నగు జాతులవా రిందులకై పాల్పడిరి. దీనివలన యక్షగానకళ, యభివృద్ధి నొందుటకు బదులుగా జక్కులతో లుప్తప్రచారము నొందియును, తక్కుఁగల వారివలన సముచిత లాలిత్యాదులందు పుష్టి బడయజాలకయును, నశింప దొరకొనినది. ఇం దాశ్చర్యమేమి? ఎవ్వరివలన నెయ్యది నిర్వర్తింపఁబడ వలయునో, అయ్యది వారివలన నిర్వర్తితము కానప్పుడు నశించుటకన్న వే ఱొక గతి కన్పట్టకుండుట సాజమే కదా!

(2) రెండవ కారణము ప్రదర్శనమునందు సభ్యుల రుచి ననుసరించి మార్పులు చేయుట- ఈ కారణము ముఖ్యముగా గమనింపదగినది. యక్షగానములు పాడుటలోను నాడుటలోను తొలుత కొలఁదిమంది ప్రదర్శకులచే నిర్వర్తింపఁబడుచుండినను - రాను రాను ఆయాచారము మాఱి, బహుళసంఖ్యాకులగు నటకు లున్నఁ గాని ప్రేక్షకులకు రుచింపదయ్యెను. ఈ ప్రేక్షకాభిరుచిని చేపట్టుటచేత-ప్రేక్షకాభిరుచుల విభాగము ననుసరించి ప్రదర్శక విభాగములును-ప్రదర్శకాభిరుచుల విభాగము ననుసరించి గ్రంథనిర్మాతలమార్గములును-వేఱ్వేరై తీర్థమునకు తీర్థము ప్రసాదమునకు ప్రసాదమునై ఎవరివారి వారిదై కుక్కలు చించిన వస్త్రమైనది. ఈదశ, భాగవతమేళములుగాఁ గూడి యక్షగానములను ప్రదర్శించు నాఁటికే ఏర్పడినది. దీనికి తో డాకాలమునఁ బ్రదర్శక సంఘములలో గూడ నైకమత్యము క్షీణించుటచే - ఎవరి మట్టునకు వారు ధన్యోహము అనుకొన్నటు గూడ కొంత కారణమైనది.

(3) మూఁడవది అసభ్యశృంగారము.— గానములయందేమి కావ్యములయందేమి నాటకములందేమి నీతిజాత్యాచారాదుల కవిరుద్ధముగ లోకయాత్రానిర్వహణవిధులను ప్రదర్శించుట ముఖ్యము. అట్లుగాక మన యక్షగానములలో పైనిచెప్పిన భాగవతమేళములు తోలుబొమ్మలాటలుగా మాఱిడికొలఁదిని—సరసహృదయానురంజనము నైతికప్రవర్తనము- లోకయాత్రాఁగద్దర్శనము-ఏటిలో కలిపి, గాంధోళిగాని గడబిడలతో - కేవలము పామరజనుల రంజనమునకై యక్షగానగ్రంథకర్తలును - తత్ప్రదర్శకసమాజములును. వాని నాదరించి చూచి తనియుచున్న సభ్యప్రపంచమును - మునిఁగి ముప్పందు మనుస్సాయమునకు పాల్పడుట సంభవించినది. కేవలము మహాపవిత్రములని పేర్కొనఁబడిన శృంగార వీర హాస్యాదిరసము లిట్టి అసభ్యతకు పాల్పడ నారంభించిన కాలము మొదలుకొనియే, మన యక్షగానములకును పతనదశ యారంభమై-చివఱకీనాఁటికి యక్షగానముల ప్రచారము నామమాత్రావశిష్టమై - ప్రాచీనకళావిభవమును స్మరించుటకైన దగిన యాధారములు లేక — సారస్వత చర్చలందు, ప్రామాణ్యస్థానము వీనికి లేకున్న లేకపోవుఁగాక - ప్రవేశముగూడ దొరకనంతటి దుస్థితికి వచ్చి నశించిపోవుచున్నవి. ఎంతఘోరము!!

ఇఁక నీ వ్యాసము నింతతో ముగించుటకుముందు నింతవఱకును ఆంధ్రవాఙ్మయమునందు ప్రచారబాహుళ్యము నొందిన కొన్ని యక్షగానముల పేరులను ఆయక్షగానములను రచించిన కవుల పేరులను తెలుపఁగల పట్టికను ఈ క్రింద నిచ్చుచున్నాము. ఇందులో, స్థాలీపులాకన్యాయము ననుసరించి ప్రధాన గ్రంథములే అకారాదిగా చూపఁబడినవి.

1. అహల్యాసంక్రందనీయము- కా. ఉదయాచలము 2 ఉషాపరిణయము - అనంతకవి 3 ఉషాపరిణయము- ఆనందదాసు. 4 ఉషాపరిణయము-వేములపల్లెవారిది. వేంకటసుబ్బకవి. 5 కుచేలోపాఖ్యానము- సుబ్బలింగాచారి. 6 కుశలవనాటకము-అనంతదాసు. 7 గరుడాచలము - ఓబయమంత్రి. 8 గయానాటకము - కాశీపతి అచారి. 9 గుత్తెనదీవి రామాయణము-రాఘవకవి. 10 గోపాలవిలాసము-శ్రీనివాసాచార్యుఁడు. 11 గోపాలవిలాసము - పాకనాటిగణపతిరెడ్డి. 12 జీవయానచరిత్రము-యాదవదాసు. 13 ధర్మపురి రామాయణము - శేషాచలదాసు. 14 ధర్మాంగదచరిత్రము-నరసింహకవి. 15 ధర్మాంగదచరిత్రము-స. వేంకటదాసు. 16 ధ్రువోపాఖ్యానము-బెహరాఅప్పలనరసింహము. 17 నందినాటకము: కోదండరామకవి. 18 నలచరిత్రము: కోదండరామకవి. 19 నిజలింగ చిక్కయ్యచరిత్ర-పిడువర్తి నిమ్మయ్యకవి. 20 నృసింహచరిత్రము : రా. అప్పాజీకవి 21 పరతత్త్వసుధానిధి: సోమసుందర మొదలి. 22 ప్రహ్లాదనాటకము: తిరునారాయణాచారి 23 పతివ్రతామాహాత్మ్యము; కా. రాఘవాచారి. 24 ప్రహ్లాదనాటకము: రామానుజసూరి 25 ప్రహ్లాదనాటకము: బొడ్డుచెర్ల సుబ్బకవి. 26 ప్రహ్లాదనాటకము- లక్ష్మణదాసుకవి. 27 ప్రహ్లాదభక్తివిజయము: త్యాగరాజు (కృతులు రచించిన త్యాగరాజే) 28 పోట్లమర్తి జలక్రీడలు : రామరాజు. 29 బాణాసురవిజయము; వీరనారాయణకవి. 30 భాగవతము: వేంకటాచలదాసు. 31 భిల్లాణచరిత్ర: జక్కన్న సాంబయ్యగార్లు. 32 మార్కండేయవిలాసము: కాళిదాసు. 33 మృత్యుంజయవిలాసము - గోగులపాటి కూర్మనాథకవి. 34 యతిరాజవిలాసము - సుందరనాయనారు శేషాచలదాసకవి. 36 రామనాటకము: అనంతదాసకవి. 37 రామనాటకము - శఠగోపాచార్యుడు 38 రామాయణము : శేషగిరిదాసు 39 రామానుజవిజయము - నరసింహాచారి 40 రంగనాథవిలాసము. లింగము వేంకట్రాయమంత్రి. 41 రుక్మిణీకల్యాణము - రాజాలక్ష్మాజీ 42 రుక్మాంగదచరిత్రము- రాజలింగకవి. 43 రుక్మాంగదచరిత్రము- కవిపేరు తెలియదు. 44 రుక్మాంగద చరిత్రము- పాపారాయసుధి 45 లేపాక్షి రామాయణము- వేంకటరాయమహాకవి 46 లేపాక్షికృష్ణనాటకము- వేంకటరాయకవి. 47 వసురాజవిలాసము- క్రొత్తమాగుల శేషాచార్యులు. 48 వల్లీపల్లవము - రంగాచార్యులు. 49 వామనచరిత్ర- మృత్యుంజయకవి. 50 వేంకటేశ్వరవిలాసము- సూర్యకవి 51 శశిరేఖాపరిణయము:- రంగాచార్యులు 52 శశాంకవిలాసము- కవిపేరులేదు. 53 శర్వరీవిజయము:-క.పే.లేదు. 54 శర్మిష్ఠావిలాసము-వేంకటదాసు. 55 శూర్పణఖాభంగము-క.పే. లేదు. 56 సముద్రమథనము కృ. శేషాచలదాసు. 57 సారంగధర-కోదండరామకవి. 58 సానందోపాఖ్యానము-క.పే.లేదు. 59 సారంగధరచరిత్రము క.పే. లేదు 60 సీతాకల్యాణము- రామన్నకవి 61 సీతాపహరణము- కవిపేరులేదు. 62 సీతాకల్యాణము - చిత్రకూటం వేంకటశేషయ్యదాసు. 63 సుగ్రీవవిజయము- రుద్రకవి. 64 సుధాస్వాదనము-వేంకటదాసు. 65 హనుమంతవిజయము- కవిపేరు లేదు. 66 హాలాహలపానము:- కవిపేరు లేదు. 67 హంసకవిలాసము - పరమానందకవి 68 హనుమద్విజయము. పేరు తెలియదు.

అమృతాంజనము

వాతనొప్పులకు వజ్రాయుధము - ప్రతియింట నుండదగినది

అమృతాంజనము డిపో - బొంబయి - మదరాసు

ఆంధ్రవాఙ్మయరసాలము

పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు - కావ్యవ్యాకరణతీర్థులు

ఆర్యజమో యనార్యజమొ, యాద్యమొ లేక యనాద్యమో! బుధా
చార్యులె నిర్ణయింపఁగ నశక్తతఁ జూపుచు నున్నవారలా
కార్యభరంబు వైచికొని కక్కసమందక, తోఁచినంతలో
నార్యత నాంధ్రవాఙ్మయరసాలపు సంస్థితిఁ జిత్తగింపుడీ.

మ. దివిషద్వాఙ్మయకల్పశాఖి భువనోత్తేజంబు చేకూరఁగా
వివిధామ్నాయఫలాది సర్ధిజనముల్ వేమాఱులన్ దన్పి, తా
నవిలంఘ్యంబగు కాలవేగమున కాహా! నిల్వకంతర్థినొం
దవ దాన్యాంధ్రరసాల మావహిలె నాస్థానంబుఁగా పాడగన్.

ఉ. ఎంతమనోజ్ఞరూప, మిది యెట్టిదినో హరపల్లవంబు, లిం
తింతనరాని సౌరభ, మిదెచ్చటి నారిటకెల్లువచ్చెనం
చెంతయుఁ బొంగి, సంతసము తేర్పడ, సంతటప్రాకృతాళిసు
స్వాంతముతోడ నాదుకొని సాకగఁ బూనిరి సాధురీతులన్.

చ. కలిగినమాత్రలోనఁ గనుగందఁగనీయక పల్లవావళుల్
నలగుడు నొందనట్టులుగ నవ్యతనిచ్చుచు నాదునాటికిన్
బలమును బాదసౌష్ఠవముఁ బట్టువడంగను బ్రోచి యోర్పుతో
గలతలఁ జెందనీని యలకాపులు మాకభినంద్యులెంతయున్.

సీ. కట్టినారలుగదా! కాప్రేనిదండలు
దృష్టిదోషంబులు ద్రెయ్యకటులఁ
బెట్టినారలుగదా! పేర్మిఁ బేరంటాండ్ర
బండారముల బాలబందురేఖ
చుట్టినారలుగదా! చొక్కమ్ము జెడకుండఁ
జిట్టికందపుకంచె చుట్టుకుదురు
గట్టుఁ గట్టిరిగదా! కమ్మనీరముల వేర్
గట్టి, పల్లవతతిఁ గాంచునట్లు

గీ. మారసాలము సుఖముగా మలయ నిట్లు
చేయఁగలవట్టు సేవలఁ జేసి, ధన్యు
లం జెలంగిన దొలివారు తద్ద మాకు
వాసివన్నెలనిడి యభివంద్యులైరి.

సీ. అఖిలదర్శనముల నారూఢులున్నార
లైన దీనియుదంత మరయరైరి
పట్టిమ్రాకులఁ జిగుళ్ళెట్టింపఁ గలవెజ్జు
లున్న, దోహదరీతి సెన్నరైరి
అఘటనఘటనాసమర్థులై పోషింపఁ
గలవారు కన్నులఁ గాంచరైరి
నిలువెల్లఁ దోడవుల నింపఁగాఁగలవార
లున్న, ద్యాగము జూప నున్నయైరి

గీ. అకట! యాంధ్రరసాల మిట్లనదపోతె
నవయుచుండెడి రీతుల నవధరించి
యుద్ధరింపంగ నడుముల కుబుసుకట్టుఁ
గట్టి రార! నియోగులు గట్టివారు.

సీ. విన్నవించిరి ధరావిభుల సన్నిధులలోఁ
బోష్య మియ్యది యను బుద్ధి వొడమ
వన్నె వెట్టిరి పేరువాసి నీయఁగజాలు
కృతిరత్నముల నలంకృతులఁ గరఁచు
మన్నించి రధికసన్మాన మిచ్చుచుఁ గృతి-
జగమెల్లబొగడ విశాలబుద్ధి
పన్నించి రయ్యారె పిన్నతనంబుకు
వన్నె వెట్టఁగఁ జాలు బన్నసరుల
తీరుతీయములను నద్వితీయమనుచు
తేనెతేటలుగలయది దివ్యమనుచు
చిత్తములకెక్క దొరలకుఁ జెప్పి, తాము
చేయఁగల పట్టు సేవలఁ జేసిరైన.

సీ. "అస్తికావయ"మను నభిమానమున జైన
రచిత వాఙ్మయశాఖ రాల్చినారు
"అస్మత్ప్రణీతమే వాస్త" మనాయున
నన్యపండిత కృతు లణఁచినారు
"శాస్త్రార" యని శుద్ధ ఛాందసులై సాధు
పదజాలమును వెలివఱచినారు
"వేశీయ" మని యనుకూల మింతయు లేని
నియమజాలంబును నిలిపినారు
సర్వసాధారణత్వంబు సడలువఱచి
యుఱయ దుష్ప్రాప మగురీతి ననువుపఱచి
నారటన్నట్టి దుర్దశ నందినార
లేలొకో? వారలఱయు వివేక మంత.

సీ. అంట్లు గట్టిరి వేగ మార్యబుద్ధుల గొంద
రాశాంతముల కెల్ల ననలు వాఱ
నాలవాలంబుల నలరించి రొకగొంద
ఱంతంత నభివృద్ధు లందునటుల
సరసమార్గంబుల సవరించి రితరులా
కాశగంగా ప్రవాహమ్ముఁ గొంద
ఱందంద నొకవింత యందంబు దొలుకాడ
దిద్దిరి గొంద ఱుద్ధృతిఁ దనర్ప

పెంచి కమ్మనిపూతఁ బూయించి పిదప
మించుఫలముల బండించి మిసిమినించి
రోర! విద్వాంసు లని రాజు లబ్బురంబు
నొందఁగా సాకతముఁజేసి రందముగను.

సీ. ఒకరాజు తృప్తుఁడై యొసగినాఁడ గ్రహా
రముల నయ్యె బుధరాజులకును
యొసగినాఁ డికనొక్కఁ డసలార సర్వస్వ
మాంధ్రరసా లార్పణం బటంచు
కనకాభిషేకంబుఁ గావించె నొక్కఁ డు
ద్ధురతర ప్రౌఢిమ ఁబ్బియుబ్బి
ఆనందపరవశుండై యొక్కరారాజు
పల్యంకికను తాన బట్టి మోచె
ఇచ్చినా రీవులను నిటుల్ హెచ్చుగాను
మెచ్చినారలు సేవింపఁజొచ్చినార
లాంధ్రనరపాలు రోర! గుణాలవాలు
రేమివర్ణింపగల మాయిలేశ్వరులను!!

ఉ. రాజులుమెచ్చి యిత్తు రను రాణ దనర్చుటనో? మహో
త్తేజముఁగూర్పనా నవెడి తెంపుననో? మతికేలొకో? సుధీ
రాజులు బూనఁగాదగిన రమ్యకవిత్వము నిర్వహింప
ని స్తేజులు గొందఱూని, రయో! దివ్యత నాటితో దీరకుండునే?

సీ. ఒకఁడు స్వాప్నిక గాథ నొనరంగఁగూర్చునే
నద్దాని నే గూర్తు రఖిలకవులు
జతుశ్లేషల నొకండు చాతుర్యమునుఁజూప
నితరు లందుల కబ్బురెత్తుచుంద్రు
గర్భవృత్తాదుల ఘనుఁడొక్కఁడైనచో
నితరు లాతని మించ నెగురుచుంద్రు
నైరోష్ఠ్యనియమంబు నవధరింపఁగ నొక్క
డతని మించగవత్తు రందఱటవు
ఒకనికేదైన వింత యె త్తొదవెనేని
ఇతరు లసమర్థు లాపుంత నెగురసాగి,
ఏవముఁజనింపఁ జేసినా రెల్లవారి
కల్ల నడుమంత్రపు కవిత్వ మల్లువారు.

సీ. అభినవ కల్పన ననలఁ వారెడు సాల
మక్కటా స్తంభించి యవయసాగె
సుమఫలాదుల సదా సౌరభంబులనీను
తరు వంధతమసానఁ దగులుకొనియె
తేజాన నోజాన దీపించు ఘనశాఖి
దినదిన క్రశిమచేఁ దెల్లవాఱె
ఆబాలగోపాల మాశ్రయదాతయై
యొప్పదానికి కళల్ దప్పిపోయె
అయ్యయో యిట్లు పెక్కేడు లనద యగుచు
నంధతమసంబునం బడి యవయు నవయ,
నయ్యొ, చిరకాలమునకు నరాకగమంబు,
నంత బుధలోకమున కబ్బెఁ గొంత తెల్వి.

సీ. మోహోపదేశతమో ముద్రితంబైన
కను విచ్చి లోకంబుఁ గాంచినారు,
అలసత్వమున మన మఱయుమైతిమి తల్లి
నక్కటా యని మదిఁ బొక్కినారు
ఆహా! మనోజ్ఞత యథ్వాన్నమై యుంటు
వడె గదా యని చాల వగచినారు
గతజలబంధన కరణ మయ్యెను మన
పోషణం బనుచును పొగిలినారు
ఏమిచేయుద మీలోప మెటులదీర్త
మేది తెరవిఁక గంతవ్యమెయ్యది?—యని
బుద్ధిజింతించి, యనలెత్తు పుంతలరసి
పూనినారి ద్ధపువాఙ్మయపోషణమున.

సీ. దినపత్రికల దివ్యతేజంబు వెదజల్లి
సేవించు నదె యొక స్థిరయశుండు.
విజ్ఞానసర్వస్వ విభవంబుఁ జేకూర్చి
వెలయించు నొక్క వివేకధనుఁడు
ప్రాచ్యవైభవములు పరిఢవిల్లఁగఁ గళా
లయము నిల్పెడు నొక్క రమ్యకీర్తి
గ్రంథజాలంబు లగ్రస్థానముల నుంచ
యత్నించు నొక్క యమేయబుద్ధి
దినదినంబును క్రొత్తలఁ దెచ్చికూర్చి
మారసాలను సలరింప మహితగుణులు
సర్వవిధముల జతనముల్ సలుపుచున్న
వార, లయ్యుత్తములు సదా వఱలుగాత.

తామర తైలము

తామర - తీట - దురద మొదలగువాటికి మంచిమందు. డబ్బా 1-కి వెల అణాలు 0-6-0 మాత్రమే

అమృతాంజనము డిపో - బొంబయి - మదరాసు

నాస్తికదర్శనములు

శతావధాని వేలూరి శివరామశాస్త్రి గారు

స్వరూపము

నాస్తికమతాచార్యులు తమ మతమును గుఱించి రచించిన స్వతంత్రగ్రంథములు మనకుఁ గానవచ్చుట లేదు. బౌద్ధులయు జైనులయు మతములు కొంచెముగా నైనను గానవచ్చుచున్నవి. కాని, చార్వాకమత మూలగ్రంథములు స్వల్పముగ నైనఁ గానవచ్చుట లేదు. ఈమతమును ఖండించువారు తమ ఖండనమునకు ఉపయోగించునంతవట్టు ప్రతిపాదించిన విషయమే తన్మతస్వరూపమునకాధార మగుచున్నది. 'సర్వదర్శన సారసంగ్రహము'నందు చార్వాకమతమును మాధవాచార్యులవారు ఉపపాదించియున్నారు. ఆ విషయమును గొంత యిట నాంధ్రీకరించుచున్నాఁడను.

చార్వాకదర్శనము

"చార్వాకుని చేష్టితము దురచ్ఛేద మయినది. ప్రాణులందఱును తలంచుగా—

గీ. బ్రదుకువఱ్ఱును సుఖముగా బ్రదుకవలయు
మృత్యుముఖమునఁ బడనివాఁ డెవఁడు లేఁడు
బూదెనలుసులుగా మాఱిపోయినట్టి
కాయ మీయది మఱల నేగతిని వచ్చు?

అను లోకగాథ ననుసరించుచు నీతికామశాస్త్రానుసారముగా అర్థకామములనే పురుషార్థములనుగాఁ దలంచుచుఁ బారలౌకిక మగు నర్థము నపహ్నవించుచు చార్వాకమతము ననుసరించువారుగానే కానఁబట్టుచున్నారు. కావుననే ఆ చార్వాకమతమునకు 'లోకాయతము' అను అన్వర్థ మగు నామాంతరము.

నేల నీరు నిప్పు గాలి యను నాలుగు తత్త్వములనుండి పరిణమించిన దేహాకారములవలన సురాబీజములనుండి మదశక్తివలెఁ జైతన్యము పుట్టుచున్నది. ఆ దేహాకారములు నశింపఁగా, ఆ చైతన్యము కూడ నశించును.

విజ్ఞానఘనమైన ఆచైతన్యము భూతములనుండి పుట్టి, వానితోపాటు నశించును. దేహములఁ బాసినచో దానికి సంజ్ఞ (జ్ఞానము) ఉండదు. చైతన్యముతోఁ గూడిన దేహమే ఆత్మ. వేఱుగా ఆత్మ లేదు. ఉన్న దనుటకుఁ బ్రమాణము లేదు. ప్రత్యక్షప్రమాణమే ప్రమాణము. అనుమానాదులకుఁ బ్రామాణ్యము లేదు.

ప్రేయాలుల కౌఁగిలులవలనఁ గలుగు సుఖమే పురుషార్థము. ఇందును దుఃఖ ముండుటఁజేసి పురుషార్థము కా దనరాదు. ఏలన, అనివార్యమైన దుఃఖమును బరిహరించి సుఖము మాత్రమే అనుభవింపఁదగినది కదా! చేఁపలు కావలయు వాఁడు ముల్లుఁజేఁపలను పొలుసులచేఁపలను బట్టుకొని, తనకుఁ గావలయు పదార్థమునే స్వీకరించును. (౧) ధాన్యము వలయువాఁడు పొల్లుతోఁగూడిన వానిఁ గైకొని యుపయుక్తమునే గ్రహించును. దుఃఖభీతిచే ననుకూల సుఖము నెవఁడును వీడనాడఁడు. జంతువులు తినిపోవు నని వరిపైరు నాటకుందురా? బిచ్చగాండ్రు కల రని కుండల వండకుందురా? దృష్టమగు సుఖము భీరుఁ డెవఁడేని వీడుచో వాఁడు పశువు.

చ. సరసుల కెప్పుడున్ విషయసంగమజాతసుఖంబు దుఃఖసం
కరమని లోన నెంచి విడఁగాఁదగు నంట! విముక్తార్థభావ మా
వరులను దెల్లబియ్యము నపారముగా నిడుచుండు వానినిం
బఱసని, పెల్లు పొల్లులకుఁ బట్టని, యెవ్వఁడు పాఱఁబోసెడున్.

ఓయీ! పారలౌకిక సుఖము లేనియెడలఁ జాల ధనముచేతను శరీరాయాసముచేతను సాధ్యమైన అగ్నిహోత్రము మొదలగు కర్మలయందు విద్యావృద్ధు లెటులు ప్రవర్తించుచున్నా రన్నచో నదియుఁ బ్రమాణము కాదు. వైదికులమని తలఁచు ధూర్తబకములచే నొండొండ అనృత వ్యాఘాత పునరుక్త దోషములచే కర్మకాండప్రామాణ్యవాదులు జ్ఞానకాండమును, జ్ఞానకాండ ప్రామాణ్యవాదులు కర్మకాండమును, ప్రక్షిప్త మొనర్చుటచేతను త్రయి ధూర్తప్రలాపమాత్ర మగుటచేతను అగ్నిహోత్రము మొదలగునవి బ్రదుకు దెఱువునకు బరమప్రయోజనములు. ఇందుల కాభాణకము కలదు:—

గీ. అగ్నిహోత్రంబు వేదత్రయంబు మఱియు
బూదెతాల్చుట దండంబు పుచ్చికొనుట
పౌరుషము బుద్ధియును లేనివారలకును
బ్రదుకుదెఱు వని యా బృహస్పతి వచించె.

కావున ముల్లు మొదలగు వానివలనఁ గలుగు బాధయే నరకము. లోకసిద్ధుఁ డగు రాజు పరమేశ్వరుఁడు. దేహనాశము మోక్షము.

దేహమే యాత్మ యను సిద్ధాంతమునందే 'నేను కృశుఁడను; నేను నల్లనివాఁడను' అనునెడల సామానాధికరణ్యము కుదురుచున్నది. 'నా శరీరము' అను వ్యవహారము "రాహువుయొక్క తల" అనునటులు ఔపచారికము. అనఁగా, దేహమే ఆత్మ. కావున [తాను] నేను కృశుఁడను అనునెడ అన్వయము సరిగా నుండును. అయితే

---

(౧) ఈ యర్థము గల వాక్యములు 'స్వరితాత్సంహితాయా మనుదాత్తానామ్ - ౧-౨-౩౯ - ఇత్యాది సూత్రభాష్యములందుఁ గానిపించుచున్నవి. వీని పౌర్వాపర్యము విచారింపవలసి యున్నది.

'నా శరీరము' అనునది యెటులు? అనఁగా, శరీరమే తాను. తాను శరీరముకంటె వేఱు కాఁడు. శరీరముకంటెఁ దాను వేఱగుచోఁ గాని 'నా శరీరము' అనునది కుదుర దన్నచో 'రాహువుయొక్క తల' అను ప్రయోగమువలె నౌపచారికము. రాహునకు తల వినాగా శరీరము వేఱే లేదు. అటులు లేకున్నను తలకంటె వేఱుగాఁ గొంత యున్నటులు 'రాహువుయొక్క' అని వాడఁబడుచున్నది. అటులే నాశరీరము' అనునది యౌపచారిక మని యెఱుఁగదగు. ఈ విషయ మంతయు నీక్రిందిశ్లోకములచే సంగ్రహింపఁబడినది:—

"అత్ర చత్వారిభూతాని భూమివార్యనలానిలాః
చతుర్భ్యః ఖలు భూతేభ్య శ్చైతన్య ముపజాయతే
కిణ్వాదిభ్య స్సమేతేభ్యో ద్రవ్యేభ్యో మదశక్తివత్
'అహంస్థూలః కృశోస్మీ' తి సామానాధికరణ్యతః.
దేహస్థౌల్యాదియోగాచ్చ సఏవాత్మా నచాఽపరః
'మమదేహోయ' మిత్యుక్తి స్సంభవే దౌపచారికీ"

పృథివ్యప్తేజో వాయువు లను నాలుగుభూతములనుండి, సురాబీజములనుండి మదశక్తివలెఁ జైతన్యము పొడముచు. 'నేను స్థూలుఁడను. కృశుఁడను' అను ప్రయోగ సామానాధికరణ్యమువలనను స్థౌల్యాది యోగమువలనను దేహమే ఆత్మ. మఱొండు కాదు. 'నా దేహము' అనునది ఔపచారికము.

స్వభావమువలననే జగతి కలుగుచున్నది.

ఆ॥ నిప్పు వేఁడిగాను నీరు చల్లనిదిగా
గాలి సమస్పర్శుఁడు గలదిగాను
ఎవఁడు వీని నిట్లు సృష్టించియున్నాఁడు?
వాని యునికి ప్రకృతివలనఁ గలుగు.

ఈ విషయము నంతయు బృహస్పతి యిటులు వక్కాణించియున్నాఁడు:—

గీ॥ స్వర్గములు లేవు. లే వపవర్గములును.
పారలౌకిక మగు నాత్మ వేఱ లేదు.
వర్ణములు నాశ్రమాదులౌ వానిక్రియలు
నుంత యేనియు ఫలమునుఁ జూప లేవు.

గీ॥ అగ్నిహోత్రంబు వేదత్రయంబు మఱియు
బూదెపూఁతయు దండంబు పుచ్చికోలు,
పౌరుషము బుద్ధియును లేనివారలకును
బ్రదుకుదెఱువుగఁ జేసిరి బ్రహ్మగారు.

క॥ క్రతువునఁ జంపంబడు పశు
తతి స్వర్గం బరుగుజాడ తప్పనిచో, నా
క్రతువుల యజమానులు తమ
పితరుల నేలా వధింప విడిచెదరౌరా!

గీ॥ చచ్చిపోయినవారికి శ్రాద్ధకర్మ
తృప్తికిని దాను హేతువౌనెడల, నింకఁ
దిరుగు జంతువులకును బాథేయకల్ప
నంబు లోకంబునందు వ్యర్థంబు కాదె!

క॥ దానం బిచ్చినచో స్వ
ర్గానం బడియున్నవారు కడుఁ దృప్తిపడం
గా, నిట మేడలనుండెడు
మానిసిమూకలకు నేల మఱి యీయ రహో!

గీ॥ బ్రదుకువట్టును సుఖముగా బ్రదుకవలయు,
బదులు చేసియు నేయిఁ ద్రావంగవలయు,
బూదెవలుసులుగా మాఱిపోయినట్టి
కాయ మీయది మఱల నేగతిని వచ్చు?

క॥ ఈకాయ మీఁగి పర మగు
లోకము వెంచేయుచో 'నహోపాలో' యని శో
కాకులు లగు సఖిబంధుల
యాకలనము మఱలఁ జేయునయి రాదేలా?

ఉ॥ కావునఁ బ్రేతకార్యములు కావు ఫలప్రదముల్. ద్విజాథముల్
జీవనమార్గముం గడవఁజేసి రుపాయము. వేదకర్తలున్
మూవురు, భండధూర్తులును మొండినిశాచరుఁ డన్నవాఁడు వా
చావిధి వాగుచుండుదురు 'జర్ఫరితుర్ఫరి' యంచుఁ బండితుల్.

సారాంశము

ఈమతమున నీతియుక్త మగు సుఖోపభోగమే పరమపురుషార్థము. ప్రత్యక్షప్రమాణమే ప్రమాణము. తదితరములు అప్రమాణములు. వీరు అనుమానానుమితిశబ్దప్రమాణములను ప్రాథముగా ఖండించియున్నారు. అఖండనమును బౌద్ధులు ఖండించిరి. వారిని ఖండించి యొకరీతిగా ఆర్హతులు తామొక మతమును సిద్ధాంతముచేసికొన్నారు.

నాస్తికశబ్ద విచారము

పాణిని 'నాస్తికః' అనుశబ్దము నిటులు నిర్వహించినాఁడు:- "అస్తి నాస్తి దిష్టం మతిః" (౪-౪-౬౦) కాశికాకారుఁడు ఈ సూత్రమునకు ఇటులు అర్థమును వ్రాసెను:—

ప్రథమాసమర్థము లయిన అస్తి-నాస్తి-దిష్ట' అనువానికి షష్ఠ్యర్థమున ఠక్ప్రత్యయము. 'ఇతనికి మతి కలదు గాన ఆస్తికుఁడు; ఇతనికి మతి లేదు కాన నాస్తికుఁడు. మతియున్నమాత్ర ప్రత్యయము రాదు. ఇఁక నేమి? పరలోకము కలదను మతి యితనికిఁ గలదు. కాన ఆస్తికుఁడు; తద్విపరీతుఁడు నాస్తికుఁడు. ఈ యర్థము అభిధానశక్తిస్వభావమువలన (లోకమునందలి వాడుకవలన) లభించును అని. కైయటుఁడు:—

పరలోక కర్తృకా చ సత్తా విజ్ఞేయా-అని వ్యాఖ్యానము వ్రాయుటచే పరలోకము కలదను మతి కలవాఁడు ఆస్తికుఁ డని తెలుచున్నది. అయితే మనువు:— వేదము ప్రమాణము కా దని వాదించువాఁడు నాస్తికుఁడు. అను నభిప్రాయమును [౨-౧౧-శ్లో] ఇచ్చియున్నాఁడు. మఱికొందఱు 'ఈశ్వరుఁడు లేఁడనువాఁడు నాస్తికుఁడు' అని యభిప్రేతు లగుచున్నారు. వారి మతమున సాంఖ్యమీమాంసాదర్శనములను నాస్తికము లని చెప్పవలసివచ్చును. గాని, నాస్తికుఁడు కూడ ఆమతములు నాస్తికమతము లని చెప్ప నొల్లఁడు.

కొందఱు వెనుకఁ జెప్పినదంతయు సంగ్రహించి మఱికొంత చేర్చి యిట్లు చెప్పుచున్నారు. "పరలోకము లేదు; తత్సాధన మగు అదృష్టము - తత్సాక్షి యగు ఈశ్వరుఁడును - లేరను బుద్ధి యెవనికిఁ గలదో, వాఁడు నాస్తికుఁడు."

ఈ మతమునందలి ఏకదేశిమతస్థులు కొంద ఱిట్లు చెప్పుచున్నారు:— పరలోకము ఈశ్వరుఁడు లేరు అనువాఁడు నాస్తికుఁడు. ఈ యుదాహరించిన మతముల నాలోచింపఁగా ఇట్లు తేలుచున్నది:—

వేదకాలమునుండి సూత్రకాలముదాఁక కర్మవిధులు మిగులఁ బ్రచారమునం దుండుటవలన, ఆకర్మవిధులు చాలవఱకు ముఖ్యముగా పరలోకమునందు పొందఁదగు ఫలములు కల వగుటఁజేసి, యపుడు పరలోకమునందు విశ్వాస మత్యావశ్యక మాయెను. కానిచోఁ గర్మానుష్ఠాన మే సంభవింపక పోయియుండును. అనేకము లగు నీ కర్మముల ననుష్ఠించియుఁ బ్రత్యక్షముగ ఫల మిసుమంతయుఁ బొంద మిచేఁ గాని, కొండొక కారణముచేఁ గాని, యెవరికిఁ గర్మవిధియందు శ్రద్ధ నశించెనో, వారికిఁ గ్రమముగా పరలోకమునందు విశ్వాసము హ్రస్వమైపోయి యుండును. బహుళాయాససాధ్యము అయిన కర్మ ఫలము ఈలోకమునందే చవిచూడ నెంచిన వీరికి, ఆస లడుగంటుట వలనను, వీరి ప్రతిపక్షులు కర్మలు ఫల మిచ్చి తీఱు నని సమర్థించు కొఱకు మిక్కుటముగా పరలోకముఁ గూర్చి వ్రాయుటవలనను, వారు పరలోకమే లేదను వాదముఁ గొనియుండురు. దానఁ జేసి కాశికా కారుని వ్యాఖ్యానము సమంజసముగా నన్వితమగును. మఱియు వేదాఽప్రామాణ్యవాదియు నాస్తికుఁ డను నిర్వచనము కూడ సరి యయినదియే. ఎట్లనఁ బరముఁ దిరస్కరించువారు తత్ప్రతిపాదకము లగు వేదములను దిరస్కరింప వెనుదీయరు. తల్లి చెవులఁ ద్రెంపువారికి పినతల్లి చెవులు బీఱపువ్వులును కావు కదా!

"ఈశ్వరుఁడు లేఁ డనువాఁడు నాస్తికుఁ" డను వాద మర్వాచీనము. అధ్వరమీమాంసకానుష్ఠితము లగు కర్మలలో నీశ్వరునిఁ బ్రవేశపెట్టుట కవకాశము లేదు. కావున అచటనచట యాగములలో ఈశ్వరార్చనము కూడ అర్వాచీనులచేఁ బ్రవేశపెట్టఁబడి యుండును.

కాలవిపరిణామమువలన ఏకైకధర్మానుయాయులు స్వప్రతి పక్షులకు నాస్తికపదమును బ్రయోగించుచు వచ్చిరి.

'లింగార్చనపరా శైవా నాస్తికా స్సంప్రకీర్తితాః'

అని మాధ్వులును-

తప్తముద్రాంకితతను ర్నాస్తికం ధర్మ మాస్థితః
పశుతుల్య స్స విజ్ఞేయ స్సర్వకర్మసు గర్హితః,

అని శైవాదులును-ఇట్లు తదితరులును-ఒకరినొకరు నాస్తికు లని దూషించికొనుట సాజమయినది. ఇది యంతయు విద్వేష ప్రసూత మని విశేషించి చెప్ప నక్కఱలేదు.

౨ లౌకాయతికులు

లౌకాయతిక యను నామము నాస్తికాపర నామధేయమే. 'లోకాయతమ్ అధీతే, వేదవా' అను నర్థమున ఠక్ప్రత్యయము చేయఁగా లౌకాయతికశబ్దము నిష్పన్న మగును. పాణిని సూత్ర పూర్వకముగా ఈశబ్దమును నిర్వచింపకున్నను క్రతూక్థాదిగణమున లోకాయతశబ్దమును బఠించియుండుటఁజేసి యీవ్యుత్పత్తి యాయన కభిప్రేతము.

3 లోకాయతికుఁడు

ఒకానొకట లౌకాయతిక శబ్దస్థానమున లోకాయతశబ్దము కూడఁ గలదు. శారీరకభాష్యమున:— లోకాయతికానా మపి చేతన ఏవ దేహః, (౨-౨-౨) ఇట్లే 3-3-౫3 సూత్రభాష్యమునఁ గూడఁ గలదు. ప్రతాపరాయసంస్కృత మగు మహాభారతము (౧-౭౦-౪౯) నందును గలదు.

౪ లోకాయతుఁడు

కొండొకట నాస్తికపదమునకుఁ బర్యాయముగా లోకాయత పదము వాడఁబడుచున్నది. రామతీర్థకృత మగు వేదాంతసార టీకలో (జాకోబ్ పరిష్కృతము) 'లోకాయతానాం = చార్వాకవిశేషా ణామ్' అని ౧౪౧ వ పుటలోఁ గలదు. హరిభద్రసూరి షడ్దర్శనసము చ్చయమున—

లోకాయతా వదం త్యేవం నాస్తి దేవో న నిర్వృతిః
ధర్మాఽధర్మౌ న విద్యేతే న ఫలం పుణ్యపాపయోః

అని కలదు. తట్టీకాకారుఁడు మణిభద్రుఁడు లోకాయతపద మునకు నాస్తికు లని యర్థము వ్రాసెను. శ్రీహర్షుఁడు నైషధీయమున ౧౨వసర్గ-౯౪ వ శ్లోకమున లోకాయతపదమును నాస్తికార్థమునఁ బ్రయోగించెను. ఈయర్థమునఁ గ్రమముగా లౌకాయతికులు, లోకా యతికులు, లోకాయతులు అనుపదములు ప్రచారములోనికిఁ దేఁబడి నవి. లోకాయత మనఁగా చార్వాకశాస్త్రమని యమరటీకాకారుఁడు వ్రాసెను. అయినను ఈపద మీ యర్థమునందే శక్తము కాదు. సామా న్యముగాఁ దర్కశాస్త్రముగూడ దీని కర్థము. ఈపదము తార్కిక పర్యాయ మని వ్రాయుచు శబ్దకల్పద్రుమకారుఁడు దానికిఁ బ్రమాణ ముగా—

ఐక్యనానాత్మసంయోగ సమవాయవిశారదైః
లోకాయతికముఖ్యైశ్చ శుశ్రువు స్స్వన మీరితమ్.

[౨౪౮-౩౦-హరివంశే]

ఈశ్లోకము నుదాహరించినాఁడు. [ముద్రితపుస్తకములలో నీ శ్లోకము కానరాలేదు.]

రామాయణమునకుఁ టీక వ్రాసిన తిలకుఁడు-

కచ్చిన్న లోకాయతికాన్ బ్రాహ్మణాన్ తాత సేవసే
అనర్థకుశలా హ్యేతే బాలాః పండితమానినః [౨-౩౮]

అను శ్లోకమునందలి లోకాయతికశబ్దమునకు శుష్కతర్క వావదూకు లని యర్థము చెప్పి, దీని ముందున్న

ధర్మశాస్త్రేషు ముఖ్యేషు విద్యమానేషు దుర్బుధాః
బుద్ధి మాన్వీక్షికీం ప్రాప్య నిరర్థం ప్రవదంతి తే - (౨-౩౯)

ఈశ్లోకము నందులకు బ్రమాణముగా నుద్ధరించినాఁడు. ఇది బౌద్ధులఁ గూడ సంగ్రహించుచున్నది. అచట లోకాయతపదముచే

వితండాశాస్త్రము బోధింపఁబడుచున్నది. అభిధానప్రదీపికలో

వితండసత్థం విఞ్ఞేయం యంతం లోకాయతం-

అని కలదు. ఈవిచారణవలన లోకాయతికశబ్దము తొలుత శుష్కతర్కవావదూకులఁ జెప్పునదిగా నుండి, పిదపఁ దత్సామ్యమునఁ జేసి నాస్తికులఁగూడఁ జెప్పున దాయెను. లోకాయతాపరనామము కల యీ వితండాశాస్త్రమే హేతుశాస్త్రమని చెప్పఁబడుచు, నచట నచట, నిందింపఁబడుచున్నది.

(*) కేవలహేతువాదుల గర్హించుట ప్రసిద్ధమే కదా!

హైతుకాన్ బకవృత్తీంశ్చ వాఙ్మాత్రేణాఽపి నార్చయేత్

[విష్ణుపు-౩-౧౮-౯౯]

కొన్నితావుల సదుక్తి చెప్పువాఁడును హైతుకుఁడు నాఁ బడుచున్నాఁడు:—

త్రైవిద్యో హైతుక స్తర్కీ నైరుక్తో ధర్మపాఠకః
త్రయ శ్చాశ్రమిణః పూర్వే పరిష త్స్యా ద్దశావర

[మను-౧౨-౨౧౧.]

ఇట హైతుకుఁ డనఁగా శ్రుతిస్మృత్యవిరుద్ధశాస్త్రజ్ఞుఁ డని కుల్లూకభట్టు వ్యాఖ్యానము.

౫ బార్హస్పత్యుఁడు

నాస్తికునకు బార్హస్పత్యుఁ డనియుఁ బేరు కలదు. హేమచంద్రుఁడు:—

బార్హస్పత్య స్తు నాస్తికః

అని తన నిఘంటువున వ్రాసియున్నాఁడు. బృహస్పతి నాస్తికవాదమున కాచార్యుఁ డని యెల్లెడఁ బ్రసిద్ధము. కావుననే కాఁబోలు మాధవాచార్యుఁడు చార్వాకునకు బృహస్పతి మతానుసారి యని విశేషణమును దగిల్చినాఁడు. మిగులు తీర్థకారులును నాస్తికునిఁ దెల్పవలయుపట్ల నచటనచట బార్హస్పత్యపదమును వాడుచుందురు. ఈ వాదమునకు మైత్ర్యుపనిషత్తు ౭. ౮. మొదలగునవి మూలములుగాఁ గాన వచ్చుచున్నవి. ఆయాయిచోటుల బృహస్పతి యసురులకు నాస్తికవాద ముపదేశించినటులు చూపబడినది.

"బృహస్పతి శుక్రాచార్యునివేషము వైచికొని యింద్రుని యభ్యుదయమునకును, అసురుల నాశమునకును, ఈ అవిద్యను సృజించెను. ఈ యవిద్యచే మంగళము నమంగళముగను, అమంగళమును మంగళముగను తలఁతురు. వేదశాస్త్రములకు దూరముగా నుండవలయు నందురు."

ఈయుపనిషత్తునందే కొండొకటి:—

"ఒకానొకపుడు దేవతలును అసురులును ఆత్మతత్త్వమెఱుఁగ బ్రహ్మకడ కేఁగి నమస్కరించి యిట్లు పలికిరి:-భగవానుఁడా! మే మాత్మతత్త్వ మెఱుఁగగోరి మీకడకు వచ్చితిమి. మాకుఁ దెలుపుము. అనఁగా బ్రహ్మ ఆలోచించి యీ రాక్షసులు అన్యతాత్ములు. అనఁగా దేహాత్మవాదులు. కాన, దేవతల కుపదేశించినదానికంటె భిన్నముగా నుపదేశింపఁదగు నని యటు లానెర్చెను. ఆ మూఢులు ఆయుపదేశమును నిక్కమనుకొని, అనూయాపరులు - ముక్తివిరోధులు - అనృతవాదులునై ఇంద్రజాలమువలె అనృతమును సత్యముగాఁ గాంచిరి. కాన వేదమార్గము సత్యము. వేదములను విద్వాంసులు పోషించుచున్నారు. కాన బ్రాహ్మణుఁ డవైదికముఁ జదువఁగూడదు.

బృహస్పతియే కాక బ్రహ్మకూడ బోధకుఁ డని తేలుచున్నది. ఛాందోగ్యోపనిషత్తునందుఁ గూడ అసురులు దేహాత్మవాదులని కలదు. [౮-౮] అట విద్యాదాత బ్రహ్మపరనామధేయుఁ డగు ప్రజాపతి. బృహస్పతి కాఁడు. ఆకథాసార మిట నుదాహరించుచున్నాఁడ—

"దేవతలపక్షమున నింద్రుఁడును అసురులపక్షమున విరోచనుఁడును తత్త్వాన్వేషణమునకు దర్భపవిత్రపాణులై ప్రజాపతి కడ కేఁగి బ్రహ్మచర్యముఁ గైకొని మున్నూరేండ్లు నివసించిరి. ప్రజాపతి వారి కొక నీరికుండయందుఁ బ్రతిబింబమును జూపి యిదియే యాత్మ అని తెలిపెను. వారలు నెఱింగితి మని చనిరి. పిదప నింద్రుఁడు సందిహానుఁడై తృప్తి నొందలేక, మఱలఁ బ్రజాపతికడ కేఁగి ఆత్మతత్త్వ మెఱిఁగెను. విరోచనుఁడు శరీరమే ఆత్మయనుకొని యసురులకు శరీరమే ఆత్మ యని బోధించెను. ఎట్లనఁగా - ఈలోకమున ఆత్మ పూజనీయమును పరిచర్యమును. ఆత్మను బరిచరించుచు ఇహాముత్రల సుఖ మందును."

ఈ సంప్రదాయము నేఁటికిఁ గలదు. దానహీనుని శ్రద్ధాహీనుని యజ్ఞము చేయనివానిని అసురుఁ డని శిష్టులు తలఁతురు. ఈ యుపనిషత్తు శ్రద్ధాదుల బోధింపక యసురుల నుపపాదించుచున్నది. [తత్పక్షార్థమున] ప్రేతశరీరము నీ యుపనిషత్తుచే సంస్కరించి బట్టలతో నలంకారములతోను అలంకరించుచున్నారు. ఈ (శవ) సంస్కారముచే ఈలోకమును జయింపఁగల మని వారి తలఁపు.

ప్రజాపతియంతవాఁడు ఎంతటి యసురుల నైనను వంచించి యుండఁ డని తలఁచి యిటీవలి మైత్ర్యుపనిషత్తున బృహస్పతి నాస్తికోపదేష్టగాఁ జెప్పంబడెనని మోక్షమూలర్:—

It is not unlikely that Brihaspathi was introduced in the lattr Upanishad in order to take the place of Prajapathi, because it was felt to be wrong that this highest diety should ever misleds anybody, even the demons.

అని వ్రాసినాఁడు. బృహస్పతిపేరులు పలుతెఱంగులఁ గానవచ్చుచున్నవి. ధర్మశాస్త్రకర్త యగు బృహస్పతి యొకఁడు కలఁడు. భారతముననే కొండొక బృహస్పతి (౨) ఉశనునితోఁ గూడ [ఉశనుఁడు వేఱు - బృహస్పతి వేఱు] వంచనాశాస్త్రకారుఁ డని కలదు. ఋగ్వేదమున [నాయెఱిఁగినంతవట్టు] బృహస్పతిపేర నిరువురు ఋషులు కలరు. అం దొకఁడు (3) అంగిరసుఁడు. కొండొకఁడు (౪) లౌక్యుఁడు. ఈలౌక్యునకును లౌకాయతికమునకుఁ గల సంబంధము

(*) చూ మను ౨-౧౧. చూ. మహాభారతము. (౧) ౧౩-౧౧౨. (౨) ౧౩-౩౯; ౮-౧౦. (3) ౧౦-౭౧. 'కవిబోధాదాంగిరసే' అను సూత్రము చూ. (౪) ౧౦-౭౨. (౫) ౮-౯౬-౧౫.

విచారింపఁదగియున్నది. తత్సూక్తములలో నాస్తికవాదగంధమైనను లేదు. ఋగ్వేదముననే (౪) బృహస్పతి యను పేర నొక దేవత కలదు. ఈభాషాటవియందు ఏతి పట్టుకొన్నచో బృహస్పతు లింకను దొరకకపోరు. కాని దొంగ యెవఁడో తేలఁడు. మహాభారతము ఏబృహస్పతికి వంచనాశాస్త్రకర్తృత్వ మారోపించుచున్నదో ఆబృహస్పతికి యీ గౌరవమున కర్హుఁడు.

ఉశనా వేద యచ్ఛాస్త్రం యచ్చ వేద బృహస్పతిః
స్త్రీబుద్ధ్యా న విశిష్యేతే తాస్తు రక్ష్యాః కథం నరైః?
స్త్రీణాం బుద్ధ్యర్థనిష్కర్షా దర్థశాస్త్రాణి శత్రుహన్
బృహస్పతిప్రభృతిభి ర్మన్యే సద్భిః కృతాని వై

[మహా-భా-౧౩-౩౯-; ౮-౧౦-]

ఇటులు కాక మైత్ర్యుపనిషత్తునందలి బృహస్పతియే తత్కర్త యనుఁడు. నిర్వివాదము. దేవాచార్యుఁడును - పురోహితుఁడును నగు బృహస్పతికి నాస్తికవాదకర్తృత్వ మారోపించుట విస్మయావహమే! ఉపనిషత్కారుల ట్లారోపింప నేమి హేతువో?

౬. చార్వాకుఁడు

చార్వాకదర్శన మను పేరఁ బరఁగు గ్రంథమే నాస్తికశాస్త్రమునఁ బ్రసిద్ధగ్రంథము. ఇంకను గ్రంథము లు దొరకనంతవఱకు దీనినే వారి యుద్గ్రంథముగా నంగీకరింపవలసియున్నది. సర్వదర్శనసార సంగ్రహమున మాధవాచార్యులు—బృహస్పతిమతానుసారియు నాస్తిక వాదశిరోమణియు నగు చార్వాకునిచే — అని వ్రాసినారు. ఇటులు చాలమంది చార్వాకుని నాస్తికశాస్త్రమునకుఁ గర్తగా వ్యవహరించుచున్నారు. కాన నీ చార్వాకుని విచారింతము. చార్వాకశబ్దమునకు ఇటులు వ్యుత్పత్తిని చెప్పుదురు. చారు + వాక,

చార్వాకః. [పృషోదరాది] చారు = లోకచిత్తాకర్షకమైన, వాక=వాక్యములుకలవాఁడు. మాక్సుముల్లర్:—

The name of Charvaka is clearly connected with that of Charva and this is given as synonym of Buddha by Balasastry in the preffa:e to his edition of Kasika.

అనివ్రాసెను. ఇది పొరబాటు. శ్రీ శ్రీ బాలశాస్త్రిగారు—చార్వీ బుద్ధః-అని కొంతగ్రంథము వ్రాసినారు. అది వారి సొంతము కాదు. 'సంమానసోత్సఙ్గన—' అను సూత్రము వైఁగల వృత్తి నను వదించిరి. అట — చార్వీ= బుద్ధిః- అని కలదు. బాలశాస్త్రిగారి 'బుద్ధః' అనునది ముద్రాదోషము. అతప్పు నొప్పుగాఁ దలఁచి ముప్పుగొన్నారు మోక్షమూలరు గారు.

మహాభారతమునఁ జార్వాకుఁ డొకఁడు కలఁడు. వానికిని నాస్తికమతమునకును బంధుత్వ మేమియును గానరాదు. అతఁడు బ్రాహ్మణద్వేషి. దానఁజేసి యీతఁడు రక్కసగాఁ దెలుపఁబడియుండెను. వేణీసంహారమునందలి చార్వాకుఁ డీతఁడే. కాని నాటకచార్వాకుఁడు కాన వేఱుగాఁ గానఁబట్టును. న్యాయకుసుమాంజలి యను గ్రంథము క్షణభంగవాది యగు బౌద్ధుని చార్వాకుఁ డని వాడినది. ప్రకాశకారుఁడు నటులే చెప్పెను:—

స్యా దేతత్ మా భూ దధ్యక్ష మనుమానం వా క్షణికత్వే, తథా హి సందేహోస్తు ఏతావతాఽపి సిద్ధం సమీహితం చార్వాకస్యేతి

[౧ స్త బక-౧౫-౨-సో-సా.]

విచారింపఁగా చార్వాకుఁడు వేఱు. బౌద్ధుఁడు వేఱు. చార్వాకుఁడు నాస్తికశిరోమణి. కాని స్వయముగా నాస్తికవాదరచయిత కాఁడు. ఈతఁడు బృహస్పత్యనుయాయి యని కానిపించెడిని.

౭. పాషండుఁడు, పాషండి, పాషండకుఁడు, పాషండికుఁడు

పాషండశబ్దము కూడ నాస్తికపరముగాఁ గవులచే వాడఁబడినది. శ్రీహర్షుఁడు నైషధీయమున [౧౭-౧౦౨]

బభాణ వరుణః క్రోధా దరుణః కరుణోజ్ఝితమ్
కిం న ప్రచండాత్ పాషండపాశ! పాశాద్బిభేషి నః

అని ప్రయోగించినాఁడు. సాంప్రదాయికులు దీనికిఁ గ్లిష్టముగా వ్యుత్పత్తి నిచ్చియున్నారు. పాపం + సనోతి = మాపుచేతను గలియికచేతను పాపము కలిగించువాఁడు. (౧) పృషోదరాదులలోఁ బెట్టి సాధింప వలయును. లేక, పాతీతి=పా (క్విప్) = వేదధర్మము షండయతి = పాడొనర్చువాఁడు. కాఁగా పాషండుఁడు. (౨) కొందఱు పాషండశబ్దము సంస్కృతము కా దనియు, వైదేశికము గాని ప్రాదేశికము కాని యగు ననియు నభిప్రేతు లగుచున్నారు. (3) ఈ శబ్దము న్యాయకుసుమాఞ్జలి మొ. గ్రంథములయందుఁ గూడఁ బ్రయుక్తమై యున్నది. బౌద్ధులయెడ నీశబ్దము అసకృదావృత్తమై యున్నది. అర్హతులుకూడ నీశబ్దముచేఁ దిరస్కృతులు కాకపోవుట లేదు. ఇంతియ కాదు. విరుద్ధాచారముకల ప్రతివాఁడును ఈశబ్దముచే వ్యపదేశింపఁబడుచున్నాఁడు. (౧) ఆటనట (౨) పాషండీ (3) పాషండక (౪) పాషండిక, పదము లీ స్థానమునఁ బ్రయోగింపఁబడినవి.

౮. పాషండుఁడు - బౌద్ధజైనుల యుద్దేశము

బౌద్ధగ్రంథములలోఁ బాషండపదమున కెక్కుడు ప్రచారమున్నది. ఆపదముచే బౌద్ధులు తమ్ము సంబోధించుకొనక తమకు విరుద్ధములగు నన్నిటియెడఁ బ్రయోగింతురు. వారు తొంబదియాఱు తెఱఁగులగు పాషండులు కలరని వ్రాసినారు.

కుటీసకాది చతుస్త్రింశత్ ద్వాసష్టి జటిలాః
ఇతి ష్ణ్ణవతీ ఏతే పాషండా సంపకాసితా

అభిధానప్పదీపికా-౪౪౦.

[కుటీచకాదినామములు ౩౪. మిగిలినవి ౬౨.]

---

(౧) 3-౧౮-వ-విష్ణు-పు-చూ. (౨) పాలనాచ్చ త్రయీ ధర్మః పాశబ్దేన నిగద్యతే తం షండయంతి తే యస్మా త్పాషండా స్తేన హేతు నా. (3) The great epic of the India (Hopkins) P-49. Foct note చూ.

(౧) పద్మపురాణము-ఉ-ఖం-౪౨ అ. (౨) చూ-విష్ణుపురాణమ్ (3) చూ-శబ్దరత్నావళి. (౪) చూ-మణిభద్రకృత షడ్దర్శనసముచ్చయటీక.

ఈ మతములు బ్రహ్మజాలసూత్రమున వర్ణింపఁబడ్డవి. అర్హాతులు ౩౬౩ పాషండులను జెప్పిరి.

అసి యసయం (౧౮౦) కిరియాణం అకిరియవా ఈణహుంతి చులసీ ఈ, (౮౪) అన్నణియ సత్తట్టీ వేణఇయాణంచ బత్తీసం(౩౨) [మణిభద్రః]

నాస్తికవాదమునకు మూలము

పాణిని 'నాస్తికి' శబ్దమును సాధించుటఁ జేసి యాతనికంటె నీవాదము ప్రాచీనతరము. మహాభారతము రామాయణము మైత్ర్యుప నిషత్తు ఛాందోగ్యము బృహదారణ్యకము, కఠము లందును నీవాదము కలదు. బ్రాహ్మణములందును నీవాదము కలదు. మంత్రభాగములందును నీ వాదము కలదు. దేవతలఁ గూర్చి ఋషులు ఆయాయి వస్తువులఁ బ్రార్థించుపట్లఁ జెప్పిన కొన్ని ఋక్కులలో - నీ విషయము కానిపించెడిని. ఏవిధముగా నైనను వారికోర్కి ఫలించు నెడ నామంత్రము మహిమ కలదని వారికి దానియెడఁ బ్రమాణబుద్ధి పొడమియుండును. ఇటులు ప్రామాణ్యముఁ గూడఁ గల్పింపక పోలేదు. అట హేతువు వారిస్తుతులు ఫలింపకుండుటయే. వ్యర్థమనోరథులకు బానఁ బ్రామాణ్య మెటులు? ఏ దేవునందు విశ్వాసము మితిమీఱి యుండెనో ఆ దేవునందే అవిశ్వాసము కూడ నొకపెడఁ బెరుఁగుచునే యుండెనని కానఁబడుచున్నది. ఈక్రింది విషయములు పై విషయమును స్థిరీకరించును.

(౧) యుద్ధమును గోరు నో జనులారా! ఇంద్రుఁడుండు నెడల మీ రింద్రునికొఱకు నిజ మగు స్తోమమును భరింపుఁడు. నేమర్షి యగు భార్గవుఁడు ఇంద్రుఁ డని యొకఁడు లేఁ డనుచున్నాఁడు. ఆ యింద్రు నెవరు చూచిరి? మే మెవరిఁ గొండాడుదుము ?

ఇట్లనుటఁజేసి యింద్రుఁడు వాదమాత్ర మని తేలుచున్నది.

(౨) ఓ స్తోతా ! నేనుగో ! నీప్రక్క నున్న నన్నుఁ గనుము. సర్వభువనములను మహాత్త్వముచేఁ దిరస్కరించుచున్నాను. సత్యోపదేష్టలగు విద్వాంసులు నన్ను స్తోత్రములచే సంతసపెట్టుచున్నారు మఱియు దారణశీలుఁడ నగు నేను భువనముల దద్దరిల్లఁ జేయుచున్నాను.

కొండొకట నిటులు చూపట్టెడిని.

(౧) జను లెవనిని ఘోరుఁ డందురో ఆ యింద్రుఁ డెటనున్నాడు? జనులు ఇంద్రుఁ డని యొకఁడు లేఁ డందురు. ఆ యింద్రుఁడు భయపెట్టి శత్రువుల దబ్బు హరించును. కాన నింద్రుని విశ్వసింపుఁడు ఇంద్రుఁడు కలఁ డని విశ్వసింపుఁడు.

ఈ సూక్తమువలన నా కాలమున నింద్రునియెడ విశయము కల దని తేలును. వైదిక దైవములలో నింద్రున కత్యున్నతపదవి కలదు. అటులు విచికిత్సయుఁ గలదు. మఱికొన్నిచోటుల నాతని యెడఁ బరమవిశ్వాసము కలదు—

(౨) యోధుఁ డగు నా యింద్రుఁడు గొప్ప బలముచే జనుల సౌఖ్యముకొఱకు యుద్ధము లొనర్చును. ఎప్పుడింద్రుఁడు చంప సాధన మగు వజ్రముచే మేఘములఁ గొట్టునో అపుడే ప్రకాశవంతుఁ డగు నాతనియెడ విశ్వాసము కలుగును.

(3) మిగుల గొప్ప యగు నింద్రునిబలముఁ జూడుఁడు. ఏలన నీతఁ డావులను గుఱ్ఱములను ఓషధులను నీరిని వనములను సంపాదించెను. ఆతని బలము నెడ విశ్వాసము చెందుఁడు.

(౧) ఇటులు పెక్కు లుదాహరింప నగును. ఈ పర్యాలోచనముచే మంత్రకాలము నాఁటికే దేవతలయెడ సంశయబుద్ధి కలిగ ననవచ్చును. బ్రాహ్మణసమయమునను, సూత్రకాలమునను, ఇట్టి విచికిత్స కలదని సువిస్పష్టము. వేయేల? జ్ఞాన మెపు డారంభమాయెనో అపుడే యీ విచికిత్స కారంభము. మంత్రములు కొన్ని యనర్థకము లని పలువు రుద్ఘోషించినారు. వారివాదము ఖండింప మహాసంరంభముతోఁ గొందఱు గ్రంథములు రచించినారు. అంతియకాక వారు స్వమతము నుపపాదింపను గూడఁ బలుగ్రంథముల వ్రాసియున్నారు. మంత్రము లనర్థకము లని ప్రతిపాదించు కౌత్సని-స్వనిరుక్తమునందు యాస్కుఁడు ఖండించినాఁడు. (౨)

3. సంఘర్షణము

నాస్తికశబ్దపరిణామమును రెండవప్రకరణమువలన నెఱిఁగియున్నారము. కాలము గతించినకొలఁది చార్వాకులును బౌద్ధులును ఆర్హాతులును నాస్తికమతము క్రిందఁ బ్రత్యేకముగా విభక్తు లయిరి. ఆ మూఁడును ఒండొం డభిన్నము లయినను అమూఁడు కలిసి నాస్తిక మతము అను శీర్షికక్రిందికి రా నవకాశము కలిగియున్నది. బ్రాహ్మణ మంత్ర, ఉపనిషత్, సూత్రకాలములందు నాస్తికమతము నుపపాదించు గ్రంథములు కానరావు. పురాణకాలమునందు అట్టి మతము

(౧) ప్రసుస్తోమం భరత వాజయన్త ఇన్ద్రాయ సత్యం యదిసత్య మస్తి, నేన్ద్రో) స్తీతి నేమతిత్వ ఆహ కఈం దదర్శ క మభిష్టవాయ. [౮-౧౦౦.] (౨) అయ మస్మి జరితః పశ్యమేహ విశ్వా జాతా న్యభ్యస్మి మహ్నా, ఋతస్య మా ప్రదిశో వర్ధయన్త్యా దర్దిరో భువనా దర్దరీమి.

(౧) యం స్మా పృచ్ఛన్తి కుహసేతి ఘోరే ముతే మాహు నైషో స్తీ త్యేనం, సో అర్యః పుష్టీ ర్విజ ఇవామినాతి శ్రదస్మై ధత్త సజనా స ఇంద్రః. [౨-౧౨-౫] (౨) స ఇ న్మహాని సమిధాని మజ్మనా కృణోతి యుధ్మ ఓజసా జనేభ్యః, అథా చ న శ్రద్ధధతి ఇంద్రాయ వజ్రం నిధ నిఘ్న తేవధం. [౧.౫౫-౫] (3) తదస్యేదం పశ్యతా భూరిపుష్టం శ్రదింద్రాస్య ధత్త నవీర్యాయ, సగా అవిందత్ సోఽవింద దశ్వాన్స ఓషధీః సో అపః సవనాని. [౧-౧౦౩-౫]

(౧) చూ-ఋక్-౧-౧౦౪; ౬-౬; ౬-౧౦౧; ౧౦-౨-౨ - Max Muller's Lectures on the origin of Religion P P 140 143-307-10. (౨) అథా పీద మంతరేణ మంత్రే ష్వర్థ ప్రత్యయో నవిద్యతే...యది మంత్రార్థప్రత్యయాయ అనర్థకం భవతీతి కౌత్సః; అనర్థకా హి మంత్రాః. [నిరుక్తమ్-పూ-ష-౧-౫-౧.]

అందలికథలయం దుపపాదింపఁబడి యున్నది. పదఁపడి మాధవాదులు ఖండనమున కుపయుక్తము లగు నంశముల నటనటనుండి యుద్ధరించుకొనినారు. పురాణకాలమునందలి నాస్తికమతకథ నొండు ఉద్ధరించుచున్నాను.

(౧) ధర్మజ్ఞుఁడును మహారాజు నగు వేనమహారాజసభలో బ్రహ్మచిహ్నధారియు నగ్నుఁడును మహాకాయుఁడును నరసిన వెండ్రుకలు కలవాఁడును చంకయందు నెమలి యీఁకలతోఁ గట్టిన చీఁపురుకట్టఁ దాల్చువాఁడును టెంకాయ కమండలువు చేఁబట్టినవాఁడును వేదశాస్త్రముల దూషించు మరుచ్ఛాస్త్రమును జదించువాఁడును అగు నొక పురుషుఁడు ప్రవేశించెను. వేనుఁడా పాపినిఁ జూచి—ఇట్టి చిత్రరూపమును దాల్చి నీ వెవఁడవు? ఏల వచ్చితివి? ఈ వేస మేమి? నీ పే రేమి? నీ ధర్మ మేమి? నీ పని యేమి? నీ వేద మేమి? ఆచార మేమి? నీతి యేమి? భావన యేమి? జ్ఞాన మేమి? ప్రభావ మేమి? ధర్మలక్షణ మగు సత్య మేమి? అని ప్రశ్నలు వైవఁగా, పాపుఁ డిటులు నుడివెను. ఇట్టి శంకలు వైచుచున్నావు. నీవు మహామూఢుఁడవు. నేను ధర్మమునకు గుండెకాయను. నేనే జ్ఞాన మను. నేను సత్యమను. బ్రహ్మ మను. వెక్కేల? జినరూపము ధరించిన నేను సర్వమును.

వేనుఁడు—నీ ధర్మ మేమి? దర్శన మేమి? ఆచార మేమి?

పురుషుఁడు—జైనులు దేవతలు. గ్రంథాఽభావము గురువు. దయ పరమధర్మము. అదియే మోక్షము. ఆచార మేమనఁగా, యజనము యాజనము వేదాధ్యయనము సంధ్య తపస్సు దానము హవ్యము కవ్యము పితృతర్పణము అతిథిపూజ వైశ్వదేవము కృష్ణపూజ ఈ మొ. ఏవియును లేవు. జినధ్యాన ముత్తమము. ఇదియ జైనధర్మము.

వేనుఁడు—ఇది యెల్ల వేదవిరుద్ధము. నిక్కము చెప్పుము.

పురుషుఁడు—పంచతత్త్వములచే వృద్ధిఁబొందిన శరీరమే (*) ఆత్మ. ఇది వాయుస్వరూపము. వేదప్రోక్తములగు కర్మలకు దీనితో నేమి సంబంధము? నీరిలో బుడగ లెటులు పుట్టునో అటులే భూతములు పుట్టును. భూమి రజఃకణముల సముదాయము. భూమియం దుదకములు కలదు. వెలుఁగుకూడ నటనే కలదు. ఈ మూఁటిని వాయువు కదలించును. పిదప నాకాశ మావరించెను. పదఁపడి బుడగలు పొటమరించుచున్నవి. అనఁగా జీవులు. ఉదకమధ్యమున ఒకానొక గుండ్రని తేజస్సు ఎప్పపాటుకాలము కనుపట్టి వెంటనే యెట్లు నశించునో, అటులు భూతసమాయోగమయి నశించుచుండును. అంత్యకాలమున నాత్మ యైదింటిలోఁ గలిసి పోవుచుండును. మానవులు మోహాయుక్తులై తిరుగుదురు. అజ్ఞానముచే శ్రాద్ధమును పితృతర్పణమును జేయుచున్నారు. చచ్చినవాఁ డెచట నున్నాఁడు! ఎటులు తినును? శ్రాద్ధము పెట్టు టెవనికి? ఇది నిక్కమనుటకు ఎవఁడు చూచెను? అతిథి యింటికి వచ్చుచో విందు చేయవలసినదియే. వేదములఁ బ్రతిపాదిత మగు కర్మ దారుణ మయినది. అశ్వమేధమున గుఱ్ఱమును, వాజపేయమున మేఁకను రాజసూయమున ననేకప్రాణులను, పుండరీకమున నేనుఁగును జంపవలసినదని వేదము చెప్పెడిని. ఇది యేమి కర్మము? అట నేమి ధర్మము? ఏమి ఫలము? వేదపండితులకుఁ బశుమారణము ధర్మమా? ధర్మము నశించినది. దయలేని ధర్మ మేమి ధర్మము? జీవపాలనము ధర్మము కాని మారణము ధర్మమా? స్వాహాకారము స్వధాకారము తపస్సు, వీని కేమి? వీని నన్నిఁటి నెపుడుబట్టిన నపుడు చేయనగును. దయాహీన మగు కర్మ నిష్ఫలము. దయావీఁడుచో వేదము లవేదములు. దయాదానపరుఁడై జీవుల రక్షింపవలయును. అటులు రక్షించు చండాలుఁడైనను, శూద్రుఁడైనను, వాఁడే బ్రాహ్మణుఁడు. నిర్దయుఁడేని బ్రాహ్మణుఁడు చండాలుఁడు. పొల్లు మాటలను జెప్పునది వేదము కాదు. జ్ఞానము నేది నిర్వచించునో యవియే వేదములు. దయాహీను లగు విప్రులయందును అట్టి వేదములందును సత్యము లేదు. జినధర్మము భుక్తిముక్తి ప్రదాయకము. బహుపుణ్యదాయక మగు విషయమును నీకుఁ జెప్పుచున్నాను. తొలుత శాంతచిత్తముతో దయ నేర్చికొనవలయును. చరాచరాత్మకుఁ డగు జినుని ధ్యానింపవలయును. అతనికి నమస్కారాదికము చేయవలయును. తలిదండ్రుల పాదముల కెపుడు నెఱగరాదు. ఇఁక నితరులకు మ్రొక్కఁగూడ దని వేఱే చెప్ప నేల?

వేనుఁడు—ఈవిప్రులు గంగాదినదులను బుణ్యతీర్థము లనుచున్నారు నిక్కమము నా కెఱిఁగింపుము.

పురు—ఓ మహారాజా! మిన్నులనుండి మబ్బులు వర్షించుచున్నవి. గుట్టలమీఁదను నేలమీఁదను నీరుపడును. అది యంతయు నదులగుఁ గదా! నదులు జలప్రవాహములు చెరువులు సముద్రములు నంతియ కదా! పర్వతములు రాతిగుంపులు కావా? ఇవి పుణ్యతీర్థములనియు పుణ్యక్షేత్రము లనియు నెటులు ఒప్పుదల? ఆ పుణ్యతీర్థములలో స్నానము చేయుచో సిద్ధి కలుగు నెడల వానియం దెల్లపుడుండు చేఁప లేల సిద్ధిఁ జెందవు? కాన నిది యంతయు నసత్యము. జీవుఁడే తీర్థము. జీవునియందే ధర్మము కలదు. తపోదానాదిక మగు సమస్తపుణ్యము జీవునియందే కలదు. జినుఁడొకఁడే సర్వమయుఁడు. తీర్థాదు లన్నియుఁ గల్పితములు. జినుఁడే ధ్యేయుఁడు—ఇటులు బోధింపఁబడి వేనుఁడు పాపి యాయెను."

ఈ కథవలన నాస్తికమతమున దయ ముఖ్యమని తేలుచున్నది. ఈ యహింసనే మూలసూత్రముగాఁ జేకొనిన నాస్తికమతమును ఒక మతముక్రింద నిలువఁబెట్టి యద్వైతులు ఖండించుచున్నారు.

ఏ భూతమును జంపరాదు. జన్నమునఁ బశువును జంపవలయును. (౧) అని వేదము లిజ్ఞంతముతో శాసించుచున్నది. అయినను వేదమతమునకు అహింసయే మూలము కాదు. అదియే మూలమగుచో (౨) గీతాదికము విరోధించును. అట్లని హింసచేయుమ మని గీతాభిప్రాయము కాదు. తన్మతమున (3) దయకూడ నంతఃపాతియై యు

(*) భూమిఖండము-3౬ అధ్యా-పద్మపురాణము-చూ. (౧) చార్వాకదర్శనమున శరీరమునకు భూతచతుష్టయమే కారణమని కలదు.

(౧) మా హింస్యాత్ సర్వభూతాని యజ్ఞాయ పశు మాలభేత. (౨) గీతాభిప్రాయము యుద్ధ మొనర్పుటలోఁ దుదకుఁ బర్యవసన్నమయినది. (3) అహింసా సత్య మక్రోధ స్త్యాగ శ్శాంతి రపైశునమ్ దయా భూతే ష్వలోలు త్వం మార్దవం హ్రీ రచాపలమ్. [౧౬-౨]

న్నది. బౌద్ధమతమున అహింసయే పరమధర్మ మని మూలసూత్రము. బుద్ధునకు జన్మమునందేని పశుహింస యెడ నంగీకారము లేదు. రామానుజులుకూడ నీయెడ బుద్ధుని హృదయమును సమీపించెను. ఆస్తికులందఱు బుద్ధుని నందువలననే బహిష్కరించియుందురు. ఆమతమునఁ గానఁబడు విశ్లథత్వముకూడ బహిష్కారహేతువై యుండెను.

౪. నాస్తికులవలని లాభము

పరిశీలించి చూచుచో-వేదములు స్మృతులు [పురాతనములు] నేఁటి సంఘసంస్కారపరాయణు లెంత సంస్కారములు కావలయునని తలఁచుచున్నారో, యంతకు అంతకు మిక్కుటముగాఁ గూడ ననుజ్ఞ యిచ్చుచున్నవి. కలియుగమునందు నిషేధించిన ధర్మముల నన్నిఁటిఁ బరిశీలించుచో నీ విషయము తేటతెల్లము కాఁగలదు. ఈ విషయముల కడ్డు దవిలినవారు బౌద్ధులు. వారిప్రచార మెక్కుడైన కొలఁదిఁ బురాతనాచారముల మార్పవలసి వచ్చెను. బౌద్ధులకును బురాతనాచారపరాయణులకు మితిలేని వైరము పొసఁగెను. బౌద్ధులహింసాధర్మనిబద్ధులు. పురాతనులో అంతగా గారు. అనఁగా 'ఒక దవడమీఁదఁ గొట్టుచో రెండవ దవడను జూపించువారు' కారు. 'అపకారికి నుపకారము నెపమెన్నక చేయువారు' కూడ నగుదురు. కాని క్రోధమును దీర్చికొనక మానువారు కూడఁ గారు. వారికిని వీరికిని ప్రబలవైర మున్నటులు 'హస్తినా తాడ్యమానోఽపి న గచ్ఛేజ్జినమందిరమ్' [ఏనుఁగుచేఁ ద్రొక్కఁబడినను జినాలయమునకుఁ జనఁదగదు] లోనగు వాక్యములు నేఁటికిని విద్వాంసుల నాలుకలపైఁ దాండవించుచున్నవి.

యాజ్ఞవల్క్యస్మృతి, అర్థశాస్త్రము, గౌతమస్మృతి, మనుస్మృతి మొ. వానియందు వర్ణాంతరకన్యావివాహము విహిత మయినది. ఆదిత్యపురాణము బృహన్నారదీయము మొ. ఆ ధర్మములు కలివర్జ్యము లని ప్రతిపాదించెడిని. కావున నీ స్మృతులు ఆ స్మృతులకంటె నిటీవలి వనుట నిశ్చప్రచము. క్రీ. శ. ౭-వ శతాబ్దిదాఁక బ్రాహ్మణులు వర్ణేతరకన్యావివాహము మద్యపానము మాంసాహారము విధవావివాహము ప్రౌఢావివాహము మొదలగు నాచారములఁ బాటించువా రని నిశ్చయింపఁ గొన్ని యుద్గ్రంథములు సాక్ష్య మిచ్చుచున్నవి. ఆ కాలమున వర్ణేతరస్త్రీలయందుఁ గలిగిన సంతానమునకు; వారు బ్రాహ్మణ్యమును (౧) ప్రసాదించుచుండిరి. ఇంతియకాక బ్రాహ్మణుల కా యబ్రాహ్మణపుత్రులు దశపేయాదియజ్ఞకర్మములందు ఆర్త్విజ్యమును గూడఁ జేయువారు. ఈ విషయమును ద్రాహ్యాయణుఁడును (౨) ఆపస్తంబుఁడును (3) గూడ వక్కాణించియున్నారు అది యటుండె. ఇఁకఁ గలివర్జ్యముల విచారింతము.

బృహన్నారదీయమున.

సముద్రయాన మొనర్చినవానిఁ జేర్చికొనుట కమండలుధారణము వర్ణేతరస్త్రీవివాహము మఱఁదివలనఁ బుత్రోత్పత్తి, మధుపర్కమున నెడఁ బశువధ, శ్రాద్ధమున మాంసభోజనము, వానప్రస్థము, దత్తాక్షతకన్యను గొండొకని కిచ్చుట దీర్ఘబ్రహ్మచర్యము నరమేధాశ్వమేధములు, మహాప్రస్థానగమనము, గోమేధము మఖము బ్రాహ్మణులయిండ్ల శూద్రపాకము ఈ మొదలగునవి నిషిద్ధములు.

బ్రాహ్మపురాణమున—

పునర్వివాహము జ్యేష్ఠాంశము గోవధ భ్రాతృజాయ కమండలువు, విధవకుఁ బుత్రుఁడు పుట్టుటకై మఱఁదిని నియోగించుట, బాలికను గాని అక్షతయోనినిఁ గాని మఱొకని కిచ్చుట, వర్ణేతరస్త్రీవివాహము, అతిథిపితృదేవతల కొఱకు గోవధ యొనర్చుట వీనిని నిషేధించుచున్నది.

ఈ వర్జ్యధర్మము లన్నియుఁ బ్రాచీనాచారస్థితము లని సువ్యక్తము. ధృష్టుఁడు రథీతరుఁడు అగ్నివైశ్యుఁడు యశావనాశ్వుఁడు కపి ముద్గలుఁడు హార్యశ్వుఁడు ఈ మొదలగువారి కొమారులు క్షత్రియులయినటులును, పిదప బ్రాహ్మణులయి గోత్రకారులుగా గూడ నయినటులును విష్ణుపురాణము రెండవయంశమునఁ జూపబడెడిని. దీని నంతయు వెరసిచేసి చూచుచో- వర్ణవ్యవస్థ నేఁటివలెఁ బ్రత్యభివృద్ధికిని ఆతంకము కాక మనుజున కుండెనలయు సర్వస్వాతంత్ర్యమునకు ఉఁతకోలగా నున్నదని గ్రహింప వీలగుచున్నది. కొంతకాల మీరీతిఁ బోవఁగాఁ గట్టుదిట్టము లే హేతువులచేతనో యెక్కుడయినవి. ఆ ప్రాచీనాచారముల నెవ్వరో యడ్డియుందురు. ఆ యాతంకములవలన భరతఖండ మంతయు నచలా యతన మయి పోయినది. ఇపుడు మన మా ప్రాచీనాచారముల నడ్డినవారిని గూర్చి విచారింపవలసి యున్నాము.

కల్కిపురాణమున—

మహాభారతయుద్ధాంతకాలమునందు సహభోజనము లందును వివాహసంబంధము లందును ఒండొండచిరమైత్రి కల బ్రాహ్మణక్షత్రియవైశ్యులలోఁ జాలమంది ప్రాణిహింసనము కల యజ్ఞాదిక్రియల నుండి విముఖులై బహుభార్యావివాహము నే కాక ఏకపత్నీవివాహమును గూడ విడిచి మాంసమద్యనిషేవణమును బరిత్యజించి నూతనముగా జైనమత మను నొకమతము గల్పించి జైను లైరి. అని కలదు. దీనిం బట్టి చూడఁగా ఈ జైనులే పూర్వాచారములఁ బరిత్యజించి నవీనాచారముల నెక్కొల్పినటుల మవిస్పష్టము. బుద్ధుని ధర్మములఁ గూర్చి చెప్పు నవదానకల్పలత:—

---

(౧) గౌతమస్మృతి—౪-౨౨-౨౪ చూ. (౨) తే దశమాతృా ర్దశపితృా నిత్యస్వాఖ్యాయ ప్రసర్పేయు రాదశమా త్పురుషా దితి హ్యాహ। యద్యబ్రాహ్మణీ మధిగచ్ఛేయు ర్బ్రాహ్మణ్యైవాభ్యాసం దశ సంపూరయేయుః। అప్యురంతశ్చ్యుతః స్మరేయుః—శ్రౌతసూత్రమ్. (3) ధర్మచర్యయా జఘన్యో వర్ణః పూర్వం పూర్వం వర్ణ మాపద్యతే జాతిపరివృత్తౌ. (౨)-౫-౧౧-౧౦. అధర్మచర్యయా పూర్వోవర్ణో జఘన్యం జఘన్యం వర్ణ మాపద్యతే జాతిపరివృత్తౌ. (౨)-౫-౧౧-౧౧.

'వివాహః కామాయతనమ్' [పెండ్లి కామమున కిల్లు] 'మద్యమాంస నిషేవణమ్ రాగమోహహేతుః' [మద్యమాంససేవ రాగమోహములకుఁ గారణము] 'ధనం లోభకారణమ్' [ధనము లోభమునకు మూలము] అని వీనిని నిషేధించినది. పరోపకారము మాతాపితృశుశ్రూష గవాదిపశుసేవ అనాథజనసహాయము పేదతిమి సన్న్యాసము ముఖ్యధర్మము లని ధమ్మపదము చెప్పుచున్నది. ఈ ధర్మము లన్నియు జైనబౌద్ధనాస్తికసాధారణములు. గతానుగతికములుగా వచ్చు ప్రాచీనాచారములఁ దొలఁగించుకొని యీ ధర్మముల నెలకొలుపుకొని జైనాదినాస్తికులు ప్రాచీనాచారపరాయణసంఘము నుండి వేఱుపడి బాహ్యులయి క్రమముగా వారిమతమును బెంచికొనిరి. ప్రతిమతమునకు అభివృద్ధినొందఁ గొంతకాల మావశ్యకము కానఁ బెరిఁగి పెరిఁగి బుద్ధునిచేతను జైనునిచేతను దుదకు ప్రతిష్ఠాపితము లయినవి. వైదికమతాధిక్యము వారలకాలముననే పోవునటులు కానిపించెను. కావున వైదికులుకూడఁ దమమతమును సంస్కరించికొనవలసి వచ్చినది. బౌద్ధులిచ్చు నాపత్తులు ఖండింప వీలు లేకపోయెను. వారిధర్మములు వారికే తప్పుగాఁ గానిపించెను. హింస విధవావివాహము మద్యపానము మాంసనిషేవణములఁ గూర్చి బౌద్ధులు చేసిన దూషణమువలన వారు మేలుకొనిరి. ధర్మపరీక్ష యను గ్రంథమున అమితగతి యను నొకబౌద్ధుఁడు,—

(౧)మాతా వివాహ్యమానా స్వా వరేణాన్యేన వీక్షితా
వినివేద్య స్వసంబంధం మయా పృష్టా స్తపోధనాః
ఆచక్షత న దోషోఽస్తి పరేణాస్యా వివాహనే
ద్రౌపద్యాః పఞ్చ భర్తారః కథ్యన్తే యత్ర పాణ్డవాః
జనన్యా స్తవ కో దోష స్తత్ర భర్తృద్వయే సతి
ఏకదా పరిణీతాఽపి విపన్నే దైవయోగతః
భర్తర్యక్షతయోని స్త్రీ పున స్సంస్కారమర్హతి
ప్రతీక్షేతాష్టవర్షాణి ప్రసూతా వనితా సతీ
అప్రసూతాత్ర చత్వారి ప్రోషితే సతి భర్తరి
పఞ్చస్వేషు గృహీతేషు కారణే సతి భర్తృషు
న దోషో విద్యతే స్త్రీణాం వ్యాసాదీనా మిదం వచః.

[ఓ తపోధనులారా! నాతల్లి యింకొకని పెండ్లియాడుచున్నది. దోషము కలదేని తెలుపుఁడు. ద్రౌపదికి పాండవు లైదుగురు భర్తలు. ఇరువురైన యెడల నీతల్లి కేమి దోసఁగు? ఒకతూరి పెండ్లియైనను దైవికముగా భర్త చనిపోవుచో అక్షతయోని యగు స్త్రీకి పునర్వివాహము విహితము. భర్త పరదేశ మేఁగుచో సంతుకలయాఁడుది యెనిమిదేండ్లును - లేనిది నాలుగేండ్లును - ఎదురుచూడవలయును. కారణపురస్సరముగా నైదుగురు భర్తలయెడ స్త్రీలకు దోషము లేదని వ్యాసాదులు పలికిరి.]

అని ప్రాచీనాచారముల నిందించినాఁడు. ఈరీతిగాఁ బెక్కురు జైనులును దూషించియున్నారు. ఆ కాలమున నీ యాచారములను రోసినవారు బౌద్ధులుగనో జైనులుగనో మారిపోయిరి. వారు వేదములఁగూడఁ గొన్నియెడల బహివెట్టిరి. మద్యమాంసనిషేవణము మానిరి. బహుపత్నీవివాహము ఏకపత్నీవివాహము విధవావివాహము తుదకు వివాహమును గూడఁ బోనాడిరి. జనుల కందఱకు వారియెడ విశ్వాస ముదయించెను. ప్రాచీను లేమి చేయుదురు? తమ మతమును బరిష్కరించుకొనవలసి వచ్చినది. పురాతన దురాచారముల మాని ఆ కాలమునకుఁ దగినటులు వేదశాస్త్రములకు వ్యాఖ్యానములు వ్రాసి నూతనము లగు స్మృతులను బురాణములను రచించుకొని ప్రచ్ఛన్నబౌద్ధు లయి స్వమతమును వేదములను రక్షించుకొనిరి. కలివర్జ్యధర్మము లన్నియు క్రీ. శ. ౪ లేక ౫ శతాబ్దినుండి ఆచరణములోనికి వచ్చినవి. ఈ విషయము స్ఫుటముగా సూత్రములందును స్మృతులందును భాష్యములందును జూపట్టుచున్నవి.

ఈ పర్యాలోచనము మనలఁ దాఱుమాఱొనరించుచున్నది. ఏలన - నేఁటికాలమున ఆస్తికుల మనుకొనువారు ఏ యాచారముల ననుష్ఠించుచున్నారో, వానికి నాస్తికులు మార్గదర్శకులు. ఈ యాస్తికులు తమకు నాస్తికులు మార్గదర్శకు లని యొప్పుకొందురా? నేఁటి సంఘసంస్కర్తలు నాస్తికులీ యాచారములకు విరోధు లని చెప్పిన విశ్వసింతురా? కాని గ్రంథములఁ బరిశీలించుచో నాస్తికులే మార్గదర్శకు లని దృఢప్రమాణములు కానిపించుచున్నవి. విచారింపఁగా నేఁటి యాస్తికులే పురాతన వేదస్మృతి విరుద్ధ వర్తనముల నాచరించుచుండి రనియు, నేఁటి సంఘసంస్కర్తలే పురాతన స్మృత్యనుయాయు లనియుఁ దేలక మానదు. లెస్సగాఁ బరిశీలనము చేయనిచో నిది తలక్రిందులుగాఁ గానిపించి తీఱును. నాస్తికులీవిధముగా సంఘమునకుఁ బవిత్రత్వము తెచ్చియున్నారు. ఈశ్వర సద్భావము మాత్రము వారికి గిట్టదు.

మోహినీతైలము—వెంట్రుకలను పెంచి నిగనిగ లాడించును

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తు॥ నూనెగల సీసా 1-కి రూ 0-12-0

అమృతాంజనము డిపో, బొంబయి — మద్రాసు

(౧) ఈ యర్థము కల పద్యములు వేమన్నవి. ఆంధ్రలోకమున వాడుకలో నున్నవి.

శంకరమతమున జగత్తు అసత్యమా?

కావ్యతీర్థులు : బంకుపల్లి మల్లయ్యశాస్త్రులు గారు

అద్వైతులేమి యితరమతస్థులేమి యీమతభేదము పాటించని పాశ్చాత్యపండితులేమి "శ్రీశంకరులవారు బ్రహ్మసత్యము జగత్తసత్యము. అని అన్నారు" అని అనుచున్నారు. కాని శంకరుని భాష్యము లన్నియుఁ బరిశీలింపగా నాబుద్ధికట్లు తోచలేదు. బ్రహ్మసత్యమనునంతవరకు నిర్వివాదమే. కాని జగత్తుమాత్రము అసత్యమని చెప్పినట్లు కానరాదు. ఏమనఁ? కొన్నిచోట్ల - జగత్తులో జీవునివిషయమై చెప్పినవి కొన్నిభాగములు, వియదాది ప్రపంచము విషయమై మఱి కొన్ని భాగములును - కావచ్చును. అసత్యము లని తోఁచు భాష్యము లన్నియు జీవవిషయములుగా సమన్వయముచేయుటకే వీలుగానున్నవి. వియదాది ప్రపంచము విషయమై వ్రాసిన భాష్యము లేశమాత్రమును అసత్యత్వమును జెప్పవు.

కొన్నియెడల 'నిది పరమార్థవిషయము కాదు' అంటే-అసత్యము అని యర్థము చేసుకొనుటచే నీభ్రమ వచ్చినట్లున్నది. మఱి దీనియర్థము నామతమున నెట్లంటే? పరమార్థము=మోక్షము. అర్థములు=ధర్మము, కామము, అర్థము, మోక్షమును. అందు నుత్కృష్టార్థము మోక్షమును, గనుక యది పరమార్థము అని. ఇట్లైన నాయా యీ చోట్ల "నిది పరమార్థవిషయము కాదు" అంటే మోక్షవిషయము కాదు అనియే అర్థము చెప్పితే సరిపడును. అంతేగాని దానికి 'ఇదిసత్యము కాదు. అని అర్థము చేయరాదు. ఇట్లున్నందువల్లనే భాష్యమును విరోధించదనియే నానమ్మకము. దృష్టాంతము లన్నియో యుభయవాదములకును ఆధారములుగా గానుపించును. అయినను స్వప్నాది దృష్టాంతములు జీవపరములుగాను, మృద్ఘటాది దృష్టాంతములు వియదాది ప్రపంచ విషయములుగాను, సమన్వయించుట సులభము. న్యాయ్యము.

అయితే జగత్తు అసత్యము కానప్పుడు అద్వైతసిద్ధి యెట్లని శంకింపవచ్చును. ఆశంక అనవసరము. అద్వైతమంటే జగత్తులేదని యర్థము భాష్యములో నెక్కడను జెప్పలేదు. మఱేమన్నారంటే "ఏకమేవాద్వితీయం" అను శ్రుతికి మఱియొక చేతనపదార్థము లేదని యర్థము జెప్పినారు. కాని, అచేతనమైన జగత్తులేదని చెప్పలేదు. జగత్తున్నను బ్రహ్మకు సద్వితీయత్వము రాదని "నచ నభసా సద్వితీయత్వ"మను భాష్యగ్రంథములో స్పష్టముగా వ్రాసిరి.

అలాగు జగత్తునే ఒప్పుకొననప్పుడు అధ్యాసభాష్యమే సమన్వయింపదు. ఏమన-రెండువస్తువులు ఒప్పుకొన్నప్పుడే యధ్యాసము. లేకుంటే అధ్యాసము సంభవించదు. అది లేనప్పుడు తత్పరిహార ప్రయత్నము నిష్ఫలము.

అయితే సాంఖ్యాది మతములకు అద్వైతమునకును భేదమేమి? అందురా? వలసినంత భేదమున్నది. వారు బ్రహ్మభిన్నముగా మఱియొక యచేతనమును ఒప్పి, అది స్వతంత్రమన్నారు. మఱియు సత్యమైన చేతనాంతరమును గూడ ఒప్పుకొన్నారు. అద్వైతులట్లు కాదు. వీరు చేతనాంతరమును ఒప్పరు సరేకదా, యీజగత్తుగూడ బ్రహ్మలోనే యున్నదందురు. అదియును స్వతంత్రముకాదు. బ్రహ్మాధీనము అందురు. కాన నద్వైతమునకు భంగము లేదు. జగత్తు బ్రహ్మలో నొకభాగమయితే-బ్రహ్మ సావయవమా? వికారము చెందునా? అని శంకించినప్పుడు సమాధాన మేమంటే — అవును. వికారమును జెందును; కాని బ్రహ్మమాత్రము నిరవయవమే. ఏదేది వికారము జెందునో అయ్యది తప్పక సావయవము కాకతీరదు అనుయుక్తి బ్రహ్మభిన్నపదార్థములకే కాని బ్రహ్మవిషయమై చెల్లదు. యుక్తియెప్పుడును బ్రహ్మను చెప్పలేదు. బ్రహ్మను జెప్పునది యొక్క శ్రుతియే యని భాష్యములోనే శంకరులవారు వ్రాసియున్నారు.

అది ఉపాసనార్థముగాని పారమార్థికము కాదన్నారే అందురేమో! అవును—నాయర్థము చొప్పున గూడ నట్లే. కాని ఉపాసనా విషయమంటే అసత్యమని మాత్రము అర్థము కాదు. అట్లయిన బృహదారణ్యకభాష్యము విరోధించును.— దానిలో ప్రాణోపాసనను చెప్పుచు శ్రీశంకరులు ఉపాసనార్థమై చెప్పిన విషయము యథార్థమేగాని అయథార్థ మెంతమాత్రమును గాదన్నారు గనుక. ఇదిగాక, విజ్ఞానవాదమును ఖండించుచు నాచార్యులవారు బాహ్యప్రపంచమైన, స్తంభ, కుడ్య, ఆదికము-భావపదార్థమే గాని అభావపదార్థమని యెంతమాత్రమును అనరాదన్నారు. అసత్యమైనప్పుడు అభావపదార్థమనియే వ్రాసియుందురు.

మఱియు, కార్యము ఉత్పత్తికి బూర్వము కూడ సత్తే అని చెప్పుటచేత- ఉత్పత్త్యనంతరము గూడ సత్తే అని స్పష్టముగా సత్కార్యవాదమునే స్థాపించినారు. కార్యమన్నది జగత్తే. శంకరుని మతమున అది సత్తే. అది యెన్నడును అసత్తుగాదు. అసత్తయితే స్వప్నదృష్టాంతమును తీసికొని, 'స్వప్నమునకు జాగ్రదవస్థలో బాధ కలుగుచున్నది. జాగ్రదను భూతవస్తువునకే యవస్థలోను బాధ లేదు.' అను "వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్" అను సూత్రభాష్యమును సూత్రమును నెట్లు సమరస పెట్టగలరు?

ఇఁక బ్రహ్మాత్మైకత్వజ్ఞానము కలిగేవఱకును, జగత్తు సత్యముగానే కనఁబడును అని శంకరులవారంటే కొందఱు, చిగుళ్లకు చేవ లెక్కించి, తరువాత నసత్యము అనియర్థముచేసి కావున, నెప్పుడును అసత్యమే యనుచున్నారు. అది న్యాయ్యము కాదు. ఆయవస్థ మనస్సు కూడా లేనియవస్థ. అప్పుడు ప్రపంచమిట్టిదని గోచరించు సాధనమైన మనస్సులేనిది ఇదమిత్థమని యెట్లు నిర్ణయింపగలరు? కాక

జాగ్రదను భూత ప్రపంచమేయవస్థలోను బాధితముకాదు అని చెప్పుచుండగా - వీరెవరు తరువాత నసత్యమనుటకు? అది వీరిమతము కావచ్చును. గాని, శంకరమత మెంతమాత్రమును కాదు. అప్పుడు శంకరమతమున జగత్తుకు అభావమే, సుషుప్తిలో నెట్లోఅట్లు. ఇందుకు "సత్వాచ్చావరస్య" అను సూత్రములో కారణమయిన బ్రహ్మ యేలాగు మూఁడు కాలముల యందును సత్తో, యట్లే జగత్తు కూడ మూఁడు కాలములలోను సత్తేకాని యసత్తు కాదు. అని చెప్పిన భాష్యము మఱింత బలకరము.

ఇంకొకటి — జగత్తును అనాదులలో నొప్పి, యధ్యాసము అనాది-అనంతము- అని చెప్పుటచేతగూడ స్వాములవారి మతమున జగత్తునకు ప్రవాహానిత్యత్వము కూడ అంగీకారమని చెప్పగలము.

మఱొక్కటి— బ్రహ్మలో 'శక్తి'అను జగద్బీజము దీపములో వెల్తురువలె నున్నది— అనిచెప్పి, అది బ్రహ్మకంటె భిన్నమని అభిన్నమని, సత్తని, యసత్తని, సావయవమని, నిరవయవమని, నిర్ణయింపలేము. అది యున్నందువల్ల బ్రహ్మకు దోషమురాదు. బ్రహ్మకు శక్తికిని గల సంబంధము వైశిష్ట్యము కాదు; మిథ్యాసంబంధము అని తమ "సర్వవేదాన్తసార సంగ్రహ" మను గ్రంథమున వ్రాసియున్నారు. మిథ్యఅంటె — అనిర్వచనీయ మన్న యర్థమే గాని యసత్యమని విద్వాంసులెవ్వరును అనరు. కనుక జగత్తు అసత్యమని శ్రీ శంకరులవారి మతము కాదు. *

ఎండమావులు

పల్లె పూర్ణప్రజ్ఞాచార్యులు గారు

మ. తలఁకంజేయుచుఁ గానవద్విజములన్ ద్యావాపృథివ్యంతరం
బుల నొక్కుమ్మడి నాక్రమించుచు జనంబుల్ భీతిఁజెందన్ జ్వల
జ్జ్వలనజ్వాలలఁ జిమ్ముచున్ భయదమై చండానిలం బెంతయుం
గలఁతం బెట్టుచు నొక్కనాఁడు విసరెన్ గాంతారమధ్యంబునన్.

శా. ఆ చండానిలతీవ్రఘాతమున కాహా యే మనన్ దల్లక్రిం
దై చెట్లన్నియు నేల డుల్లె సరసుల్ తార్మారుగాఁ జొచ్చె నెం
తో చెల్లాచెదరయ్యెఁ బో, భువనముల్ తోడ్తో మృగశ్రేణి ప్రాఁ
కై చింతన్ గలజీవనంబు నగుచుం గన్పట్టె నప్పట్టునన్.

మ. బెడిదం బా యడవిన్ గఱట్టిమృగముల్ బిట్టార్చుచుం బేర్చుచున్
వడదెబ్బన్ ధృతిఁ దూలి సోలి యట నిల్వన్ నీడయుం గానకే
పిడుచల్ వాఱఁగ నాల్కఁ జీవనము నన్వేషించు చిత్తంబుతో
నడు గొక్కొకడ గాఁదలంచుచు మహోయాసంబుతో నేఁగుచున్.

ఉ. ఉల్లములందునన్ దమ శుభోదయమార్గముఁ గూర్చి చాలఁ జిం
తిల్లుచుఁ బ్రస్తుతస్థితి మదిన్ దలపోయుచు ధైర్య మూనుచున్
దల్లడ మందుచున్ దుదకు దైవమె దిక్కనుచుండ నంతలో
నల్లని దొక్క వ్యక్తి నయనమ్ములకుం గన నయ్యె నయ్యెడన్.

సీ. అంబుద మిది జీవనం బిచ్చు నని స్తోత్ర
కలనకుం దిగె నొక్క కవివరుండు
ఉర్వీధరం బంచు నున్నతపదవికై
వాంఛించెఁ దా నొక్క వానరంబు
వాలంబు వ్యాళంబువలె నెంచి తిన నెంచె
గడుఁ దృష్ణ నొక నీలకంధరంబు
హో మేనుఁ గిది దంతిముఖుఁ డంచుఁ గోర్కె నం
జలిఁ జేసె నొక జరజ్జంబుకంబు

గీ. చాలఁగా నత్తఱిన్ దృషాజ్వరితుఁ డగుట
మంచిచెడ్డల నేమి దలంచకుండఁ
గేలుమోడిచె నాశ తీఱ నిక్కృష్టుఁ డొక్కఁ
డేమి చేయింపఁ జాల దాశామతల్లి ?

గీ. భావి శుభదర్శనాపేక్ష పొఁదుకొనఁగ
నాఁకలి నడంచి దప్పిక నణఁగఁద్రొక్కి
యాడుచుం బాడుచుం గట్ట మాత్మఁ బెంపె
పోవు నని దానిచెంతకుఁ బోవునంత.

గీ. కాదు జలమిడు మేఘంబు, కాదు కొండ
కాదు హేరంబునాకృతి గాదు ద్విపము
వాలుఁగొమ్ములు గల యనడ్వాహ మౌను
నేమి చెప్పుదు నాకృతి యెదుట నిలిచె.

గీ. అంత గ్రీష్మనదీప్రవాహంబు లట్టు
లాశ లణఁగార నుత్సాహ మంతరింప
నెప్పటియటుల్ క్షుధాతృష లేచి యొక్క
మొగిఁ దమకుం బాధ నెట్టఁగా మొదలువెట్టె.

సీ. ఇచ్చునా? చచ్చునా! యిది జీవనంబంచుఁ
గదలె నొండెడకు నాకపివరుండు
మార్తికం బైనను మన్నాను దురదృష్ట
వంతునకం చేగె వానరంబు
దీనికి దూరంబుగా నుంటయే, సమం
జసమంచుఁ జనె జరజ్జంబుకంబు
తోఁకచేఁ బ్రాణంబు పోక పూర్వమె పోవ
ఘనమంచుఁ జనె నీలకంధరంబు

గీ. ఎండమావులఁ దెలియక యేలు లంచు
నక్కటా యేలవచ్చితి మా యటంచు
విసిగికొంచును జెంపలు వేసికొంచు
జనియె మెలమెల్ల నంత బుష్పంధయములు.

---

* చదువరుల సౌలభ్యము నిమిత్తము నేను మీద జూపించినభాష్యములకు సూచీ పత్రము నిచ్చుచున్నాడను.

1 అధ్యాసభాష్యము మొదటి పేజీ, 2 స్యాచ్చైకస్య బ్రహ్మశబ్దవత్ అధ్యా 2 పా 3 సూ 53 ఆత్మకృతేః పరిణామ సూ 26. 4 నాభావఉపల 2-2-28. 5 వైధర్మ్యాచ్చ ప్వావరస్య 29. 6 సత్వాచ్చావరస్య 2-1-16. 7 శ్రుతేశ్చ శబ్దమూల 2-1-1 7. 8 తదధీనత్వా దర్థ 1-4-3. 9 బృహదారణ్య అధ్యా.1 బ్రాహ్మణ 3. 10 సమాననామా 1-3-30, ఇవి ముఖ్యములు. ఇతరములు మఱికొన్ని చోట్లగూడ నున్నవి.

*పశ్చాత్తాపము

వెన్నెలకంటి అప్పారావు గారు

క. మన కేటి రాజ్య మొం డొక జనపదమున కేగి భైక్షచర్యావిధి జీ
వనము నడిపికొని యుండుద మనఘా యిట్లయిన సుఖుల మగుదుము సుమ్మీ.—శాంతిపర్వము.

ప్రపంచమునందలి మానవజాతులు పోరిపోరి పరిశ్రాంతిఁ జెందనై యున్నవి. ఈ యుద్ధ మొక మహాకవి నుడివి నట్లు "క్రోధంబులకు సామ్రాజ్యంబును, క్రూరత్వంబులకు నామనియు, మదంబులకు సాఫల్యంబును, మాత్సర్యంబులకు గృతార్థతయు, నభిమతంబులకు విలసనంబును, నాశ్చర్యంబులకు నుద్వేలనంబును, నుత్సాహంబులకుం బురటిల్లును, నున్మాదంబులకుం బ్రాఁకుడును, సాహసంబులకుఁ బర్వంబును, సత్వంబులకు దాయంబును, బ్రాయంబులకుం గైసేతయుఁ, బంతంబులకుం బరిణేతయు" నై యొప్పినదే కాని ప్రెసిడెంటు విల్సనుగారు భావించినట్లు స్వల్పరాష్ట్రములకు మోక్షదాయియై గాని, భావిసమరములకు నంతరాయమై కాని, ప్రపంచసౌఖ్యమునకు సహాయకారియై గాని విరాజిల్లె ననుటకు వీలు కన్పట్టదు. ప్రపంచమునం దిది ప్రథమరణము కాదు; అంత్యసమర మనుటకును వీలు కాన్పింపదు. పూర్వకాలంబున జను లనాగరకస్థితియం దుండుటచే, రాజ్యలోభం బొక్కటియె కారణంబుగా నిరంకుశచక్రవర్తులు పశుప్రాయు లగు జనులను సేనలుగా నేర్పరచి యుద్ధము ధర్మపథ మనియు, రణరంగంబున నిహతులగు వారికి వీరస్వర్గము లభించు ననియు, పెఁదలగు కల్ల లాడి, వీరిని బొంకించి రాజ్యతృష్ణచే వీరి ప్రాణము లొడ్డి కయ్యంబులను జూదంబు లాడిరి. ఇక్కాలంబునఁ గూడ జనులు కొంత విద్యాధికు లయ్యు రాష్ట్రతృష్ణ వదలఁజాలక దేశభక్త్యాదిశబ్దంబులతో జనులను మోసముచేసి యుద్ధంబులఁ బ్రవేశపెట్టుచున్నారు. అట్లు కాకేని ఇంతవఱకును జరిగిన మహారణముల వలని లాభము లెవ్వి? మన పురాణములలోఁ జెప్పఁబడునట్లు ఈ వివిధ సమరముల వలన గల్గు జనవినాశముచే భూదేవికి భారము మాత్రము తగ్గుచున్నది. యుద్ధములలో నీ నడుమ జరిగిన జపానురషియా యుద్ధమువలని లాభము లెవ్వియో విచారింతము. ఈ యుద్ధము జరుగక పూర్వము జపానీయులు తమ దేశము నుద్భవించెడి వస్తుసామగ్రితోఁ దృప్తిఁ జెంది సామాన్యహిందూజనులవలె నిష్కామకర్మపరులై ధర్మపరులై తృష్ణాదూరులై, అహింసాపరులై మహాశూరులై యొప్పుచుండిరి. రష్యాపై వారికి జయము కలుగఁగనే వారి దృక్పథము మాఱెను. మాతృదేశమందలి క్షేత్రంబులు వారికిఁ దృప్తి నొందింప వయ్యె. తమ పెద్దలు ధర్మముగ నార్జించిన ధనములు వారికిఁ జాలవయ్యె; స్వభావసిద్ధముగ జరుగు వ్యాపారము వారికి సంతసమీయ దాయె; తమ పితామహప్రపితామహులచే నిర్మింపఁబడిన గృహములు వారికిఁ దృణప్రాయములుగఁ దోఁచె. ఇంతయేల? పూర్వకాలంబు నందలి యుడుపులు గాని భోజనంబులు గాని, యాచారంబులు గాని, మతములు గాని, తత్వవిచారణలు గాని, విద్య గాని, వైఖరి గాని, యేదియు వారికి సరిపోదయ్యె. పాశ్చాత్యదేశమునందలి యంత్రములును ప్రయోగములును, నాగరకతయు వీరిని వశము చేసికొని సగము పాశ్చాత్యులను మార్చివైచెను. కాని వి[illegible] యడ్డుపడుటచే నొక్క రాజ్యతృష్ణయందుఁ దప్ప, దక్కిన యన్నివిషయంబులందును మార్పులు చెందవయ్యె. దీనికిఁ గారణము నిష్కామకర్మపరులగు యోగు లింకను జపానునం దుద్భవించి ప్రాచీనాదర్శములను చాటుటఁ బట్టియే. నేఁడు జపాను జలాంతర్గాములచేతను, యుద్ధనావలచేతను, విద్యుచ్ఛక్తియంత్రము లగు వాయువిమానములచేతను బ్రకాశించుచుఁ బ్రపంచమునందలి అగ్రదేశములలో నొకటియై విరాజిల్లుచున్నది. జపాను రషియాపై విజయము కాంచినపుడు హైందవులు సంతసించిరి. ఇప్పు డా సంతసకారణములు నశించినవి. ఏలయన అధికారపదవి యందుఁ గాని మనుజుని నైజగుణము బయల్పడదు. ప్రతివిషయమునందును ప్రతి మనుజునకును బశ్చాత్తాప మనునది యొండు కలదు. ఒకప్రాణి కొకింతయేని బాధ కలిగించినంతన కాని, లేక పెద్దలచే దోష మని యెన్నఁబడునట్టి కర్జమే దేని చేసినంతన కాని, ఉత్తమ మనుజునకుఁ బశ్చాత్తాప మనునది యొండు జనించును. ఇట్లు జనించుట ప్రత్యేకమనుజునకే కాక ప్రత్యేకజాతికిఁ గూడ జనించుట స్వభావసిద్ధము. అయ్యది యుద్ధానంతరము "కొరియా" దేశమును స్వాధీనము చేసికొని జయభేరి మ్రోగించిన జపానునకుఁ గలిగిన దని చెప్ప వలనుపడదు. "అహింసా పరమో ధర్మః" యను నార్యోక్తిఁ జాటిన బుద్ధుని నారాధించువా రయ్యు, రాజ్యకాంక్షచేఁ బాశ్చాత్యులవలె, కొరియను బాధించుట మానినవారు కారు. కనుకనే పాశ్చాత్యులవలె వారినిఁ గూడ మనము భయదృష్టితోఁ జూచుట. గడచిన ప్రపంచయుద్ధమును గూర్చి నేఁ జదువునపుడును, ఆలోచించునపుడును, భారతయుద్ధము నాకుఁ బ్రత్యక్ష మగుచుండును. భారతయుద్ధము సమాప్తమైన పిమ్మట భారతవీరుల మనోదర్పణము లెట్టుల భాసిల్లెనో కనుగొనవలె నన్న

* యుద్ధము సమాప్తము కాఁగానే వ్రాయఁబడిన వ్యాసము కారణాంతరములచే నిప్పుడు ప్రకటింపఁబడ దయ్యె.

భారతమునందలి శాంతిపర్వప్రారంభమే మనకు శరణము. భారతయుద్ధ కాలమునఁ బ్రస్తుతార్థముగల దేశభక్తి లేదు. జాత్యభిమానము లేదు. ధర్మము అధర్మము అనునవియే ప్రాముఖ్యము వహించియుండెను. ఆయుద్ధము కూడ రాజ్యకాంక్షచేత నే చేయఁబడియె. అందుఁ బాల్గొనిన యోధవరులలో ముఖ్యముగఁ గర్ణుఁడు ద్రోణుఁడు, భీష్ముఁడు మొదలగువారి నివృత్తిపాతము, వైరాగ్యము నిష్కామ కర్మ ఆదిగాఁగల అత్యద్భుతనియమములు పాశ్చాత్యసాగర నిమగ్ను లైన వారికి నైతము-వారు కొంచెము శాంతముతో భారతము తిలకించి రేని గోచరింపక మానవు. భారతయుద్ధమునకుఁ గారకుఁడైన దుర్యోధనునకుఁ బశ్చాత్తాపము లేదు. సర్వవ్యాపియై సర్వాంతర్యామియై సకల లోకరక్షకుఁడును సంహారకుఁడును నైన జగన్నాటక సూత్రధారుఁడైన శ్రీకృష్ణునకుఁ బశ్చాత్తాపములేదు. భూతభవిష్యద్వర్తమానము లన్నియుఁ దెలిసినవాఁడు గనుక నీ మహానుభావునకుఁ బశ్చాత్తాపము లే దేమో! కాని విజయలక్ష్మీసముపార్జితుఁడగు యుధిష్ఠిరునకు మాత్ర మట్లు లేదు. వినుఁడు.

సీ. జ్ఞాతులనందఱఁ జంపితి మది యాత్మ
వధయ కాదే రాజవర్తనంబు
కొల్వు మహింస నిక్కముఁ దాల్మి మత్సర
వర్జన మది వనవాసజనుల
కాగమవిహితంబు లఁట యింత యొప్పునే
వనమున వసియింపవలయు వింటె
యసుఖదం బైన రాజ్యామిషంబునకుఁ గు
క్కలభంగి దమలోనఁ గొట్టులాడి
కులము నెల్లను బొలియింపఁ గుత్సితంపు
బ్రతుకువచ్చెనె యన వగపాలవడఁగ
బ్రమద మొసగదు త్రైలోక్యరాజ్య మైన
గాన నేనొల్ల. మహి మీర కయికొనుండు.

ఈ పద్యమునందలి "జ్ఞాతులు" "కులము" అనుపదములకు జనులు అను పదము నుపయోగించుచో దీనిలోని భావము ఈ కాలమునకుఁ గూడ నన్వర్థ మగును. రాజ్యమంతయు లభించినందులకు సంతోషింపక దుఃఖించువా రుందురా? యని పాశ్చాత్యులు ప్రశ్నింపవచ్చును. కాని అది పాశ్చాత్యగుణము. ఈ ధర్మజుని దుఃఖోపశమనము చేయుటకు నారదాది మునిపుంగవు లెందఱో అరుదెంచిరి. లోకంబునందలి తత్త్వోపదేశంబు లన్నియుఁ జేసిరి. కాని వ్యర్థ మయ్యెను. చివరకు భారతపితామహుఁ డగు భీష్మాచార్యులు శరతల్పమునం దున్నవాఁ డయ్యు, శ్రీకృష్ణునిచే నియతుఁడై ధర్మజునకుఁ గల్గిన ప్రతిసంశయమును నివారణచేసి భూలోకమునకు నపారమైన యుపకారముఁ జేసెను. భీష్ముని సందేశములే శాంత్యనుశాసనిక పర్వము లయ్యె. మహాయోగులకుఁ దెలియరాని సంగతులు కూడ నీమహామహుఁడు లోకోపకారార్థమై వెల్లడిచేసెను. ఇంత బోధితుఁడైన తరువాతఁ దన విధ్యుక్తధర్మము లెవ్వియో గ్రహించి ధర్మజుఁడు రాజ్యభారము వహించెను. ఇట్లు ప్రబోధితుఁడైన ధర్మజుఁడు వైరాగ్యమే తనజీవితమున కాధార మని యెంచి భూభారము వహించె నన, నాతని ప్రజ లెట్టి సౌఖ్యము ననుభవించియుందురో నే వర్ణింపగలనా?

భారతరణమునకు మించినది కదా గడచిన ప్రపంచయుద్ధము. పూర్వకాలపు వా రనాగరకు లనియు, మనము నాగరకాగ్రగణ్యుల మనియు గదా గర్వించుట! భారతవీరుల యుద్ధచారిత్ర మగు పంచమవేదం బనంబరగు మహాభారతమువలన మన మెన్నియో నీతులే కాక మోక్షమార్గములను గూడ నేర్చుకొనుచున్నాము. గడచిన ప్రపంచయుద్ధమువలన మనము నేర్చుకొనఁదగిన విషయముల సంగతి యటుండఁ, యూరపుఖండమునకైనను తృప్తి కలుగలేదు. తృప్తికి మారుగఁ బ్రపంచమునం దంతయు నశాంతి పెచ్చుపెరుగుచున్నది. ప్రస్తుతయుద్ధమునఁ బరాజితు లైన దేశస్థులకు దుర్యోధనునకుం బలెఁ బశ్చాత్తాపము జనింపఁజాలదు. విజయు లైన వారికైనను బశ్చాత్తాపము జనింపకుండుట ప్రపంచదౌర్భాగ్యము కదా! ఔన్నత్యస్థితికి వచ్చినను, గర్వింపక వైరాగ్యము పూని వానప్రస్థాశ్రమమునకుఁ జనుట మొదలగు త్యాగకార్యములచే హిందూచక్రవర్తులు ప్రఖ్యాతిని వహించియున్నారు. ఇట్టి యాదర్శమే మన యజాతశత్రుని యందును బ్రకటితమై యున్నది. కనుక ప్రపంచమునందలి దేశములన్నిటిలో నార్యావర్తము తన ప్రత్యేకవ్యక్తిచేఁ భేదింపఁబడవలసియున్నది. ఆప్రత్యేకవ్యక్తి ఆర్యావర్తము స్వతంత్ర స్థితిలో నున్నఁ గాని పూర్ణదశకు వచ్చి తన చిద్విలాసములఁ జూపింపఁజాలదు. వైరాగ్యముతోఁ గూడిన పశ్చాత్తాపము మన యార్యలక్షణములలో నగ్రస్థాన మాక్రమించుకొనుచున్నది. ఆర్యుఁ డగు ధర్మజుఁడు మనకుఁ బూజనీయుఁడు; ఆదర్శప్రాయుఁడు. అతఁడు యుద్ధానంతరమున నెట్టి పశ్చాత్తాపము పొందినదియును నెట్టి వైరాగ్యముతోఁ బరిపాలన మొనర్చినదియు భారతమును జదివి యానందింపఁ దగును. వైరాగ్యముకల్గినఁ గాని పరవిత్తాపహరణాభిలాషయు, రాజ్యలోభంబును వీడవు. ధర్మజుఁడు చెప్పినట్లు—

గీ. కామభోగము లేమిలనఁ గాదు. వాని
విడిచి చూడుము పొందెదు విపులసుఖము.
కాయలాకులు నీళ్లును గాలి యనుభ
వించి యున్న మునీంద్రులు వెఱ్ఱివారె?

ఆంగ్లులు మన మహాభారతమును బాగుగఁ జదివి యిప్పటికైనను ఆర్యతత్త్వమును గ్రహింతురు గాక.

వీరశిఖామణి

అనంతపంతుల **రామలింగస్వామి**

చరణములాదిగ శిరమువఱకునొక
వరకవచంబు ధరించెనువీరుఁడు;
మొలనొకఖడ్గము తళతళమెరసెడుఁ
బొడవునకుందగుఁ గడిమిచెలంగును;
కంఠీరవమును గాంచినచో నా
కడిందివీరునిఁ గన నవసరము.
ఆతనిదరి ధవళా జానేయము
మోముపంచి ఖురపుటమున భూమినిఁ
ద్రవ్వుచు, వాలముఁ జివ్వున నెత్తుచు,
నిట్టూరుపులను నించుచు నిలచెను.
వీరునిముఖమున వీరరసము వి
స్ఫారంబై కనుపండువఁ జేసెను.

* * * *

అంతటఁగుమారు నరయఁగవచ్చెను
కాలముఁగడపిన కాంతయొక్కరిత
దంతపుఁబిడితోఁ దళదళమెఱసెడు
కైజారును తనకరపుటముననిడి
వచ్చియామెదీవనలను సల్పుచు
నచ్చెరువగునటులనె నీపగిదిని;
" తనయా! తనయా! యనిసల్పుటకై
చననుంటివి యుత్సాహముతోడుత.
వినుమా! నేనిపు డను వాక్యములను
శ్రద్ధతోడుతన్ సంతోషముతో;
తురకలు మనశత్రువులు వారలున్
గరకరుతే సుమఘనతరరణమున;
నైననేమి నీవభయముతోడుత
నుత్సాహముతో నుద్రేకముతో
శౌర్యాభినివేశము లుట్టిపడన్
వెనుకంజల నిఁక! వేయక, పగరకు
వెన్నీయక, గర్వించక, తనియక,
మాతృభూమినే మదిలోఁదలచుచు
సంపూర్ణంబగుఁజయ మొందుటకై
సల్పుము రణమును సాహస మలరన్.
పాడుముదిమి నాపాలఁ గల్గె నిటు!
లేకయున్నచో జివ్వననీతో
బయలుదేరనా భండనభూమికి?
ఇదిగో! తనయా! యీఖడ్గంబును
నీ జనకుండిడె నీ కిదుమని తన
యవసానంబున. ఆస్తియిదే యని
మనవంశంబున మలయుచున్నదిది
పూర్వమునుండియు భూరిధనమువలె
యాంధ్రవీరులకు నాదర్శం బిదె! "
అనియాముదుసలియావిడ ఖడ్గముఁ
దనతనయున కిచ్చెను నొకముద్దిడి.

* * *

అంతలోనఁ గాలాబ్దము విడి, య
త్యంతకాంతితో దళతళమెరసెడు
పరిపూర్ణేందు నిభానన యొక్కతె
బిరానవచ్చియుఁ గరంబులెత్తుచుఁ
గాంతునికంఠముఁ గౌగలించికొనె.
"నాథా! నాథా! ననుఁ గొంపోవుము
రణరంగమునకు రణమూనుటకై
జయ మొందినచో సంతోషముతో
విజయధ్వానము విన్నుముట్టగా
నాజానేయము నధిరోహించుచు
మనమిర్వురమున్ మఱలివచ్చెదము.
చచ్చినచో మీసన్నిధానమునఁ
జచ్చి శాశ్వత స్వర్గముఁబొందెద.
పతితో మరణం బతి సుఖదం బగు,
గాంతకు నీలోకంబులోపలన్
పతికిమించు దైవంబు గలుగునా?

* * * *

అనుఁ బ్రియకాంతా ప్రణయవిరాగం
బరసి యద్భుతం బానందంబునుఁ
గొని కాంతామణిఁ దనకౌఁగిటిలో
గ్రుచ్చిముద్దుల న్గురిపించు చనెన్
"ప్రేయసి! నీదగుఁ బ్రియకాంతునిపైఁ
బ్రేమముఁ జూపుటవిధి. నీ, కయినన్

పాలుఁద్రావు ప్రియబాలునిఁ బాయుచు
రణరంగమునకు రాఁజనదు సుమీ!
బాలునిఁ బెంచుచుఁ బరమేశునిపై
భారమునుంచుచు భక్తినీశునే
యారాధించుచు నారాకకునై
వేచియుండుమా! ప్రేయసి! చనుమా!

* * * *

అన రణభేరీనినదము వినఁబడె,
ఘనవీరుడుఁ దనజనని కెఱఁగి ధవ
ళాజానేయం బధిరోహించుచుఁ
జనె నిముసములో చండరణమునకు.
తల్లికోట యుద్ధం బన నదియే!
హోరాహోరిని పోరాటంబై
నంతట హైందవు లయ్యో! యోడిరి,
ముసల్మానులే పొందిరి విజయము.
కృష్ణాతీరం బెంతో భయదమై
రక్తసిక్తమై ప్రబలె, ననేకులు
మరణించిరి యాదురమునఁ గటకట!

* * * *

పరులెవ్వరు నాభండన భూమిని
కానరారు—కృష్ణానది మాత్రమె
హోరున మొఱలిడుచుండె నంతటన్.
హతులగు వీరజనావళి మధ్యను
కలఁ డొకవీరుఁడు గాయములం దిని
ఆతని దరి ధవళాజానేయము
మరణముఁ బొందియు ధరణీస్థలిఁ బడె—
వీరవరుని దృగ్వీధిని గన్పడె
తనభార్యామణి దైన్యమూర్తియై
కాటుకకంటినిఁ గన్నీరిడుచును
రోలంబంబటు రోదనఁ జేయుచు.
అంతట వీరుం డనె నీ పగిదిని

* * * *

జననికి వందన శతమిడి తనుమా!
తనయున కతిదీవన లిడి తనుమా!
వీరబాలునిగఁ బెంచుము తనయుని
కాలక్రమమునఁ గాంతా! నీవును
ననుఁ గలసెద వానాకము లోనన్.
కాన, నీవు దుఃఖంబు విడుమా!
అతివా; నాకై యాశవిడుమా!
మనవంశంబున మునుపటినుండియు
వారసత్వముగ వచ్చుచున్న దిది—
ఈ ఖడ్గము నీవెంతో భద్రముగఁ
గొని చింటికిఁ జని కొడుకున కిమ్మా!
ఇదిగో చేకొను మీ ఖడ్గం"బను
చం దివ్వఁగ నదియందు కొనుటకై
తన యెదు టెవ్వరుఁ గనరాకుండుటఁ
బరికించుచు హృద్భ్రాంతిగ నంతయు
నెఱింగి వీరుడు పురపురఁ బొక్కెను.

* * * *

అంతట దుర్దాహంబు జనించెను.
"దాహము! దాహము! దాహం"బని కడుఁ
బలవించు చతం డలసి యుండు నెడ
నొకచేతను దీపికను ధరించియుఁ
ముసల్మానుఁ డొక ముంత జలంబును
గుడిచేతను దానొడిసి పట్టుకొను
చీవీరుని కట్టెదుటనె నిలచెను.
"అయ్యా దుర్దాహార్తుఁడవైతివి
దాహముఁ దీరగఁ ద్రాగుము జల మిూ"
వనుటతోడ నాఘన వీరవరుం
డాతుర తనుఁ గను చతికోపముతో
"తులువా! శత్రుని జలముఁ గొందునా?
నిలుమా! నినుముక్కలు గావించెద"
ననుచా వీరుఁడు ఘననాదముతో
లేచి నిలచి యవలీలనేలఁ బడి
విగత జీవుఁడై వెలవెలఁ బోయెను.
తిమిరం బంతట నమితం బయ్యెను
ఝంఝానిల మతి సాంద్రం బయ్యెను
నింగికి నేలకు నిశ్రేణివలెన్
కాంతినించు చుక్కలు పడిరాలె; సి
తాబ్దము విడచె హిమాశ్రుకణంబులు

ఆంధ్రులు ఆర్యులు గారా?

తేకుమళ్ల రాజగోపాలరావు గారు, బి. యే., యం. ఆర్. ఏ. యస్

ఉ. వట్టి మెఱుంగువెట్టి నుడువంబనిలే దది యెల్ల భేరిజో కొట్టుట గాక నిగ్గెలువఁగూడునె మాటల నీవు గంటివ
న్నట్టి శుభాంగుఁ డీరమణియాసల కాస్పద, మిప్డు నీవు న న్నట్టిగ నన్వయాది కథనంబునఁ జేసి యనుగ్రహింపవే.

—ప్రభావతీప్రద్యుమ్నము

పాశ్చాత్యపండితులు తర్కములకు బయలుదేరి, ఆంధ్రులను హీనజాతులవారితోఁ గలిపి తమ జాతియొక్క హీనత్వమును నిలువఁబెట్టుకొన్న విషయము మనవారలకుఁ దెలియునో తెలియదో కదా! ఒక్క రాజకీయవిషయములందు మాత్రమే మనస్థితి హీనమై యున్నదని మనము అనుకొనవలసిన యవసరము లేదు. పాశ్చాత్యులు పనిచేసిన ప్రతిప్రదేశమునను తమ గొప్పను తక్కినవారి తక్కువను మాత్రమే ప్రకటించి యున్నారు. అలగ్జాండరను నైరోపియనుఁడు హిందూదేశముమీఁదికి దండెత్తివచ్చిన తరువాతనే గదా హిందువులు అజ్ఞానాంధకారమునుండి వెలువడి కొంచెమైన కన్నులువిచ్చి యొకింత చూడనేర్చిరి. ఇట్టి పరిస్థితులయందు ఆంధ్రులు అనార్యులుగాక ఆర్యులు కానేర్తురా? ఆంధ్రభాష యనార్యభాషగాక యార్యభాష కానేర్చునా?

ఇట్టి యైరోపియను విద్వాంసుఁడే కదా యొక్కఁడు సంస్కృత మనుభాష యీలోకమం దెచ్చటను నెన్నఁడును లేదనియు, కపటతంత్రోపాయజ్ఞులగు బ్రాహ్మణులు ఐరోపాఖండపు అమాయకులైన, పండితులను వంచించి, సంస్కృత మను నొక భాష కలదని నమ్మించిరని వ్రాసి, భూతవర్తమానకాలములందు సంస్కృతభాష యుండలేదని సిద్ధాంతీకరింపజాలినవాఁడు. పాశాత్యులవ్రాతలే విశ్వవిద్యాలయ పరిపాలకులకు అమృతతుల్యములు. వారి పనికిమాలిన సిద్ధాంతములుగల గ్రంథములు అందు భాషకు పఠనీయగ్రంథములు- తెల్లవారు వ్రాసిన గ్రంథముల యదృష్టమట్టిది. మన నల్లవారి దురదృష్టమిట్టిది. వడ్డించువాఁడు తనవాఁడైన కడబంతినిఁ గూరుచుండవచ్చును. తెల్లవారు, మనజాతిని ఎంత హీనముగా తెలిపిననేమి? వారివ్రాఁతలను మనబాలురు చదివితీరవలెను గదా!

ఈ పాశ్చాత్యవిద్వాంసుల యభిప్రాయము ప్రకారముగా మన కేదైన జాతి కలదా? కలదు వినుండు. పూర్వ మొకప్పుడు ముండజాతికిఁ జేరిన మనుష్యులు కొందఱు ఆసియాఖండమునందు నివసించుచుండిరి. వారిసంతతివారే ఆంధ్రులు; ఆంధ్రులసోదరులగు అఱవలు, కర్ణాటకులుకూడ ఈముండజాతివారే! ఒక పాశ్చాత్య విద్వాంసుఁడు అదరుబెదరు లేక అయాచితముగా తన బుద్ధిబలము నుపయోగించి-ఇట్లు ముండాపుత్రత్వమును ఆంధ్రులకు బ్రసాదించుట పూర్వకృత సుకృతవిశేషముచేతనే గదా! ఈ మహనీయుని పేరు ప్రైడ్రిల్ ముల్లర్. బంగారపు టక్షరములతో ఆంధ్రులు ఈతనినామమును తమహృదయపీఠములందుఁ జిత్రించుకొందురు గాక.

కలఁడు ఇంకొక పండితపుత్రుఁడు. మేధాసంపన్నుఁడు. బహుదేశములు తిరిగి పెక్కువిషయములను దెలిసికొన్నవాఁడు. నేఁటికిని గూడ అనాగరకదశయందేయున్న ఆస్ట్రేలియాద్వీపములోని బుష్‌మెన్ అనఁబడు జాతివారిని ఈతఁడు బాగుగా నెఱుఁగును. ఈమహనీయుఁడు ఆద్వీపనివాసులు వేటాడుసమయమున ఉపయోగించు బూమరాంగ్ అనఁబడు ఆయుధమువంటి ఆయుధమును నీలగిరిప్రాంతములందలి కొండలను త్రవ్వుచున్నప్పుడు చూచెనట. కాఁబట్టి తెలుఁగు అఱవము మున్నగు భాషలను మాటలాడువారు ఆస్ట్రేలియాద్వీపములోని బుష్‌మెన్‌కు పుట్టినవారు.

ఇంకొక రున్నారు ఊహాలకు. ఈయనను జెప్పియే ఇతరులను జెప్పవలెను. ఆంధ్రులు, అఱవలు, కర్ణాటకులు వీరందఱు నెవ్వరు? హిమవత్పర్వతముల కుత్తరమున నుత్తరమహాసముద్రమువఱకును దేశములు కలవుగదా! ఉందురు గదా అందును మనుష్యులు. అందు నడిమి ఆసియాలోని యెచ్చటనేని యొకతావునుండి దక్షి

Gomedhikam Sankaraswamulu Garu

Siva Sankara Siddhanti Garu

జ్యోతిషరత్నాకర
శివశంకర సిద్ధాంతిగారు



ఓం. శ్రీ. గోమేధికము శంకరస్వాములు వారు

Pidaparthy Petha Purniah
Siddhanty Garu

పిడపర్తి పెదపూర్ణయ్య
సిద్ధాన్తిగారు

Late P. Venkata Krishniah

కీర్తిశేషులైన పులవర్తి వేంకటకృష్ణయ్యగారు

The Late Prof. Ramanujam



కీ. శే. ప్రొఫెసరు రామానుజం గారు

Rai Bahadur M. Paparao Naidu Garu

రాయబహాదూరు ఎం. పాపారావు నాయుడు

Mr. A. P. Kavi, Anantpur

అనంతపురం షేరవార్యకవి

Mr. K. V. Ramaniah

మి॥ కె. వి. రమణయ్యగారు

Ayurvada Pundit
C. T. Arumugam Pillai



ఆయుర్వేద పండిత, సి. టి. ఆరుముగం పిళ్లైగారు

Rai Saheb M. Hampiah

రాయిసాహెబు ఎం. హంపయ్యగారు

The Late Mr. P. Sambasiva Rao

కీ॥ శే॥ పెద్దాడ సాంబశివరావుగారు

ణాదిఙ్ముఖముగా మనుష్య లోకనాఁడు బయలుదేరి రాలేదా? నదులను దరించి, పర్వతములను లంఘించి, మహారణ్యముల ననుగమించి. ఈ యనాగరకులు దక్షిణంపుదిక్కునకు పోవంబోవ-అచ్చోట వారికి హిమాలయము పెనుమంచుకొండ అడ్డము వచ్చెను. అంతట వారు రెండు తెన్నులై ఒకరు తూర్పుమొగముగా ఒకరు పడమటి మొగముగాను కాళ్లు సాగించిరి. తూర్పుమొగమై పోయినవారికి అస్సాముదేశము సమీపమున కొండల యడ్డము తీఱెను. ఆదారిని వారు ఇండియాలో ప్రవేశించి పడమటిమొగమై నడువసాగిరి. మొదటనే పడమరవైపు మొగము పెట్టుకొని పోయినవారికి కాశ్మీరదేశప్రాంతములందు ఇండియాలో ప్రవేశించుటకు దారి దొరకెను. వా రాదారిని మన పవిత్ర భరతఖండము సొచ్చి తూర్పువైపు మొగము త్రిప్పుకొని నడువసాగిరి. కొన్ని దినములు-ఏండ్లు-శతాబ్దులు—కడచెను. తూర్పు మొగమువారి సంతతివారును, పడమర మొగమువారి సంతతివారును, నానాగోత్రములవారును, నానాదేశములు తిరిగినవారు, సంపాదింపఁబడిన పర్యటనమునకు సంబంధించిన యనుభవమును నిగ్గుచేత తళతళలాడువారు మధ్యఆసియాలో నెక్కడనే నొక్కచోట తమ యాదిమ నివాసముకలవారు—ఈ రెండు తెన్నులను పోయినవారు మధ్య ఇండియాలో ఎక్కడనే నొక్కచోట కలిసికొనిరి. ఉపార్జింపఁబడిన యొండొరుల యనుభవసారములను అందు కలియఁబోసికొనిరి. అటువెడలి దక్షిణముఖముగా ప్రయాణమైరి. ఆంధ్రులకును అఱవలకును వీరే పితామహులైరి.

వేఱొకరు. వీరు ఏకవర్షము, వర్షద్వితయము మాత్రమే ఇండియాలో నివసించినవారు కారు. అనేక వర్షములు పాండ్యరాజ్యమునం దధివసించినవారు. పాశ్చాత్యవిద్యామండలములచేత చక్కఁగా గౌరవింపఁబడినవారు. విశ్రుతము లగు వీరి గ్రంథములు పాఠకులకుఁ దెలిసియేయుండును. వీరియభిప్రాయము ప్రకారముగ సంస్కృతము ప్రాచీనభాషయే, కాని అఱవము ఇంకను ప్రాచీన మైనది. ఆంధ్రము కర్ణాటకము మున్నగు భాషలకంటె నఱవమునకు ఎక్కువ ప్రాచీనత కలదు. అఱవజాతివారు సంస్కృతజాతివారికంటె ప్రాచీనులై ఆర్యులసంబంధ మించుకేనియు లేకుండఁగనే యున్నతి నందఁజాలిరి. అఱవలు ఆర్యజాతివారు కారు. వీరు హిందూదేశపు టార్యులకంటె ప్రాచీనులైన యనార్యులు; సుప్రసిద్ధులు. ఆంధ్రాదిజాతులును భాషలును అఱవమునకు సంబంధించిన శాఖలు. సంస్కృతభాషతోడి సంబంధమువలన నితరులు గొప్పవారైనఁ గావచ్చుఁ గాని అట్టి యార్యసంబంధము లేకయే అఱవవారు గొప్పవారై ఆంధ్రాదులకంటె ప్రాచీనులై యున్నారు. అట్లైన నీతెగవారు—ఈ తెలుఁగు అఱవము మున్నగు భాషలను మాటలాడువారు - వీరు ఏ-దివ్యప్రపంచము నుండి ఇచ్చటికి దిగివచ్చినారు? పేరు చెప్పినంతమాత్రముచేతనే ఏజాతిని ఈ భూమండలములోని నరులందఱును ఏవగించుకొందురో, స్త్రీలను నిలువున చీల్చివైచి, శిశుహత్యలను సంతోషముతో దేవతాప్రీతికరముగా చేసి, ఎవ్వారు దొంగతనములు దోపుడులు తమకు వంశాచారములుగా రాఁగా, లోకభీకరులై సంచరించుచుందురో, అట్టిజాతివారే ఆంధ్రాదుల పితరులకు మూలపురుషులఁట! ఆహా! చిత్రము!!

ఇఁక ఐరోపావా రే జాతివారో యించుక చూతము. మన నల్లవారు ముండాపుత్రులైనయెడల వారికి లోపము లేదు. గాని దేవతావర్ణముగల తెల్లనినీటినిఁ బోలిన కీర్తిప్రవాహమునందు మునిఁగియుండువారిని మన మేమాటయు ననరాదు గదా! మా కాయుష్యము మా కారోగ్యము మాకు శుభము కదా! కాఁబట్టి పాశ్చాత్యులు అనార్యులు కారు. వారు ఆర్యులు! ఆర్యకులమునందు దీపమువలె వెలుగువారు! ఆర్యులకు మెదడు హెచ్చు. అభివృద్ధికి అంతు లేదు. ఆర్యులు ఉత్తమోత్తమ జాతి. తక్కినజాతులు ఆర్యజాతులకు చాలవు. ఆర్యులు సుఖసంపదలతోఁ దులదూగుచు నధికారులై యుందురు. కడవయంత గుమ్మడికాయయు కత్తిపీటకు లోకువ. ఆర్యులు కత్తిపీటకు పోల్పఁబడుదురు ఇది వారిజాతి. ఇది యున్నతి. వారిదే సామర్థ్యము. వారిదే బుద్ధికౌశలము. వారిదే ధర్మశక్తి. వారిదే మహత్వము. ఆర్యజాతికి మించిన జాతి లేదు. అట్టిజాతివారే తమరు.

పాఠకమహాశయులారా! మన యాంధ్రుల వంశమున కిట్టిరీతి లేఖకులవలనఁ గలుగుచున్న గౌరవమును చాటించి మన ప్రాచీనచరిత్రమును మన మే లోకమునకుఁ దెలుపవలసియున్నది. మనవిషయమై వ్రాయువారు మనవారు కారు. ఇతరులను గూర్చి యెట్టి సిద్ధాంతములు చేసినను వారిజాతికి నష్టము లేదు. వారిని పూర్వపక్షము చేయువారికి విశ్వవిద్యాలయమున తావు

లేదు. వారిదే యంధధికారము. కాఁబట్టి నిజస్థితిని తర్కమునకుఁ దెచ్చుటకై నేనీవ్యాసమును వ్రాయుచున్నాను పైరీతివాదములను జదువుటవలన నామనస్సు నిప్పులేక మండుచున్నది. పిలువని పేరంటముగా వచ్చి విదేశీయులు మనజాతివారిపై నిట్టి విపరీతములను వ్రాసి సాగించుకొనుచుండుట హిందువులకు కష్టమైన విషయమే. కాఁబట్టి వారిని ఖండించి స్వతంత్రముగా మనమే మనజాతిని గూర్చియు భాషనుగూర్చియు విమర్శించుకొనవలెను మన జాతిని-భాషను-గూర్చి నాకుఁగల యభిప్రాయములను వినుఁడు. ఈయభిప్రాయములకు విరుద్ధాభిప్రాయము లేవేని యున్న యెడల వానికి నాకుఁ జేతనైనంతవఱకు పత్రికాముఖమున సదుత్తరముల నొసఁగఁదలఁచియుండుటచే నేనీవ్యాసరచనకుఁ గడఁగితిని. ఉన్న విషయముల నన్నింటినిఁ జదువుట కొక పెద్దగ్రంథము కావలసివచ్చును. కాఁబట్టి సారాంశములను గొన్నింటిని మాత్రమే యిందు వ్రాయుచున్నాను.

1 ఆంధ్రులు ఆర్యులే! 2 ఆంధ్రభాష ఆర్యభాషయే! 3 ఆంధ్రమే ప్రాచీనభాష 4 సంస్కృతాంధ్రములు సోదరభాషలు. అందునను ఆంధ్రమే ప్రాచీనము!

(i) ఆంధ్రులు ఆర్యులే! కొన్ని కారణములు:— (అ) ఆంధ్రులు ఆర్యులని ప్రాచీనకాలమునుండియు శాస్త్రములు తలంచుచుండుట (ఆ) ఆంధ్రులు ఆర్యులు కారనుటకు ప్రాచీనసిద్ధాంతములు లేకుండుట (ఇ) ఆంధ్రులు అనార్యులని చెప్పు పాశ్చాత్యులమాటలు వట్టి నీటిమూట లగుట. మసిపూసినంతనే మారేడుకాయ కాదు. (ఈ) సాముద్రికలక్షణములవలన ఆంధ్రులయందు అనార్యత్వము కానఁబడకుండుట. (ఉ) మనోవృత్తులయందును ఆంధ్రులు ఆర్యులవలెనే యుండుట. (ఊ) పెద్దలనాటి చరిత్రమును ద్రచ్చి చూచుకొన్నను ఆంధ్రులు పెద్దలకాలమునుండియు ఉత్తమోత్తములైన యార్యజాతివారిని తలపించుచు తమచరిత్రములవలనఁ దమమూలవంశమునకుఁ గూడ వన్నె తెచ్చుట. ఆకారము వేషము భాష చరిత్రము మొదలగు నన్నింటియందును మన యాంధ్రులు ఏయైరోపాజాతివారికిని ఇప్పటికిగూడ తీసిపోక చాల సమర్థులై యున్నారు.

(ii) ఆంధ్రభాష ఆర్యభాషయే. దీనికిని గొన్ని కారణములను జెప్పుచున్నాను. (అ) వైయాకరణులు ఆంధ్రమును ఆర్యభాషలలోఁ జేర్పలేదు. (ఆ) ఆంధ్రము అనార్యభాషయని, యే పాశ్చాత్యుఁడును ఋజువు చేయలేఁడు. అట్లుచేయలేదు. (ఇ) ప్రాచీన సంప్రదాయములవలన ఆంధ్రభాష ఆర్యభాషలలోఁ జేర్పఁబడియున్నది. (ఈ) ఆంధ్రభాష మూలపదములును ప్రత్యయవిశేషములును కేవలము ఆర్యములే కాని అనార్యములు కావు. ఆంధ్రభాషా సంప్రదాయములు ఆర్యభాషాసంప్రదాయములలోఁ జేరినవై అనార్యభాషలలో జేర్పరాక యున్నవి.

(iii) ఆంధ్రమే ప్రాచీనభాష (అ) ద్రవిడశబ్దము ఇటీవలది. ఆంధ్రశబ్దము అతి ప్రాచీనమైనది. (ఆ) విశ్వామిత్రుఁడు ఋగ్వేదముకంటె ప్రాచీనుఁడు, అతఁడు ట్యూటనులకంటెను పూర్వుఁడు. (ఇ) అఱవలచరిత్రము మొన్నమొన్నటిది. త్రేతాద్వాపరయుగములలోఁ గూడ నాంధ్రు లుండిరి. (ఈ) శబ్దవ్యుత్పత్తులను జూచునప్పుడును - పాశ్చాత్యభాషా పదములకును ఆంధ్రపదములకును సంబంధము హెచ్చుగాఁ గానవచ్చుచు. అట్టితఱి అఱవమాటలు ఆంధ్రపదముల సమీపరూపాంతరములుగాఁ గానవచ్చును. (ఉ) ప్రతీతియు నిట్లే యున్నది.

(iv) ఆంధ్రశాఖ సంస్కృతశాఖకంటె ప్రాచీనము. సంస్కృతము, ల్యాటిను, గ్రీకు, ఇవి అప్పచెల్లెండ్రవంటివి. ట్యూటనుల ప్రాచీనభాష యీమూఁటికంటె ప్రాచీనము. ఆంధ్రభాషాతత్త్వమును బరిశీలించినప్పుడు సంస్కృతము ల్యాటిను మున్నగు భాషలకంటె మనభాషకు ప్రాచీనకాలపు ట్యూటనులభాషకు అత్యంతసమీపభావ మున్నట్లు తెలియవచ్చును.

మోహినీతైలము—వెండ్రుకలను పెంచి నిగనిగలాడించును

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తు॥ నూనెగల సీసా 1-కి రూ 0-12-0

అమృతాంజనము డిపో, బొంబయి — మద్రాసు

వివేకానందస్వామి ప్రశంస

కా చినరసింహము పంతులు గారు. బి. ఏ.

అనన్యా శ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ (భగవద్గీత)

ఉదారకరుణాచిత్తు లగు మా ప్రభువుగారు భగవత్ప్రేరణమున నాకు విశ్రాంతిసుఖ మిచ్చుచున్నారు. వ్యాధి వెనుదీయుచున్న ట్లగపడుచున్నది. మునుపటివలె విశేష శిరోభ్రమణ బాధలు లేకుండ, అప్పుడప్పుడు వార్తాపత్రికలు మున్నగునవి చదువుకొనుచున్నాను. ఇట్లుండఁగా నొకనాఁడు "ఓయీ వెఱ్ఱివాఁడా! నీ పుణ్యముచేఁ జివరకు సత్ప్రభువు ప్రాపు దొరకినది. అదృష్టవంతుఁడవు. జవసత్త్వము లుడిగిన యవస్థలో నిన్నాయన కంటిని ఱెప్పవలెఁ గాచుచు, నీకుఁ గావలయు నైహికసుఖములు పూర్ణముగా నిచ్చుచున్నారు గదా. నిద్రనుండి లేచి యేదో గొణఁగుకొనుచున్నావు. సరే. ఒక యఱగంటసేపు కాఁబోలు తావళము త్రిప్పుకొనుచున్నావు. అదియు సరే- కాని, నిత్యము ఈ "డుకృఞ్ కరణే" లేమి? ఈ వార్తాపత్రికా పఠనవ్యసనము లేమి? భాషాభివృద్ధి చేసికొని యింకను బాఠములు చెప్పి బాలుర నుద్ధరించెదవా? లోకజ్ఞానము దిట్టపఱచుకొని దేశపరిపాలనములోని లోటులను సవరించెదవా? వేదిక పైకెక్కి యుపన్యాసగర్జనలు చేసి యుద్యోగములు సంపాదించెదవా? యూళ్లేలెదవా? యశస్సుకై దేవులాడుచున్నావా? ప్రజలు నిన్న టివలెను నెత్తిమీఁదఁ బెట్టుకొని నేఁడు వమట్కారములతో సాగనంపువారిని జూచుట లేదా? ఖ్యాతియుఁ గాంతాకనకములవంటిదే యని యనుకొనలేవా? అదిగాక, నీవేమి లోకమాన్య బాలగంగాధరుఁడవా? గంధిమహాత్ముఁడవా? నీబుద్ధి యెంత? నీశక్తి యెంత? భుక్తశేష మైన నీ బ్రతు కెంత? చాలు. జబ్బు జాలు మన్న దని, జబ్బునాఁటి యీ యించుకంత భక్తి యింకిపోఁ జూచుచున్నావా? ఈ సింహావలోకనములు - భల్లూకావలోకనములు - నీ కిఁకఁ బనికిరావు. వెనుకచూపు ముందుచూపుగా మార్చుకొనుము. ప్రపంచదృష్టి సాధ్యమైనంతవఱకు తగ్గించుకొని కొంచెము పరమార్థచింతలోఁ బడుము. కొలఁదిగనో గొప్పగనో యితరసుఖము లేఁబదిసాలు గేండ్లు చవిచూడనే చూచితివి. రుచి చూడని పరసుఖమునకై ప్రాఁకులాడరాదా?" అని యొక యంతర్వాణి పలికిన ట్లయ్యెను.

సవరించి వదలిన శ్వపుచ్ఛమువలె మెలికలు దిరిగి, మనసు మఱియొకమార్గమును బట్టుచున్నదా యేమి? అని చూచుకొని, తగిన గ్రంథ మేదైనఁ జదువఁ దలపెట్టుకొంటిని.

"భగవద్గీతా కించి దధీతా" అన్న శ్లోకము జ్ఞప్తికి వచ్చినది. జ్ఞప్తికి వచ్చినఁ గార్య మేమి? సంస్కృతము రాదు. వల్లించుకొనరాదా? ధారణాశక్తి తరలిపోయినది. నిత్యపారాయణము చేసికొనుచు నిర్వాణానంద మొందరాదా? శుష్క గీతాపారాయణము శుకప్రలాపప్రాయ మని, విదేశవిద్యా విసందిగ్ధ చిత్తము వెనువెనుకకుఁ బోయినది. కనుక సత్యోత్తమ మైన భగవద్గీత యందరాని పండయిపోయినది.

ఇఁక వేదవేదాంతములు - గీతలు - భాష్యములు - యోగశాస్త్రములు - యావదన్యమత గ్రంథములు - చూచి తెలిసికొని, తెలిసికొన్నవి తీవ్ర ముముక్షువై యాచరణములోఁ బెట్టి పరీక్షించి చూచుకొని, ముక్తుఁడై, ముక్తిసాధనములు పరోపకారార్థము విస్పష్టముగా - నాంధ్రములోఁ గాని, యాంగ్లములోఁ గాని, వ్రాసిన మహానుభావు లెవరైన నున్నారా? యని పర్యాలోచనము చేసితిని. అప్పుడు వివేకానందస్వామి నామము, విద్యుల్లతవలె హృదయాకాశము నందు మెఱసెను.

ఈయన శ్రీరామకృష్ణ పరమహంస గురువర్యుని ప్రియశిష్యుఁడు. జ్ఞానపుత్త్రుఁడు. ఆంగ్ల సంస్కృతవిద్యా ప్రవీణుఁడు. ఆడుకొను వయసునందే యత్యద్భుత భక్తిజ్ఞానవైరాగ్య చిహ్నము లగపఱచినవాఁడు. మహావక్త. గురువుగారివలెనే, కామినీకాంచనములను బూర్తిగా జయించినవాఁడు. తాను అమెరికాలో నున్నప్పుడు తద్దేశపు మహాధనికురాలొకయామె, దగ్గఱకు వచ్చి "స్వామీ" నా సర్వస్వముతో మీ కీ శరీర మర్పించుకొనుచున్నాను. మీ భార్యగాఁ గైకొని నన్ను ధన్యురాలిని జేయుఁ" డని పలికినప్పుడు నిశ్చలబ్రహ్మచర్యతేజముఁ గ్రక్కు చూపులతో - నామెను జూచి, అమ్మా! నేను సన్న్యాసిని. నాకు ధనముతోఁ బనిలేదు. ప్రపంచములోని స్త్రీ లందఱు నాకుఁ దల్లులు. నీ వొక తల్లివి" అని ప్రత్యుత్తర మిచ్చిన కలియుగ శుకయోగీంద్రుఁడు.

మెడఁబట్టుకొని వంచి చక్కని ముత్యములు దీసికొమ్మని, యెవరైన సముద్రములోఁ దలముంచినప్పుడు, ఉక్కిరిబిక్కిరియై "ఊపిరాడుట లేదు. చచ్చిపోవుచున్నాను. నీ ముత్యములు నాకక్కఱలేదు. బాబూ! మెడవదలి రక్షింపు"మని మనుష్యుఁ డెంత యాతురతతోఁ బ్రార్థించునో, యంత యాతురతతో భవబాధావిముక్తికై భగవంతుని బ్రార్థించిన భక్తసత్తముఁడు.

చిన్ననాఁడే తీవ్రోద్రేకముతో, మహర్షి దేవేంద్రనాథ టాగూరు గారి యొద్దకుఁ బిచ్చిపట్టినవానివలెఁ బరుగెత్తుకొని పోయి "మహాశయా! మీరు దేవునిఁ జూచినారా?" యని యడిగి యలబ్ధకాముఁడై, శ్రీరామకృష్ణపరమహంసుని కడ కేతెంచి, యట్లే

ప్రశ్నించి, చివరకుఁ గృతార్థుఁడైన తీవ్రవైరాగ్యసంపన్నుఁడు. చదువుకొను రోజులలో, ఒక యాంగ్లేయ మతబోధకుఁడు రోడ్డు మీఁద విగ్రహారాధనమును దూషించుచు-"నా కఱ్ఱతోఁ గొట్టిన, మీ విగ్రహ మేమి చేయఁగలదు?" అనఁగా "పడఁ దిట్టినచో, మీ ప్రభు వేమి చేయఁగలఁడు?" అన్నశూరుఁడు. "నీవు చచ్చిన తరువాత నరకములోఁ బడవేయును" అని కోపించి అతఁడు పలుకఁగా; "మా విగ్రహము, నీవు చచ్చినతరువాత నిన్ను నరకజ్వాలలో బడవేసి మలమల మాడ్చును" అని ప్రత్యుత్తర మిచ్చిన మేరుధైర్యుఁడు.

సద్గురు చరణారవింద సేవచే, సమస్త యోగరహస్యములు, సమస్త ధ్యానరహస్యములు, అనుభవపూర్వకముగా గ్రహించిన పుణ్యపురుషుఁడు. గురుశుశ్రూష చేయు కాలములో, గురూపదేశ ప్రకారము, సమాధినిష్ఠుఁడై, తోడిశిష్యుఁడు దోమకాటునకు వెఱచి తొలఁగిపోఁగా, గొంగళి గప్పినట్లు దోమలు దట్టముగ మూఁగి దేహమంతయుఁ గఱచినను, కదలక మెదలక, అట్లే యున్న యేకాగ్రచిత్తుఁడు.

ఆసేతుహిమాచలము తిరిగి, నానాక్షేత్రములు - నానాతీర్థములు-వివిధదేవాలయములు - సేవించి, ధ్యానపరిపాకముచే వివిధ ధ్యానానుభవ ఫలముల నాస్వాదించిన భక్తశిరోమణి.

బౌద్ధ, జైన, క్రైస్తవ తురుష్కాది వివిధ మతసారములఁ జక్కఁగాఁ గ్రోలిన సమచిత్తుఁడు. తత్తన్మతగురువులను విరాగులను దర్శించి, చర్చించి, చెప్పి, నేర్చి, సర్వమతసామరస్యమును గనిపట్టిన మహోదారుఁడు.

గురుకటాక్షముచేఁ బరమావధి యగు నిర్వికల్ప సమాధి సుఖము గూడఁ జవిచూచిన ధన్యాత్ముఁడు. ఆర్షమత సనాతన ధర్మముల ప్రాశస్త్యమును స్వానుభవమునఁ గనుఁగొన్న సన్న్యాసి. సత్తముఁడు. మహాదేశాభిమాని. నిమ్నజాతుల దురవస్థను చూచి పెక్కుసార్లు కన్నీరువిడిచిన కరుణామయుఁడు. మ్లేచ్ఛశబ్ద మెప్పుడు కల్పించినారో అప్పుడే యార్షమతము నడఁగఁద్రొక్కినారన్న కుశాగ్రబుద్ధి. సత్యగ్రహణచతురుఁడు.

మూలగ్రంథములను అభిమాన భాష్యకర్తల దృష్టితోనే చూచుచు భగవద్దత్తమైన స్వబుద్ధి నుపయోగపఱుపక, దేశకాలస్థితి భేదములఁ బాటింపక, కేవల ప్రాచీనత్వమే సార్వకాలిక ప్రమాణముగా గ్రహించుచు, ఆచారమే యామ్నాయ మని యనుకొనుచు, అన్యాయ్యములును ఐకమత్య భంజకములును, దేశానర్థదాయకములును, అగు పరంపరాగతములైన కొన్ని అసమంజసాచారములను అభినివేశముతోఁ బ్రవర్తింపఁజేయు వారి బాధయొకటి. ఆంగ్లవిద్యావ్యాసంగముచే సన్మనఃప్రచారములు మార్చుకొని పరదేశీయుల యొక్క పై మిసమిసలకు భ్రమసి, విదేశ వేషభాషాహార విహార వ్యామోహితులై; మసిపాత్రలోఁ గట్టి దాఁచిన మాణిక్యములవలె నున్న సనాతనధర్మరహస్యములను గనుఁగొనక, కనుగొనలేక, క్రొత్త మతములు సృష్టించి ఉన్న కాసంత యైకమత్యమును దేశమతాభిమానములతోఁ గూడ గంగలోఁ గలుపుటకుఁ గ్రొత్త మార్గములు కల్పించినవారి బాధయొకటి. ఈ యంతర్బాహ్య శత్రుబాధాద్వయమునఁ జిక్కి సనాతనమతము శల్యమాత్రావశిష్టమై యున్నదని పరిపరివిధములఁ బరితపించిన పరివ్రాజకచక్రవర్తి.

"వీఁడు సర్వప్రపంచము నొక యూఁపూఁపి, గజగజలాడించును" అని తన గురువరాళి భావి సూచకముగాఁ బల్కుట కర్హుఁడై పుట్టినవాఁడు. అమెరికా యూరపులలో అట్లే నిష్కళంక ప్రవర్తనముతో నిరుపమాన వక్తృత్వముతో, నిష్పక్షపాత యుక్తివాదములతో, అసాధారణ మేధాసంపత్తితో, అనన్యసామాన్య వైదుషీమహిమతో, ఆర్షమతబోధనముఁ గావించి అనేక ప్రసిద్ధ స్త్రీపురుషులను శిష్యురాండ్రగాను శిష్యులుగాను జేసికొని వైదికమతోత్కృష్టతను స్థాపించి అన్యదేశములలో ఆర్షమతబోధాశ్రమముల నెలకొల్పిన మహాప్రతిభాశాలి.

ఇట్టి శ్రీవివేకానందస్వామి అపర శంకరాచార్యస్వామి కాఁడా? పుంరూప సరస్వతి కాఁడా? మనదేశమాతృ పుత్రరత్నము కాఁడా? ఆర్యావర్తమహాతపఃఫలము కాఁడా? ఔ నని యే నే ననుకొనుచున్నాను. పెక్కురట్లే తలంచుచున్నారు.

ఆత్మవిద్యావిషయకమైన సంశయములు నివృత్తి చేసికొనుటకై బ్రహ్మసాక్షాత్కారముకై శ్రీవివేకానందస్వామి పడినపాట్లిన్నన్ని కావు. ఎన్ని తపస్యలు! ఎన్ని యోగసాధనములు! ఎంత కాలము చేసినాఁడు. పాపము! గురుదేవుని ఛాయాప్రతిమ, భగవద్గీత, దండకమండలువులు, భిక్షాపాత్ర, కాషాయచేలము — ఇవి తప్ప మఱియొండు లేకుండ, నెన్ని యడవులు గుహలు చొచ్చినాఁడు. ఎన్ని తీర్థములలోఁ గ్రుంకినాఁడు. ఎందఱు సిద్ధపురుషులను సేవించినాఁడు! కొంకు జంకులు లేకుండ నెన్ని ప్రశ్నలు వారిని వేసి, వారు చెప్పినట్లు చేసి, సందేహపరంపరలు దీర్చుకొన్నాఁడు! అన్నపానములు లేక యప్పుడప్పు డెన్ని రోజులు పర్వతారణ్యములలోఁ బర్యటనము చేసినాఁడు! సర్వసామాన్యమైన భుక్తికే యెంతో శ్రమపడవలెను గదా! ముక్తికై యెంత శ్రమపడవలయును? గాని యితరు లెట్లు చెప్పఁగలరు? ఆత్మజిజ్ఞాసునకు, అభీష్టసిద్ధికిఁ బూర్వము, అనేక బాధలు పడుట తప్పదు.

దివ్యమోక్షానందముకై యెంత కష్టముపడినాఁడో, దేశమతోద్ధరణముకై యంతకష్టము పడినాఁడు. అందుకై తనశక్తి, తన బుద్ధి, గురుకటాక్ష సమార్జితమైన తన యమూల్య తత్త్వజ్ఞానధనము, తనప్రాణము, ధారవోసినాఁడు.

అనేక మహారాజులు శిష్యులై ధనము లర్పించుచుందు మన్న, వలదు వలదని వదలిపెట్టినాఁడు. మూఁడునాళ్లకంటె ఎక్కువగా సన్న్యాసి యొకపట్టణమున నుండఁగూడ దని, పామునుఁజూచి పాఱిపోవు బాలకునివలెఁ, బెక్కుసార్లు తనను సేవచేయుచుండు ధనిక శిష్యులనుండి తరలిపోయినాఁడు. ఇది అమెరికాకు వెళ్లకపూర్వము స్వామి మనదేశములోఁ బరివ్రాజకవృత్తిలో నున్నప్పటి మాట.

గురువుకొద్ద సాధనలు చేయుచున్నప్పు డనేక యోగ

మహిమలు వడసియు, నవి మోక్షావరోధకము లని తాఁ ద్యజించుటయే గాక, నాయట్లే మీరును జేయుఁ డని తన శిష్యులకుఁ బెక్కుసార్లు నొక్కి నొక్కి బోధించినవాఁడు.

మైసూరు మహారాజు గా రొకనాఁడు మిక్కిలి గౌరవించి తనప్రక్క నుచితాసనముపై గూరుచుండఁ బెట్టుకొని, చనవుతో "స్వామీ! మా యాస్థానములోని దివాను, సన్నిధానవర్తులును, ఎట్టివారు?" అని వారి యెదుటనే యడుగఁగా, "అన్ని సంస్థానములలో నెట్లున్నారో, యిచటను అట్లే యున్నారు." అని జంకు లేక పలికినాఁడు. అంత, మహారా జాయనను లోపలికిఁ దీసికొని పోయి "మహాత్మా! గొప్పవా రని మోమోట మించుకయు లేక, సమ్ముఖముననే, వారి నట్లు పరాభవించితిరే!" యని పలుకఁగా, "మహారాజా! నీవు నన్నడిగితివి గాన, బ్రత్యుత్తర మీయవలసి వచ్చెను. సన్న్యసించిన తరువాత నైనను సత్య మాడవలదా? నిన్నుఁ గూర్చి నీ కుమారుఁ డడిగినను, ఉన్న దున్నట్లు చెప్పువాఁడనే!" యని నిర్భయుఁడై జవాబిచ్చెను.

ఒకనాఁ డీయనయును, ఇద్దఱు గొప్ప యాంగ్లేయులును, ఒకబండిలోనే కూరుచుండి 'రైలు ప్రయాణము చేయవలసి వచ్చెను. స్వామి కింగ్లీషుభాష రా దనుకొని' సాధువులు దొంగ లని, వంచకులు, సోమరిపోతులుఁ ద్రిమ్మరు లని, ఆ యిరువురు నోటికి వచ్చినట్లు వారిభాషతో దూషించుచుండిరి. స్వామి నిశ్చలచిత్తుఁడై నిమీలిత నయనుఁడై యూరకుండెను. అంతట నొక స్టేషనుకడ ఈ ముగ్గురును దిగి దాహ మగుచున్నది. కొంచెము మంచితీర్థ మిప్పించెదరా? యని స్టేషన్మాస్టరు గారిని స్వామి యింగ్లీషుభాషతో నడిగెను. అది విని దొర లాశ్చర్యపడి యాడినమాటలకు నొచ్చుకొని, "ఏమయ్యా! యింగ్లీషు వచ్చికూడ, మే మన్ని మాటలు మి మ్మన్నప్పుడు మిన్నకుంటిరి?" అని యాంగ్లేయభాషతో సాంత్వనవచనము లాడిరి. "మూర్ఖులను జూచుటకు, మూర్ఖప్రసంగములు వినుటకు, నా కిది మొదటిమాటుగాదు" అని స్వామి యింగ్లీషుతోనే జవాబిచ్చెను. దొరలకుఁ గోపము వచ్చి కన్ను లెఱ్ఱఁజేసిరి. అట్టివానికి నేను సంసిద్ధుఁడనైయే యున్నా నని చెప్పినట్లు స్వామి బొమ్మ పెంచి, యినుపముద్దలవలె నున్న చేతికండలను వారి దృష్టిపథమునఁ బరపెను. ఇంక మర్యాద దక్కదని కాఁబోలు క్షమింపు మని పల్కి మఱి మాటాడక దొరగార్లు వారిదారిని వారు తొలఁగిపోయిరి.

"శివోహ" మ్మను వాక్య, మనుభవమునకుఁ దెచ్చుకొనఁ గోరి, జీవేశ్వరైక్యానుసంధానమునకై చేయు ప్రయత్నములలోఁ బైమెట్లు కట్టుపడనప్పుడును, అమోఘమైన దేశోద్ధరణ సాధనము మనస్సునకుఁ దట్టనప్పుడును, స్వామి గిజగిజ కొట్టుకొని— "ఓ శ్రీరామకృష్ణభగవానుఁడా! ఓతల్లీ! జగజ్జననీ! మీ బిడ్డనికి సరియైన దారి చూపి కృతకృత్యునిఁ జేయరా? మీయాదేశము నేకదా శిరసావహించి నెఱవేర్పఁ ద్రికరణశుద్ధిగా దీక్ష వహించితిని. కరుణించి రక్షింపుఁడు. మీ యనంత తేజశ్శక్తులు నాకుఁ బ్రసాదింపుఁడు!" అని భక్తిబాష్పములు వదలువాఁడు, శ్రీ కన్యాకుమారియాలయము మున్నగు పవిత్రస్థానములలో, నెన్నో సార్లఱచినాఁడు. అఱచియఱచి తుదకుఁ దన యభీష్టసిద్ధికిఁ గావలసిన జ్ఞాన తేజోబలమును బూర్ణముగా సంపాదించుకొన్నాఁడు. సంపాదించుకొని సత్సంకల్పములు నెఱవేర్చుకొని శాశ్వతకీర్తిఁ బడసినాఁడు.

ఇట్టి మహామహుని చరిత్రము చదువు మహాభాగ్యము నాకు గలిగినది. హిమవత్ప్రాంతమందలి మాయావతిలోని యద్వైతాశ్రమమున, శ్రీస్వామిప్రాక్పశ్చిమశిష్యులు, గురుసచ్చరిత్రమును భక్తిభరితాంతరంగులై, విపులముగా, చక్కఁగా, అమృతోపమానమైన శైలితో, వ్రాసి 4 సంపుటములుగా కలకత్తాలో ముద్రింపించి ప్రకటించి పుణ్యము గట్టుకొన్నారు. అందుఁ బ్రథమద్వితీయసంపుటములు పరమానందముతోఁ బఠించినాను. మిగిలినభాగములు చదువుటకు మహోత్కంఠతతో నున్నాను.

శ్రీమద్భగవద్గీతాగ్రంథము నుండి యెత్తి మకుటముగా వ్రాసిన శ్లోకము ఈనాఁటి యనన్యభక్తుల పూతచరితములందుఁ గూడ బూర్ణముగా సత్య మగుచున్నదని చూపుటయే ఈ వ్యాసముయొక్క ముఖ్యోద్దేశము. అందుకై శ్రీవివేకానందస్వామి జీవితమునుండి రెండుదాహరణముల నీక్రింద నిచ్చెదను: ఆ మహానుభావు నెడల నాకుఁ గల భక్తి ప్రపత్తులు వెల్లడించుటకును, ఆయన పవిత్రచరణారవిందములకు నా శతసహస్రప్రణామము లంతశ్శుద్ధిగా నర్పించుటకును, ఉపోద్ఘాత మింత పెంచవలసి వచ్చెను. శ్రమ యిచ్చినందులకుఁ బఠితలు నన్ను మన్నింతురు గాక.

ఊరూరఁ దిరిగి, యింటింట బిచ్చ మెత్తుకొను రోజులలో ఒకనాఁడు "నే నిల్లువదలి సన్న్యసించినది ఆత్మసాక్షాత్కారమునకా? అడుగుకొని తినుటకా? అది నాకు సిద్ధింపనప్పుడు భిక్షాటన మేల? నిఱుపేదల బాధించి నేఁ దినినందువలన ఫలమేమి? పిడికెఁడు బియ్యము మిగిలినఁ, బేదవారిబిడ్డ కొక ముద్ద దక్కిన దన్నమాట గదా! పరమాత్మావలోకనమునకుఁ బనికిరాని యీ పాడుశరీరము నేనేల కాపాడుకోవలెను? ఛీ! ఛీ! ఇఁక నీవృత్తి మానెదను. పూర్వముముక్షువుల పంథను బోయెదను. అన్నము తినక నీళ్లు త్రాగక, ప్రయాణప్రయాసములచే ఈ రక్తమాంసాస్థివసామయమైన దేహమును శుష్కింపఁజేసి దారిలో నెచటనో వ్రాల్చెదను."— అని వివేకానందస్వామి తలఁచుకొని దృఢనిశ్చయుఁడై యొక మహారణ్యములోఁ జొరఁబడి, నీరాహారములను వర్జించి, పగ లంతయు నడచి శ్రమచే నిఁకఁ గాలు సాగింపలేక, సాయంసంధ్యాసమయమున నొక చెట్టుక్రిందఁ జతికిలఁ బడెను. చతికిలఁబడి సర్వాంతర్యామి యగు భగవంతునిపై మనసుపెట్టుకొని తదేకదృష్టితోఁ జూచుచుండెను.

ఇట్లుండగాఁ గొంతసేపటి కొక పెద్దపులి దూరమునఁ గనఁబడెను. క్రమక్రమముగా దగ్గఱ దగ్గఱకు వచ్చి అది కొన్ని గజముల దూరమున నాఁగి అచటఁ గూర్చుండెను.

స్వామి యాశ్చర్యపడి, "సరే! బాగుగానే యున్నది. మన మిద్దఱము కూడ మిక్కిలి యాఁకలిగొని యున్నాము. ఈశ్వరసాక్షా

త్కారమున నుపయోగింపని యీ తనువువలనఁ బ్రపంచమున కేమియు లాభములేదు. ఇట్టిదానితో నాకుమాత్ర మేమి పని? క్షుద్బాధచే నకనకఁ బడియున్న నీకుక్షిగహ్వరములోఁ బడినచో, దీని జన్మము కొంత సార్థక మగు నేమో?" అని తలపోసికొని, పులి యే నిమిషముననో తనమీఁదఁ బడి తన్నుఁ దిను నని నిశ్చయించుకొని, నిశ్చలుఁడై, నిర్భయచిత్తుఁడై, యెవరిపై నింతవఱకు మనసుఁ బెట్టుకొనెనో, అయనపైనే దానిని గట్టిగా లగ్నము చేసి నిర్వాణక్షణమును నిరీక్షించుచుండెను.—

కాని కూరుచుండి, కూరుచుండి, ఏకారణముననో పులి చటుక్కున లేచి మఱియొక త్రోవను బోయెను. పోయినప్పటికిని అది మఱల వచ్చి తన్నుఁ గబళించుట తప్ప దనుకొని, స్వామి ప్రతి నిమిషమును దానికై వేచికొనియుండెను. ఎంతసేపు కనుపెట్టుకొని యున్నను, అది వచ్చి తిరుగఁ గనఁబడలేదు. అతఁడు రాత్రియంతయు నాచెట్టుక్రిందనే పరుండి నిద్రపోయెను. తెల్లవారెను. అపూర్వమైన శరీరబలముతోను అత్యంతమైన మనోబలముతోను, స్వామి నిద్రలేచి తరలిపోయెను. ఆఁకటిచేతను, కాలినడకచేతను, ఎంతో బడలి-సోలి-చదికిలఁబడిన సన్యాసికి అట్టి దేహబలమనోబలము లెట్లు వచ్చెనో, ఎవ రిచ్చిరో, వివేకానందస్వామి కెఱుక! స్వాముల కెల్లరకును స్వామి యగు ఆస్వామి కెఱుక!

మండువేసఁగిని స్వామి పరివ్రాజక వ్రతము పూని తిరుగుచుండెను. తిరుగుచున్నది అత్యుష్ణమైన దేశము. రాజపుత్రస్థానము. ఎడారిభూమి. మధ్యాహ్నకాలమున నిసుకరేణువులు తళతళ మెఱయుచు గాజుపూసలవలెఁ గన్నులు మిఱుమిట్లు గొల్పుచుండును. బయళ్లు ఆవిరిగ్రమ్మినట్లగపడును. బొంగరములవలెఁ జిన్నచిన్న సుడిగాలులు గుడిదిరుగుచుండును. వేఁడిమి కలవాటుపడి చిట్టితుప్పలలో మేయుచుండు మేఁకలు గూడ నొకప్పుడు కానరాకుండును.

ఇట్టి కాలములో వివేకానందపరివ్రాజకుఁడు పర్యటనము చేయుచుండెను. కాని యంగీ, కావికాటి, తప్ప దగ్గఱ మఱి యేవిధ మగు నాస్తియు లేదు. సాధారణముగా, కఱ్ఱతోనో, కొబ్బరపెంకుతోనో చేసిన కమండలు వొకటి చేత నుంచుకొనెడివాఁడు. అదికూడ ఎక్కడ పాఱవేసినాడో కాని, యిప్పుడు లేదు.

తిండిలేకుండఁ గొన్ని పూఁటలనుండి యొక వర్తకునితో రెయిలుబండిలోఁ బ్రయాణము చేయుచుండెను. స్టేషను స్టేషనునొద్దను మంచినీళ్లిచ్చువానిని మంచినీళ్లడిగెను. కాని చేతిలో నేమియుఁ బెట్టకపోవుటచేత వాఁడు మాట వినిపించుకొనకయే, మఱియొకచోటికిఁ బోవుచుండెను. వాఁడు మఱలవచ్చుసరికి, రెయిలు స్టేషనునుండి పోవుచుండెను. ఇట్టి స్థితిలో స్వామి దాహశాంతిగావించుకొనుట కవకాశము లేకపోయెను. జిహ్వ ఆఱిపోవుచుండెను.

సహపథికుఁడైన వర్తకునకు, సన్యాసు లన్నను సాధువు లన్నను పరమాసహ్యము. డబ్బుగలవాఁ డగుటచేతఁ గావలసిన పండ్లు భక్ష్యములు పాలు చల్లని మంచినీళ్లు, కొని ఆరగించుచుండెను. ఆరగించుటలో నేమియుఁ దప్పులేదు గాని, ఆతఁడు స్వామిని జూచి నవ్వుచు, వెక్కిరించుచు, మర్మభిదము లగు మాట లాడుచు మిక్కిలి బాధపెట్టుచుండెను. ఇది కడుశోచనీయము.

చివర కిద్దఱును "తారిఘాట్టు" అను స్టేషనులో అభిజిత్కాలమున దిగిరి. డబ్బులేని వివేకానందుని మొగ మెవరు చూతురు? మంచినీళ్లు దొరకినవి కావు. సరిగదా తలదాఁచుకొనుటకు స్టేషనులో నీడగల చల్లని ప్రదేశ మైనను దొరకలేదు. వైశాటి తడుపుకొని పదములు మండిపోవు బయటి యిసుకమీఁదఁ బఱచుకొని ఒక స్తంభమునకు వెన్నానుకొని స్వామి కూరుచుండెను.

ఆయనయెదుటనే కొంచెము దూరమున, చల్లనిచోట మృదులాస్తరణము మీఁద చుట్టును సమస్తభోగపదార్థములు పెట్టుకొని వర్తకుఁడు నక్షత్రకుఁడువలెఁ గూరుచుండెను.

కూరుచుండి యూరకుండక "ఏమయ్యా! ఇటుచూడుము. ఆహా! ఎంత చల్లని మంచినీళ్లు! ఎంత రుచిమంతము లైన లడ్డు మిఠాయి యుండలు! ఈ పూరీలు చూడుము. ఏమి మృదువైన పూరీలు! ఇవన్నియు నేను ఆప్యాయనముగాఁ దిని దివ్యానందభరితుఁడ నగుచున్నానే! నీగ్రహచార మేమి కాలినది? సన్న్యాసము పుచ్చుకొని యేమి పాపుకొనుచున్నావయ్యా? మద్దిమ్రాఁకులాగుంటువి గదా. ఏదో పనిచేసికొని డబ్బు సంపాదించుకొని సుఖపడరాదా? అర్థపరిత్యాగము అనుత్యాగములోనికి దింపదా? ధనహీనుఁడు బుద్ధిహీనుఁడు గాఁడా? చేయిజేబును వట్టి వైనప్పుడు, పొట్టమాత్రము వట్టిదిగా నుండదా? విత్తము వలదన్న వెట్టివెంగలయ్యకీ శాస్తి కావలసినదే! ఇంకను గావలసినదే! చూడుము. కూరుచుండుటకు నాకీ స్నిగ్ధచిత్రాసనము. నీకు కనకనలాడు కఱకుటిసుకనేల. తినుటకుఁ ద్రాగుటకు నాకు మంచిమంచి భక్ష్యపానీయములు. నీకు మండెడు కడుపును ఎండెడు గొంతుకయును. తెచ్చిపెట్టుకొన్న కష్టములు తృప్తిగా, తీఱిక గా, అనుభవింపుము" అని పాపమా వర్తకుఁడు స్వామిని ఊరకుండనీక, పిలిచి, లొట్టలువేసి తినుచు, గుటకలు వేసి త్రాగుచు, తెగఁద్రేన్చుచుఁ, బలువిధముల బాధపెట్టుచుండెను.

శుద్ధసత్వస్వభావుఁ డగు స్వామి ఆ పరిహాసవాక్యములకును, అవజ్ఞాచేష్టితములకును, ఏమాత్రమును గినియక - చలింపక - తితిక్షావిగ్రహమువలెఁ గూరుచుండెను.

అంతలో నా గ్రామనివాసియే, యొకఁడు, కుడిచేత నొక మూటయు లోటయును, ఎడమచేత శీతలసుగంధసలిలపూర్ణ మైన యొక మట్టికూజాయును పట్టుకొని, కక్షలో నొక తెల్ల చిన్న దుప్పటియును ఆస్తరణమున కుపయోగించు నొక చిన్న మెత్తయుఁ బట్టుకొని, పరుగుపరుగున వచ్చి స్టేషనులోఁ జొచ్చి శుభ్రమైన యొకచోట దుప్పటిపఱచి, మూటవిప్పి, అందలి వివిధభోజనపదార్థములను దానిపై నమర్చి, స్వామికడకు సంభ్రమముతో వగరుచుకొనుచు వచ్చి, "బాబాజీ! దయచేసి యిటువచ్చి, తమరు నేఁ దెచ్చిన యాహారమును వేగ భుజింపుఁడు." అని ప్రార్థించెను.

ఆ వన్నియు నెటులు ప్రాప్తించెనో, తెచ్చినయాతఁ డెవఁడో యణుమాత్రము నెఱుఁగని స్వామి యాశ్చర్యమును, ఇంతవఱకు నపరిమిత పరిహాసములు చేయుచు ఇప్పుడు వెలవెలఁబాఱిన ముఖముతో, బాకనోటితోఁ, దెఱచినకన్నులు మూయకుండఁ జూచుచు నిర్జీవప్రతిమవలె నున్న వర్తకుని యాశ్చర్యమును, ఎవఁడు మాటలతో వర్ణింపఁగలఁడు?

క్రొత్తగా వచ్చినతఁడు "బాబాజీ! ఆలస్యము చేయకుఁడు! వచ్చి వెంటనే భుజింపక తప్పదు." అని స్వామిని బ్రతిమాలి బలవంత పెట్టుచుండెను.

స్వా:—మిత్రమా! నీ వేదో పొరపాటు పడుచున్నట్లున్నావు. ఒకనిని జూచి యొకఁ డనుకొనుచున్నావేమో! ని న్నెన్నఁడును జూచినట్లు నాకు జ్ఞప్తిలో లేదు.

గ్రా:—సరిసరి! బాబాజీ! నేను మిమ్ముఁ జూచితిని చూచితిని. పొరపాటేమియు లేదు.

(వర్తకుఁడు తెల్లనోరు పెట్టుకొని చూచుచుండెను. స్వామి అతివిస్మయముతో నిట్లు పలికెను.)

స్వా:—అయ్యా! నీ మాటలు నాకు దురవగాహములుగా నున్నవి. న న్నెక్కడఁ జూచితివి?

గ్రా:—బాబాజీ! వినుఁడు. నే నీయూరి మిఠాయివర్తకుఁడను. ప్రొద్దున భోజనముచేసి, మామూలుగా ప్రక్కపైఁ బరుండి కొంచెము కన్నుమూసితిని. అంతట నొక స్వప్నము వచ్చెను. అందు శ్రీరామచంద్రమూర్తి, నిన్ను- సరిగా నీవంటి రూపమునే- వ్రేలు పెట్టి చూపి "అదిగో! వాఁడు. నీ యెదుట నగపడువాఁడు. నిన్నటి నుండి తిండిలేక బాధపడుచున్నాఁడు. ఆ బాధ యంతయు నేనును బడుచున్నాను. వెంటనే లేచి, పూరీలు కూరలు చేసి యవియును మిఠాయి చల్లని మంచితీర్థమును, కూరుచుండుట కొక చిన్న మెత్తయును, రెయిలుస్టేషనునకుఁ బట్టుకొని వెళ్లుము. లెమ్ము." అని పలికెను. నేను మేలుకొంటిని గాని అది యేదో సామాన్యపు కల యని, అలక్ష్యము చేసి, ప్రక్కకు ఒత్తగిల్లి మఱలఁ బరుంటిని. అంతట అపార కృపాసముద్రుఁడగు శ్రీరామచంద్రప్రభువు, తిరుగ నిద్రలో నగపడి— "ఓరీ! ఏమిరా! త్వరగా లేచి నేఁ జెప్పినట్లు చేయవేమిరా?" అని నన్నుఁ బొడిచి లేపినట్లయ్యెను. ఇఁక నెట్లు ఉపేక్ష చేయఁగలను? ఉలికిపడి లేచి శీఘ్రముగా పూరీలును కూరలును జేసి, అవియును, తత్పూర్వమే చేయఁబడి సిద్ధముగా నున్న మంచి మిఠాయియును, గుమగుమలాడు చల్లని మంచితీర్థమును, ఒకచిన్న మెత్తను, పట్టుకొని, వేళ మించిపోవునేమో యను భయముతో తిన్నగా నిచ్చటికి పరుగుపరుగున వచ్చితిని. వచ్చి స్వప్నములో సాక్షాత్కరించిన రెండవ మహానుభావుని—మిమ్ము—దూరమునుండియే చూచి ఆనవాలు పట్టితిని. పొరపాటేమాత్రమును లేదు. కనుక దయచేసి వేడి చల్లారకముందే తెచ్చినవి ఆరగించి నన్ను ధన్యునిజేయుఁడు. మీరు మిక్కిలి క్షుద్బాధతో నున్నారు. ఇఁక నాలస్యము చేయకుఁడు.

(వెంటనే స్వామి వెళ్లి సంతృప్తిగా భుజించి, కడుపునిండఁ జల్లని మంచితీర్థము త్రాగి, మిఠాయివర్తకునికిఁ గృతజ్ఞతాభివందనము లర్పింపఁ బోఁగా—)

గ్రా:—అదేమి బాబాజీ! వలదు. వలదు. వందనములు నాకా? అంతయు శ్రీరామచంద్రభగవానుని యిచ్ఛప్రకారము, ఆజ్ఞప్రకారము జరిగినది. ఆయనకు సమర్పింపుఁడు.

అన్ని పరిహాసములు చేసి స్వామిని పరాభవించిన వర్తకుఁడు పిడుగుపడినవానివలెఁ గొంతసేపు నిశ్చేష్టితుఁడై యుండి, పిమ్మట స్మృతికివచ్చి, బుద్ధి దెచ్చుకొని, పశ్చాత్తప్తుఁడై క్షమింపుఁడని స్వామిపాదములపైఁ బడి తత్పాదరజము తీసి బొట్టు పెట్టుకొనెను.

స్వామి, విస్మయానందభరితుఁడై విచ్ఛిన్నసంశయుఁడై, కనుఁగవనుండి పూర్ణ పూత భక్తిబాష్పములు కాలువలుగా చెక్కులంటి ప్రవహింపఁ, బైని వ్రాసిన భగవద్గీతాశ్లోకరాజమును స్మరించుకొనెను. స్మరించుకొని "పరమేశ్వరా! మార్జాలకిశోరన్యాయముగా నిన్నే నమ్ముకొన్న వారికి బాధ లన్నియును పటాపంచలౌను గదా!" యని నిశ్చలమనస్కుఁడై ధ్యానించుకొని యుండవచ్చును.

అమృతాంజనము

అన్ని నొప్పులకు జగత్ప్రసిద్ధిగాంచిన దివ్యామృతము వేలకువేలు విక్రయము.

అమృతాంజనము డిపో, 6 తంబుశెట్టివీధి మద్రాసు లేక 109 ఫెరిరోడ్డు, బొంబయి.

భగవద్గీతల పరమార్థము

వేదుల పార్వతీశము గారు

దేశమే దైవము. దేశభక్తియే దైవభక్తి. నిష్కామకర్మయే కర్మసన్న్యాసము. ఇదియే జ్ఞానము. ఇదియే జీవన్ముక్తి.

భగవంతునిచే నిర్మింపఁబడిన సృష్టి యంతయు నెల్లప్పుడు దానానందమును పొందుచుండవలయు ననియే కోరుచుండును. ఇట్టి యానందము రెండు విధములు. బాహ్యేంద్రియానందము అని ఆంతరింద్రియానందము అని. ఇందు బాహ్యేంద్రియానంద మశాశ్వతము. ఆంతరింద్రియానందము శాశ్వతము. ప్రతిజీవియును కోరఁదగినది యీ శాశ్వతానందము. ఇందులకు కర్మ ప్రధానము. కర్మకు జ్ఞానము అవలంబనము. కావననే మహర్షులు తమకుఁ గల యనుభవజ్ఞానముచే జ్ఞానకర్మయోగముల రెంటిని విపులముగ ననేకరీతుల వెలిఁబుచ్చిరి. కాని వీని రెంటిని మించు కర్మ యగు భక్తియోగ మెందున్నదియుఁ గానరాదు. దీనినే శ్రీకృష్ణభగవాను లర్జునునకు బోధించెను. కర్మగాని జ్ఞానముగాని యభివృద్ధి గావలయు ననిన భక్తి యాధారము. ఈ భక్తియోగసమ్మేళనముతోడనే మనకు జ్ఞానకర్మయోగములు చెప్పఁబడియున్నవి. ఇది రాగద్వేషాదుల నరికట్టి జ్ఞానకర్మల నభివృద్ధిచేసి మనుజుని శాశ్వతానందమున ముంచును. కావుననే "భక్తియోగా న్ముక్తిః" అని చెప్పఁబడియున్నది.

భక్తి యనఁగా, నానందస్వరూపుఁ డగు భగవంతునియందలి ప్రేమ. ఇట్టి భక్తి రెండువిధములు. 1 కామ్యము. 2 నిష్కామ్యము. నిష్కామ్యము ముక్తికి మార్గము. కామ్యము నిష్కామ్యమునకు కారణము. కావుననే కామ్యభక్తుల నహితము నిందింపదగదు. భాగవతంబునను-

ఆ. అలుకనైనఁ జెలిమినైనఁ గామంబున
నైనఁ బాంధవమున నైన భీతి
నైనఁ దగిలి తలఁప నఖిలాత్ముఁ డగు హరిఁ
జేరవచ్చు వేఱు సేయఁ డతఁడు.

యని చెప్పఁ బడియున్నది. కామ్యకర్మ నిష్కామ్యకర్మకు కారణ మనుటకు ధ్రువోపాఖ్యానము తార్కాణము.

మఱియు శాశ్వతానందమును పొందుటకై మనము నిరంతరముఁ జేయవలసిన కృషి యేమనిన- శాశ్వతానందవస్తువు ప్రార్థించుట. చేరుట, పొందుట, అందు లీనమగుట. ఇవియే సాలోక్య, సామీప్యములు. దీనిని ప్రహ్లాదుఁ డెట్లనుభవించినదియు, సప్తమస్కంధములోఁ జెప్పఁబడినది.

మఱియు దీనికి ప్రారంభమున మన మరయవలసినది భగవంతుఁడు కలఁడా, లేఁడా? ఉన్న నెట్లు? లేకున్న నెట్లు? ఉన్న నెచ్చట నెట్టిగుణములచే కనుగొనఁగలము? అని విమర్శింపవలయును. నారాయణోపనిషత్తునందు "అథ నిత్యో నారాయణః, బ్రహ్మ నారాయణః, శివశ్చ నారాయణః, శక్రశ్చ నారాయణః, కాలశ్చ నారాయణః, దిశశ్చ నారాయణః, విదిశశ్చ నారాయణః, ఊర్ధ్వం చ నారాయణః, అధశ్చ నారాయణః, అంతర్బహిశ్చ నారాయణః" యనియు, సీతారామాంజనేయమున- రాముఁడు నిర్వికారుఁడు అనుమున్నగు పద్యముల ద్వారాను- భగవంతుని "ఉన్నాఁడు" "లేఁడు" అని బోధించుచున్నవి. ఇందు "ఉన్నాఁడు" అనుపదము "లేఁడు" అను అనుభవానందమునకు కారణము. కాన మన మున్నాఁ డనుపదమునే ముందు తీసికొని లేఁ డనుపదమును పిమ్మట గ్రహింపవలసియున్నది. దీనిని బాగుగా చూడవలయు ననిన భగవంతుని ముఖ్యగుణములను తీసికొనవలయును. భగవంతుని ముఖ్యగుణములు అమాయికత సత్యము శాంతము మృదుత్వము, దయ మున్నగునవి. ఈగుణము లొకవిధ మగు తేజస్సును కనఁబఱచును. ఆ తేజస్సే భగవంతుని రూపము. ఈ తేజస్సు సృష్టియంతటను నిండియున్నది. కాని యిట్టిది మాయాసహితమై కొన్నిటఁ గానరాకయును మఱి కొన్నిట స్వచ్ఛముగను నున్నది. ఇట్టి తేజస్సును కనుఁగొనుటకు కనుఁగొనువాని తేజశ్శక్తితో సంబంధించియున్నది. కానఁ బ్రతిమానవుఁడును తన మనస్సును విశాలవంతము గను తేజఃపూర్ణముగను జేసికొనుట ముఖ్యము. మనోభివృద్ధికి పరిశ్రమ మావశ్యకము. తేజోభివృద్ధికి భగవంతుని తేజఃపరిశీలన మావశ్యకము. ఇట్టి తేజస్సును కొన్ని కొన్ని పదార్థములందును, కొందఱు మనుష్యులందును కనవచ్చును. వీరు సత్యశీలురు, శాంతులు, అమాయికులు నగు మహనీయులు. వీరి ముఖవిలాసమును పరిశీలించిన మనకుఁ దెలియును. ఇట్టి ముఖవర్చస్సే మనము మంచిచెడ్డలను చెప్పుట కాధారము. ఆ ముఖవర్చస్సే వారిని పదేపదే చూడవలయు ననియు సంభాషింపవలయు ననియు మన మనస్సును లాగునది. శ్రీకృష్ణుని చర్యలను బాహ్యదృష్టితో చూచిన నం దెన్నిలోపము లైనను గానిపించును. కాని విని వానిని నిందించినవారు గలరా? ఇందుకు కారణ మేమి? మాయాదూరుఁ డగుటయే! ఇదియే కారణముగ మనము ప్రేమించు పిల్లవాని పనులు క్రమక్రమముగా వాఁడు 4, 5 సంవత్సరముల ప్రాయముగలవాఁ డగుసరికి కొన్ని మంచివిగాను కొన్ని చెడ్డవిగాను అగుచున్నవి. మనము కడు హీనముగా చూచు పంది, కుక్క, గాడిద వీనిపిల్లలను చూచిన, మన మనం బెట్లుండును? చీమలు బారుగట్టి తమ యాహారంబును గాని గ్రుడ్లను గాని తీసికొని పోవుచున్నప్పుడు బాగుగ పరిశీలింపుఁడు. పక్షులు, చిలుకలు, నెమళ్లు, కోయిలలు - మొదలగువాని రంగులు, చేష్టలు నెంతయింపును గొల్పుచున్నవో! వృక్షములు మొలక లెత్తుట చిగుర్చుట, పువ్వములు, కాయలు, వాని యేర్పాటులు, రంగులు

మృదుత్వము, తేజస్సు, మన కెంత యింపును గొల్పుచుండును! ఇది భగవంతుని స్వరూపము గాదా? భగవంతుఁ డనిన వేఱే గలఁడా? ఇందువలననే మన పూర్వులు తమ గృహములయందు పుష్పవనముల నిర్మించుట మున్నగునవి. భగవంతుఁ డేల పుష్పములతో నింపు నొందుట? అంతకు మించిన విలువపదార్థములు లేవా? మహనీయులారా! వీటిని పరిశీలించిన సృష్టికర్త యగుపరమేశ్వరుని అప్రమేయ మగు సృష్టిచాతుర్యమును జీవదయాపరత్వమును మనకు బోధపడ లేదా? పతివ్రత లని కీర్తివడసిన స్త్రీలు విరాగులగు మహాయోగులు నిట్టి వనంబుల సంచరించియే కదా మహానందమును పొందుచుండిరి.

అగును! ఇఁకను ఇప్పుడు మనము చేయవలసిన పని యేమి? భగవంతుని యనుగ్రహమును బడయుట. ఇందులకై భగవంతుని యాజ్ఞల ననుసరించి వర్తించుట. ఇదియే భగవద్భక్తి. భగవంతుని యే యే గుణములు మనల నాకర్షించుచున్నవో యా యా గుణముల గలిగియుండి భగవంతునిచే నాకర్షింపఁబడవలెను. ఇట్లాకర్షింపఁ బడుటకు శ్రీపరాత్పరుని నవవిధముల పూజింపవలయును. దీని నే ప్రహ్లాదుఁడు తండ్రికి తెల్పెను.

మ. తనుహృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తిమార్గములు సర్వాత్మున్ హరి న్నమ్మి స
జ్జనుఁడై యుండుట భద్ర మంచుఁ దలఁతున్ సత్యంబు దైత్యోత్తమా

మహనీయులారా! పై పద్యాంతర్భావమును పూర్ణముగా గ్రహించి నడుచుకొనువాఁడే నిష్కామకర్ముఁడై జీవన్ముక్తుఁ డగునని పెద్దల యుద్దేశము. ఇందలి సఖ్యాదిపదముల కిట్లు విశేషార్థము లనునిర్వచించెదరు:- సఖ్యము: ఇది భగవంతునితో, భగవద్భక్తులతో భగవంతుని గుణములతో - ననిన "సర్వభూతస్థ మేకం వై నారాయణః" అను వాక్యానుసారము ప్రతి జీవనిర్జీవవస్తువులతో మైత్రి నొనర్చుకొనుట. శ్రవణము: భగవంతుని చరిత్రలు భగవద్భక్తుల చరిత్రలు మున్నగువానిని అనుపమప్రీతితో వినుచుండుట. దాసత్వము భగవద్భక్తులకు భగవంతునకు భగవద్రూప మగు దేశమునకు దాస భావమును వహించుట. వందనము: భగవంతునికి, భగవంతుని గుణములకు అభివందనము లొనర్చుట. అర్చన: భగవంతునిరూప మగు దేశము నకుఁ బూజలు సల్పుట. ఇట్లే సేవ మున్నగువానిని ఎఱుంగవలయును.

ఈ నవవిధ భక్తులను మనకు బోధించున దేది? భగవంతుని గుణములవంటి గుణమును గలవా రగుటకై భగవంతుని భగవంతుని రూప మగు దేశమును సేవించుట. గాన భగవద్భక్తు డన దేశభక్తుడే కాన ప్రతిమనుజుడును దేశభక్తుఁడు కావలయును. ఇదియే గీతల పరమార్థము.

భక్త్యుదాహరణార్థమై పరమభక్తాగ్రేసరుఁ డగు ప్రహ్లాదుని గుణ వర్ణనాపర మగు ఈపద్యముఁ జూడుఁడు.

సీ. తనయందు నఖిలభూతములందు నొకభంగి
సమహితత్వంబున జరుగువాఁడు
పెద్దలఁ బొడగన్న భృత్యునికైవడిఁ
జేరి నమస్కృతుల్ సేయువాఁడు
కన్నుదోయికి నన్యకాంత లడ్డంబైన
మాతృభావముఁ జేసి మరలువాఁడు
తల్లిదండ్రులభంగి ధర్మవత్సలతను
దీనులఁ గావఁ జింతించువాఁడు
గీ. సములయెడ సోదరస్థితి జరపువాఁడు
దైవతము లంచు గురువులఁ దలఁచువాఁడు
లీల లందును బొంకులు లేనివాఁడు
లలితమర్యాదుఁ డైన ప్రహ్లాదుఁ డధిప!

మహామహోపాధ్యాయ పరవస్తు రంగాచార్యులు గారు

నిడదవోలు వేంకటరమణ గారు

శా. గాంగేయోపమధర్మసారుఁడు, మహాగంభీర వాగ్వైఖరీ
సంగుండంచితసంస్కృతాంధ్రకవితాచాతుర్యధుర్యుండు నా
రంగాచార్యుఁడు వెల్గెఁ గాత సకలార్యప్రోషచంద్రమ్మనో
రంగంబందు నవారతంబు కలనారమ్యప్రభావోన్నతిన్.
సీ. ఏ మహామహుని వాగ్ధామంబునకు నోడి
క్రైస్తవసంఘమ్ము కలఁగి పాఱె
ఏ సుధీవరు నవ్యభానురాదర్శంబు
కవివర్గమునకు మార్గమ్ముఁ జూపె
ఏ కావ్యనిధి తాను ప్రాకటంబుగఁ గృతుల్
పెక్కులు రచియించి పేరు గాంచె
ఏ మతాంతర కళాహేరాళ వేద్యుండు
హిందూమతాభిమానితను నెగడె
అట్టి పరవస్తు వంశ దుగ్ధాబ్ధిచంద్రు
శ్రీమహామహోపాధ్యాయనామబిరుద
విశ్రుతుని, వరగురుని వివేకగుణుని
వాసి మీఱ రంగాచార్యవర్యు నెంతు.
శా. గీర్వాణంబున మీ యపారమహిమం గీర్తించు శబ్దార్థకృ
త్సర్వస్వమ్మగు కాళిదాసకవితాజ్ఞానప్రసిద్ధంబునౌ
యుర్వీశాదివిశేషపూజిత! మతంబున్ గానవిజ్ఞానవ
క్పర్వం బా భవదీయరూపమిదటన్ భాసిల్లఁగా నొప్పదే.
ఉ. రంజిలఁ జేయఁగాఁ గవుల రమ్యతరాంధ్రమహాప్రబంధముల్
మంజుల నైషధాది బహుమాన్యసంస్కృతరూపకంబులా
ప్పం జను లుల్లసిల్లి తనప్రౌఢిమఁ గూర్చినయట్టి శక్తికిన్
అంజలి సేయఁగావలదె యద్భుతసత్కవితాప్రవీణులున్.
మ. భవదీయోజ్జ్వలరూపవిశ్రుతపటప్రామర్శ్యసందర్శనో
త్సవసందర్భమున న్సమర్పణమ్ము భాస్వత్పంచరత్నంబులన్
కవిలోకస్తుత! నీ కొనర్చితిని వేడ్కన్ మ్ముద్ర నిత్యంబు నీ
భువి రంగాఖ్యఁ జెలంగుగాత భవదీయపూర్ణానుమోదంబుగన్.

చదరంగము

సమ్మెట రంగయ్యనాయుడు గారు

ఇది లోకమునఁ బ్రసిద్ధిఁజెందిన యాటలలో మిక్కిలి యుత్కృష్టమైనదై ఆటలలో రాజనియు రాజుల యాట అనియు వాడుకలో నున్నది. ఇది యెంతకాలమునుండి వాడుకలో నున్నదో యెవరు కల్పించిరో తెలియదు. ఇంగ్లీషువారు తమ చదరంగ గ్రంథములలో పదునేడవ శతాబ్దమునుండి ప్రారంభింపఁబడినట్లు వ్రాయుచున్నారు. అమెరికావారు శ్రీరాముఁడు లంక నాక్రమించిన రోజులలో మండోదరి తనభర్తయైన రావణాసురుని విచారము దూరము చేయుటకై సృష్టించినట్లును నాఁటనుండి నేఁటివఱకును

ఈమధ్య ౧౬-౭ సంవత్సరముల క్రిందట ఏ. జే. మారిసు అను చదరంగచరిత్ర గ్రంథకారుఁడు ఏషియా యూరోపు అమెరికా ఆఫ్రికాఖండములలో సమస్తప్రదేశములందును సంచరించి సంతరించిన విషయములను బట్టి చూచినను ఆయా ప్రదేశములవారు తమ తమ రాజ్యములయందే పూర్వీకులచేఁ గల్పింపఁబడి వాడుకొనుచున్నట్టులును ఏప్రదేశమునఁ గూడ నీయాట ప్రారంభించినకాల మెవరికిని దెలియనటులును దెలియుచున్నది. మనుష్యుఁ డెంత వాడుకలో నుంచిన నంతటి మేధ నభివృద్ధిపఱచుశక్తి దీనియం దుండుటచేతనే సమస్తదేశప్రజలు - రాజు మొదలుకొని కాపువానివఱకును - దీనిని వాడుక చేయుచున్నారు.

మారిసుగారి చరిత్రయందు కొన్ని రాజ్యములలో పూర్వులు ఈ చదరంగపు ఆటను నలుగురు ఎనిమిదేసి కాయలుంచుకొని యాడినట్లును పిమ్మటఁ గొంతకాలమున కొకరి నొకరు చూచి యిద్దరిలో నాడుట యేర్పడినటులును వ్రాసియున్నారు గాని కల్పనాకాలమున నిద్దరిలోనే యుండుట దృఢము. ఏది యెటు లున్నను రమారమి ౩౦౦ ల సంవత్సరములనుండి యనేకదేశములలో బుద్ధిమంతుల యూహల నాక్రమించుచుండుట నిక్కము.

ఇండియాదేశమునను తురుష్కదేశమునను కొందఱు బలమాట యని వెనుక వత్తాసుగల కాయను కొట్టక ఆడుచున్నారు. ఇంతహీనమైన ప్రచార మింక నేదేశమునను లేదు. ఒకపర్యాయము తమలేమ కాయలకు వెనుకవత్తాసు గలుగఁజేసికొనిన పిమ్మట యాడినకాయనే ముందునకు వెనుకకు నాడుచు నిరుపార్శ్వములవారును చేతులు ముందుపెట్టికొని ఎవ రేకాయను మఱచియుందురో యని యొకరి నొకరు కాచుకొని యుందురు. కాలము వృథగా గడచిపోవుటయే గాక మేధాశక్తిని వృద్ధిజేయు ఎత్తులే యుండవు. సాధారణపు ఆటలో నేకాయను ఎప్పు డేమిషచే చంపెదరో యని యొకరి నొకరు మనస్సున యోజించుచునే యుందురు. అందువలన మేధాశక్తి అంతకంతకు ప్రబలుచునే యుండును. దీనినిబట్టి "యుద్ధరంగ" మని కూడ చెప్ప నొప్పును. అమెరికా యూరోపు రాజ్యములవారు ఈ రెండవపద్ధతినే యుత్కృష్ట మని స్థిరపఱచి నేఁటివఱకు తమతమ యూహలను వ్యూహములనుగా (Problems) రచియించి యితరు లెవరైనను చిక్కు విడఁదీయ (Solve) గలరా? యని పత్రికలందు ప్రచురించుచున్నారు.

చదరంగ మనేకదేశములలో బుద్ధిమంతులు కాయలతో నున్న పలకను జూడకయే యాడెదరు. కాని ముగింపుకాలమున నెదుటి పార్టీకి మహాత్తును (అనఁగా నెదుటివారి రాజును పట్టుకొనుట) జేయుట మిక్కిలి యరుదు. ఎంతటి జ్ఞాపకశక్తియో యుండినఁగాని యట్టి దుర్లభమైన యెత్తు చిక్కదు. అష్టావధాన మొనర్చువారు ఈ యాట నొక యంశముగా నుంచి పలక చూడకయే యాట నడిపెదరు. ఇది యొక అద్భుతమగు జ్ఞాపకశక్తియే యగును. కొందఱు మిగుల కష్టతరమైన యశ్వగతిని (అఱువదినాలుగిండ్లగా) చిత్రబంధములుగా నంకెముల నేర్పఱచి సభికుల నానందింపఁ జేయుదురు. భరతఖండమునందు మధ్యదేశమునఁ దప్ప ఇతర ప్రదేశములలో నీ యష్టావధాన కళావధాన పరిజ్ఞానమే లే దని తెలియుచున్నది.

అశ్వగతి యనఁగాఁ జదరంగమున నుండు గుఱ్ఱపు మొహరాను ముప్పదిరెండిండ్లకు గాని అఱువదినాల్గిండ్లకు గాని చిత్రగతిగా బంధగతిగా సంఖ్యాచక్రరూపముగా నడుపుచు, పోయిన యింటికి తిరిగి పోనియ్యక ప్రారంభించినగదికే వచ్చులాగున నడుపుట. ఇట్టి చిత్రములు కొన్ని దేశములలో ననేకు లయిన యూహాపరుల మనస్సుల నాకర్షించి యున్నవి.

గుఱ్ఱపునడక చిత్రము. ఇది నాలుగుగతులుగా విభజింపవచ్చును. మొదటిది చిత్రగతి. రెండవది పుష్పగుచ్ఛగతి. మూఁడవది జంతుబంధగతి. నాలుగవది సంఖ్యాచక్రబంధగతి. వీనిలో మొదటిదైన చిత్రగతియందు (అ) హయమును పైనజెప్పినరీతిని ౩౨ ౬౪ యిండ్లలో నడుపుట (ఆ) ఒక యెత్తు గుఱ్ఱపు నడక రెండవ యెత్తు ఒంటె నడక. ఇటులు మాఱి మాఱి ౩౨-౬౪ యిండ్లు తిరుగుట (ఇ) ఒకయెత్తు ఏనుఁగునడక. రెండవయెత్తు హయగతి. ఇటులు మార్చి ౩౨-౬౪ యిండ్లు త్రిప్పుట. (ఈ) అశ్వద్వయసంచార మనఁగా రెండు గుఱ్ఱము లేకకాలమున వేర్వేఱుగదులనుండి నడిచి ఒక్కొక్కటి ౩౨ యిండ్లు దిరిగి ప్రారంభించినయింటికి చేరుట. (ఉ) అశ్వత్రయప్రచారము - మూఁడు హయముల నేకకాలమున వేర్వేఱు స్థలముల నుండి నడుపుచు నొక్కొక్కదానిని ౨౦ యిండ్లు తిరిగినపిమ్మట (నాలుగు గదులు మధ్యగాని మూలలు గాని విడిచిపోవును) తిరిగి మొదలిడిన గదులకే చేర్చుట. (ఊ) చతురశ్వప్రచార మనఁగా- నాలుగుగుఱ్ఱముల నేకకాలమున భిన్నభిన్నస్థలములనుండి ప్రారంభించి యొక్కొక్క

దానిని ౧౬ యిండ్లు నడిపి పైని జెప్పిన రీతిని దానిదాని యింటి కడి వచ్చుట. ఈగతులలో నన్నింటికిని నశ్వము వెళ్లినయింటికి తిరిగి వెళ్లకపోవుట చిత్రగతిగా నేర్పఱుపబడియెను.

రెండవదియైన పుష్పగుచ్ఛగతి: చదరంగమున నుండు ౩౨ కాయలను పుష్పాకృతిలో నొక బంధముగా నేర్పఱచి వాటిలో నేని యైనను నొకదానిని చేతఁ దీసికొని యక్కడనుండి తక్కినకాయల నన్నింటిని ఒకొక్కయెత్తున కొక్కొక్కకాయను గొట్టుట. ౩౨ వ యెత్తు ప్రారంభించినగదికే చేరును.

మూడవదియైన జంతుబంధగతి:—చదరంగపు పలకపైని అశ్వ-గజ-సింహ-మయూర-ఉష్ట్రి-వృషభ-సర్పాది జీవముల యాకారములను వ్రాసి వీటి యవయవములు గల యిండ్లలోమాత్ర మశ్వమును నడిపించి తిరిగి ప్రారంభించిన గదికే చేర్చుట.

నాల్గవదియైన సంఖ్యాచక్రబంధము:—హయమును నడిపించుటలో వేర్వేఱు సంఖ్యలు వేయుచు వచ్చిన గుఱ్ఱపునడక పూర్తియైనప్పుడు చక్రము సమసంఖ్యగా నుండుట. ఇందు మఱొక విశేష మున్నది. అశ్వ మఱువదినాల్గిండ్లు దిరిగి రాఁగా ప్రారంభించినగదినుండి ఒకటి రెండు మూఁడని క్రమమున సంఖ్యలు వేయఁగా, నిలువు అడ్డపు బారులు కూడ సమసంఖ్య వచ్చునటులు నడుపుట. ఇది కేవలము కష్టతరమైన దనియును మిక్కిలి యుత్కృష్టమైన దనియును, బుద్ధిశీలు రనేకులు మెచ్చుకొనుచున్నారు.

మారిసుగారు వ్రాసిన దానికంటెను మించిన సంగతు లెవరును వ్రాయఁజాలరు. వారు వ్రాసిన చదరంగము చరిత్రలో జెప్పఁబడిన యొంటిగుఱ్ఱపు సామాన్యప్రచారమే వినోదకరమైన దని ప్రశంసించి యనేకదేశములలోని బుద్ధిమంతులు ప్రచారమునం దుంచినట్లు వ్రాసియున్నారు. నేను చతుర్విధచిత్రప్రచారములను వినోదకరములుగాఁ గల్పించి గ్రంథరూపముగా నిదివఱకు ఉరుదూభాషలో వ్రాసి "చదరంగవినోదము" అని పేరిడి నైజాముగారి కంకిత మొనర్చితిని. కొలఁది కాలములోనే ఆగ్రంథమును విశేషవిషయములతోఁ దెలుఁగున కూడ ముద్రించి ఆంధ్రులకు సమర్పించుకొన నున్నాను.

గౌతమీపుష్కరము

శ్రీమతి బుర్రా సూరమాంబ గారు

కంటిని పావనంబయిన గౌతమి కన్నులపర్వ మంచు, నే
వింటిని తన్మహాత్మ్యమును వీనులవిందుగ, పుష్కరంబునం
దుంటిని రాణ్మహేంద్రమున, నూర్జితపాపవినాశనమ్ముకై
మంటిని తజ్జలంబులను, మంగళస్నానము లాడ గోరికన్.

క. పన్నెండు నదులలో పల
నెన్నిక పుష్కరణిఁ గలయ నెఱుగుదు రైనన్
విన్నారా? కన్నారా?
యెన్నడు నీ శోభ రాణ్మహేంద్రమునన్.

సీ. మమత నాసేతుహిమాచలమ్ముల నున్న
యూళ్లపల్లెల ప్రజ లెల్ల దిగిరి
ఒక్కరా! యిద్దరా!! లెక్కకు మిక్కిలై
క్రిక్కిరిసిరి యిండ్ల మిక్కుటముగ
వందల కెక్కుడై సందుగొందుల వేలు
లక్షలుమించి కోట్లయిరి జనులు
కాలు వీథినిఁ బెట్ట నేల యీనియట్లై
యడుగిడ నే వీధి నెడము లేదు.
ఎంతపుణ్యుల మైతిమో! యీ యఖండ
గౌతమినిఁ గ్రుంకు లిడ. లోక మాత గాదె!
తల్లి భక్తజనుల కల్పవల్లి యనెడి
స్తుతినినాదంబు మిన్నంట మతిఁ జెలంగ.

సీ. పుష్పగిరీతటిన్ బోయి మున్గెదమన్న
రేవు గన్గొనుట కే తావు లేదు.
రత్నగిరి గ్రుంకులాడి వత్త మటన్న
తీర్థవిధుల రేవు తెఱపి లేదు
తనర మార్కండేయమున కేగ జను లెల్ల
నినుకజల్లినయట్లు ముసరి రచట.
కోటిలింగముల కేగి క్రుంకివత్త మటన్న
జనబృందమున కంటె యూనికిపట్టు.
ఒండొరులఁ ద్రోసిపోవఁ జేయూత లిడుచు
జారుబురదను జారెడి వారి గనుచు
వెనుక జూచుచు తమవారి వెదకికొనుచు
స్నాన మొనరించి వచ్చెడి జనులఁ గనుచు.

సీ. మూసివాయనముల ముత్తైదువలచేతి
కందించు చోకచోటఁ గుందువారు
పసుపుకుంకుమ రాసి పళ్లెరంబులఁ బోసి
ఆటై యొక్కెడ పంచిపెట్టువారు
వైదికానులు విప్రవరుల దోసిట యథా
విధిగాను నొకచోట విడుచువారు
పంచులఁ దెగఁగోసి యొంచక వెండి నా
ణెమ్ము లొక్కెడ వెదఁజిమ్మువారు
ఆర్థిజనముల నడుమ బియ్యంపుమూట
లూడిని గట్టుక పిడికిడే నీడెడువారు
కడగి చక్కనిగోవుల నిడెడువారు
ప్రోవులై చేరి రహహా! యీ పుష్కరమున.

గీ. చీరలా! రైకలా! గంగతీర మందు
వెండిబంగారు గోవులా! వేలకొలఁది
ఎందుగనఁ జేయిఁజాచ, వే యిడుటె గాని,
లేమి యనుమాట యచ్చోట లేదు. లేదు.

స్వయంవరవివాహములు

కృ. వేం. లక్ష్మమ్మగారు

ఇప్పుడు దురంతకష్టములతో నున్న మనదేశము ఉన్నతస్థితికి రావలె నని దేశీయులు తలంచినయెడల చేయవలసిన సంస్కరణములు—ఉన్నతస్త్రీవిద్య ఐకమత్యము స్వయంవరవివాహములు అనునవి. స్త్రీవిద్యను గురించి కొంచెము విచారింతము. స్త్రీలకు ఉన్నత విద్య అవసరమా? అనవసరమా? అవసరమైన నెట్లుండ వలెను. మనలో కొందఱు నవనాగరకులు స్త్రీలకు విద్య అనావశ్యక మనియు స్త్రీలు విద్య నేర్చిన యెడల పురుషులను తిరస్కరించెద రనియు ననేకములగు వెఱ్ఱి అభిప్రాయములు కలిగియున్నారు. కాని వారి అభిప్రాయములు సరియైనవి కావు. విద్యా దదాతి వినయం అను వాక్యోక్తిని బట్టి చూడ విద్యవలన పురుషులకు గాని స్త్రీలకు గాని వినయసౌశీల్యాది సద్గుణము లలవడునేగాని వేఱుగాదు. ప్రస్తుతము విద్య నేర్చుకొని గర్వితలై సంచరించు స్త్రీలు కలరందురేమో. ఆ లోపములు విద్యవలన కలిగినవి కావు. అవి స్వభావజన్య దుర్గుణములే కాని వేరు కావు. గార్గి, మైత్రేయి మొదలగు పౌరాణికస్త్రీ లున్నత విద్య బడసి లోకోన్నతలయి నేఁటికిని జగద్విఖ్యాతకీర్తిని వహించినారు. రాణీసంయుక్త వీరాబాయి మొదలగు ఇతిహాసకాలపు స్త్రీలు వినయవివేకాది సద్గుణములు కలిగి తమ భర్తలకు యుద్ధములందు సహాయ మొనర్చి లోకమునందు గల స్త్రీబృందమున కంతకు వన్నె తెచ్చి యుండుట మనము వినుచున్నారము గదా. ఇంకను స్త్రీల యొక్క చరిత్రములు తెలిసికొనఁదలచిన యెడల శ్రీమతి భండారు అచ్చమాంబగారు రచించిన అబలాసచ్చరిత్రరత్నమాల యను గ్రంథము చదివినచో నెల్లరకును వారియొక్క సద్గుణములు గోచరింపక మానవు. ఈ గ్రంథముల చదివియైనను కూపస్థమండూకమువలె నున్న స్త్రీజాతి నంతయు నుద్ధరింతు రని నమ్ముదానను.

ఐకమత్యము ఎప్పుడు కావలసివచ్చును? భిన్నత్వమునందు. ఎట్లనగా - ఒక కార్యమును మొదలిడి చేయునప్పుడు దాని విషయమై ఒకరి కొకరు భిన్నాభిప్రాయులైన పక్షమున ఆ కార్యము కొనసాగదు. అట్లు భిన్నాభిప్రాయులు గాక ఏకీభవించినయెడల ఏవిఘ్నములు లేక కార్యము నెఱవేరును. కొంచెము బుద్ధిమంతులమై దైవనిర్మిత మగు సృష్టిని విచారించిన యెడల నంతయును భిన్నముగానే కనుపించును. అట్టి భిన్నసృష్టినుండి ఏకత్వమును విడదీయుట ప్రతి మనుజుడును నేర్చుకొనవలసియున్నది. మాతృభూమి యగు హిందూదేశ మింత దుస్స్థితిని పొందుటకు ముఖ్య కారణము మన ఐకమత్య హీనతయే కదా. భారతీయులు తాము కలహించి అన్యదేశీయుల సహాయ మపేక్షించి ఒకరినొకరు నాశన మొనర్చుకొనినట్లు చరిత్రలయందు కలదు. మనలో . మనము భారతమాతకు కన్న బిడ్డలము గదా యను నాశము జ్ఞప్తియుందుంచుకొని తల్లియొక్క దీనస్థితిని దలచి మత వైషమ్య మను పిశాచమునకు లోనుగాక స్వరాజ్యాభిలాషులమై ప్రయత్నము లొనర్చిన యెడల లాభము కలుగకపోదు. 'కష్టేఫలీ' యను దేశోక్తి వృథ కాదు. ప్రస్తుతము హిందూదేశమునకు గల లోపమేమనగా - వర్తక విహీనత. వర్తక మన నెట్లు చేయవలెనో దేశీయులకు తెలియదు. సేవక వృత్తి చేయుటలో ఈ దేశమున కితరదేశములు సాటి లేవు. దానిలో నెన్నికష్టములు కలిగినను సహించి బహునమ్రతతో నాచరింప గలరు. సృష్టియందున్న ప్రతిజీవునకు స్వతంత్రేచ్ఛ కలదు. కాని దాని నెట్లుపయోగపర్చవలెనో తెలిసికొనజాలకున్నారు. ప్రతిజీవి యును స్వతంత్రము నెందుకు కోరెద రందురేమో? సంతోషము సౌఖ్యము మొదలగు సర్వసుఖములు దానియందే యిమిడి యున్నవి. ఒక మనుజునకు సర్వసంపదలు నొసగి ఒక గదియందు వాని నుంచి తాళము వైచిన వాని కవి సౌఖ్యదాయకములుగా నుండునా? యుండ నేరవు. చిలుకను తీసికొని వచ్చి పంజరంబున బంధించి దానికి వలయు పదార్థము లొసగినప్పటికి అది సందుదొరకిన తప్పించుకొను నుపాయ మునే వెదకుచుండును. ఏల? తోడి వానితో కలసి స్వేచ్ఛగా తిరుగునప్పు డున్న సౌఖ్యము యిప్పు డుండకపోవుటచేత నే కదా! కనుకనే మన పెద్దలు అటువంటి స్వేచ్ఛాబాధక కార్యములు చేయుట దోష మనియు నట్లొనరించిన మనకు నటువంటి నిరోధమే కలుగు ననియు నొక్కి వక్కాణించుచున్నారు. మనలో నిమిడియున్నట్టి స్వతంత్రేచ్ఛను వదలి పారతంత్ర్యమునకొఱకు చేతులు చాచుకొని కూర్చునియున్నాము. ఈ స్వతంత్రము మాట నటు లుండనిండు. వెనుకటి వర్తకసరళి ననుసరింతము. ప్రస్తుతము మనవారు చేయు వ్యాపారము లేలాగున నున్న వనఁగా పరదేశీయు లనేకము లగు వస్తువులను యంత్రసహాయమున తయారొనర్చి మనదేశమునకు పంపగా వానిని కొంతవెలకు మనవారు స్వీకరించి దానిపై తమ లాభము నిమిత్తమై మఱికొంత ధరను హెచ్చుచేసి మనదేశమున విక్రయించెదరు. ఆ వస్తువులను దేశీయులు కొనుటకు చాల కష్టముగా నుంటున్నది. ఆ వస్తువులను దేశీయులే తయారుచేసి వారు మనకు విక్రయించు ధరలకు మనము మనదేశమున విక్రయించిన దేశీయుల కిన్ని కష్టము లుండకపోవును కదా. వస్త్రములు మొదలగు నవి యంత్రసహాయమున తయారుచేయుట గ్లాసులు మొదలగు నుపయోగకరము లగు సామానులు చేయుట మన దేశీయులకు బొత్తుగా తెలియకున్నది. వీని విషయమై ధనవంతు లగు దేశీయులు బీద బాలురను పరదేశములకు బంపి అక్కడనున్న క్రొత్తవిద్యను నేర్పిం

చుటకుగా కొంత ద్రవ్యమును వెచ్చించవలెను. దీనివ్యయమును ఒక్కరే భరింప నక్కఱలేదు. దేశీయులవద్ద చందా రూపముగా కొంత ధనమును సంపాదింపవచ్చును. బందరులో నెలకొల్పబడిన ఆంధ్రజాతీయ కళాశాలకు మనదేశమున నెంత ధనము దొరికినది కాదు. అయితే దానివలెనే పెద్దలు కొందఱు దీనివిషయమై కూడ పాటుపడిన కొనసాగకపోదు. దొరతనమువారికి యుద్ధసమయములయందు సహాయ మొనర్చిన దేశీయులు స్వవిషయమై సహాయ మొనర్పకపో రని నమ్ముచున్న దానను. మనదేశమున గల యిటువంటి లోటుపాటులను సరిచేసుకొనక వాగ్రూపమున "దేశీయులకు ఐకమత్య ముండవలెను. "దేశము నభివృద్ధిలోకి తీసుకొని రావలెను" అనిన దేశమునకు సుంతయును లాభము లేదు. కొన్ని వేళల స్వంతసొమ్ము ఖర్చుపెట్టవలసి వచ్చినను వెనుదీయకూడదు. ధనవంతులు స్వలాభపరాయణులై యుపేక్షచేసిన యెడల కొద్దివా రేమిచేయగలరు. దేశాభివృద్ధి కొరకు మహాత్మాగాంధి మొదలగు మహానుభావు లెన్నెన్ని కష్టముల నొందుచున్నదియుఁ గన్నులార చూచుచునే యున్నాము కదా. అటువంటి మహాత్ముల జీవితముల స్మరించుచు దేశీయులు మతముల యెడల భిన్నమనస్కులుగాక స్వదేశాభివృద్ధికొఱకు ఐకమత్యము నవలంబించునట్లు చేయుటకు దయామయుండగు సర్వేశ్వరునకు అనేక వందనముల నొనర్చుచున్న దానను.

స్వయంవరవివాహములు:—ఇప్పుడు మనలో బాలికలకు 8, 9వ ఏట వివాహములు జరుగుచున్నవి. వెంటనే ఒకటిరెండు సంవత్సరములలో నత్తవారిండ్లకు వెళ్లుట తటస్థించును. ఈలోపున బాలికకు 4వ క్లాసుచదువు వ్యవస్థకూడ నుండదు. వివాహమైన తరువాత నొకసంవత్సరమైనను పిల్లలను బడికి పంపరు. ఈలోపున వారికి నేర్పుతరగతులలోని విద్య లోకజ్ఞానమునైనను వృద్ధిచేయజాలదు. నీతిని బోధించు భాగవత భారత రామాయణాది పురాణేతిహాసములే నేర్చియుండరు. ఇఁక చరిత్రజ్ఞానమో అంతకంటె శూన్యము. ఇటువంటి చదువువలన సంపాదించిన జ్ఞానముతో బాలికలు అత్తవారియిండ్ల గృహనిర్వాహకత్వ మెట్లు నిర్వర్తింపగలరో ఊహింపవలయును. పోనీ విద్యావ్యాసంగ మటు లుండ నిండు. ప్రాపంచికమునకు ముఖ్యాధార మగు శారీరదార్ఢ్యమా అంతకన్న సున్నగ నుండును. శరీరదార్ఢ్య మెట్లు వచ్చును? 12, 13 సంవత్సరములు వచ్చునప్పటికి హిందూబాలికలు సంతానవతు లగుదురు. అప్పటికి వైద్యశాస్త్ర ప్రకారము నరములు పుష్టియైనను పొంది యుండవు. ఇట్టి స్థితియందు సంతానవతులైన వారలకు శరీరారోగ్యము లెట్లు కలుగును? వారి సంతాన మన్ననో అంతకంటె బలహీనముగ నుండును. కావున మన యాడుపిల్లలకు ఆరోగ్యశాస్త్రము మొదలగు శాస్త్రములను దేశాభిమాన పురస్కృతము లగు చారిత్రములను దైవభక్తి నిర్మితము లగు పురాణములను ముఖ్యముగా నేర్పవలెను. జిజాబాయి తన కొమారున కుగ్గుపాలతోఁ గూడ దేశాభిమానమును బోధించుట వలననే గదా. ప్రాపంచికయాత్రకు ముఖ్యాధార మగు శరీరము నతి దౌర్బల్యత నొందించు అతిబాల్యవివాహముల మాన్పలేక ముందు దేశమును బాగుచేయుద మని తలంచుట ఎంతయు వింతగ నున్నది. ఇంటగెలచి రచ్చగెలువ వలె గదా! పూర్వాచారముల ప్రకారము స్త్రీలకు దాస్యవృత్తి గాక తదితరము లగు స్వాతంత్ర్యములు లేవని పురుషులు తలఁచుచున్నారే, గాని అది ఎంతమాత్రము నిజము కానేరదు. మనపూర్వులు ఏర్పరచిన కర్మలలోనే స్త్రీకి పురుషునితో సమానస్వాతంత్ర్యమున్నట్లు వెల్లడియగుచున్నది. పురుషుడు తనచేతిలోని ఒకవస్తువును బ్రాహ్మణునకు దాన మివ్వతలచిన స్త్రీ నీళ్లు వదలిన గాని అది చెందనేరదు. వివాహాదికర్మలందు స్త్రీలు లేని పురుషులు కంచుకముల దగ్గరనుంచుకొని వివాహాది కర్మలొనర్చుట మనము చూచుచున్నారము. మనకు తెలియక పోయినప్పటికి పూర్వాచారానుసారము మన మొనర్చు కర్మములే స్త్రీలకు సంపూర్ణస్వాతంత్ర్య మున్న దని తెలియబరచుచున్నవి. స్త్రీలను యింత హీనస్థితికి తెచ్చినందువలన పురుషులు పొందు లాభము లేమి సరికదా అనేకము లగు కష్టములు నయితము కలుగుచున్నవి. కొందఱు తలిదండ్రులు జ్ఞానము రాని తమ పిల్లలను ధనమున కాశించి వయోవృద్ధులకు గట్టిపెట్టుచున్నారు. దానివలన నీ పిల్లయొక్క జీవిత మంతయు విచారసాగరమున మునుగుచున్నది మరికొందఱు కట్నముల కాసించి మగపిల్లలకు అనాకారలగు పిల్లలను పెండ్లిచేయగా "వారికి జ్ఞానమువచ్చి నాకు చక్కని భార్య కావలెను. ధనమున కాసించి చేసినారు గనుక మీరే సంరక్షించండి నాకు అక్కఱ లేదు" అనువారలను చూచుచున్నాము. ఇంతకంటె బుద్ధిమంతులు స్పష్టముగా అక్కఱలే దని యనక వారితో నిష్టముగా నుండక వారివారి యిష్టప్రకార ముండువారిని చూచుచున్నాము. పూర్వాచారముల ననుష్ఠించు బుద్ధిమంతులు చేయవలసిన కార్యము లేనా యివి? అగ్నిసాక్షిగఁ బెండ్లాడిన భార్యను త్యజించుటయే కాబోలు పూర్వాచారానుష్ఠానము? జ్ఞానమైనను రాకమునుపు పెండ్లిండ్లుచేసి, యిటువంటి దుర్గతుల పాలొనర్చుట తలిదండ్రుల లోపముగాక మఱి ఏ మున్నది? చేయునది వారు. అనుభవించునది వీరు. ఏమి న్యాయము! ఈ అతిబాల్యవివాహములవలన కలుగు లాభనష్టముల లెక్కింతము. (1) విద్యాశూన్యత (2) దేహదౌర్బల్యము (3) భార్యాభర్తల అననుకూల్యము. లాభముల లెక్కింతమా? ఒక్కటియైనను కనుపించదు. దేశాభిమాను లెల్లరు అనేక కష్టముల కాలవాలమగు ఈ అతిబాల్యవివాహముల రూపుమాపి తమ యాడు పిల్లలకు ఉన్నతవిద్యను గరపి స్త్రీలోకము నుద్ధరించుదురు గాక యని నమ్మి యింతటితో విరమించుచున్న దానను.

మోహినీ తైలము—వెంట్రుకలను పెంచి నిగనిగ లాడించును
అమృతాంజనము డిపో, బొంబయి — మద్రాసు

విజయనగరసామ్రాజ్యము - విద్యారణ్యులు

సింగంపల్లి వేంకటాద్రి గారు

తుంగభద్రానది యుత్తరపుటొడ్డున, 'ఆనెగొంది' యను సుప్రసిద్ధపట్టణ మొకటి గలదు. దానిని క్రీ. శ. 12-వ శతాబ్ది ప్రారంభమున చాళుక్యుఁడను రాజు పాలించియుండెను. అతనికి ముగ్గురు పుత్రు లుండిరి. ప్రథముఁడు నూతనరాజ్య మొకటి స్థాపించుటచే, ద్వితీయుఁ డగు విజయధ్వజుఁడు క్రీ. శ. 1117 సం. సింహాసన మధిష్ఠించెను. అతఁడు ముప్పదితొమ్మిది సంవత్సరములు ప్రజానురంజకముగఁ బాలించె. ఆ కాలమున మహమ్మదీయులు తుంగభద్రానదికి యుత్తరమున నుండెడు దేశముల నేలుచుండిరి. వారివలన, ఆనెగొందివారికి తరుచు ముప్పు కలుగుచుండెను. విజయధ్వజుఁడు దూరదృష్టి గలవాఁడగుటచే, తుంగభద్రకు దక్షిణపుటొడ్డున ప్రధాననగర ముండిన మహమ్మదీయులు మాటిమాటికి నదినిదాటి రాజాల రని యెంచి క్రీ. శ. 1150 సంవత్సరం నూతన పట్టణ మొకటి కట్టించెను. విజయధ్వజనిర్మిత మగు నీ నగరమునకే 'విజయనగర' మని పేరిడబడెను. విజయధ్వజుని యనంతరము, అనవేమన, నరసింహరాయలు, రామదేవరాయలు, ప్రతాపరాయలు, జంబుకేశ్వరరాయలు, క్రమముగ పరిపాలించిరి. పాపము జంబుకేశ్వరరాయలకు సంతతి లే దయ్యె. వంశ మంతరించుట సంభవించె. రాజు లేని కారణమున రాజ్య మరాజక మయ్యె. ప్రజలు చోరాగ్నిపీడితు లయిరి. పట్టణమునఁ గల సుందర మందిరములు శిథిలము గావింపబడెను. కోటలు బీటలువారెను. ఇట్లుండ కొంత కాలమునకు తుంగభద్రానదీతీరంబున 'హంపి' యను దివ్యక్షేత్రసమీపంబున, భువనేశ్వరీ దేవాలయముచెంత, 'మాధవభట్టు' అను పుణ్యపురుషుఁడు నిష్ఠాగరిష్ఠుఁడై తపం బొనర్చుచుండె. కారణాంతరములచే, ఆయన కొంతకాలమునకు జగద్విఖ్యాత మగు శృంగేరిపీఠ మలంకరింప తటస్థించెను. ఆయన సన్న్యసించుటం జేసి 'విద్యారణ్యులను' నామధేయము వహించిరి. ఆయనకు విజయనగరప్రాంతమునం దెక్కుడు పలుకుబడిగలదు. విజయనగర మరాజకముగ నుండుటఁ జూచి, తన ప్రియశిష్యుఁ డగు 'హుక్క' యను నాతని సామ్రాజ్యాభిషిక్తునిగా జేసెను. హుక్క, బుక్క, యను వీ రిద్ద రన్నదమ్ములు. వీరియువురును ఓరుగంటి ప్రతాపరుద్రుల కొలువుకూటమునం దుండిరి. శిష్యవత్సలుఁ డగు విద్యారణ్యులు హుక్కయను నాతని రాజుగాఁ జేసెను. 'హుక్క' తనయొప్పటిపేరును మార్చుకొని 'హరిహరరాయ' లని పేరు బెట్టుకొనెను. రాయలు - గురువును రాజ్యప్రదాతయు నగు విద్యారణ్యస్వాముల మాటకు జవదాటెడువాడు గాడు. గురువుగారి యనుగ్రహముచేత నాతఁడు బహురాజ్యముల సంపాదింపగల్గె. హరిహరరాయలు సింహాసన మధిష్ఠించిన వెంటనే, విద్యారణ్యుల ప్రోత్సాహమున నగరపునర్నిర్మాణమునకు బూనుకొనెను. చిత్రవిచిత్రము లగు దివ్యసౌధములు, బలిష్ఠము లగు కోటలు, ఉద్యానవనములు, చతురంగబలములు, గొప్పగొప్ప దేవాలయములు, విశాలము లగు రాజవీధులు, గజతురగాలయములు, వైద్యవిద్యాలయములు, ధర్మసత్రములు మొదలగునవి బాహాటముగ నిర్మింపబడెను. నగరము నూటయేబది చదరపుమైళ్లుండెనట. ఆ నగరము విద్యారణ్యస్వాముల ప్రోత్సాహముచే పునర్నిర్మిత మగుటం జేసి 'విద్యానగర' మని పిలువబడుచుండెను. హుక్కరాయల పిమ్మట బుక్కరాయలు, ద్వితీయ హరిహరరాయలు, ప్రతాపదేవరాయలు, విజయరాయలు మొదలగువా రెందఱో పరిపాలించియుండిరి. ఈ విజయనగరసామ్రాజ్యమునే మన శ్రీకృష్ణదేవరాయలు క్రీ. శ. 1490 మొ 1508 వఱకు పాలించియుండెను. విద్యారణ్యులు, పరాశరస్మృతి వ్యాఖ్యానమునందు, తాను భరద్వాజగోత్రుడ ననియు, మాయన శ్రీమతీదేవి తనూభవుండ ననియు చెప్పియుండిరి. వీరికి, భోగనాదులు, శాయన, యను సోదరు లుండిరి. భోగనాదులు సన్న్యసించిరి. శాయన అన్నగారిచే ప్రతిష్ఠింపబడిన రాజ్యముననే మంత్రిగా నుండెను. విద్యారణ్యులు తనచే స్థాపితమైన రాజ్యము, చిందర వందర గాకుండుటకును, పరిపాలనా సౌకర్యములకును, వేర్వేఱు భాగములుగ నేర్పరచి, రాజకుటుంబములకు చెందినవారిని రాజప్రతినిధులుగను, రాష్ట్రపాలకులుగను, సేనాధిపతులుగను, మంత్రులగను నేర్పాటుజేసెను. విద్యారణ్యులు, హరిహరరాయలకును, బుక్కరాయలకును, ద్వితీయ హరిహరరాయలకును కుడిభుజమువలె నుండి, ఏఁబది సం. లతినిపుణతతో రాజ్యతంత్రముల నడుపుచు వచ్చెను. సామ్రాజ్యమున, రాయలుల ప్రభకంటె, స్వాముల ప్రతిభయే నెక్కుడుగ వెలుగుచుండెడిది. ఆయన కాలముననే విజయనగర సామ్రాజ్యము దక్షిణ హిందూదేశమం దంతటను, దక్కనులో దక్షిణభాగమున విశేషముగను, తూర్పు తీరమందంతటను వ్యాపింపగలిగెను. ఆ కాలమున, హిందువులకును, మహమ్మదీయులకును మతావేశమువలన బద్ధవైర ముండెడిది. వారొండొరుల నాశనముచేయ జూచుచుండిరి. విద్యారణ్యుల యనుగ్రహమునను, రాజ్యతంత్రముల వలనను మహమ్మదీయులు సామ్రాజ్యమునం దడుగిడుటకు దుస్తరముగ నుండెడిది. విప్రకులావతంస మగు విద్యారణ్యుల ప్రాభవ మెట్టిదో!

పూర్వపు ప్రభువులకు ప్రస్తుత ప్రభువులవలె విప్రద్వేష ముండెడిది గాదు. విప్రులయందు గురుభావ ముండెడిది. విప్రుల యాజ్ఞలను శిరసావహించెడివారు. విప్రులే రాజ్యతంత్రముల నడపుచుండెడివారు. మన విద్యారణ్యులు ప్రజ్ఞావిశేషములు గలవాడనుటకు సందియము లేదు. ఆయనకు 'కర్ణాటక సింహాసనస్థాపనాచార్య' యను బిరుదు గలదు. విద్యారణ్యులు ప్రభుకార్యములందు పాల్గొనుటయే గాక ప్రభువులకు కులగురువులుగ సయితము నుండెడివారు. ......విద్యారణ్యులు రాజనీతిధురంధరుఁడే గాక నిరుపమాన పాండిత్యప్రభావసంపన్నుఁ డని యెఱుంగవలయును. ఆయన సన్న్యసించుటకు పూర్వము (1) పరాశరస్మృతి వ్యాఖ్యానము. (2) మనుస్మృతి వ్యాఖ్యానము (3) వేదభాష్యములు, (4) జైమినీయ న్యాయమాలా విస్తారము (5) కాలమాధవీయము, (6) వ్యవహారమాధవీయము, (7) శంకర విజయము, (8) సర్వదర్శనసంగ్రహము, మొదలగు సద్గ్రంథము లనేకములను-సన్న్యసించిన పిమ్మట (1) వేదాంతపంచదశి, (2) వివర్ణ

ప్రమేయ సంగ్రహము, (3) బ్రహ్మవిద్యాశీర్వచనపద్ధతి, (4) జీవన్ముక్తివివేకము, (5) దేవ్యపరాధస్తోత్రము మున్నగు విజ్ఞానగ్రంథరాజముల నెన్నిటినో రచించి, విద్యారణ్యులను నామము సార్థకముగఁ జేయగల్గిరి. ఆయన ఆదిశంకరులనే తన గురువుగ భావించెను. ఆయన భాష్యములలో నాగమప్రమాణముల నొప్పియుండ లేదు. ఆయన అద్వైతశిరోమణి. ఈ మహనీయుఁడు, తన తపఃప్రభావమున సువర్ణవృష్టిని గల్పించెనఁట. ఈయనను సమకాలికులు తరువాతివారు (సర్వజ్ఞ స్వహిమాధవః) యని పిలుచుచుండెడివారు. విద్యారణ్యులు సర్వవిషయముల సమానప్రజ్ఞగలవాఁడు. ఆయన బ్రాహ్మణుఁడు. సామ్రాజ్యస్థాపకుఁడు. రాజకులగురువు. పీఠాధిపతి. రాజనీతిజ్ఞుఁడు. పండితోత్తముఁడు. సద్గ్రంథకర్త. యోగి. విద్యారణ్యస్వాములు క్రీ. వె. 1886 సంవత్సరమున సిద్ధినిఁ బొందెను.

సచ్చిదానందమూర్తి!

దే. సన్న్యాసి రాజు పంతులు గారు

శ్రీమదఖండ భూమీమండలం బెన్న
నాడెమైన నివేశనంబు నీకు
అఖిలాండకోటి బ్రహ్మాండభాండం బెల్ల
రమణీయమగు మందిరంబు నీకు
తేవెల్గు వేవెల్గు రిక్కలు నెకొన్న
గగనతలంబు మేల్కట్టు నీకు
ప్రాగ్దక్షిణోత్తర పశ్చిమ కకుబంత,
వేలాంబునిధి కేళకూళి నీకు

గీ. పెద్దమేరువు ముక్కాలిపీట నీకు
మించు నల మంచుమల కరమంచె నీకు
చక్రవాళాచలము చంద్రశాల నీకు
నతహృదయవర్తి సచ్చిదానందమూర్తి!

సీ. 'పరమపాపాత్ములఁ బావనులఁ జేయ'
సన్న్యాసి యైన చైతన్యదేవు
'మేకలబలి వ్రేత మృగఘస్మ' మని జీవ
హింస మాన్పిన కృతకృత్యు బుద్ధు
తేగలమనుఁ బాలు లేకుండ నని కాశీ.
త్రాగ మానిన విద్యాసాగరాఖ్యు
తన ధనప్రాణముల్ మనుజసోదరులకై
వినియోగపఱచు పావనుని గాంధి

గీ. భూతదయచేత మించిన పుణ్యమూర్తు
లనుచు వినుచున్న వారలఁ గనికరంబు
గాంచగా నిమ్ము మాయందు కనికరమున
నతహృదయవర్తి! సచ్చిదానందమూర్తి!

సీ. ఈవు సృజించిన యీభూమి తమ దంచు
సంగ్రామము లొనర్చి సమయువారి
ఈవు పుట్టించిన యీనదుల్ తమ వని
బొట్టు పోనీ కానకట్టువారి
ఈవు కల్పించిన యీవనుల్ తమ వని
ఫుల్లైన తేనీక పోరువారి
ఈవు నిర్మించిన యీగనుల్ తమవని
గవ్వైన దా మూటగట్టువారి

గీ. ఆసదోసం బెఱుంగని యందువలన
వెంట గొనిపోవ నేరని వెఱ్ఱివారిఁ
జూచి తలయూచుచుందువు చోద్యమనుచు.
నతహృదయవర్తి! సచ్చిదానందమూర్తి!

సీ. మము మానవులఁ జేసి మతిమంతులను జేయ
గొఱగామి తిరుగులకొఱకుఁ గాదు
మాకు సంపద లిచ్చి లోకోత్తరులఁ జేయ
కుక్షింభరత్వముకొఱకుఁ గాదు
సాహసస్థైర్యాది సాధనంబు లొసంగఁ
గుపథంబులను బన్న గొఱకు గాదు
దొరతన మొసఁగగా నరమున గర్వించి
కూళలై వర్తించు కొఱకు గాదు

గీ. సుమ్మటంచును నేర్పి విశుద్ధచరిత!
ప్రజలకును మేలుసేత ధారాళవృత్తి
ననదలను గాచుకోర్కుల నలవరింపు.
నతహృదయవర్తి! సచ్చిదానందమూర్తి!

సీ. చీమలమనవులే చిత్తగించుచు నుండ
మా మొఱ లాలింప మఱతువయ్య
అణువుల కాపద లణగించుచుండఁగ
దానుల రక్షింపఁ దలఁపవయ్య
కీటకంబుల నైన కృపకుఁ బాత్రులఁ జేయ
దీనుల గావఁ జింతింపవయ్య
పతితులు బ్రార్థింప పావనులనుఁ జేయ
ననఘులఁ గాపాడు టబ్రమయ్య!

గీ. అజ్ఞులగు మేము నీదు కల్యాణగుణము
లఱియ నేరక కారుల నఱచుచుందు
మాపదలవేళ. లోపంబు నైపుమయ్య.
నతహృదయవర్తి! సచ్చిదానందమూర్తి!

ముదిగొండ పాపయారాధ్యులు

ముదిగొండ బసవయ్యశాస్త్రి గారు

సహజపాండిత్య వైభవయుతుఁడును రెండవ భోజుఁడును నగు కృష్ణరాయుని యాస్థానమువలెనే వాసిరెడ్డి వేంకటాద్రిప్రభువర్యుని యాస్థానముకూడ పాపయారాధ్యాది మహాకవులతో నిండారి యుండెడిది. వేంకటాద్రినాయని యాస్థానము నష్టదిగ్గజము లను నెనమండుగురు పండితులు కలరు. మన సుప్రసిద్ధ మహాకవి పాపయారాధ్యులుకూడ వారిలో నొకఁడని కొందఱు చెప్పెదరు. కాని యది యంత సరియైనదిగాఁ దోఁపదు. పాపయారాధ్యులు తా నొకచో-
"సీ. వాసిరెడ్డికులాబ్జ వనజాతు లగు రాజ
సింహుల సన్నిధిఁ జెలిమిఁ గాంచి"
అని చెప్పుటవలన నీకవి యష్టదిగ్గజములలో వాఁడు గాక, చెలిమియనుట వలన నాబాల్యమిత్రుఁ డని యూహింపదగియున్నాఁడు. ఇంకేమన పాపయారాధ్యులు నాయన కాబాల్యమిత్రుఁడు. పాపయారాధ్యుఁడు సంస్కృతాంధ్ర భాషా పారంగతుఁడు సరసకవితావిశారదుఁడు. ఈ మహాకవి సంస్కృతమునందు ఏకాదశీమాహాత్మ్య మను చంపూ ప్రబంధమును రచియించి వేంకటాద్రిప్రభువర్యునకు కృతి నొసంగి తదాస్థానమున దక్షిణకాళిదాస బిరుదమును వహించెను. ఈ ప్రబంధము పీఠికనుండి యొక్క శ్లోకమును జూపుచున్నాను.

శ్లో. శ్రీ వేంకటాద్రినృపతే ర్గుణరత్నరాశే
రేకాదశీవ్రతవిశేష కథా ప్రపంచః
చంపూప్రబంధతిలకో భజతి ప్రతీతిం
విద్వన్నతా మతిశయోక్తిధురా గరిష్ఠః

ఈ ప్రబంధమునందు వేంకటాద్రినాయని కథానాయకునిఁ జేసి నాయని ఏకాదశీవ్రత పరాయణత్వమును దానదాక్షిణ్యాది గుణగణంబును రాజ్యపాలనావైభవంబును చక్కఁగ నభివర్ణించినాడు. వేంకటాద్రినాయనిని లక్ష్మీపురాధీశ్వరుఁ డని చెప్పియున్నాఁడు. కృష్ణాతీరస్థ మగు చింతపల్లి గ్రామమునకు లక్ష్మీపుర మను నామాంతర మున్నట్లు వాడుక గలదు. నాయనిపూర్వులు చింతపల్లిని రాజధానిగఁ జేసుకొని యుండిరి. వేంకటాద్రిప్రభువు క్రీస్తుశకము 1765 సంవత్సరమునందు జన్మించి, 1786. 87 ప్రాంతములవఱకుఁ గూడ నీచింతపల్లిలో నుండినట్లును, పిదప నిజపరివారసహితముగ నమరావతిని రాజధానిగ మార్చుకొని యందు ప్రవేశించి యున్నటులను, దెలియ వచ్చుచున్నది. వారిది చింతపల్లిలో నిప్పటికిని శిథిలావస్థ నందియున్న గొప్పకోట కలదు. ఇంతియకాక నాయని వంశస్థులలోఁగూడ గొందఱిప్పటికి నాగ్రామమందు నివసించియున్నవారు. పాపయారాధ్యుని వంశస్థులలోఁగూడ నొకరు కలరు. దీనిఁబట్టి వేంకటాద్రినాయనికిని పాపయారాధ్యులకును చిరతరాబాల్యవర్ధిత స్నేహమున్నట్లు దృఢపడు చున్నది. వేంకటాద్రిప్రభువర్యుఁ డమరావతిని రాజధానిగ మార్చుకొనిన పిదప నమరావతి యమరావతిని బోలి సమస్తవైభవములతో నిండియుండెను. ఆపట్టణమున నిప్పటికిని యొక ప్రదేశమునకు నందన మని పేరు వాడుకగా నున్నది. వేంకటాద్రిప్రభు వమరావతీశ్వరుఁ డగుటవలన తన యాస్థానపండితు లష్టదిగ్గజము లనియుఁ దన విహారోద్యానవనమునకు నందన మనియుఁ దనకొలువుకూటమునకు సుధర్మ యనియుఁ దత్ప్రాంతమునఁ బ్రవహించు కృష్ణానదికి దివిజగంగయనియు పేరులను సాటిఁ గల్పించుకొని భూలోకదేవేంద్రుఁడై మహావైభవముతో రాజ్యపాలన మొనర్చినట్లు స్పష్టపడుచున్నది. వేంకటాద్రీంద్రుఁడు చక్కని భాషాజ్ఞానము కలిగి యుభయభాషా పారసజ్ఞతాధుర్యుఁడై యనేకవిద్వత్కవుల నాదరించి యనేక సంస్కృతాంధ్ర గ్రంథాధిపాధుఁడై యభినవభోజుఁడను సార్థబిరుదమును నిర్వహించుకొనియెను. జగత్ప్రసిద్ధుఁడగు నీరాజేంద్రుని గూర్చి చెప్పవలయు ననిన పెక్కువిషయములు కలవు గాని గ్రంథవిస్తరభీతిచే నింతట విరమించి ప్రకృతవిషయ మగుటచేత పాపయారాధ్యుని గుఱించి విచారింతము.

ఈకవి లింగధారిబ్రాహ్మణుఁడు. కౌండిన్యగోత్రుఁడు. ఈకవి తల్లి భ్రమరాంబ. తండ్రి వీరనారాధ్యుఁడు. గురువు శ్రీ శంభులింగస్వామి. ఈతని నివాసస్థలము ప్రథమమందు చింతపల్లి. పిదప రాజసన్మానితుఁడై యమరావతియందు నివసించెను. కవులచరిత్రమందు ఈకవిని గురించి వేమనారాధ్యుల సంగమేశ్వరారాధ్యులు అని శీర్షికతో నించుక వ్రాయఁబడి యున్నది. వేమనారాధ్యులు అనునది మూలపురుషుని నామము. ఈకవికి ముదిగొండవా రని గృహనామము సుప్రసిద్ధము. సంగమేశ్వరారాధ్యులు అని ఈకవికి నామాంతరము. కాని పెక్కు గ్రంథములయందు పాపయారాధ్యులు అనియే వ్రాసుకొనియున్నాఁడు. సర్వమధురమున నిట్లు గద్యపద్యమును వ్రాసికొనినాడు.

చ. ఇది యుపరంజిసాయుమ పయి నింపుగ కెంపులుచెక్కినట్టు లొ
ప్పిదముగ మింటితెర్వరులఁ బెద్దల విద్దెఁ జెప్పు కబ్బమై
మొదవులపాల తెమ్మ లన ముచ్చటలం గల ముద్దు పాపయా
రదు లొనరించు సర్వమధురంబునఁ దొల్తటి విన్నపం బగున్.

మఱియు నీకవి తాను రచించిన గ్రంథములం దొక్కొక్కరీతి గద్యములను వ్రాసుకొని యున్నాఁడు. సరసహృదయానురంజనమునం దిట్లున్నది:—గద్యము ఇది శ్రీమదుభయభాషాపారసజ్ఞ రసజ్ఞాగ్రగణ్య త్యన్నాటకాలంకార గ్రంథాంధ్రప్రబంధ బంధురకవితానిబంధన శ్రీమద్వేమనారాధ్యవంశ "పయఃపారావార రాకాసుధాకర పాప

Gopal Singh of Gujranwala-Thumb and lower jaw shattered by bomb from æroplane

గుజరాన్వాలలో బొటనవ్రేలును క్రింది దౌడయు
వాయువిమానముచే చెదరగొట్టబడిన గోపాలసింగు

Allah Ditta of Gujranwala wounded in leg by bomb from æroplane



గుజరాన్వాలలో వాయువిమానముచే
కాలు గాయమైన అల్లాదిత్త

Sardari Lal of Gujranwala wounded in arm by bomb from æroplane

గుజరాన్వాల వాయువిమానమునుండి వచ్చిన బాంబు
చేతి నెగురగొట్టిన సర్దారిలాలు

Leaders of Gujranwala in handcuffs and paraded through streets

1 దివాన్ మంగళ్‌సేన్, 2 లాలా అమర్నాద్, 3 లాలా హాకింరాయ,
4 లాలా రాళ్లియరాం, 5 పండిత దివాన్చందు
చేతులను కట్టివేసి గుజరన్వాలాలో వీధులందు త్రిప్పబడిన నాయకులు

Uttam Chand wounded at Jallianwala Bagh

జలియన్‌వాలాబాగులో క్షతగాత్రుడైన ఉత్తమచందుగారు

Mangal Singh wounded at Jallianwala Bagh

జలియన్‌వాలాబాగుదగ్గఱ క్షతగాత్రుడైన మంగల్‌సింగుగారు

Madan Mohan, aged 13 years, shot at Jallianwalla Bag and killed instantaneously

జలియన్‌వాలాబాగుదగ్గఱ కాల్పబడుటచే తక్షణము మృతినొందిన మదన్‌మోహన్‌గారు (వయస్సు 13)

Public flogging at Lahore



లాహోరులో నడిబజారులో కొరడాలతో గొట్టించుట

యారాధ్యాభిధాన విరచితం బగు సరసహృదయానురంజనమునందు ప్రథమాశ్వాసము.

వేమనారాధ్య చరిత్రములో

సీ. పదపదార్థ నిబంధ బంధురంబుగ ధరా
  తల మెల్ల నెరుగ శంతనుచరిత్ర
సరస శృంగారానుషంగముల్ దవణిఁ జూ
  పఁగ నహల్యావధూ పరిణయంబు
ధీమజ్జన స్తవ్య ధీమజ్జనోన్మేష
  కరముగా నలరు ఘూర్జరచరిత్ర
లసదలంకార లాలస విశంకటముగాఁ
  బరగు నింద్రాత్మజా పరిణయంబు
గీ. శతకపూజా స్తవంబు లసంఖ్యసంఖ్య
మీఱి నీవు ప్రసంగించు సారకావ్య
రచన మాకెల్ల సమ్ముదార్ద్రతఁ బొసంగె
సరసరుచిసాంద్ర సంగమేశ్వర కవీంద్ర!

అని ఈ విధముగ నభిధానాంతరమును వ్రాసికొని యున్నను ప్రాయికముగా దేవీభాగవతాది మహాగ్రంథములయం దీపాపరాయాధ్యాభిధానమునే చెప్పుకొని యుండుటను బట్టి పాపయారాధ్యు లనియే యుదాహరించితిని. వీరేశలింగకవిగా రీకవిని గుఱించి యించుక వ్రాసియుండిరని యుదాహరించితిని. కాని వారికి కవులచరిత్ర వ్రాయు నాఁటి కీకవి కులగోత్రములైన సరిగా తెలియవని చెప్పుటకు సాహసింపవలసి వచ్చినది. ఇదియుఁగాక, మఱికొన్ని చరిత్రములుకూడ వీరేశలింగముగారిట్లు వ్రాసియుండిరి. వారి సాహసప్రవ్రాత యింకొకటి కలదు. "ఈకవి కవిత్వము ప్రౌఢమైనదియే. కాని వ్యాకరణదుష్టము లిందనేకములు కానంబడుచున్నవి" అని వ్రాసియుండిరి. కాని పంతులుగారెంచినటుల ఈకవి కవిజన సామాన్యుఁడు గాక సకలశాస్త్రపారంగతుఁడై సంస్కృతాంధ్రములయం దనేక ప్రబంధములను రచియించి కవిత్వమునం దభినవ కాళిదాసు అను నన్వర్థబిరుదము వడసినవాఁడు. ఈ కవి విరచిత గ్రంథముల నిట నుదాహరించుచున్నాను. ౧ ఏకాదశీమాహాత్మ్యము (చంపువు) ఇది వేంకటాద్రినాయని కంకితము. ౨ కల్యాణచంపువు. ౩ వేదాంతసార సంగ్రహము. ఈమూఁడును సంస్కృతమునందు రచియింపఁబడినవి. ఈగ్రంథత్రితయ మతిప్రౌఢమై విత్వత్కవి మనోరంజకమై కవిపాండిత్యప్రకర్షమును దెలుపుచున్నది.

ఇఁక నాంధ్రప్రబంధములు. ౧ సరసహృదయానురంజనము ౨ శ్రీమతీపరిణయ మను నామాంతరము గల సర్వమధురము. ౩ దేవీభాగవతము. ౪ వేమనారాధ్యచారిత్రము. ౫ అహల్యాసంక్రందనవిలాసము. ౬ శంతనుచరిత్ర. ౭ ఘూర్జరచరిత్రము. ౮ ఇంద్రాత్మజాపరిణయము మున్నగునవి. దీనిలో సర్వమధురము మూఁడాశ్వాసముల అచ్చతెలుఁగు కబ్బము. మిగిలినవి మిశ్రఫణితిని రచియింపఁబడినవి. మొత్తముమీఁద నీ కవి సంస్కృతమునందును మిశ్రఫణితియందును అచ్చతెలుగునందును గ్రంథములను రచియించి తనకవిత్వమును త్రివిధగతిని బ్రవర్తింపఁజేసెను. శతకపూజా స్తవం బసంఖ్యసంఖ్య యని కవియె వాకొనియున్నాఁడు గాన నిఁక వాటికి పరిమితియే గాన్పింపదు. వీనిలో ౧ శంతనుచరిత్ర ౨ ఘూర్జరచరిత్ర ౩ ఇంద్రాత్మజాపరిణయము. ఈ గ్రంథత్రితయ మెం దడఁగియుండెనో కన్నులఁగను భాగ్యము కల్గినది కాదు. మఱియు నీకవి బహుళగ్రంథరచనాధురంధరుఁ డగుటయ గాక సుమా రొక నూరుమంది విద్యార్థులకు విద్యాదాన మొసంగి తాను రచించిన కల్యాణచంపువును పఠనగ్రంథముగఁ జెప్పినటు లీయన శిష్యప్రశిష్యులవలన నీ కృష్ణా గుంటూరు మండలములం దందందు నభివ్యాప్తి కలిగియున్నది. ఈయన ప్రశిష్యు లొక కొంద ఱిప్పటికిని గలరు. వారివలన నీ మహాకవియొక్క ప్రతిభావిశేషము లాయాప్రాంతముల వినఁబడుచుండును. కాని వానికన్న కవివాక్యములే మనకు పరమప్రమాణములు. వేమనారాధ్య చారిత్రమునందు వంశావతారమున నిట్లున్నది:—

సీ. శాంతసౌజన్య వాత్సల్య దాక్షిణ్యాది
  గుణములు మూర్తిగైకొనె ననఁగ
హారనేత్రదగ్ధ శంబరవైరి నరుఁ డౌచు
  ధరణిలోపల రూపుఁ దాల్చె ననఁగ
సురగురుత్వ మటుంచి నరగురుత్వము సేయ
  జగతి కేగిన బృహస్పతి యనఁగ
తన పురాతన కవిత్వ స్థైర్య మొనగూర్పఁ
  దలఁచి పుట్టిన కాళిదా సనఁగ
గీ. తగినవార లటంచు నద్ధరణిపతులు
నతు లొనర్చుచు పూజింప నవ్యవస్త్ర
హారముఖభూషణాదుల నందినాఁడ
రసన నను ముల్గు పాపయారాధ్యు డంద్రు.
సీ. సరసశేఖర తర్క శాబ్దికాలంకార
  సాహిత్యసామ్రాజ్య చక్రవర్తి
సంస్కృతాంధ్రానేక సత్ప్రబంధనిబంధ
  బంధురకల్పన భరితయశుఁడ
దినకర్మయుత మహా త్రివిధలింగార్చనా
  యత్త చిత్తాబ్జైక నిత్యచరుఁడ
షట్స్థలజ్ఞానాను సంధాన కర లస
  త్పరమశివాద్వైత పండితుండ
గీ. వేమనారాధ్య వంశాబ్ధి సోముఁ డనుచు
జనులు వినుతింప నెగడితి జగములందు
విమల కౌండిన్యగోత్రపవిత్ర ముల్గు
పాపయారాధ్యనామ విభ్రాజితుండ.
మ. నను విద్వజ్జన జాల లాలిత వచోనైపుణ్య వష్టంభ గుం
ఫనధారాళకవిత్వతత్వ కలనా పారంపరీ పారగుం
ఘనదైవజ్ఞ కళావిచక్షణమనోనాళీకుఁ జేరంగ ర
మ్మని రావించి వచించె నంచితవచో మాధుర్య మేపారఁగన్.
మ. వర పుంభావసరస్వతీ చతురతా వాల్లభ్యసంసూచనా
కరపాతంజలవాగ్విశుద్ధ కవితాకల్హారమాళీ రసాం
కురిత స్నిగ్ధ నిబంధబంధుర కథాంకూరాంకిత గ్రంథక
ల్పరతోత్సాహివి. పాపయార్యసుకవీ! ప్రత్యక్షశోభారవీ!

ఈపద్యములవలనఁ బాపయారాధ్యుని గుణగణ మెల్లరకు దెలియుటయ గాక జ్యోతిశ్శాస్త్రపారంగతుఁడనియు మహావైయ్యాకరణి యనియు పాపయారాధ్యుని వాక్యములనే వినుచున్నాము. వినుటయే గాక కవిత్వమునందలి ప్రయోగకౌశల్యమును ఈయన పాండితీవైభవమును జాటుచున్నది. ఇంక నీకవిశిఖామణినిం గూర్చి చెప్పవలయు ననిన ననేకము కలవు. గ్రంథవిస్తరభీతిచే నింతట విరమించి ఒక్క విషయముతో నీచరిత్రమును ముగించుచున్నాను. పాపయారాధ్యులు

పరమభాగవతోత్తముఁడు. ఈయన భక్తియంతయు దేవీపరమై యున్నది. దేవీభాగవతము నాంధ్రీకరించినవారిలో నీయనయే ప్రాథమికుఁడు. వేంకటాద్రిప్రభువు గతించినపిదప గొంతకాలమునకు తన వార్ధకదశయందు నొకకుమారుఁడు సంస్కృతభాగవతమును జదువుచుండఁ దా నొక బాలీసు నానుకొని వినుచు, నాశుధోరణి మఱియొక కుమారునకు నాంధ్రీకరణమును జెప్పి వ్రాయించి యాఱుమాసములలో సంపూర్తి నొనరించెను. ఈయనరచించిన భాగవతమునం దెల్లయెడల భక్తిరసము—వెల్లివిరిసి యుండును. పాపయారాధ్యులు తానొకనాఁడు చాముండికేశ్వర్యాలయమునకుఁ బ్రదోషకాలమున దర్శనార్థమై పోవునప్పటికి నంధలి యర్చకుఁడు తలుపులుమూసి పోయియుండెను. ఆ సమయమందు భక్త్యావేశముతో—

“ముక్తిద్వారము తల్పుదీయఁగదె చాముండా! జగజ్జీవనీ”

యనెడు మకుటముతో నిరువదేడు పద్యము లాశుధోరణిఁ జెప్పునప్పటికా జగదీశ్వరికిఁ గరుణగల్గి తలుపులు తెరచె నని చెప్పుదురు. ఆ పద్యములలో నొకటిమాత్రము నిటఁ జూపుచున్నాను.

శా. ముక్తాపాండుర హాసచంద్రికలు కెమ్మోవిం గుబాళింప మా
దృక్త్రాపత్రయి విన్నవించి పతికెంతోఁ బ్రేమఁబుట్టించి ప్రా
గుక్తాళీచరణాంగదారవ సముద్యోతాంగివై వచ్చి నీ
ముక్తిద్వారము తల్పుతీయఁగదె చాముండా! జగజ్జీవనీ!

పాపయారాధ్యుని గ్రంథములు ముద్రణాదిసాధన సంపత్తి లేక ప్రచ్ఛన్నములై యుండుటను బట్టి లోకమంతగా నీతని కవిత్వము నెఱిగియుండదు. కావున నీతని కవిత్వమును గుఱించి యించుక ముచ్చటించి విడిచెదను. పాపయారాధ్యులు కవిజనసామాన్యుఁడు గాక నిరుపమాన పాండితీవైభవోపేంద్రుఁడు. ఈతనికవిత్వమును విమర్శించి చూచిన నీతనికి నాంధ్ర మనిన నొకలక్ష్యములో నుండినట్టు గాన్పింపదు. ఇంతమాత్రమున నీతని యాంధ్రకవిత్వమున కేమేని కొఱత యుండెనా? కేవల మాంధ్రమందు గూడ నొకకావ్యమును రచియించెను. కావున నుభయభాషా కవిత్వవిశారదుఁడగు నిమ్మహాకవి కవిత్వ మనర్గళగంగాలహరివలె నిరాఘాటమై లలితమృదుపద భూయిష్ఠమై సర్వాలంకారాలంకృతమై చదువఁజదువఁ జవులుగొల్పుచు మనోహరమై యుండును. ఈతని కవిత్వమునుండి యుదాహరణార్థము దిఙ్మాత్రముగాఁ గొన్నిపద్యముల నిందుదాహరించియే యున్నాను. ఆపద్యములను బట్టి ఈతఁడసమానవ్యాకరణవిద్వాంసుఁడని స్పష్టపడకమానదు.

పంచముల విజ్ఞప్తి

గొల్లపల్లి సామ్యూల్ గారు

సంఘసంస్కర్తలే జడుల మా మమ్ముల
  నాదరింపనిచో నిఁ కేది దిక్కు?
పరమ భక్తులవలె దిరుగువారెల్లరు
  మముఁజూడకున్నను మార్గమేది?
వసుధ మహామహోపాధ్యాయులే మమ్ము
  నిరసింప నిఁక వేఱు తెఱఁగదెద్ది?
మాచాకిరీలేక కొంచెమున్నెగ్గని
  వారె వీడఁగ మాకు దారియెద్ది?
గీ. కడుపునొందిన రొమ్ముపై గ్రుద్దఁ దగునె?
తరుణఫలములఁ దినిచెట్టు నఱుక నగునె?
తీసికొనిపాలు పొదుగు ఛేదించనగునె?
ఏలనయ్య! యిట్టివిచేత - లిద్ధరిత్రి.
సీ. ఊరికి దవ్వుల నుంచిన మాత్రాన
  బోయెనే? మీదు యసూయకొంత.
ముట్టరాదనిపట్టు పట్టిన మాత్రాన
  సమసెనే? మీదు ద్వేషంబుకొంత
పెద్దకులంబని పీఁకులాడినయంత
  జనియెనే? మీదగు కినుక కొంత
అంటరాదని చాల - యార్భాట మొనరింప
  మ్రందెనే? మీదు రా - ద్రంబుకొంత.
గీ. తగ్గనని మీర లొకవేళ దలచియున్న
హెచ్చదే? మాకు మీపైని నెయ్యమెల్లు.
ద్వేషబుద్ధి ద్వేషంబునే పెంచుగాని
యైకమత్యంబు గూర్ప సహాయపడునె?

సీ. అంగళ్ల వస్తువు లమ్మి బ్రదుకుటకైన
  నంటరాని తనంబె - యడ్డుదగులు
గొప్పవారలయొద్దఁ గొలువు సేయుటకైన
  నంటరాని తనంబె యడ్డుదగులు
బంట్రోతు పనిచేసి - బ్రతుకుద మనుకొన్న
  నంటరాని తనంబె యడ్డుదగులు
గృహకృత్యము లొనర్చి మహి బ్రతుకుద మన్న
  నంటరాని తనంబె యడ్డుదగులు
ఇచ్చవచ్చిన చోటి - కేగుద మనుకొన్న
  నంటరాని తనంబె - యడ్డుదగులు
గీ. వసుధ నెట్టైన జీవనో - పాధి సేయ
నంటరాని తనంబె మా కడ్డుదగులు
ఎందుబోదుము? గతియేమి? యెవరు బ్రోతు?
రకట మాకర్మ మిటులయ్యె నవనియందు.
సీ. స్వపరి పాలనకునై పరిపాలకుల తోడ
  వాదించు జాతీయ వాదులార!
ప్రజల హక్కులకునై ప్రభువుల సభలోన
  వాదమాడెడు నతి వాదులార!
స్వేచ్ఛ నొసఁగు డంచు బ్రిటిషు వారల తోడ
  వాద మాడెడు మిత వాదులార!
పై వారితోఁబాటు ప్రక్క-తాళము వేసి
  వాదులాడెడు ప్రజా ప్రముఖులార
గీ. దిగవిడిచి మమ్ము నిట్లు సం - దిగ్ధ గతిని
హక్కులన్నియు మీరలే - యందువార
లేమి చేయంగ మమ్ముల - నెంచినారు?
విశదముగ జెప్పరే మాకు - విబుధులార.

కాకతీయ సామ్రాజ్యము

శ్రీ శేషాద్రి రమణ కవులు

ఆంధ్ర వాఙ్మయాభివృద్ధికి ముఖ్యస్థానమును దేశీయశూర వర్యులకు నిలయము నగు నాంధ్రసామ్రాజ్యపుఁ జరిత్రము క్రమముగ విస్మృతికి వచ్చుచున్నది. ఆంధ్రదేశీయుల పవిత్రక్షాత్రరక్తము ప్రవహించిన కాకతీయసామ్రాజ్య మాహాత్మ్యము చేతులార వ్రాసి కృతార్థులము కాఁదలంచి సంగ్రహముగ నివేదించుచున్నారము.

ఆంధ్రసామ్రాజ్య మని వ్యవహరింపఁబడిన పవిత్రక్షేత్రము నిజామురాష్ట్రములోని హనుమకొండ ఒరుంగల్లులు ముఖ్యస్థానములుగఁ జాలకాలము సుప్రసిద్ధమై యుండెను. ఈసామ్రాజ్యమును గాకతీయులను త్రిలింగదేశవాసులు ధర్మబద్ధులై పాలించిరి. కాకతీయు లాంధ్రులు. శాసనములలో సూర్యవంశ్యు లనియుఁ జంద్రవంశ్యు లనియుఁ దదన్యు లనియు వ్యవహరింపఁబడుచు వచ్చిరి. శూద్రులని చరిత్రకారులు విశ్వసించుచున్నారు. ఈ వంశీయులకుఁ గాకతీయు లని పేరువచ్చుటకొక చిత్రకథఁ జెప్పుచున్నారు * కాకతి యను శక్త్యనుగ్రహమున గుమ్మడితీఁగయం దొక బాలకుఁడు జనించెనఁట. ఆబాలకుని వంశము కాకతీయవంశ మని ప్రసిద్ధ మయ్యెనఁట. "కాకతి"యనునది జైనదేవత యనియు నీవంశీయులలోఁ బూర్వులందఱా దేవత నారాధించువా రగుటచేఁ గాకతీయు లని వ్యవహరింపఁబడి రనియుఁ గొందఱు తెల్పుచున్నారు. కథాంశ మెటులున్నను గాకతీయులలోఁ గొన్ని పురుషాంతరములవారు జైనులై తదాచారముల నాదరించి రనుట విశ్వసనీయాంశము. § ఇట్లు జైనమతావలంబులైనవారిలో రుద్రదేవుని జనకుఁ డగు రెండవప్రోలరాజే కడపటివాఁ డని తెలియుచున్నది.

మహామండలేశ్వర ప్రోలరాజు

ఇతఁడు శూరవర్యుఁడు. త్రిలింగదేశమున నాంధ్రసామ్రాజ్యము నెలకొల్పిన యశఃకాముఁ డీ మహామహుఁడే. ప్రోలరాజనియుఁ బ్రోలిరా జనియు నీతనినే వ్యవహరింతురు. ఈ ప్రోలరాజు జనకుఁ డగు త్రిభువనమల్లబేతరాజు చాళుక్యప్రభువుల నొద్ద సామంతుఁడుగ నుండెను. ♦ సమస్తభువనాశ్రయ శ్రీపృథ్వీవల్లభమహారాజాధిరాజ పరమేశ్వర పరమభట్టారక సత్యాశ్రయకులతిలక చాళుక్యాభరణాది బిరుదముల నీ త్రిభువనమల్లుఁడు వహించి శూరచూడామణియై యాంధ్రదేశమును బాలించెను. ఇతని జనకుఁడే మొదటి ప్రోలరాజు. దేశచరిత్రములందు శాసనములందు నీతని విస్తర మగు జీవితము కానరాదు. పూర్వుల చరిత్రము నింతతో విడచి శాఖాచంక్రమణ న్యాయము ననుసరించి మహామండలేశ్వర ప్రోలరాజు జీవిత చరిత్రమును దెలిసికొనఁ బ్రయత్నింతము. (*) ప్రోలరాజు క్రీ. శ. ౧౧ వ శతాబ్దారంభమునుండి, సుప్రసిద్ధుఁడైనటు లూహింప వచ్చును. చాళుక్యులకు సామంతులుగఁ దమపూర్వు లుండిరే గాని ప్రోలరాజు మాత్ర మటుల నుండలేదు. ఇతఁడు స్వతంత్రుడై హనుమకొండలో రాజ్యము స్థాపించి మిగుల నభివృద్ధిలోనికిఁ దెచ్చెను. ఈతని జీవితమంతయు విరోధుల కెదురుగ నిలుచుటతోడనే గడచినటుల శాసనముల వలనఁ దెలియుచున్నది. చాళుక్యచూడామణియగు తైలపదేవుని యను రాగముతో సంగరమున విడచి పెట్టెను. ఒంతాకవిషయాధీశ్వరుఁ డగు గోవిందరాజును బంధించి విడచి పెట్టెను. గుండరాజును సర్వవిధముల నవమానించి వధించెను. పలువురు మండలేశ్వరుల సహాయముతో హనుమకొండ ముట్టడించిన జగ్గదేవుని జయించెను. ఈ విజయము లన్నియు హనుమకొండ శాసనములోఁ జెప్పఁబడియున్నవి. ప్రోలరాజునకుఁ బ్రతినాయకులు సామాన్యులు గారు. వీరందఱు నిజాముదేశములోని మండలాధీశ్వరు లని సాధనాంతరములచే నిరూపింపవచ్చును. స్థానికచరిత్రములో ప్రోలరాజే యోరుగంటిలోఁ గోటఁ గట్టింప మంత్రకూటనివాసు లగు రామారణ్యశ్రీపాదులవారిచే శ్రీవిద్యాచక్రక్రమమున నాకృతిని నిర్మింపఁజేసెననియుఁ గోటలన్నియుఁ గట్టించె నని వ్రాయఁబడియున్నది. కాని దానిని విశ్వసింప వీలులేదు. సోమరాజీయాదిగ్రంథములలో గణపతిదేవుఁడే కోటఁ గట్టించినటుల గానవచ్చుచున్నది. ఇదియే విశ్వసనీయాంశ మని తోఁచుచున్నది. ఇప్పుడు కానవచ్చు సిద్ధేశ్వరాలయమునకుఁ జుట్టుఁ గానవచ్చు కొండ లన్నింటిని జూచివేసి పెద్ద కట్ట

---

* కాకతీయ కులోరాజా రంజితాం స్వగుణైర్భవం కాకత్యాః పరశక్తేః కృపయా కూష్మాండవల్లికా కాచిత్ పుత్ర మసూత తదేతత్కుల మనఘం కాకతీయసంజ్ఞమభూత్. [చూ. ఆని తల్లికలువచేలు శాసనము]

§ హనుమకొండలోని పద్మాక్షియాలయము ముందుఁ గల కర్ణాటశాసనము చూడుడు.

♦ పడ్డెవల్లి చెఱువునొద్ద గల జీర్ణశాసనము చూడుడు.

(*) శ్రీమత్ప్రోలనృపాల సైన్యపతినా విఖ్యాతవిక్రాంతినా యద్ధైర్యేణ మహాబలేన నిహతో మదిభన్యగుండాధిపః - అను రుద్రసేనాని శాసనమువలనఁ గాటచ మూపతియే గుండాధిపుని వధించినటులఁ దెలియును.

పోయఁబడియున్నది. ఒకవైపు గొప్పశిలాద్వారముసైతము కానవచ్చుచున్నది. ఈకొండలకు మధ్య సిద్ధేశ్వరాలయము మొదలుకొని పద్మాక్షీయాలయమువఱకుఁ గల విశాలప్రదేశమే ప్రోలరాజుకాలములోఁ గోటగా నుండెనని యాస్థలముఁ జూచినఁ దోఁపకమానదు. ప్రోలరాజు జైనమతాభిమాని యనుటకుఁ బద్మాక్షీదేవళపుఁ గొండరాళ్లపైఁ గల జైనవిగ్రహములు నటఁగల శాసనముఁ దోడ్పడఁగలవు. బద్మాక్షీదేవళముముందు సిద్ధేశ్వరాలయముముందుఁ గొలఁది సరోవరములు కానవచ్చుచున్నవి. ఈ సరోవరయుగ్మమధ్యభాగముననే ప్రోలరాజు కోటఁ గట్టియున్నట్టుల నూహింపవచ్చును. ప్రోలరాజు తన జీవితమంతయు మండలేశ్వరుల నెదిరించుటతోఁ గలిపి యాంధ్రసామ్రాజ్యము నొకవిధముగ నిర్మింపఁగలిగెను. ఈవీరునకు రుద్రదేవుఁడు మహాదేవరాయలను నిరువురు కుమారులు కలరు. రుద్రదేవుఁడే వయస్సునఁ బెద్దవాఁడు. మహాదేవరాయల శాసనములు కానరావు. దేవగిరిరాజులతోఁ బోరి గతించినటుల స్థానికచరిత్రమునఁ గానవచ్చును. రుద్రసేనాని రామప్పగుడుల శాసనములో రుద్రదేవునియనంతరము రాజ్య మల్లకల్లోలమై విరోధిరాజులచే నాక్రమింపఁబడినటులఁ దెలియుటచే మహాదేవరాయలు రుద్రదేవుని రాజ్యపాలనముకంటె ముందుగా గతించినటు లూహింపవలయును.

రుద్రదేవ చక్రవర్తి

ఈతఁడు మహాయశూరుడు. యుద్ధక్రియాకౌశలుఁడు. రుద్రదేవుఁడు నిదురించుతల్పిఁ దండ్రియగు ప్రోలరాజెందులకో స్పృశించెనట. విభ్రాంతుఁడై విరోధి యనుకొని రుద్రదేవుఁడు జనకుఁడగు ప్రోలరాజును గత్తితోఁ బొడచి ప్రమాదమునకుఁ బశ్చాత్తాప మొందెననియుఁ బ్రోలరాజా ఖడ్గహతితో మూఁడుదినములు జీవించి కుమారుఁడు నిర్దోషి యనియు నది ప్రమాద మనియుఁ బౌరులకుఁ దెలిపి మరణించెననియు స్థానికచరిత్రలోఁ గలదు. ఇందెంతవఱకు సత్యము కలదో నిర్ణయింప వీలుకాదు. * రుద్రదేవుఁడు పరాక్రమశాలియగు దొమ్మరాజును భంజించెను. పొలవాసదేశాధీశ్వరుఁడు మేళగిదేవుని మేడరాజును వధించెను. వర్ధమానపురసంస్థానాధీశ్వరుఁడు దురాచారుఁడు మాతృసపత్నీపతియగు భీమరాజును రాజ్యమునుండి పాఱఁద్రోలి వెంటనంటితఱిమి వర్ధమానపురమును దహించి తైలపృపతి రాజ్యము నాక్రమించినందులకుఁ బగఁ దీర్చికొనెను. రుద్రదేవుని జీవితములో నాంధ్రసామ్రాజ్యము స్థిరపడెను. అరాతిలోకము నశించి యాత్మరాజ్యము వృద్ధియై బలవంతమై తవరారుటచే రుద్రదేవుఁడే కాకతీయరాజ్యస్థాపనాచార్యుఁ డయ్యెను. తండ్రివలె నీతఁడు జైనమతాభిమాని కాఁడు. పాలకురికి సోమనాథకవి యాతని యాస్థానమునను౦డి యనేకగ్రంథముల రచించి జైనమతనిర్మూలనము సైతము మాప్రభుని యాదరణముచే నొనరించి రాజ్యమునందంతటను వీరశైవమతమును వ్యాపకములోనికిఁ దెచ్చెను. జైనగ్రంథము లీకాలముననే చాలవఱకు నశించియుండును. రుద్రదేవుఁడోరుగంటిలో(ఏకశిలానగరము) ముఖ్యస్థానముగ రాజ్యము బాలించినటులఁ గొందఱు వ్రాసియున్నారు. ♦ హనుమకొండయే రాజధానిగఁ బాలించినటులనితఁడు స్థాపించిన స్వయంభూదేవాలయశాసనమునఁ గలదు. రుద్రదేవుఁడు సమధిగతపంచమహాశబ్దమండలేశ్వర హన్మకొండాపురవరేశ్వర పరమమాహేశ్వర పతిహితచరిత వినయభూషణ శ్రీమహామండలేశ్వరాది బిరుదములు వహించి యప్రతిమానపరాక్రమశాలియై నిర్విరోధిలోకముగ (క్రీ. శ. ౧౧౮౦ మొదలు ౧౧౯౬ వఱకు) రాజ్యమును బరిపాలించెను. రుద్రదేవుఁడు సంస్కృత కర్ణాటాంధ్రభాషలలోఁ బండితుఁడు కవియునై పెక్కుగ్రంథములు రచించెను. విద్యాభూషణబిరుదమును వహించి యితఁడు సంస్కృతమున నాంధ్రమున నీతిసార మను గ్రంథమును రచించి యున్నాఁడు. మఱియు నీతఁడు సరస్వతీవిలాస మను న్యాయశాస్త్రమును చెప్పినటుల సైతము తెలియుచున్నది. రుద్రభూపాలకుఁడు తనపేరుతో ననేకగ్రామములఁ గట్టించుటయే గాక రాజధానియగు హనుమకొండలో నొక గొప్ప దేవాలయమును గట్టించి, వాసుదేవరను రుద్రదేవుని సూర్యదేవుని బ్రతిష్ఠించి ముందొక సహస్రస్తంభమండపమును గట్టించెను. ఈయాలయములోని శిల్పప్రశసి వేనోళ్లఁ బ్రశంసింపఁదగి యున్నది. ఆలయములోని స్తంభములపైనను - ద్వారములపైనను - దీర్చిన చిత్తరువులు విగ్రహములు నిరంతర మాంధ్రుల శిల్పసామర్థ్యము నుద్ఘోషించుచున్నవి. సహస్రస్తంభమండపమునకు నాలయమునకు మధ్య నొక నంది కలదు. దానిపైఁ గల హారములు దానియునికి ఆకారపుబింకము దర్శనీయము. ఇపుడా మండపము ఆలయము పాడుబడినది. చిత్తరువు లన్నియు భిచ్ఛిన్న మొనర్పఁబడినవి. స్మరణీయము లగు నాలయచిహ్నములతోఁ బాటు పూర్వోన్నత్యముఁ దెలుపు నొక దీర్ఘికయు శాసనము నేఁటికి దర్శనీయముగ నున్నవి. రుద్రదేవుని యనంతరము రాజ్యము పరనృపాధీన మయ్యెను. ∮ అప్పుడు రేచర్లగోత్రికుఁడును స్వామిభక్తుఁడును సేనానాయకుఁడు నగు రుద్రసేనాని విరోధిబృందమును జక్కాడి పరనృపహస్తగత మైన రాజ్యలక్ష్మిని బంధోన్ముక్తురాలినిగ నొనరించి రాజభక్తిని ప్రకటించెను. పిమ్మట గణపతిదేవుని, బిత్రురాజ్యమున కభిషిక్తునిగావించి కాకతీయరాజ్యస్థాపనాచార్య బిరుదము వహించెను. ఈ యంశమంతయుఁ గ్రీ.శ. ౧౨౧౩ స్థాపింపఁబడినరుద్ర

---

* రుద్రదేవునిఁ బ్రతాపరుద్రుఁడని వ్యవహరించుట యిప్పటి చరిత్రకారుల కలవాటుగ నున్నది. కాని శాసనములలో నా నామము కానరాదు.

♦ రక్తస్రోతసి రుద్రదేవజయినో రుద్యత్కబంధాప్లవాః తస్యాస్తే నుమకొండ నామనగరీ శ్రీరాజధానీవ యః

రుద్రదేవరాజుల విజయరాజ్య ముత్తరోత్తరాభిప్రవర్ధమాన మాచంద్రార్కతారముగా అన్మకొండపట్టణమునందు సుఖసంకథా వినోదంబున రాజ్యముఁ జేయుచు [చూ. హనుమకొండశాసనము]

∮ గ్రంథాలయసర్వస్వము మూఁడవసంపుటము [illegible]భాగములోని రుద్రసేనానిచరిత్రమున నియంతిముఁ దెల్పు రామప్పగుడులవద్ద గల శాసన ముదాహరింపఁబడి యున్నది.

సేనాని శాసనమునఁ గలదు. విస్తరమందుఁ జూడఁదగును. ఈ ప్రభుభక్తి పరాయణుని సదా గణపతిదేవ చక్రవర్తి సాదరమునఁ దిలకించియుండును కావుననే నాంధ్రలోకమున కంతటి కమూల్యభూషణ మనఁదగు రామప్పగుడులు సాగరమునకుఁ దీసి పోని తటాకము నెల కొల్పి రుద్రసేనాని కీర్తిశేషుఁడయ్యెను. రుద్రదేవ చక్రవర్తి కాలములోఁ గాకతీయసామ్రాజ్యమునకుఁ దూర్పున సముద్రము దక్షిణమున శ్రీశైలము పశ్చిమమునఁ గటకము ఉత్తరమున మాల్యవంతము సరిహద్దులుగా నున్నటులఁ జెప్పఁబడెను.

గణపతిదేవ చక్రవర్తి

ఓరుగల్లుకోట రుద్రదేవుని యనంతరము గణపతిదేవుఁడు కట్టించి యట రాజధాని నేర్పఱచియుండును. పెదతండ్రి యగు రుద్రదేవుఁడు స్థాపించిన వడ్డెపల్లి వినాయక దేవరగుడి అయ్యనవోలు మైలారుదేవరగుడి హనుమకొండలోని పూర్వోక్త దేవాలయము గణపతిదేవుని కాలమున మిగుల నభివృద్ధిలోనికి వచ్చెను. రుద్రసేనాని గణపతిదేవుని రాజ్యకాలమున నాలయము స్థాపించియుండుటచేఁ దండ్రితరువాత గణపతిదేవుని సమ్ముఖమున సైతము సేనానిగ నున్నటు లూహింపవచ్చును. ఇటులే రుద్రదేవునిచెంత గణపతిదేవుని చెంత నేక కాలమున నున్నవారిలో సామిరెడ్డియును సేనానియొకఁడు సైతము కలఁడు. గణపతిదేవుని పాండిత్యాదికములు తెలిసికొను నాధారములు లభించుట లేదు. కాని యుభయకవిమిత్రుఁ డగు తిక్కన సోమయాజి యీతనిసమ్ముఖమునకు వచ్చి సత్కృతుఁడై తన భారతమును వినిపించి జైనబౌద్ధమతముల నోడించి యేగినటుల ప్రతాపచరిత్రమునను సిద్ధేశ్వరచరిత్రమునను గలదు. గణపతిదేవుని నామముతోఁ గట్టఁబడిన గణపవరముల సంఖ్యకు గణపురముల సంఖ్యకు మితి లేదు. ఇతనియొద్ద శివదేవయ్య మంత్రిగ నుండెననియు బండితారాధ్యులవలన శైవమతదీక్ష గ్రహించె ననియుఁ బ్రతాపచరిత్రమునఁ గలదు. శైవగురు పరంపరలోని విశ్వేశ్వరశివదేశికు లితఁడే యని కొందఱ యభిప్రాయము. పితృవధాకారకు లగు దేవగిరి రాజులతోఁ దఱుచుగ నీతఁడు సంగ్రామములు జరిపి విజయము గడించుచు వచ్చెను. సముద్రముతోఁ బోల్పఁదగు తటాకములు పెక్కులు నిర్మించి భూమిని సస్యవతినొనరించి ప్రజారంజకుఁ డగుటయే గాక పరిమితిగ సముద్రవ్యాపారమునకుఁ బన్నులు విధించి గణపతిదేవుఁడు సముద్రవ్యాపారము నభివృద్ధిలోనికిఁ దెచ్చెను. గణపతిదేవుని కాలమున రాజ్యము మిగుల నభివృద్ధిలోనికి వచ్చెను. మండలేశ్వరు లందఱు సామంతులైరి. పూర్వమునుండి హస్తగత మగుచుఁ దొలఁగుచు నున్న కాంచీరాజ్యమును పాలించుటకొక ప్రతినిధిని కొలఁదిబలముతో నుంచి పాండ్యరాజులఁ దఱిమివేసెను. శ్రీశైలప్రాంతమునకుఁ గొణిదెనప్రాంతమునకు వేఁగినాటికి నల్లగొండప్రాంతములకుఁ ప్రత్యేకప్రత్యేకప్రతినిధుల నుచితమగు బలముతో నియోగించి మండలేశ్వరుల నందఱను సామంతులనుగఁ బాదపద్మోపజీవులనుగ నొనరించి యీ రాజచంద్రుఁ డోరుగల్లులో (ఏకశిలానగరమున) రాజధాని స్థాపించి ప్రతిష్ఠ గడించెను. సాధారణముగ నాంధ్రదేశమునఁ బూర్వము స్వతంత్రము ననుభవించిన రాజు లందఱు సామంతులై మానప్రాణములఁ గాపాడికొని సురక్షితులై జీవించిరి. గంగయసాహిణి, శివదేవయ్య సామంతభోజుఁడు చాండసేనాని సామిరెడ్డి లోనగు నాంధ్రవీరులు గణపతిదేవుని ధర్మపరిపాలనమునకు సర్వవిధములఁ దోడుపడి కాకతీయసామ్రాజ్యభారవాహకులై ప్రతిష్ఠ గడించిరి. గణపతిదేవుడు ధర్మాత్ముఁడు. ఈతని శాసనము లాంధ్రదేశమునం దంతటను గానవచ్చుచున్నవి. గణపతిదేవుని రాజ్యకాలము క్రీ. శ. ౧౧౯౯ మొదలు ౧౨౬౦ వఱ కని చరిత్రకారు లభిప్రాయపడియున్నారు. గణపతి దేవునకుఁ బుత్రసంతాన మున్నట్లు తెలియదు. ఇతనియనంతరము రుద్రమదేవి రాజ్యమునకు వచ్చెను.

రుద్రమదేవి రాజ్ఞి

ఈయమ గణపతిదేవుని యనంతర మాంధ్ర సామ్రాజ్యమును మహోత్తరముగఁ బరిపాలించెను. గణపతిదేవుని కీయమ భార్యయని స్థానిక చరిత్రములయందును జరిత్రలయందుఁ గలదు. కాని కుమార్తె యనుటకే ప్రబలాధారములు కానవచ్చుచున్నవి * కావునఁ గుమార్తె యని విశ్వసింపవచ్చును. మాయూహకనుగుణములగు శ్లోకములు కలవు. కాని వ్యాఖ్యాత రుద్రమదేవిని భార్యగనే వ్యవహరించెను. ఈయభిప్రాయ భేదములకు హేతువు విచారణీయము. రుద్రమదేవి స్వయముగ స్థాపించిన శాసనము లభించు వఱకు నామావశిష్టమైయున్న భార్యయను వాదము సంపూర్ణముగ నంగీకరింపఁజాల దనుట యథార్థము. రుద్రమదేవి పరాక్రమశాలిని తన వ్యవహారములను రుద్రదేవుఁడను నామముతో జరుపుచు విరోధులకు భయంకరముగ సామ్రాజ్యము నీయమ పాలింపసాగెను. దేవగిరి యాదవరాజులు దిగఁబడి మహాసైన్యముతో నేకశిలానగరమును ముట్టడింపఁ జనుదెంచి పక్షముదినములు ఘోరయుద్ధమును గావించి పరాభూతులై పాఱిపోవుచుండ రుద్రమదేవిసైన్య మాబలమును దఱుముచు మూఁడులక్షలపదాతులను లక్షగుఱ్ఱంబులను బట్టి, దేవగిరిసమీపంబున కేగి, కోటిద్రవ్యంబు లపరాధంబుగ దీసికొనినట్లును రుద్రమదేవి యచట జయస్తంభము స్థాపించినట్లును స్థానికచరిత్రమునఁ గలదు. రుద్రమదేవి తనకొమార్తె యగు ముమ్మడమ్మకు సత్సంతానముఁ బ్రసాదింపఁ గాకతమ్మవద్దకు వడ్డెపల్లిసిద్ధివినాయకుని సన్నిధికి మొగిలిచర్ల యేకవీరాదేవి సమ్ముఖమునకు అయినవోలు మైలారుదేవిచెంతకుఁ బోవుటకుఁ బురంబు వెడల, సవతిపుత్రు లగు హరిహరదేవుఁడు మురారిదేవుఁడు బలోపేతులై యేకశిలానగరముఁ బ్రవేశించి గోనులు కాచి రుద్రమదేవిని యామె

* (1) జాతా తస్య పయోనిధే రివరమా శ్రీరుద్రదేవీ సుతా [కొలను పాక శాసనము.] (2) రుద్రదేవీ సముదభూత్కారుణ్యా త్సర్వభూభృతాం [మల్కాపురము శాసనము.] (3) పిత ర్యుపరతే తద్వ దరక్షదఖిలాం క్షితిం శ్రీ వీరరుద్రదేవీ దుహితా మహితా గుణైః.

[అని తల్లికలువచేఱు శాసనము]

పుత్త్రిని పరిజనంబును బురిలోనికి రాకుండ నిరోధింపఁ గార్యము మిగిలెనని సామోపాయముతోఁ గోటలోఁ బ్రవేశించి సమయానుసారముగ రుద్రమదేవి వారలను బలసహితముగా మట్టుపెట్టి సామ్రాజ్యమును రక్షించి తన రాజ్యపరిపాలనకౌశలము ప్రచురించి శాశ్వతప్రతిష్ఠఁగడించెను. ఈయమ రాజ్యకాలము క్రీ. శ. ౧౨౬౧-౧౨౯౧ వఱకని చరిత్రకారులు నిర్ణయించి యున్నారు. పలువురు రాజులు రుద్రమదేవి పరిపాలనమునఁ దిరుగఁబడి పరాభూతులై శాంతిగమించినటుల చరిత్రమునఁగలదు. గణపతిదేవుని కాలమునం దున్న యాంధ్రసామ్రాజ్యమును జెక్కుఁజెదరనీయక కాపాడుటయే గాక రుద్రమదేవి ధనము మిగుల వెచ్చించి యేకశిలానగరపుఁ గోటను మిక్కిలి యభివృద్ధిపఱిచెను. రుద్రమదేవికిఁ బుత్త్రసంతానము లేదు. ఈయమ భర్త యేమండలాధీశ్వరుఁడో తెలియదు. ఇట్లు కొలఁదికాలము రాజ్యము పాలింప, రుద్రమదేవి రాజ్యభారము వహించు తేజము పుత్త్రియగు ముమ్మడమ్మగర్భమున నభివృద్ధి నొందసాగెను. శ్రీ ప్రతాపరుద్ర దేవచక్రవర్తి జనించెను. రుద్రమదేవి పుత్త్రికచే నోమించిన వ్రతము లన్నియు ఫలించెను. తన తండ్రినాటనుండియు మంత్రియై దేశికుఁడై యున్న శివదేవయ్యచే నాశిశువునకు రక్షాగ్ధము విభూతిఁ బెట్టించి నామకరణము చేయించి రుద్రమదేవి శిశుసంరక్షణమున నప్రమత్తురాలై ప్రవర్తింపసాగెను. * యుక్తవయస్సు వచ్చిన పిమ్మట మంత్రి సామంత దండనాయకాదుల యభిప్రాయానుసారముగఁ బ్రతాపరుద్రచక్రవర్తి నొక శుభముహూర్తమునఁ బుత్త్రునిగా స్వీకరించెను. పిమ్మట నొక యల్పకాలమున నా రుద్రమదేవీరాజ్ఞి ప్రతాపరుద్రచక్రవర్తి కాత్మీయసామ్రాజ్యమును బట్టాభిషేకముఁ గావించి కృతార్థురా లయ్యెను.

శ్రీ ప్రతాపరుద్ర చక్రవర్తి

◆ రుద్రమదేవి మనుమనికిఁ బట్టాభిషేకము గావించినదాదిగ నతనిఁ బుత్త్రునిగ వ్యవహరించినట్లును అతఁడు రుద్రమదేవిని తండ్రిగ భావించినటులను దెలియుచున్నది. ప్రతాపరుద్రదేవచక్రవర్తికాలములో దేశమునకు భాగ్యపు సుదినములు వచ్చెను. ఆంధ్రసామ్రాజ్యము, ద్రవిడదేశమును ఓఢ్రదేశమును కర్ణాటదేశమును మహారాష్ట్రదేశమును దన ఛత్త్రచ్ఛాయక్రిందికిఁ జేర్చుకొని ధర్మబద్ధముగఁ బవిత్రము క్షాత్త్రవంతము నగు నాంధ్రతేజముచే వివిధాభిరామముగ నేలసాగెను. ఆ కాలమువారు ప్రతాపరుద్రుని సాక్షాత్తు రుద్రాంశముగ భావించి దైవమని పూజింపసాగిరి. § ఈభక్తి ప్రపత్తులలో మగ్నులై ప్రతాపరుద్రునకు నొసట వేఱొక కన్నుఁగల దనియుఁ దానఁజేసి ముక్కంటి యనునామము సైత మాయన వహించె ననుటయుఁ దండకవితలలోఁ గాననగును. ప్రతాపరుద్ర చక్రవర్తిజీవితకాలములోఁ జాలభాగము శాంతముగ గడచెను. రాజ్యములోని భాగము లన్నింటిని సీమలుగ విభజించి తత్కాలోచితములగు పేళ్ళఁ బెట్టి ప్రతాపరుద్రదేవుఁడు క్రొత్తనాయకులను నియోగించి వారలకు సర్వాధికారము నొసంగి రాజ్యమునంతయు శాంతిమంత మొనరించెను. తొల్లి గణపతిదేవచక్రవర్తి యిట్టి పరిపాలనముఁ గావించెఁగాని యందుఁ గొన్ని మార్పు లావశ్యకములగుటచే బ్రతాపరుద్రుఁ డనేకవిధముల సంస్కరించి నూతనమార్గములఁ గనిపెట్టెను. త్రిపురాంతకాంబ దేవాదిమండలేశ్వరు లపుడపుడు తిరుగఁబడుచు వచ్చినను బ్రతాపరుద్రచక్రవర్తి తాను స్వయముగ సంగ్రామమునకు వెడలక సైన్యముచే శాంతిని స్థాపింపసాగెను. ప్రతాపరుద్రచక్రవర్తి ధర్మస్వరూపుఁడని ఖండఖండములయందుఁ బ్రతిష్ఠఁ జాటఁబడెను. ఆంధ్రసామ్రాజ్యము సామాన్యజనుఁడు మొదలు చక్రవర్తివఱకు నాదర్శప్రాయముగ నుండెను. పూర్వము స్వతంత్రులుగ నున్న దేశాధీశ్వరులు సామంతులై ప్రతాపరుద్రచక్రవర్తికి లోఁబడి యభిమానమును గాపాడికొనవలసిన యావశ్యకము తటస్థించెను. కాని ప్రతాపరుద్రుఁ డేమఱక వేఁగులచే రాజకీయతంత్రముల నెఱుఁగుచు నాంధ్రసామ్రాజ్యమును వేయి కన్నులతోఁ గాంచుచు జీవితసర్వస్వమును వెచ్చించి యెట్టి కల్లోలములు జరుగకుండ జాగరూకుఁడై మెలఁగసాగెను. కాకతీయచక్రవర్తులకు దేవగిరిరాజులకుఁ జిరకాలమునుండి ద్వేషము కలదు. పలుమాఱు కాకతీయచక్రవర్తుల నెదిరింపఁ గృతప్రయత్నులై దేవగిరిరాజు లపజయమును నార్జించి మిగుల నష్టపడిరి. ఆక్రోధాగ్ని-అద్వేషవిద్యుత్తు - ప్రతాపరుద్రచక్రవర్తికాలమున సైత మంతరింపలేదు. (*) దేవగిరిరాజులు ప్రతాపునికాలములో సైతము గోదావరి దాఁటి యాంధ్రసామ్రాజ్యముపైఁబడి పరాభూతులైనటులఁ దెలియుచున్నది. ఆంధ్రసామ్రాజ్యము శాశ్వతముగ నంతకాలమేని నిలుచుటకుఁ ద్రవ్యాని పరిఘగ నున్న గౌతమీస్రవంతియే కారణ మనుట నిజము. ఆంధ్రనగరసైన్యము గోదావరికూలమును గాచియుండి సామ్రాజ్యక్షేమము సంతరింపసాగెను. ఆంధ్రసామ్రాజ్య మెంత దుర్భేద్యముగ శత్రుజనాగమ్యముగ నుండెనో ప్రకృతకాలమున జీర్ణమైయున్న యాకోట దర్శించినచో పాఠకసోదరుల కుద్యోతకము కాఁగలదు.

---

*స్వీకృతే పుత్త్రభావేన దౌహిత్త్రే ప్రాజ్యమాజ్ఞయా అస్మిన్నిధేహిః ధారేయే గుర్వీ ముర్వీభరాం ... [ప్రతాపరుద్రయశోభూషణము]

◆ యస్యాః కాకతివంశమౌక్తికమణి శ్రీరుద్రదేవ స్సుత స్తస్యాః కిం కథయామ వైభవ మతః శ్రీరుద్రదేవ్యాః పరం [మాల్కాపురము శాస.]
రాజ్ఞా క్షత్త్రియమౌళిమండనమణే స్తాతస్య సానుగ్రహా [ప్రతాపరుద్రయశోభూషణము.]

§ చూ. కొండవీటి సామ్రాజ్యములోని కాకతీయచరిత్రము.

(*) శ్లో. రే రే సేవణ కః స్తవాయ మనిశం పూర్వో ద్యగర్వో మహాన్? ఉత్తీర్ణా కిల యేన గౌతమనదీ ప్రాప్తో౽పి మృత్యోర్ముఖం ఏషా కాకతివీరరుద్ర ఇతి కిం నాశ్రావి సప్తాక్షరీ ప్రత్యుభ్యస్త్వలిపతః పార్థివ మహాభూతగ్రహోచ్చాటనీ. [ప్రతాపరుద్రయశోభూషణము]

* ఆంధ్రసామ్రాజ్యమున నాకాలమున వచ్చెడి రాబడికి మేర లేదు. ఆదాయము వ్యయము స్థానికచరిత్రమున వ్రాయఁబడియున్నది. ఇందతిశయోక్తి యున్నటుల నూహింపఁజాలము.

చాళుక్యరాజుల ముఖ్యస్థానమగు కల్యాణపురిపైకి రామేశ్వర ప్రాంతమునకు విజయయాత్ర కేగి కానుకలతో వెనుకకు మరలుటయే గాక ప్రతాపరుద్ర చక్రవర్తి మళయాళదేశ మేలు మరుందాదేవిని సౌరాష్ట్రదేశాధీశ్వరులను గెల్చి ఢిల్లీపైకి దాడివెడలి సులతాను నొసంగిన కానుకలతోఁ గరుణించి వెనుకకు మరలెనఁట. ఈచక్రవర్తి కాలములో శ్రీశైలము కాళేశ్వరము త్రిపురాంతకము లోనగు చోటులఁ గల దేవాలయము లమితవైభవముతో నలరారెను. హతశేష మగు జైనమతము సైతము చాలవఱ కితనికాలముననే నశించెను. కొలనుపాక, వేములవాడ, హనుమకొండ, లోనగుచోటుల గల జైన దేవళము లన్నియు మార్చి, వానిని పాలించు జైనులఁ దొలంగించి శైవుల యధీనముఁ జేసి క్షేత్రమాహాత్మ్యములు సృజించినది సైత మీకాలముననే యని యూహింపఁ బెక్కు లాధారములు కానవచ్చుచున్నవి. రాజ్యమునందంతట నాకాలమున ప్రభుని యాదరణముచే శైవమతమునకే ముఖ్యస్థానము లభించె ననుట సత్యము.

† ప్రతాపరుద్రచక్రవర్తి మిగుల సుందరాకారుఁడు. వివిధాలంకారభూషిత మగు నేనుఁగుపై నెక్కి యాంధ్రనగరరాజవీధులలో విహరించుచుఁ బ్రజలకు దర్శనభాగ్య మొసంగుచుండెను. రసికతాప్రచురణమునకుఁ గాఁబోలు నితనికి వేశ్యాసంపర్క మున్నటుల గ్రంథాంతరములలో వ్రాసిరి. కొలఁదిలోపములఁ బాటిసేయరాదుగాన ప్రతాపరుద్రచక్రవర్తి ధర్మప్రభు వనుటలో నెట్టి సంశయము లేదు. ఈరాజన్యుఁడు తనపేరుతో నేకశిలానగరమున కీశాన్యమునఁ బ్రతాపగిరి యను నొక దుర్గముఁ గట్టించెను. రెండువేలయోడల నిర్మించి ద్వీపాంతరములనుండి వస్తుసామగ్రిఁ దెప్పించుచు సముద్ర వ్యాపారమును మిగుల నభివృద్ధిలోనికి దెచ్చెను. ప్రతాపరుద్ర యశోభూషణముఁ జూడ చక్రవర్తి విలాసపురుషుఁ డనియు స్వైర విహారప్రియుఁ డనియు నూహింప నవకాశము కలుగును. ఇతఁడు ప్రతిష్ఠించిన దేవాలయములు చేసిన ధర్మములు లెక్కయిడరానివి. ఆంధ్రవాఙ్మయమున నీయనకాలమున నూతనవికాసము కలిగె ననుట సహజోక్తియే. ఈప్రభుని యాస్థానమున నూటయేబదియుండి బంగారు పల్లకి యెక్కు సంస్థానమునకు వచ్చు నుత్తమవిద్వాంసులు, సకలకథా ప్రవీణులగు పరిహాసపు లెనిమిదిమందియు, నూర్గురు వేదవేదాంగ పారీణులు, ఇన్నూరుగురు కవీశ్వరులు కలరు. భాస్కరరామాయణములో గొంతభాగము వ్రాసిన మల్లికార్జున భట్టొకఁ డాయాస్థానమున మిగుల గౌరవము నంది, రాజ్యతంత్రములలోఁ గూడ పాలు గొనెను. ఇతఁడు నిరోష్ఠ్యరామాయణమును సంస్కృతమున రచించినటుల స్థానికచరిత్రమునఁ గాననగును. ప్రతాపదేవుని యాస్థానకవులలో విద్యానాథుఁ డగ్రగణ్యుఁడు. ఈయన రచించిన యలంకారగ్రంథము సుప్రసిద్ధమగు ప్రభుకంఠప్రఖ్యాతి వేయువిధముల సాటుచున్నది. మఱియు నీ చక్రవర్తి యావలంబనములో నుండియే సాహిణిమారన భాస్కరరామాయణము, గన్నయసేనాని మార్కండేయపురాణము నంకితమొంది యాంధ్రవాఙ్మయము నలంకరించిరి. రుద్రదేవుఁ డను నొకకవి సంస్కృత కర్ణాటభాషలలోఁ గొన్ని గ్రంథముల రచించెను. ప్రధానమంత్రి యగు శివదేవయ్య శివతత్త్వరసాయన మను నొక యుత్తమకావ్యము నాంధ్రవాఙ్మయమున రచించెను. ఇటులే యాకాలమున ననేకగ్రంథములు రచింపఁబడియుండవచ్చును. నిజామురాష్ట్రమున సమగ్రముగ గ్రంథములఁ బరిశీలించిన నెన్ని యమూల్యగ్రంథనామములు కవినామములు వెలువడునో! ఆంధ్రనగరాధ్యక్షుఁ డగు ప్రతాపరుద్రుని జీవిత మీకారణముచే నాంధ్రవాఙ్మయమునకు భూషణముగ నున్నది.

సమాప్తి

కాకతీయ ప్రతాపరుద్రచక్రవర్తి ఆంధ్రసామ్రాజ్యమును పాలించు కాలమున ఢిల్లీసామ్రాజ్యమున కల్లాయుద్దీను రాజైయుండెను. త్రిలింగసామ్రాజ్యమును హరించి ప్రతాపరుద్రుని తనకు సామంతుని జేసికొనఁదలంచి యతఁడు చాల ప్రయత్నింపసాగెను. దేవగిరిదుర్గమంతకుమున్నే మహమ్మదీయహస్తగతమై యుండుటచేతను ఈ దుస్తంత్రమున దేవగిరిరాజులు భాగస్వాములై యుండుటవలనను అల్లాయుద్దీనుదృష్టి-దురదృష్టదేవతచేత నావరింపఁబడిన నాంధ్రసామ్రాజ్యముపై ద్వరలో ప్రసరించెను. "మలిక్ కాపూరు" అనువానితో నుచిత

* కటకవల్లభుండు లోనుగాఁగల చిల్లరరాజులు ప్రతివర్షంబును ఇచ్చు నప్పనంబులు ఇరువై నాల్గుకోట్లు. తనభూమి పాలితంబై రాజ్యంబువలన వచ్చు ధనంబు ఇరవైకోట్లు. అగ్రహారంబులు బ్రాహ్మణులకుఁ జెల్లుచుండెడివి నాల్గువేలు. దేవతావైభవంబులకు రెండువేల గ్రామంబులు, ఇదిగాక తన భాండారమునకు వచ్చునట్టు నాల్గుకోట్లు. (వ్యయము) ప్రతివర్షంబు తులాపురుషంబులకు మూఁడుకోట్ల యేబది లక్షలు. నిత్యవైభవంబునకు పరిమళగంధ కర్పూర కాశ్మీర జవాజి పరిమళంబులకు పంక్తిభోజనంబులకు నగరిదీపాలకును నానాదేశముల నుండి వచ్చు విద్యార్థులకును బంచిపెట్టిన ద్రవ్యంబు ప్రతివర్షంబును మూఁడుకోట్ల అరవయిలక్షల యిరువయివేలు. నగరుగాచు నిశ్శంకవల్లభునకు జీతము ప్రతివర్షంబును భటసహితంబుగా ఎనభైయెనిమిదిలక్షుల యిరువదివేలు. అన్నసత్రంబుల గణుతి ఒక్కొక్క సత్రంబునకు వేయింటి చొప్పున నూరుసత్రంబులు ద్విజులకు ఏడాదికి మూఁడుకోట్ల యెనుబదిలక్షలు. రాజమదగజంబులకును ఉత్తమాశ్వంబులకును జీతంబులవారికి రెండుకోట్ల యెనుబదిలక్షలు. ఏకశిలానగరంబున గల దేవతావైభవంబున కొక్కకోటి. రాజగృహంబులు కట్టే పనులవారికి ప్రతివర్షంబున నొకకోటియు వారణాసి విశ్వేశ్వరునకు శ్రీశైలమల్లికార్జునునకు కాళహస్తీశ్వరునకు రామేశ్వరము రామేశ్వరునకు నాసికాత్ర్యంబకేశ్వరునకు అరుణాచలేశ్వరునకు కొలిపాకసోమేశ్వరునకు ఏకవీరేశ్వరునకు వేములవాడరాజేశ్వరునకు కాళహస్తిముక్తీశ్వరునకు గోకర్ణేశ్వరునకు వీరుమొదలైన యీశ్వరస్థానంబులకును శ్రీరంగనాయకులు కంచివరదరాజులు శ్రీవేంకటేశ్వరులు మంగళగిరినృసింహస్వామి సింహాచలం ఆదివరాహమూర్తి ... భద్రాచలం శ్రీరాములకును ... ప్రతివర్షంబు మూఁడుకోట్లు. తన భండారమునకు మూఁడుకోట్లు చెల్లుచుండె. [ప్రతాపచరిత్రము]

† శ్లో. వీరరుద్ర మధిరూఢసింధురం ద్రష్టు మంధ్రనగరీపురంధ్రయః కుర్వతే రచితచంక్రియా త్వరా స్తుంగసద్మశిఖరాధిరోహణం. [ప్రతాపరుద్ర యశోభూషణము.]

ప్రతాపరుద్రధరణీశోపాత్త సామ్రాజ్యవిద్యోపాధ్యాయి నెఱుంగవయ్యెదవు మాచల్దేవి వారాంగనన్. [క్రీడాభిరామము]

మగు బలమునొసంగి యాంధ్రసామ్రాజ్యము ముట్టడింపు మని అల్లా ఉద్దీను పంపెను. మలికాఫూరు రెండుమాఱు లాంధ్రసామ్రాజ్యము పైకి సంగ్రామమునకు వచ్చి పలాయన మొనరించెను. మూఁడవ మారాంధ్రసామ్రాజ్యము విజయదూరము కానున్నటులఁ బ్రతాప రుద్రునకు దోఁచుటచే మిక్కుటముగ మలిక్‌కాఫూరునకు రొక్క మొసంగి సంధినొనరించెను. మహమ్మదీయబలములు వెనుక కేగెను. ప్రతాపరుద్రచక్రవర్తి తీర్థయాత్రలతో రాజ్యమభివృద్ధి నొనర్చు టతోఁ గాలము గడుపసాగెను గాని మహమ్మదీయు లెన్నటికేని రాజ్యచ్యుతుని గావింతు రను నూహి జనింపదయ్యెను. దురదృష్టదేవత నెత్తిపైఁ గూర్చుండి తాండవమాడుచుండ యుక్తాయుక్తపరిశీలన మెక్కడనుండి వచ్చును. ఢిల్లీలోని మహమ్మదీయరాజ్యమున నంతలో శాంతి నశించెను. చక్రవర్తియగు నల్లాఉద్దీనును జంపి మలిక్ కాఫూరు ప్రభు వయ్యెను. ప్రభుద్రోహి యగు మలిక్ కాఫూరును ప్రజలు వధించిరి. తరువాత ముబారక్ రాజ్యమునకు వచ్చెను. వానిని జంపి ఖుస్రూ రాజ్యమునకు వచ్చెను. వానిని వధించి గజిబేగ్ తుఘలఖ్ రాజ్యమునకు వచ్చెను. ఇతనికే గ్యాసుద్దీ నందురు. ఇతఁడు స్థిరపడి యాంధ్రసామ్రాజ్యము పైకి దృష్టి ప్రసరింపఁజేసెను. ముఖ్య సేనానాయకులతో నమిత మగు బలముతో నలూఫుఖానను వానిని నితఁ డాంధ్రసామ్రాజ్యముపైకిఁ బంపెను. ప్రతాపరుద్రసైన్యమునకు మహమ్మదీయసైన్యమునకును ఘోరసంగ్రామము జరిగెను. ఆంధ్ర రక్తము మహమ్మదీయరక్తము సమముగఁ బ్రవహించెను. మారణ కాలముతలంపునకు వచ్చెను. ఎంత బల మున్న నేమి? బహిరంగస్థల ములలోనిరాధారముగ నున్న యవనసైన్యము ఏడుకోటలమధ్య సురక్షి తమై యున్న యాంధ్రసైన్యముతోఁ బోరిపోరి విజయము గడింపఁ జాలక వెనుకడుగు వేయసాగెను. ఆంధ్రసైన్యము యవనదళమును గోదావరివఱకుఁ దఱిమి వెనుకకు మఱలెను. మహమ్మదీయు లేడు మాఱు లేక శిలానగరమును ముట్టడించి రని స్థానికచరిత్రమున గలదు గాని చరిత్రమున నాల్గుమాఱు లనియే కలదు. మహమ్మదీయసైన్యము నాల్గువంతులు నష్టపడి డిల్లీకిఁ జేరెను. ఆంధ్రసైన్యము తెఱపిలేని సంగ్రామములవలన విజయయాత్రలవలనను జాలవఱకు బలవిహీనమయ్యెను. ప్రతాపరుద్రచక్రవర్తి తనసైన్యపరాక్రమములకు హర్షించి బహూకరించి కొలఁది కాలమువఱ కెట్టి విప్లవము లుండవని విశ్రాంతి నొసంగెను. అలూఫుఖాను హతశేష మగు సైన్యము డిల్లీ కేగి పరాభవము నెఱింగింప మిగుల నాగ్రహించి బలము నంతయుఁ గొనిపోయి యేని యాంధ్రసామ్రాజ్యము రూపుమాపు మని సులతా నాజ్ఞ నొసంగెను. విధిలేక విశ్రాంతినైనఁ దీసికొనక, వెంటనే అలూఫుఖాను పూర్వముకంటె నెక్కుడు బలముతో నాకస్మికముగ నాంధ్రసామ్రాజ్యమును ముట్టడించెను. ప్రతాపరుద్రచక్రవర్తి విశ్రాంతిగొనుచున్న సైనికుల సమావేశపఱచి రణోన్ముఖులను గావించెను. కోటబైట మహమ్మదీయులఁలోన నాంధ్రులు నిలచి ఘోరముగఁ బోరాడిరి. ప్రతాపరుద్రున కనేకములు యపశకునములు స్ఫురించెను. ఆంధ్రసామ్రాజ్య మంతమొందినటులే భావించి అన్నమరాజు వీరపాండ్యరాజు తేరాల బబ్బారెడ్డి నరపతిరాయలు లోనగు యోధాగ్రేసరులకు సైన్యాధిపత్య మొసంగి గజారూఢుఁడై ప్రతాపరుద్రచక్రవర్తియు సంగ్రామరంగ మలంకరించెను. రణము కోట కన్ని ప్రక్కల ఘోరముగ భయంకరముగ జరుగసాగెను. అన్నమదేవుఁడు వీరపాండ్యరాజు బబ్బారెడ్డి నలపతిరాయలు సమానముగఁ దురుష్కసైన్యమును బ్రతిఘటించి యప్రమత్తులై రణము చేయింపసాగిరి. అంతలో నాకస్మికముగ సంగ్రామమునకు సైనికుల నియోజించు ప్రతాపరుద్రదేవుని ఉలూఫుఖాను బంధించి శిబిరమునకుఁ గొనిపోయి యటనున్న నేమి యాపద వచ్చునో యని యాత్మసంరక్షణమునకు వలయు బలముఁ జేకొని నాఁటిరాత్రినుండియే ఢిల్లీకిఁ బ్రయాణమయ్యెను. ఆంధ్రసామ్రాజ్యమునఁ జక్రవర్తి పట్టువడె నను వార్త వ్యాపించెను. జనులందఱు హాహాకారములు చేయసాగిరి. సేనానాయకులు సంగ్రామరంగము వదలి ప్రతాపరుద్రుని గొనిపోవు మహమ్మదీయుసైన్యము వెంటఁబడి పదిరెండామడలదూరమున నున్న రామగిరి యొద్ద మహత్తరముగ నెదిరించిరి. ఉభయదళంబుల కట మఱల ఘోరసమరము జరిగెను. ఈ సంకులసమరసమయమున విజయవార్త ముందుగ ఢిల్లీశ్వరునకుఁ దెలియనంపి ఉలూఫుఖాను కొలఁదిబలముతోఁ బ్రతాపరుద్రుని కిఁ బంపివేసెను. ఆంధ్రవీరు లందఱు మహమ్మదీయబలమును నిర్మూలనముఁ గావించి వెదుకగా చక్రవర్తి కానరాఁ డయ్యెను. ఆంధ్రవీరు లిట్లు ప్రతాపరుద్రసంరక్షణమున కేగుటఁ జూచి కోటను జుట్టియున్న యవనసైన్యము నిరాతంకముగ నేకశిలానగరమునఁ బ్రవేశించి రాజగృహముల విపణులఁ దోఁచి, రాజమందిరముల నాలయముల రూపుమాపి, ఢిల్లీపురాభిముఖులై వెడలిపోయిరి. ఢిల్లీనవాబు ప్రతాపరుద్రుఁడు పట్టువడె నని విని మిగులసంతోషించి రాజ్యమున నుత్సవములఁ జేయించి యాతని చెఱసాలలో నుంచి ఆంధ్రసామ్రాజ్యము తనహస్తగతముఁ గావించికొనెను. * ఇంతతో నాంధ్రసామ్రాజ్య మంతరించెను.

ఆంధ్రసామ్రాజ్య మవిచ్ఛిన్నముగ రెండువందల సంవత్సరము లేక ధాటి నభివృద్ధి నొంది యంతరించెను. ప్రాచీనాకారమును దలపింపఁ జేయుచు నాంధ్రవీరపవిత్రక్షాత్రరక్తముచేఁ బూతమైన యా యేకశిలాపురనగరము ఓరుగల్లను పేరున నాంధ్రజనుల యశ్రుతర్పణములతోఁ దృప్తినొందుచు నేఁటికినిఁ గానవచ్చుచున్నది. సోదరా! నీ వాంధ్రుఁడవు. నీ వాఙ్మయ మాంధ్రము. నీ దేహమునఁ బ్రవహించున దాంధ్రరక్తము. ఒక్కమాఱు నామావశిష్టమై యున్న నాంధ్రనగరమును స్మరించి సందర్శించి, కృతార్థుఁడవు కాఁగూడదా?

ఉ. "కాకతిరాజ్యవైభవ వికాసము సర్వము శూన్యమయ్యె భా
వాకలితంబు లయ్యె భవదంచితభోగ సమృద్ధులెల్ల నీ
ప్రాకటపూర్వభాగ్యపరిపాటిఁ దలంచిన, "నాంధ్రరాజ్యల
క్ష్మి!" కఠినాత్మకుం డయినఁ జింతిలి నీరయి పోకయుండునే?"

---

* ప్రతాపరుద్రుని రాజ్యపాలనకాలము క్రీ. శ. ౧౨౯౫ మొదలు క్రీ. శ. ౧౩౨౧ వఱ కని చరిత్రకారుల యభిప్రాయము.

అక్బరునాటి విద్యాభివృద్ధి

గోవిందరాజు వేంకట కృష్ణా రావు గారు

మొగలాయి చక్రవర్తులలో నగ్రగణ్యుఁ డగు అక్బరు రాజ్యకార్యధురంధరత్వమున కెంత పేరొందెనో యంతకన్న నెక్కువ విద్యాభివృద్ధిని గూడ ప్రసిద్ధి వహించెను. కొందఱు చరిత్రకారులు అక్బరు విద్యావిహీనుఁ డని వర్ణించియున్నారు. గోవాదేశస్థుని మాటలను ప్రమాణముగా గైకొని నోర్ అను చరిత్రకారుఁడు అక్బరు విద్యాగంధము లేనివాఁ డని వ్రాసెను. అట్లే "తుజకీ జహాంగిరి"లోఁ గూడ వ్రాయఁబడెను. అనేక కారణములచేత అక్బరు విద్యావిహీనుఁ డను మాట అంగీకృత మైనది కాదు. హుమాయూను తన కుమారుని విద్యకొఱకు చాల వ్యాకులత నొంది అబ్దుల్ లతీఫ్ అను వారిని నియమించె నని చరిత్ర తెల్పుచున్నది. అది గాక పీర్ మహమ్మదుఖాన్ హాజీమహమ్మదు ఖాన్ అనువారు అక్బరు గురువు లని ఫెరిస్టా వ్రాసెను. పామరుఁడును నిరక్షరకుక్షియు నగు నొక మనుజునకు విద్యావిషయములను గురించి జరుగు సంభాషణ దెలిసికొనుట కాని, దుర్గ్రాహ్య మైన వివాదముల గ్రహించి సంతసము నొందుట కాని, విద్వాంసులతో చర్చలు సల్పుట కాని, గద్యపద్యకావ్యరచనలలోని ఆ లాలిత్యముల గ్రహించుట కాని, చాల కష్టము. అసంభవము. కాని, అక్బ రట్టి కష్టవిషయములందు తన సామర్థ్యమును ప్రకటించె నని అబ్దుల్ ఫజల్ తన గ్రంథమునందు వ్రాసెను. అక్బరు 20-11-1547 తేదీని అక్షరాభ్యాస మొనర్చె నని ఫజల్ దెల్పెను. కావున అక్బరు విద్యావిహీనుఁ డట అక్రమము.

అక్బరునకు హిందూదేశ కల్పనాకథలు వినుటయందు చాల ప్రీతి. మీర్ హంసీజాచే వ్రాయబడిన 360 కల్పనాకథలను సొగసైన దస్తూరిలో వ్రాయించి చిత్తరువులతో నింపెను. ఆరంభమునుండి తుదివఱకు గ్రంథములఁ గొంతమంది యోగ్యతగల్గిన మనుజులచేఁ జదివించి, రోజున కెన్ని పుటలను చదివెనో గుర్తుపెట్టి పుటల ప్రకారము ధన మిచ్చెడివాడు. అప్రతిమ విద్వాంసుఁడును, అనుపమేయ లౌకిక వ్యవహారదక్షుఁడును అగు అబ్దుల్ ఫజల్ యివ్విధమున వ్రాసెను:—

"శాస్త్రములోఁ గాని చరిత్రలోఁగాని ఇంక నే విధమైన విషయములను గురించిగాని వ్రాసిన గ్రంథముల నన్నిఁటిని పాదుషాహా చదివెను. ఇతని కంటఁబడిన పుస్తకము లన్నిఁటిని చదివెను. చదివిన పుస్తకమే మఱల చదివినను విసుగుకొనక ఆదరముతో వినును."

ప్రతిదినము రాత్రిసమయమున రాజకీయ వ్యవహారములఁ బరిష్కరించి, అక్బరు చాల నోర్పుతో వేదాంతులతోను సుఫీస్‌లతోను చరిత్రకారులతోను చర్చలు సల్పెడివాఁడు. విద్వాంసులు పండితులు మొదలగువారు శాస్త్రముమీఁదను, ప్రాచీనాధునిక చరిత్రల మీఁదను, మతములను గురించియును చేయు చర్చలను వినుచుండెడి వాఁడు. ఈ సభలు జరుపుటకై తాను క్రొత్తగాఁ గట్టిన ఫత్తేపూరుసిక్రిలో ఇబాదత్ ఖానా యను నొక మందిరమును కట్టించెను. శాస్త్రములోని విచిత్రములు సృష్టివైచిత్రములు మొదలగు వానిని గుఱించి ఆమందిరమున చర్చలు జరుగుచుండెడివి. సునీ, షియా, సూఫీ మున్నగు మహమ్మదీయ మతస్థులును, బ్రాహ్మణ బౌద్ధ క్రైస్తవ యహూదీ పారసీక మతగురువులును తమతమ మతాధిక్యమును ప్రతిపాదించెడివారు. ప్రతివాఁడును భయముడిగి స్పష్టముగఁ దన యభిప్రాయములనుఁ దెల్పుచుండెను. ఒక్కొక్క పర్యాయము వాద వివాదములు చేయువారు చెలరేగి బిగ్గరగా నఱచి యొకరినొకరు తిట్టుకొని అల్లరిచేసెడివారు. ఏజాతివాఁడైనను చెప్పెడు సంగతులు వినుటకును, వానిలోని ముఖ్యాంశములను గ్రహించుటకును అక్బరు సిద్ధముగా నుండెడివాడు. ఒకసారి క్రైస్తవబోధ వినునట్లు తన కుమారుని నియోగించి అబుల్ ఫజల్‌ను క్రైస్తవమతమును భాషాంతరీకరించుట కాజ్ఞాపించెను.

ఒక్క విద్యావిషయిక చర్చలనే సల్పుట గాక గ్రంథరచనను కూడ ప్రోత్సాహపరచెను. 1582 సంవ

త్సరమునందు మహాభారతమును తర్జుమా చేయించి దానికి రజమ్‌నామా యని పేరిడెను. నాల్గువత్సరములు శ్రమపడి 1589 సంవత్సరము అబ్దుల్ ఖాదర్ పారసీక భాషలోనికి రామాయణమును అనువాదముచేసెను. సుర్ హిందీచేత అథర్వవేదమును, ఫైజీచే లీలావతియు, ముఖమల్ ఖాను గుజ్రాతీచే నొక జ్యోతిశ్శాస్త్రగ్రంథమును, మహమ్మదు శాహాబాదీచేత సంస్కృతములోని కాశ్మీరచారిత్రమును, పారసీకభాష లోనికి తర్జుమా చేయించెను. ముస్తఫీచే హరివంశమును హుసేనుసిచే పంచతంత్రమును శృంగారనైషధమును కూడ తర్జుమా చేయించెను.

తైమూరువంశములు స్వీయచరిత్రరచనయందు ప్రీతి గలవారు. దానికి నిదర్శనములు— బేబరు స్వీయ చరిత్ర. జహాంగీరు స్వీయచరిత్ర. కాని కొందఱు వ్రాయ కుండినను తమ కాలమున జరుగు సంగతులను వ్రాయుటకు చరిత్రకారుల నియోగించిరి. అక్బ రట్లే చేసెను.

విలువగల గ్రంథములను సమకూర్చుట అక్బరునకు చాల ప్రీతి. రాజకీయ గ్రంథము లంతఃపుర మందును కొన్ని బయటను నుండెడివి. తన భాండాగారము మంచి స్థితిలో నుండుటకు మంచి యేర్పాటులను గావించి దానిలోని పుస్తకములను శాస్త్రముక్రిందను చరిత్రక్రిందను విభజన చేసెను. ఫైజీ చనిపోయినప్పుడు ఆతని గ్రంథాలయమున 4600 గ్రంథము లుండెను. వాని నక్బరు తన గ్రంథాయలమందు జేర్చి మూఁడు భాగములుగా భాగించెను. ఆగ్రాకోటలో నొక గది గ్రంథాలయపు గది యని చూపెదరు. దానిని గుఱించి హావెల్ గా రిట్లు వ్రాసిరి:—

"ఈ చిన్నచిన్న గదుల నన్నిఁటిని దాటిన తరువాత పుస్తకభాండారపు గది యని ప్రసిద్ధికెక్కిన నొక పెద్దగదిలోనికి మనము ప్రవేశింతుము, దానిని కొలది కాలముక్రిందట రంగువేసి అలంకరించుటకై కొన్ని ప్రయత్నములు జరిగెను."

అక్బరు మంచి గ్రంథములను చిత్తరువులతో నింపుట కనేకచిత్రకారుల నియమించెను. చిత్రకళాభివృద్ధికి గాను చిత్తరువుల తాళ్వార మొకదానిని స్థాపించెను. దానిలోనికి చిత్రకారులు వచ్చి తమతమ విద్యాకౌశలతను గనఁబరచెడివారు. సంగీతముకూడ అభివృద్ధి పరుపబడెను. అక్బరు నాస్థానమున హిందువులు ఐరేనియనులు తురేనియనులు కాశ్మీరవాసులు గాయకులుగా నుండెడివారు.

తన కుమారులు, మనుమలు వీరిగొుక్క విద్యను గుఱించి చాల శ్రద్ధను దీసికొని వారిని అప్పుడప్పుడు పరీక్షించుటకు గాను గొప్ప విద్వాంసుల ననేకులను నక్బరు నియమించెను.

పాఠశాలలలోను కళాశాలలలోను చదువు చెప్పుటలో నొక క్రొత్తమార్పు వచ్చుట కక్బరుకాల మొకశకముగా గణింపవచ్చును. మహమ్మదీయ చారిత్రమునందు అక్బరు హిందువులు మహమ్మదీయు లను భేదము పాటింపక అందఱిలో విద్య వ్యాపింప జేయుటకు కష్టించినవారిలో ప్రథముఁడని చెప్పవచ్చును. విద్యావిషయికము లగు మార్పులతోఁ దృప్తినొందక అక్బరు విద్యావ్యాపనమును చేయు పాఠశాలల నెక్కువ జేసి, కోటలు రాజభవనములు, కళాశాలలు మసీదులు మొదలగునవి కట్టుట పని వాండ్రను (రాజమేస్త్రీల) అనేకులను నియమించెను. ఆకాలమందు విద్యార్థులు తమ గురువుల గృహములలోఁ గూడ జదువుకొనిరి. అందు అబ్దుల్ ఖాదర్ తన గురు వగు మీర్ ఆలీబేగ్ నింటఁ జదువుకొనెను. ఇతర రాజులకాలములో జరిగినట్లు అక్బరు కాలమందు కొంతమంది జనులు విద్యావ్యాపనమునకు దోడ్పడిరి. మహమ్ అనాగ యను నామె బాలుర విద్యను వృద్ధిచేసెను. ఈమె మదరసా కట్టించెను.

అక్బరు విద్వాంసులకు బహుమానము లిచ్చెడువాడు. కాశ్మీరమును వశపరచుకొనినపుడు ఆ దేశములోని విద్వాంసులకు బహుమానము లిచ్చెను. త్రివేణీగ్రామములోని వంగభాషాకవి యగు మాధవాచార్యులు (అక్బరు సమకాలీనుడు) అక్బరును తాను వ్రాసిన "చండిమంగల్" యను గ్రంథమందు చాలపొగడెను.

మహమ్మదీయ విద్యావిషయిక నభోమండలమున నక్బరు మార్తాండుఁ డని చెప్పవచ్చును. ఆతని రాజ్యమున రాజకీయ విద్యావిషయిక మతసంబంధక శాఖలు సర్వజనసమత్వమును, అన్యమతద్వేషాభావమును అనుసరించి పాలింపఁబడెను. ఈ విషయమున నితనికే మహమ్మదీయ రాజును సమానుఁడు కాడు. తాను పాలించెడి ప్రజల సుఖదుఃఖములతో దా నేకీభవించెనని తెల్పుట కితని హిందూమతాదరణమే నిదర్శనము. ఏమతమువా రైనను తనకు సమానులే యని చాటిన

మహమ్మదీయ రాజులలో నితఁడు అగ్రగణ్యుఁ డని చెప్పవచ్చును. హిందూబాలురు చదువుకొనుటకు మదరసాలను కట్టించి ఇబాదత్ ఖానాలో హిందువులతో వారిమతమును గురించి చర్చలు సల్పి, హిందూపురాణములను మతగ్రంథములను పారసీకములోనికి భాషాంతరీకరింపఁ జేసి సంగీతశాస్త్రములోను చిత్రకళలోను అభిరుచిగల హిందువులను పోషించి, తానన్యమతద్వేషి గాఁ డని లోకులకు చాటెను. తా నొక సూత్రధారుఁడై మహమ్మదీయ విద్యావిషయిక నాటక మెట్లు ఆడించెనో మనము చూచితిమి గదా! అబుల్ ఫజల్ ఫైజీ అబ్దుల్ ఖాదర్ మున్నగు విద్వాంసులతో విద్యావినోదములతో కాలక్షేపమును జేసి, వారిని తన ప్రాణస్నేహితులుగాఁ బరిగణించెను. దీనివలన నెన్నఁడును సాధ్యము కాని విద్యకును ఐశ్వర్యమునకును ఐకమత్యమును సమకూర్చుచు హిందువులును బౌద్ధులును, జైనులును, క్రైస్తవులును మహమ్మదీయులును, వేయేల సర్వమతములవారును కలిసి మతవిషయికచర్చలు సల్పుట కొక మందిరమును గట్టించి, అట్టి చర్చలను ప్రోత్సహించి, అన్యమతద్వేషమును శక్తి నావలకు బారద్రోలి, హిందూదేశపు మతవిషయిక చరిత్ర కొక యలంకారమును తెచ్చిపెట్టెను. "పరమేశ్వరుని నెఱుంగు విశేషసామర్థ్యము చిత్రకారులకు గలదు. ఒకానొక మనుష్యుని ప్రతిమను వ్రాసి యందు జీవముఁ బోయు సామర్థ్యము తనకు లే దనియు ఈశ్వరునకు మాత్రము గల దనియును చిత్రకారుఁడు చక్కఁగ నెఱుంగును. అందుచే నీశ్వరుని సామర్థ్య మాతనికి బాగుగ దెలియు న"ని అక్బరు ధైర్యముగా వ్రాసెను. అక్బ రాస్థానమునకు విదేశములనుండి చాలమంది పండితులు వచ్చిరి. దొరతనమువారి కచ్చేరీలను కూడ విద్యావిషయిక సంస్థానములుగా మార్చెను. పండితులకును విద్వాంసులకును బహుమానముల నొసంగెను. విద్యావ్యాపనముఁ జేయుటకు పాఠశాలలను, కళాశాలలను నడుపుటకుగాను మాన్యము లిచ్చి సంస్కృత కవితాచారిత్రమున భోజభూపతి పరిపాలనకాల మెట్లో ఆంధ్రకవితాచారిత్రమునందు కృష్ణదేవరాయల కాల మెట్లో మహమ్మదీయ కవితాచారిత్రమున నక్బరుకాల మట్టి దని వ్యక్తపఱచెను.

జ్ఞానసూర్యోదయము

చింతపల్లి రామకృష్ణ శాస్త్రిగారు

జనముల నిద్ర దేపి విలసచ్ఛుభధర్మపథంబుఁ జూపి, స
త్యనియతి నుండ నేర్పి, పరదైవతభక్తి శిరంబు మోపి, కో
రిన ఫలపూర్తిఁ జేపి, దురరిప్రకరమ్ములఁ బాపి లోకవ
ర్ధన మొనరింప వేయుఁ గయివ్రాతముఁ జూపి వెలింగె మిత్రుఁడున్

చ. కలకలలాడు నెమ్మొగము కాంతులు దిక్కులఁ బిక్కటిల్లఁగన్
కలకల నాదముల్ జనులు కమ్మనివాక్కులఁ బ్రేమ నింపఁగా
మొలకలు దేఱ డెందముల మాగిన పూర్వపు టైక్యబీజముల్
వెలయఁగ; లోకముల్లసిల విస్రుతబోధనశక్తి సంతటన్

సీ. ఎఱిఁగినారలు గదా! పురుషనాయకులు దే
శోపకారమే సదా శుభ మటంచు
గుఱు తెఱింగిరి గదా! వరనాయికామణుల్
వీరమాతృకలౌచు విపుల వెలయఁ
దలంపు నుంచిరి గదా! దగ సర్వనరులు స్వ
యంసహాయమె శరణ్యం బటంచు
నిజముఁ గాంచిరి గదా! ప్రజలు ధర్మప్రభు
త్వము రాడ్రక్షణమె సుక మని

తే. గీ. త్యాగ మాత్మసంయమన ముదారబుద్ధి
సత్యధర్మ వచోరూఢి, శాంత శమద
మాది గుణములఁ గల్గి నిత్యంబు మనఁగ
జ్ఞానసూర్యోదయంబు జగానఁ గాఁగ.

సీ. విజ్ఞానదీపంబు వెలుఁగ దేహాగార
మున లోకకార్యముల్ గనుము చేయ
నీవు నే నను భేదనియమముల్ మాని మా
నితప్రస్తుతస్థితి నిర్వహింపు
మాత్మ తేజశ్శక్తి నలరించి సద్బోధ
నలఁ జేసి సార్థకం బెలయఁ బూను
మన్యోన్యసహకార మైకమత్యపరోప
కారముల్ గలిగి శంకను త్యజించు

తే. గీ. స్వార్థపరతయు మెట్టవేదాంతముల వ
దలి నిజం బగు జనకర్తవ్య మెఱుఁగు
జ్ఞానసూర్యోదయం బయ్యెఁ గాన యాత్మ
బోధ సల్పి వహించుమా! పుత్ర! దీక్ష.

గోపాలుని రామకవి

కర్లపాలెపు వేంకట నారాయణప్ప గారు

గోపాలుని రామకవి, తన చిత్రాంగదాపరిణయములో, తాను నన్నయభట్టారకుని వంశజుండైనట్లు వ్రాసికొని యున్నాడు. బ్రహ్మశ్రీ కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రులు గారు, రౌద్రి సంవత్సరము ఉగాదిసంచికలో, రామకవి, నన్నయభట్టారకుని వంశీకుఁడు కాఁడని ఒక వ్యాసమును ప్రచురించినారు. ఆ వ్యాసమందలి విషయము లెంతవరకు సహేతుకములో విమర్శింపవలసి యున్నది.

గోపాలుని రామకవి, మిగుల నాధునికుఁడనియును, ఆహేతువువలన, నన్నయభట్టారకుని వంశజుఁడు కాఁడనియును, వ్రాసిరి. ఆధునికుఁడనుమాట సత్యమే కావచ్చును. దాదాపుగా నిన్నూరు సంవత్సరముల క్రిందనే ఉండియుండును. ఆధునికుఁడైనంతమాత్రమున వంశము మారిపోవునా? అన్యపురుషుని మూలపురుషునిగాఁ జెప్పుకొందురా? తమ మూలపురుషుని మఱచిపోవుదురా? భరతఖండమందలి, ప్రతిబ్రాహ్మణుఁడును, తాను, ఎవరో ఒక ఋషిసంతతివాఁడ నని చెప్పుకొనుచుండును. నాలుగైదువేల యేండ్లక్రిందనుండిన ఋషుల సంతతివార మని, సకలబ్రాహ్మణులకు, నెట్లు జ్ఞాపక మున్నది? వీరికి ఏవిధములైన లిఖితాధారములు కలవు? ఏ శిలాతామ్ర శాసనములలో కనఁబడును? ఇట్లు జ్ఞాపక ముండుటకు పరంపరాగతమై సంప్రదాయసిద్ధమైన పెద్దలవాక్యములు దప్ప, ప్రత్యక్ష, లిఖిత, నిదర్శనము లేవైన నున్నవా? తిక్కన, సోమయాజుల వంశీకులు ఇప్పటికిఁ గలరని కవులచరిత్రములో, వీరేశలింగము గారు వ్రాసిరి. ఈ పాటూరి శరభరాజు గారికి తిక్కన, తన మూలపురుషుఁడని యెటుల జ్ఞాపక మున్నది? తిక్కన, సోమయాజులు ౧౨౨౦ సంవత్సర ప్రాంతముల నుండెను. ఇప్పటికి, ఆయన సంతతివారికిని, ఆయనకును, నడుమ, కాలవ్యవధి, ఏడునూర్ల సంవత్సరములు. అటులనే నన్నయభట్టారకుడు, ౧౦౫౦ సంవత్సరప్రాంతముల నున్నవాఁడు. గోపాలుని రామకవి ౧౭౫౦ సంవత్సర ప్రాంతమున నున్నవాఁ డనుకొనుడు. వీరిద్దరికిని కూడ, కాలవ్యవధి ఏడునూర్ల సంవత్సరములే! పాటూరి శరభరాజుగారికి, తన మూలపురుషుఁడు, తిక్కనసోమయాజి యని జ్ఞాపక ముండగా, గోపాలుని రామకవికి నన్నయభట్టారకుడు, తన మూలపురుషుఁడని జ్ఞాపక ముండుట, అసంభవమా? కావున గోపాలుని రామకవి, అత్యంతము, ఆధునికుఁ డగుటవలన, నన్నయభట్టారకుని వంశజుఁడు కాఁడనునది మెచ్చఁదగినమాట కాదు.

గోపాలునిసింగన్న, నన్నయభట్టారకుఁడు తన మూలపురుషుఁడని చెప్పుకొనలేదు అనునది ఇంకొక కారణము. ఇది కారణాభాసమే! కాని కారణము గాదు. ప్రతివాఁడును తన మూలపురుషునియొక్క పేరును గాని పెంపును గాని చెప్పుకొనవలె నని నియమ మున్నదా? ఇష్టము వచ్చినవారు చెప్పుకొందురు. ఇష్టము లేనివారు మానుకొందురు. తిక్కనసోమయాజి తనతాత మంత్రి భాస్కరుఁడు రామాయణమును వ్రాసె నని చెప్పుకొనెనా? సుప్రసిద్ధుఁడైన నరహరిశాస్త్రులవారు, [సరస్వతీతీర్థు లనఁబడువారు] కావ్యప్రకాశ వ్యాఖ్యానమగు "బాలచిత్తాను రంజని" వ్రాసినవారు. వీరు తనతండ్రిగా రని మల్లినాథసూరి అనియును, పంచకావ్య వ్యాఖ్యాత యనియును చెప్పుకొనెనా?

గోపాలుని రామకవి గోత్రమును నన్నయభట్టారకుని గోత్రమును వేరువే రని వ్రాయుట మూఁడవది. నన్నయభట్టారకుఁడు ముద్గలగోత్రజాతుఁడ నని వ్రాసికొనెను. గోపాలుని రామకవి తనది మౌద్గల్యగోత్ర మని వ్రాసికొనెను. దీనినిఁబట్టి ముద్గలగోత్రము వే రనియును, మౌద్గల్యగోత్రము వే రనియును, శాస్త్రులవారు వ్రాసిరి. కాని ధర్మశాస్త్రములు చదువుకొని గోత్ర సంప్రదాయములను, సంపూర్ణముగ తెలిసిన, విద్వాంసులు ఇట్టులు చెప్పుట లేదు. ముద్గలగోత్రమును, మౌద్గల్యగోత్రమును వేరువేరుగా లే వనియును మౌద్గల్యగోత్రము ఒకటియే యున్న దనియును చెప్పుచున్నారు. నిర్ణయసింధువు మొదలైన ధర్మశాస్త్రగ్రంథములలోను, శాస్త్రులుగా రుదాహరించిన "ధర్మప్రవృత్తి"లోను గూడ, మౌద్గల్యగోత్ర మొకటే కాని ముద్గలగోత్రముయొక్క పేరే లేదఁట. ఈ విషయమై ధర్మశాస్త్రములను సమగ్రముగాఁ బరిశీలించిన యొక శాస్త్రులుగారు ఇట్లు వ్రాసినారు:

"శ్రీశంకరభాష్యే, తైత్తిరీయోపనిషది శిక్షావల్ల్యాం, అష్టమే ఽనువాకే - పురుశిష్టస్యాపత్యం = పౌరుశిష్టిః - రథీతరస్య గోత్రాపత్యం = రాథీతరః - ముద్గలస్యాపత్యం = మౌద్గల్యః - తత్రైవ శంకరానందయతిః భగవతో మాధవాచార్యస్య గురుః, స్వకృతదీపికాయాం=ముద్గలస్య అపత్యం = మౌద్గల్యః - వాచస్పతి నిఘంటుః. ౪౭౫౭ పేజి, ముద్గలః - గోత్రప్రవర్తకే మునిభేదే - ౪౦౭౬ పేజి, మౌద్గల్యః - ముద్గలస్య మునేః గోత్రాపత్యం - ముద్గలగోత్రాపత్యే - మునిభేదే - ఇత్థం వాచస్పత్యాం, వాచస్పతిభి ర్గ్రథితం"

గోపాలుని రామకవిగారు, మౌద్గల్యమౌని యని ప్రయోగించుకొనుటయు, నన్నపామాత్యుఁడు ముద్గలగోత్రజాతుఁడ" నని వ్రాసికొని యున్నందునను ముద్గల, మౌద్గల్య శబ్దములు రెండును, ఒకటి ఋషివాచకమున రెండవది అపత్యార్థమందు వచ్చియుండ, "ముద్గలః= గోత్రకారకముని విశేషః" అనినంతమాత్రముననే ఈప్సితార్థసిద్ధి గలిగినట్లు, ఆనందము చెంది, ప్రమాణపదవియందగ్రపూజ్యు లగు శ్రీశంకరాది మహాశయుల అభిప్రాయములన్న ముద్గల మౌద్గల్య, శబ్దములకు ఇచ్చిన నిర్వచనాదులను, గమనింపకయే "సచ గోత్రకారః

గోత్రకారక మునివిశేషః" అను తూలసదృశపదద్వందమునే నమ్మి, ఋషిభేదము స్పష్టముగా గనుపించుచుండినను, వీరుభయులు తండ్రి కుమారు లని సామాన్యస్ఫురణ మగు అర్థమును పరిత్యజించి స్వాభీష్ట సిద్ధికై గోత్రభేదమును, పామరులకు శబ్దభేదము - అనఁగా ముద్గల మౌద్గల్య శబ్దముల కీషత్తు భేదము గనపడుచున్నందున "అందులో కొంత నాదియుఁ గలుగుడు" అను ఆంధ్రోక్తి ననుసరించి, ప్రయత్న విశేషమున, ముద్గలగోత్రజుఁడు, మౌద్గల్యగోత్రజుఁడును ఒక డెట్లగు ననియు ఈమాత్ర భేదము కవి తెలిసికొనక పోయినాడనియు, క్లుప్తీకరించి నన్నపామాత్యునిగోత్రము వేరు రామకవిగోత్రము వేరు అని స్వాశయమును బ్రహ్మయ్యశాస్త్రులుగారు దృఢపరచుకొనినారు. కాని ఏ ప్రవరగ్రంథమం దైనను, ముద్గలగోత్రులు, మౌద్గల్యులు ప్రవరోచ్చారణ సమయమునందు వేఱువేఱుగా కనబడుచున్నారా? నిర్ణయసింధ్వాది నిబంధనగ్రంథములయందు, తన్నిబంధనకర్త లందఱు గోత్రప్రవరనిర్ణయప్రకరణమున కేవలాంగిరసగణమునందు - హారిత, కత్స, కణ్వ, రథీతర, ముద్గల, విష్ణువృద్ధ, అను షడ్విధభేదమును గనఁబరచుచు, సాత్యముగ్రియాదులు గల ౧౬ భేదములనుగ ముద్గలగణంబులను గనంబరచుచు, అంగీరస, భార్మ్యశ్వ, మౌద్గల్య; ఆంగీరస, తార్క్ష్య, మౌద్గల్య అని ప్రవరను పరిగణనము చేసియున్నారు. కాని, మన బ్రహ్మయ్య శాస్త్రులుగారు, కనఁబరచినట్లు ముద్గల, మౌద్గల్యగోత్రములు వేరే యినయెడల ముద్గలగోత్ర ప్రవరగణమును గురించి చెప్పియుండలేదు. స్వవాదన సమర్థనకొఱకు ముద్గలగోత్రమును, భిన్నము చేసినను నిబంధనకారు లందఱును సమకాలికులు గానందున బ్రహ్మయ్య శాస్త్రులవారి వాదమునకు, అనుకూల శిరఃకంపనాదుల నొసఁగరైరి. ముద్గల, మౌద్గల్య పదములను ప్రాచీనకవులు సహజ పాండితీ కవితా విశేషజ్ఞులు గాన సామాన్యముగా ప్రయోగించినారు. బ్రహ్మయశాస్త్రులుగారు విపరీతవిమర్శలను ప్రాచీనకవిప్రయోగములయందు, ఆరోపించి, అజ్ఞులకు పామరజనులకును హాస్యాస్పద మగునట్లు ప్రాచీననిబంధన గ్రంథాదుల సమగ్రముగఁ బరిశీలింపకయే, తమకు తోఁచినరీతిని వ్రాసినారు.

దీనినిబట్టి మౌద్గల్యగోత్రముకంటె భిన్నమైన ముద్గలగోత్రము లే దనియును రెండును ఒకేగోత్ర మనియును గ్రహింపవచ్చును. కాఁబట్టినన్నయభట్టారకునిగోత్రమును, గోపాలుని రామకవిగోత్రమును ఒకటియే కాని వేరు కావు. అందువలన గోపాలుని రామకవి నన్నయభట్టారకుని వంశజుఁ డగుటకు సందేహింప బనిలేదు. గోపాలుని రామకవి తాను నన్నయభట్టారకుని వంశజుఁడ నని వ్రాసికొని గ్రంథమందు బాహాటముగా నుద్ఘోషించుచుండగా ప్రమాణశూన్యముగా కా దని చెప్పుటకు నెవరికి నేమి యధికారము గలదు? గోత్రము వేరనియును ఇద్దరికిని చాలాకాలము వ్యవధియున్న దనియును మఱియు నేవేవియో కారణాభాసములను చూపి పామరజనులను మోహపెట్ట జూచిరి. కాని పండితులైనవారికి యథార్థము బోధపడక పోదు. రామకవి తాను నన్నయభట్టారకుని వంశజుఁడ నని ఢక్కాగొట్టి చెప్పుచుండగా మఱియొకరు ప్రమాణరహిత మైన వాక్యములతో "కాదు, కాదు" అని చెప్పుట "ఇంటివాఁడు పాడిగేదె యనఁగ బయటివాఁడు గొడ్డుగేదె" యనిన ట్లున్నది. కాకినాడలో నుండెడు బ్రహ్మయ్యశాస్త్రులు గారికి వినుకొండకొద్దనుండు గ్రామములలో నివసించెడు గోపాలునివారి పుట్టుపూర్వోత్తరము లెట్లు తెలియును. ఈ విషయమై నన్నయభట్టారకుని వంశజులలో నొకరైన గోపాలుని వేంకటనరసింహముగారు వ్రాసిన యొకలేఖ నిందు క్రిందఁ బొందుపఱచుచున్నాను. ఆ యుత్తరమువలన పెక్కుసందేహములు సమసిపోగలవు.

"ముప్పాళ్ల, 5-11-20. మహారాజరాజశ్రీ.................................పంతులు గారి దివ్యసముఖమునకు - విన్నపములు, గోపాలుని వేంకటనృసింహం కృతానేక నమస్కారములు. మీరు మహారాజశ్రీ, గోపాలుని వేంకటప్పయ్యగారి పేర వ్రాసిన యుత్తరం చూచినాము. నన్నయభట్టు మావంశీకుఁడు అయినట్టు కొన్ని దృష్టాంతరములు గలవు. మా గోత్రము- మౌద్గల్యస. ప్రవర-ఆంగీరస భార్మ్యాశ్వ మౌద్గల్య, త్రయాబుషేయ, మౌద్గల్యసగోత్రః ఆపస్తంబ సూత్రః యజుశ్శాఖ. ప్రస్తుతము మాలో నన్నయభట్టు అను పేరు గలవారు ఒకరు గలరు; వారికి వయస్సు 50 సంవత్సరములు. నన్నయభట్టు విషయమై చరిత్ర తమకు వ్రాయుటకు సరిఅయిన దృష్టాంతరములు ప్రస్తుతము మాయొద్ద లేనందున చారిత్రవిషయమై వ్రాయలేను. మావంశావళి యొకచోట నున్నది. అది వచ్చినవెంటనే తమకు నన్నయభట్టు విషయమై చారిత్రవివరముగా వ్రాయగలను. క్షేమసమాచారములు వ్రాయించ కోరుతాను. వెంటనే జాబు వ్రాయవలెను. చిత్తగించవలెను

(చేవ్రాలు) గోపాలుని వేంకట నృశింహాం.

అడ్రెసు:—గోపాలుని వేంకటనృశింహాం, ముప్పాళ్ల, వీపూరు పోస్టు; వినుకొండ తాలూకా.

ఇఁకను గోపాలునివారు, నన్నయభట్టు తమ పూర్వికుఁడని చెప్పుకొనుచున్నారా? యనునది యింకొక కారణము.

ముప్పాళ్లలో నున్న గోపాలునివారితోను మఱికొందరితోను, ఎవరో ఏవిషయమో మాటలాడుచున్నపుడు, గోపాలునివారు తమ మూలపురుషుఁడు నన్నయభట్టు అని చెప్పలేదఁట. నేను, పైన నుదాహరించిన గోపాలుని వేంకటనరసింహం గారు ముప్పాళ్లకాపురస్థులే గదా. ఉత్తరము మూలమున తెలియును. శాస్త్రులుగారితో నెల విచ్చిన, ఆ యెవరితోనో, అప్పుడు చెప్పని గోపాలునివారు ఇప్పుడు ఉత్తర మెట్లు వ్రాసినారు? ఇంతేగాక ఏవిషయము ప్రసంగములో వచ్చునో దానిని గురించియే మాటలాడుట విజ్ఞుల మతము కదా. కావున నిది యొక హేతువు కాదు.

నన్నయభట్టారకునకు, గోపాలుని రామకవికిని, గృహనామ సంబంధము లేదనుట మఱొక కారణము.

అసలు మొట్టమొదట నన్నయభట్టారకుని యింటిపే రేమో శాస్త్రులుగారు నెల వీయగలరా? పోనీ, నన్నయభట్టారకుని ఇంటిపేరును, గోపాలుని రామకవి యింటిపేరును, వేరువేరు అనియే

యనుకొందము. అంతమాత్రముచేత, వంశము మాఱిపోవునా ? వంశజులు అగుటకు ఇంటిపేళ్లే యాధారమా ? రుద్రాభట్ల వెంకప్ప సోమయాజులు గారు, విశ్వామిత్రగోత్రికుఁడు గదా. విశ్వామిత్రుని యింటిపేరు రుద్రాభట్లవా రయ్యెందురా ? పుల్లంరాజు వేంకటేశ్వరరావు పంతులుగారిది పరాశరగోత్రము గదా. పరాశరుని యింటిపేరు పుల్లంరాజువారా ? కాఁబట్టి యింటిపేరు ఒకటి కాదు. గనుక వంశజుఁడు కాఁడనుట యుక్తిసహమైన మాటగాదు. కొట్టరువు తిక్కనామాత్యుని వంశజుఁడు పాటూరి శరభరాజుగా రెట్లయినారు? ఇటులనే యింటిపేరులు మారిపోయినవారిని వేనవేలు దృష్టాంతరములు చూపవచ్చును. శాస్త్రులవారు, ఉపన్యాసాంతమందు ఇట్లు వ్రాసిరి.

"కాన, రాజనరేంద్రుని కులబ్రాహ్మణుఁడును, ఆచార్యపద కలితుండును, ముద్గలగోత్రజాతుఁడును, నగు నన్నయభట్టారకునకును నియోగియు, మౌద్గల్యగోత్రుండును, యోగానందామాత్యనందనుండును నగు గోపాలుని రామకవికిని, శాఖాసంబంధము గాని - గోత్ర సంబంధముగాని, గృహనామసంబంధము గాని, ఎంతమాత్రమును లేదు" అని వ్రాసినారు. ఈ యన్ని సంబంధములు నున్నవో లేవో పైన నేను తెల్పినాను. కొన్ని ఆక్షేపణలకు సమాధానము చెప్పినాను. మిగిలిన కొన్ని యాక్షేపణములకు సమాధానములు, నా అసలు వ్యాసములలోని పూర్వభాగమును ఉత్తరభాగమును చూచిన బోధపడగలవు. ఇంకను కొన్ని యాక్షేపణము లున్నవి; కాని వానికి, సమాధానము చెప్పవలసినంత యవసరము కాన్పింపదు. ఏలయనఁగా అవి ఈర్ష్యాసూయాద్వేషప్రధానము లగు వాక్యరత్నములతో నిండి యున్నవి. సత్యాన్వేషణము కొఱకు వ్రాసినట్లుగాఁ గానుపింపవు. కాఁబట్టి యుపేక్షణీయములు. మఱియును తిట్లతోను దూషణలతోను, పరిహాసములతోను ఎత్తిపొడుపులతోను, నిండియున్నవి; పండితులు వ్రాయదగినవి గా లేవు. కాఁబట్టి నన్నయభట్టారకుని వంశజుఁడే గోపాలుని రామకవి. గోపాలుని రామకవి నియోగియే ! కాఁబట్టి నన్నయభట్టారకుఁడును నియోగియే!! ఆయన కృష్ణదేవరాయల యనంతరమున నియోగులలోనుండి వేఱుపడి పోయిన (1) ఆంధ్రవైదికుఁడు కాఁడు. (2) ఆయన ఆంధ్రుఁడు గనుకను, ఆయనభాష ఆంధ్రభాష గనుకను మహారాష్ట్రభాష మాతృభాషగాఁ గల విదర్భజవైదికుఁడును గాఁడు. (3) ద్రావిడ భాష మాతృభాషగా గల ద్రావిడవైదికుఁడును గాఁడు. నన్నయభట్టు తమవంశమువాఁడని ఆంధ్రవైదికులు చెప్పినచో, గొంత అందము, చందము; ముద్దు ముఱిపెము అయినను ఉండును. విదర్భజ వైదికులును, ద్రావిడవైదికులును నన్నయభట్టు తమవాఁడని చెప్పుటలో బొత్తిగా సారస్యమే లేదు. ఇన్ని విచారణ లేల ? శ్రీకృష్ణదేవరాయల కాలమునకు పూర్వము ఆంధ్రకవులందఱును నియోగులే! కొండవీటిరెడ్ల ప్రభుత్వమునకు పూర్వము ఆంధ్రబ్రాహ్మణు లందఱును నియోగులే !!

స్వరాజ్యసందేశము

బాలకవి వడ్డాది సీతారామాంజనేయులు గారు

పంజాబు దుర్గతిపాల్జేసినట్టి పై
కేలాడ్వ్యయరుని శిక్షింప రయ్యె
నిరపరాధపు ప్రజానీకమ్ముఁ ద్రుంచిన
ఉద్యోగులను శిక్ష నొంచ రయ్యె
ప్రభులు కామన్సు దౌర్జన్య మామోదించి
రే గాని జాలి వహింప రయ్యె
మొన్నమొన్న వైస్రాయి తనయుపన్యాస మం
దును ననుతాపమున్ జూప డయ్యె
గీ. హైందవ మహమ్మదీయ స్నేహమ్ము ప్రబల
న్యాయ మెందును వెదుకఁగనట్టి దయ్యె
భరతసుతులార ! మీర్ బహిష్కారదీక్ష
పూనుఁడు స్వరాజ్యవిభవమ్ము పొందుదనుక.
సీ. ఘన బిరుదావళుల్ గౌరవోద్యోగముల్
నియమిత పదవులున్ విడువవలయు
గౌరవార్థము దొరల్ గావించు విందుల
దర్బారులను విడనాడవలయు
బ్రిటిషు కాఁగ్ఖానాల ఖేదింప జాతీయ
విద్యాలయముల స్థాపింపవలయు
క్రొత్తకౌన్సిలులకు గూడ దభ్యర్థులై
నిలువ, నిల్చిన వోట్ల నీయరాదు.
గీ. సైనికులును కూలీల్ గుమస్తాలు గాని
వృత్తికై కాలనీలకు వెడలరాదు.
అన్యదేశవస్తు ప్రవాహమ్ము నాపి
త్యాగమును జూపవలయు సోదర్యులార !
సీ. మూలమూలలఁ బడి మూల్గుచు నున్నట్టి
చేతిరాటాల సంగీతగరిమ
ప్రోత్సాహనము నభఃపుష్పమ్ముగాగ బె
ల్లడరెడు సాలీల హస్తపటిమ
దేశీయవస్తుల తెగల నిండారు దు
కాణాల బల్ ప్రభాకాండదీప్తి
ఆబాలగోపాల మతి హర్షమున స్వదే
శీయవస్తుల వాడు చెలువు పరుపు
గీ. త్యాగమే పరమావధి గాగ నలరు
భరతసుతులార ! ఇదియె క్రమ్మరఁ గనంగ
భాగ్య మొదవె, గాంధి మహాత్మ్మ ప్రతిభ కలిమి
కైకొనుఁడు ! లెండు !! వడి బహిష్కారదీక్ష.

రైల్వే పరిపాలనము

కొండివర్తి వీరభద్రాచార్యులు గారు

ఇంగ్లీషుభాషలో రేల్ అనఁగా కమ్మి అని అర్థము. ఇటువంటి కమ్ములతో నమర్పఁబడిన త్రోవ రేల్వే లేక రేల్‌రోడ్ అనఁబడును. ఈ కమ్ములమీఁద నడుచు బండికే "రైలుబండి" అను పేరు వచ్చినది. రైలుబండ్లను లాగు యంత్రమునుండి పొగ గుప్పుగుప్పున వచ్చుచుండుటం జేసి దానిని పొగబండి యనిరి.

1844 సం. ఆర్. ఎం. స్టీవెన్సను నతఁడు ఇండియాలో రైలుబండ్లను సాగించుట లాభప్రద మని యింగ్లాండునందలి 'ఈస్టుయిండియా కంపెనీ' వారికి సలహా నిచ్చెను. ఆయనయే ప్రధానుఁడగు యింజనీయరుగా నియమింపబడి 'ఈస్టు యిండియన్ రైల్వే' మున్నగు కొన్నింటిని మనదేశములో నిర్మించినవాఁడు. 1849 సంవత్సరములో కలకత్తానుండి రాజమహాలు వఱకును మొదటిరైలు నిర్మింపబడినది. అప్పుడు మనదేశములో దొరతనమును నడుపుచుండిన ఈస్టుయిండియా కంపెనీవారు ఆ రైలుకుగాను పెట్టుబడిపెట్టిన సొమ్ము మీఁద నూటికి 5 వంతున లాభము వచ్చునటుల హామీని యిచ్చి రైల్వే కంపెనీవారిని ప్రోత్సాహపఱచిరి. అనఁగా ఈ రైలునడుపుటవలన సంవత్సరమునకు నూటి కైదుచొప్పున లాభము రాని యెడల ఆనష్టము నంతను దొరతనమువా రిచ్చునటుల బాధ్యతను వహించిరి. ఇట్టి హామీని యిచ్చి బొంబాయినుండి కళ్యాణివరకు నింకొక రైలువేయించిరి. ఇది మొదటిహార్డింజిప్రభువు కాలమున జఱిగినది. వారితరువాత 'డల్హౌజీ' ప్రభువు గవర్నరుజనరలుగా వచ్చెను. ఆయన 1853 సం. రైళ్లు విరివిగా హిందూదేశమున నిర్మింపవలయు నని ప్రోద్బలము చేయుచు వ్రాసినాఁడు. ఇండియా గవర్నమెంటువారు లాభమునకు హామీనిచ్చి ప్రైవేటు రైల్వేకంపెనీల వలన రైళ్లు వేయించవలయునని సలహా నిచ్చియున్నాఁడు. ఈయన హిందూదేశమునందు బ్రిటిషువర్తకుల వ్యాపారము బాగుగా సాగుటకొఱకై యుద్దేశించి రైళ్లను వేయించినాఁడు. దీనికితోడు రాజకీయ మర్మములును ఆ యుద్దేశ్యమును బలపఱచినవి. ఈతని జీవితచరిత్రను వ్రాసిన సర్ విల్లియంహాంటరుగా రిట్లు వ్రాసియున్నారు:

క్రొత్తగా సంపాదింపఁబడిన హిందూదేశ సంస్థానములను తన రైళ్లమూలమున సమ్మేళనమునకు దెచ్చుటయేగాక, సామ్రాజ్యమున ప్రతిష్ఠలమునను సైనికబలముల దాడికి గల బలమును మిక్కిలి హెచ్చించుటే గాక, ఇంతకుముం దుండిపోయిన యేగవర్నరు జనరలును ఊహించి యుండఁజాలనంత హెచ్చుగా బ్రిటిషువర్తకుల పెట్టుబడిని వ్యాపారోత్సాహమును హిందూదేశమున కాకర్షించుటకై రైళ్లనిర్మాణము నతఁ డుద్యమించి యున్నాఁడు.

ఆ డెల్హౌజీప్రభువే రైళ్లనిర్మాణ సందర్భమున "......ఇంగ్లాండు దూదికొఱకై మొఱ లిడుచున్నది. ఆదూదిని హిందూదేశ మిప్పుడు కొంతవఱకు పండించుచునే యున్నది. దూరస్థములగు బయళ్లనుండి నౌకలమీఁద వేయుట కనువగు రేవులకు దానిని చేర్చుటకు దగిన వసతులు గల్పింపబడినయెడల శ్రేష్ఠమైన రకమును గావలసినంత పండింపగలదు. వర్తకమునకు వసతులు హెచ్చినకొలఁదిని, కడుదూరమున బడియున్న హిందూదేశపు అంగళ్లలో యూరపున దయారైన వస్తువుల యక్కఱ హెచ్చుచుండ మన మెఱుఁగుదుము గదా!" అని వ్రాసియున్నాఁడు.

"రైలువ్యాపారమునకు పూర్ణముగ వసతులు గల్పించుటకుగాను హిందూదేశీయ వర్తకమున కడవఱకు గల యాతంకములను హద్దులను డల్హౌజీప్రభువు తొలగించె"నని సర్ ఎడ్విన్ ఆర్నాల్డు వ్రాసినాఁడు.

డల్హౌజీప్రభువుయొక్క 8 సంవత్సరముల పరిపాలనకాలములో దూది ఎగుమతి 15 లక్షల నవరసులనుండి దాదాపు 25 లక్షల నవరసులకును, ధాన్యపు ఎగుమతి 8 లక్షల 90 వేల నవరసులనుండి 29 లక్షల నవరసులకును హెచ్చినవి. మఱియు మొత్తపు ఎగుమతులు ఒకకోటి ముప్పదిలక్షల నవరసులనుండి రెండుకోట్ల ముప్పదిలక్షల నవరసులకు పెరిగినవి. ఇది చూచినయెడల రైళ్లవలన హిందూదేశ వ్యాపారము చక్కబడిన ట్లూహ కలుగును. కాని ఈ ఎగుమతులవలన చేతబడుధనము హైందవులను పరదేశవస్తువుల కొనుటకు సిద్ధము చేసినది. 1856 సం.న వారు రెండుకోట్ల ముప్పదిలక్షల నవరసుల విలువగల పదార్థములను నెగుమతిచేసి రెండుకోట్ల ఏబదిరెండు లక్షల విదేశవస్తువులను గొనిరి. ఈ విదేశవస్తువులలో తాము పంపిన ముడిపదార్థములలో తయారైనవి చాలగలవు. ఎగుమతిదిగుమతులు రైళ్లమీఁదుగా జరుగునప్పుడు, దేశీయుల లాభనష్టములకంటె తెల్ల వర్తకుల లాభనష్టములనే యెక్కువగ పాటించి రేట్లు నేర్పఱచి యుండిరి. ముడిపదార్థములు దేశముయొక్క మధ్యభాగములనుండి రేవుపట్టణములకు ఎగుమతులకై పంపునప్పుడు తక్కువరేట్లును, రేవులనుండి దిగుమతులను దేశాంతర్భాగమునకు దీసికొనిపోవునప్పుడును తక్కువరేట్లను రైళ్లపాలకులు నియమించిరి. రైళ్లపాలకులు తెల్లవారు ముడిపదార్థములను కొని దేశాంతరములకు దీసికొనిపోవువా రీ తెల్లవారే. దేశాంతరములనుండి విదేశవస్తువుల దిగుమతి చేయువారు వారే. అటువంటి పదార్థములమీఁద తక్కువరేట్లు విధించుటచేత ముడివి చవకగా తెల్లవారికి లభించుటేగాక, వారు ముడిపదార్థములను గుత్తగొని పోవుటకును విదేశవస్తువుల దెచ్చుటకును హెచ్చరి

కను గూర్చును. ఈ పదార్థములనే దేశములోపల నొక చోటినుండి మఱొకచోటికి గొనిపోయినయెడల హెచ్చురేట్లు పుచ్చుకొనబడును. ఇదియు ముడుకపదార్థముల యెగుమతినే బలపఱచును. దేశములో తయారైన వస్తువులను వేరొక భాగమునకు గొనిపోవలయునన్న హెచ్చురేట్లు; విదేశవస్తువులను రేవులనుండి దేశములోనికి దీసికొనిపోవుటకు తగ్గురేట్లు. ఇందువలన దేశీయవస్తువులకంటె పరదేశవస్తువులు చవకగ నమ్మబడగలవు. "దేశాంతర్భాగమునగల రేట్లకంటె రేవులదగ్గఱ రేట్లు నూటికేబదివంతున తగ్గించుటవలన ఇండియాలో తోళ్లుఊనుపనికి నిజముగా నిరుత్సాహము గలిగినది! విదేశవస్తు నిర్మాతలకు, హిందూదేశములోమాత్రము దొఱకు కొన్ని ముడుకపదార్థములు హస్తమున జిక్కిపోయినవి. అని యిండస్ట్రియల్ కమిషన్‌వారు సయిత మొప్పుకొనిరి.

రైళ్లనిర్మాణముతోఁబాటు దొరతనమువారు హిందూదేశమందలి బొగ్గు, యినుపగనులను త్రవ్వించినయెడల చాల లాభము గలిగియుండెడిది. ఈ రైళ్లకైన కర్చుకూడ నూటికేబదివంతున తగ్గియుండును. ప్రపంచములో నేదేశముకన్నను హిందూదేశమున మిక్కిలి హెచ్చుగా ఇనుపగను లుండియు, లోహపరిశ్రమ శూన్యమై యుంట విపరీతము గాదా! మిడుమిక్కిలి పూర్వపు కర్మకరులు కరవులపాలు కాగా 25 కోట్ల రూపాయిల యినుమును మనము పరదేశములనుండి కొనుక్కొనుచున్నాము.

రైళ్లు హిందూదేశమునకు మహోపకరణములను భ్రమతో మురియుచున్న మనము వారి పరిపాలనమును గూర్చియు నొకింత దెలిసికొందముగాక. రైళ్లువేయు కంపెనీ లన్నియు విదేశీయులవి. ఈ కంపెనీలవారితో ఇండియామంత్రిగారు కొన్ని నియమములను గుదుర్చుకొని రైళ్లను వేయించుచున్నారు. రైళ్లకంపెనీల వారు రైళ్లను నిర్మించి వానిని నడుపుదురు. అందుకుగాను పెట్టుబడి సొమ్ము మీద అప్పుడుండు రేట్లప్రకారము నూటికి 5, $4\frac{3}{4}$ లేక $4\frac{1}{2}$ లాభమునకు దొరతనమువారు హామీని యిచ్చుచు, ఉచితముగా కావలసిన స్థలము నొసంగుదురు. ఎప్పుడు గాని రైలుకంపెనీల వారికే, కర్చు లన్నియు పోను, హామీపడిన పరిమితికి మించిన లాభమువచ్చేయెడల, ఆ పెచ్చువచ్చిన సొమ్ములోసగము; దొరతనమువారు హామీక్రింద తత్పూర్వమిచ్చియుండు సొమ్మును తిరిగి చెల్లించుటకు వినియోగింపవలయును. తక్కినసగమును భాగస్వాములు పంచుకొందురు. ఈ రైళ్లు 99 సంవత్సరములవఱకు కంపెనీలకు కౌలు కీయబడిన ట్లుంచబడును. ఆ పిమ్మట న్యాయ్యమైన ధరలకు వానిని దొరతనమువారు కొందురు. ఒకవేళ 50 సంవత్సరములు గాని, 25 సంవత్సరములు దాటినపిమ్మట ఏ కారణముచేతనైనను దొరతనమువారు రైళ్లను దీసికొనఁ గోరినచో, షరతులప్రాప్తిని కంపెనీవారికి లభించియుండు వడ్డీ అసలు ఫాయిదాల నిచ్చి తీసికొనుటకు దొరతనమువారి కధికారముండును. ఈ షరతులతో ప్రథమమున రైళ్లు ప్రారంభింపబడినవి.

దొరతనమువారిట్టి హామీ నీయకుండ రైళ్లువేయించుపద్ధతికై ప్రయత్నము జఱిగి 1862 సంవత్సరములో పెట్టుబడికే ధనసహాయము నిచ్చున ట్లేర్పాటుచేసిరి. ఇండియన్‌బ్రాంచి రైల్వేకంపెనీ ఇండియన్ ట్రాంకంపెనీలకు 20 సంవత్సరములకు మైలురైలురోడ్డుకు 100 షవరనులును, పెద్దవంతెనలు కట్టునెడల అనగా 10 వేల షవరనులు మించి కర్చగు వంతెనలకై ప్రత్యేకసహాయము నిచ్చునటుల దొరతనమువా రొప్పుకొనిరి. కాని యీ పద్ధతి ఫలప్రదము కానందున తిరిగి హామీపద్ధతియే యవలంబింపబడినది. కావున హామీపద్ధతి యొక్కటే 1869 సంవత్సరమువఱకును ఆచరణలో నుండినది.

1869 సంవత్సరములో దొరతనమువారే కొన్ని రైళ్లను వేయ మొదలిడిరి. 1880 వఱకు రైల్వే కంపెనీలచే వేయబడిన రైల్వే 6,128 మైళ్లును, దొరతనమువారు స్వయముగ వేయించిన రైల్వే 2,175 మైళ్లును దేశమున వ్యాపించినది. కాని యింక 5000 మైళ్ల రైలురోడ్డు అత్యవసరమనియు లేనియెడల దేశమున వడివడిగ వ్యాపించుచున్న క్షామముల నాపుట కష్టమనియు క్షామవిచారణ సంఘమువారు 1880 సంవత్సరములో సలహా నిచ్చిరి. దొరతనమువారు స్వేచ్ఛగా ఋణములుచేసి రైళ్లువేయుట మంచిది గాదని తిరిగి హామీపద్ధతి మీద రైలుకంపెనీల ద్వారా రైళ్లు వేయింపసాగిరి. ఈ రైళ్లు 25 సంవత్సరముల పిమ్మట గాని, తరువాత 10 వేసి వత్సరముల గడువులో గాని దొరతనమువారు తగినఖరీదు నిచ్చి కొనవచ్చు నని యేర్పాటు చేసిరి. ఈసారి హామీ రేటు వేరువేరు రైళ్లను వేరువేరుగా నూటికి 4 మొదలు $2\frac{1}{2}$ వఱకును నిర్ణయింపబడినది. ఇట్లు హిందూదేశమందున్న రైళ్లు వివిధములుగా నున్నవి: వానిలో ముఖ్యమగునవి దొరతనమువారివై దొరతనమువారిచేతనే నడుపబడునవి. (నార్త్‌వెస్టర్న్ రైల్వే; ఈస్టర్న్ బెంగాల్ రైల్వే ఔడ్ అండ్ రోహిల్‌ఖండ్ రైల్వే)

2. దొరతనమువారివే గాక రైల్వేకంపెనీవారివలన నడుపబడునవి: వీనిని నడిపినందుకు కంపెనీవారు పెట్టుధనముమీద కొంతవడ్డీకి దొరతనమువారు హామీని యిత్తురు. అనగా దొరతనమువారు లాభమునకు హామీపడుచు తమ రైళ్లను రైలుకంపెనీవారికి కౌలు కిచ్చిరనవచ్చును. (ఈస్టిండియన్ రైల్వే; గ్రేట్ ఇండియన్ పెనిన్సులా బాంబేరైల్వే; బరోడా అండ్ సెంట్రల్ ఇండియా రైల్వే మదరాసు అండు సదర్న్ మహారాటా రైల్వే; అస్సాం బెంగాల్ రైల్వే; బెంగాల్ నాగపూరు రైల్వే; సౌతిండియన్ బర్మా రైల్వే).

3. ప్రైవేటు రైల్వేకంపెనీవారివి: (బెంగాల్ అండ్ నార్త్‌వెస్టర్న్ రైల్వే; రోహిల్‌ఖండ్ అండ్ కూమాన్ రైల్వే; సదర్న్ పంజాబ్ రైల్వే.

4. డిస్ట్రిక్టు బోర్డులవారివై రైల్వేకంపెనీలచే నడుపబడునవి: ఇవి అంతగా పెద్దవిగావు. మన రాజధానిలో ప్రస్తుతము 5 జిల్లాబోర్డులవారు 263 మైళ్ల రైల్వే వేసియున్నారు. 909 మైళ్లు రైల్వే మఱి 13 జిల్లాబోర్డులవారును వేయ ప్రయత్నించుచున్నారు.

సినెటు మెంబరులు

Miss. De la Hay

మిస్ డి లా హె

Miss. Macdonold

మిస్ మెక్డోనల్, మిషనరీ కాలేజి

Miss. Sreenivasam, B. A., L. T.

శ్రీమతి శ్రీనివాసం, బి. ఏ., ఎల్. టి.

Mrs. Sithamma

శ్రీమతి సీతమ్మ

Sri Sarada Samajam — Anantapur

అనంతపురములో శ్రీ శారదాసమాజపు ద్వితీయ వార్షికోత్సవము

Temple of Marutare



దేవాలయ గోపురము, మారుటేరు

దీనికంతటికిని చాల ధనము కావలసియున్నది. దొరతనమువారు చాల ధనము పెట్టుబడిపెట్టి యున్నారు. 1918–1919 సంవత్సరమువఱకును దొరతనమువారి పెట్టుబడి సొమ్ము 555¾ కోట్ల రూపాయలకు పైగానున్నది. ఇదిగాక 24 కోట్లు రైళ్లకంపెనీవారు వేసిన రైళ్లను దీసికొనునప్పుడు పెట్టుబడి క్రింద సంవత్సరవాయిదాలు వారి కిచ్చియున్నారు. 8 కోట్లు కంపెనీవారల యొద్దనుండి కొన్న సామానులు వగైరాల విలువయును, ఇంతవఱకును దొరతనము వారు రైళ్లు నడుపుటవలన కర్చుపడియున్న సొమ్ము అప్పులమీదదొరతనమువారు భరించిన వడ్డీవగైరాలును, మొత్తము 280 కోట్లు–అనగా మొత్తము 312 కోట్లు పైన దొరతనమువారి పెట్టుబడిగా నీయబడిన 555¾ కోట్లకు జేర్చవలయును. అప్పుడు రైళ్లమీద దొరతనమువారి పూర్తి పెట్టుబడి సుమారు 867¼ కోట్ల రూపాయ లగుచున్నది. మన దొరతనమువారింత సొమ్మును పెట్టుబడిపెట్టగా రైలుకంపెనీలు పెట్టుబడి పెట్టినది సుమారు 62 కోట్లు మాత్రమే. ఇండియా ప్రభుత్వము చాల బీదది. ఇంతసొమ్మెచ్చటనుండి తెచ్చుచున్నదియని యడుగవచ్చును. వ్యష్టిపురుషు లప్పు దీసికొనునటులనే దొరతనము వారును అప్పుచేయుచుందురు. ఇంగ్లాండులో 300 కోట్ల రూపాయలు ఇండియాలో 17 కోట్లు వారు అప్పు చేయుచుందురు. ఇటుల దొరతనమువారు చేయు ఋణములను ముప్పాతికవంతు రైళ్లకొఱకే.

దొరతనమువారికి వచ్చు ఆదాయములో భూమిపన్నే యెక్కువైన దనియు వ్యయములో మిలిటరీ కర్చే యెక్కువ యనియు ప్రజల యభిప్రాయము. కావుననే శాసనసభ్యులును, విద్యాధికులును, సుద్యోగులును రైళ్లపరిపాలనను గూర్చి యంతగా విచారింపరు. కాని దొరతనమువారికి 1918–19 సంవత్సరములో భూమిపన్నులవలన 34⅜ కోట్లాదాయము రాగా రైళ్లవలన 86¼ కోట్లాదాయము వచ్చినది. మొత్తపు ఆదాయములో నూటికి 35 వంతులు రైల్వేలవలని సంపాదనే. కర్చులో గూడ నూటికి 32 వంతులు రైళ్లమూలముననే. మిలిటరీ కర్చు 46 కోట్ల 6 లక్షలు కాగా 42 కోట్లు రైల్వే పరిపాలనది.

ఉద్యోగము లిచ్చుటలో గూడ నన్ని డిపార్టుమెంటులలోను దేశీయులకును తెల్లవారికిని భేదము చూపబడుచున్నది. ఉన్నత శాఖ (సుపీరియర్ సర్వీసు), నిమ్న శాఖ (సబార్డినేట్ సర్వీసు) అని రెండు తరగతుల ఉద్యోగులు గలరు. నెలకు 200 రూపాయలకు పైగా పుచ్చుకొనువారు మొదటి తరగతివారు. వీరి పరమావధి నెలకు 3500 రూపాయలు. దొరతనమువారి పాలనములోనున్న రైళ్లమీద నిట్టి యున్నతోద్యోగులు 447 మంది గలరనియు వారిలో 45 గురు మాత్రమే హిందూదేశీయులు గలరనియు పబ్లికుసర్వీసు కమిషనువారు (1912–1915) తమ రిపోర్టులో తెలిపియున్నారు. ఈ 45 గురిలోను 800 రూపాయలకు పైగా జీతము గొనువారు 11 మందియే నట. తక్కినవారు తెల్లవారు. వారిలో 372 మందికి 172. ది 800 రూపాయీలు పైగా పుచ్చుకొను వారు. పరమావధిగా నున్న 3500 రూపాయీల పుచ్చుకొను దేశీయోద్యోగులు లేనే లేరు. 1918 సం. జూను నెలలో దొరతనమువారి రైళ్లన్నింటిమీఁదను గల సుపీరియరు సర్వీసులో 1408 మంది యుద్యోగు లున్నారు. వారిలో 166 మందిమాత్రమే దేశీయులు; వీరును సాధారణముగా ప్రారంభదశలో నున్నా రని యెఱుంగవలయును.

సబార్డినేటు సర్వీసులోమాత్రము 685965 మంది నౌకర్లకు 668805 మంది దేశీయు లుండ తక్కిన 17160 మంది తెల్లవారు గలరు. దీనిలో 7 రూపాయల వారుకూడ నుండుటే తెల్లవారు తక్కువగా నుంటకు గారణము. ఈ తరగతిలో పై యుద్యోగములకే వారు వత్తురు. మఱియు రైల్వే యున్నతోద్యోగులు తమక్రిందనున్న సబార్డినేటు సర్వీసులోనివారిని డిస్మిస్ చేయుటకు, ప్రమోషను చేయుటకు, బదలాయించుటకు, సెలవులు మున్నగునవి ఇచ్చి యనుగ్రహించుటకు పూర్ణాధికారమున్నది. ఇట్టి అధికారము ఐ. సి. ఎస్. లకును లేదు. సుపీరియరు సర్వీసు రైల్వేయుద్యోగులు ఉన్నతవిద్యాకలితు లగుట సత్యము. ఈపని కింత కర్చగునని గణితములు వేయుటలోను, ఈపని నిట్లు చేయుఁడని సూచన లొసగుటలోను నెక్కుడు చాకచక్యము గలవా రనుట నిజము. అయినను వీరును నరులె. సబార్డినేటు సర్వీసులోని నౌకర్లును వీరివలె జీవితావశ్యకముల సమకూర్చుకొన వలసినవారే. కావున సందఱికిని జీవితావశ్యకములకు లోటులేని జీతముల నిచ్చి, ఉన్నతోద్యోగుల నున్నత విద్యా కౌశలముల కనువుగ ప్రత్యేకము మఱికొంత హెచ్చువేతనములను నిచ్చుట ధర్మము. కాని జాతిభేదముచేసి యీరెండు తరగతులందును ఉద్యోగముల నిచ్చుటయు, అందునను హస్తిమశకాంతరములు గల్పించుటయు నక్రమము. ఇట్టి విపరీతస్థితి మఱేదేశమందును గానరాదు. యూరోపుదేశములలో సబార్డినేటు సర్వీసులోని ప్రారంభ జీతమునకు 22 రెట్లుకు మించి యేయున్నతోద్యోగికిని సామాన్యముగ జీత మీయరు. నార్వే, బెల్జియము దేశములలో నీభేద మింకను తక్కువ. ఎనిమిదిరెట్లే వార. మఱియు దొరతనమువారి సేవలోనే క్రిందితరగతి ఉద్యోగులకు ప్రజలకును తెల్లవారికి హితవు లేనియెడల న్యాయము లభించుట లేదు. ఇట్లుండ నిరంకుశాధికారు లగు రైల్వేదొరలు దాదాపు యేడులక్షల దేశీయులకు దమ యేలుబడిక్రింద నన్యాయ్యము జఱిగించుచున్నా రనిన యబ్బుర మేమున్నది? ఎందుకు కొఱగాని దొర యున్నతోద్యోగపదవిని నామమాత్రము వహించుట. కావలసినపని నంతను నిర్వహింపుచు నగౌరవమునకు హింసలకు బాల్పడుచు దేశీయులు వానిక్రింద బనిచేయుచుండుటయు సర్వసామాన్యము. ఇటుల జాతిభేదపాలనము సాగుటవలన హైందవులు సంపాదనలందే గాక మానప్రాణములందు నైతము కడు దీనస్థితికి వచ్చుచుండిరి. ఆత్మగౌరవము రూపుమాయుచున్నది. ఉద్యోగాభిలాషులై చదువుల నేర్చు యువకులు లక్షలకొలది నిట్లు భంగపడుచుండుట దేశారిష్టమే. దొరతనమువారి యుత్తరవులు జారీచేయుటలో లోపము లేదు. 1870 సంవత్సరమున నొకసారియు 1878 సంవత్సరమునను ఇండియామంత్రిగారు రైల్వేరివిన్యూ శాఖయందలి యుద్యోగము లన్నిటిని పొందుటకు హైందవు

లక్ష్యాలై యుండుటని యుత్తర్వుల జేసియుండిరి. దేవునివర మున్నను పూజారివర మెక్కడ? ఉద్యోగుల నియమించు స్థానికాధికారుల యిష్టములో సర్వమును విడిచినప్పు డెట్టి యుత్తర్వులున్న నేమి లాభము?. గుత్తగొనినటుల నున్నతోద్యోగము లన్నియును తెల్ల వారికై ప్రత్యేకింపఁబడుచున్నవి.

1912-1913 సంవత్సరములో దొరతనమువారు స్వయముగ నడుపుచుండిన రైల్వేయుద్యోగులలో 250 రూపాయలకు దాటిన జీతముగలవారు 500 గలరు. వారిలో 455 తెల్లవారును 42 లక్షల రూపాయల జీతములను పొందగా, తక్కిన 45 గురు దేశీయోద్యోగులును 3 లక్షలరూపాయల జీతమును మాత్రము పొందఁగల్గిరి. స్వదేశప్రభుత్వములచే నడుపబడు రైల్వే యుద్యోగులు 43 రు గలరు. వారిలో తెల్లవారు 32 రు 2½ లక్షల జీతము ననుభవించిరి. దేశీయులు 11 మందియు 37 వేల రూపాయల జీతము ననుభవించిరి. ఇఁక రైల్వే కంపెనీల పరిపాలనలో సర్వము నన్యాయమే. ఈ కంపెనీల యుద్యోగులు 1116 మందిలో తెల్లవారు 1088 మంది 1 కోటి 3 లక్షల రూపాయలును, దేశీయులు 28 మంది 1½ లక్షల రూపాయలను పొందిరి.

దేశీయులలో సుద్యోగార్హులు లే రందురా? పనుల నన్నిఁటిని నెరవేర్చువారు వీరే! అనుభవమునకు లోటులేదు. చాకచక్యమునకు కొరంత లేదు. అయినను ఉత్తరువులపై సంతకములు చేయుటకును హెచ్చువేతనము పొందుటకును వీరు పాత్రులుగారు. దీని రహస్యమును రైల్వేబోర్డు సెక్రటరీగారగు "రైయన్" గారు రాయల్ కమీషనువారి యెదుట 1913 సం. నవంబరు 13 తేదీని దెలిపియున్నాడు. రైల్వే యుద్యోగులను యూరోపియనుల నుండియు ఆంగ్లోయిండియనుల నుండియు నియమించు నావశ్యకత దేశక్షేమము కొఱకట! సైనికనీతిని బట్టి చూచినను, దేశశాంతికొఱకును యూరోపియనులను విశ్వాసార్హపదవులం దుంచుటయు, నేటివులను దూరమున నుంచుటయు నావశ్యకమట! దొరతనమువారి రైల్వేలయందే గాక స్వదేశసంస్థానములవారి రైల్వేలయందును నీ పద్ధతియే సాగుచుండుట తన వాదనకు సాక్ష్యమని రైయన్ గారనిరి. దేశీయులందు జూపబడు నీ యవిశ్వాసము అక్రమము అన్యాయ్యమునైయున్నది. లెక్కలేనన్ని సందర్భములలో దేశీయులు తమ రాజభక్తిని, విశ్వాసార్హతను ఋజువు చేసియున్నారు. ఉద్యోగధర్మ నిర్వహణమునఁ బ్రాణమానధనముల నర్పించియున్నారు. ఆత్మగౌరవమును దేశాభిమానమును గూడ బలి యిచ్చియున్నారు. ఇటీవల జరిగిన ఘోరసంగ్రామమున భారతీయులు జూపిన శౌర్య పరాక్రమములు విశ్వాసార్హత, త్యాగము, శాంతము, ఓర్పు నెన్నెనివిధముల తెల్లవారే యగ్గించి పలికియున్నారు. 1917 సం. ఆగస్టు 20 తేదీ నొసంగిన చక్రవర్తిగారి యాదేశ మున్నది. మాంటేగూఛెల్మస్‌ఫర్డ్ సంస్కరణములు లున్నవి; 1919 సం. డిశెంబరు మహాప్రకటన మున్నది. రాయలు కమీషనుల సలహా లున్నవి. ఎన్నియున్న నేమి? కార్యలు యథాప్రకారమే! ఇట్టివి ఇంకను అనేకములు దేశీయ స్వత్వనిరోధక పద్ధతులు కలవు.

1870 సం. లోనే ఇండియామంత్రి హైందవులకు తెల్లవారితో సమానముగా వసతుల నీయవచ్చునని యుత్తరువులు చేసి యుండగా 50 వత్సరములు గడచినను ఫలితము లేదు. ఎన్ని కమీషనులు పెట్టిననేమి? ఎన్ని విచారణలు జరిపిననేమి? ఎన్ని సలహాలను వారొసంగిన నేమి? వాని నాచరణలో పెట్టింపగల సాధుడు లేనప్పుడు కాగితములలో తియ్యనిపలుకులు ఉన్న లాభమా?

సర్ విశ్వేశ్వరయ్యగారు తెలిపినటుల రైల్వేపరిపాలనము పూర్తిగా దొరతనమువారి పాలనములోనికి దీసికొనిన యెడల కొన్ని కష్టములు నివారణ కాగలవు. సరిహద్దులందు సైనిక వ్యవహారములకు దోడ్పడవలయు నొకటిరెండు రైల్వేలు తప్ప తక్కినవి రాజధానీ గవర్నరుల పాలనమున నుండవలయును. అప్పుడుగాని కష్టముల గూర్చి వెంటవెంటనే విచారించుట-వానినివారించుట-ప్రజాభిప్రాయమును దొరతనమువారు బాగుగ దెలిసికొనుట - పొసగదు. సైనిక వ్యవహారములలో దేశరక్షణమునకై వేవేగము సంచలనమున కనువగు నటులను అట్టి సంచలనము ఇండియా గవర్నమెంటువారికి లోబడి యుండు నటులను సరిహద్దుల రైల్వేలను ఇండియా గవర్నమెంటువారే పాలింపవచ్చును. అందుకొఱకొక మంత్రినిగాని, మెంబరునుగాని నియమించవచ్చును. తక్కిన సామాన్యపు రైల్వేలు రాజధానీ గవర్నమెంటువారి పాలనములో మంత్రుల యధీనమం దుంచుట యుక్తము.

ఈ దేశపు రైల్వేలను నడుపుటలో పాలించుటలో దేశీయులు హెచ్చుగా బాల్గొనుట ధర్మము. ఇందుకు వేనవేలు ఉద్యోగులు కావలసియుందురు. వారికి తగిన తరిబీదును విద్యయు నొసగుట దొరతనమువారి ధర్మము. కావున దేశీయ విశ్వవిద్యాలయములలో మెకానికల్ యింజనీరింగు లోకో ట్రాఫిక్ లెక్కలశాఖలందు అత్యుత్తమ విద్యలను నేర్పవలయును. రైల్వే స్కూళ్లలో ఫోర్మన్, మెకానిక్స్, మున్నగు పనివాండ్రను, జాతి మత భేదము చూపక, తరిబీదుచేయుచుండవలెను. క్రొత్తరైల్వేలు వేయుటకును-ప్రాతరైల్వేలను దొరతనమువారు దీసికొనుటకును వలయుధనమును సేకరించుటలో దేశీయులలో ధనికులను ప్రోత్సహింపవలయును. అట్టి పనులకై స్థానికసమితు లేర్పడుటకు గాను దొరతనమువారు స్థలధనములను, సలహాలను విరివిగా నొసంగుచు దేశీయుల నెల్లవిధముల ప్రోత్సహింపవలయును.

మన రాజధానిలో కోయంబుత్తూరు, గుంటూరు, కృష్ణ, సేలము, తంజావూరు జిల్లాబోర్డువారు 233 మైళ్ల రైల్వేను వేసియున్నారు. 304 మైళ్ళ రైల్వేను వేయ సమకట్టియున్నారు. ఇందుకై వారు 77 లక్షల రైలు పన్నును ప్రోగుచేసినారు. తక్కిన జిల్లాబోర్డులవారును పైవారి ననుకరించి 600 మైళ్ళ రైల్వేను వేయ సమకట్టి 60 లక్షల రూపాయల పెన్నును ప్రోగుచేసి యుంచిరి. ఈ యుద్యమములు చాలకాలమునుండి ఫలరూపము దాల్చకుండ సౌత్ ఇండియన్ రైల్వే కంపెనీవా రభ్యంతర పెట్టుటవలన, తమ వ్యాపారమునకు నష్టమును దెచ్చునని వారు వారించుట వలన, ప్రజాలాభకర మగు నీపని యాగిపోవలసి వచ్చుచున్నది. కొన్ని విషయములలో నీ కంపెనీవారు మితిమీరి యక్రమముగా

నష్టపరిహారమును గోరుదురు. కొన్నిపట్ల దానికిని - అన్నియు వారి కనుకూలముగా నిర్ణయమైనను - చిరకాలము పని సాగనీయరు. కావున నెట్టి కష్టనష్టములకైన నోర్చి రైల్వేకంపెనీల యాతంకముల నంత మొందించుట శ్రేయస్కరము. ఇండియాదొరతనమువారి పెట్టుబడి లాభనష్టముల బాధ్యత యెంత యెక్కువ యున్నను, కంపెనీవారల భాగము స్వల్పమైనను కంట్రాక్టుషరతులు వారి కిష్టము వచ్చినట్లు ఇంగ్లాండులో నిర్ణయింపబడుటవలన చిక్కులు పెక్కులు గల్గుచున్నవి. రాజధానిదొరతనమువారు ఋణమును సమకూర్ప నెంచిన యెడల ధనము దొరకదను సందియ మెంతమాత్రమును లేదు.

యూరపునందలి పశ్చిమదేశములు మూఢజనులచే నిండియుండి పరిశ్రమ లన నెట్టివో యెఱుంగని ప్రాచీనకాలమున హిందూదేశమున చిత్రకళలు పరిశ్రమలు మహోన్నతదశ నందియున్నవి. ఆ కాలపు రాజులు పరిశ్రమల నెన్నో విధముల పోషించెడివారు. శిల్పులను పారిశ్రామిక ప్రజలను పోషించుట రాజు ప్రధానధర్మములలో నొకటి. ఇండస్ట్రియల్ కమీషన్‌వారు వ్రాసినటుల యూరోపు వర్తకులు ఇండియాకు వచ్చినప్పటికిని హిందూదేశ పరిశ్రమ లున్నతదశయందే యున్నవి. యూరోపులో నాగరకమునకు పేరెన్నికగన్న యేదేశముతోను ఇండియా తీసిపోలేదు. అప్పటికి యూరోపులోను ఇండియాలోను గూడ, స్వీయపరిశ్రమలను విదేశపుపోటీవలన జెడిపోకుండ గాచు సంస్థలు విరాజిలుచుండెను. అచ్చటి "గిల్డు" లనబడు ప్రతిష్ఠాపనలును, ఇచ్చటి కులకట్టులును పరిశ్రమలను జక్కగ గాపాడుచుండెడివి. ఇట్లుండగా నొక దేశమునకును మఱొక దేశమునకును రాకపోకలు విరివిగా సాగి, వివిధజాతు లేక ప్రదేశమున గలియుట సంభవించినది. వాణిజ్యవ్యాపారములు వ్యాప్తి నందినవి. సాంఘికనియమములకును, మతాచారములకును సంఘర్షణము హెచ్చినది. రాజకీయ స్వాతంత్ర్యమునకై పెనగులాటలు మిక్కుటమైనవి. పరిశ్రమలకును కళలకును పోటీ పెరిగినది. సామాన్యప్రజల పీడనము దుర్భరమైనది. యూరోపునందు విప్లవములు తలచూపినవి. అందుగడలో నున్న నైసర్గికపరిస్థితుల సహాయమున ప్రతిసంఘమును స్వరక్షణకై క్రొత్తక్రొత్త ప్రతిష్ఠాపనల నెలకొలుపసాగి తదితరులను నిరసింప నారంభించెను. ఎచ్చటజూచినను అశాంతి, తీవ్రత, ఆత్మరక్షణ పరాయణత గాంచనయ్యెను. పరిశ్రమాభివృద్ధికి వలయు భౌతికశాస్త్రములు విరివిగాంచి యుండలేదు. వానికొఱకై ఆగియుండుటకు ప్రజల కోపిక లేదు. అందుగడలో నున్న విధానము నెల్ల ప్రయోగించి సామాన్యప్రజలు వృద్ధికై తహతహపడసాగిరి. ఈదశయే విప్లవము. విప్లవమనగా తిరుగుబాట్లుగాదు. విప్లవ మనగా రాజద్రోహము గాదు. విప్లవమనగా అరాజకము గాదు. ప్రాతపద్ధతులను నిరసించి నూతనమార్గముల నవలంబించి యప్పటి ప్రస్తుతస్థితిని వేవేగము మార్చజూచుటే విప్లవము.

ఇట్టిస్థితిలో ఈస్టిండియాకంపెనీవారు హిందూదేశమున దిగిరి. తమ దేశములోని వస్తువులను ఇండియాకు దెచ్చి, ఇక్కడివానిని దమ దేశమునకు గొనిపోయి వర్తకము చేసికొనుటే వారి ప్రథమోద్దేశము. హిందూదేశపు వస్తువులను ఇంగ్లాండులో అమ్మి మితిలేని లాభమును ఇతరులు పొందుచు తమధనరాసుల నపహరింపుచుండగా ఆంగ్లులు సహింపలేకపోయిరి. ఆధనప్రవాహముల పోకడ నాపి తామే యావర్తకలాభమును పొందవలయు నని వారి సంకల్పము. వారి కప్పుడు తమపరిశ్రమల నున్నతికి దేగల్గుదుమను విశ్వాసము గాని, సామ్రాజ్యమును నిర్మింపగల్గుదు మను పేరాస గాని లేదు. హిందూదేశముతోడి వర్తకమే వారి పరమావధి. హిందూదేశ నాగరికమును చవిజూచుటే వారి చరమగమ్యము. అన్నివిధములను హిందూదేశము వారి యాదర్శమూర్తియై వెలసినది. ఈ కాలమున హిందూశిల్పములను పరిశ్రమలను మోటు వని పలుకు ఆంగ్లులు హిందూదేశమున తయారగు పట్టుబట్టలును దూదిబట్టలును అనుకరణమునకు మించినవని విలపించిరి. వీనిని తమదేశమునకు రాకుండ నాపినగాని, తమపరిశ్రమలకు పోటీ లేకుండ నొనర్చిన గాని, ఆంగ్లపారిశ్రామికజనులు బ్రతుకలే మని ఘోషించిరి. హిందూదేశమనిన వారికి మత్సరము మితిమీరినది. కర్మవశమున నిండియాదొరతనము ఆంగ్లులచేతిలోనికి రాసాగినది. హిందూదేశవస్తువులు ఇంగ్లాండుపోకుండ నాపుటే గాక, ఇంగ్లాండులో తయారైన మోటువస్తువులను దమ చేతనున్న రాజకీయాధికారము నుపయోగించి యీ దేశమునకు బలాత్కారముగ దిగుమతిచేయ గడంగిరి. అట్టి దిగుమతులకు దొరతనమువారు తోడ్పడుచుండిరి. ఆ దిగుమతులతో పోటీకి నిలుచు దేశీయవస్తువుల యుత్పత్తికి ఆతంకములను గల్పింపసాగిరి.

ప్రకృతిశాస్త్రము లభివృద్ధిగాంచుచు వానిజ్ఞానము పాశ్చాత్యపరిశ్రమలయందు బ్రయోగింపబడుచుండగా, మనదేశమున నట్టియవకాశములు కల్లలైనవి. పూర్వపద్ధతులు నిరసింపబడుచుండెను. నూతనవిధానముల నెలకొల్పువారు లేరు. విద్యావిధానము పరదేశీయుల హస్తగతమైనది. వారికి హిందూదేశపరిశ్రమ వాణిజ్యాభివృద్ధి గిట్టదు. కావున హిందూదేశీయులు స్వయముగ బ్రారంభించిన నూతనపరిశ్రమలు నష్టమయినవి. తగినప్రోత్సాహము లేక చెడిన వానిలో దక్షిణహిందూదేశపు లోహపరిశ్రమలు ప్రధానములు. ఈ విఫలప్రయత్నముల నాధారము చేసికొని విపరీతసిద్ధాంతములు కొన్ని తలజూపినవి. ఉష్ణదేశములు సాధారణముగా సారవంతములగు క్షేత్రములు గలిగియుండి, చక్కని వర్షపాతమును పొందుచు పంటల కనుకూలముగ నుండును. కాబట్టి ఉష్ణదేశవాసులు వ్యవసాయము చేసి ముడుకపదార్థములను ఉత్పత్తిచేయవలసిన వారు. సమశీతోష్ణదేశములవారు ఆ ముడుకపదార్థములతో పారిశ్రామిక వస్తువులను తయారు చేయవలసినవారు. ఇది నైసర్గికధర్మ మని కొందఱి వాదన. ఈవాదమునే కొంతవఱ కంగీకరించి దొరతనమువారు ప్రవర్తింపుచున్నారు. వారు ముడుకపదార్థముల యుత్పత్తిని, వాని యెగుమతిని, సిద్ధవస్తువుల దిగుమతిని ప్రోత్సహింపుచున్నారు. ఈ విధానము సాగునటులనే రైళ్లను నిర్మించి పాలింపుచున్నారు.

పూర్వము ప్రతిగ్రామమును దనకు గావలసిన యాహారపదార్థములను పండించెడిది. తక్కిన జీవితావశ్యక పదార్థములను కనిష్ఠసం

ఖ్యకు దెచ్చి సమీపప్రదేశముల నుండి సంపాదింపుచుండెడిది. ఒక గ్రామము వస్తువులు ఆ గ్రామములోనే సాధ్యమైనంతవఱకు తయారగును. తమ యావశ్యకతకు సరిపోగా మిగిలిన వాని నమ్మి, దూర స్థలములనుండి వచ్చు భోజ్యపదార్థములఁ గొనెడివారు. అప్పుడు వ్యాపారకేంద్రస్థానములై భోగలాలసా నియమములై వెలయు రేవులు, నగరములు బహుస్వల్పముగ నుండెడివి. ఇప్పుడు వెండిబంగారములు నగిషీచేసిన వస్త్రములు పాత్రలు, అలంకారములు, కొన్ని యౌషధములు మాత్రము దూరదేశములకు పోగల్గెడివి. ఆ కాలము విశేషము లిట్టివి పెక్కులు.

ఇప్పుడు రైళ్లు ఇట్టిస్థితి నంతను మార్చివేసినవి. పండినయూరు పండనియూరు సమమైనవి. చిత్రకరులున్న నగరము లేని నగరము నొక్కటే. దేశముననున్న సంపద దూరమగును. దూరమున నుత్పన్నమగు యాంత్రికవస్తువులు దేశమున నిండును. పల్లెలందలి సామాన్యజనులు భోగాభిలాషు లగుచుండిరి. కలవారికలిమి వారిభోగములకు జాలదు. ధనమెల్లెడల నున్నట్లే గాన్పించును గాని దారిద్ర్యము ప్రజల బీడించుట హెచ్చైనది. కలవానిని లేనివానిని దుర్వ్యయముల పాల్సేసినవి. రైళ్లు, విదేశవస్తు చయము అర్వాచీన కాలమహిమను బట్టి వచ్చిన రైళ్లు మున్నగున వనివార్యములై పోయినవి. మఱియు నవి జీవితావశ్యకములు నైనవి. గ్రుడ్డిలో మెల్ల యనినట్లు, మన పరిశ్రమలను వెంటనే యభివృద్ధికి దేజాలకున్నను రైళ్లపరిపాలనము దేశీయుల కనుకూలముగ నొనర్చు మార్గములకై విచారణలు సాగుచున్నవి. అందు ముఖ్యముగ నీక్రింది సూచనలు గాన్పించుచున్నవి.

రైల్వేబోర్డులు తొలగవలెను. వానిని సంస్కరించిన లాభము లేదు. అవి ఎన్నడును భారతీయుల క్షేమమునకై పనిచేయఁజాలవు. కావున దొరతనమువారే రైళ్ల పరిపాలనమును పూనవలయును. రైళ్లు మొదలగువాని పరిపాలనము రాజ్యాంగశాఖగా గొనుట యన్ని నాగరిక దేశములందును నాచార మగుచున్నది. దొరతనమువారి పాలనమున నుద్యోగివర్గమునకు హెచ్చుగ న్యాయ్యము జఱుగగలదు. ప్రజల లాభములు హెచ్చుగ గణింపబడును. ప్రయాణికుల నెక్కుడు జాగ్రత్తతోడను సరకుల నెక్కుడు జాగ్రత్తతోడను జూతురు. కర్చులు చాలవఱకు తగ్గగలవు. పనిపాటులవారి కెక్కువ సౌఖ్యమును, న్యాయ్యమును, సంపాదనము లభించును. లంచములు, మోసములు తగ్గగలవు. ఉన్నతోద్యోగులు మిత వ్యయధర్మము నెక్కువగఁ బాటింతురు. దేశధనము ధర్మమార్గమున వ్యయ మగును. దొరతనమువారు ప్రజల మొఱ్ఱలను గ్రహించి యుచితరీతిని పరిహారముల సలుపగల్గుదురు. ఎక్కడనో 6000 మైళ్లదూరాన కంపెనీల భాగస్వాముల కంటె సన్నిహితులగు రాజకీయోద్యోగులు విషయములను దెలుసుకొనుటకు ప్రజలకు అందుగడలో నుందురు.

ఈసూచనలు రైల్వేకమిటీవారి యెదుట నేకగ్రీవముగా భారతీయు లందఱును నివేదించుచున్నారు. అన్ని పక్షములవారు నేకాభిప్రాయు లయినారు. ఎంతటి నిర్లక్ష్యభావము గల దొరతనము కూడ నిట్టి యెడ తాటస్థ్యమును జూపఁ జాలదు. కొలది కాలములో ననుకూలపు మార్పులు కొన్ని రానున్నవి. రైల్వే పాలనమునఁ గల రహస్యములు ప్రజల కేమాత్రమును నిదివఱకు దెలియవు. ప్రజాసామాన్యమునకే గాదు. విద్యాధికులకును, రాజనీతివేత్తలకును దెలిసెడిది గాదు. రైళ్లు దొరతనమువారి ప్రత్యక్ష పాలనమున లేమిని వానిపాలనవివరములు శాసనసభలో వచ్చెడివి కావు. ప్రజలు మేల్కొనినారు. భారతీయులలో నధికసంఖ్యాకులు జాతీయాభివృద్ధియందు విశేషప్రమేయము గల్గినట్టియు, దొరతనమువారి పెట్టుబడికిని ఋణమునకును మూలమైనట్టియు, రైళ్లపరిపాలనమును గూర్చి విచారణ సల్పుదురు గాక.

తన్మయము

కందా భీమశంకరము గారు

తొలుకు లొలుకు వన్నెలు జల-దముల వలఁ
లలితపరిరంభణముల లా-లనము సేయ;
కరము మెల్లని చల్ల తె-మ్మెరల యొడిని,
విరుల మొత్తాల నలరు తీ-వియలగములు
శాబకోత్సాహమున నాడ - చనవు బెనయ;
మెఱయు చడిబరంగులకును - మేళవించి,
గుబురుమాటునఁ, గోకిల - కోమలముగ
విమలమధురానురాగ గీ-తములఁ బాడ;
చెలువుఁ బచ్చికపై విచ్చు - చిన్ని ననలు
మెత్తనగు, నీవిఱుందుల-యొత్తిడియిడు,
మిత్రితీయంబు గైకొన; - మేల్మినుఖము
నీదులావణ్య నిధినుండి - నేనుద్రావ;
మీఁద మిన్నును గ్రిందభూ-మియు హసింప;
నాదు దివ్యానురాగ కాం-తాలలామ,
మిసిమిబంగారు సరి నీదు మేనికాంతి
యుయ్యెలగ, జవ్వనఁపుఁద్రాళ్ల-నూఁపఁబడుచు,
ఒకట నాశయు నుత్సాహ - మొకటనిలువ
సచ్చిదానంద మను నాక-పమును సోఁక;
ప్రకృతిపురుషుల ప్రణయంపు ఫల మనంగ
నేనునీయందు నీవు నా-లోనఁ గఱగి
తన్మయంబునఁ గాంతు మ-ద్వైతసిద్ధి.

భరతవర్షము — గోజాతి

పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి గారు

ప్రాచీనకాలమునుండియు భారతవర్షీయులు, పూజ్యభావమున గౌరవించి, సేవించి, ప్రత్యక్షలాభము నొందుచున్నది గోజాతి. భారతీయులు ఐహికాముష్మిక కర్మలయందును గోసంబంధమును విడచియుండలేదు. వేదములను స్మృతిపురాణేతిహాస గ్రంథములను గోవర్ణనలతో నిండించిరి. వేయునేల? కట్టుకొనెడిబట్టలు పాడుకొనెడి పాటలు-ఆడెడియాటలు - కొలచెడిదేవతలు - సర్వము వారికి గోస్వరూపమే! కాన ప్రస్తుతమిట గోజాతిని గుఱించి కొంత వ్రాయుదును. ఋగ్వేదకాలమున విశేషముగ పాడి కల దనియు ఇప్పటివలె కవ్వముతో మజ్జిగఁజేయుట, దధిపయోప్రాశనము కల దనియు, నేతిని విశేషముగ, భుజించుచుండి రనియు నీ క్రింది ఋక్కులవలన దెలియవచ్చుచున్నది. "శ్రీస్యవో ఘృతస్యథారా ఉపయంతి విశ్వతః" ౧.౧౨౫-౪ "యత్రమంథాంవిబధ్నతే రశ్మీన్యమితవాఇవ" ౧,౨౮,౪ యత్తేసోమ గవాశిరో యవాశిరో భజామహే వాతా పేపీవ ఇద్భవః" 1-187-9. "అభి ద్విజన్మా త్రివృ దన్నం ఋజ్యతే" 1-140-2.

ఈఋక్కునకు భాష్యమునందు విద్యారణ్యులు సోమ, గవ్య, పురోడాశములను మూడువిధములగు నన్నములనుచు "యవ్య" స్థానమున పురోడాశమును వ్రాసిరి. కాని అందును గవ్యమును మాత్రము వదలనందునను "పురోడాశ"ము తగాయిదా ప్రస్తుతాంశమునకు సంబంధము కానందునను వదలితిని. ఎటులనైన ఆకాలమున గవ్యము ముఖ్యాహారముగా నుండుట నిర్వివాదాంశము. మనము కాఫీలో పాలనుఁ గలుపుకొనుచుండినటుల ఋగ్వేదకాలమున సోమరసమున పాలనుబోసి అన్నమును గలపికొని భుజించుచుండి నటుల ఈక్రింది ఋక్కువలన దెలియుచున్నది. "సంతే పయాంసి సముయంతు వాజాః" 1-9-18. ఇఁకను గోసంరక్షణము నరయుదము:

ఆడవులకుఁ గొల్లలు ఉదయముననే గోవులను తోలుకొనిపోయి రాత్రి యింటికి లేక మందకు తోలుకొనివచ్చుటయు, గోవులందు సుఖముగా నిద్రించుటనేటికిని నాటికిని భేదము లేదు. "యద్ధ ప్రభాసి కృత్వ్యాఁ అనుద్యూన నర్విశే పశ్వేషే తురాయ" 1-121-7. "పరామేయంతి ధీతయో గావో నగవ్యూతీ రను ఇచ్ఛంతీ రురుచక్షసం" 1-25-16. తా. అనేకులచే స్తుతింపబడు వరుణునిఁ గూర్చి నా బుద్ధులు, గోవులు సాయంకాలమున గోష్ఠమునుగురించి వెనుకకుఁ జూడకుండఁ బోవునటులఁ బోవుచున్నవి. "సుయవసాద్భగవతీ హి భూయా అథో వయం భగవంతః స్యామ, అద్ధి తృణ మఘ్న్యే విశ్వదానీం పిబశుద్ధ ముదక మాచరంతీ" 1-16-40. తా. ఓగోవా మంచిగడ్డిఁ దినుచు క్షీరసమృద్ధిని గలిగి యుండుము. నీవలన మేమును, భాగ్యాభివృద్ధి కలవార మగుదుము గాక. సర్వకాలము తృణములఁ దినుచు నిచ్ఛావృత్తి సంచరించుచు, నిర్మలజలములఁ ద్రావుచుండుము. ఋగ్వేదమున నశ్వినీదేవతలును ఋభుదేవతలును గోవైద్యులుగా వర్ణింపబడిరి. "యువం పయ ఉస్రియాయా మధత్తం పక్వ మామాయా మవపూర్వ్యం గోః" "యాభి ర్ధేను మస్వం పిన్వథో నరాతాభిరూషు ఊతిభి రశ్వినా గతం" 1-111-3. "నిశ్చర్మణ ఋభవో గామపింశత సంవత్సేనా సృజతా మాతరం పునః" 1-109-8. "నిశ్చర్మణో గామరిణీత ధీతిభిః" 1-161-7. గోవులలో ననేక జాతులు కల వని ఋగ్వేదమున గల "శిప్రిణీ" "వంసగః" మొదలగు శబ్దములచే నూహింపవలసి యున్నది. దీనివలన గోదానము నాటికాలమునను పవిత్రముగా నెంచబడుచున్న దనియు, మహారాజులు ఋషులకు వేలకొలఁది గోవుల నిచ్చుచుండి రనియు ఋగ్వేదము 1-126,3,4 సంఖ్యలలోగల "స్వనయ, శక్తీవంతు"ల గాథలవలనఁ దెలియనగుచున్నది.

క్షాత్రకాలము:- ఈకాలమున పశుపాలనము పవిత్రకార్యముగ నెంచబడెనని యీక్రిందిగాథవలనఁ దెలియవచ్చుచున్నది. సత్యకాముడను జారిణీపుత్రుఁడు తనకు బ్రాహ్మణ్యము నీయుఁడని ఋషుల బ్రార్థింపగా వారు చిక్కిన నాలుగువందల గోవుల నిచ్చి వీని నెప్పుడు వేయి గోవులగాఁ జేసెదవో నాడే నీకు బ్రాహ్మణ్యము కలుగు ననిరి. సత్యకాముఁడు వనమునకు నాలుగువందల గోవులను దోలుకొనిపోయి కొన్నియేండ్లు వనమునఁ గడపి వేయికంటె నధికములగు గోవులనుగాజేసి తెచ్చి ఋషులవలన బ్రాహ్మణ్యము నొందెను.

[చాందోగ్యోపనిషత్ 4 4-5]

ఈకాలముననే శ్రీకృష్ణభగవానుఁడును పాండవసహదేవుఁడును గోపాలకులైన ప్రసిద్ధపురుషులు. నాటి గోజాతి లక్షణములను వాటిస్థితిని వ్యాసమహర్షి మహాభారతమున సహదేవపాత్రము నుండి పలికించియున్నాడు. గోఘృతాదికములు భోజనవస్తువులలో ముఖ్యమైన వనియు తేజోబలముల నవి యిచ్చు ననియు నాటివారెఱుఁగుదు రని పృథివీసూక్తములోని యీక్రిందివాక్యముచే తెలియనగును. "ఊర్జం పుష్టం బిభ్రతీ రన్నభాగం ఘృతం త్వా భినిషీదేమ భూమే" అథర్వవేదము 12-1-29.

ఈకాలమున గోధనము ముఖ్యధనముగా తలంచుచుండిరి. శత్రురాజుల గోవుల నపహరించుట యుత్కృష్ట కార్యముగ తలంపబడెను. గోవులను గురించిన యుద్ధము లీ భరతఖండమున ఋగ్వేదకాలము మొదలు మహమ్మదీయ కాలారంభమునం దాంధ్రదేశమున జరిగిన "అక్కన్న, బయ్యన్న" ల పశువులబీడు తగాయిదాలవఱకు విశేష

ముగ జరిగినటుల చరిత్రలు చెప్పుచున్నవి. విరటుని గోవుల నపహరింపఁ గౌరవులు ప్రయత్నింపఁ బాండవు లడ్డుకొనుటయు నందర్జునకృతోత్తరగోగ్రహణ యుద్ధమును జగత్ప్రసిద్ధమే కదా! పెక్కువేల గోవుల నొక్కచోటున మేపుటకు తగిన బీళ్లుండనపుడు విడివిడి మందలగా జేసి మేపుచుండిరి. విడిమందను పాలించువాడు గోపాలుఁ డనియు పెక్కండ్రు గోపాలురపై నుండు నధికారికిఁ "గోనాయుఁ" డనియు ఛాందోగ్యోపనిషత్తు 6-8-5 సంఖ్యవలన దెలియుచున్నది. [చూడుము. అథర్వవేదములోని సూక్తములను. 2-31-5; 2-31-2; 2-32-1; 2-32-2, 2-32-3.]

అథర్వవేదము 4-21 సూక్తమున పశువుల నరణ్యమునకుఁ దోలుట, వనమునందు ఘాతుకజంతువులవలన బాధ కలుగుట, బీళ్లయందు గడ్డి సమృద్ధిగ నుండుట, పశువులకు రోగములు కలుగుట మొదలగు వృత్తాంతము లింపుగ, వర్ణింపబడెను. ఆసూక్తమునందలి యర్థము- నేటి తూర్పుగోదావరి డెల్టా వాసులగు రైతుల కనుభవసిద్ధమైయున్నది. గోవు పవిత్రవస్తు వనియు కాలితో దాకిన మహాదోష మనియు నథర్వవేదము 13-1-56 నందును శ్రీమద్రామాయణము 75 సర్గయందును వర్ణింపబడి యున్నది. కపిలగోవులమహిమ నెటుల భీష్ముఁడు ధర్మరాజునకుఁ జెప్పెనో భారతపాఠకులకు విశదమే. రాజులు ప్రజలు, క్షాత్రకాలమున గోసంరక్షణవిషయమై విశేషపరిశ్రమం జేసి రని వైదికవాఙ్మయమువలన దెలిసికొనుచున్నారము. ఇతోధికముగ నార్యులు సూత్రకాలమున గోవృద్ధ్యాదికమునకు బ్రయత్నించి రని, సూత్రవాఙ్మయమువలన దెలిసికొనగలము.

సూత్రకాలము: ఈకాలమందు పశువృద్ధి విశేషముగా నుండెను. గ్రామనిర్మాణమును పశువుల కనుకూలముగ నుండునటుల జేయుచుండిరి. చూ. మనుస్మృతి 8-237.

పశువులు గ్రామసమీపమున స్వేచ్ఛగ సంచరించుటకు గ్రామమునకు చుట్టును 400 మూరల దూరమువఱకు మందబయలు లేర్పఱుపవలెను. లేక బలముగలవానిచేత విసురఁబడిన మూఁడుకోలలు పోవుదూరమువఱకయినను మందబైలు లేర్పఱుపవలెను. పట్టణమునకు మూఁడురెట్లధికముగ మందబయలు లేర్పఱుపవలెను. ఈమందబయలుగుర్తు ప్రస్తుతము గోదావరికృష్ణాడెల్టా గ్రామములలో క్షీణించి, నాలుగువందలమూరలకు బదులు నాలుగుమూరలయిన లేనివి కలవు. మందబయలు లేని గ్రామమున మంద లెటు లుండును? ఈకాలమున పశుసంరక్షణాదికమునకుఁ బ్రభువులును, బ్రజలును, ననేకవిధము లగు కట్టుబాటులను జేసికొనిరి. గౌతమధర్మసూత్రమునందలి 12 వ ఖండ్రిక యొక్క భాగమును మన ప్రభువులును, ప్రజలును గమనింపఁదగును. "పశుపీడితే స్వామిదోషః పాలసంయుక్తే తు తస్మిన్ పథి క్షేత్రే అనావృతే పాల క్షేత్రికయోః" గ్రామసమీపము నందున్న పొలమునకు యజమాని ఒంటెకు కనఁబడనంత యెత్తుగ కంచెను వేసుకొనవలె నను నిర్బంధ మానాఁడు గలదు. మనుస్మృతి (8. 230) లో పశువులను మేపువాఁడు, పగలు తోలుకొని పోయినది మొదలు, రాత్రి యజమానియొద్ద నప్పగించువఱకు ఆపశువులకును పశువులవలనఁ బైరులకును కలుగునష్టములను, పశుపాలకుడే భరింపవలెను. ఇంటికడ నొప్పగించిన పిమ్మట, యజమానుని దగు నని మందలోఁ జెడిపోయినను, క్రిములు మొదలగు వానిచేఁ జంపఁబడినను కుక్కలు మొదలగు వానిచేఁ గఱవఁబడినను మిట్టపల్లములఁ బడినను, అశ్రద్ధగా మేపుట వల్ల నశించినను కలిగెడి పశునష్టమును మేపువాఁడు భరింపవలెననియు, మున్నగు నియమములు ఆనాఁడు కలవు. వానివలనఁ బశుసమృద్ధి కలిగి దేశము సుభిక్షముగ నున్నట్లు కన్పడుచున్నది.

బౌద్ధకాలము: బౌద్ధమత ప్రచారమువలన గోమేధము లడుగంటెను. అశోక చక్రవర్తి భరతఖండమున నే కాక యూరప్ ఖండములకుఁ బశువైద్యశాలల నేర్పరచిన ప్రతీతికలదు. అన్యఖండములలోగూడ పశువైద్యశాలల నేర్పఱచిన మహానుభావుఁడు స్వదేశమున నెంతటి ఘనకార్యముల జేసియుండునో, మన మెట్లూహింపగలము? పశువైద్య సంబంధములగు నాటిగ్రంథములు మన కిపుడు లభింపకపోవుట దురదృష్టము. యాజ్ఞవల్క్యస్మృతి వ్యవహారకాండము నందు గోవున కనుకూలముగ గ్రామనిర్మాణ ముండవలె నని కలదు. గోజాతి తండోపతండములుగా వృద్ధినొందుటచే, జనులా గోజాతికి వేర్వేఱు గుర్తుల నుంచుచుండిరి. ఔక్షకము గవ్యా వాత్సకము మహోక్షము జాతోక్షము తర్ణకము శకృత్కరి దమ్యము ఆర్షభ్యము ఇట్వరము నస్యోతము ప్రష్ఠవాట్ శాకటము ప్రాసంగ్యము మున్నగు పేరు లిందులకు తార్కాణములు. ఆవులకును నైచికి ద్వివర్ణి త్రివర్ణి మొదలగు నామములును రంగులననుసరించి ధవళ శబలాది నామములును కలవు. గొడ్డావునకు వశ యనియు, ఈచుకొని పోయిన యావునకు అవతోక మనియు, ఇట్లు ఆయా అవస్థాభేదములను బట్టి నామభేదములును గలవు. బౌద్ధుల కాలమున హెచ్చుగ పాడిపంటలుకలిగినను దేశీయులకు తృప్తిలేక తమవాఙ్మయమునందు, నేతిసముద్రమును, పాలసముద్రమును, పెరుగుసముద్రమును ఇక్షుసముద్రమును గల్పించిరి. ఈకాలమున ఇక్షు, సర్పి, దధి, క్షీర, సముద్రము లింకి పోవుచున్నవి గాని "సురా" సముద్రమాము మేత్రకొత్తరాభివృద్ధిగా నుప్పొంగుచున్నది. పాడికి నెలవగు క్షీరములనుండియే యైశ్వర్యాధిదేవత యగు లక్ష్మి యుద్భవించె నని కవులు కల్పించియుందురు. కర్షకులయింటఁ బాడియుండు ననియు వారియింట లక్ష్మియుండు ననియుఁ గాబోలును హాలచక్రవర్తి తన గాథాసప్తశతిలో కర్షకకన్యను వర్ణింపుచున్నాఁడు.

శ్లో. పేచ్ఛంతి అణి మిసుచ్ఛాపహి ఆహలి అస్య పిత్త పాండురిఅంథుఅం దుద్ధ సముద్దుత్తరం తలచ్ఛింవి అస అప్హా

పౌరాణికకాలము: ఈ కాలమునందు బౌద్ధమత సంఘర్షణముచే భారతీయులు అహింసాకర్మాసక్తులై విశేషించి గోహింసను మానినందునను, గోవునందు పూజ్యాతిశయభావము కలుగుటచేతను, గోబృంద మీ కాలమున నత్యధికముగ వృద్ధి నొందెను. సహదేవ శాస్త్రాది పశుచికిత్సాగ్రంథము లీకాలముననే బుట్టియుండు నని తోచుచున్నది. 'అత్రేయ'స్మృతిలో ప్రతిసంసారికిని అథమ మొక

పాడియావైనను కలిగియుండనియెడల నాసంసారి దురదృష్టవంతు డను తలంపుతో గాబోలు నిటు లనుచున్నాడు:

శ్లో॥ యస్యైకాపి గృహే నాస్తి ధేను ర్వత్సానుచారిణీ
మంగళాని కుత స్తస్య? కుత స్తస్య తమో క్షయః?

పౌరాణిక కాలమునందు చెప్పఁబడిన గ్రంథములలో గోవ్రాతము నమిత గౌరవముతో వర్ణించియున్నారు. "భారవి" మహాకవికృత కిరాతార్జునీయమునందు, అర్జునుని ప్రయాణమధ్యమున గొల్లపల్లెలలోని గోవు లిటుల వర్ణింపబడెను.

శ్లో. ఉపారతాః పశ్చిమరాత్రిగోచరా దపారయంతః పతితుం జవేన గాం, సముత్సుకా శ్చక్రు రవేక్షణోత్సుకం గవాం గణాః ప్రస్నుతపీవరోధసః.

శ్లో. గతాం పశూనాం సహజన్మబంధుతాం
గృహాశ్రయం ప్రేమ వనేషు బిభ్రతః
దదర్శ గోపా నుపధేను పాండవః
కృతానుకారా నివ ధేను రార్జవే. భారవి. 4 సర్గ.

అంబరీషుని గోదానాతిశయమును గురించి భాగవతము నవమ స్కంధమునం దిటుల "పోతన" మహాకవి వర్ణించుచున్నాడు.

శా. పాలేరై ప్రవహింప నంగరుచులం బ్రాయంబులన్ రూపము
ల్మేలై ధూర్తలు గాక వెండిగొరిజ ల్హేమోరుశృంగంబులం
గ్రాలం గ్రేపుల యట్టు నాకుచును, రంగచ్చేలలై యున్న మం
దాల న్యర్బుదషట్క మిచ్చె విభుఁ డుద్యద్వైదికశ్రేణికిన్.

మహమ్మదీయకాలము

ఋగ్వేదకాలము మొదలు పౌరాణికకాలము వరకు "గోమేధాది" యజ్ఞములలో ఏవశిష్ఠునివంటి బ్రహ్మర్షి వచ్చి నపుడో తప్ప, గోవధ విశేషముగ లేదు. సంస్కృతమహాభారతము ఉద్యోగపర్వములోని నహుషుని చరిత్రముఁ జూడ, గోవధ కూడ దని శాస్త్రకాలమునందే కొంత చర్చ బయలుదేరిన దని తోచెడిని. బౌద్ధపౌరాణిక కాలములలో గోవు లింతింతనరాని యభివృద్ధి నొంది నవి. భారతీయుల దురదృష్టము కొలది భారతీయుల ధనము విదేశ ములపాలగుటయే గాక, రాజ్యములు పోవుటయే కాక, భారతీయులు తల్లితో సమానముగను పవిత్రవస్తువులలో మిక్కిలి పవిత్రవస్తువు గను, ఎంచుకొనెడిగోవు, మహమ్మదీయులకాలమున నమితముగ నాశముఁ జేయబడెను. దేనిని వధించిన మనము మహాదోష మని తలంతుమో దానిని మహమ్మదీయులు తమ మసీదులలో వధించిన పుణ్య మని తలంచిరి. ఇది దేశ దురదృష్టహేతువు కాదా?

సీ. నవకోటిపరిమిత ద్రవిణమే భూపతి
భండారమున నెప్డు బాయకుండు.
ఏకోనశతదంతు లేరాజు ఘనశాల
నీలమేఘంబులై లీలఁ గ్రాలు
బలవేగరేఖ న ల్వదివేలు తురగంబు
లేనరేంద్రునిపాగ నెప్డునిలుచుఁ
బ్రతివాసరంబు డెబ్బదియేను పుట్లనే
యేవిభుమందల నెపుడుగలుగు

గీ. నట్టిస మధిక విభు-వగు కులోత్తుంగరా
జేంద్రచోళవిభుని-కిష్టసచివ
తంత్రముఖ్యుఁడగుచు-మంత్రిగోవింద నం
దనుఁడు కొమ్మన ప్రధానుఁ డొప్పెం.

[కేయూరబాహుచరిత్రము]

ఈ పద్యమును చిత్తగింపుఁడు. దినమునకు 75 పుట్ల నేయి కలుగుట కెన్నివేల గోవు లుండవలయునో నే దూహింప శక్యము కాకున్నది. మహమ్మదీయ కాలమునను "అమృత మహల్" "పుంగనూరు" 'వంగోలు' మొదలగు చోటుల నుండిన గోజాతి ప్రసిద్ధికెక్కియే యున్నది. మైసూరునవాబగు "టిప్పుసుల్తాను"దండయాత్రల నతిత్వరితముగఁ జేయుటకు మైసూరు రాజ్యమునందలి యెద్దులే కారణమనియు వస్తుసామగ్రి నవి వేగముగా కొనిపోవుటచేతనే చురుకుగా సైన్యములను నడపించువాడనియు, ప్రఖ్యాతి కలదు. ఎటులనైనను మహమ్మదీయ కాలమున లోకవిఖ్యాతి నొందిన మన గోబృందము చాలవఱకు తురుష్కులపట్టుదలచే మహమ్మదీయకాలమున నశించిన దని తలంపవలసియున్నది. స్వదేశప్రభువులు మాత్రము గోసంరక్షణమునకొఱకు నాడును విశేషముగ పాటుపడిరనుటకు సందియములేదు.

ఆంగ్లేయులకాలము

గోజాతి ప్రస్తుతము ఆంగ్లులపరిపాలన కాలమున వృద్ధినొందలే దని విచారించుచు వ్రాయవలసియున్నది. ఎన్ని "క్యాటిల్‌షోలను" పెట్టిన నేమి? ఎందఱు గోశాలల నేర్పరచిన నేమి, గోవృద్ధి సందేహాస్పద మగుచున్నది. గోవులు తిరుగుటకుఁ దగిన బీడులు విశేషముగా తోటలుగానో సస్యక్షేత్రములుగానో మారినవి. గ్రామములకు ప్రాచీనకాలమునం దేర్పఱుపబడిన మందబయళ్లు జనవృద్ధిచే జనులగృహములుగానో, కబ్జారితిపడిన రైతుల పొలములుగానో, మారినవి. ఇంకొకమూలఫారెస్టుడిపార్టుమెంటువారు ప్రాచీనగోక్షేత్రములలో నరణ్యనిబంధనల నేర్పరచిరి. "క్యాటిల్‌షోలమూలమున" "బ్రెజిల్, జ్యావా" మొదలగు దేశములనుండి పాశ్చాత్యవ్యవసాయకులు శ్రేష్ఠగోవృషభముల నేరి, కొని పోవుచున్నారు. మఱియొక వంక ఉన్న గోభక్షకులకు తోడు, నాంగ్లేయులును గోబృందమును తమ హృదయాగ్నియం దాహుతి వేయుచున్నారు. ఒక్కసోల్జర్ల భోజన నిమిత్తమే సం॥రం ఒకటికి ఒకలక్ష యేబదివేల గోజాతి వధింపబడు బడుచుండె నను నైతిహ్యము కలదు. "మాపైని క్రొత్తపన్నును వేయుడు, ఆధనముతో నాస్ట్రేలియానుండి మాంసపుడబ్బాలను దెప్పించి సోల్జర్లను దృప్తినొందింపుఁడు. మాగోజాతినిమాత్రము వధింపకుఁడు." అని జార్జిప్రభువు పట్టాభిషేకసమయమున నొక విజ్ఞప్తిని ఉత్తరహిందూస్థానమువారిచే, కొన్ని లక్షలవ్రాలతో చక్రవర్తికి సమర్పింపబడె నని, వార్తాపత్రికలలో జదివియుంటిమి. దాని

గతి యేమయ్యెనో తెలియదు. బహుశః భారతీయుల యితరవిజ్ఞప్తుల వలె నదియు బుట్టిదాఖలై యుండును. మనగోజాతి క్షీణించుచుండుటచే ఖండాంతరానీతము లగు "హార్లిక్సుపాలు, నెస్సెల్సుపాలు, మెలిన్సుఆహారము" మనకు గతియగుచున్నవి. పూజ్యురాలగు గోవును మనము గణనఁజేయనియెడల మన యాయురారోగ్య భాగ్యములు క్షీణించుట యొక లెక్కలోనిది కాదు. ఈగోజాతి వృద్ధినొంద పరమేశ్వరుఁడే యేదేని విధానముం గనిపెట్టవలె నని కొన్ని వత్సరములనుండి డోలాందోళితమనస్కులై కొందఱు పరితపించుచున్నారు. దానికి తగినవిధానము భగవంతుఁడు చేయుచున్న సూచనలు పొడకట్టుచున్నవి. నైజాము రాజ్యమువంటి మహామ్మదీయ రాజ్యమునందును, ప్రతిగ్రామమునందును చాలవఱకు గోభూమిగ నుండవలె నని శాసనము ఉదయించినవి. గోజాతి నెగుమతిం జేయకుఁడని ప్రజాప్రతినిధులు ప్రభుత్వము నడుగ సాహసించుచున్నారు. "అయినాఅక్బరీ" యను గ్రంథమునఁ జెప్పబడినటుల బ్రిటిషుపాలనములో 17 వ శతాబ్దప్రారంభమున యకరములకు 1338 పౌనుల ధాన్యముపండి 19 శతాబ్దమున యు 1కి 8,9 వందల పౌండ్లధాన్యమే పండినను నేడింకను పంట తగ్గినను, మనకు కొదువలేదు. కాని మన సరస్వ మగు గోజాతి వృద్ధినొందగల యవకాశము ఉన్నఁజాలును. దయాళుఁడగు ఈశ్వరుఁడు మన కీయర్థమును అనుగ్రహించు గాక. గోబ్రాహ్మణులకు సదా శుభ మగుఁగాక. లోకములు సుఖనిలయము లగుఁ గాక.

నిదాఘదినాంత గౌతమీతీర విహారము

వడ్డాది సుబ్బారాయకవి గారు

విను వ్రాలుచో నుదీచిని దళుక్కని క్రాలు
మెఱుఁగులతో నీలమేఘమాల
యద్దాని క్రింద దావానల జ్వాల రే
ఖల తోడి నల్లని గట్లచాలు
దానిముందర సాంద్రమైన కావిరి గ్రమ్మి
యెడములు కబళించు వృక్షరాజి
దాని కివ్వల దృఢస్తంభపాళీ శిరో
భాగ నిర్మితమైన వారధియును
గీ. దాని పైదారి, దిగువ లోఁతైన వారి
వాయుగతిఁ బాఱు నావిరిబండ్లుఁ, బడవ
తెటిదతికి వేసఁగిసంజ నేఁగువారి
కెల్లఁ గనువిందు రాజమహేంద్ర మందు.

క. నల్లని నీళ్లను గౌతమి
తల్లి కనులపండు వగు నిదాఘపు సంధ్యన్,
దెల్లని నురుఁగుల విఱుగుచుఁ
గల్లోలము లుబుకుచుండ గర్భమునందున్.

సీ. గుండ్రని పెనుగాజుఁ గుప్పె దీపమువోలెఁ
బశ్చిమాంబుధిఁ దేలు భానుఁ జూపి
పలురంగు లద్దిన వలువచెన్నున వన్నె
వన్నెమబ్బులఁ గ్రాలు మిన్ను చూపి
దాఁగిన చీఁకటుల్ తలలెత్తుచుం దాన
మసకారు తోఁపులు దెసలఁ జూపి
నీలాలవలెఁ దేటి నిర్మలం బగు నీట
విడిసంజఁ గ్రొంజాలు బెడఁగుఁ జూపి
గీ. చండకర ధాటి మూర్ఛిల్లు జగతిమీఁదఁ
జిఱుతకరువలి చలిమిరుల్ చిలుకుచుండ
నావలను తూఁగు నేత్రానసములఁ బోలుచు
గౌతమీతటి యలరించుఁ గన్నప్రజల.

తే. పసరు టాపులలోఁ గప్పువడిన పెద్ద
గుండ్ర గుమ్మడిపం డెంచుకొండ్రు మదిని
బశ్చిమాంబుధికరడులు పైకొనంగ
మాటువడఁ జూచి మార్తాండమండలంబు.

తే. తలలు క్రిందుగ గవుల మ్రాఁకులను బగలు
వ్రేలు కొండగబ్బిలములు బైలువెడలె
నిరులుతోఁ గూడఁ, గడసంజ నెల్లకడలఁ
దల్లివెను వెంటఁ బఱతెంచు పిల్లలట్లు.

ఆ. కొండగబ్బిలములు కుతుకొండి పయి నెక్క
లార్చుకొనుచు డాయ నలలచేతు
లెత్తి వానినోరి కిడు నందికగ నీరు
ప్రేమ వెల్లి గౌతమీమతల్లి.

క. పేదకు సిరియొత్తుకొనున్
బైదలి యొక్కొక్కతె చెట్టపట్టున దానన్
దూదివలెఁ దోఁచు శీతల
పాదుఁడు వెలుఁగొందఁడే తుపారోగమునన్.

సీ. అరచందురునకు సుందరరూప సాహస్రములు
ఘటిల్లఁ జలించు నలలనలుప్ర
నలలమీఁదను దళతళలు దేరఁగ వెండి
జలపోఁత సలుపు వెన్నెలలచెలువు
వెన్నెలలకు నింత వింతజా దౌనగూడఁ
జదలఁ బర్విన యెఱసంజ సంయ
నెఱసంజ మెలమెల్ల నిసువంక దిగ జాఱ
నిజబాధు నలరించు నిసిపెడంకు
గీ. నిసి ధరించిన గువ్వక స్నిలిచీర
కరణి రాణించు నంతరిక్షంబుడంబుఁ
గాంచుచును జల్లగాలి సేవించు జనులు
రేయి మొగమున నదిదొరఁ బాయఁ గలరె?

కానుఁగుచెట్టు

పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులు గారు

నక్కదోసకాయ యూరుఁగాయ. గోంగుకూరపచ్చడి. బఱ్ఱెపెరుఁగు అంతే. అంతకంటె నక్కడ నేమిదొరకును? అవే పంచభక్ష్య పరమాన్నములు. ఇట్లనుదినము వేళపాళయని లేక కోర్నిపాటి సుబ్బరాజుగారన్నప్రదాన మాచరించుచుండిరి. అన్నము జొన్నయన్నము. విస్తరి బొద్దుమేడియాకువిస్తరి. ఉప్పు జాతియుప్పు. నీరు దిగుడుబావినీరు. ఇప్పటిమాటయా? దాదాపుగా నూఱేండ్ల క్రిందటిమాట. ముప్పదిసంవత్సరము లిట్లా బ్రాహ్మణుఁడన్నప్రదాన మొనర్చినాఁడు. మహానుభావుఁడు. నిర్గర్వుఁడు. నల్వురు మోయఁదగిన చొప్పమోపును తానే పొలమునుండి తలపైఁ బెట్టుకొని తెచ్చి బఱ్ఱెలకు వేయును. వానిపాలు పాలికాఁపులచేఁ బిదికింపక తానే పిదుకును. ఇంట నందఱకాతని భార్యయే వంట చేయును. వంటలక్కలు కాని నీళ్ల బ్రాహ్మణులుకాని వారి కెవ్వరును లేరు. ఉంచుకొనవలసిన యావశ్యకతయు వారికి లేదు. తమయింటిపని నొకరిచేఁ జేయించుట వారు తప్పుగ భావించుచుండెడివారు. పచనాదికృత్యములను బైవారిచేఁ గూలిపెట్టి చేయించినయెడల నతిథిపూజాఫలము పరిపూర్ణముగఁ దమకు సిద్ధింపదేమో యని వారికి భయము. పాలుమాలికలేక, యొడలు దాఁచుకొనక భూతసంతుష్టిచేయుటయే పుణ్యకార్యమని నమ్మి వారట్లు చేసిరి.

మగనికిఁ దనకుఁ దవ్వెడుబియ్యము కుతకుతలాడించుటకే యీ కాలపుఁగులకాంతల కోపికలేదు. దొడ్డిలో దాసి. వీథిగుమ్మములో సేవకుఁడు. ఇంటిలో వంటలక్క. ఇంతపై బలగమున్నఁగాని యాలుమగని కంటె నెక్కువలేని యిద్దఱకాపుర మీ దినములలోఁ గడతేఱకుండ నున్నది. పంచపాళిలో వాఱవైచినబట్ట భటునిపాలు. పెరటిలోఁ బాఱవైచిన తప్పెల దాసిపాలు. పడమటింటిలోని పప్పునేయి సామాను బాపనక్కపాలు. అమ్మగారు పడుకటింటిలో నారంగజేబు నవలను జదువుచు నావులింతలపాలు. అయ్యగారు రణాబిల్లపై సంతకములతో నప్పులపాలు. ఇంతేకదా యిప్పటి సంసారముల సౌభాగ్యము! అతిథిపూజలేదు సరేకదా-పతివిస్తరిలోఁ బచ్చడిమెదుకులయినఁ జేసిపెట్టినదేది? వంటప్రొయ్యియొద్దఁ గూరుచుండునెడల మొగము మెఱుఁగు కరఁగి పోవునప్పుడు మగనిమొగాన నింక మొద్దులేకాని మఱియేమున్నది? ప్రాసయతి మంజరీద్విపదలో నుండవచ్చునో లేదో తెలియును గాని, పప్పుడికిన తరువాత నుప్పువేయవలయునో - యుడుకకముందు వేయవలయునో- తెలియదు. ఉండలు జిల్లెడుగాయలు కాకుండ నత్తెసరువేయఁగల యమ్మగారన్నపూర్ణాదేవిగారు. వంటయింటిలోని ప్రాణాహుతులతోను బజారులోని కారపుఁబూసతోను గాపురము లెట్లో జరుగుచున్నవి. జరుగక మానునా? కాలచక్రము నెవరడ్డగలరు? ఆయువుండగా నెవరేమి చేయఁగలరు? మగలబ్రదుకులే యిట్లు దిగనాఱునప్పుడు మఱఁదుల బావల యత్తల బ్రదుకు లడుగవలయునా?

కాని యాహా! ఏమిదుర్గమ్మ!! దూపాటి సీమనుండి వచ్చినవాఁ డొకఁడు. నల్లమలనుండి వచ్చినవాఁ డొకడు. కోనసీమనుండి వచ్చినవాఁడొకఁడు. పలనాటి సీమనుండి వచ్చినవాఁ డొకఁడు. ఇట్లెందఱో యతిథులై రాగా, వారి కందఱకు బహుపరిశుభ్రముగా వండి, భర్త కుట్టి సిద్ధపఱచి యుంచిన యాకులలో వడ్డించి, వారు సంతుష్టిగ భుజించినతరువాతఁ దాను భుజించును. ఇట్లొక్కదినమా? ఒక్కమాసమా? ఒక్క సంవత్సరమా? ఆఁడుదాని పరిపూర్ణసహాయ్యము లేకుండ బ్రహ్మదేవుఁడైన నన్నప్రదాన మాచరింపలేఁడు. అన్నప్రదానపుణ్య మంతయు నంగనదే!

ఇఁక నీయతిథులకు సాయంకాలమున మూఁడుగంటలగుటతోడనే—ఆనపుఁగాయదినములలో తంపటివైచిన యనుపగుగ్గిళ్లు - లేజొన్నకంకులదినములలో నూచబియ్యము- మొక్కజొన్న పొత్తుల కాలములో మొక్కజొన్న పొత్తులు - ఇట్లు ఏయే కాలములో నేది వచ్చునో-యది యల్పాహారముగ వారియెదుటఁబెట్టి తాను చేగునపమంత గంటము చేతఁ బుచ్చుకొని, తాటియాకులపై భాగవతమో హరివంశమో మఱేదియో యా సుబ్బరాజుగారు వ్రాసికొనుచుండును. ఇట్లాతఁ డెన్నిగ్రంథములో వ్రాసినాఁడు. కవీశ్వరు లాతనికిఁ గన్నులఁ గట్టినట్లుందురు. తిక్కన సోమయాజి యాఱడుగుల పొడువగువాఁడని-గ్రద్దముక్కు కలవాఁడని-నడుముకట్టులోఁ జురకత్తి కలవాఁడని-కాలినమొక్క జీడిపప్పు రంగువాఁడని-యాతఁడా యతిథులతోఁ జెప్పుచుండును. చేతిలోనున్న యనుపపప్పు ముందుఁ గథలోనున్న కాలినమొక్క జీడితప్పెక్కువ రుచింపకుండుటచేఁ గాఁబోలు వారామాటలను గణింపకుండెడివారు. తిక్కన సోమయాజిగారిట్లుండెనని మీకెట్లు తెలిసినదని యాయన నెవ్వరు నడుగలేదు. అడిగినయెడలఁ గారణ మాయనకుమాత్ర మేమి తెలియును? అట్లాయనకుఁ దోఁచుట యే కారణము. పింగళి సూరన్నగారికి ముందు దంతములలో నొకటిపొడుగని యొకటిపొట్టి యని చెప్పును. ఆయనకు ఆలాగునఁ గనఁబడుచుండఁగ నెవరు కాదనఁగలరు? ఒకనాఁడు తాను తనభార్యయుఁ బండుకొని యుండగాఁ దాను "దుర్గా! పోతరాజుగారెట్లుండురని నీయభిప్రాయ"మని యామె నడిగెను. ఈప్రశ్న యామెకెందులకో బోధపడదు. "పొడుగుగాను, సన్నముగాను నుందురని నే ననుకొందునని" యామె బదులుచెప్పెను. భర్తయడిగిన నడుగును గాక! భార్యకీ ప్రత్యుత్తర మెందులకో యంతకంటె బోధపడదు. "ఆలా

గునఁ గాదుసుమీ. పొట్టిగా నుండును. తగుమాత్రమైన బొజ్జగలిగి యుండును." అని భర్త బదులుచెప్పెను. ఔనని, కాదని, భార్యాభర్త లిట్లొక్కనిముసము సంభాషించుకొన్న మీఁదట భర్త - "నే నన్నమాటయే నిజమగునెడల—నదిగో—గోడబల్లమీఁదఁ బెట్టిన మద్దెలయున్నదే. అది గణగణ మ్రోఁగును" అనుసరి కేదైన యెలుక దానిని గదల్చెనో మఱేమైన జరిగెనో తెలియదు. కాని, మద్దెల గణగణ మ్రోఁగెను. అంత నాతఁడు మహానందమునలేచి మద్దెలను గ్రిందికి దింపి దానికిఁ బూజ లొనర్చి, పోతరాజుగారి మద్దెలయని దానికిఁ బేరిడి పోతరాజుగారి గజేంద్రమోక్షాదిగాథలలోని పద్యములన్నియుఁ గీర్తనములుగాఁ బాడుకొనుచు మద్దెల వాయించుకొనుచుండెను. ఇది జరిగి యిఱువదేండ్లు దాఁటినది. అల్పాహార కాలమునం దీకథ యతిథులకుఁ బ్రతిదినమును జెప్పును. అట్లు కొంతసేపుచెప్పి—

క. "పలికెడిది భాగవతమఁట
పలికించెడి వాఁడు రామ-భద్రుండఁట నేఁ
బలికిన భవహర మగు నఁట
పలికెద వే ఱొండుగాథ పలుకఁగ నేలా?"

యను పద్యమును చదివి "ఆహా! మహానుభావుఁడు! ఎంతమృదులముగా-నెంతలలితముగా-నెంతమనోహరముగాఁ-జెప్పినాఁడో! మా తండ్రి-పోతరాజుగా రిప్పు డెక్కడ నుండునో" యని కన్నుల నీరు జలజల రాల్చుచుండును. ఊచబియ్యపుఁ బదనుచేఁ జొంగలు గార్చుచున్న భక్తిప్రియులకుఁ బోతరాజుగారి కవిత్వ మప్పుడు కావలయునా?

ఇట్లు కొంతకాల మత్యుచ్ఛ్రయముగా నాసంసారమునకు దినములు జరిగినవి. కాల మొక్కరీతిగాఁ గడచునా? వర్షములు వెనుకఁ బట్టినవి. పంటలు తగ్గిపోయినవి. క్షామము తలచూపినది. అందువలన నతిథులు మఱింతవచ్చుచున్నారు. అందఱకు సంతుష్టిగఁ బెట్టుచునేయున్నాఁడు. అప్పులు చేసినాఁడు-పాటిపెరళ్లమ్మినాఁడు. ఇల్లమ్మినాఁడు. ఇంటిలోఁ బాత్రసామగ్రి నమ్మినాఁడు. కోటప్పకొండ మ్రొక్కుతో సంబంధించిన తన యెడమకాలి వెండి కడియ మమ్మినాఁడు. అమ్మగా మిగిలిన రెండు గేఁదెలుకూడఁ జచ్చిపోయినవి. ఇంటిలో నేమియు లేదు. మట్టమధ్యాహ్నమగు సరికిద్దఱతిథులు వచ్చినారు. ఇంటిలో వరసోలెడు గింజలు లేవు. అప్పుడు భార్యయొద్ద కాతఁడుపోయి యిప్పుడువచ్చిన యతిథులను బూజించుటెట్లు?—అని యడిగెను. పసపురాచిన దారమును మెడను గట్టుకొని మంగళసూత్ర మిచ్చి "ఇది యమ్మి వారికిఁ గావలయు సామగ్రిని తెండు. అమ్మాయి చద్దియన్నము తినినది. మన మీదినమున భుజింపవలదు. వారికి సాయంకాలము కాకుండ భోజనముపెట్టి పిల్లను దీసికొని రాత్రి యెటకైనఁ బోవుద"మని భార్య పలికెను. మంగళసూత్రమునకు రెండు వరాలు కాఁబోలు వచ్చినది. కొంతవ్యయపఱచి యాయతిథులకు సంతుష్టిగా భోజనముపెట్టి శిష్టాన్నము కొంత సాయంకాలమునఁ గూఁతునకుఁ బెట్టి, తాము తినక, వా రారాత్రి యెవ్వరితోడను జెప్పకుండ వెడలిపోవఁ బ్రయత్నించిరి. కాని, యీ యూరనున్న యొక సంపన్నుఁడీ యంశమును గర్ణాకర్ణిగా విని యాయనయొద్ద కారాత్రి వచ్చి "సుబ్బరాజుగారూ! మీకు దుర్దినములు వచ్చినవి. దరిద్రతకంటె దుస్థితి లేదు. మిమ్ము నేను గనిపట్టుకును. మీ రెక్కడికిని బోవలద"ని చెప్పెను. "ఓయబ్బ! దుష్టదినములు మాత్రము మమ్మేమి చేయఁగలవయ్యా? దరిద్రము పోతరాజుగారు పడలేదా? ఆయనకంటె మే మెక్కువ వారమా? ధర్మబుద్ధిచే నొకరు నాకింతపెట్టఁగ నేను దినువాఁడనుగాను. పోతరాజుగారిని రక్షించిన యొంటిమెట్ట కోదండరామమూర్తి మమ్ముల రక్షింపకుండును? అడవులఁబట్టి పోవుదుము. నాయనా! పోతరాజుగారు "అడవి రక్షలేని యబలుండు వర్ధిల్లు, రక్షితుండు మందిరమునఁ జచ్చు"నని చెప్పినారు. మమ్మడ్డు పెట్టకుము. కాని నా దొక్క కోరిక యున్నది. ఎవ్వరైన నతిథులు వచ్చునెడల నీవువారిని చేతనగునంత వఱ కాదరించుచుండుము. అట్లు చేయునెడలఁ బోతరాజుగారు సంతసింతురు అని చెప్పి యాతని నంపివైచి, ఇదివఱకుఁ దానువ్రాసిన తాటాకు గ్రంథము లన్నియు నటుకమీఁదఁ బదిలముగా దాఁచి, తాను వ్రాసిన పోతరాజుగారి భాగవతమును దేవతార్చనపుఁ బెట్టెతోఁ గూడ నంగవస్త్రమునఁ జుట్టి తలపైఁ బెట్టుకొని, పోతరాజుగారి మద్దెల వీఁపునఁ గట్టుకొని, గంటము మొలలోఁ బెట్టుకొని, కూఁతు నెత్తుకొని, భార్యచేయి పట్టుకొని—

కం. శ్రీకంఠ చాపఖండన
పాకారిప్రముఖ వినుత, భండన విలస
త్కాకుత్స్థవంశ మండన
రాకేందు యశోవిశాల రామనృపాలా.

—యని పఠించుకొనుచు వెడలిపోయెను.

II

అది మహమ్మదీయుల రాజ్యము. ఆయూరి పే రేదో తెలియదు. జోడుగుఱ్ఱాల బండిమీఁద నవాబుగారు బయలుదేఱి—'కాసు' తోఁటఁజూచి తిరుగ నింటికిఁ బోవుచున్నారు. ఆదారిలో నొక బ్రాహ్మణుఁడు నిలువఁబడియున్నాఁడు. గుఱ్ఱపుబండి వచ్చుచున్నది. "ఓయబ్బా! ఆఁపవయ్యాబండి! ఒక్కటేపరుగా?" యని బండివాని కాతఁడు కేకవైచెను. బండియాఁపక యాతఁడు తోలుకొని పోవుచుండగా నాబ్రాహ్మణుఁడు గుఱ్ఱపుఁ గళ్లెములను బట్టుకొని బండి నాఁపెను. గుఱ్ఱములు బెదరుచున్నవి. కాని వానిని గదలనీకుండ నాతఁడు పట్టుకొనియున్నాఁడు. ముందుఁ గొంతదూరము పోయిన తురుపు సవారులు వెనుకకుఁ దిరిగిరి. మఱి కొందఱు జనులు మూఁగిరి. నవాబుగారు బండి దిగినారు. ఆయన యొద్ద కాతఁడువెళ్లి "మాయబ్బ! నీవే నఁటయ్యా! ఈ చుట్టుపట్లపొలాల కంతకును రాజవు? సరే కాని, నాకేమైన భత్య మేర్పాటు చేసి, తాటాకు గ్రంథాలు వ్రాయింపరాదఁటయ్యా! నాకు జరుగుబాటుగను నుండును. నీకు ఖ్యాతిగాను నుండును. సుఖముగాఁ గూరుచుండి వ్రాయుదును. నీ కచ్చేరిలోనికి నన్ను రానీయరని నిన్నుఁ జూచుట కిడకు వచ్చినాను. ఎవరేమి చెప్పుకొందురో విననచ్చును. బండి నిమ్మళముగాఁ దోలించుకొనరాదయ్యా" యని నవాబుగారితో

ననియెను. బ్రదుకుదెరువుకొఱకుఁ బ్రభుని బ్రథమమున సందర్శించునప్పటి సంభాషణ మిట్లున్నది. పాపము! భటత్వమెఱుఁగునా? ప్రభుత్వమెఱుఁగునా? మన్నన యెఱుఁగునా? మార్దవమెఱుఁగునా? మర్యాదయెఱుఁగునా? మాటతీ రెఱుఁగునా? అయ్యో! పట్టిజానపదుఁడు. రూపమున మోటు. వస్త్రమున మోటు. పలుకున మోటు. పట్టి నిష్కల్మషుఁడు. అమాయకుఁడు. మనసున నొకటి. నోటనొకటి యున్నదా? శుద్ధ సత్యకాలపువాఁడు. ఋషి విగ్రహుఁడు. హరిహరీ! ఇప్పటి యింద్రజాల మహేంద్రజాల మహామహోపాధ్యాయులలోని వాఁడా? ఇప్పటివారిలోఁ గొందఱు సత్యసంధులకుఁ దక్క దఱచుగా నెవ్వరినిఁ జూచినను నొసలు వెక్కిరింపు. నోరిగిలింపు. మొగమెదుట నమస్కారములు. వెనుకఁ దిరస్కారములు. పలుకు తేనెపట్టు- పిడికిలి కోతిపట్టు. పెదవిని మందహాసము హృదయమునఁ జంద్రహాసము. ఆతఁడిట్టి వారిలోవాఁడా? తన యుపకారపుమాట యేదో యెఱుఁగఁడు. ఎదుటివాని కపకారపుమాట యేదో యెఱుఁగఁడు. మనసులో నేది సత్యమని తోఁచునో యది పైకి రావలసినదే. ఆ వచ్చుటలో నొక సాపులేదు- సంతన లేదు. నీటులేదు మాటలేదు. పట్టికట్టుపడి కంకరరాతి పాకముతో రావలసినదే! ఆతఁ డనినమాటలు విని నవాబుగారు కొంత నిశ్చేష్టితులై యూరకుండిరి. నవాబుగారివంటి వానిని సుబ్బరాజుగా రెట్లు చూడలేదో, సుబ్బరాజుగారివంటి వానిని నవాబుగా రట్లు చూడలేదు. "మాయబ్బ ; అదేమిచూ పయ్యా!

"కారే రాజులు రాజ్యముల్ గలుగవే- గర్వోన్నతిం జెందరే?
వారేరీ సిరిమూఁట గట్టుకొని పోవంజాలిరే భూమిపైఁ
బేరైనం గలదే శిబిప్రముఖులున్ బ్రీతి న్యశస్కాములై
యీరే కోర్కుల వారలన్ మఱచిరే! యిక్కాలమున్ భార్గవా"

యని పోతరాజుగారు సెలవిచ్చిరయ్యా! అడుగక యడుగక యఱువదియేండ్ల కడిగినానయ్యా! నీ పాలా లన్నియు నా కూరకే యిచ్చినను నా కక్కఱలేదు. ఏదో కొలువుచేయించుకోవయ్యా! ఎందుల కింతయోజన? నీ విచ్చు భత్యము నా కేమియు నక్కఱలేదు వింటివా? పూటకొక్క యతిథి కన్నముపెట్టి మిగిలిన గంజితో నా కూఁతును రక్షించుకొందును. నేను నాభార్యయుఁ బస్తుండెదము. కాకేని కాయరో కసరో తినుచుందుము. మామాట కేమి?" అని బ్రాహ్మణుఁడు పలికెను. ఇంకను నవాబుగారు నిల్వ్రుగ్గడవైచుకొని చూచుచుండగా "నీతో నాకేమి పోవయ్యా - రాజన్నవ్వాడు పోతరాజుగారే రాజుగాని నీ వెక్కడిరాజు వయ్యా" యని యాతఁడు పోఁబోవుసరికి నవాబుగారు భటులకుఁ గనుసన్న చేసిరో యేమో కాని నల్వురుభటులు సుబ్బరాజుగారిని సున్నము లోని కెముకలే కుండఁ గొట్టిరి. సుబ్బరాజుగారు రామరామ యనుచు నా దెబ్బలన్నియు నే మాత్రము తిరుగుబాటయిన లేకుండ కన్నయినఁ జిట్లించుకొనకుండ సహించెను. మఱియొక భటుఁడింతలో వచ్చి యాయన జన్నిదమ్మును ద్రెంపఁబోవగ నాతని నెత్తిపై తన గంటము మొదటితోఁ గొట్టెను. వాఁడు గిలగిలలాడుచుఁ గ్రిందఁబడి పోయెను. అంత సుబ్బరాజుగారు కారాగృహముం దుంపఁబడిరి. నవాబుగారు తమ మహలునకుఁ బోయిరి.

III

స్ఫోటకపువ్యాధులచే విషూచివ్యాధులచే నా మహమ్మదీయ గ్రామమంతయు నిండియున్నది. జనులు కుప్పతిప్పలుగాఁ జచ్చుచున్నారు. బండ్లమీఁద వైచి శవములను దీసికొని పోవుచున్నారు. సుబ్బరాజుగారి కారాగృహమున కొక్క నలువది బారల దూరములో నొక కానుఁగు చెట్టున్నది. అది వీధిప్రక్క నున్నది. దాని క్రిందనే, దుర్గమ్మ యామెకూఁతుతో నివసించుచున్నది. తనకుఁ దనభర్త కన్నము లేకపోయినను ఏజిలుగడమో కట్టెపెండలమో తిని కాలక్షేపము చేయఁగలరు. కాని, అయిదేండ్లపిల్ల యట్లు బ్రదుకఁ గలదా? ఆపిల్లను సంరక్షించుట కామె యెచ్చటనైన దాస్యమున కొప్పుకొని చేయవలయునుగదా! ఎక్కడెక్కడఁ దిరిగినను సదుపాయమగు నౌకరి దొఱకలేదు. తుదకొక్కయింట నెల కొక్క వరాజీతమున కొప్పుకొని యాయింటను స్ఫోటకపు వ్యాధిచే బాధపడుచున్న యొక కాంత కుదయమునుండి సాయంకాలము వఱ కుపచారము చేయుట కంగీకరించెను. మాసవేతనములోఁ దీర్చుకొను పద్ధతిమీఁద నొక్కమాడ ముందుగాఁ దీసికొని పిల్లదానికిఁ గావలయు సామగ్రి కొని కుండతోఁ దెల్లవాఱకముందే రవంతవండి, కూఁతునకుఁ బెట్టి దానిని దండ్రిగారాగృహము గుమ్మము వెలుపలవిడిచి తాను సేవకుఁ బోవుచుండును. ఇట్లు పదునైదు దినములు గడచకుండ నామెపిల్లకు జ్వరమువచ్చెను. పుచ్చుకొన్న మాడ కింకను రెండు దినముల సేవబాకి యున్నది. ఋణము తీర్చుకొనకుండరాదనియు, నుచితముగ నెవ్వరి సొమ్మును దీసికొనఁ గూడదనియు నాజ్వరముతోడనే పిల్లను గారాగృహాంగణమున విడిచి సేవకుఁబోయి యాబాకి తీర్చుకొని, యంతటినుండి సేవకు రాఁజాల నని చెప్పెను. పిల్లకు స్ఫోటకము వచ్చినది. రెండీఁతాకు లడ్డు కట్టుకొని యాచెట్టుక్రిందనే వాని చాటునఁ బిల్లను బెట్టుకొని కంటికిమంటి కొక్క ధారగా నేడ్చుచుండును. తండ్రి, కారాగృహమందు భీష్మస్తవరాజమును జదువుకొనుచుండును. ఇట్లుండఁగాఁ బైఁటచాటున గుడ్డలలోఁ బిల్లను బెట్టుకొని యొక్కనాఁ డుదయమున దుర్గమ్మ కారాగృహము నొద్దకువచ్చి పిల్లను దండ్రికి జూపి యేడ్చెను. ఉదయ మయిదు గంటలకే యాపిల్ల మరణించెను. మృతినొందిన తనకూఁతును రోదనము చేయుచున్న భార్యను గాంచి, కన్నులనుండి జాఱిన యిందుపగింజలంతటి రెండు బాష్పముల నట్టె త్రోచివైచి—"ఓయబ్బ! ప్రపంచ మిట్టిదని యెవ రెఱుఁగరు? తొందరపడకు. ఒంటిమెట్ట కోదండరాముఁ డిచ్చినాఁడు. ఆయనయే తీసికొన్నాఁడు. ఓయబ్బ! తనసొమ్ము తాను దీసికొనఁ డేమి? పోతరాజుగారి మాటయందు నాకున్నట్లే నీకుఁ బ్రమాణబుద్ధి యున్నది కావునఁ జెప్పెదను.

"మచ్చిక వీరికెల్ల బహుమాత్రము చోద్యము! దేహిపుట్టువుం
జచ్చుచునుండఁ జూచెదరు. చావక మానెడువారి భంగి నీ

చచ్చినవారి కేడ్చెదరు. చావున కొల్లక డాఁగవచ్చునే?
యెచ్చటఁబుట్టె నచ్చటికి నేఁగుట నైజము ప్రాణికోటికిన్"

అందువలన నిప్పుడు మన యమ్మ వైకుంఠమున నున్నది. నే నెఱుఁగుదును. నాకు రాత్రియే తెలిసినది." అనెను. ఇంతలో స్ఫోటకపుశవము నచటికిఁ దీసికొని రాఁగూడదు. పోపో యని భటులామెను బెదరించిరి. ఆమెయేడ్చుచు "నాయనలారా! పోవుదును. క్షమింపుఁ"డని భర్తవంకతిరిగి "ఎవ్వరికైన నొకటంక మిచ్చినఁగాని యీపిల్లకుఁ దరువాతికర్మము జరుగదు. నాయొద్ద నేమియు లేదు. నేనే తీసికొనిపోయి నా చేతులతోనే యీ పనిచేయవలయునా?" యని గోలున నేడ్చుచుఁ దటాలునఁ బోయెను. ఆమె యేడ్పుచూచి భర్త గుండెలేకావు-బ్రహ్మాండగోళమంతయు గడగడవడఁకిన ట్లయ్యెను. నిజమైన యాపద వచ్చినప్పుడు-అందులో మహాపతివ్రత కాపదవచ్చినప్పుడు — ఆయాపదకన్న కడుపుతోఁ జేరినప్పుడు-పునాదులతోఁ జెల్లగిల్లునట్లు-ప్రకృతి కంపించు ననఁగా నాశ్చర్యమేమి? అంత సుబ్బరాజుగారు—

"లావొక్కింతయు లేదు. ధైర్యము విలోలంబయ్యెఁ బ్రాణంబులున్
ఠావుల్దప్పెను. మూర్ఛవచ్చె తనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితః పరం బెఱుఁగ మన్నింపందగున్ దీనునిన్
రావే యీశ్వర! కావవే వరద! సంరక్షించు భద్రాత్మకా!"

యను పద్యమును జదువుకొని కొంతశాంతిపడి రామనామస్మరణ మొనర్చుకొనుచుండెను.

IV

సుబ్బరాజుగారి గంటపుదెబ్బతినిన భటుఁ డేఁబది దినములు బాధపడి మరణించెను. ఖూనీ, నేరము చేసినందులకు సుబ్బరాజుగారిని నవాబుగారింక శిక్షింపవలసి యున్నది. విచారణ కొక్క దినమున నాయనను నవాబుగారి కచ్చేరికి దీసికొనిపోవుట కేర్పాటయినది. వకీలు కావలయునా? దస్తావేజులు కావలయునా? సాక్ష్యము కావలయునా? నవాబుగారి యెదుటనే కాదా నేరము జరిగినది? మైమ్రాదశీదినమున విచారణ జరుగనై యున్నది. ఆ యుదయము ననే దేఁకుకొనుచు నాతనిభార్య కారాగృహమునొద్దకు వచ్చి భర్తను గాంచి "నాకీయుదయమున నుండి వాంతులు భేదులగుచున్నవి. నా తను వీ సాయంకాలమువఱకు నిల్చునని తోఁపదు. నడువలేక యిట్లు దేకుకొనుచు వచ్చితిని. సర్వథా యనుగ్రహముంపవలయును." అని లో యేటఁబడిన గొంతుతోఁ బలికెను. భార్యనుగాంచి భర్తకొయ్యవాఱెను. ఒక్క నిముసమునకుఁ బ్రజ్ఞఁగాంచి మూసుసరికిఁ దన పాదముల నాయసశలాకలనుండి యావలకులాఁగి వానిని గన్నులందుఁ జేర్చుకొని-శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః—యని భార్యయనుచున్నది. భర్తకుఁ గంటివెంట నీటిచుక్క లేదు. భార్యకంతకంటె లేదు. అతిశుష్కమైన వస్తువున కయిన రసమున్నది. అతినీచమైన కార్యమునకైన రసమున్నది. అగ్నిజ్వాలలకైన రసమున్నది. కాని యతిదుఃఖమున రసములేదు "మీ పాదసన్నిధిని నాకు మరణింపవలయునని యున్నది. కాని యీ వ్యాధిగల నన్నిక్కడఁ గొంతసేపైన నుండనీయరు. భటులు పొమ్మనకుండనే స్వామీ వెడలిపోదును. నమస్కారము." అని యామె దేఁకుకొనుచుఁ బోయెను. ఆమె యేమనుకొనుచుఁ బోయెనో యాయన యేమనుకొనుచుఁ గొట్టులో నుండెనో వారికే తెలియఁదగినది. అంత-

కం. కలఁడందురు దీనులయెడఁ
కలఁడందురు పరమయోగి గణములపాలన్
కలఁడందు రన్నిదిశలను
కలఁడుకలం డనెడి వాఁడు కలఁడో లేఁడో.

యని చదువుకొనుచు నిట్లు గలిగిన సందేహమును వెంటనే పరిహరించుకొని.

కం. నీపాదకమల సేవయు
నీపాదార్చకులతోడి నెయ్యము నితాంత
శ్రీపాదకమల సేవయుఁ
దాపసమందార నాకు దయసేయఁగదే.

యని ధ్యానించుకొనుచుండెను. ఇంతలో విచారణకొఱకాయనను గచ్చేరికిఁ దీసికొనిపోవు భటులువచ్చిరి. వారాయనను దీసికొని పోవుచుండఁగ "ఆ కానుఁగుచెట్టుక్రింద నన్నొక్కసారి నిలుపవయ్యా! నా భార్యనుచూచి వత్తు" నని వారిలో నొక్కని నాతఁడు కోరెను. వారంగీకరింపక చెట్టుప్రక్కనుండియే యాతనిఁ దీసికొని పోవుచుండ దుర్గా! దుర్గా! దుర్గా యని సింహగర్జనమునఁ బిలిచెను. పలుకలేదు. ఆమె మరణించెనని నిశ్చయపఱచుకొని కోదండరామప్రభూ యని యొక్క కేకవైచి "ఓ కానుగుచెట్టా? నాదుర్గను, నాబిడ్డను నేను బోషింపఁగొనలేని దినములలో నీవు నీడనిచ్చి వారిని బోషించితివి. దిక్కుమాలినదైన నాభార్యకళేబరము ప్రక్కనుండియే దానిని జూడకుండ నేను బోవుచున్నాను. నీవట్టిదానవుకావు. నీవింక నామెయొద్దనే కనిపెట్టుకొని యున్నావు. నీవే నాకంటె ధన్యతకలదానవు. నీకుత్తర జన్మమున మహోత్కృష్టమగు జన్మము సిద్ధించునుగాక" యని నడచుచునే చెట్టును దీవించి కచ్చేరికిఁ బోయెను. కచ్చేరిలో విచారణ యేమున్నది? "నీవు మాభటుని గంటముతోఁ గొట్టి చంపితివి-నీకు మరణశిక్ష యేల విధింపఁగూడదో చెప్పుకొందువా" యని నవాబుగారాయన నడిగిరి. "ఓయబ్బ! గంటపుదెబ్బకే చచ్చిపోయినాఁడయ్యా! గట్టిగాఁ గొట్టనే లేదయ్యా! మాయబ్బ! ఎన్నిగ్రంథములు వ్రాసిన గంటమయ్యా! ముందు జన్మమున వాఁడు మంచికవియై పుట్టును. ఈఁడను మంచిమేలు పొందుటకే యాడకుఁ బోయినాఁడని నమ్మవయ్యా! మఱి నన్నేదో చెప్పమంటి వెందుకు? నన్నడుగు టెందుకు? నీయిష్టము వచ్చినట్లు చేసికోవయ్యా. అడిగి యడిగి నీవేమాత్రము చేయఁగలవయ్యా? పోపో" యని కచ్చేరినుండి పోవుటకుఁ బ్రయత్నించఁప భటులాయనను బట్టుకొనిరి. ఇంతగర్వి, ఇంత పొగరుబోతు, నింతదుర్మార్గుఁడు లేఁడని యచ్చటివారంద ఱనుకొనిరి. ప్రజల యభిప్రాయముల సౌమ్యనము సౌభాగ్యము నిది. ఈ యంశము నందే కాదు. అన్నియంశములందుఁగూడ నిట్టిదే.- అతని తల నఱుకవలయునని నవాబుగారు భటుల కాజ్ఞాపించెను. "ఓయబ్బ! ఇంతేకద!

ఈమాత్రానికి నన్నీడకుఁ బిలిపించు టెందుకయ్యా" యని యాబ్రాహ్మణుఁడు పలికెను. భటు లాతనిని వధ్యస్థానమునకుఁ గొనిపోయిరి. తలారి కత్తి చేఁబట్టుకొని యాతని మొగము గాంచి గడగడ వడఁకి నేనీపనిని జేయఁజాలనని కత్తి నావలఁ బాఱవైచెను. ఏలనఱుకలేవని నబాబుగా రాతని నడుగ "ఆతనిరూపము నాకేమో భయంకరముగా నున్నది. నాచేతు లాడకున్న" వని యాతఁడు నబాబుగారి పాదములపైఁ బడెను. "నీవాతనిని నఱుకకుండునెడల నిన్ను ముందు నఱికింతు నని నబాబుగా రాతని బెదరించిరి. అంత నాతఁ డేమిచేయఁగలఁడు? గడగడ వడకుచు సుబ్బరాజుగారి కంఠమున బిస్మిల్లాయని కత్తివిసరెను. కంఠము తెగలేదు. మఱియొక్కసారి చొరవ తెచ్చుకొని వైచెను. తెగలేదు. "ఓయబ్బ! నీవలనఁగాదయ్యా! భాగవతము తలమీఁదనుండగాఁ దల తెగునని యే యనుకొంటివఁటయ్యా! నీబొందపడ! ఎక్కడనో యడవిమృగమువలె నున్నావు. విను. నీవేమియుఁ గష్టపడకు. వెనుకకు విఱిచికట్టిన నాచేతులు విప్పవయ్యా. భాగవతము తలమీఁదినుండి దింపుదును. తరువాత సులువుగా సుఖముగా నఱుకుదువుకాని- ఎందుకింత రొజన" అని సుబ్బరాజుగారు పలికిరి. చేతులు విప్పుమని నబాబుగారు భటునకు సంజ్ఞచేసిరి. అంత సుబ్బరాజుగారు, కొన్నిపాటి ప్రయాణమునుండి యానిముసమువఱకుఁ దలమీఁదనే కట్టుకొనియుంచిన భాగవతమునుదీసి, కన్నులకద్దుకొని దూరముగ నుంచి దానికిఁ బ్రదక్షిణ మొనర్చి సాష్టాంగ మాచరించి లేచి కోదండరామ ప్రభూ! యని బ్రహ్మాండకటాహ మదరునట్లొక్క కేకవైచి చాపచుట్టగఁ గ్రిందఁబడి ప్రాణములు విడిచెను. కత్తితో భటుఁడింక నఱుకుట యెందుకు? ఆతఁ డెట్లు మరణించెనో? యని యందఱ కాశ్చర్యము గాయున్నది. పరీక్షించి చూడఁగ నాతనినోటినుండి రక్త మొలికినది. పిడుగుపడినట్లు కోదండరామప్రభూ యని యాతఁడు వైచిన కేకతో గొంతులోని రక్తనాళము తెగి యారక్తపుఁజుక్కలు వాయుద్వారమునఁ బోవుటచే నూఁపిరియాడక నిముసములో మరణమాతనికి సిద్ధించినదని యటనున్న వైద్యుఁడు Scientific Explanation (శాస్త్రీయ సమాధానమును) చెప్పి, తన పాండిత్య మందఱకుఁ దెలిసినదో లేదోయని యటునిటు చూచెను. పరమాత్ముని యాజ్ఞ యయినది కావునఁ బ్రాణములు దేహమును వదలిపోయిన వని చెప్పగ నందఱకును దెలిసినమాట.

సుబ్బరాజుగారు మరణించిరనుమాట చెవినిబడఁగనే కన్నుల కేదైనఁ గనబడెనో కడుపులో నేమైన గుబులుపుట్టెనో కాని గడగడవడఁకి బావురని నవాబుగారేడ్చిరి. వారికంటె ముందుగానే కాంబోలు వారి భటు లేడ్చిరి. అచ్చటి ప్రజలందఱకంటె ముందుగాఁ గాఁబోలు నేడ్చిరి. అంద ఱేడ్చుచున్నారు. ఎందుల కేడ్చుచున్నారో యెవ్వరు నెఱుఁగరు? ఏది? ఆ సమయమున నెవ్వరికైన మతు లున్నవా? చైతన్యము లున్నవా? గోలుమన్న రోదనముతప్ప నంతకంటె నేమియు లేదు. అంతయుఁ దీఱిన తరువాత నేడ్చిన లాభమేమి? సుబ్బరాజుగారికథ విన్నవారికే కన్నులు చెమ్మగిల్లవలసి యుండఁగ నాయనకథను జూచినవారికిఁ గడుపు చెఱువయ్యెననఁగ నాశ్చర్యమేమి! నవాబుగారేమో రామభక్తుఁడైనాఁడఁట. అగుఁగాక. రామభక్తు లెందఱులేరు. వారిలో నాతఁడొకఁడు. సదా కోటి జంగాలలో నొక బోడిలింగము లెక్కయేమి? ఆర్యావర్త దేశమున నా రామచంద్రమూర్తి మహాత్మ్య మెఱుఁగని నరుఁడెవ్వఁడు? నరునివఱ కెందులకు? కోతినడుగు-కొండముచ్చునడుగు-కాకినడుగు- గ్రద్దనడుగు అంతవఱకుఁ గూడ నెందులకు? చెట్టునడుగు - పుట్టనడుగు - జాతినడుగు-అప్పనడుగు-దేశమంతటను రామనామము శతకోటి జిహ్వలతో మాఱుమ్రోఁగుచున్నది. రాముఁడు లేనిచోటేది? రాముని గూర్చి యొకానొకఁ డిట్లు పలికినాఁడు.

సీ. వీథి పురాణంపు వేదికపై నీవు,
పారాయణపుఁ బీఁటపైని నీవు
దృశ్య ప్రబంధంపుఁ దెరలసందున నీవు,
మృతివార్త శ్రుతిఁ బద్ధ యొడను నీవు,
గొల్లసుద్దుల తేకు డొల్లలందున నీవు,
యక్షగానపుఁ జిందు లందు నీవు
చండాలుబుజముపై మొండితంబుర నీవు,
తోలుబొమ్మలసంత గోల నీవు,
పడుకగదుల గోడల నీవు భక్తహృదయ
రసనలను నీవు యాయావరతను నీవు-
సృష్టినీమయమో? నీవు సృష్టిమయమొ?
యెట్లయిన నేమి? రామ! రక్షింపుమయ్య!

మన పౌరుషము!!

౧

పలుకు లాకాశమున కంటును
పనులు గుంటపువులు బూయును
నిలుకడ యొక్కింత లేదుగదా!
మన పౌరుషమునకు
బలపు సొలపులు బట్టబయ లయ్యెన్.

౨

ధీరులా, మఱి కేళిభక్తులా
భీరులో ఉత్తరకుమారులా
కోరికలఁ బడగూల్ప లేముగదా!
మన పౌరుషములకు
ఊరకను నీకఁ ద్యాగ మలవడునే? —

3

సత్యసంపద సాత్త్వికత్వము
నిత్యమాత్మయు నసెడిజ్ఞానము
భృత్యభావము మాన్ప లేదుగదా!
మన పౌరుషములకు
జాత్యభిజ్ఞానంబె లేదుగదా!!

—విజయాభిలాషి

ప్రవాళగీతి

కోడాలి ఆంజనేయులు గారు

తామ్రపర్ణీ పవిత్ర తీర్థములలోనఁ
గళలు విరిగిన నెలవంక కలదకుండె
వృక్షశాఖల చలనప్రవృత్తి మాన్చి
ప్రకృతి శాంతగంభీరభావములు బూనె.

గీ. పుణ్యశైవాలినీ ముక్త పులినతలుల
వలిపవెన్నల లంతంత పలుచవారి
సవిధ కుటజ శాఖాశిఖాంచలములందు
తళతళల నూగు చంద్రమండలము క్రుంకె.

గీ. క్రుంకినన్ జెంతగల పల్లె కూటమునకు
జీర్ణ తృణకుటీరాంగణ సీమలందు
కనులు బొడుచుకొన్నను గాని కానరాని
కటికి చీకట్లుగమి కారుక్రమ్మ కొనియె.

ఉ. ఆనిసి, పల్లెకూటమునం దొకపర్ణకుటీరమందునన్
మానిని యొర్తు, వంతఁ దొలినాటికతల్ స్ఫురియింప కన్నులన్
బూనిన యుష్ణబాష్పకణపూరములం గొనగోట జిమ్ముచున్
"కానకపోతి నిట్టి కడగండ్లకు పాలగుదంచు నక్కటా."

మ. అనుచున్ చెక్కిలిచేయి జేర్చుకొని పర్యంకాంతభాగంబునం
దునఁ గూర్చుండి విషాదభారమున కన్నుల్ మోడ్చి గంభీరభా
వనిరూఢిం దలపింపజేయుఁ గడువిభ్రాంతిప్రదంబైన యా
ర్తనినాదం బొకడున్ వినంబడె కుటీరప్రాంగణం బంతటన్.

చ. అని మరుమాట లేక గహనాంతరసీమఁ గుఠారధారఁ గూ
లిన తరువట్లు నేలబడి లేవక యుండిన సంభ్రమంబునన్
వనిత యొకింతసేపు తడబాటును తందరపాటు పొందు నూ
తన యొకయౌషధమ్ము మదిదట్టిన వేగము వొడ్డిగోనికిన్.

గీ. పరుగిడుచు బోయి యొక యాకు పసరుదెచ్చి
ముకుపుటంబులలోఁ గొంత పోసినంత
కన్నులను విప్పి యటునిటుఁ గదలె నతడు
పసరుగుణ మిట్టిదని వేర పలుకనేల?

గీ. అంత మఱికొంత సేపటికి కాత డహహ
నిదుర మేల్కొన్నగతి లేచి యెదుటఁ బిల్ల
తెమ్మెరలఁ దూగు విరిమల్లెతీవ వోలె
వడకుచున్నట్టి పున్నెంబుపడతిఁ జూచి.

గీ. పడతి! నీవు నాపాలిదైవంబ వగుదు
వెవతవో గాని? నుంతయు నెఱుకవడదు.
మబ్బుతెరచాటు గల చందమామ వోలె
చినుగుపుట్టమ్ము లివియేల? చెలువ యనఁగ.

చ. ముకుళములో గులాబిపువు రెక్క నిగారపు చెక్కులం బడిం
బడి జడివానగాఁ గుఱియు బాష్పకణంబుల జాలు చిన్నవ
య్యెద మునికొంగునం దుడిచి యింతి "గతంబు గతంబుఁ జెప్పగా
మొదలిడ భారతం బగును పూర్వపుగాథల వేల త్రవ్వగన్.

గీ. ఐనఁ జెప్పెదఁ దానఁ గొంతేని లోన
రగులుకొనెడు విషాదభారమ్ము తఱుగు:
దైవవశమున ననుఁ గన్న తల్లిదండ్రు
లకట చనినారు నాదు బాల్యమ్ము నందె.

గీ. బాల్యమంతయును గడచి వయసువచ్చు
పిదప నా మేనమామయె పెండ్లిఁ జేసె
శ్యామలాపురంబున నివాసమ్ము జేయు
భాగ్యవంతుల కిడి నన్నుఁ బ్రజలు మెచ్చ.

గీ. పరిణయంబయి యొక్క వత్సరము యేని
గడచెనో లేదొ మామ స్వర్గస్థుఁ డయ్యె.
అకట పుట్టింటియాశ లిట్లడగిపోవ
నత్తవారింటి కపుడ యాయత్త పడితి.

గీ. క్రొత్తగాఁ గాపురముఁ జేయు కొలదినాళ్లు
ప్రేమచే జూచె నన్ను నాప్రియవిభుండు
పిదప నేమందు దురదృష్టనిధిని నొక్క
వెలవెలందుక పొత్తుల గలసె నతఁడు.

చ. వగ నదిఁ జూచి నేను "తగవా! మెరమెచ్చుల మాటలాడితోఁ
దగులముఁ జేది యాకులటతంత్రముల న్వని ధర్మపత్నికిన్
వగపు ఘటించి యిక్కటుల పాలొనరింపగ నీకు నన్ను, కిం
పగు నెరఁజూడ్కిఁ జూచి యెదురాడఁగ నేర్చితి చాలులే యికన్.

గీ. కొంపలో నిన్ను నిలువనీకూడ దనుచు
జాజిపూవ్వుల తావుల జల్లుగురియు
కుటిలకుంతల బంధంబు కూర్చి పట్టి
వెడలనడచెను మాయూరి వెలికి నన్ను.

గీ. నాటినుండియు నిట్టు లిప్పాటునుండి
మాధుకరవృత్తి నిలిపి తన్మచ్ఛరీర
మనుచు కన్నీరు మున్నీరులై స్రవింప
వెలది యేడువఁ దొడగను వెక్కి వెక్కి.

ఉ. అంతట బాటసారి హృదయమ్ము చలింప "ప్రవాళ! నిన్ను నా
డంతట జేసినట్టి కుటిలాత్ముఁడ పాపుడ నేన నన్ను ర
క్ష్యంతయు బోల్చుకో విపుడు రైన క్షమింపు మటంచుఁ గన్నులన్
దొంతరలౌచు బాష్పములు దొరగ నామెఁ గవుంగలించినన్.

గీ. పొరలుపొరలుగ చీకటి తెరలు వెడలి
ఉదయరాగాంకురము లప్పు డుదిత మయ్యె
సంజఁ బ్రియుఁబాసి దురపిల్లు చక్రవాకి
మఱలఁ గనుగొని ప్రణయసామ్రాజ్య మేలె.

ఆంధ్రాయుర్వేద గ్రంథములు

ఆయుర్వేద విశారద చా. రామమూర్తి శాస్త్రి గారు

మన దేశమున నన్నిచరిత్రములతోఁ బాటు నాయుర్వేద చరిత్రము గూడ నతికష్టమువలనఁ గాని తెలిసికొనుట కనువగుట లేదు. దైవదోషమునఁ బరనపాలనాదులకు దూరమై యంధకారగహ్వరమున నిలీన మగు నీ చరిత్రమును దెలిసికొనుటకు నాయాకాలమందలి మహాత్ములు వ్రాసిన గ్రంథములు ప్రమాణములు. కావునఁ గూడినంతవఱకు గ్రంథాధారములతో నీ చరిత్రమును బ్రదర్శింపఁ బ్రయత్నించెదను. పాఠకు లిందలి గుణములఁ గ్రహింప బ్రార్థితులు.

వైద్యచింతామణి

ఇది యాంధ్రాయుర్వేద గ్రంథములలో విపులముగాఁ బ్రాచీన గ్రంథ విషయములతో సహా విచారణఁ జేసిన స్కంధత్రయ సహిత మగు గ్రంథము. ఏతత్ప్రణేత ఇంద్రకంటి వల్లభాచార్యుఁడు. ఈతని తండ్రి అమరేశ్వరభట్టు. శ్రీవత్సగోత్రుఁడు. వల్లభాచార్యుడు బసవరాజు వలెఁ దన గ్రంథమున నెచ్చటను నాంధ్ర పద్యములను గాని గద్యలను గాని చేర్చియుండలేదు. కాని విషనిదానాధ్యాయమున "ఊడుగ గన్నేర్ల కొంగఁ గరక్కాయ" యను సీసమాలిక ముద్రిత పుస్తకములందు మాత్రమున్నది. ఈ సీసమాలికయే బసవరాజీయమునఁ గూడ గలదు. ఇది ప్రక్షిప్తమైనను కావచ్చును. కాదనువారు గ్రంథంబున నెచ్చటను నొక్క యాంధ్రపదమైనను జేర్పని వల్లభాచార్యుఁడు, కేవలము నొక్క తెలుఁగుపద్యము నేల గూర్చెనో చెప్పవలసియున్నది. మఱియు నీ సందిగ్ధప్రమాణము నాధారము చేసికొని యితని నాంధ్రదేశీయునిగా చెప్ప వలనుపడదు. అయినను ఇతని యాంధ్రత్వమునకు మఱి కొన్ని హేతువు లున్నవి.

(1) ఈ గ్రంథ మాంధ్రదేశంబుననే ప్రసిద్ధమై యుండుట (2) ఆంధ్రదేశమునందు గోదావరిమండలమున ఇంద్రగంటి వార నేకు లుండుట (3) ఆంధ్రుఁడగు బసవరాజు కొంచెమించుమించుగా నీ విషయంబుల నన్నియు గ్రహించియుండుట (4) ఆంధ్ర దేశమునందలి తక్కిన గ్రంథములును గ్రంథకర్తలును జింతామణి ననుకరించి నట్లుండుట. ఇట్టి వింకను గలవు.

చింతామణి స్వాతంత్ర్య గ్రంథమా?

ఆయుర్వేద శాస్త్రము ప్రత్యక్ష విషయమైనది. నిజమైన స్వతంత్రుఁడు బ్రహ్మయని చెప్పవలసియుండును. ఇట్లు చెప్పినచో సౌశ్రుతాది శల్యచికిత్సకులకును స్వాతంత్ర్యము లేకుండవలసివచ్చును. కావున నీ యాయుర్వేదంబున స్వతంత్రమున కన్యథా యర్థము పరికల్పింపవలసియున్నది. ప్రాచీన విషయములతోఁ బాటు స్వానుభూతవిషయములఁ గొన్ని నూతనములఁ జేర్చి నిబంధించుటయే ఇట స్వతంత్రత కావున నొకవిధముగా గౌణస్వతంత్రత "చింతామణి బసవరాజీయములకు గల్పింపవచ్చును.

ఉదాహరణార్థమై వల్లభాచార్యుడు చెప్పిన నూతన విషయములు కొన్ని:— (1) జ్వరప్రకరణంబున పూర్వ గ్రంథకర్తలు చెప్పిన జ్వరముల లక్షణములనే గాక "మహాజ్వరము లను పేరిట ననేకములను లక్షణములతోడ విభజించుట (2) క్షయరోగమునఁ గ్రొత్తగా నిరువది మహాక్షయలను సలక్షణముగా నిర్దేశించుట (3) కాసరోగంబునఁ బ్రాచీనోక్తభేదములే గాక ఇంకను యిరువది శ్లేష్మకాసంబులను బంగాళీ కాస మందార కాస మున్నగు నామంబులతో వివరించుట. ఇట్లే యచ్చటచ్చట రోగభేదంబుల క్రొత్తగ విభజించినాఁడు. ఇట్లు విభజించుటకుఁ గారణము దినదినము ప్రవర్ధితములును పరివర్తితములు నగు వివిధరోగములు తత్కారణములు. ఇఁకను వల్లభాచార్యుఁడు తన గ్రంథమున నూతనంబుగాఁ జూపిన ద్రవ్యచికిత్సా విషయంబుల గొన్నిటి నుదాహరించెదను:—

(1) ప్రమేహరోగమున - గాఁచినమూత్రముచే ప్రమేహ సాధ్యాసాధ్యజ్ఞానమును వివరించుట (2) అమ్లపిత్తరోగమున "పోస్తు కాయ గసగసాలు నల్లమందు" వీనిని ప్రయోగించుట (3) మూల రోగమునందు ధూపార్థము గౌరీపాషాణప్రయోగము (4) చాతుర్థికజ్వరమున నస్యార్థము అగస్త్యపత్ర ప్రయోగము (5) గ్రహణిరోగమున నల్లమందు నుపయోగించుట (6) కంఠజిహ్వాక యను కాసరోగమున ధూమపానార్థము నేపాళపువ్రేళ్ల నుపయోగించుట (7) ప్రమేహములలో "పరింగిచెక్క"ను బ్రయోగించుట (8) అగ్నిమాంద్యమునఁ జెప్పిన యోగములలో ఉమ్మెత్తవిత్తుల భస్మము నుపయోగించుట (9) ప్రమేహమున సెనగలను బ్రయోగించుట (10) ప్రమేహములలో వెలగబంకను విశేషముగాఁ జేర్చియుండుట. ఇట్టివి ఇంకను ఎన్నియో గలవు. ఇట్లు విషయమును బేర్కొనుచు వచ్చిన గ్రంథవిస్తరమగును గాన నిఁక నొక్క విషయంబును మాత్రము చెప్పి విరమించెదను. శిరస్సంజనితము లగు యూకలకు మనవారు చేయుచుండిన పాదరసవైద్యమును నీ గ్రంథకారుఁడు చెప్పియున్నాడు. అయ్యది ఏతద్గ్రంథకర్తయే కనిపెట్టినట్లు తోఁచుచున్నది. ఆ సందర్భపు గ్రంథభాగ మిది:— శ్లో. పారదం మర్దయే న్నిష్కం కృష్ణ ధత్తూరక ద్రవైః । నాగవల్లీద్రవైర్వాథ వస్త్రఖండం ప్రలేపయేత్ । తద్వస్త్రం మస్తకే బద్ధ్వా ధార్యం యామత్రయం తతః । యూకాః పతంతి నిశ్చేష్టాః పరీక్ష్యం నాత్ర సంశయః । విశాలాయాః ఫలం భక్ష్యం

తప్తలోహే పరిక్షిపేత్ । తద్ధూమోదంత లగ్నశ్చేత్కటాహే సాంపతనం పరమ్. ఈ వల్లభాచార్యుఁ డొక్క భిషక్శిఖామణియే కాక సరస కవిశిఖామణి యనియుఁ దెలియుచున్నది. ఈతని కవిత్వ గుంఫనల కీ క్రిందిరచనలు సాక్ష్యమీయఁగలుగును:— శ్లో. ఫలత్రయం కటుత్రయం సురోజయే ద్భిషగ్వర । త్రిజాతకం యవాని యుగ్మ వహ్నిజీరకం తథా । రాస్నభాఙ్గవహ్నిచ వ్యథాన్యయుగ్మ జీరకం అశ్వగంధ సంయుతం పృథక్చకర్ష సంయుతం । మధుస్నేహేచ తత్సమా సశర్కరాసమాక్షికం । గోఘృతేం సుపక్వకం రసాయనం మనోహరం । మేహపిత్తవాతకఫ గుల్మశూలహారకం । సప్తధాతువర్ధనం సుదీపనం యశస్కరం । పూజ్యపాదనిర్మితం రసాయనం సుపూజితమ్॥

బసవరాజీయము:— ఆంధ్రాయుర్వేద గ్రంథములలో "చింతామణి" తరువాత నిదియే యుత్తమగ్రంథము. ఆంధ్రభిషజులలో దీనిని జదువనివా రుండరు. ఈ గ్రంథమునకు రచయిత నీలకంఠ కొట్టూరు బసవరాజు. ఈయనతండ్రి నమశ్శివాయ గురువు. ఆరాధ్య రామదేశికుడు. స్వనామ గురునామాదులను బట్టికాని ప్రకరణాంతమున నీతడు చేయు ప్రార్థనలఁ బట్టిగాని చూచినచో నీతండు శైవుం డని తోఁచును. అనుకర్త్రను కార్యులను వ్యక్తపఱచ వీలు లేదు. కాని యాతఁడు చింతామణిలోని విషయంబుల ననేకము తన గ్రంథమున జేర్చినాడందురు. కలౌ బసవకస్మృతేః, కలౌ చింతామణిస్మృతేః వచనములు సంశయము నొదవించుటకు మాత్రమే చాలియున్నవి. ఈయన "కవితాచాతురీ ధురీణుఁ"డ నని వ్రాసికొన్నను కవిత అంత సరసముగా నుండలేదు. కాని "వైద్యజనశిరోభూషణ" యను బిరుదమును జాలవఱకు సార్థకము జేసికొన్నాఁడు. వల్లభాచార్యుని కాలముకంటె నీతని కాలంబున నాంధ్రాయుర్వేదము కొంచె మభివృద్ధి గాంచిన దనవచ్చును. అనేకగ్రంథములం జూచి అందలి సారంబును గ్రహించి తా నీ గ్రంథమును జేయుచున్నాను అని వ్రాసిన మాట కుపబలముగాఁ గాబోలును ముద్రితమైన బసవరాజీయములో ఆయా విషయములకు మొదట చరకే మాధవనిదానే అను నీ మున్నగు పదము లుట్టంకితములు. కాని చరకసంహితలో రసగంధకాదియోగములును మాధవనిదానమున చికిత్సావిషయంబులును నెచ్చట నున్నవో విమర్శింపవలయును. ఇప్పుడు లభించు చరకాది గ్రంథములలో లేవు.

వల్లభాచార్యునికంటెను బసవరాజీయమునఁ జేర్చిన గొన్ని నూతనయోగములు:— (1) కర్పూరిని బసవరాజు పురాణజ్వరముల యందు ప్రధానముగా నుపయోగించుట (2) అగ్నిమాంద్యమున విషముష్టిని ప్రయోగించుట (3) ఉబ్బసమున బలురక్కసిని ప్రయోగించుట (4) ప్రమేహమును వేపబంకను ప్రయోగించుట (5) మూలరోగమున అక్కలకఱ్ఱ నుపయోగించుట (6) ప్రతిశ్యాయరోగమున నవాసారము నుపయోగించుట (7) యోనిశూలలలో మయూరతుత్థ ప్రయోగము (8) ఉన్మాద రోగములలో పంది చెవిలోని రక్తముచే నస్యకర్మఁ జేయించుట (9) వ్రణము పగులుటకు నరాస్థిని తైలములేపనము జేయుటతో (10) కోడి గ్రుడ్డునందు రసమును దీసివైచి ఔషధద్రవ్యమునుంచి వాలుకాయంత్రమునఁ బచనముచేయుట. (11) వంధ్యారోగమందు మహాద్రాక్షాదియోగములు (12) హృద్రోగమున గురివెంద విత్తుల నుపయోగించుట (13) పాండురోగమున నల్లఉప్పిచెక్కను విశేషముగాఁ బ్రయోగించుట (14) ఉబ్బసంబున చేఁదుబీఱవిత్తులను బ్రయోగించుట ఇట్లనేకములు గలవు. వాతరోగములలో వల్లభాచార్యుడు గ్రహింపని యాయుర్వేదసూత్రములను అగ్నికర్మనుఁ దనగ్రంథమున ఈయనఁ జేర్చికొన్నాడు. మొత్తముమీఁద నాంధ్రాయుర్వేదాభివృద్ధి వల్లభాచార్యుని కాలమునందుకంటెను ఈ బసవరాజుకాలమునందు నెక్కుడు అభివృద్ధి నొందె ననవచ్చును.

భేషజకల్పము:— ఇయ్యది పరిభాషాత్మక గ్రంథము. చందనాచార్యపుత్రుఁ డగు గంగాధరాచార్యునిచే సంగ్రహింపఁబడినది. దీనిని చిలకమర్తి వేంకటాచార్యుఁడు ఆంధ్రమున పద్యరూపముగా నొనర్చినాడు. ఈతఁడు శరణ్యపాదాచార్యుని కొమరుఁడు. ఈయన గురువు కందాళ రంగాచార్యుఁడు. ఇం దెన్నియో పరిభాషలు గలవు. మాన విషయం బైన మతభేదము లిందుఁ జక్కఁగా విభజింపఁబడి యున్నవి. తత్తత్ప్రక్రియల కుపయోగించు కషాయభేదము లెన్నియో చక్కఁగా వివరింపఁబడినవి.

ఇట్టిగ్రంథ మింతదనుక వ్రాయసకాండ్రమూలమున దోషభూయిష్ఠంబై యున్నది. దీనిని కీ. శే. వైద్యరత్న ఆయుర్వేదమార్తాండ భిషఙ్మణి పండిత డి. గోపాలాచార్యుల వారు అనేక గ్రంథముల సహాయ్యమున స్వోపజ్ఞ మగు నాంధ్రవ్యాఖ్యానముతో ముద్రించి పుణ్యము గట్టికొని మనలఁ దరింపఁజేసినారు.

ఆంధ్రచింతామణి:— దేవులపల్లి వెంకటనరసయ్య ఈ గ్రంథమునకు ప్రణేత. శ్రీనివాసమంత్రి ఈయన పితామహుఁడు. ప్రారంభ పద్యములవలన నద్వైతమతస్థుం డని తెలియుచున్నది. ఆశ్వాసాంత గద్యమువలన ప్రధానముగా వైష్ణవభక్తుఁ డని తేలును. ఈయన వ్రాసికొనిన గద్యను బట్టి వల్లభాచార్య విరచితంబగు వైద్యచింతామణి కిది యొకవిధ మగు ననుకృతి యని స్పష్ట మగును. ఈ భాషాంతరీకరణమును బట్టి చూచినచో గొంత వ్యత్యాసము చూపట్టుచున్నది. లక్ష్యానుసారంబుగ నితడు ప్రథమాశ్వాసంబుననే లోహపాషాణశోధనమారణాదిక్రియలను జెప్పియున్నాడు. ఇప్పుడు ముద్రితమైన చింతామణియందు నీ ప్రకరణము తుట్టతుదను గాన్పించుచున్నది. ఇం దెయ్యది సత్యమో యూహింప వలనుపడలేదు. ఎట్లయ్యెను నితండు పూర్ణంబుగా జింతామణిని భాషాంతరీకరించి నట్లు తోఁచెడిని. కాని పాత్తమంతయు లభించుట లేదు.

శరభరాజీయము:— ఈ గ్రంథమునకుఁ గర్త శివదేవుల శరభరాజు. ఈతని కాలము గాని జన్మస్థలము గాని తెలియఁజేయు సాధారంబులు గానరావు. ఇందు బసవరాజీయము వైద్యచింతామణి మున్నగు వానిలోని యోగములు గానఁబడుటచేత తదనంతర కాలికత్వము మాత్రము సిద్ధించుచున్నది.

ఆంధ్ర ఆయుర్వేదఫార్మసీ లిమిటెడ్

అనుమతిబొందిన మూలధనము రూ. 3,00,000.

వాటా. (షేరు) ఒక్కటికి రు. 10 చొప్పున 30 వేల షేర్లుగా విభజింపబడినవి.

ఇదివరకు 15,000 వాటాలకు దరఖాస్తులు వచ్చియున్నవి.

ఏబదివేలరూపాయలకు మించి వసూలై యున్నవి.

పనులు బాగుగా జరుగుచున్నవి. ఆర్డర్లు అపరిమితముగా వచ్చుచున్నవి.

రూ. 1,50,000 ల వాటాలు ప్రస్తుతము అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

1922 సం॥రం జనవరినెల మొదటితేది లోపల మంజూరు చేయబడును.

ప్రాస్పెక్టసు, వాటా దరఖాస్తుఫారములు, వాటాలను కన్వాసుచేయుటకు ఏజన్సీ నిబంధనలు, మున్నగువాటికి తక్షణమే ఈక్రింది విలాసమునకు వ్రాయవలెను.



కార్యదర్శి,
ఆంధ్ర ఆయుర్వేదఫార్మసీ లిమిటెడ్

19, హారిస్‌రోడ్డు, మౌంటురోడ్డు,
మద్రాసు.

ఆంధ్ర ఆయుర్వేదఫార్మసీ లిమిటెడ్‌వారిచే నిర్దుష్టముగా తయారుచేయబడిన శాస్త్రీయ ఔషధములు.

ముఖ్య గమనింపు:—ఒకవాటాకు దరఖాస్తులు పంపినను, రిజిస్టరుచేయబడును. ఆయుర్వేదమును వృద్ధిజేయుటకు ప్రోత్సాహము నొసగునట్టివారి కిది మంచిసమయము.

త్రివృత్ లేహ్యము.

4 అవున్సులు 1 రూపాయి; ఒకపౌను రూ 3 లు.

శ్లో. త్రివృన్మూలం విరేచనే... చరకసంహిత, (కల్పస్థానం)

దీనిని మోతాదుప్రకారము పుచ్చుకొనిన, సుఖవిరేచనమగును. బాలురు, వృద్ధులు, గర్భిణిస్త్రీలు కూడ బుచ్చుకొనదగును. తియ్యగా, రుచిగా నుండును. నిరపాయమైనది. అగ్నిమాంద్యమునుపోగొట్టి బలము నిచ్చును.

స్తన్యవర్ధక చూర్ణము.

4 అవున్సులు రు 0-8-0, 1 పౌను రు 1-8-0.

శ్లో॥ స్తన్యదంవృష్యంస్నిగ్ధం...(ద్రవ్యగుణసంగ్రహం)

ఇది చనుబాలులేని తల్లులు విధ్యుక్తముగా బుచ్చుకొనిన మిక్కుటముగా పాలు, చేపరచ్చును. బిడ్డలకు పోతపాలుగాని, మరేవిధమైన ఆహారముగాని ఇచ్చుటకంటె తల్లులీచూర్ణమును సేవించుట మంచిది.

డాక్టరు ఆ. లక్ష్మీపతి, బి. ఏ., ఎం. బి. సి. ఎం. గారిచే స్థాపింపబడిన

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ లిమిటెడ్ వారిచే నిర్దుష్టముగా తయారుచేయబడిన శాస్త్రీయ ఔషధములు.

తాళీసాదిచూర్ణము-బిళ్లలు

శేక టేబ్లెట్లు. చూర్ణము 10 తులములు 8 అణాలు

టేబ్లెట్లు 100 ఒకరూపాయి. 1000-కి 7-8-0.

శ్లో. కాసశ్వాస జ్వరహరం ఛర్ద్యతీసారనాశనం। శో

షాధ్మానహరం ప్లీహాగ్రహణీ పాండురోగజిత్. శా॥సంహిత



దగ్గు ఎగయూపిరి జ్వరము జలుబు మొదలగు వ్యాధులయందు మిక్కిలి ఉపయోగము. వాంతులు అజీర్ణవిరేచనములు కట్టును. అరుచిని బోగొట్టి జీర్ణశక్తిని వృద్ధిచేయును. క్షయ, ప్లీహా పాండురోగములయందుగూడ వీని ఉపయోగము గలదు.

ఇచ్ఛాభేదివటి

తులము 0-10-0 అణాలు; 10 తులములు రూ 5-0-0

మాత్రలు 100-కి 8 అణాలు; 1000-కి రూ 4.

ఇది సుఖవిరేచనము చేయును. జ్వరములోను గూడ నిచ్చిన విరేచనమై జ్వరము తగ్గును. రాత్రి పరుండబోవునపుడు తీసికొనిన ఉదయమున విరేచన మగును.

చందనాది వటి.

25 మాత్రలు 1 రూపాయి.

ఈమాత్రలు ప్రమేహము, ఔపసర్గిక మేహము (పచ్చసెగ), మూత్రకృచ్ఛ్రము, మూత్రనాళము గోనిర్వణము, మూత్రాశయ బలహీనత, స్త్రీలకువచ్చే కుసుమరోగములు, మొదలగు గుహ్యరోగములను బోగొట్టును. గనేరియాకు ప్రశస్తమైన మందు.

అశ్వగంధావలేహ్యము.

4 అవున్సులు 1 రూపాయి; ఒకపౌను రూ. 3

శ్లో. క్షతక్షీణేచ దేహేచ విశేషబలవర్ధనం...వనా॥

ఇది క్షీణించిన శరీరము గలవారలకు బలము, పుష్టి, జఠరదీప్తిని గలిగించును. మరియు నవీనముగా వచ్చినది, లేక చిరకాలము నుంచి యున్న ఫిరంగిరోగమును బాగుచేయును. వాతరోగము, ఆమవాతనొప్పులు, కీళ్లనొప్పులను బోగొట్టి నరములకు బలముచేయును. ధాతువృద్ధిని గలిగించును. మేధాజనకము.

దంతధావన చూర్ణము.

అవున్సు 0-4-0; 2 అవున్సులు 0-7-0.

దీనితో పళ్లు తోముకొనిన, శుచిగాను, దుర్గంధ రహితముగా నుండును. ఇది స్వాదుగాను కటు, కషాయరస ప్రధానము గాను ఉండును. పళ్లు వెంబడిని చీము, రక్తముపడుట, పళ్లు కదలుట, మాటిమాటికి ఇగుళ్లు ఉబ్బుట మొదలగు దంతరోగములను బోగొట్టును. నోటిపూతకు గండూషముగా కూడ నుపయోగి పడగును.

వాసావలేహ్యము.

(బసవ, కఫరోగాధి హారము)

"...శ్వాసనేచ కాసేక్షయే ప్రపిత్తేకఫపీనసేచ......"

ఈ లేహ్యము దగ్గు, ఎగశ్వాస, ఉబ్బసము, నోటివెంట రక్తముపడుట, క్షయ మొదలగు వ్యాధులయందు మిక్కిలి ఉపయోగపడును. 4 అవున్సులు రూ 1-4-0; 1 పౌను రూ 4.

వాసాచూర్ణము: ఈ చూర్ణమును నిప్పుమీదవేసి పొగను పీల్చినయెడల శ్వాసము, ఎగ ఊపిరి వెంటనే తగ్గును. రోగికి ఆయాసము హెచ్చుగ ఉండునపుడు పై వాసావలేహమును లోపలికిచ్చుచు ఈచూర్ణముతో ధూమపానముచేయించుట హితము.

వెల 1 అవున్సు రూ 0-12-0.

పోస్టుబాక్సు 369. ఆంధ్ర ఆయుర్వేదఫార్మసీ లిమిటెడ్, 19 హారిస్ రోడ్డు, మౌంటురోడ్డు-మద్రాసు.

రసప్రదీపిక:—ఇయ్యది మూఁడాశ్వాసముల గ్రంథము. దీనిని ముమ్మంబి వేంకటాచార్యుఁడు సంస్కృతమునుండి యాంధ్రమున పద్యరూపముగా నొనర్చినాఁడు. కీ. శే. వీరేశలింగము పంతులు గారు కవిచరిత్రమున నీతఁడు నూఱువత్సరముల లోఁబడినవాఁడనియు గోదావరి మండలవాసి యనియును వ్రాసినారు. రసప్రదీపిక యాంధ్రభాషలోని రాసాయనిక గ్రంథములలో తొలుదొల్తది. ఇందు ధాతు లోహ మారణాది విషయంబు లన్నియు వర్ణింపఁబడి యున్నవి. ప్రాచీన రసతంత్ర ప్రవర్తకులు పారదము రసరసేంద్ర సూత, పారద, మిశ్రక భేదములచే నైదు విధము లనియు నందు రస రసేంద్రములు బుట్టెడి కూపములు దేవనాగులు పూడ్చి రనియు దానంజేసి యయ్యవి దుర్లభంబు లనియు మిగిలిన సూత మిశ్ర పారదంబులు లభ్యంబు లనియు వ్రాసియుండఁగా నీ కవి తనకాలమునకు అమూటిలో గూడ రెండు దుర్లభంబు లగుటవలన పారదము మాత్రమే లభ్య మగు నన్నాఁడు. ఈ రసప్రదీపికకును కీ. శే. గోపాలాచార్యులుగారు ప్రభ యను వ్యాఖ్యానము తెలుగున వ్రాసి ప్రకటించినారు. ఈ రసప్రదీపికయు నీవ్యాఖ్యానమును నాంధ్రదేశమందలి రాసాయనిక గ్రంథదారిద్ర్యమును తొలఁగించిన వనియే చెప్పవచ్చును.

నవనాథసిద్ధప్రదీపిక:—గ్రంథకర్త ఇర్లపాటి పేరయామాత్యుఁడు. వైద్యసార మని గూడ దీనికి మఱొక నామము గలదు. ఇయ్యది యసంపూర్ణ మగుటచే గ్రంథము నంతగా విమర్శింప వీలు లేదు.

ఈ విషయమును గూర్చి యంతగా విమర్శింప నవసరము లేదు. ఈ గ్రంథములలో జాలభాగము ముద్రితంబులై మనకు దొరకుచునే యున్నవి. కావున ముద్రణలో లేక యాంధ్రవ్యాఖ్యతో గూడియున్న యొకటి రెండు గ్రంథములను మాత్రము వివరించెదను.

గదా సంజీవనము:—ఇది సంస్కృతంబున శ్రీవత్సగోత్రుం డును అపస్తంబసూత్రుండు నగు మాధవపండితునిచే రచింపఁబడినది. ఈతనికి వైద్యవిద్యా త్రినేత్ర యను బిరుదమున్నది. ఈ గ్రంథమునకు యాంధ్రటీక నెవ్వ రెప్పుడు రచించిరో తెలియదు. ఇందు రోగ నిదానంబులు లక్షణంబులు తచ్చికిత్సలును చక్కఁగా వివరింపఁబడినవి. కాని ఇయ్యది యసంపూర్ణముగా లభించుటచే నంతగా విమర్శింప వీలుపడుటలేదు. శైలికొక శ్లోకము:—

శ్లో. కుండలీపత్రమరిచం శృంగీశృంగంచ నాగరమ్
లశునం భృంగరాజశ్చ క్వాథోయం సర్వశూలజిత్.

బాహటము:— ఇందలి "గౌరీపుత్ర కార్తికేయ విరచితే బాహట గ్రంథేని దానగణ యోగో నామ ప్రథమః పరిచ్ఛేదః." అను గద్యమును పరిశీలించినచో నష్టాంగహృదయము కాక ఇదియొక నూతనగ్రంథమని స్ఫురించుచున్నది. కాని నిజమునకు దీని నెవ్వరు రచించిరో తెలియరాదు. యిందు చరక వాగ్భటాదులలోని నిదానంబులు చికిత్సలు నానుపూర్విగ గలవు. ఇయ్యది రెండు పరిచ్ఛేదములు మాత్రము లభించుచున్నది. ఇవిగాక మద్రాసులో నివసించు పువ్వాడవారు ఈక్రింది గ్రంథములకు చక్కని టీకలను వ్రాసి ప్రకటించినారు:— (1) అష్టాంగహృదయము (2) అనుపానతత్త్వాకరము (3) కాలవిజ్ఞానము (4) గుణపాఠము (5) ధన్వంతరంగము (6) చికిత్సారత్నము (7) చికిత్సాసారము (8) ధన్వంతరినిఘంటువు (9) నాడీనక్షత్రమాల (10) నాడీజ్ఞానము (11) నాడీకరణకల్పద్రుమము (12) శార్ఙ్గధరసంహిత (13) సర్వౌషధి...కల్పము (14) సుశ్రుతశారీరము (15) వైద్యామృతము (16) సద్వైద్యజీవనము. (17) అనుపానమంజరి. ఇట్టులనే మొనమొన్న కీర్తిశేషులైన పండిత గోపాచార్యులు వారును ఈక్రింది గ్రంథములను చక్కని వ్యాఖ్యానములతో ముద్రించి ఆంధ్రదేశసేవఁ జేసి మనలఁ దరింప జేసినారు. (1) మాధవనిదానము (2) అర్కప్రకాశము (3) ఆయుర్వేదపరిభాష (4) పథ్యాపథ్యము. ఇవి కాక శ్రీ ఆచార్యులువారు టీకలు వ్రాసిన పెక్కు గ్రంథము లున్నవి. ఈ వ్రాసిన దానింబట్టి మన యాంధ్రదేశమునఁ గొంతవఱకు గల ఆయుర్వేద గ్రంథములు స్థితి తెలిసినది. ఇంకను నధికముగా గ్రంథము లుండినవని చెప్పవలసియున్నది. కాని అట్టివి వెలువడకుండుట నిజముగా మన యాలస్యమునకు ఫలమనక తప్పదు. ఇప్పటి మన స్థితిగతు లెంత నీచముగా నున్నను, పూర్వులగు మన యాంధ్రులు ఆయుర్వేదమున మిగుల పరిశ్రమచేసి సుచికిత్సకులై గౌరవపాత్రులై రని అనేక శాసనమే వేయినోళ్ల చాటుచున్నది. మఱియు నిప్పుడు గూడ గ్వాలియర్ బరోడా రీవా దర్భంగ కొచ్చి మైసూరు మొదలగు సంస్థానాధీశు లిడివఱకే యాయుర్వేదమునకుఁ బ్రోత్సాహ మొసఁగుచున్నారు. కొందఱు మునిసిపల్ సంఘముల వారును తాలూకాబోర్డు జిల్లాబోర్డులవారును యాయుర్వేదముపట్ల నభిమానముఁ జూపుచున్నారు. ఇట్లే మనయాంధ్రదేశములోని సంస్థానాధీశులును శ్రీమంతులును రాజ్యతంత్రాధికారులును ఈ యాయుర్వేదమునకు చేయూత నొసంగినచో ఆంధ్రభాషాదేవికి అమూల్యాభరణము లనఁదగిన గ్రంథరత్నములు బయలు వెడలఁ గల్గుదురు. దాన మనకు చిరత రాయురారోగ్యభాగ్యములు చేకూరి సమృద్ధులు నిండారగలవు. కావున సర్వేశ్వరుఁడు మనయాంధ్రదేశమున కిట్టి భాగ్యమును ప్రసాదించును గాక.

అమృతాంజనము

వాతనొప్పులకు వజ్రాయుధము – ప్రతియింట నుండదగినది

అమృతాంజనము డిపో – బొంబయి – మదరాసు

లోకయాత్ర

మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రి గారు

లోకము భిన్నభావము విలుప్తము బుద్ధియు బల్మికల్మి, దు
ర్ధీకులు మాయలందుఁగడ తేలినస్వాములు పెక్కుమంది, సు
శ్లోకులు ధర్మతత్పరులు చూడఁగఁ దక్కువ. ఏమిదారి? యా
హా! కలికాలసాధు లపహాస్యతపా లగుచుండి రెంతయున్.

ఉ. తోఁచును మంచి చెడ్డయై, తోఁచును జెడ్డయు మంచియౌచు, నా
లోచన లెస్సగా సలిపి లోకహితం బగు దాని నెట్టులో
యాచరణంబునం దిడుట యందరికిన్ విధి, స్వీయపక్షమున్
జూచిన లాభముండెడి ననూయను వీడుట శ్రేయ మెంతయున్.

చ. ఒకరి సుఖంబునన్ సుఖమె? యొక్కరి దుఃఖము దుఃఖమే? జగ
మ్మొకపగిదిన్ సుఖించుగతి యోజనచేసెడి బుద్ధిమంతు లె
న్నిక గను కాల మియ్యది. యనింద్యచరిత్రులె రాజు లెల్ల. నిం
దకుఁ దగు కర్మముల్ సలుప దార్కొన రెన్నడు భూమిపాలకుల్.

మ. మన మేరీతి మెలంగినన్ జగము నమ్మాడ్కిన్ ప్రవర్తిల్లు. స
జ్జనుఁ డేవేళ పరోపకారపరుఁడై సన్మాన్యుఁడై యొప్పు. దు
ర్జనుఁ డేవో యపకారముల్ సలిపి సర్వద్వేషియౌ. లోకరం
జనుఁ డెవ్వండో యతండె రాజగును. రాజద్వేషి కీడందెడిన్.

శా. ఎంచం జెల్లదు దోషులంచు నొరులన్, హేయంబులే వేని వ
ర్జించం జెల్లు, పరోపకారులను దూషించంగ రాదెప్డు బా
ధించం గూడదు సాధుమానవుల యత్నించంగ నౌ కీర్తికిం
గించిత్తేని వివేక మున్న నరుఁడేన్ గీడొందుఁ గాకుండినన్.

శా. ఊనం బిద్ది యనూన మియ్యది మహోంపహోదారుణం బిద్ది ని
త్యానందం బిది పుణ్య మియ్యది యటం చావంత యోజించు నా
డే నాడేమి యొనర్చినన్ జగతికా నింతేని మేల్ తాద్యశ
జ్ఞానంబు న్విడి చేసినట్టి పని ప్రాజ్ఞశ్లాఘ్య మెట్లయ్యెడిన్?

చ. ఎవరికి నేది యుక్తమొ యదే శుభదం బగు వారి కెప్డు. శాం
భవ మని శాక్త మంచు మరి వైష్ణవ మంచును సౌర మంచుఁ గ్రై
స్తవ మని కేరొకం డనియు ధాత్రిఁ గట్టి మతమ్ము లెల్ల మం
చివియ. యుపాసకప్రకృతి చెడ్డదియో నది చెడ్డ దయ్యెడిన్.

సీ. కామధేనువుఁ గొన్న కార్తవీర్యునిఁ దండ్రి
గూల్చినయతని గొడ్డుకలను దున్మి
అవనిఁ బరశురాముఁ డక్షత్రియను జేసి
ధాత్రీసురుల కది దారవోసె
మును కశ్యపుని దిది యను విషయము బోధ
పడు కాశ్యపీపదముఁ గనిన
బ్రాహ్మంబు కన్న క్షాత్త్రంబు బూన మగు తేజ
మని తెల్పెఁ గుశికనందనమహర్షి.

తే. యిప్పటికిఁ బ్రభువులు బ్రాహ్మణేతరులకు
గౌరవము గూర్పఁగడఁగుట కరము బ్రాహ్మ
మెక్కు డని తెల్పునట్టిది యొట్టు లడుగు
పట్టుఁబట్టుడు పట్టె దెప్పటికి నిజము.

తే. అప్పు డారీతి బ్రాహ్మణు లవనిపు లయి
చాని క్షత్త్రియులకు నిడి తపముఁ బూని
మంత్రులయి కీర్తిఁ గని కలిమహిమ సేవ
కత్వమునకును దగకుండ్రి కడకు నకట.

తే. కలిమహిమ నిప్పు డంతగాఁ గానిపించ
కున్న నింతయో యంతయో యున్న దిపుడు
బ్రాహ్మణులకు నస్వార్థపర ప్రవృత్తి
దాని విడకున్న వారి కెంతేని మేలు.

సీ. వృత్రాసురుని జంపవేడిన మఘవ సాగరముఁ
ద్రావడె మున్నగస్త్యమౌని
మును దధీచియ నెడి ముని యీడె తన
యెమ్ము లర్థులై వచ్చిన యనిమిషులకు
జనకడ కరుదెంచు తపసులఁ బ్రోచి గోదా
వరిన్ దేడె గౌతమ మహర్షి
ఇక నెంద రెందరో బుషు లుపకారముల్
చేసి లోకములఁ బ్రసిద్ధిఁ గనరె.

తే. అట్లె జగదుపకారమ్ము నాచరించి
బ్రహ్మకులజులు తమ గౌరవంబు నిల్పు
కొనఁగవలె. వారి ద్వేషింపఁగూడ దెవరు
బ్రాహ్మణద్వేషమున నేగి వచ్చు నంద్రు.

తే. పెంపిటనుండియు నన్యుల మోసపుచ్చి
యణఁగద్రొక్కిరి బ్రాహ్మణు లనుచు గొంద
అంద్రు సూతు లెవ్వరో వారి నఖిలమునులు
గారవించుటఁ గనరొ యవ్వారలెపుడు.

తే. అతఁడు మునులకు నుడివిన యవియ కద బు
రాణములు నేఁటికిని వాని బ్రాహ్మణులు ని
రాకరించిరె? యోగ్యులుగాక యెవరు
గౌరవముఁ జెంద జాలరు గా ధరిత్రి.

తే. ఎవని దేజాతి యేఁ గాని, యేమతంబు
గాని, యన్యోన్యనురాగంబు గలిగి మెలఁగ
వలయు, నట్లైన శుభములుగలిగి తీఱు
గాన నేరికిఁ గూడదు కలహపడుట.

తే. అరయ నాచారముల కప్పుడప్పుడు మార్పు
లగుపడెడి మున్ను నిప్పుడు నప్పగిదిని
జేసికొన నగు వచ్చెడి నేగి మేలు
లందు నెయ్యది యధికంబొ? యారయ వలయు.

ఆయుర్వేదము — ఆంధ్రుల కర్తవ్యము

ఆచంట లక్ష్మీపతి గారు, బి. ఏ. ఎం. బి. సి. ఎమ్.

ఆంధ్రరత్నమనఁ దగిన వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారు మన దురదృష్టమున కాలధర్మము నొందుట సంభవించినది. ఆచార్యులవారు కేవలమును మన ఆంధ్రదేశమునందొక్క చోట మాత్రమేగాక భరతఖండమునందంతటను విఖ్యాతిగాంచిన వారు. వారున్నంతకాలము మఱెవ్వరిసాయము నక్కఱలేకయే బ్రజాహితకరము లగు నాయుర్వేద కార్యము లన్నియును అవలీలగా నెఱవేరుచుండెను. వారు లేనిలోప మిప్పుడుగదా తెలియుచున్నది. మాటలకేమి గాని- సంవత్సరమునకు పదివేల రూపాయలకు మించిన వ్యయమును భరించి, భరతఖండమున కంతటికిని ఆదర్శ మనఁదగినట్టి ఒకకళాశాలను ఆయుర్వేద ధర్మవైద్యాలయమును 10,15 సంవత్సరములు తామొక్కరే నిర్వహించుటకు ఎంతటి ప్రజ్ఞాప్రాభవములు కావలయునో ఆలోచింపుడు.

ప్రకృతము ఆయుర్వేదపు స్థితి సందిగ్ధావస్థలో నున్నది. ఇంతవఱకును ప్రభుత్వమువారును, వారి వైద్యశాఖాధికారులును ఆయుర్వేదమనిన తాము ప్రతికూలురమను నటను బాహాటముగ వ్యక్తపఱచుచుండిరి. ఆయుర్వేదము పట్ల తామున్నంతకాలమును ఎట్టి సానుభూతిని జూపమని శాసనసభలో నిదివఱకు వైముఖ్యమును జూపిన సర్జనుజనరలు గిఫర్డుగారే గడచిన ఫిబ్రవరిలో నూతనశాసన నిర్మాణసభలో ప్రజాప్రతినిధుల మనుకొను వారిబలము హెచ్చుటచేత మౌనము వహింపవలసివచ్చినది. తరువాత "ఆయుర్వేదాభివృద్ధికై తగు కార్యములను నిర్వహించుటకు ప్రభుత్వమువారు వెంటనే పూనుకొనవలయు"నను ఏ. ఎస్. కృష్ణారావుగారి తీర్మానము అంగీకృతమైనది, తదనుసారముగ నాయుర్వేద ప్రాశస్త్యమును పరీక్షించుటకై ప్రభుత్వమువారు కమిటీని ఏర్పరచిరి. ఫలితము ముందు విశదమగును.

డాక్టరు కోమనుగారి రిపోర్టు

ఇది ఇట్లుండగా, ప్రభుత్వమువారు, 1918 ఆగస్టులో ఆయుర్వేదౌషధములలో నుపయోగకరము లగునవి ఏవియైన నున్నవేమో పరిశోధించుటకు డాక్టరు కోమనుగారిని నేమించిరి. కోమనుగారిని నేమించునప్పుడు శాసనసభ్యులు "వీరి నియామకము ఆయుర్వేదాభివృద్ధికా? లేక, ఆంగ్లవైద్యాభివృద్ధికా?" యని ప్రశ్నింపగా, ఆయుర్వేదము అశాస్త్రీయమనియును, కోమనుగారి నియామకము ఆయుర్వేదములోగల ప్రశస్తౌషధములను ఎఱుంగుటకే యనియును చెప్పిన ప్రభుత్వమువారి ప్రత్యుత్తరమును బట్టియే ఫలితమునుగూడ ఊహింప నగుపడియెను.

డాక్టరు కోమనుగారి రిపోర్టు ఇపుడు బయలువెడలినది. కోమనుగారి విషయమున నాకు పరిపూర్ణమగు విశ్వాసము కలదు. ఆయన ఆయుర్వేదము నెఱుఁగని వాడే యయ్యును ఆయుర్వేదాభిమాని యనకతప్పదు. తాము ఆయుర్వేదౌషధములను పరీక్షించితిమనియును, అందు ముప్పాతికమూడుపాళ్లు ఉపయోగకరములును సులభ్యములును గా నున్నవనియును వారు వ్రాసినారు. కాని మనము వీరి రిపోర్టును చదువకముందే ఈవిషయములు తెలిసియున్నవి. కాని తొలుత ప్రకటనకు గడంగిన వీరిలేఖిని ప్రభుత్వాధికార వాసనావశమునఁ గాఁబోలు-ఆయుర్వేదము శాస్త్రీయ పద్ధతులకు దూరమనియును, ఇది తాము తెలిసికొనుటకు ఏపాత్రచెత్తయోకాని, బ్రిటీషు ఫార్మకోపియామందులలో కంటె నిందు బరగణింపఁ దగిన విశేషౌషధములు లేవనియును ఆయుర్వేదౌషధములకంటెను ఆంగ్లేయ ఔషధములే సర్వసాధారణముగ నుపయోగింపఁదగినంతటి చౌకగా నున్నవనియును ఆయుర్వేదౌషధశాలలకంటె ఆంగ్లేయౌషధశాలలే సులభసాధ్యము లనియు నిమ్మున్నగు వాక్యరత్నములతో రిపోర్టు పర్యవసానమును నింపెను. కాని ఆరిపోర్టును పరికించినచో, మనకు వారు వివరించిన ఔషధగుణ చర్చనుబట్టి వారి యనుభవ మొకటియనియును, వారు సర్కారుకిచ్చు సలహా పర్యవసాన మింకొకటి యనియును తోఁచక పోదు. వీరు 225 మందులను పరీక్షించి అందులో నూటికి 75 వంతున నుపయుక్తములని వ్రాసియును పర్యవసానము నిట్లు వ్రాసిరి.

వీరు పరీక్షించి మందులనుగుఱించి తెలిపిన అనుభవవాక్యములను పర్యాలోచించినచో ఆయుర్వేదౌషధములే ఆంగ్లేయౌషధములకన్న సులభములును నిశ్చయముగ గుణదాయకములును అని తేలుచున్నది. అట్లు కాదేని వీరు తమ రిపోర్టులో ఆయుర్వేదౌషధములవలన దుశ్చికిత్స్యమై ఆంగ్లేయౌషధములవలన సుచికిత్స్యము అగు నొక్కవ్యాధినైనను చెప్పగలిగియుండిరా? క్వైనాలేనిది చలిజ్వరము కుదర్చువారమను నాంగ్లులసిద్ధాంతము కోమనుగారి రిపోర్టువలన వృథాపాత్రమైనది. మలేరియా జ్వర పురుగును కనిపెట్టి ఆవ్యాధిని మన ఆయుర్వేదీయౌషధములగు ఆనందభైరవి శీతాంశురసము పంచతిక్తపానకము మున్నగువాని ప్రయోగములచే నిర్మూలము చేయగలిగితి మని వీరు వ్రాసిన యొక్కయంశమే ఆయుర్వేద విజయమునకు ప్రధానమగు నిదర్శనము కాదా? ఇంతయేల? చరకమహర్షి నాటినుండి నేటివఱకు మన కనుదినము ననుభవసిద్ధములై ఆచరణలో నున్న ఔషధముల వలననే ఈవిషయము స్పష్టమగుచున్నది.

ఆయుర్వేదగ్రంథములు వ్యాధిపరీక్షణముఁ జేసి స్పష్టముగా సాధ్యాసాధ్య కష్టసాధ్యములను విభజించి ప్రదర్శించినవి. వీనిలో అసాధ్యము లని పేర్కొనిన ఏయొక్క వ్యాధినైనను - కుదుర్పగల ఆంగ్లేయౌషధములను-తాము చెప్పగలరా? యని కోమనుగారి నడిగెదను. బ్రిటిషుఫార్మకోపియాలో లేని-ఆయుర్వేదమునఁగల-విశేషౌషధము లేవైన గలవా? యని వీరు ప్రశ్నించిరి కాని, ఈ ప్రశ్నమునకే - ఆయుర్వేదమునందసాధ్యములని పేర్కొన్న వ్యాధుల విషయములో ఆయుర్వేదము-ఆంగ్లదేశపు ఫార్మకోపియానుండి గ్రహింపవలసిన యౌషధములేవైన నున్నవా?-యని ప్రతి ప్రశ్నముఁ జేసినచో తరేమి ప్రత్యుత్తరము నిచ్చెదరో? ఈమాటలు నేను స్వాభిమానముతో ననుటలేదు. మన ఆయుర్వేదములో లేనివానిని - గుణదాయకములైన వానిని-మన ఆయుర్వేదగ్రంథములు దురభిమానముఁ జూపక మహోదారమతితో ప్రతిశతాబ్దమునను పరిగ్రహించుచునే యున్నవి. నల్లమందు రేవలచిన్ని మొదలగునవి ఇట్టివే. బసవరాజీయమున్నగు పూర్వాంధ్రాయుర్వేద పండితులును-ఆయుర్వేద గ్రంథకర్తలును-ఇట్టి యనుభూతప్రక్రియలను తమతమ గ్రంథములలో చేర్చియేయున్నారు. ఇట్టివారి పరిశ్రమల ముందఱ కోమనుగారివంటి ఆంగ్లవైద్యుల పరిశ్రమ లేపాటివో వ్రాయవలయునా?

కొంతకాలముక్రిందట మనదేశము "పాలకుల వేషభాషలు మున్నగునవి గౌరవప్రదము" లన్న వ్యామోహమున మునిఁగియున్నది. కాని కాలచక్రము పరివర్తితమగుటఁ గాఁబోలు ప్రకృతమా వెనుకటి పథకమును వదలివెట్టి స్వదేశ స్వభాషాదులు గౌరవ

ప్రదములని ప్రజలు పొగడ నారంభించినారు. కాని ఇందును లోపములేక పోలేదు. కేవలము అభిమానముతో గాక స్వాస్థ్యశాస్త్రములను మంచిచెడ్డలను తెల్పగలజ్ఞానము ఏజాతివారి నుండియైనను పరిగ్రహింపవలసినదే. మనము మన ఆయుర్వేదగ్రంథములను వైద్యప్రచారమును చక్కగా పరికించి, వలసినచో సంస్కరించికొని వృద్ధికి దావలసియున్నది. కనుక ప్రకృతము ఆయుర్వేదాభివృద్ధికై చేయవలసినవిధానములను చర్చించి ఏర్పఱచుకొనవలయును.



ఫార్మసీవారి ఔషధనిర్మాణశాల

ఇందులకు విస్తారముగా గాకున్నను కొన్నింటికైనను ఆయాపట్టణములలో ఆయుర్వేదమును ప్రచారము గావింప కళాశాలలును ఔషధాలయములును ఏర్పాటు కావలయును. ప్రజలును దేవస్థానాది ధర్మవిచారణకర్తలును ఇందులకు తోడ్పడి నూతనప్రతిష్ఠాపనము లలో సంస్కృతాయుర్వేదగ్రంథపఠనము మాత్రమే గాక, నవీనములగు శారీర శాస్త్రాదులును చేర్చు ఏర్పాటు చేయవలయును.

ఆయుర్వేద పరీక్షలు

ఏదేశమువంద్దైనను సరియే మంచితోడబాటు చెడ్డయును అనుసృతమగుచుండును. అట్లే మన దేశమునందును వైద్యులవిషయముంగూర్చి గలదు. ఇట్టి లోపమును పోగొట్టి నిజముగ సుశిక్షితులైనవారిని తెలుసుకొనుటకే పరీక్షలు. నిఖిలభారతీయాయుర్వేదవిద్యాపీఠము వారు ఇప్పటికి 10, 15 సంవత్సరములనుండియును వివిధదేశములలో వార్షికపరీక్షల నేర్పాటుచేసి సుశిక్షితులని విద్యాపీఠము నిర్ణయించిన సద్వైద్యులకు బిరుదములనిచ్చి సత్కరించుచున్నారు. ఇప్పుడీ పరీక్షలు మన ఆంధ్రభాషలో గూడ బెజవాడయందున్నను కేంద్రములలో జరుగుటకేర్పాటులు జరిగినవి. విజ్ఞానఘనులగు వైద్యులు, తమతమ శిష్యులను ఆ పరీక్షలకై పంపి, దేశమున ఆయుర్వేదవైద్యులకు సర్వోత్తమగు స్థానము లభించునట్లు ఏర్పఱుపవలసి యున్నారు.



ఫార్మసీవారి ఓషధుల తోట

ఔషధములు

పూర్వము మన దేశమునందు రాజులే స్వకీయద్రవ్యమును వ్యయపఱచి, అమూల్యములగు ఔషధములను చేయించి, తమ యుపయోగమునకు పోగా మిగిలిన వానిని ప్రజల యుపయోగమునకై వినియోగించుచుండెడివారు. కాని ప్రస్తుతము ఆ పద్ధతులు పోయి విదేశీయవైద్యులు-విదేశీయౌషధములు-పాలకుల యభిమానమును ననుసరించి ప్రబలము చెందుటచేత, దేశీయవైద్యులును దేశీయౌషధములును మూలంబడినవి. పైగా ఇట్టిస్థితిలో దేశీయవైద్యమునకు పూర్వపు ఉన్నతిని దెచ్చుటకై మనము లక్షలకొలది సొమ్మును వ్యయముచేయవలయును. మన దేశపు జనుల కందఱకును సరిపోవునంతటి యౌషధములను ఓషధులను మనము విరివిగ లభింపజేసినంగాని ప్రస్తుత మీ యవనతి తొలగదు. ఇట్టి ఏర్పాటులను కావించుటకు మనము వర్తకసంఘముగా ఏర్పడి పనిచేయుట భావ్యము. ఈ యుద్దేశముతోనే నేను ఒక జాయింటు స్టాకు కంపెనీని ఏర్పాటుచేసి ఆంధ్రాయుర్వేదఫార్మసీ అను పేరుతో నడపుచున్నాను. ఆంధ్రులనేకులు నాకు తోడ్పడినారు. కడచిన జనవరి 17 వ తేదిని ఈ ఫార్మసీకి పిట్టి త్యాగరాయశ్రేష్ఠి గారి అధ్యక్షతను ప్రారంభోత్సవము జరిగినది. ఆంధ్రదేశీయుల పరిపూర్ణమగు తోడ్పాటుతో ఈ యుద్యమమును నిర్వహింప నున్నాను. ఈ గొప్పయత్నము సఫలమై ఆంధ్రదేశమునకు కీర్తిని తెచ్చునట్లు దేశీయులును దైవమును అనుగ్రహము జూపవలసి యున్నది.

ఆయుర్వేద రసాయనశాస్త్రముల పరస్పర సంబంధము

వేమూరు విశ్వనాథశర్మ గారు; యం. ఏ. ఎల్. టీ.

ప్రకృతిశాస్త్రములలో ఆయుర్వేదమునకును రసాయనశాస్త్రమునకును పరస్పరమైత్రి చాల గలదు. ప్రతిదేశము నందును రసాయనశాస్త్రాభివృద్ధికి ముఖ్యముగ వైద్యులును రసవాదులును కారకులు. రసవాదులనగా నీచధాతువులను వెండి బంగారములుగ మార్చుటకు ప్రయత్నించెడివారు. మనదేశములో కూడ ఈ రెండు శాస్త్రములును చిరకాలము క్రిందటనే యభివృద్ధిం జెందినవి.

రసవాదుల యోగములు చాలవరకు గోప్యముగ నుండుటచేత నవి రసాయనశాస్త్రసిద్ధాంతముల నెంతవరకు అనుసరించుచున్నవో చెప్పుటకు వీలు లేదు. కాని వైద్యశాస్త్రయోగములను రసాయనశాస్త్ర సిద్ధాంతముల బట్టి పరీక్షింపవచ్చును. మొదట మన దేశములో మందులను కేవలము ఓషధులతో చేసెడివారు. కాని కాలక్రమమున రసవిషగంధకాదు లగు ఖనిజములను కూడ ఆయుర్వేద వైద్యులు శుద్ధిచేసి లోపలికి వాడుట కారంభించిరి. నాటినుండియు వైద్యశాస్త్రయోగములు రసాయనశాస్త్ర సంబద్ధములై యీ రెండిటికి పరస్పరసంబంధము గాఢము అయ్యెను.

వస్తుతత్త్వమును నిరూపించునది రసాయనశాస్త్రము. వస్తువులయొక్క గుణాగుణములను కనిపెట్టి లోపలికి పుచ్చుకొనునప్పుడవి శరీరమునం దెట్టి పరిణామములు పుట్టించునో తెలుపునది వైద్యశాస్త్రము. వస్తుసంఘట్టనము వైద్యశాస్త్రమునకు అవసరముగనుకను, ఈ సంఘట్టనము రసాయనశాస్త్ర సిద్ధాంతములకు బద్ధమై యుండుటచేతను ఆయుర్వేదవైద్యులకు రసాయనశాస్త్రపరిచయము అవసరము.

పాశ్చాత్యులలో కాలక్రమమున రసాయనశాస్త్రము ప్రత్యేకముగ స్వతంత్రశాస్త్రముగ నభివృద్ధి జెంది వైద్యశాస్త్రమునకు తోడ్పడుచున్నది. కాని మనదేశములో కొంతకాలము గడచిన తరువాత అన్ని శాస్త్రములవలెనే వైద్యశాస్త్రముకూడ క్షీణించి రసాయనశాస్త్రాభివృద్ధికి గూడ నిరోధము గలిగెను. ఈ కారణముచేత మనదేశములో రసాయనశాస్త్రము స్వతంత్రశాస్త్రముగఁ బరిణమించుటకే యవకాశము లేకపోయెను. కాని పాశ్చాత్యవైద్యులలో ప్రతివానికిని రసాయనశాస్త్రముఖ్యసిద్ధాంతములు వ్యాత్కవిలగ నుండును. మన ఆయుర్వేదవైద్యుల కిట్టి శాస్త్రపరిచయమే లేదు. కావున రసాయనశాస్త్ర సిద్ధాంతములను కొన్నిటి నీవ్యాసమునందు తెలిపెదను.

నేటి ఔషధముల తరువాత లోహములను భస్మముచేయుట ఆయుర్వేదములో ముఖ్యయోగము. ఇవి సామాన్యముగ పుటములు వేసి తయారుచేయుదురు. ఈ భస్మములు ముఖ్యముగ ప్రాణవాయువుతో గూడుకొనినవో, లేక గంధక సంబంధమైనవిగనో, యుండును. భస్మీకరణములో ఆయుర్వేదవైద్యులలో కొన్ని శాస్త్రవిరుద్ధములగు అభిప్రాయము లున్నవి. రసమును గంధకముతో గలిపిభస్మము చేయునప్పుడు ఒకపాలురసముతో నొకటి మొదలు ఆరుపాళ్ల వరకు గంధకము నూరి దానిని గాజుకుప్పెలో వైచి, వాలుకాయంత్రముతో వండెదరు. ఇట్లు వండినప్పుడు రసము సిందూరించి గాజుకుప్పెయొక్క పైభాగమున అంటుకొనియుండును. ఇట్లు తయారైన సిందూరము గంధకపు పాళ్లను బట్టి ఆరువిధములగు సిందూరములను వండవచ్చునని ఆయుర్వేద వైద్యుల యభిప్రాయము. రసముతో సరికిసరి గంధకమునుగలిపి వండిన సిందూరమొకటనియు, ఆఱురెట్లు గంధకముతో వండిన షడ్గుణమను సిందూరము మరియొకటనియు వారి యభిప్రాయము, కాని యిది శాస్త్రసమ్మతమైనది కాదు. వస్తుసంయోగమునందు పరిమాణనియమ మున్నది. అనగా రసము గంధకముతో కూడి సిందూరించునప్పుడు తులము రసమునకు అందులో ఆరవ వంతు గంధకము కలిపి నూరిన చాలును. పాతికతులము రసముతో సిందూరించుటకు నాలుగు తులముల గంధకము చాలును. ఇంతకంటె నెక్కువగంధకము కలిపినయెడల నాలుగు తులములు మాత్రమే రసముతో గలిసి మిగిలినదంతయు ఆవిరిరూపమున నెగిరిపోవును. సిందూరము వండునప్పుడీ యావిరిరూపమున నెగిరిపోయిన గంధకము గాజుకుప్పెయొక్క మూతిచివర నుండుచుండును. పాతికతులము రసముతో నాలుగుతులములకంటె తక్కువ గంధకము గలిపినయెడల కొంతరసము సిందూరించక మిగిలిపోవును. ఇట్లు మిగిలియుండిన రసము ఆవిరిరూపమున కొంతయెగిరిపోవును. మఱికొంత గాజుకుప్పెయొక్క పైభాగమున అంటుకొని సిందూరముతో గలిసియుండును. మనవైద్యులు చేసెడియోగములలో రసముకంటె తక్కువ గంధకమెప్పుడును తీసుకొనరు. గనుక సిందూరించని రసము మిగిలి యుండకూడదు.

ఆయుర్వేద వైద్యులకు తెలియవలసిన రెండవసంగతి తూనిక సంబంధమైనది. ఆఱుతులముల రసమును 36 తులముల గంధకముతో గలిపి నూరి సిందూరింపఁ జేసినప్పుడు 6 తులముల కంటె నెక్కువ షడ్గుణము రాదని మనవైద్యుల యభిప్రాయము. అనుభవములో 6 తులముల కంటె కూడ తక్కువయేవచ్చును. కాని శాస్త్రప్రకారము ఆరున్నర తులముల షడ్గుణము రావలెను. ఆఱుతులముల రసము అరతులము గంధకముతో సంయోగించిన షడ్గుణ మగును. ఇట్టి స్థితిలో ఆఱున్నరతులముకంటె తక్కువషడ్గుణము రాకూడదు. ఐనను వండుటలో నెక్కువగ కలిపిన గంధకమే కాక సిందూరము కూడ కొంతయావిరిరూపమున ఎగిరిపోవును. ఇందుచేత షడ్గుణముయొక్క తూనిక తగ్గును. ఈరీతినే లోహాదులను భస్మము చేయునప్పుడు భస్మముల తూనిక ఆయాధాతువుల తూనికకంటె నెక్కువ రాకూడదనియు సరికి సరి తూనికవచ్చు వరకును పుటములు వేయుచుండవలెననియు మనవైద్యుల యభిప్రాయము. కాని యీయభిప్రాయము శాస్త్రసమ్మతమైనది కాదు. లోహాదులు భస్మములగునపుడవి గాలిలో నున్న ప్రాణవాయువుతో సంయోగించును. అనగా ధాతువులను ప్రాణవాయువు చేరి భస్మములగుచున్నవి. అందుచేత భస్మములయొక్క తూనిక ఆయాధాతువుల తూనికకంటె నెక్కువగనే యుండవలెను. భస్మీకరణమునందు ధాతువులను ఓషధులతోను పసర్లతోను గలిపి నూరుదురు. అప్పుడు కొంతమందు ఖల్వమును బట్టుకొని యుండును. పుటము వేయునప్పుడు కొంత ఎగిరిపోవచ్చును. ఇట్టి కష్టములు లేకుండ భస్మీకరణము చేసినయెడల భస్మములయొక్క

స్మృతి పద్యములు

శ్రీలీలాపరదేవవైద్యుఁ డని ధాత్రిం దన్నుఁ గీర్తింప, స
ద్యోలాభంబునఁ గుక్షినించుకొనకాయుర్వేద వైద్యప్రచా
రాలంబంబె పవిత్రజీవనము గా వాఞ్ఛించు, మా దీవి గో
పాలాచార్యుఁడు వైద్యరత్న మకటా పైలోకముం జేరెనే.

క. మాపాలిటి మందారము
మా పెన్నిధి మాగురుండు మామాన్యుఁడు మా
గోపాలాచార్యుం డ
న్నా పోయెనె మమ్ముఁ బాసి నాకమ్మునకున్.

మ. అనఘా నీవు జ్వరార్తి నుంటి వని మే మాలించుమాత్రాన గ్ర
క్కున మాగుండెలు వ్రయ్యలయ్యె సపుడా గోదావరీ మండలం
బునఁ గావించిన వైద్యసంస్థయున, నామున్ వెట్లు దప్పించుకొ
న్న నినున్ మ్రింగె నకాలమృత్యువకటా నట్టాడు దౌష్ట్యంబుతోన్.

సీ. నినుఁ గాంచఁ బద్మాలయను గూర్చి వ్రత మేమి
సలిపెనో రాజ్యలక్ష్మమ్మ తల్లి
తిలకింప రామకృష్ణుల కిడెనో యెన్ని
పూజలు రామకృష్ణుండు సతము
నిను శిష్యుఁ గాఁ గాంచ వనజాక్షు ని సపర్య
లేమి జేసెనో ఘట్టస్వామి గురుఁడు
నిను భర్తగాఁ గాంచ నిఖిలేశు నేరీతి
నర్చించెనో యర్థి నాంధ్రమాత
ఆరయఁ బితరులును గురులును నట్టివంశ
మవని ధన్యత గాంచిన దనుట నిజము
దీనివంశంబె యమృతంపు దీవి కాని
యకట గోపాల మముఁ బాసి యరిగి తెట్లు?

సీ. సతతంబు శాంతరసం బొల్కుచుండు నీ
యకలంక ముఖచంద్రు నరసి యరసి,
నిస్స్వాళిపై నింపు నీదు దాక్షిణ్యంపు
టీక్షణ స్తోమంబు నెంచి యెంచి
నెమ్మది మ్మొదయించు నీ మహామంద మం
దస్మిత రోచులఁ దలచి తలఁచి
యఖిల లోకులకు మహారోగ్యదంబగు
నీదు నాస్వధ సాత్మ్య నిలిపి నిలిపి.
పొగులుచున్నారు నీదు బంధుగులు వైద్య
గణము లాప్తులు శిష్యలోకములు నార్య
లఖిలజనములు వీరు వారనక నిపుడు.
మఱల యెపుడైన జూతుమె మాన్య నిన్ను?

సీ. ధన్వంతరి నిను మాలిఁ దాల్పవే యెన్నైన
మండలాయుర్వేద మహితసభలు
నినుఁ బరీక్షకు గాఁగ గొనలేదె యగణితా
యుర్వేద పాఠశాలోత్తమములు
నినుఁ బ్రధానచికిత్సకునిఁ గా బడయరే కృ
తార్థులై పెక్కంద్రిలాధిపతులు
నిన్నగ్రపీఠిని నిల్పదే పలుమాఱు
భారతీయుర్వేద భూరిసంఘ.
మక్కటక్కట! నేడు నిన్నంత కన్న
మున్నంత బగు పదస్థలనుంచ నెంచి
యమరపురికి గొంపోబోలు నావిధాత
దీవికులచంద్ర! గోపాల ధీబుధేంద్ర!

సీ. ఏ యింటఁ గనుగొన్న నీయాంధ్రభమధా వి
శాలంబులే గదా ధన్యచరిత
ఏపత్రికారాజ మీక్షించినను నీదు
ప్రకటనలే గదా భవ్యచరిత
ఏవైద్యతతి గోష్ఠి నెలమితో విన్నను
నీ ప్రశంసయ గదా నిర్మలాత్మ
ఏ యూరఁ గనుకొన్న నింపైన నీ యాప
సంఘంబులే గదా సదయహృదయ.

గీ. అకట దుర్వైద్యతిమిరంబు నణఁచి విపుల
విపులసద్వైద్యతేజంబు వెలుఁగ జేయు
నీ మహాజ్యోతి యేమయ్యె? నో మహాత్మ
వైద్యలోకంబునకు లోటు వఱలె నేడు.

శా. ఆయుర్వేదము నుద్ధరింప భవదీయంబైన సర్వస్వమున్
ప్రాయంబున్ వినియోగపెట్టి మిగులన్ భాసిల్లి యున్నట్టి నీ
యాయుర్వేద కళాలయం బిఁకను నేమాధారతన్ బొందునో
ఆయుర్వేదపితామహా! యెఱుఁగ మయ్యా నన్న పట్టంబునన్.

ఉ. భారతరాపవర్గమున, స్వర్గమునందో, వికుంఠమందో నీ
కోరిక చొప్పు లెట్లొటు లకుంఠితమై భవదీయకీర్తితోడ వి
స్తారసుఖంబు చేకొనుము సర్వసుపర్వమనీని కాయ స
త్కారముతోఁ బరాత్పరు నఖండకృపన్ సుఖముండుమా బుధా.

కోన రాఘవయ్యా గారు

మ. జననీభారతమాత నీదు సుతులీక్ష్మామండలిన్ భవ్యులా
యనఘోత్తంసులఁ జూచికొంచు మది నిత్యానందమున్ జెందు నీ
ఘనమోదంబును భంగపుచ్చి యకటా కారానిదుఃఖంబు గ
ల్పనఁ జేసెం గద నిక్ సావిధి బుధుల్ భావంబునన్ దూరగాన్.

శా. ఆయుర్వేదము నుద్ధరించుటకునై యాంధ్రప్రపంచంబునం
జేయూతవిర్భవమొంది జీర్ణదశలో నేమూలనో యున్న యా
యాయుర్వేదము నుద్ధరించి నిజశిష్యశ్రేణి విఖ్యాతిమై
యీయాంధ్రోర్వి నిమించఁ జేసిన సుతుం డ్రేగెన్ దివిన్ జూడగన్.

బీ. డి. ప్రసాదరావు

Late Pandit, D. Gopalacharlu

కీర్తిశేషులైన పండిత, డి. గోపాలాచార్యులవారు

Late Tanjanagaram Thevapperumaliah Garu

కీర్తిశేషులైన తంజనగరము తేవప్పెరుమాళ్లయ్యాగారు

కీర్తిశేషులైన లోకమాన్య బాలగంగాధర తిలకు



శ్లో. యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత, అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం.

లోకమాన్య బాలగంగాధర తిలకమహారాజు

పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి గారు

నియతినామక సాంద్రనీహార తతిఁ బ్రుంగు ధరిత్రాత్మజుల పాలి భానుమూర్తి, కారాగృహంబులే, కనకసౌధములుగా సంతసించిన కార్యసాధకుండు, కర్మయోగమె కృష్ణుఘనభావమని సదా బోధగావించిన పుణ్యమూర్తి ఐహిక సుఖముల నావంతయేనియు సరకుసేయని యట్టి సాధుజనుఁడు, తనదు జీవితమంతయు ధన్యముగను, దేశసేవల వెలయించు ధీరతముఁడు, లోకమాన్యతఁ గన్న వివేకఘనుఁడు, బాలగంగాధరుఁడికేఁడి? భారతాంబ!

జనమంచి సీతారామస్వామిగారు పిఠాపురము

సీ. ఏపండితుని మాటయెల్ల ప్రాజ్ఞులకును విజ్ఞానసంయుక్త వేదవాక్కు,
ఏధీర ప్రావీణ్యమెల్ల యోధులకును ధర్మసంగరమార్గదర్శకంబు
ఏధన్యుజీవితంబెల్ల మానవులకు దేశాభిమానోపదేశకర్త, ఏమహాత్ముని శాసనమెల్ల హైందవులకు పరమానురాగసంపాదకంబు.
అట్టి బాలగంగాధరుఁడక్కటకట మనలనందఱ విడనాడి చనియె దివికి, ఎంతకష్టము ప్రాపించె నింతలోన! కడుపుచెఱువగుచున్నది గాని, దిటము తెచ్చుకొన శక్యమే యెట్టివారలకును

కాశీనాథుని చిన వీరభద్రయ్యగారు ఈడుపుగల్లు

ఉ. భారతమాతృపుత్రుఁడయి, భారతదేశము వృద్ధిఁజేయఁగా, భారము నూని బోధలను బాగుగఁజేసి స్వరాజ్య బీజమున్ వారక విత్తెఁ జిత్తముల, పండెకమున్నె మహాత్ముఁడక్కటా! భారత మాన్యడౌ తిలకభానుఁడె యస్తమునందె మాతరో!

చ. అనఘుఁడు లోకమాన్య ఘను డన్నను భారతదేశవృద్ధియే ఘనమని యెంచి కష్టములఁగాంచియు ఖైదుననుండి గీతలన్ ఘనమతి కర్మయోగమును గౌరవమందఁగ వ్రాసె గ్రంథమున్ ఘనతరకీర్తిఁగాంచి యిటు గాయముఁ బాసె భారతాంబరో!

రాజా మంత్రిప్రెగడ భుజంగరావుబహద్దరుగారు

సీ. అధికారు లెన్నెన్ని విధముల బాధించి, పట్టుపట్లార్చిన భయముఁగనక, కారాగృహప్రాప్తి భారంబనక దేశసేవకై పలుమారు సిద్ధపడియు, మితివాదులను పదాహతి దిగ్భ్రమనుగొల్పిఁ, బరదేశమున ధైర్యపటిమఁ జూపి, సంక్షోభ దెల్పి రాజద్రోహులనణంచి, వారి ధాకలను భీభత్సుగాక, దేశసేవను పరమావధిగ గణించి, మానధనముల లెక్కింపఁబూనుకొనక, ధరమహారాజ పదవిరుదంబుఁ బ్రజల వలనఁగాంచిన తిలకు దివంబుఁ జెందె.

ఎన్. సుబ్రహ్మణ్యదీక్షితులు. పుంగనూరు

శ్రీమత్సద్గుణమండితోదర! యశః శ్రీశోభితాకాంతరా!, కామాదిద్విపభద్రి వజ్రధర! లోకఖ్యాత-విద్యాధరా!, భూమప్రేమవిలోకితార్తనికరా! ప్రఖ్యాతతారా! ధ్రువం, [illegible] మెండెంబు నొసంగునీకు బుధ మాన్యా! బాలగంగాధరా!॥

వ. ఒకచో నాత్మ సతీవియోగము మఱొకచో బుత్త్రాదిపౌత్రక్షయం, బొకచో కష్టతలెల్ల నిట్టి కష్టములెయ్యెడ నెంచకఁ గారాలయం బకళంకస్థితి ధైర్యమూని యొకయింత [illegible] ఖంజళింపంపఁగఁ సే, రవు గీతార్థముఁ దెల్పినావహహా! ధ-రా-బాలగంగాధరా॥

చల్లా పిచ్చయ్యశాస్త్రిగారు

గీ. పరిమళద్యానభూములఁ బ్రబ్బుదున్న దౌశవరశాలవృక్షశాఖాంతరమున, సంతసవసంతవేళఁ బ్రజాసుఖముగఁ గలగుమైనపిక "తిలకు" బుఖోయె.

కా. అప్పయ్యశాస్త్రిగారు

శా. స్వారాజ్యంబు స్వరాజ్యకాంక్ష నిలపైఁ జాటించె [illegible] కారాగారము నందుసుంచిన [illegible] కావ్యంబు వ్రాసెన్, దారా బంధుల గోలుపోయినను [illegible] నైకట్యంబు, లోకమ్యంబుగఁ జేసి మానవమొసంగా, [illegible] స్వారాజ్యంబు సమస్తదేవతల, బే బాలగంగాధరా.

దూ. మునయ్యగారు ప్రొద్దుటూరు

మ. అనఘాత్మా! బ్రిటిషుల్ ప్రభుత్వమున [illegible] దినమున్ బోకని యుటు మాటిమాటికను కార్యార్థపత్రికలఁ బట్టి, బో ధిననీయంతయు దెల్పె! నీమరణమాలిన్ గొంతకాలంబుల్ సుజ్ఞన చిత్తంబుల గాల్చివైచె, సుతపా! బాలగంగాధరా.

బ్రహ్మభట్ల పట్టాభిరామశర్మగారు గుడివాడ

సీ. భరతమాతృగర్భ-పాథోధిచంద్రుఁడు, పూర్ణచంద్రునిభాతి బొడమినాఁడు, అజ్ఞానతిమిరసం-వ్యాప్తులకెవ్వాడు బాలసూర్యుని భాతిఁ బరగినాఁడు. స్వేచ్ఛావిరహితులై-చెలఁగు హైందవపాళిఁ గావంగనెవ్వాడు-గడిగినాఁడు. భరతదేశస్థితి-బాగుజేయఁగనెంచి ఇంగ్లాండునకు నెవ్వఁ డేగినాఁడు. భారతీయైకమోక్షప్ర-చారమునకు తగినకార్యము లెవ్వాండుఁ దలఁచినాఁడు అట్టి శ్రీ బాలగంగాధరాఖ్యతిలక మస్తమించెను మనల శోకాబ్ధిఁద్రోసి.

యెడ్లపాటి వెంకట సుబ్బారావుగారు

మ. కలలో నిన్నటు దోఁచు నీ మరణమో కైవల్యసంప్రాప్త! లోపల నెంతో దిగులొందు [illegible] నెప్పుడు [illegible] బోయినన్, పలు భంగుల్ భవదీయమూర్తిఁ గనెదన్ శాంతిలనెక్కడ్పుడి ట్టాల సేవ్యత్వము [illegible] మార్గమంబుమాలిఁక నెట్టుల్ శాంతిచేకూరునో?

సుబ్రహ్మణ్య భాగవతులు తెనాలి

సీ. మూడుభాగములను సంపూర్ణమై దుష్యంబు బడసిన యట్టి సత్పండి
తుండు,అంతరాత్మకునుదే శాభివృద్ధికి కానిపనినికన్నెత్తియో దని
స్థిరుండు, తనపైన బడినకేసు ననన్యసామాన్య మనగ వాదించిన
న్యాయవాది, బంధనమ్మున కర్మ పరముగా గీతలవ్యాఖ్యవ్రాసిన
మేటి భాష్యకర్త, బాలగంగాధరాఖ్యుప బ్రాహ్మణుండు అఖిల
భారతజనహృదయాలయముల తనరుమూర్తి ప్రతిష్ఠించి తాను
చేరె శివునిసాయుజ్యమిందుకై చింతయేల.

గీ. ధర్మమునకును హానియు ధర్మమునకు
తగని యభివృద్ధికాగిన తరుణమందు
అవని నవతారమెత్తెద నన్న నీదు
పలుకునే నమ్మెదము వేద వాక్యమనుచు.

గుండిమెడ వేంకట సుబ్బారావు

సీ. అసహాయసమయాన, హా, జన్మదేశమా! యంచెంత మదిఁబల్వ
రించినావో, మరణకాలమునందు, భరతప్రపంచమా! అనియెంత
మదిబిగ్గ, పలిచినావో, అంత్యకాలమునందు, హా; మహారాష్ట్రమా
యని యెంతసంతాప, మందినావో, తరలి పోయెడివేళ, ధర్మ
కస్వాగమా! యంచెంత పదివిచా, రించినావో, అకట! పర
లోకమునకు నీ, వరుగువేళ ప్రేమమెమ్మెంత దీవించి, వెడలి
నావో, భువన సంచారి వైకుంఠమూర్తి లోకమాన్య! గుణధన్య
హా! లోకమాన్యతిలక!

కర్లపాలెము లక్ష్మీనరసింహముగారు

సీ. పాశ్చాత్యనభమున ప్రాచ్యవిజ్ఞాన చంద్రికప్రసరించి హాళిరింప
జేసి, భారత హృదయచకోరమ్ములను దేవసేవామృతమ్మున జేర
దీసి సకలకు వలయముల్ సర్వేశుగీతార హాస్యకరమ్ము నలరజేసి
నిజకాంతి శోభచేసిఖిల నక్షత్రాళి కాంతి వెల్లవారించి వంతగూర్చి
శీతకరమున చోరులశిక్షవేసి రాగిణులయందు తాపాగ్ని రగులజేసి
అక్కటా! విడిపోయితె యద్ధిగ్రుంకి బాలగంగాధర సుధా
కరాలలామ!

పల్ల వేంకటశాస్త్రి

ఉ. భారతమాత నీదగున భాగ్యము నేమనిబల్కువాడ హా
గౌరవతంసమై బరగు సూనుని మాన్యుని బాసినావు యే
వ్వారలు నీకుదిక్కికను వంతలవంతలుగాక యమ్మ నే
నూరుల జన్మలొందియును నొందగనేర్తువె? యట్టిపుత్రకున్.

కే. బి. కోటిలింగకవి.

సీ. అఖిల భారతజాయ కాంగ్రెసరుండు గీ, తారహస్యాది యుద్గ్రంథ
కర్త, సుస్వయం నిర్ణయ సూత్రోపదేశకుం, డఖిలదిగంతవి శ్రాం
తకీర్తి, ఆబాల్యమాతృదే శారాధనపరుండు, నధ్యాత్మవిద్యారహ
స్యవేది, సకల సద్గుణగణ ప్రకలిత సాంతుండు, కార్యశూరుం
డైన, కర్మయోగి. కష్టముల కోర్చి నిజనూను, ఖడ్గవాది, బాల
గంగాధరాఖ్యవిద్వత్ప్రభుండు తను, ధనమనంబులోరులకై ధార
వోసి, భౌతిక శరీరముంబెడఁబాసె నకట॥

గార్లదిన్నె సుబ్బారాయుడు గారు

సీ. భరతమాత కోఱకు పలుకష్టములఁ జెందె పలుకంగఁ దగు పుత్ర
తిలకుఁడితఁడె! దుర్జను లెన్నిరోగా తొందరల్ పెట్టిన నలయ
కోర్చిన సాధు తిలకుఁ డితడె, ఆలుబిడ్డలయెడ నాకాంక్ష యెట్టి
దో తెలియ కుండిన ఋషి తిలకుఁ డితఁడె, కారాగృహస్థుఁడై
కవితా సుధా రసం బోలికించె సత్కవి తిలకుఁ డితడె, ఇట్టి
సర్వతిలకుఁ డెంతయు మహనీయు డస్తమించె శుభము లస్త
మించె, దేశనేత్రముఖకు శోకయముల్ ముసలించె విధి తెలుఁగు
నెంచఁ దరమె!

దద్దనాల లక్ష్మీసత్యనారాయణయ్య గారు

సీ. ఆగష్టుమాస మారంభంబునకు నీదు కాలంబు జెల్లెదే కరుణసాంద్ర! నీవు బూనిన కార్య మెవ్వని మూపుపై దిగవెట్టి చనితివి దివ్య
నేత్ర! పరమపవిత్రమా చఁదీయునామంబు విననివారెవ్వరు
విమలచరిత! స్వారాజ్య భారంబ స్వాతంత్ర్యులగు మమ్ము జూ
చుకొమ్మను మన్న జూడగలమె దేశభక్తులలోన యీనుని కృప
వలన నగ్రగణ్యుండవై నవతరించి. నట్టివాడవు నేడిట్లు లంతరించి
దేశమాతను మమ్ముతి తెంపులేని దుఃఖసంద్రంబు నందుల ద్రోసి
వేయ న్యాయమే నీకు నేనిట్లు న్యాయమార్గ.

వుదయగిరి, శీతారామాచార్యులు.

ఉ. చూచితి వెల్లదేశములు చూచితి వెల్లసభల్ నరేంద్రులం
జూచితి వెల్ల హిందవుల నుంతయ టభ్యుదయంబు గూర్పగా
జూచితి వింతలోన విధిచోదితమో ప్రజలం దవేశముం
జూచితివే మెయి తంద్రి దివిజొచ్చగ హా! తిలకా మహాత్మకా.

చిన్నిబాలుఁడు

కంచనపల్లి కనకమ్మ గారు

ఠలయ లీవికారములు నీ చిరునవ్వులు నీవుయ్యారముల్, ఈలలితంపు పల్కులును నీ సుమనోహరద్యాప సంపదల్ పాలమెఱుంగు బుగ్గలును స్వచ్ఛవిలోచనసుందరత్వమున్, బాల రసాల నూత్నతర పల్లవకోమలహస్తయుగ్మమున్ మేలగు జారుబొజ్జయును, మిన్నగు చిత్రము, మందహాసమున్, జాలము గల్గజేసి మము సంతసపారిని మున్ముందు బాలకా!

శరన్నవరాత్ర ప్రాశస్త్యము

దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు

నవరాత్ర మనఁ దొమ్మిది రాత్రు లని యర్థము. రాత్రిశబ్దము సమాసవశమున రాత్రమై యాకారాంత మగుచున్నది. దేవీప్రీతికరముగా వసంతాదిఋతువు లొక నవరాత్రము చెప్పఁబడినది. శరద్వసంతములు యమదంష్ట్రలనియు తదారంభమున శాంతి ప్రవృత్తికై చండీపూజనాదికము కర్తవ్య మనియు దేవీభాగవతము. ఇట్లు వసంత శరన్నవరాత్రములు రెండును సాధారణములుగా నున్నను, నిబంధకారులు అధ్యాసము విస్తరింపక శరన్నవరాత్రములనే ఎక్కువగా నభివర్ణించి యున్నారు. బ్రహ్మాండపురాణాది గ్రంథములయందును శరన్నవరాత్రమే ప్రతిపాదింపఁబడియున్నది. లలితాసహస్రనామ భాష్యమందు - శారదారాధ్యా అను నామమునకు ముఖ్యముగా శరత్కాలపూజనీయ యను నర్థము వ్రాయఁబడినది. భార్గవార్చనదీపిక యను గ్రంథములో - అశ్వినస్య సితే పక్షే ప్రతిపత్ప్రభృతే దినే, యనియు, మార్కండేయపురాణములో శ్లో. పూర్వవిద్ధాతు యా శుక్లా భవేత్ప్రతిపదాశ్వినీ నవరాత్రవ్రతం తస్యాం న కార్యం శుభ మిచ్ఛతా" అనియు, స్కాందమున - ప్రతిపద్యాశ్వినే మాసి సా శుద్ధా శుభదా భవేత్ - అనియు దేవీపురాణములో శ్లో॥ "యో మాం పూజయతే నిత్యం ద్వితీయాదిగుణాన్వితాం ప్రతిపచ్ఛారదీం జ్ఞాత్వా సోఽశ్నుతే సుఖ మవ్యయం" మ్మనియు అన్వయవ్యతిరేకముఖము లైన వాక్యములచే శరన్నవరాత్రవ్రతము ఆశ్వయుజ శుద్ధ ప్రతిపత్తిథితో నారంభ మగు నని చెప్పబడియున్నది. కాఁబట్టి లోకాచార మీ విషయమున ధర్మశాస్త్రపురాణానుసారముగా నున్న దనుట స్పష్టము. నవరాత్ర మాశ్వయుజశుద్ధ ప్రతిపత్తిథితో నారంభమై మహానవమితో బూర్త మగుచున్నది. ఇది తొమ్మిదిదినములు ప్రవర్తిల్లవలసిన కార్య మైనను తృతీయాది నవమ్యంతము సప్తరాత్రముగాఁ గాని, పంచమ్యాది పంచరాత్రముగాఁ గాని, సప్తమ్యాది త్రిరాత్రముగాఁ గాని, అష్టమ్యాది ద్విరాత్రముగా గాని, ఏకదినపక్షమునఁ గేవలాష్టమిని గాని, కేవలనవమిని గాని, ఆచరింప వచ్చునని సౌకర్యము చెప్పఁబడియున్నది. అకరణమందు దోషశ్రవణమువలన నిది నిత్యవ్రత మనియు ఫలశ్రవణమువలన నిది కామ్యకర్మ మనియు నేర్పడుచున్నది. నవరాత్ర కర్తవ్యములు శాస్త్రములఁ దొమ్మిది తెఱంగుల వివరింపఁబడి యున్నవి. (1) కలశస్థాపనము (2) దేవతాపూజనము (3) సప్తశత్యాదిజపము (4) అఖండదీపము (5) మాలాబంధనము (6) ఉపవాస నక్తైకభక్తాది నియమము (7) సువాసినీభోజనము (8) కుమారీభోజనము (9) స్తోత్రమంత్రహోమాదులు. ఇందు దేవతాపూజనము ప్రధాన మనియుఁ దక్కినవి తదంగములనియు శాస్త్రాభిప్రాయము. ఈ తొమ్మిది తిథుల చేయు విశేషాంశములతో - ఏయేవిధముగ భక్తిఁ దేవి నుపాసన సలుపవలసినదియును భక్తితరంగిణ్యాది దేవీ గ్రంథములయందు వివరింపఁబడి యున్నది.

రాత్రిశబ్దవిచారము

ఈ వ్రతమం దాహ్నిక త్రైకాలిక పూజ ముఖ్యముగా నున్నను, రాత్రిపూజయే యుత్కృష్టము. వ్రత ఫలప్రదమును గావున దత్ప్రాశస్త్యమున ఈ వ్రతము నవరాత్ర మని చెప్పఁబడినది. కొందఱు దీనిని నక్తవ్రతముగానే చెప్పి యాహ్నికపూజా పరిత్యాగమును బోధించిరి. కాని ధర్మశాస్త్రజ్ఞులు రాత్రిప్రశస్తివలన నహఃకార్యము త్యాజ్యము కాదనియుఁ గలశస్థాపనాది కార్యము ప్రమాణ బాహుళ్యముచేతఁ బగలే కావింపఁ బడవలయు ననియు శాసించిరి.

నవశబ్ద విచారము

'నవ' శబ్దము శాక్తసంప్రదాయమున నతి ముఖ్యము. సంఖ్యలలోఁ దొమ్మిది యెక్కు వైన స్వతంత్ర సంఖ్య యౌపరిగణనమందునఁ దేటపడుట స్పష్టముగదా! ఇది నవరాత్రపూజా విధానమున పర్యాధిక స్థానము నధిష్ఠించి యున్నది. ఈ వ్రతమునకుఁ బ్రథమాంగ మైన కలశపూజ నవాక్షరమంత్రముచేతఁ జేయవలసియున్నది. సువాసినీ భోజన కుమారీవరణములును నీనవసంఖ్యాపరిమితములై యున్నవి. వరణీయ లైన కన్యల యొక్క నామములు తొమ్మిదియు వయోనియతిని బట్టి వేర్వేఱుగా చెప్పఁబడినవి. ఇష్టదేవత యైన దుర్గ యొక్క స్వరూపములును తొమ్మిదియే. నవకోటిశక్తి సహితయై నవావరణములలోపల నవదుర్గాస్వరూపమున వర్తిల్లు నవాక్షర మంత్రాధిష్ఠాన దేవతను నవసంఖ్యాపరిమితములైన దినములలోఁ బూజించుట సముంజసమే. కావున ఈ నవరాత్రవ్రత మవశ్యానుష్ఠేయము.

నవరాత్రవ్రతమునకు మూలము

ఇఁకను శ్రీరామనవమి, కృష్ణాష్టమి ఇత్యాదుల కున్నట్లు నవరాత్ర దినములకును పూజ్యదేవతా చరిత్రమునకును సంబంధ మేదేని గలదా! యనుట విమర్శనీయము. లోకాచారమును బట్టి చూచినచో యాంధ్ర గౌడ వంగాదిదేశములందుఁ గూడ నవరాత్రములలో దేవీవిజయాదికము ప్రఖ్యాతింపఁబడుటయుఁ దన్మూలమున నివి మహిషాసుర సంహారాది దేవీవిజయదివసములుగాఁ బరిగణింపఁ బడుటయుఁ గలిగియున్నది. కాని యిట్టి ప్రతీతికిఁ గారణము మృగ్యము. ఈవిషయము ప్రముఖముగా నుండవలసిన చండీసప్తశతిలోఁ గాని, దేవీభాగవతమునఁ గాని, మఱి మార్కండేయపురాణములలోఁ గాని, ఇది నిశ్చిత మని చెప్పఁబడి యుండలేదు. శరన్నవ

రాత్రిపూజ బహుఫలప్రద మను వచనములు విశృంఖలముగాఁ గలవు. కాని, ఈ యాశ్వయుజ మాసమున నీదినముల నీకార్యములు దేవిచే నాచరింపఁబడిన వను నాధారము కన్పట్టదు. విశేషించి శరన్నవరాత్ర ప్రస్తావసమయముననే వేఱొక కొన్నిదినములు గూడ ముఖ్యముగాఁ బరిగణింపఁబడి యుండుటవలన ఈదినములే దేవీవిజయ ప్రస్థానదినము లనుట కొంతదనుకఁ బ్రత్యాఖ్యాత మగుచున్నది. ఆశ్వయుజమాసాదియు, చైత్రమాసాదియు నవరాత్రవ్రతమునకు గ్రహింపఁబడుటకుఁ గారణములు దేవీభాగవతమున—

శ్లో॥ శృణురాజన్ ప్రవక్ష్యామి నవరాత్రవ్రతం శుభం, శరత్కాలే విశేషణ కర్తవ్యం విధిపూర్వకం, వసంతేచ ప్రకర్తవ్యం తథైవ ప్రేమపూర్వకం, ద్వావృతూ యమదంష్ట్రాఖ్యౌ నూనం సర్వజనేషువై, శరద్వసంతనామానౌ దుర్గమౌ ప్రాణినామిహ, తస్మాద్యత్నా దిదంకార్యం సర్వత్ర శుభమిచ్ఛతా, ద్వావేవ సుమహాఘోరా- వృతూ రోగకరౌ నృణాం, వసంత శరదావేవ జననాశకరా వుభౌ, తస్మాత్తత్ర ప్రకర్తవ్యం చండికా పూజనం బుధైః" అని చెప్పఁబడినదే గాని, యందుఁ గారణాంతర ముపన్యసింపఁబడలేదు. అందే మఱియొక్క చోట "అష్టమ్యాం చ చతుర్దశ్యాం నవమ్యాం చ విశేషతః, సుమపూజా ప్రకర్తవ్యా—అని చతుర్దశీ సహితముగాఁ జెప్పఁబడి యున్నది. శాక్తాగమములు, పురాణములు తంత్రములు నసంఖ్యములు. అనంతములు. అట్టి వానిలో నేదేని ప్రబలాధారము చిక్కెనో విజ్ఞులకు విచార్యము. శరన్నవరాత్రమును దేవీ విజయములతోఁ గలుపు విశేషవిషయము చొప్పడకున్నను దుష్టశిక్షార్థము యుగయుగంబుల నవతరించి జగద్రక్షణ మొనర్చు జగన్మాత జగత్పూజ్యయనుటకు సందియము కలదా?

అధిష్ఠాన దేవతాస్వరూపము.

ఆర్యమత మెల్లవిధముల ననవద్యము అన్యమతముల వలె గాక ఇది మొదటి నుండియు జిజ్ఞాసువుల బుద్ధివైచిత్ర్యముల నెఱిఁగి తత్తదుచిత క్రియాకలాపమును నిర్మించినది. ఇట్టి సామరస్య పరాయణత యితరమతమునందు లేదు. మనుష్యులు కేవలము ప్రాకృతస్థితిలో నుండు సమయమున వారికొఱకు విగ్రహారాధనాదికము చెప్పఁబడినది. విగ్రహపూజాధురంధరుఁడైనవాఁడే విగ్రహమునకు మూలమైన మూర్తిని గుఱించి విచారింపఁదొడంగినపుడు పురాణేతిహాస ముఖమున నీతిబోధకము లైన తదవతార చరిత్రములు వర్ణింపఁబడినవి. ఇఁకఁ గొంత జ్ఞాన మలవడి, జిజ్ఞాసు వవతార తత్త్వవిమర్శనమునకు గడంగినపుడు, జగత్సృష్టిస్థితిలయాధికారి యైన సగుణబ్రహ్మము లేక - యీశ్వరస్వరూపము నిరూపింపఁబడినది. ఏవం రూపోపాసనలచేఁ జిత్తశుద్ధి గలిగి-పూర్ణాధికారియైన వానికి, సగుణ బ్రహ్మమున కతీత మైన యధిష్ఠానము - లేక నిర్గుణబ్రహ్మస్వరూపము బోధింపఁబడినది. మఱియు నేకామధప్రయోగన్యాయమునఁ గాక, క్రియాతత్పరునకుఁ గర్మయోగద్వారమునను, కాయక్లేశసహనశీలునకు హఠయోగద్వారమునను, ఊహాపోహవిచక్షణునకు జ్ఞానయోగద్వారమునను, రసలిప్సునకు భక్తియోగద్వారమునను, ఇష్టసిద్ధిప్రాప్త్యుపాయములు చెప్పఁబడినవి. ఇట్లు మందానుజిఘృక్షచేఁ బూర్వర్షులు చేసిన యనంతవిభాగములు చూడఁగా, వారి సర్వజ్ఞత్వము వ్యక్త మగుచున్నది. భాగవతసప్తమ స్కంధముకొనను విగ్రహారాధన మత్యంత ముత్కర్షింపఁబడి యున్నది. ఆ గ్రంథమందే వేఱొక్కచో ప్రతిమార్చనము ఖండింపఁబడినది. సామాన్యపాఠకుఁడు వీని వైరుధ్యమును జూచి భాగవతకర్తకు మతవిషయమున నిశ్చితాభిప్రాయము లే దని తలంచును. కాని పరమకారుణికుఁ డైన వేదవ్యాసుఁడు ఎవ్వని కేది చెప్పిన నుపయోగమో, అది వానికిఁ జెప్పుచున్నాఁ డని తెలిసికొనఁ జాలఁడు. ఆర్యమతమున, బుద్ధిభేదము చేయరా దని ఘంటాఘోషముగాఁ జెప్పఁబడినది. ఎవ్వఁ డేని ఏవిధముగా నేని, ఈశ్వరారాధన తత్పరుఁడై యున్నయెడల నీతిబాహ్యక్రియ లున్న వానిని దిద్దవచ్చును. గాని వానిబుద్ధికి వాఁడుచేయు పూజయం దెన్నటికిని వికల్పముఁ గల్పింపరాదు. గీతల యభిప్రాయమును నిదియే. శుద్ధాద్వైత ప్రతిష్ఠాపకుఁడై - బ్రహ్మమున కెట్టి విధమైన రూపమును గాని నామమును గాని యంగీకరింపని-శ్రీమచ్ఛంకరభగవత్పాదులు విగ్రహారాధనముఁ జేయుచుండిరి. ఇది స్వార్థముగాక శిష్యప్రరోచనార్థ మనుట విశదము కదా. మఱియు మన యార్యమతమున 'నర్థవాద' మని యొకటి కలదు. ఎవ్వఁ డేరూపమున నీశ్వరుని బూజించుచున్నాఁడో, లేక యే వ్రతము చేయుచున్నాఁడో, దానిని 'ఇతరము లన్నిఁటికంటె నధిక' మని యుత్కర్షించి పొగడుట స్తుత్యన్తుతి యందురు. ఇం దుద్దేశ్యము భక్తుని బుద్ధి నన్యమునుండి మఱలించి చేయుచున్న కార్యమునందు స్థిరీకరింపఁజేయుటయే. కాని కలలోనైన నితరవ్రతములఁగాని యితర దేవతలఁ గాని దూషింపవలయు నని కాదు. ఇది యెఱుంగక పురాణములు పరస్పరవిరుద్ధములని కొందఱు, శైవ వైష్ణవాది భేద ప్రతిపాదకము లని కొందఱు, తత్త్వ మెఱుంగక విభ్రాంతిపాలగుచున్నారు. స్థూలము లైన వ్రతావతార విషయములనే గాక ఇట్టి సామరస్యము తత్త్వప్రతిపాదకము లైన షడ్దర్శనములందుఁ గూడఁ గల దనియు, అవి పరస్పరవిరుద్ధములు గాక జ్ఞానసౌధారోహణమునకు సోపానము లనియుఁ వానికిఁ బర్యవసానము నద్వైతమం దనియు శ్రీ వివేకానందస్వాములవారు చెప్పియున్నారు.

2. పూర్వము శిష్యుఁడు గురూపదేశపూర్వకముగనే విద్య నధిగమింపవలసి యున్నందున నాతనికి శాస్త్రములయందు సందేహము కలుగుట లేదు. శిష్యుని ప్రజ్ఞ నెఱిఁగి, గురువు ఏది యెంతవఱకు ఎపుడు చెప్పిన శిష్యునకుఁ దెలియునో, యది యంతవఱకు అబ్బుచున్నందున విగ్రహారాధన మెంతవఱకు నుపాదేయమో, కర్మ లెంతవఱకుఁ గర్తవ్యములో, యోగ మెంతవఱ కాచరణీయమో, యవి యెప్పుడనవసరములో శిష్యునకుఁ దెలియుచుండెడివి. ఇప్పు డట్లు నో, ఇతర గ్రంథములవలె నధ్యాత్మగ్రంథములును ముద్రితములై యెక్కసారిగా మనపాలఁబడినందున, భేదములను సమన్వయించుకొనఁజాలక, వైక్లబ్యమును బొరయుచున్నారము. ఈ విపత్తునకుఁ దోడు పాశ్చాత్య సంసర్గమువలనఁ బ్రాచీనవస్తువుల ననాదరబుద్ధియు నెలకొన్నందున, దేశమున మతాభిరతి నష్టప్రాయమై, సకలకష్టముల కాకర మగు

చున్నది. తొంటివలె నధ్యాత్మవిద్యఁ గఱపు గురుకులము లేర్పడినఁ గాని, ఈ కొఱంత తొలఁగ దనుట సత్యము.

8. చార్వాకులు కాయతికాదు లల్పసంఖ్యాకులు తప్ప సకల మతస్థులును జగత్కారణ మైన యధిష్ఠానము నంగీకరించుచున్నారు. అద్వైతులు దీనిని నామరూపరహిత మనియు వాఙ్మనసముల కతీత మనియుఁ జెప్పుచున్నారు. ఇదియే నిర్గుణబ్రహ్మము. ఇట్టి నిర్గుణబ్రహ్మము శక్తిమంతమై సృష్టిస్థితి సంహారసమర్థ మైన యెడ, సగుణబ్రహ్మ మనియు ఈశ్వరుఁ డనియు వ్యవహరింపఁబడుచున్నది. ఈ యీశ్వరుఁడు సర్వజ్ఞుఁడు. సర్వాంతర్యామి. సర్వశక్తి. ఈ తత్త్వము నద్వైతులు ఈశ్వరుఁడని వ్యవహరించినట్లే వైష్ణవులు (మహా) విష్ణు వనియు, శైవులు (పరమ) శివుఁ డనియు, శాక్తులు లలిత యనియుఁ ననేక నామముల వ్యవహరింతురు. ఇట్లెల్లరును నామభేదములు కల్పించుచున్నను, ఈతత్త్వమందు వారు వర్ణించు గుణములు సర్వజ్ఞత్వాదులే. దీనినిబట్టి వస్త్వైక్యమును నామమాత్రభేదమును సిద్ధాంతిత మగుచున్నది.

ఈశ్వరుఁ డవతరించినట్లే లలితయుఁ దత్తత్కార్య నిర్వహణ నిమిత్త మవతరించుట కూర్మాదిపురాణములయందుఁ జెప్పఁబడినది, ఈశ్వరుఁడు గుణభేదమునఁ ద్రిమూర్తుల ధరించినట్లే, దేవియుఁ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీరూపముల ధరించినది. శక్తితోఁ గూడుకొనియున్నఁ బరబ్రహ్మము (శివుఁడు) ప్రభువు కానేరఁడు. జగత్తున్నఁ గదా యీశ్వరునకు జగన్నాథత్వము. కావున సగుణవిభవ మెల్ల శక్త్యధీనమై యున్నది. ఈ యర్థమును శంకరాచార్యులు సౌందర్యలహరిలో నిట్లు చెప్పిరి:—

శ్లో॥ శివ శ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
నచే దేవం దేవో నఖలు కుశల స్స్పందితు మపి
అత స్త్వా మారాధ్యాం హరిహర విరించి ప్రభృతిభిః
ప్రణన్తుం స్తోతుం వా కథ మకృతపుణ్యః ప్రభవతి?

ఉ. శక్తిని గూడినన్ శివుఁడు శక్తుఁ డగున్ బ్రభవంబునందుఁ ద
ద్వ్యక్తిఁ దొలంగినన్ గదలనోపఁ డతం డటుగావునన్ మహా
భక్తి హరాచ్యుతాజముఖవంద్యను నిన్ గొనియాడ మ్రొక్కఁగాఁ
బ్రాప్తసుపుణ్యహీనుఁ డగువానికి నెట్లు ఘటిల్లు నీశ్వరీ!

ఇది పై శ్లోకమునకు నా చేసిన యనువాదము.

నిర్గుణమైన పరతత్త్వమునకును శక్తికిని గల సంబంధము వేదాంతశాస్త్రములలో ననేకవిధములఁ జర్చింపఁబడినది. ఇది బ్రహ్మమునకు భిన్నమా? భిన్నాభిన్నమా? సావయవమా? నిరవయవమా? ఉభయాత్మకమా? సత్తా? అసత్తా? సదసత్తా? ఇత్యాదిచర్చ అమూల్యమైనది కారికలయందును భాష్యములందును జేయఁబడి యున్నది. ఈవిషయమై సీతారామాంజనేయమునుండి యొక్క పద్య ముదాహరించుచున్నాఁడను:—

సీ. వటబీజమున మహావటమహీరుహ శక్తి
యుజ్జ్వలవహ్నియం దుష్ణశక్తి
ఇంద్రజాలకునియం దద్భుత మాయాశక్తి
కలితోపలములందుఁ గఠినశక్తి
సలిలజాలము లందు సలలిత ద్రవశక్తి
పవనంబునం దతిస్పందశక్తి
పారి శుక్లకోటికంబులయందుఁ దనుశక్తి
తగు శరీరములఁ జైతన్యశక్తి

తే. తనరి యవ్యక్త మగుచుఁ దత్తన్నిదాన
మై యధిష్ఠానమునకంటె ననితరంబు
నగు పగిది నొప్పు బ్రహ్మమం దాత్మశక్తి
యేర్పడక యవ్యయమై విశ్వహేతు వగుచు.

జగన్మిథ్యాత్వ మనుభవమునకు రాక ప్రపంచము సత్యమని నమ్మి యెంతదనుక మనము వ్యవహారదశయం దుందుమో, యంతవఱ కీశ్వరుఁడు మన కుపాస్యుఁడు. శక్తి యుపాస్య. ధర్మార్థకామములు శక్త్యధీనములు. మోక్షహేతు వైన జ్ఞానము తత్ప్రసాదైకసాధ్యము. కాఁబట్టి శక్తిపూజనము ఎల్లవిధముల మనకుఁ గర్తవ్యము. దేవీమహిమ ప్రతిపాదకములైన స్తోత్రములలో యధికారవాదము స్పష్టముగా గావచ్చుచున్నది. దీనివలన - భక్తుడు - యోగి- ఉపాసకుడు-తత్త్వజ్ఞుడు-సమముగా దేవ్యారాధనము నొనర్చి యానందింప ననువుపడుచున్నది.

పూజ్యాదధికారులు:-

ఇట్టి సౌలభ్య మున్నది గనుకనే ఈపూజ చాతుర్వర్ణమునకు మాత్రమే గాక యితరులకును ఉపదేశింపఁబడి యున్నది. ఇట్లు ఇది యెల్లర కనుష్ఠేయముగా నున్నను, క్షత్త్రియులకును ముఖ్యముగా రాజన్యులకును యభిహితము. దుర్గాష్టమి నాఁడు రాజులు పూర్తి చేయవలసిన లోహాభిసారిక మను కర్మ యుద్దిష్ట మైనది. ఇందు రాజు ప్రాక్ప్రవణమైన దేశమున షోడశహస్తప్రమాణ మైన మండపముచేసి, యచ్చట నాగ్నేయమూల నొకకుండ మేర్పఱచి ప్రేల్చి శస్త్రాస్త్రముఖ్య రాజచిహ్నముల మండపమునొద్దకుఁ దెచ్చి యర్చించి వందిఘోషపురస్సరముగాఁ గజాశ్వములతో నూరేగవలయును. ఛత్ర, చామర, శంఖాదులకు గావింపవలసిన పూజావిధానమును, శత్రు విజయప్రస్థానమునకు రాజు పోవలసిన తెఱఁగును విస్తరముగా గ్రంథములయందుఁ జెప్పఁబడియున్నది. నిర్ణయసింధ్వాది గ్రంథములఁ బట్టి చూడఁగా నీవ్రతము దేశమం దెల్ల మున్ను మిగుల వ్యాప్తిలో నున్నట్టు తెలియుచున్నది. అనేక కారణములవలన దేశమునకుఁ గ్రమక్రమముగాఁ బ్రాప్తించిన దౌర్గత్యమువలనను క్షత్త్రియ ప్రభ్వభావమువలనను ఈ జాతీయోత్సవ మాత్మీయవైభవమును గోలుపోయి నేఁటికిఁ బులివేషములుగాను, బైరాగివేషములుగాను బరిణమించినది.

2 బ్రాహ్మణులలోను ఈ శరన్నవరాత్రి తత్త్వ మెఱింగినవారల్పసంఖ్యాకులే. శాక్తులలో నుత్తరసంప్రదాయ మను వామమార్గ మొకటి యేర్పడి యాశాఖవారు మంత్రముల కపార్థములు కల్పించి

కేవల భోగపరాయణులై చెడిపోవుచుండిరి. ఇది శంకరునికాలమునకే వ్యాప్తిలో నుండఁగా - వారు దాని నతినిశితముగా ఖండించి రని శంకరవిజయ గ్రంథమువలన నూహింపఁదగియున్నది. దక్షిణసంప్రదాయమున, మాతంగీసంతర్పణాది కార్యములు కొన్ని కనఁబడుచున్నను, అవి నీతిబాహ్యములు కావు. అదియును విమర్శన మెక్కువ యగు కొలఁది కాలక్రమమున నడుగంటఁ గలదు. ఇట్టి దురాచారము ప్రేల్మిడివలననే భువనపావనము గా నెన్నఁబడవలసిన అంబపూజ శక్తిపూజ యనునవి నేఁడు మద్యపానమునకును మాంసభక్షణమునకును పర్యాయపదము లైనవి. ఈదురాచారముల మొదలంటఁ బోఁగొట్టి యుపనిషత్ప్రసిద్ధ మైన దేవీమతమును యథాశాస్త్రముగా జనులకు బోధించు మహాపురుషు లింకను అవతరింపవలసియున్నది.

విజయదశమి:-

శరన్నవరాత్రవ్రతము వెంటనే, ఈ దశమి చొప్పడుచున్నందున దీనిఁగూర్చి రెండువాక్యములు. ఇందువిహితములు (1) అపరాజితాపూజనము (2) సీమోల్లంఘనము (3) శమీపూజనము (4) దేశాంతర యాత్రార్థులప్రస్థానము. అపరాజితకు, జయావిజయలు పార్శ్వదేవతలు కావున, ఈ దశమి విజయదశమి యని వ్యవహరింపఁబడుచున్నది. ఇందుఁ బూజాశ్లోకములలో శమినిగూర్చి "ధరిత్య్రర్జునబాణానాం - రామస్య ప్రియవాదినీ" అని చెప్పఁబడియుండుటవలన ఈ శమీపూజ భారతకాలమున కీవలఁ బుట్టినట్లు కొందఱందురు. పూజ కాకున్నను, శ్లోక మైన నీవలఁ బుట్టినదే. ధర్మరాజాదు లజ్ఞాతవాసకాలమున వ్రతభంగము కాకుండ దుర్గవలన వరము వడసినట్లు సంస్కృతభారతమునఁ గలదు. అచ్చోటను దుర్గను, జయావిజయాభిధానములతో వర్ణించియున్నందున, అచ్చటను అపరాజితయే యుద్దిష్ట యనుట స్పష్టము. శ్లో॥ ఆశ్వయుక్ శుక్లదశమీ- విజయాఖ్యాఖిలే శుభా, ప్రయాణేతు విశేషేణ - కిం పునశ్శ్రవణాన్వితా - అని జ్యోతిశ్శాస్త్రప్రసిద్ధి కలదు. కావున రాజులకుఁ బ్రస్థానమున కిది యుత్తమోత్తమ కాలము. కాని శత్రువిజయప్రస్థానమనవసర మైన యీ కాలమున నీ విధికి వినియోగము లేదు.

ఈ దశమికి దశహర యను నామము విఖ్యాతమై యున్నది. ఈశబ్దమే దస ~ దశరా యని జనులచే వాడఁబడుచున్నది. ప్రకరణాంతరమున దశపాపహరా యని ప్రమాణము కలదు. దశపాపములు ధర్మశాస్త్రాదులఁ బ్రసిద్ధములు. కావున, విజయదశమి - నర్జునిపేరఁ గాక, యపరాజితాభిధాన యైన దేవిపేర నుప్పతిల్లిన వ్రతమనియు, దశారాయనునది దశరాత్ర శబ్దభవము గాక, 'దశహారా' యను శబ్దమునుండి నిష్పన్న మైన దనియు నెఱుంగవలయును.

కీర్తిశేషులైన

తంజనగరము - తేవప్పెరుమాళ్లయ్యగారు

బుక్కపట్టణము రామానుజయ్యగారు

సీ. ఉభయభాషాజ్ఞాన♦విభవంబుచే సుధీ
బిరుదంబుతో భువిఁ ♦ బరఁగి తీవు
మనుచరిత్రకు మున్ను ♦ ఘన మగు వ్యాఖ్యను
బొనరించి యెంతయుఁ ♦ దనరి తీవు
రామాయణంబును ♦ రహి నాంధ్రవచనకా
వ్యంబుగా రచియించి ♦ వఱలి తీవు
పెక్కుగ్రంథములకుఁ ♦ జొక్కంపుఁబీఠికల్
నేర్పుమై సమకూర్చి ♦ నెగడి తీవు
అపరచిన్నయసూరియో ♦ యనఁగఁ దగిన
పండితాగ్రణి వాంధ్రప్ర♦పంచమునను;
అట్టి నీ వింతలో దివి ♦ కరుగుకతన,
ఘనుఁడ! తీఱనిదుఃఖంబు ♦ గలిగె మాకు!

తే. తొలుత నానందముద్రణా♦నిలయమందుఁ
బండితస్థలి విలసిల్లి ♦ దండికవుల
కావ్యశతకప్రబంధముల్ ♦ కరము వ్యాప్తి
నందఁ జేసితి వాంధ్రు లా♦నంద మొంద.

తే. ఆంధ్రసంస్కృతభాషల♦యందు కాక
ద్రావిడాంగ్లంబులందును ♦ దక్షుఁడ వయి
చెలఁగితివి నీదు ప్రజ్ఞావి♦శేషముఁ గని
మిత్త్రబాంధవు లెల్లరు ♦ మెచ్చుకొనఁగ.

తే. పీఠికాపురాధీశుఁడై ♦ వెలయు సూర్య
రాయనృపు నాంధ్రకోశకా♦ర్యాలయమునఁ
బండితాగ్రేసరుండవై ♦ పరిఢవిల్లి
యల్పకాలంబుననె దివి ♦ కరిగి తకట!

క. వరగీర్వాణనిఘంటువు
వెరవున వ్రాయింప నెంచి ♦ వేల్పులదొరయున్
సరగున రప్పించుకొనెను
సురలోకంబునకు నిన్ను ♦ సురగురునాజ్ఞన్!

కీ॥ శే॥ తిరుపతికవి స్మృతి పద్యములు

గౌరుఁడు బ్రహ్మయశాస్త్రి కొనియాడు నెవనిఁ గర్ణాటసీతా
రాము పాటఁజేసి, తోడి కలార్థ శే ధూర్వహు తెల్వి కీర్తిశ్రీ
వహించి కలహంబు సలుపుమాద్రు ఎవఁ డెన్నఁడును బాత మె
లమి విప్పకయె వ్యాకరణపాండిత్య ప్రకర్ష మూనె, ఒరుసు నచ్చ
నినాడు గరువమ్ము సహింపఁ జాలె నెవ్వని మనీషాబలంబు, ఎవఁ
డు నాకెక్కుడయ్యు నాయెడల గారణాంతరమ్మున గురుభావ
మంతరంగమునను కాక, వెలికిఁ గూడఁ గనఁగఁ జేసె నట్టి తిర్ప
తికవి దివికరిగె నకట!

మ. కలలోనైన నతండు ముందనుచు నెన్నం డెన్నటంచున్ మదిన్
తలపంబో, మతఁ డేనుఁగూడ నెటులీ తార్మ్రరు చేసూరనో ?
బలవంతుండె మహోన్నతంపు బదవిన్ బ్రాకంగ నర్హుండు దు
ర్బలుఁడో కాఁడటువంటివాఁ డనుట సర్వత్రాను భూతంబ కా!

ఉ. ఏఁబదిదాఁటెనా, కతని కేబది కింకనెలల్ గొఱంత నా
ల్గాబుధమాన్యుఁ డిందనుక నాఁగక సల్పె శతావధాన, మే
నో బహుకాలమై యొకట నుండియు నాతని చేతి యూతబ్ర
క్షా బహుళావధానపుఁ బ్రసంగము లీడ్చుచు నుంటి నెట్టులోన్.

శా. త్యాంకారోక్తులతోఁ బ్రసంగము సహోధ్యాయిత్వమున్ దెల్ప ని
శ్శంకన్ వ్రాసెడి లేఖలందలి నమస్కారాది సంభావనా
లంకారమ్ములు నాయెడం గల యనల్పత్వోకృతజ్ఞత్వపుం
బొంకమ్మున్ వెలిబుచ్చ వర్తిలిన నీబుద్ధిన్ నుతింతున్ సఖా!

ఉ. ఏనల నూజివీటిసభ కేగితి నిన్ దిగద్రావి యున్న కో
పానన కాదె? యొంటరిగఁ బాక రిపున్ గనఁబోయి తిప్పుడో
ధీనిధి! తిర్పతీ! యచటి ధీరులతోఁ గలహమ్ము గల్గున
ట్టేనియు నైననీస్మృతికి నెక్కకపోను సుమీ సుమిత్రమా!

క. "నను దర్శన మిప్పింపుం"
డని వ్రాసిన లేఖ నాకు నందకమును పే
చనినాఁడవు స్వర్గంబే
మని నాతోఁ జెప్పఁ దలఁపమింగా దెసఖా!

శా. కృతకృత్యుండవు నీవు. వేఱొకనితో నేమేనిఁ జెప్పన్ బనే,
మి? తుది న్నన్నొకసారి జూచుటకె, చెల్మిన్ జుమ్మి రమ్మంచు
వ్రాసితి. పోట్టుండని పల్లెయాటనది నే జెల్లింప లేనైతి. తిర్పతి!
విద్యుత్సుకవీ! క్షమింప నిది యర్హంబె మ్మెయిన్ జేర్మినై.

ఉ. నీ కౌమరుండు నక్కవిత నేర్వగఁజాలిన బుద్ధిశాలి త
ద్ధీ కుశలత్వమున్ సరిగ దిద్ది త్వదాత్మజు మెచ్చె చేర్తు నం
దాకను నాదు రాకకయి నాకమునందు ప్రతీక్ష సల్పు మ
య్యా! కవి తిర్పతీ! వ్యకధియాటకు నైపగదయ్య యియ్యెడన్.

తే. అలదివాకరునకుఁబోలె నస్తమయము
నుదయమునుగూడ నిజమునకుండఁబోవు
నీయశఃకాయమునకని నేనెఱిఁగియుఁ
బామరతఁజేసి విలపింపవలసె సఖుఁడ!

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, శతవధాని.

మ. ఒకనాఁడేనియు మాదుకప్పిదము లెన్నో నైచు టేగాని మ
మ్మొకపల్లెత్తయినన్ రుషావికలితంబుల్ వాక్కులాడంగ లే
దకలంకంబగు ప్రేమతోడ భవదీయానుగ్రహం బానుమా
కిఁక నాభాగ్యము లేదుగా! జనక! మమ్మేరీతిగా వీడితో.

ఉ. చక్కని ధారగల్గి కవిసామజపోత మనంగ నొప్పు నా
తిక్కనసోమయాజి మన తిర్పతిశాస్త్రి యటంచుఁ బల్కులి
ష్టక్కట యెవ్వనిక్ బలుక నౌనని భూజను లెల్ల దీనతన్
బొక్కుచు నుండఁగా దివికిఁ బోతివె కృష్ణుని జూచువేడుకన్.

ఉ. చెప్పెదొ, మానెదో, తెలియఁ జెప్పఁగ నేరికి శక్య మంతలో
ముప్పు మునింగినట్లు గతము న్విసమూంబలె యూహించి వా
క్రిప్పగ నీదు శ్వాస, నినుఁ దీవ్రతరంబుగఁ దండ్రి నీమనం
బొప్పునె చెప్పకుండుట కహో! యని గుందగ మాకుపాల్పడెన్

దివాకర్ల వేంకటావధాని

చ. సరసకవీంద్రసంతతికిఁ జక్కనిత్రోవఁ జూపి వేంకటే
శ్వరునకు నాటపట్టయి సువర్ణ ధరామరకీర్తి కామినీ
వరుఁడని పేరుగాంచి యన వద్య పటుత్వ కవిత్వ సంపదన్
వరలిన సత్కవీ! చనితె వా! క్షితిఁబాసి యమర్త్యభూమికిన్.

చ. చదివితి పాణినీయమును జక్కఁగ నేర్పితి శిష్యరాజికిం
పొదవఁగ గ్రంథరత్నముల నోపిన యన్ని రచించి కైతకున్
జెదరని సొమ్ము లెన్నొ దయచేసితి మృత్యుజరాదిదూరమై
కదలని కీర్తిదేహమునఁ గ్రాలెదు నీ కయి కుంద నేటికిన్?

కాశీ కృష్ణాచార్యులు

చ. పరిణత పాండితీబల, సుభంగురధారణ, మాధురీ పరి
స్ఫురిత కవిత్వముం గలిగి శుభ్రయశంబు గడించుకొన్న మా
తిరుపతిశాస్త్రి సత్కవి గతించెనె! యాంధ్రవచోవధూటికిన్
స్థిరతర కావ్యభూషణ విశేషపరిష్క్రియ లేకపోయెనే?

ఉ. బుద్ధచరిత్రమున్ మనసుపుట్టి పఠించుచుమందు, నందు జ్ఞా
నోద్ధతుఁ డల్లబుద్ధుఁ డొకయుక్తినిఁ బుత్రవినాశ దుఃఖితన్
వృద్ధను దేర్చు పట్టున ప్రవించిన తిర్పతి శాస్త్రిసత్కవి
తోద్ధతి బుద్ధిఁ బాటియపు డూఱటనాఱటమున్ ఘటించెడున్

శా. ఎందాకం దనరారు నాంధ్రవిషయం, బెందాక కావ్యజ్ఞమా
నందంబునన్ విలసిల్లు నెందనుక సాంధ్ర శ్రీవచోదేవి పే
ర్వొందుం, దిర్పతిశాస్త్రి సత్కవియశః పూర్ణేందుఁ డందాక నే
కందుంగుందును లేక లోకమునకున్ గల్గించు నాహ్లాదమున్.

వేటూరి ప్రభాకరశాస్త్రి.

చ. తిరుపతివీడి వేంకట సుధీమణి చింతలఁ జిక్కుడే, దురు
ద్ధరములు దైవ దుర్విలసితంబులు పెల్చన పేఁగి, సజ్జనో
త్కరముల నిల్వనీయక యకాలపు మృత్యువుపాలొనర్ప నె
క్కరణి మనీషిపుంగవులు గాంతురు గాఢముదమ్ము నెమ్మదిన్.

క. రంగనాథశాస్త్రులు.

సీ. అపగతోభయభావ మయ్యె నాంధ్రజగంబు నష్టావధానంబు నష్ట
మయ్యె, శతవధానంబదె శతవిధానంబుల సాహిత్యవిస్ఫూర్తి
సమసిపోయె, బోధకతాశక్తి పోలిపోయెఁ బాండితీ నిలయంబు
లెల్లను విలయమందె, బహుమతిసభలను బహుమతు లొప్పె కారె
విద్వత్ప్రభావంబు వీఁటిబోయె, జెలిమికర్థంబు నశియించె బలిమి
యుడిగె, దుర్వివాదంబు చలిదీరె దుఃఖమూరె, నాలుబిడ్డల యన్న
లయందు వేంకటేశ్వరుని జోడువీడె సహీనసభల.

కొత్తపల్లి సూర్యారావు

సీ. అష్టావధాన విద్యావిశేషమునందు నిపుణశీలుఁడటంచు నెగడినాఁడు
శతవధానవిధాన చాకచక్యమునందు ఘనుఁడంచు విఖ్యాతిగాంచి
నాఁడు, నవరసాలంకారక వనవైఖరులందు రసికశేఖరుఁడంచు నె
సఁగినాఁడు, అఖిలరాజాధిరాజాస్థానములయందు నసమానుడంచు
పేరందినాఁడు, తొలిమితనంబుఁ దొలిచి వేలకొలఁదిశిష్యులఁ దసం
తవారలఁ జేసినాఁడు, అట్టి తిరుపతిశాస్త్రి పోనయ్యెన నెడు
వార్త శ్రుతులకు వజ్రాతి పాత మయ్యె.

పిసుపాటి చిదంబరశాస్త్రి

మ. కవితాకన్యక కింపుమీర మిగులన్ గైసేసె ముత్యాల దు
స్సువివిమత్తేభవితానకుంభముల జక్కం జేర్చె యీ ధాత్రి స
త్కవిసింహంబితఁడే ఘనున్ దిరుపతిన్ గారుణ్యదృష్టిన్సదా
దివముం జేర్చి మనః ప్రశాంతి నిడ, నో దేవా! నినున్వేడెదన్.

రాజా మం. భుజంగరావు

చ. విరియఁగ మృత్పుటంబు కడువేసటి జిక్కిరో సాంద్రమాతరా
ల్గరఁగగ హా కుమార యని క్రందుగనేడ్చుచుఁ జింతఁజీకగా,
నిరుపమధారణాయుతుని నిర్మలశబ్ద విలాససంఘటున్,
తిరుపతిసూరివర్యుఁ గవిధీరునిఁ గాలమ! మ్రింగివైచితే !!

నాగేశ్వరి. విద్యార్థిని.

సీ. అద్భుతంబుగ నెవ్వడాంధ్రభాషను జాల నష్టావధానముల్ నడపి
నాఁడు, అష్టావధానమే కష్టమైయుండ శతావధానములను తగఁ
జేసె, పండితాళికిఁ దమపాండిత్యమును జూపి వారిచే నెవ్వరు వడసె
కీర్తి పలుమారు దేశాధిపతు లెవ్వరిని బిల్చి సత్కారములు
చాలసల్పుచుండ్రు, అట్టి సుకవిశ్వధాటిని యంది యుండి ప్రజల
మెప్పులు మిక్కిలి వడసియున్న, సుగుణ తిరుపతి వేంకటసుక వివ
రుల దిరుపతిమనల విడవాడి దివికినేగె.

అ. సుబ్రహ్మణ్యశాస్త్రి.

ఉ. పంకరుహాస్త సింహము పవల్ గగనాటవి సంచరించిని
శ్శంక గ్రహాళి వేదనల సల్పి నిశన్ విరమించు చాద్భవన్
కింకవిరాజ మత్తగజ కేసరివై కవితామహాటవిన్
గ్రుంకితి వయ్యరో! కవుల గుండెలు తల్లడిలంగఁ దిర్పతీ!

మహాంకాళి వేంకటేశ్వరరావు.

కం. వెలనాటివాడ; కవితమ
వెలనాటితి నన్నప్రౌఢ విశ్వధరిత్రిన్
కలరే నీ కెనయగు వా
రలు రసవత్కృతుల సల్పి రసికులఁ దనుపన్.

మైలవరపు కృష్ణమూర్తి.

అమృతాంజనము
వాతనొప్పులకు వజ్రాయుధము - ప్రతియింట నుండదగినది

మోహినీతైలము — వెండ్రుకలను పెంచి నిగనిగ లాడించును
5 తులములు గల సీసా 1-కి అణాలు 0-12-0 మాత్రమే
అమృతాంజనం డిపో - బొంబయి - మదరాసు

చిత్రపటముల వివరణము

రా॥ బ॥ ఎం. పాపారావు నాయుడుగారు:— వీరు పోలీసుశాఖలో నసిస్టంటు సూపరింటెండెంటుగ నుండి యుపకారవేతనమును పొందుచున్నారు. అపరాధపరిశోధనమందు వీరు పేరుపడసినవారు.

కీ॥ శే॥ పెద్దాడ సాంబశివరావుగారు:— ఏలూరులో న్యాయవాదిగ నుండి జాతీయాభ్యుదయమునకై పనిచేయుచుండి పక్షవాతము తగిలి కటాలున స్వర్గస్థులైరి.

కా. వేంకటాచలపతయ్యగారు:— కవుతవరంవాస్తవ్యులు. కృష్ణాజిల్లా రయితులసంఘ కార్యకర్త. జాతీయవాది. 2[illegible]వ కృష్ణామండలసభాధ్యక్షులు.

కీ॥ శే॥ ప్రొఫెసరు రామానుజం గారు:— మదరాసు విశ్వవిద్యాలయమునందు ఇంటరుమీడియేటు పరీక్షయందు దప్పియుండి యింగ్లాండులో గణితశాస్త్రమునందు అప్రతిహతమగు ప్రజ్ఞను కనుబఱచినవారు.

డాక్టరు ఎం. ఏ. అన్సారి:— డిల్లీవాస్తవ్యులు. దేశీయ మహాసభకును కిలాఫతుసంఘమునకును కార్యదర్శులు.

గౌ॥ న్యాయమూర్తి వేపా రామేశంపంతులుగారు:— ఆంధ్రులలో ప్రథమమున న్యాయమూర్తిపదవి వడసినవారు. గణితశాస్త్రమునందు మంచిపాండిత్యము గలవారు.

టి॥ రాఘవయ్యగారు:— ఆంధ్రులు. ఆంధ్రజిల్లాలందు కలెక్టరు పనిచేయుచుండి ప్రస్తుతము తిరువాన్కూరు సంస్థానమునకు దివానుగ నున్నారు.

సి. ఎల్. రెను గారు:— 1920 - 21-వ సంవత్సరమున పచ్చయప్పకళాశాలకు ప్రిన్సిపాలుగ నుండిరి. స్వాతంత్ర్య కార్మికవాది. ఆంగ్లభాషాపాండిత్యము గలవారు.

కీ॥ శే॥ పండిత డి. గోపాలాచార్యులవారు:— ఆయుర్వేద మార్తాండ భిషఙ్మణులు. ఆంధ్రులు.

కీ॥ శే॥ తంజనగరము తేవప్పెరుమాళ్లయ్యగారు: వీరు అనేక ఆంధ్రగ్రంథములను విమర్శించియుండిరి. ఆంధ్రనిఘంటు కార్యాలయమున పని చేయుచుండిరి.

మిస్. డిలాహే:— చెన్నపురిలోని మేరీరాణికళాశాలకు ప్రిన్సిపాలుగానుండి ప్రస్తుతము సెలవుమీద ఇంగ్లాండులో నున్నారు.

శ్రీమతి శ్రీనివాసమ్మ బి.ఏ. ఎల్.టి.:— భారత విద్యాశాఖలో నిటీవల చేర్చుకొనబడిరి.

అనంతగిరి వీరనార్యకవిగారు:— వీరు అనంతపురము జిల్లాకు జేరిన సనప్గ్రామవాస్తవ్యులు. ప్రస్తుత మనంతపురమునుండి ప్రకటింపబడుచున్న బాలభారతీపత్రికాధిపతులు. బాలభారతీగ్రంథమాలను స్థాపించిరి. ప్రస్తుత మనంతపురమండల జాతీయసంఘమున కధ్యక్షులుగ నున్నారు. అనేకధర్మకార్యములకు చేయూత నొసగుచుందురు.

రావుసాహేబు పెనుకొండ హంపయ్య గారు:— వీరు దత్తమండల ధనికులలో నొకరు. రావు సాహేబు బిరుదమును ప్రభుత్వమువారిని మెప్పించి సంపాదించినవారు. గుంతకల్లులో నెలకొల్పబడిన యౌషధాలయనిర్మాణమునకు సుమారు పదివేల రూప్యములను, అనంతపుర దత్తమండల కళాశాలకు బ్రాహ్మణేతరవిద్యార్థి వేతనములకు గాను పదివేలరూప్యముల నొసంగి సేవ యొనర్చిరి. గుంతకల్లు వద్దికెర మొదలగు గ్రామములనుండు జిన్నులు వ్యాపారపు విరివిని ప్రకటించుచున్నవి. తాలూకా జిల్లా బోర్డులందు సభ్యులు.

బాలకవిశిఖామణి, శతావధాని, దోమా వేంకటస్వామిగుప్తగారు, కర్నూలు:— ప్రకృతము కంచి పచ్చయప్పహైస్కూలులో ఆంధ్రపండితులుగా నున్నారు. ఆర్యవైశ్యులు. వయస్సిరువదిరెండేండ్లు. వీ రాంధ్రదేశమున పెక్కుచోట్ల శతావధానములను జరపి సన్మానము లందుటయేగాక సుభాగ్యశతకము దీనకల్పద్రుమము, వీరరాఘవశతకము, మహాత్మ గాంధిశతకము, తిలకశతకము, మాణిక్యప్రభుశతకము, సన్మార్గము, మాయామల్లిక, గణికాపరాజయము, పరకాలవిలాసము మున్నగు పద్యకావ్యములను, చంద్రిక, నిరంజన, మొదలయిన నవలలను, చంద్రకళాసుదర్శనము మొదలయిన నాటకములను రచించిరి. కవిత్వము సొంపైనది.

పండిత సి. టి. అప్పగపిళ్లగారు:— వీరు సుప్రసిద్ధ ఆయుర్వేద పండితులైన సి. టి. సుబ్రహ్మణ్యపండితులవారి పుత్రులు. ఇంగ్లీషు యునాని ఆయుర్వేద వైద్యులచే ఉపయోగము లేదని చేయి విడిచిన వ్యాధులను నమ్మకముగా బాగుచేయుదురు. వీరిచే తయారు చేయబడుచున్న దివ్యౌషధములలో 'స్వర్ణరత్నాకర' మనునది ముఖ్యౌషధమై వాసి గాంచి యున్నది. దాదాపుగా నన్ని వ్యాధులను ఈ యౌషధముచేతనే నివారణ కాగలవు. క్షయము, కుష్టము, మూలము, పిత్తపాండు మొదలగు కఠినవ్యాధులను అతిసులభముగా వీరు కుదర్చగలరు. శస్త్రములేకనే సకలవిధ నేత్రవ్యాధులను బాగు చేయుదురు. వీరు పదేపదే ఆయుర్వేదము, నేత్రచికిత్స మొదలగు వాటినిగుఱించి ఉపన్యాసములు మిక్కిలి విశదముగను ఆకర్షకముగను నిచ్చుచుందురు. అనేకమందిబీదలకు ఉచితముగా నౌషధము నిచ్చుచున్నారు. మిక్కిలి దయ, శాంతము, బీదలయందు ఆదరణ గలవారు. సర్కారువారిచే ఏర్పరచబడిన వైద్యసంఘమునందు వీరొక సభ్యులు.

శ్రీశైలక్షేత్రము

శ్రీశైలము సుప్రసిద్ధమైన మహాస్థలము. పూర్వమీ మహాస్థలము మహావైభవము ననుభవించిన విధమును పాడుపడిన దేవాలయములు మఠములు కోనేరులు బావులు తెలుపుచున్నవి. ఈక్షేత్రము నుద్ధరించుటకు విశేషమైన ద్రవ్యము కావలసియున్నను భక్తులు వారిశక్తికిఁ దగినరీతిని ద్రవ్యమును వ్యయముచేసి దేవాలయములను బావులను కోనేరులను బాగుజేయుటకు వీలుగలదు. యాత్రికులు శివరాత్రికి వేలకొలఁది శ్రీశైలమునకు బోయి త్రాగుటకు నీరును నివసించుటకు వసతియును లేకను మహాకష్టములు పడుచుందురు. దేవాలయమునకు సమీపమునను పాడుపడిన బావు లనేకములు గలవు. వానిని బాగుచేయించిన యాత్రికులకు నీటియిబ్బంది పోవును. కీర్తిశేషులైన మాచర్ల రామన్న శ్రేష్ఠిగారు బావిని తీయించుటకు రూ 1000 ఇచ్చియుండిరి.

మ॥ రా॥ శ్రీ, దారా సూర్యప్రకాశలింగముగారు విజయనగరము, సిద్దాబత్తుల సరసమ్మ గారు సికిందరాబాదు, కోటయందు గదులను గట్టించిరి. దేవాలయములను బాగుచేయుటకు మ॥ రా॥ శ్రీ, బెద్దె రామన్నగారు దివాన్ బహదుర్ రామగోపాలుగారు ముత్యంపాటి గంగాధరయ్య అయ్యవార్లుగారు మొదలగువారు ధర్మముల నిచ్చియుండిరి. తాడేపల్లి మంగయ్యగారు పాత్రసామానుల నిచ్చియుండిరి. పుణ్యాత్ములు వీరివలెనే నూతులకు దేవాలయములకు వసతులకు ధర్మములను జేసినవారి పేరులు శాశ్వతముగ వారి ధర్మకార్యముల స్థానమునందు శిలాశాసనము చెక్కఁబడును.

శ్రీశైలమునందు ముఖ్యముగ చెంచుగూడెము త్రోవలో శ్రీ వీరభద్రస్వామి యాలయము బాగుచేయించుటకు రూ 100 లును భద్రకాళి శిలావిగ్రహమునకు రూ 200 లును వెంటనే కావలసి యున్నవి. పుణ్యాత్ములీ సత్కార్యములకు ధర్మములను జేసి శ్రీ యంబా మల్లేశ్వరుల కృపకు పాత్రులగుదురుగాక!

శ్రీశైలయాత్ర

శ్రీశైలమును జేరుటకు నాలుగుదిశలందును ముప్పదిమైళ్లదూరము కొండలమీదను నడవియందును నడిచిపోవలయును. మార్గమునందు నీటివసతి స్థలవసతి లేకను యాత్రికులు కష్టపడుచుందురు. పడమటి ద్వారమునను వచ్చెడివారు నాగలూటిమీఁదుగఁ బోదురు. నాగలూటియందు నిరంతరము ప్రవహించెడి మంచి నీటిధారగలదు. ఆనీటిధారను కోనేరులందు బ్రవహింపజేసి రాతిమెట్లతో కోనేరులనుగట్టిన మహానందియందువలె నిరంతరము స్వచ్ఛమైన నీరు ప్రవహించుచు యాత్రికులకు సౌఖ్యదాయకముగ నుండును. ఇచటను కోనేటిని సత్రమును గట్టుటకు కర్నూలుకలెక్టరువారు యకరముస్థలము నిచ్చియున్నారు.

ఈస్థలమునందు సత్రమును గట్టుటకు గదికి రూ. 200 చొప్పునఁ గావలయును. ప్రాతకోనేరును బాగుచేయుటకు రూ 500 లును మహానంది కోనేరువంటి కోనేరునకు రూ 2000 లును చిన్నికోనేరులకురూ 300 లు వంతునను గావలయును.

నాగలూటియందు వీరభద్రాలయమును భద్రకాళి యాలయమును బాగుచేయుటకు చెరి రూ 100 లును శ్రీవల్లభా గణపతి యాలయము మరమ్మతునకు రూ 100 లును గావలయును. ఈయాలయముల ప్రతిష్ఠలకును నుత్సవములకును ద్రవ్యముగావలసియున్నది.

ఈ మార్గమునందువలెనే శిఖరేశ్వరమార్గమునందును వసతులు బాగుపడవలసియున్నవి. అక్కడను కలెక్టరుగారు యకరముభూమి నిచ్చియున్నారు. శివభక్తులు పుణ్యాత్ములు ఒక్కొక పుణ్యకార్యమునకు చాలినంత ద్రవ్యమును పంపిన వారిపేర నాప్రతిష్ఠ జరుపఁబడి వారిపేరు శిలాశాసనరూపమునను ప్రతిష్ఠాపనచేసిన స్థలములందు చెక్కింపఁబడును.

చందాలను ధర్మములను పంపుటకు చిరునామా:—

చాగంటి వీరమల్లికార్జునలింగం అయ్యవారు,

శ్రీశైలము, ఆత్మకూరుపోస్టు, కర్నూలుజిల్లా.

Andhra Students of Calicut Commercial Institute.

ఆంధ్ర వాణిజ్య విద్యార్థులు, కల్లికోట

New Guindy Engineering College, Guindy



మద్రాసు ఇంజనీరింగు కాలేజి, గిండి

Prof. M. V. Krishna Rao

ప్రొఫెసరు ఎం. వి. కృష్ణారావుగారు

Prof. Lakhmaji Rao

ప్రొఫెసరు లక్ష్మాజిరావుగారు

Sree Chintamani Andhra VidyardhiSamaj : DattatreyaMutt Benares City

శ్రీ చింతామణి ఆంధ్రవిద్యార్థి సమాజము : దత్తాత్రేయమఠము శ్రీకాశి

A Boy at Kasur aged 11 years,
Charged with Waging War Against the King



11 సంవత్సరముల బాలుని రాజద్రోహి యని పట్టుకొనుట